
Vol 1. AQVA103B 114

శ్రీరస్తు.

శ్రీమదాంధ్ర భారతము

ఆదిసభాపర్వములు.



NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No.
10262

చెన్నపురి

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్న

వారిచే ప్రకటితము.

1940

All Rights Reserved

Vavilla Press, Madras.

294.5923
SRE

విషయసూచిక.

ఆదిపర్వము - ప్రథమాశ్వాసము.

		పుట.
అవతారిక	...	1
భారతకథాప్రస్తావన	...	4
పర్వానుక్రమణిక	...	5
పర్వసంగ్రహము	...	6
శమంతపంచకాక్షౌహిణీసంఖ్యాకథనము	...	15
ఉదంకుండు పౌష్యమహాదేవికుండలంబులం దేఁబోవుట	...	17
తక్షకుండు కుండలంబు లపహరించుట	...	18
తక్షకుండు కుండలంబులం దెచ్చి యుదంకున కిచ్చుట	...	19
చ్యవనునివలనఁ బులోముఁ డనురాక్షసుండు చచ్చుట	...	22
ప్రమద్వర సర్పదష్టయై చచ్చి మరల బ్రదుకుట	...	24

ఆదిపర్వము - ద్వితీయాశ్వాసము.

కద్రూవినతలు పుత్రులంగోరి పడయుట	...	27
అనూరుఁడు వినతకు శాప మిచ్చుట	...	28
దేవదానవులయుద్ధము	...	30
కద్రూవినత లుచ్చైశ్శ్రవముం జూచుట	...	31
కద్రూవినత లొండొరులు పందెములు సలుచుట	...	,,
వినతకు గరుడుండు జనించుట	...	32
గరుత్మంతుఁ డమృతంబు దెచ్చుటకుఁ దల్లియనుమతిఁ గొనుట	...	34
గరుత్మంతుండు గజకచ్ఛపంబులం గొని కశ్యపునొద్దకుఁ బోవుట	...	36
గరుడఁ డమృతరక్షకులతో యుద్ధము సేయుట	...	38
ఇంద్రుఁడు గరుడనిప్రభావంబునకు మెచ్చి స్నేహించుట	...	40
బ్రహ్మయనుజ్ఞవలన శేషుఁడు భూభారంబు దాల్చుట	...	42
వాసుకి తల్లిశాపంబునకు వగచుట	...	,,
జరత్కారునిచరిత్రము	...	43
జరత్కారుండు వివాహంబు చేసికొనఁ బూనుట	...	45
జనమేజయునకుఁ బరీక్షిత్తుశాపకారణంబు మంత్రులు చెప్పుట	...	46
కాశ్యపునకుఁ దక్షకుఁడు గోరినధనం బిచ్చి మరల్చుట	...	49

		పుట.
తక్షకవిషాగ్నిచే బరీక్షితుండు హర్మ్యంబుతోడ దగ్ధుం డగుట	...	50
జనమేజయమహారాజు సర్పయాగము సేయుట	...	,,
ఆస్తీకుండు సర్పయాగంబు నివారించుట	...	53

ఆదిపర్వము - తృతీయాశ్వాసము.

వ్యాసుఁడు జనమేజయునకు భారతకథం దెలుప వైశంపాయను నియోగించుట	...	56
భారతమహిమము	...	57
పాండవధార్తరాష్ట్రుల భేదకారణసంగ్రహము	...	,,
ఉపరిచరవసుమహారాజువృత్తాంతము	...	59
మత్స్యగంధివృత్తాంతము	...	61
శ్రీవేదవ్యాసమునీంద్రునియవతారము	...	62
భీష్మాదివీరులు దేవదానవాదులయంశంబువలనఁ బుట్టుట	...	63
దేవదానవప్రముఖులయుత్పత్తిక్రమము	...	64
దేవదానవాద్యంశములచే భూమియందుఁ బుట్టినవారిక్రమము	...	67
కౌరవవంశవివరణము	...	69
యయాతిమహారాజుచరిత్రము	...	70
కచుండు దానవహతుండై మృతసంజీవనిచే బ్రదుకుట	...	72
దేవయానియుఁ గచుండు నొకరినొకరు శపియించుకొనుట	...	74
యయాతి నూతం బడినదేవయాని నుద్ధరించుట	...	,,
శర్మిష్ఠ దాసి యై దేవయానిం గొలుచుట	...	76
యయాతిమహారాజు దేవయానిని వివాహం బగుట	...	77
యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట	...	79
శుక్రుఁడు యయాతికి శాపం బిచ్చుట	...	80
యయాతి యదుప్రముఖులకు శాపం బిచ్చుట	...	81
యయాతి పూరునకు బోధించిననీతులు	...	82
ఇంద్రుండు యయాతిని స్వర్గలోకభ్రష్టునిఁ జేయుట	...	83

ఆదిపర్వము - చతుర్థాశ్వాసము.

శకుంతల దుష్యంతునకుఁ దనజన్మక్రమం బెఱిఁగించుట	...	89
దుష్యంతుండు శకుంతలను వివాహంబు సేసికొనఁ గోరుట	...	92
కణ్వమహాముని శకుంతలను దుష్యంతుపాలికిం బంపుట	...	94
గంగాశంతనులసమయము	...	102
గంగ భీష్మునిం దెచ్చి శంతనున కిచ్చుట	...	104
సాల్వుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట	...	108
దీర్ఘతమునివృత్తాంతము	...	110
ధృతరాష్ట్ర పాండురాజులజననము	...	114

పుట.

ఆదిపర్వము - పంచమాశ్వాసము.

ధృతరాష్ట్రపాండుకుమారులు పెరుఁగుట ... 117
ధృతరాష్ట్రుఁడు గాంధారిని వివాహంబు సేసికొనుట ... 118
కుంతిచరిత్రము ... 119
కర్ణుఁడు జనియించి సూతగృహంబు సేరుట ... 120
పాండురాజు వివాహమై దిగ్విజయము సేయుట ... 121
పాండురాజుసత్కృత్యములు ... 122
వేఁటవోయినపాండురాజునకు శాపంబు గలుగుట ... ”
పాండురాజు శతశృంగంబునందుఁ దపోవృత్తి నుండుట ... 124
వ్యుషితాశ్వుం డనురాజువృత్తాంతము ... 126
కుంతీదేవియందు ధర్మరాజుజననము ... 128
దుర్యోధనాదులజననము ... 130
ఇంద్రప్రసాదంబునఁ గుంతి కర్జునుఁ డుదయించుట ... 131
మాద్రికి నకులసహదేవులు పుట్టుట ... 132
వసంతవర్ణనము ... 133
పాండురాజుమరణము ... 134
పాండవులు హస్తిపురంబు సేరుట ... 135
దుర్యోధనుఁడు భీమునిఁ జంపింపఁ దివురుట ... 137
కృపాచార్యులజన్మవృత్తాంతము ... 139
ద్రోణాచార్యులజన్మవృత్తాంతము ... ”
ద్రోణుఁడు హస్తిపురంబునకు వచ్చుట ... 141
ఏకలవ్యుం డనువాఁడు ద్రోణునారాధించి విలువిద్యగరచుట ... 144
ద్రోణుఁ డస్త్రవిద్యం దనశిష్యులఁ బరీక్షించుట ... 145

ఆదిపర్వము - షష్ఠాశ్వాసము.

కుమారాస్త్రవిద్యాసందర్శనకథాప్రారంభము ... 148
భీమదుర్యోధనులు దమగదాకౌశలంబు సూపుట ... 150
అర్జునుండు దనయస్త్రవిద్యాకౌశలంబు సూపుట ... 151
కర్ణార్జునులద్వంద్వయుద్ధము ... 152
కౌరవపాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుం బట్టఁ జనుట ... 155
అర్జునుఁడు ద్రుపదుం బట్టి కట్టి తెచ్చుట ... 157
దుర్యోధనుఁడు దండ్రితోఁ దనమనోదుఃఖంబు చెల్పుట ... 160
ధృతరాష్ట్రుండు పాండవుల వారణావతనగరంబునకుం బోవ నియమించుట ... 162
పాండవులు జననీసహితంబుగా వారణావతంబుఁ జేరుట ... 164
లాక్షాగృహదహనము ... 166

		పుట.
పాండవులు లక్కయింటఁ జచ్చిరని ధృతరాష్ట్రుండు దుఃఖించుట	...	167
భీముఁడు నిద్రితులైనజననీసోదరులం జూచి చింతిల్లుట	...	168
హిడింబ భీమసేనునిం జూచి మోహించుట	...	170
భీమసేనహిడింబాసురులయుద్ధము	...	171
పాండవులకు వ్యాసుఁడు హితోపదేశంబు సేయుట	...	174
హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట	...	175
భీమసేనుఁడు బకాసురుం జంపుట	...	182

ఆదిపర్వము - సప్తమాశ్వాసము.

ధృష్టద్యుమ్నద్రౌపదుల యుత్పత్తివృత్తాంతము	...	184
ద్రౌపదీవివాహప్రయత్నము	...	186
పాండవులు ద్రుపదపురంబున కరుగుచు వ్యాసమహర్షిం గనుట	...	188
అర్జునుఁ డంగారపర్ణుని జయించుట	...	,,
తపతీసంవరణోపాఖ్యానము	...	192
సంవరణుండు దపతిం జూచి మోహించుట	...	,,
అంగారపర్ణుఁ డర్జునునకు వసిష్ఠమహిమ సెప్పుట	...	195
శక్తిమహాముని కల్మాషపాదుని శపియించుట	...	196
వసిష్ఠువలనఁ గల్మాషపాదుండు శాపవిముక్తిఁ బొందుట	...	199
పితృదేవత లార్వ్యని శాంతచిత్తునిఁ జేయుట	...	201
పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరియించుట	...	203
అర్జునుఁడు మత్స్యయంత్రంబుఁ దెగ నేయుట	...	206
అర్జునుండు కర్ణునితో యుద్ధంబు సేసి జయించుట	...	208
అర్జునుఁడు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట	...	209
పాండవులు ద్రుపదమహారాజుగృహంబునకుఁ బోవుట	...	212
వ్యాసమహాముని ద్రుపదునియొద్దకు వచ్చుట	...	214
ద్రుపదునకు వేదవ్యాసుండు పంచేంద్రోపాఖ్యానంబు సెప్పుట	...	215
ద్రౌపదీవివాహమహోత్సవము	...	218

ఆదిపర్వము - అష్టమాశ్వాసము.

పాండవులు ద్రుపదరాజుపురంబున నిష్టోపభోగంబు లనుభవించుచు సుఖం బుండుట	...	220
దుర్యోధనుఁడు దండ్రితో నాలోచించుట	...	221
భీష్మద్రోణులు దుర్యోధనునకు బుద్ధి సెప్పుట	...	224
పాండవులు హస్తిపురంబునకు వచ్చుట	...	227
విశ్వకర్మ యింద్రప్రస్థపట్టణమును నిర్మించుట	...	228
సుందోపసుందోపాఖ్యానము	...	231
సుందోపసుందు లొండొరులతోఁ బోరి చచ్చుట	...	233

		పుట.
అర్జునుండు తీర్థయాత్రకుం జనుట	...	234
అర్జునుండు చిత్రాంగదను వివాహం బగుట	...	237
అర్జునుండు ద్వారకానగరంబునకుఁ జనుట	...	239
అర్జునుండు యతిరూపంబున సుభద్రకడ నుండుట	...	241
అర్జునుఁడు సుభద్రను వివాహం బగుట	...	243
అర్జునుఁడు సుభద్రాసహితుండై యింద్రప్రస్థపురంబునకుఁ జనుట	...	244
శ్వేతకి యనురాజర్షి వృత్తాంతము	...	248
అగ్నిదేవుండు కృష్ణార్జునులకుఁ జక్రకార్ముకాదు లొసంగుట	...	249
కృష్ణార్జును లగ్నిహోత్రునిచే ఖాండవంబు దహింపఁ జేయుట	...	250
ఇంద్రుఁడు కృష్ణార్జునులతోఁ బోరుట	...	252
మందపాలోపాఖ్యానము	...	253
ఇంద్రుం డర్జునునకు నాగ్నేయవారుణవాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చుట	...	256

సభాపర్వము - ప్రథమాశ్వాసము.

మయుం డొక్కసభను నిర్మించి ధర్మజున కిచ్చుట	...	257
నారదుఁడు పాండవులయొద్దకు వచ్చుట	...	260
నారదుఁడు ధర్మరాజును రాజనీతివిషయములం గొన్నిటి నడుగుట	...	,,
ఇంద్రసభావర్ణనము	...	263
యమసభావర్ణనము	...	264
వరుణసభావర్ణనము	...	,,
కుబేరసభావర్ణనము	...	,,
బ్రహ్మసభావర్ణనము	...	265
హరిశ్చంద్రుమాహాత్మ్యము	...	266
ధర్మరాజు నారదవచనప్రబోధితుం డై రాజసూయయజ్ఞంబు సేయుటకు నాలోచించుట		267
కృష్ణుఁ డింద్రప్రస్థపురంబునకు వచ్చుట	...	268
భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గల్గించుట	...	270
జరాసంధునియొద్దకుఁ జండకౌశికుండు వచ్చుట	...	273
కృష్ణ భీమపార్థులు జరాసంధుఁ జంపఁ బోవుట	...	275
జరాసంధుఁడు కృష్ణభీమసేనార్జునుల కెదురువచ్చుట	...	276
భీమసేనజరాసంధులమల్లయుద్ధము	...	278
అర్జునుం డుత్తరదిగ్విజయంబు సేయుట	...	281
భీమసేనుండు పూర్వదిగ్విజయంబు సేయుట	...	,,
సహదేవుండు దక్షిణదిగ్విజయంబు సేయుట	...	,,
నకులుఁడు పశ్చిమదిగ్విజయంబు సేయుట	...	286
రాజసూయము సేయుమని ధర్మజున కతనియాప్తులు సెప్పుట	...	287
ధర్మరాజు రాజసూయంబు సేయ నారంభించుట	...	288

పుట.

సభాపర్వము - ద్వితీయాశ్వాసము.

ధర్మజుండు కృష్ణున కర్ఘ్యం బిచ్చుట ... 291
శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట ... 292
భీమునకు భీష్ముండు శిశుపాలునివృత్తాంతంబు సెప్పుట ... 297
చక్రాయుధముచే శిశుపాలుండు చచ్చుట ... 299
పాండవసభామహిమకు దుర్యోధనుండు లజ్జితుం డగుట ... 301
దుర్యోధనుని దురాలోచనము ... 302
విదురుఁడు ధృతరాష్ట్రునితో జూద మాడఁ దగ దని చెప్పుట ... 306
విదురుఁడు ధర్మరాజుం దోడ్కొని వచ్చుట ... 308
ధర్మరాజు శకునితో జూదం బాడుట ... 310
ప్రాతికామి ద్రౌపదిని సభకుఁ దోడ్కొనివచ్చుట ... 314
దుశ్శాసనుండు ద్రౌపది గట్టినపుట్టం బొలుచుట ... 317
ధృతరాష్ట్రుండు ద్రౌపది గోరినవరంబు లిచ్చుట ... 320
ధర్మరాజు శకునితో రెండవమాఱు జూదం బాడుట ... 323
విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవు లడవికిఁ బోయినరీతి సెప్పుట ... 325

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - ప్రథమాశ్వాసము.



మంగళశ్లోకము.

వాణీ గిరిజా శ్చిరాయ దధతో వక్షో ముఖాజ్జేషు యే
లోకానాం స్థితిమావహ న్త్యవిహతాం స్త్రీపుంసయోగోద్భవామ్,
తే వేదత్రయమూర్తయ స్త్రిపురుషా స్సంపూజితా వస్సురై
ర్భూయాసుర్గి పురుహోత్త మామ్బుజభవ శ్రీకన్ధరా శ్శ్రేయసే. 1

అవతారిక.

వ. అని సకలభువనరక్షణ[1]ప్రభువులై యాద్య లైనహరిహరహిరణ్యగర్భపద్మోమా వాణీపతుల స్తుతియించి తత్ప్రసాదసమాసాదితనిత్యప్రవర్ధమాన [2]మహామహీ రాజ్యవిభవుండును నిజభుజవిక్రమవిజితారాతిరాజనివహుండును నఖిలజగ జ్జేగీయమాననా[3]నాగుణరత్నరత్నాకరుండును నై పరఁగుచున్న రాజరాజ నరేంద్రుండు. 2

ఉ. రాజకులైకభూషణుఁడు రాజమనోహరుఁ డన్యరాజతే
జోజయశాలిశౌర్యుఁడు విశుద్ధయశశ్శరదిందుచంద్రికా
రాజితసర్వలోకుఁ డపరాజితభూరిభుజాకృపాణధా
రాజలశాంతశాత్రవపరాగుఁడు రాజమహేంద్రుఁ డున్నతిన్. 3

క. విమలాదిత్యతనూజుఁడు, విమలవిచారుఁడు గుమారవిద్యాధరుఁ డు
త్తమచాళుక్యుఁడు వివిధా,గమ[4]విహితశ్రముఁడు తుహినకరుఁ డురుకాంతిన్. 4

చ. ఘనదురితానుబంధకలికాలజదోషతుషారసంహతిం
దనయుదయప్రభావమున దవ్వుగఁ జోపి జగజ్జనానురం

---

1 ప్రశస్తు. 2 మహారాజ్య. 3 నానూనగుణసుగుణ. 4 విజిత.

[1]జన మగురాజ్యసంతతవసంతనితాంతవిభూతి నెంతయుం
దనరుఁ జళుక్యమన్మథుఁడు ధర్మనిబద్ధదయార్ద్రబుద్ధి యై. 5

ఉ. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునఁ మనీషివి
ద్యాశ్రమతత్త్వవిత్త్వమున దానగుణాభిరతిఁ సమస్తవ
ర్ణాశ్రమధర్మరక్షణమహామహిమఁ మహి నొప్పు సర్వలో
కాశ్రయుఁ డాదిరాజనిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్. 6

సీ. నిజమహీమండలప్రజఁ బ్రీతిఁ బెంచుచుఁ బరమండలంబులధరణిపతుల
నదిమి కప్పంబుల ముదమునొందఁ గొనుచును బలిమి నీయని[2]భూమివలయపతుల
నుక్కడఁగించుచు దిక్కులఁ దనయాజ్ఞ వెలిఁగించుచును విప్రకులము నెల్లఁ
బ్రోచుచు శర ణన్నఁ గాచుచు భీతుల నగ్రజన్ములకు ననుగ్రహమునఁ
ఆ. జారుతరమహాగ్రహారంబు లిచ్చుచు, దేవభోగముల మహావిభూతిఁ
దనరఁ జేయు [3]చిట్లు మనుమార్గుఁ డగువిష్ణువర్ధనుండు వంశవర్ధనుండు. 7

వ. అఖిలజలధివేలావలయవలయితవసుమతీవనితావిభూషణంబైన వేఁగీదేశంబునకు
నాయకరత్నంబునుం బోనిరాజమహేంద్రపురంబునందు మహేంద్రమహి
మతోఁ బరమానందంబున ననవరతమహామహీరాజ్యసుఖంబు లనుభవించుచు
సకలభువనలక్ష్మీవిలాసనివాసం బయినరమ్యభర్మహర్మ్యతలంబున మంత్రి పురో
హిత సేనాపతి దండనాయక దౌవారిక మహాప్రధానానంతసామంతవిలాసినీ
పరివృతుండయి యపారశబ్దశాస్త్రపారగు లైనవైయాకరణులును భారతరామా
యణాద్యనేకపురా[4]ణప్రవీణు లైనపౌరాణికులును మృదుమధుర [5]రసభావ
భాసురనవార్థవచనరచనావిశారదు లయినమహాకవులును వివిధతర్కవిగాహిత
సమస్తశాస్త్ర[6]సాగరసారగరీయఃప్రతిభు లైనతార్కికులును వైణికగాయకులును
నాదిగాఁ గలుగువిద్వజ్జనంబులు పరివేష్టించి కొలువ విద్యావిలాసగోష్ఠి సుఖోప
విష్టుం డయి యిష్టకథావినోదంబుల నుండి యొక్కనాఁడు. 8

సీ. తనకులబ్రాహ్మణు ననురక్తు నవిరళజపహోమతత్పరు విపులశబ్ద
శాసను సంహితాభాష్యసు బ్రహ్మాండాదినానాపురాణవిజ్ఞాననిరతుఁ
బాత్రు నాపస్తంబసూత్రు ముద్గలగోత్రజాతు సద్వినుతావదాతచరితు
లోకజ్ఞు నుభయభాషాకావ్యరచనాభి[7]శోభితు సత్ప్రతిభాభియోగ్య
ఆ. నిత్యసత్యవచను మత్యమరాధిపా,చార్యు సుజను నన్నపార్యుఁ జూచి
పరమధర్మ[8]విదుఁడు వరచళుక్కాన్వయా, భరణుఁ డిట్టు లనియెఁ గరుణతోడ. 9

చ. విమలమతిం బురాణములు వింటి ననేకము లర్థధర్మశా
స్త్రములతెఱుం గెఱింగితి సుదాత్తరసాన్వితకావ్యనాటక

---

1 జనముగ రాజ్య. 2 ధరా. 3 నిట్లు. 4 ణేతిహాసచాతురీధురీణు. 5 చిత్రవిస్తరనవ రసభావభాసురకవితారచనా. 6 ప్రతిభాభాసితు. 7 శోభినిజప్రతి. 8 పరుఁడు.

క్రమములు పెక్కు సూచితి జగత్పరిపూజ్యము లైనయీశ్వరా
గమములయందు నిల్పితిఁ బ్రకాశముగా హృదయంబు భక్తితోన్. 10

వ. అయినను వాహృదయంబున ననవరతంబును శ్రీమహాభారతంబునందలియభి
ప్రాయంబు విన [1]నభిలాష పెద్ద [2]యై యుండు. 11

మ. ఇవి యేనుఁ సతతంబు నా[3]యెడఁ గరం బిష్టంబు లై యుండుఁ బా
యవు భూదేవకులాభితర్పణమహీయగ్రీతియుఁ భారత
శ్రవణాసక్తియుఁ బార్వతీపతిపదాబ్జధ్యానపూజామహో
త్సవముఁ సంతతదానశీలతయు శశ్వత్సాధుసాంగత్యమున్. 12

వ. మఱి యదియునుం గాక. 13

చ. హిమకరుఁ దొట్టి పూరుభరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పినయస్మదీయవం
శమునఁ బ్రసిద్ధు లై విమలసద్గుణశోభితు లైనపాండవో
త్తములచరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెమ్మెయిన్. 14

చ. అమలసువర్ణశృంగఖుర మై కపిలం బగుగోశతంబు ను
త్తమబహువేదవిప్రులకు దానము [4]నేసినతత్ఫలంబు త
థ్యమ సమకూరు భారతకథాశ్రవణాభిరతిఁ మదీయచి
త్తము ననిశంబు భారతకథాశ్రవణ [5]ప్రవణంబ కావునన్. 15

క. జననుతకృష్ణద్వైపా,యనమునివృషభాభిహితమహాభారతబ
ద్ధనిరూపితార్థ మేర్పడఁ, దెనుఁగున రచియింపు మధికధీయుక్తిమెయిన్. 16

క. బహుభాషల బహువిధముల, బహుజనములవలన వినుచు భారతబద్ధ
స్పృహ లగువారికి నెప్పుడు, బహుయాగంబులఫలంబు పరమార్థ [6]మగున్. 17

వ. అని యానతిచ్చిన విని యక్కవివరుం డి ట్లనియె. 18

చ. అమలినతారకాసముదయంబుల నెన్నను సర్వవేదశా
స్త్రములయశేషసారము ముదంబునఁ బొందను బుద్ధిబాహువి
క్రమమున దుర్గమార్థజలగౌరవభారత[7]భారతీసము
द्रमुఁ దజీయంగ నీఁదను విధాతృన కైనను నేరఁ బోలునే. 19

వ. అయినను దేవా నీయనుమతంబున విద్వజ్జనంబులయనుగ్రహంబునంజేసి నా
నేర్పువిధంబున నిక్కావ్యంబు రచియించెద నని తొడంగి. 20

తరలము. హరిహరాజగజాననార్కషడాస్యమాతృసరస్వతీ
గిరిసుతాదికదేవతాతతికిఁ నమస్కృతి నేసి దు

---

1 నర్థి. 2 యుం గలిగియుండు. 3 యెడ. 4 నేసినఁ దత్ఫలంబు. 5 ప్రవణంబు.
6 మిలన్. 7 వాహినీ.

ర్భరతపోవిభవాధికు గురుపద్మవిద్యకు నాద్యు నం
బురుహగర్భనిభుం బ్రచేతసుపుత్రు భక్తిఁ దలంచుచున్. 21

ఉ. భారతభారతీశుభగభస్తిచయంబులఁజేసి ఘోరసం
సారవికారసంతమసజాలవిజృంభము [1]వాపి సూరిచే
తోరుచిరాబ్జబోధనరతుం డగు[2]దివ్యపరాశరాత్మజాం
భోరుహమిత్రుఁ గొల్చి మునిపూజితు భూరియశోవిరాజితున్. 22

వ. మఱియును. 23

చ. పరమవివేకసౌరభవిభాసితసద్గుణపుంజవారిజో
త్కరరుచిరంబు లై సకలగమ్యసుతీర్థము లై మహామనో
హరసుచరిత్రపావనపయఃపరిపూర్ణము లైనసత్సభాం
తరసరసీవనంబుల ముదం బొనరం గొనియాడి వేడుకన్. 24

ఉ. పాయక పాకశాసనికి భారతశిఘోరరణంబునందు నా
రా[4]యణునట్లు వాసిగ ధరామరవంశవిభూషణుండు నా
రాయణభట్టు వాజ్మయధురంధరుఁడుం దన కిష్టుఁడుఁ గ సహా
ధ్యాయుఁడు నైనవాఁ డభిమతస్థితిఁ దో డయి నిర్వహింపఁగాన్. 25

ఉ. సారమతిం గవీంద్రులు ప్రసన్నకథా[5]కలితార్థ[6]యుక్తి లో
నారసి మేలు నా నితరు లక్షరరమ్యత నాదరింప నా
నారుచిరార్థసూక్తినిధి నన్నయభట్టు తెనుంగునఁ మహా
భారతసంహితారచనబంధురుఁ డయ్యె జగద్ధితంబుగాన్. 26

భారతకథాప్రస్తావన.

వ. తత్కథాప్రారంభం బెట్టి దనిన. 27

సీ. నైమిశారణ్యపుణ్యక్షేత్రమునఁ గులపతి శౌనకుం డనుపరమమౌని
బ్రహ్మర్షిగణసమువాసితుండై సర్వలోకహితార్థంబు లోకనుతుఁడు
ద్వాదశవార్షికోత్తమసత్రయాగంబు మొగిఁ జేయుచున్న నమ్మునులకడకు
వచ్చి తా నుగ్రశ్రవసుఁ డనుసూతుఁడు రోమహర్షణి సుపౌరాణికుండు

ఆ. పరమభక్తితోడఁ బ్రణమిల్లి యున్న న,క్కథకువలన మునినికాయమెల్ల
వివిధపుణ్యకథలు వినువేడ్క నతనిఁ బూ,జించి రపరిమితవిశేషవిధుల. 28

వ. అక్కథకుండు వెండియు నమ్మునిసంఘంబునకు నమస్కారంబునేసి యనేక
పురాణ పుణ్యకథాకథనపటిష్ఠుండ వ్యాసశిష్యుం డైనరోమహర్షణునకుఁ బుత్రుండ
నావలన నెక్కథ విన వలతు రనిన నమ్మును లతని కిట్లనిరి. 29

క. ఏయది హృద్య మపూర్వం, బేయది యొద్దాని వినిన నెఱుక సమగ్రం

---

1 బాచి. 2 దివ్యుఁ బరాశరా. 3 భార. 4 యణుఁ డట్లు. 5 కవితార్థ. 6 యుక్తితో.

బైయుండు నఘనిబర్హాణ, మేయది యక్కథయ వినఁగ నిష్టము మాకున్. 30

వ. అనిన నుగ్రశ్రవసుం డట్లని మీకు నభిమతం బైనపుణ్యకథఁ జెప్పెద దత్తా వధానుల రై వినుం డని శౌనకాదిమహాములకు కిట్లని చెప్పం దొడంగె నాది యుగంబునందుఁ గృష్ణద్వైపాయనుం డనుబ్రహ్మర్షి తొల్లి వేదంబు లేకీభూతం బులై యేర్పడకున్న ఋగ్యజుస్సామాథర్వంబులుగా విభాగించి తనశిష్యు లయినపైలవైశంపాయనసుమంతుజైమినులం బంచి క్రమంబునఁ జతుర్వేద సూత్రంబులఁ జేయించి వేదవ్యాసుండై నిజతపోమహత్త్వంబునం జేసి బ్రహ్మ చేత ననుజ్ఞాతుండై యష్టాదశపురాణంబులును నీతిధర్మశాస్త్రార్థతత్త్వంబు లును జతుర్వేదవేదాంతాభిప్రాయంబులును జతుర్వర్గవర్గానుబంధబంధురకథేతి హాసంబులును జతుర్యుగమహర్షి రాజవంశచరితంబులును జతుర్వర్ణాశ్రమ ధర్మక్రమంబులును జతుర్ముఖప్రముఖనిఖిలసురమునిగణ[2]పూజితుం డైనశ్రీ కృష్ణునిమాహాత్మ్యంబును బాండవాదిభారతవీరుల మహా[3]గుణంబులును దన విమలజ్ఞానమయం బైనవాగ్దర్పణంబునం దేర్పడ వెలుంగు చుండ. 31

సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని యథార్థవిదులు వేదాంత మనియు
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రం బని కవివృషభులు మహాకావ్య మనియు
లాక్షణికులు సర్వ[4]లక్ష్యసంగ్రహ మని యైతిహాసికు లితిహాస మనియుఁ
బరమపౌరాణికుల్ బహుపురాణసముచ్చయం బని మహిఁ గొనియాడుచుండ

ఆ. వివిధవేదతత్త్వ[5]వేది వేదవ్యాసుఁ, డాదిమునిపరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీన మై, పరఁగుచుండఁ జేసె భారతంబు. 32

పర్వానుక్రమణిక.

వ. అదియునుం బౌష్యంబు, పౌలోమం, బాస్తీకం, బాదివంశావతారంబు, సంభవ పర్వంబు, జతుగృహదాహంబు, [6]హైడింబంబు, బకవధ, చైత్రరథంబు, ద్రౌపదీస్వయంవరంబు, [7]వైవాహికంబు, విదురాగమనంబు, రాజ్యార్ధలాభం, బర్జునతీర్థయాత్ర, సుభద్రాకల్యాణంబు, హరణహారిక, ఖాండవదహనంబు, మయదర్శనంబు, సభాపర్వంబు, మంత్రపర్వంబు, జరాసంధవధ, దిగ్విజయంబు, రాజసూయం, బర్ఘ్యాభిహరణంబు, శిశుపాలవధ, ద్యూతం, బనుద్యూతం, బారణ్యంబు, కిమ్మీరవధ, యింద్రకీలాభిగమనంబు, కైరాతంబు, [8]ధర్మజతీర్థ యాత్ర, జటాసురవధ, యక్షయుద్ధం, [9]బాజగరంబు, మార్కండేయోపాఖ్యా నంబు, సత్యాద్రౌపదీసంవాదంబు, [10]ఘోషయాత్ర ప్రాయోపవేశంబు, [11]వ్రీహి

---

1 కథయ చెప్పెద. 2 కీర్తితుం. 3 రణంబును. 4 లక్షణంబనియును; లక్షణనిధియని. 5 విదుఁడు. 6 విదురోపదిష్టద్వారంబునఁ బాండవాపక్రమంబు హైడింబంబు. 7 పంచేంద్రో పాఖ్యానంబు వైవాహికంబు. 8 ఇంద్రలోకాభిగమనంబు. 9 నివాతకవచయుద్ధం బాజగ రంబు. 10 ఇంద్రద్యుమ్నవృత్తాంతంబు ఘోషయాత్ర. 11 నలోపాఖ్యానంబు.

ద్రోణకాఖ్యానంబు, ద్రౌపదీహరణంబు, కుండలాహరణం, బారణేయంబు, వైరాటంబు, కీచకవధ, గోగ్రహణం, బభిమన్యువివాహం, బుద్యోగంబు, సంజయయానంబు, ధృతరాష్ట్రప్రజాగరణంబు, సానత్సుజాతంబు, యానసంధి, భగవదాఖ్యానంబు, సేనానిర్యాత్ర, యులూకదూతాభిగమనంబు, సమరథాతిరథ సంఖ్యానంబు, కర్ణభీష్మవివాదం, బంబోపాఖ్యానంబు, జంబూషండవినిర్మాణంబు, భూమిపర్వంబు, భీష్మాభిషేకంబు, భగవద్గీత, భీష్మవధ, ద్రోణాభిషేకంబు, సంశప్తకవధ, యభిమన్యువధ, ప్రతిజ్ఞాపర్వంబు, జయద్రథవధ, ఘటోత్కచవధ, ద్రోణవధ, నారాయణాస్త్రప్రయోగంబు, కర్ణపర్వంబు, శల్యపర్వంబు, హ్రదప్రవేశంబు, గదాయుద్ధంబు, సారస్వతంబు, సౌప్తికపర్వం, బైషీకంబు, జలప్రదానంబు, స్త్రీపర్వంబు, శ్రాద్ధపర్వంబు, రాజ్యాభిషేకంబు, చార్వాకనిగ్రహంబు, గృహప్రవిభాగంబు, శాంతిపర్వంబు, రాజధర్మానుకీర్తనం, బాపద్ధర్మంబు, మోక్షధర్మం, బానుశాసనికంబు, భీష్మస్వర్గారోహణం, బాశ్వమేధికం, బనుగీత, యాశ్రమవాసంబు, పుత్రసందర్శనంబు, నారదాగమనంబు, మౌసలంబు, మహాప్రస్థానికంబు, స్వర్గారోహణంబు, [1]హరివంశంబు, భవిష్యత్పర్వంబు ననుశతపర్వంబులు గలిగి. 33

సీ. ఆయురర్థులకు దీర్ఘాయురవాప్తియు నర్థార్థులకు విపులార్థములును
ధర్మార్థులకు నిత్యధర్మసంప్రాప్తియు వినయార్థులకు మహావినయమతియుఁ
బుత్రార్థులకు బహుపుత్రసమృద్ధియు సంపదర్థుల కిష్టసంపదలును
గావించు నెప్పుడు భావించి వినుచుండువారల కిమ్మహాభారతంబు

ఆ. భక్తియుక్తు లైన[2]భాగవతులకు శ్రీవల్లభుండు భక్తవత్సలుండు
భవభయంబు లెల్లఁ బాపి యిష్టార్థసంసిద్ధిఁ గరుణతోడఁ జేయు [3]నట్లు. 34

పర్వసంగ్రహము.

వ. మఱియుఁ బౌష్యదంకమాహాత్మ్యంబును, భృగువంశకీర్తనంబును, నాగగరుడసంభవంబును, సముద్రమథనంబు, నుచ్చైశ్శ్రవోజన్మంబును, సౌపర్ణోపాఖ్యానంబును, నాస్తీకచరితంబును, జనమేజయసర్పయాగంబును, శ్రీమహాభారతకథాశ్రవణప్రవృత్తియు, వ్యాసజన్మంబును, దేవదైత్యదానవమునియక్షపక్షిగంధర్వాదినానావిధభూతసంభవంబును, దదంశావతారంబును, రాజవంశానుకీర్తనంబును, యయాతిచరితంబును, భారతవంశానుకీర్తనంబును, గంగాశంతనుసమాగమంబును, వసూత్పత్తియు, స్వర్గగమనంబును, దదంశసంభూతంబున గాంగేయజన్మంబును, దబ్రాహ్మ్యనివర్తనంబును, బ్రహ్మచర్యప్రతిజ్ఞాపరిపాలనంబును, సత్యవతీవివాహంబును, జిత్రాంగదవిచిత్రవీర్యజన్మంబును, జిత్రాం

1 హరివంశంబు ఖిలసంజ్ఞికపురాణంబు. 2 భాగ్యవంతులకు. 3 చుండు. 4 తంక; త్తంక.

గదరాజ్యాభిషేకంబును, జిత్రాంగదమరణానంతరంబున భీష్ముండు విచిత్రవీర్యుం
గౌరవరాజ్యంబున నభిషిక్తుం జేయుటయు, వానిపరోక్షంబునఁ గృష్ణద్వైపా
యనమునివలన ధృతరాష్ట్రపాండురాజులజన్మంబు, నాణిమాండవ్యోపాఖ్యా
నంబును, ధర్ముండు మాండవ్యశాపంబున శూద్రయోనియందు విదురుండై
పుట్టుటయును, ధృతరాష్ట్రపాండురాజుల వివాహంబును, బాండవధార్తరాష్ట్ర
సంభవంబును, బాండునిర్యాణంబును, గృపద్రోణజన్మకథనంబును, గుమా
రాస్త్రనిదాగ్రహణంబును, గుమారాస్త్రసందర్శనంబును, గర్ణార్జునులపర
స్పరక్రోధంబును, ద్రుపదగ్రహణమోక్షణంబును, యుధిష్ఠిరయౌవరాజ్యాభిషి
క్తుం జేయుటయు, దురోధనుదుర్మంత్రంబును, వారణావతయాత్రయు, జతు
గృహదాహంబును, విదురోపదిష్టద్వారంబునఁ బాండవాపక్రమణంబును,
హిడింబాదర్శనంబును, హిడింబువధయును, ఘటోత్కచసంభవంబును, బాండ
వుల కేకచక్రాపురంబున విప్రగృహంబున నజ్ఞాతచర్యయు, బకవధయును, ధృష్ట
ద్యుమ్నద్రౌపదీజన్మకథనంబును, గృష్ణద్వైపాయనసందర్శనంబును, గంగా
తీరంబున నంగారపర్ణ నర్జునుండు జయించుటయుఁ, దాపత్యవసిష్ఠోర్వోపాఖ్యా
నంబును, బాండవులు పాంచాలదేశంబునకుం జనుటయు, ద్రౌపదీస్వయంవరం
బును, బంచేంద్రోపాఖ్యానంబును, ద్రౌపదీవివాహంబును, విదురాగమనం
బును, గృష్ణసందర్శనంబును, రాజ్యార్ధలాభంబును, ఖాండవప్రస్థనివాసంబును,
సుందోపసుందోపాఖ్యానంబును, నారదువచనంబున ద్రౌపదియందు సమయ
క్రియయును, నర్జునుతీర్థాభిగమనంబును, నులూపీసమాగమంబును, జిత్రాంగద
యందు బభ్రువాహనుజన్మంబును, ద్వారకాగమనంబును, వాసుదేవాను
మతంబున నర్జునుఁడు సుభద్ర వివాహం బగుటయు, సుభద్రాహరణంబును,
హరణహారికయు, నభిమన్యుసంభవంబును, గాండీవదేవదత్తదివ్యరథాశ్వలాభం
బును, ఖాండవదహనంబు, నగ్నిభయంబునవలన మయభుజంగమోక్షణంబును,
మందపాలోపాఖ్యానంబును ననువృత్తాంతంబుల నొప్పి తొమ్మిదివేలుం దొమ్మ
న్నూటయెనుబదినాలుగు శ్లోకంబులు గలిగి. 35

క. మదిఁ బౌష్యపర్వ మూహిగఁ, బదునేనిమిదిపర్వములను బర్వి మనగ్రీ
తిద మగుచు నాదిపర్వం, బది వినఁగా నొప్పు భారతాద్యం బగుచున్. 36

వ. మఱియు ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ, గింకరదర్శనంబును, నారదువలన
లోకపాలసభాశ్రవణంబును, రాజసూయమహాధ్వరారంభంబును, జరాసంధ
వధయును, గిరివ్రజనిరుద్ధులైనరాజులఁ గృష్ణుండు విడిపించుటయును, దిగ్విజ
యంబును, రాజసూయంబు, నర్ఘ్యాభిహరణంబును, శిశుపాలవధయును, రాజ
సూయవిభూతికి దుగిఖితుండై సభాస్ఖలితుండై యున్నదురోధనుం జూచి
ద్రౌపదీభీమసేనులు నగుటయును, దత్కారణంబున జూదం బాడుటయు,

నందు శకునికైతవంబున ధర్మరాజపరాజయంబును, ద్యూతదుఃఖార్ణవమగ్నులైనపాండవులం బొంచాలి యుద్ధరించుటయును, బునర్ద్యూతపరాజితులైపాండవులు వనవాసగతు లగుటయు ననువృత్తాంతంబులనొప్పి నాలుగువేల్ మున్నూటపదునొకొండుశ్లోకంబులు గలిగి. 37

క. పర్వి సభాప్రభృతిగ నవ,పర్వములను విస్తరిల్లి పండితచేతో
నిర్వృతిఁ జేయుచు [1]రెండవ,పర్వము నా రమ్య మగు సభాపర్వ మిలన్. 38

వ. మఱియు మహారణ్యంబునందుఁ గిమ్మీరవధయును, గృష్ణపాంచాలాగమనంబును, సౌభకాఖ్యానంబును, యుధిష్ఠిరభీమసేనసంవాదంబును, గురూపదేశంబున నర్జునుండు దివ్యాస్త్రంబులు వడయఁ దపశ్చరణంబు సేయుటయు, నీశ్వరతోడి యుద్ధంబును, లోకపాలసందర్శనంబును, దివ్యాస్త్రలాభంబును, స్వర్గగమనంబును, నిట బృహదశ్వుం డనుమహాముని నిం గాంచుటయు, యుధిష్ఠిరాదుల పరిదేవనంబును, నలోపాఖ్యానంబును, దమయంతీపతివ్రతాస్తుతియు, యుధిష్ఠిరాదులకు నర్జునకుశలవార్త రోమశుండు సెప్పుటయును, ధర్మజుతీర్థాభిగమనంబును, జటాసురవధయును, బొంచాలీనియుక్తుండై భీముండు సౌగంధిక పుష్పాహరణార్థంబు గంధమాదనంబునందలికొలనికిఁ జని యందు మణిమంతుఁడు మొదలుగాఁ గల యక్షరాక్షసులం జంపుటయు, నాజగరంబు, నగస్త్యోపాఖ్యానంబును, వాతాపిభక్షణంబు, నపత్యార్థం బగస్త్యమహాముని లోపాముద్ర నభిగమించుటయు, శ్యేనకపోతంబు లైనయింద్రాగ్నులు శిబిమాంసంబు గొనుటయు, ఋశ్యశృంగుచరితంబును, బరశురామచరితంబును, గార్తవీర్యవధయును, మాంధాతృజన్మంబును, సౌకన్యాఖ్యానంబును, భార్గవుం డయిన చ్యవనుండు శర్యాతియజ్ఞంబున నాశ్వినుల సోమపీథులం జేసి వారిచేత జవ్వనంబు వడయుటయు, జంతూపాఖ్యానంబును, యజ్ఞపుత్త్రుం డైనసోమకుండు బహుపుత్రార్థంబు యజ్ఞంబుసేసి పుత్రశతంబును బడయుటయు, వంద్యష్టావక్రులవివాదంబును, సముద్రంబును జయించి తిత్తిరి యనుమహర్షి తనతండ్రిం బడయుటయు, దివ్యాస్త్రంబులు వడసి యర్జునుండు హిరణ్యపురనివాసులయినపౌలోమకాలకేయనివాతకవచాదులం జంపుటయు, గంధమాదనంబున కందఱుం గూడ వచ్చుటయు, మార్కండేయబహువిధోపాఖ్యానంబును, గృష్ణసందర్శనంబును, సత్యాద్రౌపదీసంవాదంబును, ఘోషయాత్రయుఁ, జిత్రసేనాదిగంధర్వులఁ బెక్కండ్ర జయించి దుర్యోధనుని విడిపించుటయు, దుర్యోధనుప్రాయోపవేశంబును, వ్రీహిద్రోణకాఖ్యానంబును, గలియుగధర్మంబును, వామాక్షీహరణంబును, నింద్రద్యుమ్నోపాఖ్యానంబును, సరస్వతీగీతయు, ధుంధుమారుచరితంబును, జయద్రథుం డాశ్రమాంతరంబున ద్రౌపది నపహా

1 రెండగు.

రించుటయు, భీముండు వానిం బరిభవించుటయు, నుద్దాలకోపాఖ్యానంబును, వైనతేయోపాఖ్యానంబును, శ్రీరామాయణకథయును, సావిత్ర్యుపాఖ్యానంబును, బాండవులు క్రమ్మఱి వైతవనంబునకు వచ్చుటయుఁ, గర్ణకవచకుండలంబు లింద్రుండు గొనుటయు, నారణేయోపాఖ్యానంబును, యముండు ధర్మజు ననుశాసించుటయు, యమువలన వరంబులు వడసి పాండవులు పశ్చిమదిక్కునకుం జనుటయు ననువృత్తాంతంబుల నొప్పి పదుమూఁడవేలు నాఱునూటయఱువది నాలుగుశ్లోకంబులు గలిగి. 39

క. ఆరణ్యపర్వ మనఁగా, నారణ్యప్రముఖపోడశాంతఃపర్వా
థార మయి సకలసూరిస,భారమ్యం [1]బగుతృతీయపర్వము వెలయున్. 40

వ. మఱియు విరాటనగరంబునకుం జనుచుండి తత్సమీపశమీవృక్షంబునఁ బాండవులు తమయాయుధంబులు నిక్షేపించి తమ్మెవ్వరు నెఱుంగకుండ విరాటుం గొలిచి యునికియు, నందు భీముండు సింహబలుం దొట్టి సకలకీచకుల వధించుటయు, గోగ్రహణంబునఁ గురుబలంబులనెల్ల నొక్కరుండ జయించి ధనంజయుండు గోగణంబులఁ గ్రమ్మరించుటయు, విరాటరాజపుత్రి యైనయుత్తర నభిమన్యుండు వివాహం బగుటయు ననువృత్తాంతంబుల నొప్పి మూఁడువేలు నేనూఱుశ్లోకంబులు గలిగి. 41

క. పర్వచు వైరాటాదిక, పర్వచతుష్టయమునను సభా[2]రంజన మై
సర్వమనోజ్ఞము నాలవ, పర్వ[3]ము నాఁ దగి విరాటపర్వము వెలయున్. 42

వ. మఱియు భారతరణోద్యోగులైనపాండవు లుపప్లావ్యంబున విడియుటయు, నర్జున దుర్యోధనులు ద్వారకానగరంబునకుం జని శ్రీకృష్ణునిం గని సహాయత్వం బునకుం బ్రార్థించుటయు, నారాయణుండు వారి నాశ్వాసించి నారాయణగోపాలబలంబుల నిరూపించి వారలం గోరికొం డనుటయు, నారాయణగోపాలబలంబుల దుర్యోధనుండు గోరికొనుటయు, నారాయణుని నొక్కని నర్జునుండు గోరికొనుటయు, ధృతరాష్ట్రుండు పనుప నుపశమనార్థం బుపప్లావ్యంబున సంజయుండు పాండవులకడకుం బోవుటయు, వాసుదేవసహితు లయినపాండవుల రణప్రారంభంబు విని ధృతరాష్ట్రుండు నిద్రాహారంబులు విడిచి చింతాక్రాంతుండగుటయు, హితవచనుం డైనవిదురుపల్కులు వినమియు, ధృతరాష్ట్రునకు మనస్తాపోపశమనంబుగా సనత్సుజాతుం డధ్యాత్మకథలు సెప్పుటయు, వాసుదేవార్జునులయిత్యంతసాంగత్యం బెఱింగివచ్చి సంజయుండు సకలరాజసమక్షంబున విస్తరించుటయు, సర్వభూతహితుం డైనశ్రీకృష్ణుండు పాండవధార్తరాష్ట్రులకు సంధి గావింపం దలంచి హస్తిపురంబునకుం జని యందుఁ గర్ణాదిదుష్టశిక్షితుం డైనదుర్యోధనుదుర్మంత్రం బెఱింగి విశ్వరూపంబుఁ జూపుటయుఁ, గృష్ణుండు

---

1 బై తృతీయపర్వం బమరున్. 2 రమ్యంబై. 3 పునాఁ దగి విరాటపర్వం బొప్పున్.

కర్ణునిం దనరథం బెక్కించుకొని యుపాయంబున ననునయించి యొడంబఱుప నేరక కర్ణుచేతం బ్రత్యాఖ్యాతుండయి క్రమ్మఱి వచ్చుటయు, బలాతిబలసంఖ్యానంబు, నెల్లి యుద్ధంబు సేయవలయు నని కురుపతి పనుప నులూకుం డనుదూత పాండవులపాలికి వచ్చి పరుసంబులు పలుకుటయు, సమరథాతిరథసంఖ్యానంబు, నర్ధరథులలోనం గలయం ద న్నెన్నిన నలిగి కర్ణుండు భీష్మపదినంబులు సమరపరాఙ్ముఖుం డగుటయు, రామభీష్మలయుద్ధకీర్తనంబు, నంబోపాఖ్యానంబును, సంక్రందనోపాఖ్యానంబును, శ్వేతాభిషేకంబు ననువృత్తాంతంబుల నొప్పి యాఱువేలుం దొమ్మన్నూటతొంబదియెనిమిదిశ్లోకంబులు గలిగి. 43

క. విదితం బై యుద్యోగము, మొదలుగఁ బదు[1]నొకఁడుపర్వముల నెంతయు [2]నొ
ప్పిద మై యేనవపర్వం, బిది నా నుద్యోగపర్వ మి మ్మగుసభలన్. 44

వ. మఱియు జంబూషండవినిర్మాణంబు సంజయుఁడు ధృతరాష్ట్రునకుం జెప్పుటయు, భూవిస్తారంబును, భీష్మాభిషేకంబును, బాండవమధ్యమవిషాదంబును, వాసుదేవుండు మోక్షదర్శనహేతువులం జెప్పి యర్జునుమోహభ్రాంతిఁ జెఱుచుటయు, శిఖండిం బురస్కరించుకొని యర్జునుండు భీష్ముని వధియించుటయు ననువృత్తాంతంబుల నొప్పి యైదువేలు నెనమన్నూటయెనుబదినాలుగుశ్లోకంబులు గలిగి. 45

క. జంబూషండవినిర్మా,ణం బాదిగ హృదయశిరోచనము లగునేన్ప
ర్వంబులను భీష్మపర్వము, పంబి వినం బొలుచు షష్ఠపర్వం బగుచున్. 46

వ. మఱియు ద్రోణాభిషేకంబును, సంశప్తకు లర్జునుం బాపికొనిపోయి[4]యేకతంబు యుద్ధంబుసేయుటయు, నర్జునుచేత సుప్రతీకగజంబుతోడన భగదత్తుచావును, ద్రోణకర్ణాదులు పెక్కండ్రు గూడుకొని యధర్మయుద్ధంబున నభిమన్యుం జంపుటయు, నర్జునుప్రతిజ్ఞయు, నభిమన్యువధకుం గ్రుద్ధుండై యర్జునుం డేడక్షౌహిణులబలంబుల నొక్కరుండ చంపి సైంధవుం దునుముటయును, దొమ్మిది కోట్లు సంశప్తకుల నర్జునుండు నిశ్శేషంబుసేయుటయు, నలంబసశ్రుతాయు జలసంధ సోమదత్త భూరిశ్రవో బాహ్లిక విరాట ద్రుపద ఘటోత్కచధార్తరాష్ట్ర నారాయణగోపాలాదివధయును, ద్రోణవధయు, నశ్వత్థామనారాయణాగ్నేయాస్త్రకీర్తనంబును, కృష్ణార్జునులమాహాత్మ్యంబును ననువృత్తాంతంబుల నొప్పి పదివేలుం దొమ్మన్నూటపందొమ్మిదిశ్లోకంబులు గలిగి. 47

క. విన నే డగుపర్వము మే, లనఁగా ద్రోణాభిషేక మాదిగఁ గలయ
య్యెనిమిదిపర్వములను న,త్యనుపమ మై ద్రోణపర్వ మమరుఁ సభలన్. 48

వ. మఱియుఁ గర్ణాభిషేకంబును, గర్ణునకు రథంబు గడప శల్యుం [5]బూన్చుటయుఁ, ద్రిపురదహనోపాఖ్యానంబును, కర్ణశల్యులపరస్పరవివాదంబు, హంసకాకీయో

---

1 నొక్కపర్వ. 2 నిం పొదవినయే నగుపర్వం. 3 రంజ; మోహ. 4 యేకతంబ
5 బూన్టటయు.

పాఖ్యానంబును, యుధిష్ఠిరార్జునులపరస్పరక్రోధవచనంబులు, నర్జునానునయం బును, వృషసేనువధయును, దుశ్శాసనుం జంపి భీముండు తద్వక్షోరక్తం బాస్వా దించుటయు, విప్రశాపనిమిత్తంబునఁ గర్ణరథచక్రంబు భూమియందుఁ గ్రుంగు టయు, నాగాస్త్రభయంబున నర్జునురథంబు శ్రీకృష్ణుండు భూమియందుఁ జొను పుటయు, నింద్రాదిత్యులపరస్పరసంవాదంబును, గర్ణువధయును ననువృత్తాంతం బుల నొప్పి నాలుగువేలుం దొమ్మన్నూ ఱుశ్లోకంబులు గలిగి. 49

క. అనుపమబలు లగుకర్ణా, ర్జునవీరులశౌర్యమహిమ [1]శోభిల్లంగా
నెనిమిది యగుపర్వం బిది, యనఁ బరఁగుం గర్ణపర్వ మతిహృద్యం బై. 50

వ. మఱియు భారతవీరులెల్లఁ బరలోకగతులయిన శల్యుండు రణభారంబు వూను టయుఁ, గురుకుమారవధయును, ధర్మజురోషంబున శల్యమరణంబును, గురు ముఖ్యులవధయును, సహదేవునిచేత సపుత్త్రకుం డైనశకునిచావును, సంజయ గ్రహణమోక్షణంబును, హ్రదప్రవేశంబును, భీమదుర్యోధనులగదాయుద్ధం బును, సరస్వత్యాదిపుణ్యతీర్థకీర్తనంబు ననువృత్తాంతంబులనొప్పి మూఁడువేలు నిన్నూటయిరువదిశ్లోకంబులు గలిగి. 51

ఆ. సభల విస్తరిల్లి శల్యాదికము లైన, నాల్గుపర్వముల వినంగఁ జాలి
నవమపర్వ మనఁగ నవ్యార్థరమణీయ, మగుచు శల్యపర్వ మతిశయిల్లు. 52

వ. మఱియు భీముగదాభిఘాతంబున దుర్యోధనుండు తొడలు విఱిగి పడినఁ బాండ వులు రణం బుపసంహరించి చనిననాఁటిరాత్రి కృపకృతవర్మాశ్వత్థామలు పాండవ శిబిరంబుపయిం జనుటయు, నం దశ్వత్థామ కోపోద్దీపితుండై తనప్రతిజ్ఞ దీఱ ధృష్టద్యుమ్నపురోగము లైనసర్వపాంచాలురను ప్రతివింధ్యాదిద్రౌపదేయు లను బాండవామాత్యులను సుఖసుప్తు లయినవారి వధియించుటయు, నందు శ్రీకృష్ణప్రసాదంబునఁ బాండవు లేవురు సాత్యకియుం దప్పుటయుఁ, బుత్త్ర భ్రాతృవధదుఃఖితయై పాంచాలి యనశనంబు సంకల్పించుకొనుటయుఁ, దద్వచ నంబున భీముం డశ్వత్థామపిఱుందం జనుటయు, భీమసేనభయార్తుం డయి యశ్వత్థామ యపాండవం బయ్యెడు మని శరమోక్షణంబుసేయుటయు, నట్లు గాకుండెడు మని శ్రీకృష్ణుండు దానిం బరిహరించుటయు, దానిం దునియ నర్జు నుండు తనదివ్యబాణంబున నేయుటయు, వ్యాసాశ్వత్థామలయన్యోన్యశాపం బులు, నశ్వత్థామశిరోరత్నంబుఁ బాండవులు గొనుటయు ననువృత్తాంతంబుల నొప్పి రెండువేలునెనమన్నూట డెబ్బదినాలుగుశ్లోకంబులు గలిగి. 53

క. నుతసౌప్తికాదిపర్వత్రితయంబునఁ దనరి వసుమతీసురవరస
మ్మత మై సౌప్తికపర్వము, ప్రతిభ వినం బొలుచు దశమపర్వం బగుచున్. 54

---

1 శోభిల్లుచుఁ దా, నెనిమిది యగుపర్వము మే, లనఁగఁ బరఁగుఁ.

వ. మఱియు వీరపత్నీవిలాపంబును, గాంధారీధృతరాష్ట్రులకోపప్రసాదంబులును, ధర్మజుండు రణనిహతు లైనపితృపితామహభ్రాతృపుత్ర భృత్యామాత్యమాతులాచార్యమిత్రాదులం బరీక్షించి యథావిధి సంస్కరింపం దగువారలం బంచుటయు, భారతవీరుల కుదకదానంబు సేయుటయుఁ, దత్సమయంబునఁ గుంతీదేవి పాండవులకుఁ గర్ణుండు గూఢోత్పన్నుం డని యెఱింగించుటయు, ధర్మజువిలాపంబు ననువృత్తాంతంబుల నొప్పి వేయు నేడునూటడెబ్బదియైదు శ్లోకంబులు గలిగి. 55

క. పర్వుచు స్త్రీపర్వాదిక, పర్వంబుల నేనిటం [1]గృపాయితమై స్త్రీ
పర్వంబు పదునొకం డగు, పర్వము నా[2]వెలయు సుకవిపండితసభలన్. 56

వ. మఱియు బంధువర్గంబునెల్ల వధియించి పరమనిర్వేదనపరుం డై కృష్ణువచనంబుల శాంతుం డై యున్నధర్మజు రాజ్యాభిషేకంబును, జార్వాకనిగ్రహంబును, గృహప్రవిభాగంబును, ధర్మజునకు శరతల్పగతుం డైనభీష్ముండు ధర్మవిదులయిన రాజులకెల్ల హితంబుగా రాజధర్మంబులు నాపద్ధర్మంబులు నేవాని నెఱింగిన సర్వజ్ఞానసంపన్ను లగుదు రట్టిమోక్షధర్మంబులుఁ జెప్పుటయు ననువృత్తాంతంబుల నొప్పి పదునాలుగువేలు నేనూటయిరువదియైదుశ్లోకంబులు గలిగి 57

క. సకలహితం బై శాంత్యా,దికపర్వ[3]చతుష్టయము విదితమై సమబు
ద్ధికిఁ బండ్రెం[4]డవపర్వం,బ కడుఁ మే లనఁగ శాంతిపర్వము వెలయున్. 58

వ. మఱియుఁ బితామహుం డగుగాంగేయువలన సర్వధర్మనిశ్చయంబును దాన విధులును నాచారవిధులును ధర్మరా జెఱుంగుటయుఁ, బుత్రానుశాసనంబును, భీష్మస్వర్గారోహణంబు ననువృత్తాంతంబుల నొప్పి పండ్రెండువేలశ్లోకంబులు గలిగి. 59

క. ఒనరుఁ ద్రయోదశపర్వం, బనఁగా ననుశాసనాద్య మగుపర్వయుగం
బున మే లై విబుధశ్రే,ణినుతం బై యానుశాసనికపర్వ మిలన్. 60

వ. మఱియు నశ్వమేధారంభంబును, సంవర్తమరుత్తీయోపాఖ్యానంబును, స్వర్ణకోశసంప్రాప్తియు, నుత్తరగర్భంబున నశ్వత్థామాస్త్రదగ్ధుం డై శ్రీకృష్ణచేత సంజీవితుం డయినపరీక్షిత్తునిజన్మంబు, నర్జునునశ్వానుసరణంబు, నెడనెడ రాజుల తోడియుద్ధంబును, జిత్రాంగదపుత్త్రుం డైనబభ్రువాహనుం డాహవంబున నర్జునుం బరిభవించుటయు, నశ్వమేధమహాయజ్ఞంబునందు నకులోపాఖ్యానంబును, ననుగీతయు, బ్రాహ్మణగీతయు, గురుశిష్యసంవాదంబును ననువృత్తాంతంబుల నొప్పి నాల్గువేలు ననూనాటయిరువదిశ్లోకంబులు గలిగి 61

తే. అభిమతం బగునశ్వమేధాదికద్వి,పర్వయుత మై చతుర్దశపర్వ మనఁగ

---

1 గృపాయుత మై. 2 నెగడు. 3 చతుష్కమున, 4 డగుపర్వము, ప్రకటముగా సభల.

నాశ్వమేధికపర్వ మత్యంత[1]వివిధ,వస్తువి స్తర [2]మగు బుధవరులసభల. 62

వ. మఱియు ధృతరాష్ట్రుండును గాంధారియు రాజ్యంబు విడిచి విదురసంజయ సహితంబుగా నాశ్రమవాసంబునకుఁ జనుటయు, సకలరాజ్యభారధౌరేయు లయినకొడుకుల విడిచి కుంతీదేవి గురుశుశ్రూషాపర యయి వారిపిఱుందన పోవుటయు, సమరనిహతు లైనపుత్రపౌత్రులనెల్ల ధృతరాష్ట్రుండు వ్యాసవర ప్రసాదంబునఁ గాంచి విగతశోకుం డయి గాంధారీకుంతీవిదురసంజయులతోఁ బరమసిద్ధికిం జనుటయును, బాండవులు నారదువలన నిఖిలయాదవవ్యసనం బెఱుంగుటయు ననువృత్తాంతంబులనొప్పి వేయునూటయాఱుశ్లోకంబులుగలిగి.

క. అమితార్థయుక్తితో నా,శ్రమవాసాదిత్రిపర్వసహితం బయి యా
శ్రమవాసపర్వ మత్యు,త్తమకథలను వెలయుఁ బంచదశపర్వం బై. 64

వ. మఱియు యాదవు లెల్ల మదిరాపానపరవశు లయి శాపనిమిత్తంబున సముద్ర తీరంబునఁ దమలోఁ బోరి పొడిచికొని పరలోకగతు లగుటయు, దాని నెఱింగి రామకృష్ణాదియాదవవిరహితం బయినద్వారవతి కర్జునుం డరిగి విషణ్ణచిత్తుం డయి వసుదేవాదియాదవుల నెల్ల సంస్కరించి యాదవకళత్రంబుల నెల్ల దోడ్కొనివచ్చుచో గాండీవదివ్యబాణంబులశక్తిదఱిగిన వనచరభయంబువలనఁ దత్కళత్రంబుల రక్షింపనోపమియు, నర్జునుండు ధర్మరాజుకడకువచ్చి వ్యాస వాక్యప్రబోధితుండై సన్న్యసించుటయు ననువృత్తాంతంబుల నొప్పి మున్నూఱు శ్లోకంబులుగలిగి పదియాఱవపర్వంబై మౌసలపర్వంబు నాఁ బరఁగె. మఱియుఁ బరీక్షిద్రాజ్యాభిషేకంబును, రాజ్యపరిత్యాగము సేసి పాండవులేపురు ధౌమ్యపదీ సహితులై పరమసిద్ధికిం జనుటయు ననువృత్తాంతంబుల నొప్పి నూటయిరువది శ్లోకంబులు గలిగి పదియేడవపర్వం బై మహాప్రస్థానికంబు నాఁ బరఁగె. మఱియుఁ గర్ణునరకప్రాప్తియుఁ, దన్మోక్షణంబును, స్వర్గంబున భారతవీరులసంగ మంబును, గర్మపరిపాకోపభోగంబు ననువృత్తాంతంబుల నొప్పి యిన్నూఱుశ్లోకం బులు గలిగి పదునెనిమిదవపర్వం బై స్వర్గారోహణంబు నాఁ బరఁగె. నిట్లష్టాదశ పర్వంబులు గలిగి. 65

మ. అమితాఖ్యానకశాఖలం [3]బొలిచి వేదార్థామలచ్ఛాయ మై
సుమహావర్గచతుష్కపుష్పవితతిన్ శోభిల్లి కృష్ణార్జునో
త్తమనానాగుణకీర్తనార్థఫల మై ద్వైపాయనోద్యానజా
తమహాభారతపారిజాత మమరున్ ధాత్రీసురప్రార్థ్య మై. 66

వ. ఇట్టిమహాభారతంబు నసేకవిధపదార్థప్రపంచసంచితంబు నుపపర్వమహాపరోప్ప శోభితంబు నుపద్వీపమహాద్వీపసంభృతం బయినభువనం బజుండు నిర్మించినట్లు కృష్ణద్వైపాయనుండు నిఖిలలోకహితార్థంబు[4]దత్తావధానుం డై సంవత్సర

1 విభవ. 2 మా. 3 గలిగి. 4 సదనుష్ఠానుండై.

త్రయంబు నిర్మించి దాని దేవలోకంబునందు వక్కాణింప నారదుం బనిచెఁ బితృ
లోకంబున వక్కాణింప నసితుం డైనదేవలుం బనిచె గరుడగంధర్వయక్ష
రాక్షసలోకంబులందు వక్కాణింప [1]శుకుం బనిచె నాగలోకంబునందు
వక్కాణింప సుమంతుం బనిచె మనుష్యలోకంబున జనమేజయునకు వక్కాణింప
వైశంపాయనునిం బనిచె నే నావైశంపాయనమహాముని వలన విని వచ్చితిఁ
దొల్లి కృతత్రేతావసానసమయంబుల దేవాసురరామరావణయుద్ధంబులనుం
బోలె ద్వాపరాంతంబునం బాండవధార్తరాష్ట్రులకు మహాఘోరయుద్ధం బయ్యె
నందు. 67

తరలము. పదిదినంబులు భీష్ముఁ డాహవభారకుండు గురుండు పం
[2]చదివసంబులు గర్ణుఁడుఁ దివసద్వయంబు దినార్ధమం
దుదితతేజుఁడు శల్యుఁ డత్యధికోగ్రవీరగదారణం
బది దినార్ధము గాఁగ నిట్లు మహాభయంకరవృత్తితోన్. 68

క. [3]పదిదినము లైదుప్రొద్దులుఁ, బదపడి రెన్నాళ్లు నొక్కపగలుఁ రేయుఁ
మదమున రణ మొనరించిరి, నదిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్. 69

శా. వీడఁజాలిహిణు లెన్నఁ బాండవబలం బేకాదశాక్షౌహిణుల్
రూఢిం గౌరవసైన్య మీయుభయముఁ రోషాహతానోన్య మై
యీడంబోవక [4]వీఁకమైఁ బొడువఁగా నేపారు ఘోరాజి న
ల్లాడెఁ ధాత్రి శమంతపంచకమునం దష్టాదశాహం[5]బులున్. 70

వ. [6]ఇట్టిమహాభారతంబు కృష్ణద్వైపాయనమహాముని విరచితంబై ప్రవర్తిల్లుచుండు.

సీ. ఇమ్మహాభారతం బిమ్ములఁ బాయక విహితావధాను లై వినుచు నుండు
వారికి విపులధర్మారంభసంసిద్ధి యగుఁ బరమార్థం[7]బ యశ్రమమున
వేదముల్ నాలుగు నాదిపురాణముల్ పదునెనిమిదియుఁ దత్ప్రమితధర్మ
శాస్త్రంబులును మోక్షశాస్త్రతత్త్వంబులు నెఱిఁగినఫల మగునెల్లప్రొద్దు
ఆ. దానములను బహువిధక్రతుహుతజప, బ్రహ్మచర్యములను బడయఁబడిన
పుణ్యఫలముఁ బడయఁ బోలు నశేషపా,పక్షయంబు నగుశుభంబుఁ [8]బెరుఁగు. 72

ఉ. సాత్యవతేయవిష్ణుపదసంభవ మై విబుధేశ్వరాబ్ధిసం
గత్యుపశోభితం బయి జగద్విదితం బగుభారతీయభా
రత్నమరాపగౌఘము నిరంతరసంతతపుణ్యసంపదు
న్నత్యభివృద్ధి నేయు వినినం గొనియాడిన నెల్లవారికిన్. 73

---

1 శుకునిం. 2 చదినముల్ మఱికర్ణుఁడుఁ. 3 వ్రాతప్రతులఁ దిది పెక్కింటలేదు. ఒక ప్రతియందు మాత్రము వేములవాఁడ భీమకవి భారతములోని దనియున్నది. పూర్వత్రరలమే యీ యర్థమును జెప్పుచున్నది. కావున నిది ప్రక్షిప్తమే. 4 వీఁకతోఁ. 5 బులఁ. 6 ఇట్టిమహా భారతంబు నధిగమించి; ఇట్టి మహాభారతం బధికరించి. 7 బు నశ్ర. 8 గలుగు.

వ. అనిన విని శౌనకాదిమహాములు శ్రీమహాభారతకథాశ్రవణకుతూహలపరులయి యక్కథకున కిట్లనిరి. 74

శమంతపంచకాక్షౌహిణీసంఖ్యాకథనము.

మ. అనఘా మున్ను శమంతపంచకము నయ్యక్షౌహిణీసంఖ్యయుఁ
బనిఁగా మా కెఱిఁగించి భారతకథావిర్భూతికిం గారణం
బును దద్భారతవిస్తరోక్తివిభవంబుం బొండవాడంబరం
బును భీష్మాదికురుప్రవీరచరితంబుం జెప్పు ముద్యన్మతిన్. 75

క. అనిన విని రోమహర్షణ,తనయుం డమ్మునుల కతిముదంబున వినయా
వనతుఁ డయి గురులఁ దనహృ,ద్వనజంబున నిలిపి కొలిచి వాగ్గణపతులన్. 76

ఉ. [1]ఇమ్ముగ సర్వలోకజను లెవ్వనియేనిముఖామృతాంశుబిం
బమ్మున నుద్భవం బయినభారతవాగమృతంబు కర్ణరం
ధ్రమ్మునునంజలిం దవిలి త్రావుదు రట్టిమునీంద్రలోకవం
ద్యమ్ముని నప్పరాశరసుతుం బ్రణమిల్లి కరంబు భక్తితోన్. 77

వ. అమ్మును లడిగినకథ యథాక్రమంబున సవిస్తరంబుగాఁ జెప్పం దొడంగె. 78

శా. త్రేతాద్వాపరసంధి నుద్ధతమదాంధీభూతవిద్వేషిజీ
మూతోగ్రశ్వాసనుండు రాముఁ డలుకన్ ముయ్యేడుమాఱుల్ రణ
ప్రీతిన్ వైరిధరాతలేశ్వరులఁ జంపెం బల్వార దిర్ఘుని
ర్ఘాతక్రూరకుఠారలూననిఖిలక్షత్రోరుకాంతారుఁ డై. 79

వ. అప్పరశురాముండు నిజనిశితకుఠారధారావిదళితసకలక్షత్ర[2]రుధిరాపూర్ణంబులుగా నేనుమడుంగులు గావించి తద్రుధిరజలంబులఁ బితృతర్పణంబు నేసి తత్పితృగణప్రార్థన నుపశమితక్రోధుం డయ్యె దానఁ జేసి తత్సమీపప్రదేశంబు శమంతపంచకంబు నాఁ బరఁగె మఱి యక్షౌహిణీసంఖ్య వినుండు. 80

సీ. వరరథ మొక్కండు వారణ మొక్కండు తురగముల్ మూఁడు కాల్వురును నేవు
రనుసంఖ్య గలయదియగుఁ బత్తి యదిత్రిగుణం బైనసేనాముఖంబు దీని
[3]త్రిగుణంబు గుల్మంబు దీనిమున్మడుఁ గగు గణము తద్గణము త్రిగుణిత మైన
వాహినియగుదానిపడిమూఁటగుణియింపఁ బృతననాఁబరఁగుఁదత్పృతనమూఁట

ఆ. గుణిత మైనఁ జమువగుఁ మఱి దానిమున్మడుఁ గనీకినీసమాఖ్య నొనరు
నదియుఁ బదిమడుంగులైన నక్షౌహిణి, యీ నిరంతర[4] ప్రమానుసంఖ్య. 81

---

1 'ఇంబుగ..., బిం, బంబున..., రం, ధ్రం బను..., వం, ద్యుం బరముం బరాశర...' అను పాఠాంతరము పండితకల్పితముగా నోపు. ఇది ప్రథమముద్రితప్రతులయందును, పెక్కువ్రాత ప్రతులయందును లేదు. 'వంద్యుమ్మని' యనుచో 'కమ్మనిలతాంతములకు మ్రొనసి' యనురీతి యొప్పును. 2 రుధిరధారా, 3 త్రిగుణింప. 4 ప్రనూణ; క్రమాను.

వ. ఇరువదియొక్క-వేయి నెనమన్నూటడెబ్బదిరథంబులు నన్ని యేనుంగులు నట్ల వదేను వేలునాఱునూటపదిగుఱ్ఱంబులు లక్షయుం దొమ్మిదివేల్ మున్నూట యేఁబండ్రువీరభటులును గలయది యొక్క-యక్షౌహిణి యయ్యె నట్టి యక్షౌహిణులు పదునెనిమిదింట సన్నద్ధు లై కురుపాండవులు యుద్ధంబు సేయుటంజేసి యాశమంతపంచకంబు కురుక్షేత్రంబు నాఁబరంగె నట్టికురు క్షేత్రంబునందు. 82

చ. ప్రతిహతశత్రువిక్రముఁడు పాండవవంశవివర్ధనుండు సు
వ్రతుఁడు పరీక్షిదాత్మజుఁ డవద్యవిదూరుఁ డుదారకీర్తి ని
ర్మితవివిధాధ్వరుండు జనమేజయుఁ డక్షజనపాలుఁ డుత్తమ
స్తుతమతి దీర్ఘసత్ర మజితుం డొనరించె శుభాభికాంక్షి యై. 83

వ. [1]ఆప్రదేశంబునకు సరమ యనుదేవశునికొడుకు సారమేయుం డనుకుర్కుర కుమారుండు క్రీడార్థంబు వచ్చి క్రుమ్మరుచున్న నలిగి జనమేజయుతమ్ములు శ్రుత సేనుండును భీమసేనుండును నుగ్రసేనుండును ననువార లాసారమేయు నడిచిన నది యఱిచుచుం బఱతెంచి తమతల్లికిం జెప్పిన నాసరమయు నతికోపాన్విత యై జనమేజయునొద్దకు వచ్చి యి ట్లనియె. 84

క. క్షితినాథ కడు నకరుణా,న్వితు లై నీతమ్ము లతివివేకవిదూరుల్
మతిఁ దలఁపక నాపుత్త్రకు, నతిబాలకు ననపరాధు నడిచిరి పెలుచన్. 85

క. తగు నిది తగ దని యొదలో, వగవక సాధులకుఁ బేదవారల కెగ్గుల్
మొగిఁజేయు దుర్వినీతుల, కగు [2]ననిమిత్తాగమంబు లయినభయంబుల్. 86

వ. అని [3]సమర యదృశ్య యైన నతివిస్తితుండై జనమేజయుండు కొన్నిదినంబులకు దీర్ఘసత్రంబు సమాప్తంబు నేసి హస్తిపురంబునకుం జని యందు సుఖం బుండి యొక్క-నాఁడు దేవశునీవచనప్రతికారార్థంబు శాంతికపౌష్టికక్రియలు నిర్వర్తింప ననురూపపురోహితు నన్వేషించుచు ననేకమునిగణాశ్రమంబులకుం జని యొక్క-మునిపల్లెం గని యందు శ్రుతశ్రవసుం డనుమహామునిం గని నమస్క రించి యి ట్లనియె. 87

క. కరుణించి యిండు నాకుం, [4]బురోహితునిఁ గాఁగ మీసుపుత్త్రుఁ బవిత్రుం
బరమతపోనైష్ఠికు భా,సురయమనియమాభిరాము సోమశ్రవసున్. 88

వ. అని యడిగి వాని యనుమతంబున సోమశ్రవసుం దనకుం బురోహితుం [5]గావించు కొని వాని నభీష్టసత్కారంబుల సంతుష్టునిం జేసి తదుపదేశంబున. 89

ఉ. ఆయతకీర్తితో వివిధయాగములన్ సురథారుణీసురా
మ్నాయము నాహితాహవతి సమంచితదక్షిణ లిచ్చి తన్పుచుం

---

1 అట్టియవసరంబునకు. 2 ననిమిత్తాగతంబు. 3 పలికి. 4 పురోహితుఁడు గాఁగ. 5 గాఁ బడసి.

జేయుచు నుండె రాజ్యము విశిష్టజనస్తుతనర్థమానల
క్ష్మీయుతుఁ డుత్తముండు జనమేజయుఁ డాదిన రేంద్రమార్గుఁ డై. 90

వ. ఇట్లునవరతశాంతికపౌష్టికక్రియలు నిర్వర్తించుచు గురుదేవమహీదేవతర్పణా
భరతుండై యుండునంత. 91

క. పంకజభవసన్నిభుఁ డఘు,పంకక్షాళనమహాతపస్సలిలుఁ డనా
తంకమతి పైలశిష్యుఁ [1]డు,దంకుం డనుమునివరుండు దద్దయు భక్తిన్. 92

క. గురుకులమునందు గురులకుఁ, బరిచర్య [2]లొనర్చి తా నపరిమితనిష్ఠా
పరుఁడై జ్ఞానము వడసెను, గురుదయ నణిమాదికాష్టగుణములతోడన్. 93

ఉదంకుండు పౌష్యమహాదేవికుండలంబులం దేఁబోవుట.

వ. అయ్యుదంకుండు గురుహితకార్యధురంధరుం డయి గురుపత్నినియోగంబునం
బౌష్యం డనురాజుదేవికుండలంబులం బ్రతిగ్రహించి తేరం బూని వనంబులో
నొక్కరుండ చనువాఁ డెదుర నొక్కమహోక్షుంబు నెక్కి చనుదెంచు వాని
నొక్కదివ్యపురుషుం గని వానిపన్నినవృషభగోమయభక్షణంబు నేసి యమ్మ
హత్తునను గ్రహంబు వడసి యతిత్వరితగతిం జని పౌష్యమహారాజుం గాంచి
దీవించి గృహితసత్కారుం డై యిట్లనియె. 94

తే ఏను గుర్వర్థ మర్థి నై మానవేశ, కడఁగి వచ్చితి [3]నిపుడు నీకడకు వేడ్క
దండితారాతి నీదేవికుండలమ్ము, లిమ్ము నాపూనిక యిది సఫలమ్ము గాఁగ. 95

వ. అనినం బౌష్యం డిట్టిమహత్తున కీఁ గాంచితిఁ గృతార్థుండ నైతి నని మనంబున
సంతసిల్లి యుదంకున కిట్లనియె నయ్యా మదీయధర్మపత్ని యక్కుండలంబులు
[4]దొడుగ నవసరం బై యున్నయది మద్వచనంబున వాని నిప్పించు కొమ్మనిన
నుదంకుం డంతఁగపురమునకుఁ జని పౌష్యమహాదేవిం గానక క్రమ్మఱి పౌష్య
పాలికి వచ్చి నీదేవి నెందును [5]గాన నీవ యక్కుండలంబులు దెప్పించి యిమ్మనిన
నుదంకునకుఁ బౌష్యం డిట్లనియె. 96

క. భూవినుత నిన్నుఁ ద్రిభువన, పావను నశుచి వని యెట్లు పలుకఁగ నగు న
ద్దేవి పవిత్ర పతివ్రత, గావున నశుచులకుఁ గానఁ గా దనవద్యా. 97

వ. అనిన విని యుదంకుం డప్పుడు [6]దలంచి యావృషభగోమయభక్షణంబున
నైనయశుచిభావంబునఁ గాకేమి యప్పరమపతివ్రత మదీయదృష్టిగోచర [7]గా
కున్నదయ్యె నని పూర్వాభిముఖుం డయి శుద్ధోదకంబులం బ్రక్షాళితపాణి

---

1 కొన్ని సంస్కృతాంధ్రప్రతులయందు 'ఉతంకుఁడు-ఉత్తంకుఁడు' అను రూపాంతరములు కనఁబడుచున్నవి. "అస్యచ ఋషేరుదంకస్య, విధత్స్వ యదనంతరమ్" (ఆది. ఆ ౫౫. శ్లో. ౮౫) అనుచో, 'ఉత్తంక' అనురూపము పొసగదు కావున 'నుదంకుఁ' డనునదియే సాధువు. 2 యొనర్చుచును నపరిమిత. 3 నిపుడఁ. 4 దొడిగి యున్నయది. 5 గానక యిటవచ్చితి. 6 దలంచికొని. 7 గాదయ్యెఁ.

పాదవదనుం డయి యాచమించి పౌష్యానుమతంబున నద్దేవియొద్దకుం జనిన [1]నదియును నమ్మహామునికి నమస్కరించి కుండలమ్ము లిచ్చి యి ట్లనియె. 98

క. తక్షకుఁ డీకుండలము ల,పేక్షించుచు నుండువాఁ డభేద్యుఁడు మాయా
దక్షుండు వానివలన సు,రక్షితముగఁ జేసి చనుము రవినిభతేజా. 99

వ. అనిన నుదంకుం డట్ల చేయుదు నని యద్దేవి వీడ్కొని రాఁ బౌష్యుం డయ్యా నీ వతిథివి మాయింటఁ గృతభోజనుండ వై పొమ్మని ఋణియించిన నొడంబడి యుదంకుండు గుడుచుచో నన్నంబు కేశదుష్టం బైన రోసి కరం బలిగి యి ట్లు పరీక్షితం బైనయశుద్ధాన్నంబు పెట్టినాఁడ వంధుండ వగు మని శాపం బిచ్చిన నల్గి యల్పదోషంబున నాకు శాపం బిచ్చినవాఁడవు నీ వనపత్యుండ వగు మని ప్రతిశాపం బిచ్చిన నుదంకుండు నే ననపత్యుండఁ గా నోప దీని గ్రమ్మఱింపు మనినఁ బౌష్యుం డి ట్లనియె. 100

ఉ. నిండుమనంబు నవ్యనవనీతసమానము పల్కు దారుణా
ఖండలశస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు నిక్కమీ
రెండును రాజులందు విపరీతము గావున విప్రుఁ డోపు నో
పం డతిశాంతుఁ డయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్. 101

తక్షకుండు కుండలంబు లపహరించుట.

వ. కావున నా కశేషక్యంబు నీయిచ్చినశాపంబు గ్రమ్మఱింపు మనిన నుదంకుం డట్లేని నీకు నల్పకాలంబున శాపమోక్షం [2]బగు నని పౌష్యునకు ననుగ్రహించి మగుడి పోవునెడ గురుపత్నికిఁ గుండలంబు లీఁ గంటి నని మనంబున సంతోషించి చనువాఁ డెదుర నొక్కజలాశయంబు గని శుచిప్రదేశంబునఁ దనచేతి కుండలంబులు పెట్టి యాచమించుచున్నంతఁ దనతోడన వచ్చి తక్షకుండు నగ్నవేషధరుం డై యక్కుండలంబులు గొని పాఱిన నుదంకుండును వాని పిఱుందన పాఱి పట్టికొనుడు. 102

క. విడిచి దిగంబరవేషము, విడువక మణికుండలములు విషధరపతి యే
ర్పడ నిజరూపముతో న, ప్పుడ యహిలోకమున కరిగె భూవివరమునన్. 103

వ. ఉదంకుండును వానితోడన తగిలి యవ్వివరంబున నురగలోకంబున కరిగి నాగపతులనెల్ల ని ట్లని స్తుతియించె. 104

చ. బహువనపాదపాబ్ధికులపర్వతపూర్ణసరస్సరస్వతీ
సహితమహామహీధర మజస్రసహస్రఫణాళిఁ దాల్చి దు
స్సహతరమూర్తికిఁ జలధిశాయికిఁ బాయక శయ్య యైనయ
య్యహిపతి దుష్కృతాంతకుఁ డనంతుఁడు మాకుఁ బ్రసన్నుఁడయ్యెడున్. 105

---

1. నమ్మహాపతివ్రతయును. 2 బగునోడకుండు మని పౌష్యు ననుగ్రహించి మగుడి నేఁడ పోయి. 3 మహీధర.

చ. అరిదితపోవిభూతి నమరారులబాధలు వొందకుండఁగా
నురగుల నెల్లఁ గాచినమహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రి [1]నందనే
శ్వరునకు భూషణం బయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 106

ఉ. దేవమనుష్యలోకములఁ ద్రిమ్మరుచుఁ విపులప్రతాపసం
భావితశక్తి [2]శౌర్యలు నపారవిషోత్కటకోపవిస్ఫుర
త్సావకతాపితాఖిలవిపక్షులు నైనమహానుభావు లై
రావతకోటిఘోరఫణిరాజులు మాకుఁ బ్రసన్ను లయ్యెడున్. 107

ఉ. గోత్రమహామహీధరనికుంజములఁ విపినంబులం గురు
క్షేత్రమునం [3]బ్రకామగతిఖేలన నొప్పి సహాశ్వసేనుఁ డై
ధాత్రిఁ బరిభ్రమించుబలదర్పపరాక్రమదక్షుఁ డీక్షణ
శ్రోత్రవిభుండు తక్షకుఁడు శూరుఁడు మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 108

వ. అని యిట్లు నాగకులంబునెల్ల స్తుతియించి యందు సితాసితతంతుసంతానపటంబు
ననువయించుచున్న వారి నిద్దఱస్త్రీలను ద్వాదశారచక్రంబుం [4]బరివర్తింపించు
చున్న వారి నార్వురఁ గుమారుల నతిప్రమాణతురంగంబు నెక్కినవాని [5]మహా
తేజస్వి నొక్కదివ్యపురుషుం గని విపులార్థవంతంబు లైనమంత్రంబుల నతిభక్తి
యుక్తుండై స్తుతియించినం బ్రసన్నుం డై యద్దివ్యపురుషుం డయ్యుదంకున
కి ట్లనియె. 109

క. [6]మితవచన నీయథార్థ, స్తుతుల కతిప్రీతమానసుఁడ నైతి ననిం
దితచరిత నీకు నభివాం,ఛిత మెయ్యది దానిఁ జెపుమ [7]చేయుదు ననినన్. 110

వ. [8]ఉదంకుండు గరంబు సంతసిల్లి యిన్నాగకులంబెల్ల నాకు వశం బగునట్టులుగ
ననుగ్రహింపు మనిన నప్పురుషుం డట్లేని నీయశ్వకర్ణరంధ్రాస్థానంబు సేయు
మనిన వల్లె యని తద్వచనానురూపంబు సేయుడుఁ దత్క్షణంబ.
111

శా. పాతాళైకనికేతనాంతరమునం బర్వెం దదశ్వాఖిల
స్రోతోమార్గవినిర్గతోగ్రదహనార్చుల్ పన్నగవ్రాతముల్
భీతిల్లెక భుజగాధినాథుమనమ్ము భేదిల్లఁ గల్పాంతసం
జాత[9]ప్రోద్ధతబాడబానలశిఖా[10]శంకాధికాతంక మై. 112

తక్షకుండు కుండలంబులం దెచ్చి యుదంకున కిచ్చుట.

క. శంకరనిభుఁ డగువిప్రుభ, యంకరకోపాగ్నియొక్కొ యనుచును జాతా
[11]తంకుఁ డయి కుండలంబు లు, దంకునకును దెచ్చి యిచ్చెఁ దక్షకుఁ డంతన్.

---

1 నందనావరునకు. 2 సౌఖ్యులు. 3 బ్రకాశ. 4 పరివర్తించు. 5 నధిక. 6 ఋతవచన. 7 చేయుదుఁబ్రీతిక. 8 అనిన. 9 ప్రోద్గత. 10 శంకోదితా. 11 శంకుఁడయి.

వ. ఇట్లు నాగలోకంబునకెల్ల మహాక్షోభంబు గావించి తక్షకుచేతఁ గుండలంబులు గొని యుదంకుఁ డాత్మగతంబున. 114

సీ. కుండలమ్ములు వేగ కొనిరమ్ము నాలవనాఁటికి ననిపూని నన్నుఁ బనిచె
గురుపత్ని నేఁడ [1]యక్కుండలంబులు దొడ్డుదివస మీదివస మతిక్రమింప
కుండంగఁ బోక యెట్లొడఁగూడు నిన్నాగభవన మెప్పాట వెల్వడఁగఁబోలు
నేఁడు పోవనినాఁడు నిష్ఫలం బిమ్మహాయత్న మంతయు ననియధికచింతఁ

ఆ. దవిలియున్న నయ్యుదంకునభిప్రాయ, మెఱిఁగి దివ్యపురుషుఁ డిట్టు లనియె
నీహయంబు నెక్కి యేఁగుమ యిది వడి, గలదు మనముకంటె గాడ్పువేగంబు. 115

వ. అనవుడు నద్దివ్యపురుషువచనంబున నత్తురంగంబు నెక్కి తత్క్షణంబ యయ్యుదంకుండు గురుగృహంబునకు వచ్చి నిట గురుపత్నియు శుచిస్నాత యై నూతన పరిధానశోభిత యై యక్కుండలంబులు దొడువ నవసరం బైనఁ [2]దదాగమనంబు గోరుచున్నయది యప్పు డయ్యుదంకుం గని తద్దయు సంతసిల్లి తదానీతరత్నకుండలభూషిత యై బ్రాహ్మణులం బూజించి నిజసంకల్పితమహోత్సవం బొనరించె నట్లు గురుకార్యంబు [3]నిర్వర్తించి యున్నయుదంకుం జూచి గురుండిట్లనియె. 116

క. ఈయున్న పౌష్యపోలికఁ, బోయి కడుం బెద్దదవ్వు పోయినయట్లా
ర్యాయతవిమలతపోమహి, మా యిన్ని దినంబు లేల మసలితి చెపుమా. 117

వ. అనిన నుదంకుం డిట్లనియె నయ్యా మీరానతిచ్చినట్ల మసల వలవదు తక్షకుండనుదుష్టోరగంబు సేసినవిఘ్నంబున నింత మసల వలసె వినుఁడు మిమ్ము వీడ్కొని చనువాఁడ నెదుర నొక్కమహోక్షంబు నెక్కి చనుదెంచువాని మహాతేజస్వి నొక్కదివ్యపురుషుం గని వానిపన్నిన వృషభగోమయభక్షణంబు సేసి చని పౌష్య మహాదేవికుండలంబులు ప్రతిగ్రహించి వచ్చి తక్షకుచేత నపహృతకుండలుండనై వానిపిఱుందన పాతాళలోకంబునకుం బోయి నాగపతుల నెల్ల స్తుతియించి యందు సితాసితతంతుసంతానపటంబు ననూవయించుచున్న వారినిద్దఱస్త్రీలను ద్వాదశారచక్రంబుఁ [4]బరివర్తింపించుచున్న వారి నారువ్వురఁ గుమారుల నతిప్రమాణతురగారూఢుం డైనయొక్కదివ్యపురుషుం గని తత్ప్రసాదంబునఁ గుండలంబులు వడసి తదాదేశంబున నత్తురంగంబు నెక్కి వచ్చితి నిది యంతయు నేమి నా కెఱింగింపుఁ డనిన గురుం డిట్లనియె. 118

సీ. అప్పురుషుం డింద్రుఁ డయ్యశ్వంబు మైరావతంబు గోమయ మమృతంబు నాగ
భువనంబులోఁ గన్న పొలఁతులిద్దఱుధాతయునువిధాతయువారియనువయించు

---

1 యక్కోమలికడ కేగు దివస మద్దివస మతిక్రమిల్ల. 2 నుదంకాగమనంబు గోరుచున్న యప్పుడ. 3 నిర్వహించిన. 4 బరివర్తించుచున్న.

సితకృష్ణతంతురాజితతంత్ర మది యహోరాత్రంబు ద్వాదశారములు గలుగు
చక్రంబు మాసాత్మసంవత్సరంబు కుమారు లయ్యారువ్వురు [1]మహితబుతువు

ఆ. లత్తురంగ మగ్ని యప్పురుషుండు ప,ర్జన్యుఁ డింద్రసఖుఁడు సస్యనీంద్ర
యాది నింద్రుఁ గాంచి యమృతాశి వగుట నీ, కభిమతార్థసిద్ధి యయ్యెనయ్య.

క కర మిష్టము సేసితి మా, కరిసూదన దీన నీకు నగు సత్ఫలముల్
గురుకార్యనిరతు లగుస,త్పురుషుల కగు టరుదె యధికపుణ్యఫలంబుల్. 120

వ. నీవలనం బరమసంప్రీతహృదయుండ నయితి నీవును గుర్వర్థంబునందు ఋణ
విముక్తుండ వయితివి నిజేచ్ఛ [2]నుండు మనినఁ దదనుజ్ఞ వడసి యుదంకుం డనేక
కాలంబు దపంబుసేసె నట్టియుదంకుండు తక్షకుచేసినయపకారంబునకుం బ్రతీ
కారంబుసేయం జింతించి యొక్కనాఁడు జనమేజయుపాలికిం బోయి యిట్లనియె.

చ. మితహితసత్యవాక్య జనమేజయ భూజనవంద్య యేను [3]సు
స్థితి గురుదేవకార్యములు సేయఁగఁ బూను టెఱింగి వంచనో
న్నతమతి యై యకారణమ నా కపకారము సేసెఁ దక్షకుం
డతికుటిలస్వభావుఁడు పరాత్మవిశేషవివేకశూన్యుఁడై. 122

వ. మఱి యదియునుం గాక. 123

చ. అనవరతార్థదానయజనాభిరతు ్ భరతాన్వయాభివ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభు ్ భవ
జ్జనకుఁ బరీక్షితు ్ భుజగజాల్తుఁ డసహ్యవిషోగ్రధూమకే
తనహతిఁజేసి చేసె నతిచాంతుఁ గృతాంతనికేతనాతిథిన్. 124

ఉ. కా దన కిట్టిపాటియపకారముఁ దక్షకుఁ డేకవిప్రసం
[4]బోధనఁజేసి చేసె నృపపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతి ్ హుతవహోగ్రసమగ్రశిఖాచయంబులన్. 125

ఉ. ప్రల్లదుఁ డైనయొక్కకులపాంసనుచేసినదానఁ దత్కులం
బెల్లను దూషితం బగుట యేమియపూర్వము గావున ్ మహీ
వల్లభ తక్షకాధమునెపంబున సర్పము లెల్ల నగ్నిలోఁ
ద్రెళ్లఁగ సర్పయాగ మతి[5]ధీయుత చేయుము విప్రసన్నిధిన్. 126

వ. అని యిట్లయ్యుదంకుండు జనమేజయునకు సర్పయాగబుద్ధి పుట్టించె ననిన విని
శౌనకాదిమహామును లక్కథకున కిట్లనిరి. 127

---

1 మఱియుం. 2 ఁ జను మనిన గురుప్రసాదంబున నుదంకుం డనేకకాలంబు తపంబు సేయం
చుండె నయ్యె. 3 సుస్థిత. 4 పాదనఁ జేసి చేసె నృపపావనవల్లభ. ఈపద్యము పెక్కుప్రతులలో
నిచ్చోలేదు. 5 ధీరత.

చ. అమితజగద్భయంకరవిషాగ్నియు నప్రతిహన్యమానవీ
ర్యముఁ గలయట్టిసర్పముల కాజనమేజయుఁచెయుసర్పయా
గమున నుదగ్రపావకశిఖాతతులం దొరఁగంగఁ గారణం
బమలచరిత్ర యేమి చెపుమయ్య వినం గడువేడ్క యయ్యెడున్. 128

వ. అని యడిగిన వారికి నక్కథకుం డిట్లని చెప్పెఁ దొల్లి సర్పకులజనని యైన కద్రువ
శాపంబు కారణంబునం జేసి జనమేజయసర్పయాగంబున సర్వభక్షకుం డైన
యగ్నియందు సర్పంబుల కెల్ల నకాండప్రళయం బైనదాని భృగువంశజుం
డైనరురుండు గావించుసర్పఘాతంబు సహస్రపాదుం డుడిగించినట్లు జరత్కారు
సుతుం డైనయాస్తీకుం డుడిగించె దీని సవిస్తరంబుగాఁ జెప్పెద దత్తావధానుల
రై వినుం డని భృగువంశకీర్తనంబు నాస్తీకుచరితంబును జెప్పం దొడంగె. 129

సీ. భృగుఁ డనువిప్రుండు మగువఁ బులోమ యఁ దాని గర్భిణిఁ దనధర్మపత్ని
నగ్నిహోత్రమునకు నగ్నులు [1]విహరింపు మని పంచి యభిషేచనార్థ మరుగ
నంతఁ బులోముఁడఁ వింతరక్కసుఁ డగ్నిహోత్రగృహంబున కొయ్య వచ్చి
యత్తన్విఁ జూచి యున్మత్తుఁ డై యెవ్వరిసతి యిది నెప్పుమా జాతవేద
ఆ: యనఁగ నగ్ని దేవుఁ డనృతంబునకు విప్ర,శాపమునకు వెఱచి శాపభయము
దీర్చుకొనఁగఁ బోలుఁ దీర్వ రా దనృతాభి,భాషణమున నైన [2]పాపభయము. 130

వ. అని విచారించి యప్పరమపతివ్రత భృగుపత్ని యని కలరూపుఁ జెప్పిన నప్పులో
ముండు నిది నాకుఁ దొల్లి వరియింపంబడినభార్య పదంపడి భృగుండు పెండ్లి
యయ్యె నని వరాహరూపంబున నాసాధ్వి నతిసాధ్వసచిత్త నెత్తికొని పర్వం
బర్వం దద్గర్భంబున నున్న యర్భకుండు గరం బలిగి కుక్షిచ్యుతుం డై చ్యవనుండు
నాఁ బరఁగె నమ్మునికుమారుని. 131

చ్యవనునినలనఁ బులోముఁ డనురాక్షసుండు చచ్చుట.

క. సముదితసూర్యసహస్రో, పమదుస్సహతేజు జగదుపప్లవశమయా
సమదీప్తి తీవ్రపావక, సముఁ జూచుచు నసుర భస్మసాత్కృతుఁ డయ్యెన్. 132

వ. పులోమయు నక్కొడుకు భృగుకులవర్ధను నెత్తికొని నిజాశ్రమంబునకు వచ్చె
ముందఱి నారక్కసునకు వెఱచి యక్కొమలి యేడ్చుచుం బోయినఁ దదాశ్రమ
ధారాప్రవాహంబు మహానదియై తదాశ్రమసమీపంబునం బాఱిన దానికి
వధూసర యనునామంబు [4]లోకపితామహుండు సేసె నంతఁ గృతస్నానుండై
భృగుండు సనుదెంచి బాలార్కుండుసుంబోనిబాలకునెత్తికొని [5]యున్ననిజ
పత్నిం జూచి యసుర సేసినయపకారంబున కలిగి యయ్యసుర ని న్నెట్లుఁ జంపెఁ
నెవ్వరు సెప్పి రనిన విని పులోమ యి ట్లనియె. 133

---

1 పొనరింపు; విభజింపు. 2 పాపచయము; పాపఫలము. 3 సముద్యోద్యమదీప్త. 4 లోక
హితంబుగఁ బితామహుండు. 5 యేడ్చుచున్న.

క. ఈయగ్ని దేవుఁ డసురకు, నోయన చెప్పుటయు విని మహోగ్రాకృతితో
నాయసుర నన్ను సూకర, మై యప్పుడ యెత్తికొని రయంబునఁ జనుచోన్. 134

క. కుక్షిచ్యుతుఁ డై సుతుఁ డా, రాక్షసు భస్మంబు నేసి రాజితశక్తిన్
రక్షించె నన్ను ననవుడు, నాక్షణమ మునీంద్రుఁ డగ్ని కతిరోషమునన్. 135

వ. నీ వతిక్రూరుండవు సర్వభక్షకుండవు గమ్మని శాపం బిచ్చిన నగ్ని దేవుం డిట్లనియె.

క. తనయెఱిఁగినయర్థం బొరుఁ, డనఘూ యిది యెట్లు సెప్పు మని యడిగినఁ [1]జె
ప్పనినాఁడును సత్యము సె,ప్పనినాఁడును ఘోరనరకపంకమునఁ బడున్. 137

వ. కావున నే నసత్యభయంబునకు వెఱచి యశ్మోకమలీ భృగుపత్ని యని కల
రూపుఁ జెప్పితి నఖిలజగత్కర్మసాక్షి నై యుండి యసత్యం బెట్లు పలుక నేర్తు
నది నిమిత్తంబుగా నీవు నాకు శాపం బిచ్చిన నే నలిగి నీకుఁ బ్రతిశాపం బీనోపిన
వాఁడను గాను వినుము. 138

చ. అడిచినఁ దిట్టినఁ మఱి మహాపరుషంబులు పల్క యల్కతోఁ
బొడిచిన నుత్తమద్విజులు పూజ్యులు వారల కెగ్గు సేసినం
జెడు నిహాముం బరంబు నిది సిద్ధము గావు ఱెఱిఁగి భక్తినె
ప్పుడు ధరణీసురోత్తములఁ బూజలఁ దన్పుదు నల్ల నోడుదున్. 139

వ. నీవు బ్రాహ్మణుండవు నీ వెద్ది సేసిన నీక చను లోకహితుండ నయిననాకు శాపం
బిచ్చి లోకంబుల కెల్లఁ జెట్ట సేసితి వ దెట్లనిన వేదోక్తంబు లయిననిత్యనై
మిత్తిక[2]బలివిధానంబులందు మహాద్విజులచేత నాయందు వేల్వంబడినహవ్య
కవ్యంబులు నాముఖంబునన దేవపితృగణంబు లుపయోగింతు రట్టియేను సర్వ
భక్షకుండ నై యశుచి నైనఁ గ్రియానివృత్తి యగుఁ గ్రియానివృత్తి యైన
లోకయాత్ర లేకుండు నని యగ్ని భట్టారకుండు నిఖిలలోకవ్యాప్తం బైనతన
తేజోమూర్తి నుపసంహరించిన 140

సీ. త్రేతాగ్ను లెల్లను దేజరిల్లమిఁజేసి క్రతుకృత్యములు వినిర్గతము లయ్యె
[3]నగ్నిహోత్రములందు నౌపాసనాదిసాయంప్రాతరాహుతు లంత నుడిగె
దేవతార్చనలందు దీపధూపాదిసద్విధులు వర్తిల్లక విరతిఁ బొందెఁ
బితృకార్యములఁ బితృపిండయజ్ఞక్రియ [4]లడఁగె విచ్ఛిన్నంబు లై ధరిత్రి
ఆ. నంత జనులు సంభ్రమాక్రాంతులై మహా, మునులకడకుఁ జనిరి మునులు నమర
వరులకడకుఁ జనిరి వారును వారును, బ్రహ్మకడకుఁ జనిరి భయము వొంది.

వ. బ్రహ్మయు భృగుశాపనిమిత్తంబున నగ్ని భట్టారకునుపసంహారంబును సకలలోక
వ్యవహారవిచ్ఛేదంబును నెఱింగి యగ్ని దేవు రావించి యి ట్లనియె. 142

---

1 జెప్పనివాఁడును... సెప్పనివాఁడును. 2 బహువిధవిధానం. 3 నగ్నిహోత్రములయుఁ నౌపాసనములు సాయం. 4 లణఁగి విచ్ఛిన్నంబులయ్యె ధరణి.

చ. ప్రకటితభూతసంతతికి భర్తవు నీవ చరాచరప్రవృ
త్తికి [1]మఱి హేతుభూతుఁడవు దేవముఖుండవు నీవ లోకపా
వకుఁడవు నీవ యిట్టియనవద్యగుణుండవు నీకు విశ్వభా
రకభువనప్రవర్తనపరాఙ్ముఖభావముఁ బొందఁ బాడియే. 143

వ. అమ్మహాముని వచనం బమోఘుంబుగావున నీవు సర్వభక్షకుండ వయ్యెను శుచు
లయం దెల్ల నత్యంతశుచివై పాత్రులయం దెల్లఁ బరమపాత్రుండవై పూజ్యా
లయం దెల్ల నగ్రపూజ్యుండవై వేదచోదితవిధానంబులయందు విప్రసహా
యుండ వై భువనంబుల నడపు మని విశ్వగురుండు వైశ్వానరుం బ్రార్థించి
నియోగించి భృగువచనం[2]బు ప్రతిష్ఠాపించె నట్టిభృగునకుఁ బుత్రుం డై పుట్టి
పరఁగిన. 144

క. చ్యవనునకు సుకన్యక కు,[3]ద్భవ మయ్యె ఘనుండు ప్రమతి ప్రమతికి నమృతో
ద్భవ యగుఘృతాచికిని భా,ర్గవముఖ్యుఁడు రుఁరుడు పుట్టెఁ గాంతియుతుండై[4].

వ. అట్టిరురుం డనుమునివరుండు విశ్వావసుం డనుగంధర్వరాజునకు మేనకకుం
బుట్టినదాని స్థూలకేశుం డనుమహాముని నివాసంబునఁ బెరుఁగుచున్న దాని
రూపలావణ్యగుణంబులఁ బ్రమదాజనంబులయం దెల్ల నుత్కృష్ట యగుటం జేసి
ప్రమద్వర యన నొప్పుచున్నకన్యక నతిస్నేహంబున వివాహంబు గా నిశ్చ
యించియున్నంత. 146

ప్రమద్వర సర్పదష్టయై చచ్చి మరల బ్రదుకుట.

తే. కన్నియలతోడ నాడుచు నున్న దానిఁ, బొదమర్థిత మై యొక్కపన్నగంబు
గఱచెఁ గన్నియలందఱు వెఱచిపఱచి, య్యఱచుచుండఁ బ్రమద్వరయవనిఁ ద్రెళ్లె. 147

వ. దాని నెఱింగి కరుణాకలితహృదయు లై గౌతమ కణ్వ కుత్స కౌశిక శంఖపాల
భరద్వాజ వాలఖిల్యోద్దాలక శ్వేతకేతు మైత్రేయప్రముఖులు ప్రమతియు
రురుండును [4]స్థూలకేశాశ్రమంబునకు వచ్చి విషవ్యపగత ప్రాణ యై పడియున్న
యక్కన్యకం జూచి దుఃఖితులై యుండ నచ్చోట నుండ నోపక రురుండు
శోకవ్యాకులహృదయుండై యేకతంబ వనంబునకుం జని. 148

చ. అలయక యేన దేవయజనాధ్యయనవ్రతపుణ్యకర్మముల్
సలుపుదునేని నేన గురుసద్ద్విజభక్తుఁడనేని నేన య
త్యలఘుతపస్వినేని [5]దివిజాధిపభూసురులార మన్నన
నిలయకు నీప్రమద్వరకు నిర్విష మయ్యెడు నేఁడు మీదయన్. 149

చ. అపరిమితౌజ్ఞఁ జేసియు మహాపురుషుల్ విషతత్త్వసంహితా
నిపుణులు మంత్రతంత్రములు నేర్చి [6]విధించియు దీనికిఁ విష.

---

1 ఁదగ. 2 బ ప్రతిష్ఠించె. 3 ద్భవించె ననఘుండు. 4 నున్నస్థూల. ఈపాఠము సంస్కృత భారతవిరుద్ధము 5 దనుజామరభూసురులార. 6 పఱించియు.

వ్యపగత మైనజీవ [1]మిది వచ్చునుపాయము సేయరొక్కొ నా
తపముఫలంబు నధ్యయనదానఫలంబులు నిత్తు వారికిన్. 150

వ. అని దీనవదనుం డై యాక్రోశించువానికి నాకాశంబున నుండి యొక్క దేవ
దూత యి ట్లనియె నయ్యా కాల[2]వశం బయిన నెవ్వరికిం దీర్పఁ దరంబు గా
దొక్కయుపాయంబు గలదు చేయ నోపుదేనిఁ జెప్పెద వినుము నీయాయు
ష్యంబునం దర్ధం బిక్కన్య కిమ్మనిన రురుం డట్ల చేయుదు ననిన తనయాయు
ష్యంబునం దర్ధం బక్కన్యక కిచ్చిన నొక్కమలి దొల్లింటికంటె నధికశృంగార
సమన్విత యై విషనిర్ముక్త యయ్యె నట్లు దేవదూత ధర్మరాజానుమతంబునఁ
దనచెప్పినయుపాయంబునం బ్రమద్వరను బంచత్వంబువలనం బాపె రురుం
డును దాని వివాహం బై యిష్టోపభోగంబుల ననుభవించుచు నుండి 151

క. తనసతి కపకారము సే,సినపాముల కలిగి బాధసేయుదు ననిచి
క్కనిదండము గొని పాములఁ, గనినప్పుడ యడువఁదొడఁగె గహనములోనన్.

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరుపాముల [3]రోసి రోసి ని
ష్ఠుర[4]తరదీర్ఘదండమున డొల్లఁగ ప్రేయుచు వచ్చి వచ్చి [5]య
య్యెర నొకడుండుభం బనునహిం గని ప్రేయఁగ దండ మెత్తుడున్
హరి హరి యంచు డుండుభమహాహి భయంపడి పల్కు భార్గవున్.

మత్తకోకిలము. ఏమికారణ మయ్య పాముల [6]కేల యల్గితి వీవు తే
జోమయుండవు బ్రాహ్మణుండవు సుప్రతుండవు నావుడుం
బామునె గ్గొనరించె మత్ప్రియభామ కేను రురుండ ను
ద్దామసత్త్వుఁడ నిన్ను నిప్పుడ దండతాడితుఁ జేసెదన్. 154

వ. అని రురుం డలిగి కృతాంతకరగండంబుంబోనితనదండం బెత్తికొనుడుఁ దత్ప్ర
ణంబ డుండుభంబు మునియై యెదుర నిలిచినం జూచి రురుం డి ట్లనియె. 155

క. ఉరగమ వై యుండి మునీ,శ్వరవేషము దాల్చి యున్నవడు వెంతయు న
చ్చెరు విది యెట్టులు నావుడ్డు, రురునకు ని ట్లనియె మునివరుం [7] డనుర క్తిన్.

వ. ఏను సహస్రపాదుం డనుమునిముఖ్యుండ నాసహాధ్యాయుండు [8]ఖగముం డను
మునిముఖ్యుం డగ్నిహోత్ర [9]గృహంబున నున్న నే నపహాసార్థంబు తృణమయ
సర్పం బమ్మునిపైఁ [10]బై వైచిన నతం డది తెరిపడి నా కలిగి నీవు [11]నిర్వీర్యం బై నయుర
గంబ వగు మని శాపం బిచ్చిన నేనును మేలంబు సేసిన నాపయి నింత యలుగ
నేల యిమ్మియింపు మనినం బ్రసన్నుం డై ఖగముండు నావచనం బమోఘంబు
గావునఁ గొండొకకాలంబు డుండుభంబ వై యుండి భార్గవకులవర్ధనుం డైన

---

1 మది. 2 దష్టం. 3 నెల్ల. 4 భుజ. 5 య,య్యెర నొక; య,య్యెరుకున. 6 కెల్ల.
7 డతిభక్తిన్; డును బ్రీతిన్. 8 ఖగముఖుఁ డను - ఇది నిరాకరము. 9 శుశ్రూషణంబున.
10 యఱుత. 11 నిర్విషం.

రురుం గనినయప్పుడు శాపవిముక్తుండ వగుదు వనె నని సహస్రపాదుండు రురు
నకుఁ దన వృత్తాంతం బంతయుం జెప్పి వెండియు ని ట్లనియె. 157

ఉ. భూనుతకీర్తి బ్రాహ్మణుఁడు పుట్టుడుఁ దోడన పుట్టు నుత్తమ
జ్ఞానము సర్వభూతహితసంహితబుద్ధియుఁ జిత్తశాంతియున్
మానమదప్రహాణము [1]సమత్వము సంతతవేదవిధ్యను
ష్ఠానము సత్యవాక్యము దృఢవ్రతముం గరుణాపరత్వమున్. 158

వ. అయ్యా నీవు బ్రాహ్మణుండవు భృగువంశసముత్పన్నుండవు సర్వగుణసంప
న్నుండ విది యేమి దొడంగి తిట్టిదారుణక్రియారంభంబు క్షత్త్రియులకుం
గాక బ్రాహ్మణులకుం జనునే బ్రాహ్మణు లహింసాపరు లొరులు సేయుహింసలు
వారించుపరమకారుణ్యపుణ్యమూర్తులు జనమేజయుం డనుజనపతి చేయు
సర్పయాగంబునందుఁ గద్రూశాపంబున నయ్యోడుసర్పకులప్రళయంబును భవ
త్పితృశిష్యుం డయిన యాస్తీకుం డనుబ్రాహ్మణుండ కాఁడె యుడిగించె నని
చెప్పి సహస్రపాదుండు రురునకు సర్పభూతంబునం దుపశమనబుద్ధి పుట్టించె
ననిన విని శౌనకాదిమహామును లక్కథకున కి ట్లనిరి. 159

ఆ. ఒరులవలనఁ బుట్టు [2]నోటమియును నెగ్గుఁ, బొరయ కుండ నరసి పుత్రవరులఁ
దగిలి కాచునట్టితల్లి సర్పములకు, నేల యలిగి శాప మిచ్చె నయ్యా. 160

వ. అని సౌపర్ణాఖ్యానశ్రవణకుతూహలపరు లై యడిగిన. 161

ఉ. రాజకులాగ్రగణ్య మృగరాజపరాక్రమ రాజరాజ వి
భ్రాజితశుభ్రకీర్తిపరిపాండురసర్వదిగంతరాళ ఘో
రాజిముఖోపలబ్ధవిజయప్రమదాశ్రితబాహుదండ ని
స్తేజితవైరివీర కులదీప [3]మృడప్రియ విష్ణువర్ధనా. 162

క ఆదికుమ్రచరిత్ర ధ,రాదేవాశీర్గపరంపరావర్ధితని
తోద్యదయ సతోద్యదిత విమ,[4]లాదిత్యతనూజ విక్రమాదిత్యనిభా. 163

తోటకము. నిరవద్యనరేశ్వర నిత్యనిరం,తరధర్మమతీ గుణధామ జగ
త్పరిపూరితకీర్తి[5]విభాసి విభా,కరతేజ నృపోత్తమ కాంతినిధీ. 164

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్న యభట్టప్రణీతం బైన శ్రీమహాభారతంబునం
దాదిపర్వంబున ననుక్రమణికయును బౌష్యాదంకమాహాత్మ్యంబును భృగు
వంశకీర్తనంబు నన్నది ప్రథమాశ్వాసము.

---

1 శమత్వము. 2 నోటయు నెగ్గును ; నోటము నెగ్గును. 3 బుధప్రియ.; కులప్రియ.
4 లాదిత్యాత్మజ నిరంతరానందమతీ. 5 విభాసితభా,స్కర ; విభాసిప్రభా,కర.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - ద్వితీయాశ్వాసము.



వనితావల్లభ వేఁ
గీవిషయాధీశ కావ్య[1]గీతప్రియ నా
నావనినాథకిరీటత
టీవిలసద్రత్న సంఘటితపదకమలా. 1

కద్రూవినతలు పుత్త్రులం గోరి పడయుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములనులకుం జెప్పె [2]నాదియుగంబునం గశ్యప ప్రజాపతిభార్య లైనకద్రువయు వినతయు ననువారలు పుత్రార్థిను లై యనేక సహస్రవర్షంబులు కశ్యపు నారాధించినం గశ్యపుండును బ్రసన్నుం డై మీ కోరినవరంబు లిచ్చెద వేఁడుం డనిన. 2

తరలము. అనలతేజులు దీర్ఘదేహులు నైనయట్టినమూజులక్
వినుతసత్త్వులఁ గోరెఁ గద్రువ వేవురం గడువేడ్కతో
వినత గోరె సుపుత్త్రులక్ భుజవీర్యవంతుల వారికం
బెను బలాధికు లైనవారిఁ గడిందివీరుల నిద్దఱన్. 3

వ. కశ్యపప్రజాపతి తొల్లి పెద్దకాలంబు తపంబు సేసి పుత్త్రకామేష్టిఁ [3]జేసెఁ గావునఁ గద్రువకు వేవురఁ గొడుకులను వినతకు నిద్దఱఁ గొడుకులను వారి కోరినయట్ల యిచ్చి గర్భంబు లిమ్ముగా రక్షింపం బనిచిన నయ్యిద్దఱును దద్దయు సంతసిల్లి యున్నంత గర్భంబులు గొండొకకాలంబునకు నండంబు లైన నయ్యండంబు ఘృతకుండంబులం బెట్టి రక్షించుచున్నంత నేనూఱేండ్లకుఁ గద్రూగర్భాండంబులు తరతరంబ యవిసిన నందు శేష వాసు క్ష్మీరావత

---

1 గీత. 2 న ట్లాది. 3 జేసినవాఁడు గావున.

తక్షక కర్కోటక ధనంజయ కాళియ మణినా గాపూరణ పింజర కైలాపుత్త్ర
వామన నీ లానీల కల్మాష శబలార్య కోగ్రక కలశపోతక సురాముఖ దధిముఖ
విమలపిండ కాష్ఠ కరోటక శంఖ వాలిశిఖ నిష్ఠానక హేమగుహ నహుష
పింగళ బాహ్యాకర్ణ హస్తిపద ముద్గరపిండక కంబ లాశ్వతర కాళీయక వృత్త
సంవర్తక పద్మ శంఖముఖ కూష్మాండక ఘేమక పిండారక కరవీర పుష్పదంష్ట్ర
బిల్వక బిల్వపాండర మూషకాద శంఖశిరః పూర్ణభద్ర హరిద్ర కాపరాజిత
జ్యోతిక శ్రీవహకౌరవ్య ధృతరాష్ట్రశంఖపిండ వీర్యవ ద్విరజస్సుబాహు శాలి
పిండ హస్తిపిండ పిఠరక సుముఖ కౌణపాశన కుఠర కుంజర ప్రభాకర కుముద
కుముదాక్ష తిత్తిరి హలిక కర్దమ బహుమూలక కర్కరాకర్కర. కుండో
దర మహోదరు లాదిగాఁ గలవేవురు నాగముఖ్యులు పుట్టిన. 4

క. తనగర్భాండంబుల రెం,టను బ్రియనందనులు వెలువడమి నతిలజ్జా
వనత యయి వినత పుత్త్రా,ర్థిని యొకయండంబు విగతధృతి నవియించెన్. 5

క. దాన నపరార్ధ కాయవి,హీనుఁడు పూర్వార్ధతనుసహితుఁ డరుణుఁ డనం
గా నువయించె సుతుండు మ,హానీతియుతుండు తల్లి కప్రియ 1మెసఁగన్. 6

అనూరుఁడు వినతకు శాప మిచ్చుట.

వ. ఇట్లు వికలాంగుం డై పుట్టినయనూరుండు వినతకు నలిగి నన్ను సంపూర్ణ
శరీరుం గా నీక యండం బవియించినయవినీతవు కావున నీవు నీసవతికి దాసివై
యేనూఱేం డ్లుండు మని శాపం బిచ్చి యింక నీ రెండవయండంబు తనకుఁ దాన
యవియునంతకు నుండ 2ని మ్మందుఁ బుట్టెడుపుత్త్రుండు మహాబలపరాక్రమ
సంపన్నుండు నీదాసీత్వంబు వాపు నని చెప్పి సూర్యరథసూతుం డయి యరిగె
వినతయు నయ్యండం బతిప్రయత్నంబున రక్షించుకొని యుండె నంత. 7

క అమరాసురవీరులు ము, న్నమలపయోరాశిఁ 3ద్రచ్చి యమృతము వడయ
సమకట్టి సురేంద్రపురో,గము లై హరిహరహిరణ్యగర్భులతోడన్. 8

ఉ. మేరుమహామహీధరముమీఁదికి నందఱు బోయి యేక్రియ
వారిధిఁ 4ద్రచ్చువారము ధ్రువంబుగ దానికిఁ గవ్వ మెద్ది యా
ధారము దాని కెద్ది యని తద్దయు 5వెన్నుడి యున్న నచ్యుతాం
భోరుహగర్భ లిద్దఱును బూనిరి సర్వము నిర్వహింపఁగాన్. 9

చ. అరుదుగ సర్వశైలముల6యంతతనర్పును నార్జవంబు సు
స్థిరతయు నోషధీరస7విశేషతయుం గల దుత్తమంబు మం
థరకుధరంబు గవ్వ మగు 8దానికి నంచును నిశ్చయించి య
య్యిరువురుఁ బంపఁగాఁ జెలికి యొత్తె ననంతుఁడు తద్గిరీంద్రమున్ 10

---

1 మొదవక, మొనరక. 2 ని మ్మిందుఁ. 3 దర్చి. 4 దర్చు. 5 బెన్నుఱి, జేడ్పుడి.
6 యందుఁ నసర్పును. 7 విశేషిత. 8 దా నిది యంచును.

వ. ఇట్లు పదునొకండువేల యోజనంబులతనర్పును నంతియపాతును గలమంథర నగం బనంతుం డనంతశక్తిం బెఱికి యెత్తిన నందఱును నప్పర్వతంబు దెచ్చి సముద్రంబులో వైచి దానిక్రింద నాధారంబుగాఁ గూర్మరాజు నియమించి యోక్రంబుగా వాసుకి నమర్చి. 11

శా. ఘోణీచక్ర [1]భరంబు గ్రక్కదల దిక్కుల్ మ్రోయఁగా నార్చి య
ఘోణోత్సాహసమేతు లై రయమునఁ గీర్వాణులుం బూర్వగీ
ర్వాణవ్రాతము నభ్ధిఁ [2]ద్రచ్చునెడఁ దద్వ్యక్తకృష్టనాగానన
శ్రేణీప్రోత్థవిషాగ్ని ధూమవితతుల్ [3]సేసెం బయోదావలిన్. 12

క. [4]ఉరగపతితలలవల నురు,తరజవమున నసురు లూఁది తత్పుచ్ఛము ని
ర్జరవరు లూఁది మహోమ,త్సరమున వడిఁ ద్రచ్చి త్రచ్చి జవ మఱి యున్నన్. 13

క. నారాయణుండు వారి క,వారితజవసత్త్వములు ధ్రువంబుగ నిచ్చెఁ
వారును దొల్లిటికంటె న,[5]పార ప్రారంభు లై రపరిమితశక్తిన్. 14

చ ఉడుగక యొండొరుం [6]జఱచి యొక్కబలంబున దేవదానవుల్
వడిగొని వార్ధి నిట్లు దరువం దరువఁ విష ముద్భవిల్లి నల్
గడలను విస్ఫులింగములు [7]గప్పఁగఁ బర్విన దానిఁ జెచ్చెరఁ
మృడుఁడు గడంగి పట్టుకొని మ్రింగి గళంబున నిల్పెఁ బొల్పుగాన్. 15

వ. మఱియు [8]నమృతంబును జ్యేష్ఠయుఁ జంద్రుండును శ్రీయును నుచ్చైశ్శ్రవం బును గౌస్తుభంబును ధన్వంతరియు నైరావణగజంబు నాదిగా ననేకంబు లుద్భవిల్లిన నందుఁ ద్రిభువనవంద్య యయినశ్రీదేవియు నిజప్రభాపటల[9]పర్య దస్తప్రభాకరగభస్తివిస్తరం బయిన కౌస్తుభంబును నారాయణువక్షస్థలం బున విలసిల్లె నుచ్చైశ్శ్రవం బనుయుగ్యంబు నైరావణగజంబును సురరాజ యోగ్యంబు లయ్యె నంత నయ్యమృతంబు నసురులు చేకొనిన. 16

క. నారాయణుండు కృత్రిమ, నారీరూపమునఁ దన్మనంబుల కతిమో
హారంభకారుఁ డై యమ,రారులచేఁ గ్రమ్మఱింగ నమృతము గొనియెన్. 17

వ. ఇట్లుపాయంబున నసురుల వంచించి యమృతంబు గొని విష్ణుదేవుండు దేవ తల కిచ్చిన నయ్యమృతంబు దేవత లుపయోగించుచో దేవరూపంబు దాల్చి రాహువు వేల్పులబంతి నయ్యమృతం బు[10]పయోగింపం బోయినఁ దన్మిమా

---

1 తలంబు. 2 దర్చు. 3 జేసెం. 4 ఉరగపతి తలల వలనుగ, నురుజవమున నసురు లూఁదియంను బుచ్ఛము ని,ర్జరవరు లూఁదియును మహా, భరమున వడిఁ దర్చి తర్చి (ద్రచ్చి త్రచ్చి) వస మఱియున్నన్. 5 పారపరాక్రములు నై. 6 బొదివి యొక్క మొగంబున; బొదివి యొక్క జవంబున. 7 గప్పుచుఁ. 8 నమృతంబును, (జంద్రుండును) శ్రీయును, 'తతో జ్యేష్ఠాసము త్థితా...సోమశ్శీతాంశురుజ్జ్వలః...' సం. భా. 9 పర్యాప్త; పర్యస్త. 10 ద్రావం.

పంబున నున్న చంద్రాదిత్యులు వాని నెఱింగి నారాయణునకుం జెప్పిన నయ్యమృతంబు వానికంఠబిలంబు సొరకముందఱి. 18

క. అమరారిమర్దనుఁడు చ,క్రము గ్రక్కునఁనేయ రాహుకంఠము దెగి దే
హము ధరణిఁ బడియెఁ దన్ముఖ, మమృతస్పర్శమున నమృతయం బై నిలిచెన్. 19

వ. నాఁటంగోలె రాహువునకుఁ జంద్రాదిత్యులతోడివిరోధంబు శాశ్వతం బయి ప్రవర్తిల్లుచుండె. 20

దేవదానవులయుద్ధము.

సీ. అంత దేవాహితు లమృతంబుగానక యెంతయు నలిగి బలీంద్రుఁ గూడి
మంతనం బుండి యమర్త్యులతోడిపో త్తింతియ చాలు నింకేల యనుచు
సంతనకట్టి యుత్సాహసమేతు లై యంతంబు లేనిరథాశ్వములను
దంతుల నమితపదాతుల నొడఁగూర్చి యంతకాకారు లై యార్చి యమర

ఆ. వరులఁ దాఁకి యేసి రురుతరశరపఙ్క్తి, జాతవాతరయవిధూత మగుచుఁ
జెదర జలదపంక్తి చెదర వజ్రాయుధు,హృదయ ముదిలకొనఁగఁ ద్రిదశగణము. 21

మహాస్రగ్ధర. అమరేంద్రారాతు లిట్లాహవముఖమున నేయంగఁ దత్తీక్ష్ణబాణౌ
ఘము ఘోరం బై సురానీకముపయిఁ బెలుచంగప్పినం జూచి [1]ద్వైతోత్త
ములం గోదండచక్రో[2]ద్యతభుజులు మహాదారుణుల్ వీరలక్ష్మీ
రమణుల్ దుర్వారవాత్యారయమున నరనారాయణుల్ దాఁకి రల్కన్. 22

మ. నరచాపప్రవిముక్తదారుణబృహన్నారాచధారల్ భయం
కరదై తేయనికాయకాయములపైఁ గప్పెఁ దిశల్ నిండ బం
ధురధాత్రీధరతుంగశృంగతటసందోహంబుపైఁ గప్పుదు
ర్ధరధారాధరముక్తసంతతపయోధారావళిం బోలుచున్. 23

మ. పతదుర్వీధరధాతునిర్ఝరజలాభం బై మహాదేహని
ర్గతసాంద్రారుణపూర మొక్కమొగి నొల్కం [3]ద్రెస్సి నారాయణో
న్నతదోర్దండ విముక్తచక్రనిహతిన్ నాకద్విషన్మస్తక
ప్రతతుల్ ఘోరరణంబునం బడియె భూభాగంబు [4]గంపింపఁగన్. 24

వ. ఇట్లు సముద్రతీరంబున నమరాసురులకు నతిఘోరయుద్ధం బయ్యె నందు నర నారాయణు లపారపరాక్రము లై యసురవీరులఁ బెక్కండ్రం జంపిన నుక్కడంగి చెసచెడి యసురులు సముద్రంబుసొచ్చిన నమరులు సమరలబ్ధవిజయు లై యమరపతి నమృతరక్షణార్థంబు ప్రార్థించి యథాస్థానంబున మంథరనగంబుఁ [5]బ్రతిష్ఠాపించి తమతమనివాసం[6]బులకుం జని సుఖం బుండి రంత. 25

---

1 ద్వైత్యా, థములం. 2 ద్ధత. 3 ద్రస్సి. 4 గంపించుచుఁ. 5 బ్రతిష్ఠించి
6 బుల సుఖం.

కద్రూవినత లుచ్చైశ్శ్రవమును జూచుట.

క. అమృతముతో నుద్భవమై, యమరేశ్వరయోగ్య మైనహాయరత్నము త
ద్విమలోదధితీరంబునఁ, గొమరుగ నేకతమ యిచ్చఁ గ్రుమ్మరుచున్నన్. 26

వ. [1]అట్టియెడఁ గద్రువయు వినతయు వినోదార్థంబు విహరించువారు కరిమకర[2]నికరాఘాతజాతవాతోద్ధూతతుంగతరంగాగ్ర [3]సముచ్చలజ్జలకణాసారచ్ఛటాచ్ఛాదితగగనతలం బైనదాని నుద్యానవనంబునుంబోలె బహువిద్రుమలతాలంకృతం బైనదాని నాటకప్రయోగంబునుంబోలె ఘనరసపాత్రశోభితరంగరమ్యం బైనదాని [4]దివంబునుంబోలె సహిమకర [5]భరితం బైనదాని మఱియు. 27

చ. అలఘుఫణీంద్రలోకకుహరాంతర[6]దీప్తమణిస్ఫురత్ప్రభా
వలి గలదాని శశ్వ[7]దుదవాసమహావ్రతశీతపీడితా
చలమునిసౌఖ్యహేతువిలసద్బడబాగ్ని శిఖాచయంబులన్
వెలిఁగెడుదానిఁ గాంచి రరవిందనిభానన లమ్మహోదధిన్. 28

వ: మఱియును 29

మ. వివిధోత్తుంగ తరంగ [8]ఘట్టనచలద్వేలావనైలావలీ
లవలీలుంగలవంగ[9]సంగతలతాలాస్యంబు లీక్షించుచున్
ధవళాక్షుల్ సని కాంచి రంత నెదురం దత్తీరదేశంబునం
దవదాతాంబుజఫేనపుంజనిభు నయ్యశ్వోత్తమున్ దవ్వులన్. 30

వ. కని కద్రువ వినతం జూచి [10]చూడవె యల్ల యతిధవళం బైనయశ్వంబునందు సంపూర్ణచంద్రునందు [11]నల్లయుంబోలె వాలప్రదేశంబునందు నల్లయై యున్నది యనిన విని వినత నగి నీ వేకన్నులం జూచితే యక్క యొక్కడిది నల్ల యీ యశ్వరాజుమూర్తి మహాపురుషకీర్తియుంబోలె నతినిర్మలం బై యొప్పుచున్న యది యనిన విని నవ్వి వినతకుఁ గద్రువ యిట్లనియె. 31

కద్రూవినత లొండొరులు పందెములు సలిచుట.

తే. అమ్మహాశ్వంబుధవళదేహంబు[12]నందు, నల్ల గలిగిన నీ విప్డు నాకు దాసి
వగుము మఱియందు నల్ల లేదయ్యె నేని, నీకు నేదాసినగుదుఁబన్నిదము[13]సలిమి. 32

వ. అని యిట్లిద్దఱు నొండొరులకు [14]దాసీత్వంబు పణంబుగా నొడివి పన్నిదంబు సలిచిన వినత యయ్యశ్వంబు డాసి చూతెము రమ్మనినఁ [15]గద్రువయు నిప్పుడు ప్రొద్దు లేదు పతిపరిచర్యాకాలంబు నయ్యె రేపకడయ చూత మని యిద్దఱు మగుడి వచ్చి తమనివాసంబులకుం బోయి యున్న యప్పుడు. 33

---

1 కద్రువయు. 2 నికరకరాఘాత. 3 సంఘట్టనసముచ్చలజ్జలాసారఛటాచ్ఛోటిత. 4 దివసకరుండు. 5 చరితం. 6 దీప. 7 దుపనాస. 8 ఘట్టిత. 9 సంతత. 10 చూడు మల్లదె యతి; చూడవే యల్లయది యతి. 11 కందునుంబోలె వాలంబు నల్లనై. 12. తోఁక.13 సలుము. 14 దాసీత్వంబు నొడివి. 15 గద్రువ యిప్పుడు ప్రొద్దులేదు రేపకడ చూత మని యిద్దఱు మగుడి తమ.

సీ కద్రువ కొడుకుల కడ కేగి యేను మి మ్మందఱి [1]వేఁడెద నన్నలార
నాపంపు సేయుండు నన్ను రక్షింపుఁడు కామచారులకు దుష్కరము గలదె
[2]యుల్ల తెల్లనితురగో త్తమువాలంబు [3]నల్ల సేసితి రేని నాకు దాసి
యగు మనవినత మీ రట్లు సేయనినాఁడు దానికి మఱి యేను దాసి నగుదు
ఆ! జంటపన్నిదంబు సఱచితి మిట్లుగా, ననినఁ బాము లెల్ల ననయ మివియుఁ
దల్లి పనిచె నని య[4]ధర్మ్మపు సేయంగ, నగునె యెఱుక గలరె మగువ లెందు. 34

వ, అని యందఱుఁ దమలో విచారించి యధర్మారంభంబునకు సుముఖులు గాక యున్నఁ గద్రువ కోపోద్దీపితముఖి యై. 35

క. అనుపమముగ జనమేజయుఁ, డనుజనపతి సేయుసర్పయాగనిమి త్తం
బునఁ [5]బాములు పంచత్వము, సనియెడు మని యురగములకు శాపం బిచ్చెన్.

వ. అందు శాపానుభవభీతచిత్తుం డై కరోటకుం డనువాఁడు దల్లిపంచినరూపం బున నుచ్చైశ్శ్రవంబువాలంబు నీలంబుగాఁ బట్టి వ్రేలుచున్న మఱునాఁడు రేప కడయ కద్రువయు వినతయుం జని యత్తురంగంబుఁ జూచి వినత మోటువడి కద్రువకు దాసి యై [6]నోసి పనులు సేయుచున్నంతఁ బంచశతవర్షంబులు నిండి రెండవయండం బవిసిన నందు. 37

వినతకు గరుడుండు జనియించుట.

ఉ. ఆతతపక్షిమారుతరయప్రవికంపితఘూర్ణితాచల
వ్రాతమహార్ణవుండు బలవన్నిజదేహసముజ్జ్వలప్ర[7]భా
ధూతపతంగతేజుఁ డుదితుం డయి తార్క్ష్యుఁడు తల్లికిఁ మనగ
ప్రీతి యొనర్చుచుఁ నెగసె భీమజవంబున నభ్రవీథికిన్. 38

క. దారుణకల్పాంతమరు, త్ప్రేరిత హవ్యవహశిఖలపె ల్లిది యని బృం
దారకమునిబృందస్తుతి, [8]బోరనఁ దా నగ్ని సూక్తములతో[9]నెసఁగెన్. 39

వ. అంత. 40

క. హరికులిశక్షతి యొఱుఁగని, గురుతరపక్షములతోడికులగిరివోలెఁ
[10]గరుడుండు గగనగతి నురు, [11]తరజవమున నరుగుదెంచి తల్లికి మ్రొక్కెన్. 41

వ. ఇట్లు నిజజననికి మ్రొక్కి కద్రువపాలికిం బోయి. 42

చ. తడయక మ్రొక్కి యున్న వినతాసుతు నప్పుడు సూచి యాత్మలో
నిడుగడఁ జేయుచుం గడు సహింపక కద్రువ వాని బిల్చి నా

---

1 నడిగెద - ఇది సుదర్భరమణీయము. 2 యల్ల తెల్లనితురగాధిపు; యొల్ల ; యొడలు; యొనర. 3 నల్లఁజేసితి. 4 ధర్మ్మంబు...గఁ దగునె...గలదె మగువలందు. 5 బంచత్వము బొం దఁగఁ, జనియెడు మని, 6 యోపిన. 7 భో, ద్ధూత. 8 బోరనఁ గా. 9 నెగసెఁ. 10 వ్రాతప్రతులం దెల్లెడ 'గరుడఁ' డనియే యున్నది. 11 తరగతి నరుదెంచి యపుడు.

కొడుకుల నెల్ల నెత్తికొని క్రుమ్మరుచుండుమ యేమి పంచిన
[1]మడవక చేయు మీ వని సమర్పణ నేసెఁ బ్రభుత్వ మేర్పడన్. 43

వ. గరుడండును గద్రువ పంచినపను లెల్లను వినతయనుమతంబున నతివినయ
పరుం డై చేయుచు. 44

క. ఆపన్న గముఖ్యులఁ దన, వీఁపునఁ బెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపములు [2]గిరులు నఖిలది,శాపాలపురములుఁ జూపెఁ జన వారలకున్. 45

వ. ఒక్కనాఁడు సప్తమారుతజవంబున సప్తాశ్వమండలంబుదాఁక నెగసిన నమ్మా
ర్తాండుచండకిరణంబుల వేఁడిమి దాఁకి మాఁడి గరుడనివీఁపున నున్నయురగులు
[3]వొరఁగి నేలంబడి మూర్ఛవోయినం జూచి కద్రువ గడు నలిగి గరుడని బదరి
యతిభక్తి నింద్రు నారాధించి. 46

చ. నరసుర[4]సిద్ధకింపురుషనాగనభశ్చరముఖ్య లెల్ల నీ
కరుణయ వేచి మంద్రు త్రిజగంబులు నీకులిశాభిరక్షణ
స్మరణన చేసి సుస్థిరతఁ బొందుఁ బురందర [5]సర్వలోకసుం
దర శరణంబు నా కగుము దానవసూదన పాకశాసనా. 47

వ. అని స్తుతియించి పర్జన్యప్రసాదంబున మహావృష్టి గొడుకులపయిం గురియించి
యయ్యురగుల విగతపరితాపులం జేసి కద్రువ గర్వంబున నుఱక గరుడని
వినతనుం బనులు గొనుచున్నంత నొక్కనాఁడు గరుడండు తల్లి కిట్లనియె. 48

ఉ. ఆయతపక్షతుండహతి నక్కలశైలము లెల్ల నుగ్గుగాఁ
జేయుమహాబలంబును ప్రసిద్ధియునుం గలనాకు నీపనిం
బాయక యొమ్మునం [6]దవడుఁబాముల మోవను వారికిం బనుల్
సేయను నేమి కారణము సెప్పుము దీనిఁ బయోరుహాననా. 49

వ. అని యడిగిన వినత తనకుం గద్రువతోడిపన్నిదంబున నైనదాసీత్వంబును ద
త్కారణం బైనయనూరుశాపంబునుం గొడుకున కేర్పడం జెప్పి యిట్లనియె. 50

క. నీకతమున నాదాస్యము,ప్రాకటముగఁ బాయు ననినపలు [7]కెడలోనం
జేకొని యూఱడి నిర్గత, శోకస్థితి నున్న దానఁ జూవె ఖగేంద్రా. 51

వ. కొడుకులు సమర్థు లైనం దల్లిదండ్రులయిడుమలు వాయుట యెందునుం గల
యది గావున [8]నీయట్టిసత్పుత్రుం బడసియు దాసినై యుండుదాననే యనిన విని
వైనతేయుండు తద్దయు దుఃఖితుం డై యొక్కనాఁడు కాద్రవేయుల కిట్లనియె.

క. మాయీదాస్యము వాయును,సాయము సేయుండు ననుఁ బనుపుం డిష్టం
బేయది దానిన తెత్తు న,జేయుఁడనై యమరవరులఁ జేకొని యైనన్. 53

---

1 మడువక. 2 నదులు. 3 సొరిగి; సోలి. 4 యక్ష. 5 భక్త. 6 దెపుడు. 7 కెదలోనం.
8. నీయట్టి మహాజవసత్త్వసంపన్నసుపుత్రుం; నీయట్టి మహాసత్త్వసుపుత్రుం. 9 చేఁ గొని.

వ. అనిన నయ్యుర'గులు కరుణించి గరుడని కి ట్లనిరి. 54

చ. అమితపరాక్రమంబును రయంబును లావును గల్గుఖేచరో
త్తముఁడవు [1]నీవు నీ దయినదాస్యముఁ [2] బాచికొనంగ నీకు[3]ఁ జి
త్తము గలదేని భూరిభుజదర్పము శక్తియు నేర్పడంగ మా
కమృతము దెచ్చి యి మ్మనిన నవ్వినతేంద్రుఁడు సంతసంబునన్. 55

గరుత్మంతుఁ డమృతంబు దెచ్చుటకుఁ దల్లియనుమతిఁ గొనుట.

వ. అట్ల చేయుదు నమృతంబు దెచ్చి మీ కిచ్చి యేనునుం దల్లియు దాస్యంబు
వలన విముక్తుల మగువార మని [4]నొడివి తద్వృత్తాంతం బంతయుం దల్లికిం
జెప్పి యమృతహరణార్థం బరిగెద నని మ్రొక్కిన వినత సంతసిల్లి కొడుకుం
గౌఁగిలించుకొని. 56

చ. అనిలుఁడు పక్షియుగ్మ మమృతాంశుఁడు వీఁ పనలుండు మస్తకం
బినుఁడు సమస్తదేహమును నెప్పుడుఁ గాచుచు [5]నీ కభీష్టముల్
ఘనముగఁ జేయుచుండెడు జగన్నుత యున్నతియుక్త జయంబుఁ జే
కొను మని యిచ్చె దీవనలు గోరి ఖగేంద్రునకుం [6]బ్రియంబునన్. 57

వ. గరుడండును దల్లిదీవనలు గైకొని గమనోన్ముఖుం డై యమృతంబు దెచ్చు
నప్పుడు లావు గలుగవలయు నా కాహారం[7]బు ప్రసాదింపు మనిన వినత
యి ట్లనియె. 58

క, విషనిధికుక్షి నసంఖ్యము, నిషాదగణ ముండి ధారుణీప్రజకుఁ గడుఁక్
విషమమును జేయు [8]దాని ని,మిషమున భక్షించి చను మమిత్ర[9]విభూతీ. 59

వ. భక్షణవిషయంబున బ్రాహ్మణునిం బరిహరించునది యనిన గరుడండు నాకు
బ్రాహ్మణు నెఱుంగు తెఱం గెఱిఁగింపు మనిన వినత యి ట్లనియె. 60

క. రయమున మ్రింగుడు గాలము, క్రియ నెవ్వఁడు కంఠబిలము క్రిందికిఁ జన క
గ్నియపోలె [10]నేర్చుచుండును,భయరహితా వాని నెఱుఁగు బ్రాహ్మణకులుగాన్.

తే. కోపితుం డైనవిప్రుండు ఘోరశస్త్ర,మగు మహావిష మగు నగ్ని యగు నతండ
యర్చితుం డైన జనులకు నభిమతార్థ,సిద్ధికరుఁ డగుఁ గుకుఁ డగుఁ జేయుఁ బ్రీతి.

వ. అని బ్రాహ్మణస్వరూపంబుఁ జెప్పిన నెఱిఁగి [11]వినతకు మ్రొక్కి వీడ్కొని గరుడం
డతిత్వరితగతిం బఱచి సముద్రోదరంబున నున్న నిషాదుల ననేకశతసహస్ర
సంఖ్యల వారిం బొతాళవివరంబునుంబోని తనకంఠబిలంబుఁ దెఱచి యందఱి
నొక్కపెట్ట మ్రింగిన నం దొక్క విప్రుం డుండి కుత్తుకకు డిగక నిప్పునుంబోలె

---

1 పూని. 2 వాపి. 3 నిష్టము...శక్తియు దర్పము. 4 నుడివి. 5 నీకు నిష్టముల్.
6 ముదంబునన్. 7 బుపదేశింపు. 8 వారి. 9 ధ్వంసీ. 10 లో దహించును. 11 వినత వీడ్కొని.

నేర్చుచున్న నెఱింగి నాకంఠబిలంబున విప్రుం డున్న వాఁడేని వెలువడి వచ్చు నది యనిన [1]గరుడని కవ్విప్రుం డి ట్లనియె. 63

ఉ. విప్రుఁడ నున్న వాఁడ నపవిత్ర నిషాది మదీయభార్య ధ
ర్తిప్రియ దీని[2]ఁ బెట్టి చనుదెంచుట [3]ధర్మ వె నాకు నావుడున్
విప్రులఁ బొంది యున్న యపవిత్రులుఁ బూజ్యు[4]లు గారె కావునన్
విప్రకులుండ వెల్వడుము వేగమ నీవును నీనిషాదియున్. 64

వ. అనిన నాగరుడనియనుగ్రహంబున బ్రాహ్మణుండు నిషాదీసహితుం డై వెలువడి వచ్చి గరుడని దీవించి యథేచ్ఛం జనియె గరుడండును గగనపథంబునం [5]బఱచి కశ్యపుం గని నమస్కరించి యస్మజ్జననీదాస్యనిరాసార్థం బురగుల కమృతంబుఁ దేర నరిగెద నిషాదభక్షణంబున నాఁకలి వోవ కున్న యది నా కాహారంబుఁ బ్రసాదింపు మనినఁ గొడుకుకడంకకు మెచ్చి కశ్యపప్రజాపతి యి ట్లనియె. 65

క. అనిలనిభుండు విభావసుఁ, డను విప్రుఁడు నియమవంతుఁ డర్థాఢ్యుం డై
తనరి సుఖ మున్న నాతని, యనుజస్త్రీఁడు సుప్రతీకుఁ డనువాఁ డతనిన్. 66

క. మనపితృవర్గము వడసిన, ధనము విభాగించి [6]యిమ్ము ధర్మస్థితి నా
కని యడుగం బోయిన న, య్యనుజునకు విభావసుం డహంకారమునన్. 67

క. తా నలిగి యిచ్చె శాపం, బేనుఁగ వై యుండు మని సహింపక వాఁడున్
మానుగఁ గూర్మ మవగు మని, వానికిఁ బ్రతిశాప మిచ్చె వసులోభమునన్. 68

వ. ఇ ట్లన్నయుం దమ్ముండును ననోన్యశాపంబులం జేసి యోజనత్రయోత్సేధంబు గలిగి దశయోజన[7]వృత్తం బైనకూర్మంబును షడ్యోజనోత్సేధంబు గలిగి [8]ద్వా దశయోజనవిస్తృతం బైనగజంబును నై సరోవరవిపినంబుల నుండి యర్థనిమి త్తం బైనపూర్వవైరంబునఁ దమలో నిత్యంబు నొండొంటితోడం బెనంగి పోరు చుండు నవి నీ కాహారంబు సు మ్మరుగుము కార్యసిద్ధి యయ్యెడు మనిన గరు డండును మనోవేగంబునం బఱచి యూరెంటినిం గాంచి. 69

క. [9]చఱచి యొకచేతఁ గూర్మము, బెఱచేత గజంబుఁ బట్టి పెనఁచి ఖగేంద్రుం
డిఱికికొని గగనవీథిం, బఱచె వియచ్చరవిమానపంక్తులు దూలన్. 70

క. కనకవ్రతతీవితతులఁ, బెనఁగినసురభూరుహాములఁ బెద్దయు బెడఁ గై
తనరినయలంబతీర్థం,బున కరిగె నగంబు లొక్కమొగి గ్రక్కదలన్. 71

---

1 నందున్న విప్రుండు గరుడని. 2 డించి. 3 యుక్తమె. 4 ల. 5 'బఱచి గంధ మాదనంబునం దపంబు సేయుచున్న కశ్యపుం' అని యొండొకచోఁ గన్పట్టెడు. ఇది మూల విరుద్ధము. 6 నాకు ధర్మస్థితి ని, మ్మని వాని నడుగఁ బోయిన, యనుజు. 7 విస్తీర్ణ; విస్తృత. 8 ద్వాదశయోజనోత్సేధంబు గలిగి షడ్యోజనవిస్తృతం బైన. 9 ఱఱిక; పఱఁగె.

వ. అందు [1]రౌహిణం బనుపాదపో త్తమంబు గరుడనిం గని సంభా[2]వించి శతయో జనాయతం బైనమదీయశాఖపై నుండి యిగ్గజకచ్ఛపంబుల భక్షించి పో మ్మని న గరుడండు నట్లు చేయుడు నని యమ్మహాశాఖపై నూఁదసమకట్టి యందు. 72

గరుత్మంతుండు గజకచ్ఛపంబులం గొని కశ్యపునొద్దకుఁ బోవుట.

క. పాదంబులు[3] వెట్టుడుఁ ద,త్పాదపఘనశాఖ విఱిఁగి [4]బ ల్లన నుచ్చై
ర్నాదమున దిక్కు లద్రువఁగ, భేదిల్లె విహంగతతులు భీతిం బఱవన్. 73

వ. అమ్మహాశాఖ నవలంబించి తల క్రిం దై యాదిత్యకిరణంబులు తమ కాహారంబు [5]గాఁ దపంబు సేయుచున్న వాలఖిల్యమహాముని గణంబులం జూచి యిది భూమి పయిం బడిన నిమ్మునులకు బాధ యగు నని దానిం గఱచికొని గజకచ్ఛపం బులం గరంబుల నిఱికికొని గరుడండు గగనంబునం బఱచి తనకు నూఁద ని మ్మగుప్రదేశం బెందునుం గానక [6]గంధమాదనంబునకుం జని యందుఁ దపంబు సేయుచున్న కశ్యపుం గనుంగొని మ్రొక్కి-న. 74

చ. కనకమహీధరప్రతిమకాయు మహాజవనిర్జితప్రభం
జను నవిచింత్యభూరిబలసత్త్వసమన్వితు దీప్తహవ్యవా
హనసము వైనతేయునిఁ దదాస్యగతద్రుమశాఖ నున్నయ
త్యనఘుల వాలఖిల్యులను నమ్మునినాథుఁడు జూచి నెమ్మితోన్. 75

వ. ఇగ్గరుడండు భువనహితమహారంభుండు బలసమన్వితుండు మీకు బాధ యగు నని యిత్తరుశాఖ విడువ నేర కున్న వాఁడు వీనిం గరుణించి మీ రొండుకడ కరుగుం డనిన వాలఖిల్యులు కశ్యపుప్రార్థనంజేసి దాని విడిచి హిమవంతంబు నకుం జనిరి గరుడండును ముఖనిక్షిప్తశాఖాస్ఖలిత[7]వచనుం డగుచుఁ దండ్రి కిట్లనియె. 76

క. ధరణీసురవిరహిత మగు, నరణ్యదేశంబు నాకు నానతి యిం డి
త్తరుశాఖ విడువవలయును, గరము నిరోధ మిది యనినఁ గశ్యపుఁ డనియెన్.

క. హిమశైల కందరాభా,గముకడ నిష్పురుషనగము గల దచ్చో నీ
ద్రుమశాఖ విడువు మది దా, నమానుష మగమ్య మీశ్వరాదుల కైనన్. 78

వ. అదియిచ్చటికి లక్షయోజనంబులు గల దరుగు మనిన గరుడండును మనో వేగంబునం బఱచి యానిష్పురుషనగంబునం దత్తరుశాఖ విడిచి హిమ వంతంబుమీఁదికిం బోయి గజకచ్ఛపంబుల భక్షించి మహాసత్త్వసంపన్నుం డై నాకలోకంబున కెగయ సమకట్టి పఱవి చ్చేపంబుఁ జేసిన. 79

క. ఘనపక్షానిలచలితా, వనిరుహములపలనఁ దోరఁగు వరపుష్పచయం
బనిమిషజయార్థ మరిగెడు, వినతాసుతుమీఁదఁ బుష్పవృష్టియపోలెన్. 80

---

1 రోహిణీయం బను; రోహి(హ)ణం బను. 2 షించి. 3 మెట్టుడు. 4 బ్రల్లన, భల్లన.
5 గా మూనవ్రతంబులం దపంబు. 6 ఇచ్చట మూలవిరుద్ధముకాదు. 7 వదనుం. 8 యిందులకు.

వ. ఇ ట్లమృతహరణార్థంబు గరుడండు గగనంబున కెగసిన నట దేవలోకంబునందు.

మాలిని. సురపతిసభఁ జూడఁ జూడ నంగారవృష్టుల్
గురిసెఁ గులిశధారల్ గుంఠితం బయ్యె దిక్కుఁ
[1]జరమదము లడంగెఁ సర్వదిక్పాలకాంతగి
కరణములు భయోద్వేగంబునఁ [2]సంచలించెన్. 82

వ. ఇట్టి మహోత్పాతంబులు పుట్టిన సురపతి బృహస్పతిం జూచి యిది యేమి నిమిత్తం బని యడిగిన దానినంతయు నెఱిఁగి బృహస్పతి సురపతి కి ట్లనియె. 83

సీ. బ్రహ్మణ్యుఁ డగుకశ్యపబ్రహ్మవరమున వినతకుఁ బుట్టినయనఘమూర్తి
వాలఖిల్యులదయ వరపక్షికులమున కింద్రుఁడై పరఁగిన [3]యిద్ధతేజుఁ
డుదధిలో నున్న యత్యుగ్రనిషాదుల నారంగ మ్రింగినఘోర [4]వీరుఁ
డిభకచ్ఛపముల రౌహిణశాఖతో నెత్తికొని దివిఁ బఱచిన యనిలవేగి
తే. వీఁగి తనతల్లిదాస్యంబు నీఁగఁబూని, తడయ కమృతంబుగొనిపోవఁగడఁగివచ్చుఁ
గామరూపసంపన్నుండు గామగమనుఁ, డతఁడు నీకు నసాధ్యుండు శతమఖుండ.

వ. అగ్గరుడనిమాహాత్మ్యంబు నీవును నెఱుంగుదు వది యె ట్లనినఁ దొల్లి కశ్యప ప్రజాపతి పుత్రార్థియై భవత్ప్రిభృతులైన దేవగణంబులను వాలఖిల్యప్రముఖులైన మహామునిగణంబులను దనకు సహాయులను గాఁ బడసి పుత్రకామేష్టి నేయునాఁడు నీవు నీబలంబునకుం దగినయిధ్మభారంబు మోచికొని యశ్రమంబున వచ్చువాఁడవై యల్పకుశపలాశేధ్మభారంబులు మోచికొని వడవడ వడంకుచు వచ్చువారి నల్పసత్త్వుల నంగుష్ఠప్రమాణదేహుల ననవర[6]తోపవాసకృశీభూతశరీరుల వాలఖిల్యమహాములం జూచి నగిన నమ్మునులు సిగ్గు వడి కడు నలిగి. 85

క. రణవిజయుఁ డనలతేజుం, డణిమాదిగుణాఢ్యుఁ డుదితుఁ డయ్యెడు వీరా
గ్రణి శతమఖుకంటెను శత,గుణవీర్యం డైనపుత్రకుం డజితుండై. 86

వ. వాఁడు రెండవయింద్రుం డయ్యెడు మని మహావీర్యవంతంబు లైన మంత్రం బుల [7]వేల్చుచున్నంత నంతయు నెఱిఁగి నీవు కశ్యపుపాలికిం బోయి నాకుం గరుణింపుం డని వారిం బ్రార్థించినఁ గశ్యపప్రజాపతి యమ్మునుల కి ట్లనియె. 87

ఉ. ఉండు నితండు పద్మజునియోగమునం ద్రిజగంబులందు నిం
ద్రుం డయి భూతరాశిఁ దనదోర్బలశక్తిఁ గడంగి కాచుచున్

---

1 జరములమద మింకెన్. 2 సంభ్రమించెన్. 3 సాంద్ర; యింద్ర. 4 మూర్తి. 5 ధరుండును. 6 తప్రతోపవాస. 7 వేల్చి సుపుత్రుం బడసి పుత్రార్థి యైనకశ్యపునకిచ్చిన నింతయుం నెఱిఁగి నీవు వాలఖిల్యులపాలికిం బోయి నాకుం గరుణింపుం డని వారిం బ్రార్థించుచున్నఁ గశ్యప. ఇది మూలవిరుద్ధము.

రెండవయింద్రుఁ డైన విపరీత మగుఁ భువనప్రవృత్తి మీ
రొండువిధంబు సేయు టిది యుక్తమె బ్రహ్మనియుక్తి యుండఁగన్. 88

వ. మీవచనం బమోఘుంబు గావున నింక నాకు నుద్భవిల్లెడు పుత్త్రుండు పక్షి కులంబున కెల్ల నింద్రుం డయ్యెడు మని కశ్యపుండు వారల నొడంబఱిచి నీ యింద్రత్వం బేకాధిష్ఠితంబు సేసె నట్టికశ్యపప్రజాపతియజ్ఞమహిమను వాల ఖిల్యులతపోమహిమను వినతకుం బుట్టి విహగేంద్రుం డైనయాగరుడం డిప్పు డమృతహరణార్థం బరుగుచెంచుటం జేసి స్వర్గలోకంబున మహోత్పాతంబులు పుట్టె నని సురపతికి బృహస్పతి చెప్పిన విని యింద్రుం డమృతరక్షకుల నెల్ల రావించి మీర లతిప్రయత్నంబున నమృతంబు రక్షించుకొని యుండుం డని పంచిన వల్లె యని. 89

క. వారలు బహుప్రకారా, కారులు [1]వీరులు నిశాతఖడ్గాదిమహా
దారుణశస్త్రధరులు కృ,ష్ణారుణసిత[2]పీతఘనతరాంగత్రాణుల్. 90

క. సమకట్టి యొక్కమొగి న, [3]ప్రమాదు లై నిలిచి రేయుఁ బవలును రక్షా
క్షములై యమృతముచుట్టును, నమేయబలు లుండి రంత నతిరభసమునన్. 91

మ. వితతోల్కాశనిపుంజమొకొ్క యనఁగా విన్వీథి విక్షిప్తప
క్షితివాతాహతిఁ దూలి తూలశకలాకారంబులై వారిద
ప్రతతుల్ సాల్వడి నల్లడం జెదరఁగాఁ బాఱె మనోవేగుఁడై
పతగేంద్రుం డమృతాంతికంబునకుఁ దత్పాలుర్ భయం బందఁగన్. 92

వ. అంత. 93

గరుడఁ డమృతరక్షకులతో యుద్ధము సేయుట.

క. కల్పాంతౌనలకీలా, కల్పా, [4]యతపక్షుఁ బక్షిగణవిభు శౌర్యా
కల్పుఁ గని యమృతరక్షు ల,నల్పక్రోధు లయి తాఁకి [5]రార్చి కడంకన్. 94

క. తడఁబడ నేసియు వైచియుఁ, బొడిచియు వివిధాస్త్రశస్త్రముల నుద్ధతు లై
కడుకొని యుద్ధము సేసిరి, [6]కడిమి మెయిన్ విబుధవరులు గరుడనితోడన్. 95

వ. గరుడండును నిజపక్ష[7]విక్షిప్తరజోవృష్టి నమరవరుల దృష్టిపథంబు గప్పి స్వర్గలో కంబు నిరవలోకంబుగాఁ జేసిన నమరేంద్రుపనుపునం బవనుం డారజోవృష్టి చెదర వీచె నంత. 96

మాలిని పరశు కులిశ కుంత ప్రాస బాణాస నోద్య
త్పరిఘ [8]కణప చక్ర ప్రస్ఫురద్బాహుసేనా
పరివృతుఁ డయి తాఁకెఁ [9]భౌమనుం డస్మహాకిం
కరుఁడు సమరకేళీగర్వితుఁ వైనతేయున్. 97

---

1 ధీరులు. 2 వర్ణ. 3 ప్రమత్తు. 4 తత. 5 రార్చుచుఁ గడఁకఁ. 6 కడిమిమెఱయ నమర (దివిజ). 7 విక్షేప. 8 కణయ. 9 భౌవనుం; భావనుం; భవ్యకుం.

క. బలవత్ఖగేంద్రకోపా,నలభస్మీభూతుఁ డై ఋణంబున వాఁడున్
బల మటి క్రాఁగె నుదగ్ర,జ్వలనజ్వాలావలీఢశలభమపోలెన్. 98

వ. మఱియును. 99

సీ. పటుతుండాగ్రనఖక్షతదేహు లై బోరన నవరక్తధార లొలుక
విహగేంద్రునకు నోడి నిహతు లై సురవరుల్ సురరాజుమఱువుసొచ్చిరి [1]కలంగి
సాధ్యు లనాయాససాధ్యు లై పాఱిరి పూర్వాభిముఖు లయి గర్వ [2]మడఁగి
వసువులు రుద్రులు వసుహీనవిప్రులక్రియ దక్షిణాశ్రితు లయిరి భీతి
ఆ [3]వంది యపరదిక్కుఁ బొంది రాదిత్యు లా,శ్వినులు నుత్తరమున కొనరఁ బఱచి
రనల వరుణ పవన ధనద యమాసురుల్, [4]వీఁక దఱిఁగి కాందిశీకు లయిరి. 100

క. తలరఁగ రేణు [5]క్రక్షన, ప్రలిహా ప్రరు జాశ్వకృంత పదనఖు లనుర
క్షులఁ గులిశనిశాతనఖా,వలిఁ బక్షీంద్రుండు వ్రచ్చి వందఱి లాడెన్. 101

వ. ఇట్లు నిర్జరవరుల నెల్ల నిర్జించి యూర్జితుండై గరుడం డమృతస్థానంబున కరిగి
దానిం బరివేష్టించి ఘోరసమీరప్రేరితం బై దుర్వారశిఖాజిహ్వాల నంబరంబు
నాస్వాదించుచున్న యనలంబుం గని తత్క్షణంబ సకల[6]నదీజలంబుల నెల్లఁ బు
క్కిలించుకొని వచ్చి యయ్యనలంబు నాఱ్ఱం జల్లి తీక్ష్ణ[7]ధారం బై దేవనిర్మితం
బై పరిభ్రమించుచున్న యంత్రచక్రంబు [8]నారాంతరంబున సంక్షిప్తదేహ మం
డై చొచ్చి యచ్చక్రంబు క్రింద. 102

ఉ. ఘోర[9] వికారసన్నిహితకోపముఖంబులు దీప్తవిద్యుద్
లాకరుణ [10]దారుణాక్షము లై నిజదృష్టివిషాగ్ని నన్యులం
జేరఁగ నీక యేర్చుచుఁ బ్రసిద్ధముగా నమృతంబుచుట్టు ర
క్షారతి నున్న యుగ్రభుజగంబుల రెంటిని గాంచి చెచ్చెరన్. 103

వ. అయ్యురగంబులం దనపక్షరజోవృష్టి [11]నంధంబులం జేసి వానిశిరంబులు
ద్రొక్కి పరాక్రమం బెసంగ నమృతంబు గొని గరుడండు గగనంబున కెగసిన.

క. కలహామున నిట్లు సురవీ,రులఁ బల్వార నోర్చి యొక్కరుఁడ యమృతముఁ దె
క్కలికొని యాస్వాదింపక, యలోలుఁ డగువానిఁ జూచి హరి యి ట్లనియెన్. 105

క. నీవిజయోత్సాహమునకు, లావునకు [12]జవంబునకు నలౌల్యమునకు స
ద్భావమునకు మెచ్చి వరం, బీ వచ్చితి [13]వేఁడు మెద్ది యిష్టము నీకున్. 106

వ. అని ప్రసన్నుం డై యానతిచ్చినయాదిదేవుం డగుశ్రీమన్నారాయణునకు
నమస్కరించి గరుడం డి ట్లనియె. 107

---

1 కడంగి. 2 ముడిగి. 3 నొంది. 4 నీకు. 5 కకుదర; కక్రోథన, కకుథన, క్రథన...కుంత (క్రంద) పతనకు. లగుయక్షులఁ (లనుపక్షులఁ). 6 నదీనద. 7 ధారాసమన్వితంబై. 8 నంతరాంత రంబున. 9 విషాగ్ని. 10 సారజిహ్వాలును. 11 నంధులం. 12 జలంబు. 13 కోరు.

సీ. అమృతాశనంబు చేయకయును దేవ నా కజరామరత్వంబు నందుటయును
నఖిలలోకంబుల కగ్రణి వైననీ యగ్రంబునందు ని న్నధికభక్తిఁ
గొలుచుచు నునికియుఁ గోరితిఁ గరుణతో దయ చేయు ముద్ధతదైత్యభేది
యనవుడు [1]వానికి నభిమతంబులు ప్రీతుఁడై యిచ్చి హరి యిట్టు లనియె నాకు
ఆ. ననఘ వాహనంబ వై మహాధ్వజమ వై, యుండు మనినఁ బట్టియును బ్రసాద
మనుచు మ్రొక్కి పఱచె నంత [2]నాతనిమ్రోఁద, వజ్ర మెత్తి వైచె వాసవుండు.
వ. అదియును నంబరంబున నగ్నికణంబులు చెదరం బఱతెంచి పక్షిరాజుపక్షం
బులు దాఁక వచ్చినం జూచి గరుడండు నగి నీచేయువేదన నన్నుం దాఁకనో
పదు నీవు మహామునిసంభవంబ వగుటను దేవేంద్రునాయుధంబ వగుటను నిన్ను
నవమానింపగాదు గావున మదీయైకపర్ణశకలచ్ఛేదంబు సేయుము నాయందు
నీశక్తి యింతియ యనిన సకలభూతసంఘుం బెల్ల నాతనిపర్ణంబులసుస్థిరత్వంబు
నకు మెచ్చి సుపర్ణుం డని పొగడిరి సురేంద్రుండును నవ్విహగేంద్రుమాహాత్మ్యం
బునకు మెచ్చి యచ్చెరువంది యి ట్లనియె. 109

ఇంద్రుఁడు గరుడని ప్రభావంబునకు మెచ్చి స్నేహించుట.

ఆ. నిరుపమానశౌర్య నీతోఁడ జెలిమి సే,యంగ [3]నాకభీష్ట మైనయదియు
నిట్టివిక్రమంబు నిట్టిసామర్థ్యంబుఁ, గలదె యొరుల కిజ్జగంబునందు. 110
క. అమరుఁడ వజరుఁడ వజితుఁడ, వమేయుఁడవు నీకు నమృత మది యేల ఖగో
త్తమ దీని నొరుల కిచ్చిన, నమరులకును వా రసాధ్యు లగుదురు పోరన్. 111
క. నీ వొరులకు నీయమృతం, బీ వలవదు నాకు [4]మగుడ నిచ్చిన నీ కి
ష్టావాప్తి యగువిధం బేఁ, గావించెద ననిన హరికి గరుడం డనియెన్. 112
వ. ఏను మదీయమాతృదాసీత్వనిరాసార్థం బురగుల కమృతంబు దెచ్చి యిత్తు నని
కాద్రవేయులతో నొడివివచ్చినవాఁడ నీయమృతంబు గొనిపోయి వారల కిచ్చి
[5]మదీయజననీదాస్యంబుఁ [6]బాచికొనిన నురగు లీయమృతం బుపయోగింపకుండ
ముందఱ నీవు గొని చను మనిన నగ్గరుడనిమహానుభావంబునకు మెచ్చి నీబల
పరాక్రమంబులు వినవలతుం జెప్పుమనిన నయ్యింద్రునకు గరుడం డి ట్లనియె.
క. పరనిందయు నాత్మగుణో,త్కరపరికీర్తనముఁ జేయఁ గా నుచితమె స
త్పురుషుల కైనను నీ క,చ్చెరువుగ నాకలతెఱుంగుఁ జెప్పెదఁ బ్రీతిన్. 114
ఉ. స్థావరజంగమప్రవితతం బగుభూవలయంబు లెల్ల నా
లావునఁ బూని తాల్తు నవిలంఘ్యపయోధిజలంబు లెల్ల ర
త్నావళితోన చల్లుదు బృహన్ని జపక్షసమీరణంబునఁ
దేవగణేశ యీక్షణమ త్రిమ్మరి వత్తుఁ ద్రివిష్టపంబులన్. 115

---

1 నాతని కభి. 2 నత్తార్ష్యుపై. 3 నాకు బుద్ధి యయ్యెఁ బ్రీతి. 4 మరల. 5 నాతల్లి దాస్యంబు. 6 వాపి.

వ. అని చెప్పిన గరుడనిజవసత్త్వసామర్థ్యంబులకు మెచ్చి సంతసిల్లి [1]నీవు నాతో నెప్పుడు బద్ధసఖ్యుండవై [2]యుండవలయు నని వెండియు దేవేంద్రుండు గరుడున కి ట్లనియె. 116

క. నా కభిమత మొనరించితి, నీ కిష్టము చెప్పికొను మనిన దుర్మ[3]దు లై
మా కి ట్లహితముఁ జేసిన, యీ కద్రువపుత్త్రు లశన మయ్యెడు నాకున్. 117

క. భవదభిరక్ష్యము లగు[4]నీ, భువనంబులయందు సర్పములు ద్రిమ్మరుటన్
దివిజాధిప నీ కెఱిఁగిం,పవలసె నీయాజ్ఞ నాకుఁ [5]బడయఁగ వలసెన్. 118

వ. అని గరుడుండు దనకు నురగభోజనత్వంబు సురపతిచేతం బడసి తదనుగమ్య మానుం డై యురగులయొద్దకు వచ్చి మరకత[6]హరితం బైనకుశాస్తరణంబున నమృతకలశంబు నిలిపి యురగులకుం జూపి యి ట్లనియె. 119

క. అనిమిషనాథసుగుప్త మ,యినయమృతము దెచ్చి మీకు నిచ్చితి నస్మ
జ్జననీదాస్యము వాసెను, దినకరపవనాగ్నితుహిన[7]దీప్తుల కరిగాన్. 120

వ. మీరలు స్నాతాలంకృతుల రై వచ్చి దీని నుపయోగింపుం డని పంచి తల్లిం దనవీఁ పెక్కించుకొని వినతాగేంద్రుం డురగుల కదృశ్యుం డై యున్న సురేంద్రు వీడ్కొని చనియె నిట యురగులును నమృతోపయోగకుతూహలంబున. నొండొ రులం గడవఁ గృతస్నానా[8]లంకృతులై చనుదెంచుటకు ముందఱి. 121

క. అమరాధిపుఁ డమృతము గొని, యమరావతి [9]కరిగి తొంటియట్టుల సుస్థా
నము[10]న నవిచలితరక్షా,[11]క్షముఁ డై రక్షించుకొని [12]సుఖస్థితి నుండెన్. 122

వ. అంత నయ్యురగులు [13]నమృతం బుపయోగింపం గానక దానియున్నస్థానంబని దర్భలు నాకిన నాలుకలు రెండుగా వ్రయ్యుటంజేసి నాఁటంగోలె ద్విజిహ్వా లునాఁ బరఁగిరి యమృతస్థితిం జేసి దర్భలు పవిత్రంబు లయ్యె. 123

క. ఈసోపర్ణాఖ్యానము, భాసురముగ వినినపుణ్యపరులకు నధిక
శ్రీసంపద లగు దురితని,రాసం బగుఁ బాయు నురగరక్షోభయముల్. 124

వ. ఇ ట్లురగు లమృతం బుపయోగింపం గానక చనిన శేషుండు దనతల్లియుం దమ్ములుఁ జేసిన[14]యధర్మంబునకు నిర్వేదించి వారల విడిచి కడునిష్ఠతో గంధ మాదన బదరీతపోవన గోకర్ణపుష్కరారణ్యహిమవంతంబు లాదిగాఁ గలపుణ్య స్థానంబులం దనేకసహస్రవర్షంబులు బ్రహ్మ నుద్దేశించి తపంబు సేసిన బ్రహ్మయుఁ బ్రత్యక్షుం బై వరంబు వేఁడు మనిన శేషుం డి ట్లనియె. 125

---

1 నీతో సఖ్యం బభిమతం బైనయది నాతోడ. 2 యుండుమని యొడంబఱిచి. 3. తు. 4 ని, బ్భువనంబులలోన. 5 బడయవలయుటన్. 6 రుచిభరితం బైనకుశస్థలం. 7 దీప్తులు గుఱిగాన్. 8 లంకరణులై చనుదేర నంతకు ముందఱి. 9 కేగి. 10 నం దచలిత. 11 క్రముఁ. 12 సుఖంబున. 13 నిట చనుదెంచి యమృత. 14 యధర్మారంభం.

బ్రహ్మయనుజ్ఞవలన శేషుఁడు భూభారంబు దాల్చుట.

సీ. తల్లియు నాసహోదరులును మూర్ఖులై ధర్మ్మపు నుచితంబుఁ దప్పి వినత
కావైనతేయున కపకారమును నేసి రిప్పుడు వారు సహింప కెగ్గు
సేయుదు రేను [1]రోసితి వారితోడిపో త్తొల్లఁ దపంబు సేయుచు శరీర
భారంబు విడిచెదఁ బరమేష్ఠి యనవుడు నాతనిసమబుద్ధి కజుఁడు మెచ్చి
ఆ నిత్యసత్యధర్మ్మనిరతుండ వఖిలంబు, చాల్ప నోపునట్టిధైర్య్యయుతుఁడ
విది యనన్యవిషయ మిమ్మహీభారంబు, నీవ తాల్పవలయు [2]నెమ్మితోడ. 126

చ. వినతకు నాత్మజుం డయినవీరుఁడు కశ్యపవాలఖిల్యస
మ్మునులవరంబు గన్న ఖగముఖ్యుఁడు వాసవు నోర్చి యున్న స
ద్వినుతబలుండు కావున వివేకమునఁ వినతాతనూజుతో
ఘనముగఁ [3]జెల్మి నేయు మిది కార్య్యము నీకు భుజంగమేశ్వరా. 127

వ. అని బ్రహ్మనియోగించిన శేషుం డశేషమహీభారంబు దాల్చి గరుడనితో బద్ధ
సఖ్యుండై యుండె నిట వాసుకియుం దల్లిశాపంబున జనమేజ[4]యసర్పయాగం
బునం దయ్యెడు సర్పకులప్రళయంబునకు వెఱచి తనబాంధవుల నైరావతాది
సహోదరుల రావించి విషణ్ణహృదయుం డై యి ట్లనియె. 128

వాసుకి తల్లిశాపంబునకు వగచుట.

చ. చిరముగ బ్రహ్మకుం దపము నేసి యనంతుఁ డనంతధారుణీ
భరగురుకార్య్య[5]సక్తుఁ డయి పన్న గముఖ్యులపొత్తు వాసి చె
చ్చెరఁ దనయంత నుండి మదిఁ [6]జేర్చి తలంపఁడ యొక్కనాఁడు దు
ర్భరతరదండశూకకులభావిభ[7]యప్రవిఘాతకృత్య్యముల్. 129

వ. మఱి యమృతమథనంబునాఁడు మంథరమహానగంబునకు [8]వేత్రంబ నయిననా
క్లేశంబునకు మెచ్చి యమరులెల్లఁ బితామహుం బ్రార్థించి నాకు నవ్యయత్వం
బును సకలభయవిమోక్షణంబునుం గా వరం [9]బిప్పించి రైనను జననీశాపంబున
నురగకులప్రళయం బగుటకు మనోదుగిఖంబు దుస్సహం బై యుండు దాని
నుడిగించునుపాయం బెద్ది యేమి నేయువార మని చింతించుచున్న యన్నాగ
రాజునకు నాగకుమార లత్యుద్ధతు లై యి ట్లనిరి. 130

సీ. జనమేజయునిచేయుసర్పయాగమునకు విఘ్ను మందఱముఁ గావింత మతఁడు
ధర్మ్మార్థి గావున థారుణీసురుల మై యడుగుద [10]మాక్రతు వుడుగు మనియుఁ
గొందఱమతనికిఁ గూర్చుమంత్రులమునై యాక్రతు[11]క్రియఁ జేసి యిహపరముల
[12]కగుఁ బెక్కుదోషంబులని హేతువులుసూపి యడిగింతమందఱునొక్కమొగిన

---

1 బాసితి (బాచితి) 2 నిష్ఠతోడ. 3 సంధి. 4 యుండుసేయుఁ. 5 యుక్తుఁ. 6 జేసి. 7. వ. 8 సూత్రంబ. 9 బిచ్చి. 10 మిష్టిసేయకు మటనియుఁ. 11 వునఁ. 12 నగుఁ.

ఆ. భక్ష్యభోజ్యలేహ్యపానీయములమీఁద, [1]సదములోనివి ప్రజనులమీఁద
వెగడుపడఁగఁ బాఱి వెఱపింత మొజ్జలు, తత్ప్రయోగవిధులు దప్పి పఱవ. 131

వ. అనిన వారలలోఁ గొందఱు బుద్ధిమంతు లయినభుజంగముఖ్యు లిట్లనిరి. 132

క. ఇవి మీ కన్నియుఁ జేయఁగ, నవు నని తలఁపకుఁడు భూసురాహంతిమంత్రో
ద్భవదారుణ[2]దహనశిఖల్, గవిసిన నెద్దియును జేయఁగా నెడ గలదే. 133

వ. అనిన విని నాగరాజానుజుండైనయేలాపుత్త్రుం డిట్లనియె. 134

ఆ. శాప మిచ్చునాఁడు జననియుత్సంగంబు,నందు నిద్ర వోయినట్లు యుండి
యమరవరుల కజున కైన[3]యన్యోన్యసం,భాషణంబు లెఱుకపడఁగ వింటి. 135

వ. అప్పలుకులు [4]నెప్పెద వినుండు శాపానంతరంబ యమరులెల్ల నజున కిట్లని రయ్యా కద్రువ కడునిర్దయురా లై యిట్టియనంతబలవీర్యసంపన్ను లయిన కొడుకులఁ బడసి [5]వారి కకారణంబ దారుణం బైనశాపం బిచ్చె మీరును వారింపక యుపేక్షించితిరి దీనికిం బ్రతీకారం[6]బు గలదే యనిన నమరులకుఁ గమల సంభవుం డిట్లనియె. 136

క. క్రూరాకారుల జగదప,కారులఁ బన్నగులఁ దాల్పఁగా నోప[7]నియి
ద్ధారుణికి హితంబుగ దు,ష్టోరగసంహార మిప్పు డొడఁబడ వలసెన్. 137

వ. మఱియు సకలలోకహితాచారు లై ప్రసిద్ధు లైననాగముఖ్యుల నెల్ల వాసుకి చెలియ లైనజరత్కారువునకు జరత్కారుం డనుమహాముని[8]కిం బుట్టెడువాఁ డధికతేజస్వి యాస్తీకుం డనుమహాముని జనమేజయ[9]సమారబ్ధసర్పకులప్రళ యంబువలన రక్షించు నని పితామహుండు దేవతలకుం జెప్పినతెఱంగు నెప్పిన వాసుకిప్రముఖనాగముఖ్యు లెల్ల సంతసిల్లి యేలాపుత్త్రు నెత్తికొని సాధు వాదంబు నభినందించిరి వాసుకియు నాఁటంగోలె జరత్కారుమునీంద్రుం డెన్నండు దారపరిగ్రహంబు నేయునో యని తత్సమయసమాగమం బపేక్షించి [9]యుండునంత. 138

జరత్కారునిచరిత్రము.

క. పరమతపో[10]నిధి యాయా,వరవంశో త్తముఁడు నియమవంతుఁడు లోకో
త్తరుఁడు జరత్కారుఁడు నా, బరఁగినముని బ్రహ్మచర్యపరిపాలకుఁ డై. 139

క. ఘోరవ్రతములు సలుపుచు, దారపరిగ్రహము సేయఁ దా నొల్లక సం
సారపునర్భవభీతి న, [11]పారవ్యామోహపాశబంధచ్యుతుఁ డై. 140

---

1 సభికు లైనవిప్ర. 2 దహనార్చులు; దవశిఖి దాఁ. 3 యేకాంత. 4 సవిస్తరంబుగాఁ జెప్పెద. 5 వారల కలిగి యకారణంబ. 6 బొండెద్దియేనియుం. 7 మి. 8 జనితం బైనసర్పసత్రప్రళయంబు. 9 యుండె. 10 నిధి యై యా. 11 పారవ్యాపారమోహపాశ (చ్యుతుఁ) చ్ఛిదుఁ డై.

వ. తపస్స్వాధ్యాయబ్రహ్మచర్యవ్రతంబులం జేసి ఋషులఋణంబుల నీఁగుచుఁ బరిభ్రమించువాఁడు వనంబులో నొక్కపల్వలంబు [1]గని యందు మూషిక విలూనంబయి యొక్క [2]మూలంబ తక్కి యున్న దాని వీరణతృణస్తంబంబున వలంబించి తలక్రిందై యాదిత్యకిరణంబుల యాహారంబుగా వ్రేలు చున్న ఋషులం గొందఱం జూచి వారలకు డాయం బోయి జరత్కారుం డి ట్లనియె.

క. కడు నుగ్రము దలక్రిందుగఁ, బడి [3]వ్రేలుట యిదియు నొక[4]తపంబొక్కో నాకే
ర్పడఁ జెప్పుఁ [5]డీతపం బేఁ, దొడఁగెద ననవుడును నయ్యధోముఖవిప్రుల్. 142

క. అనఘ యిది యేటితప మే, మనుపమదుష్కృతుల మగుట నాధారము లే
దని సంతానోచ్ఛేదం,బున వ్రేలెద మధమలోక[6]మున తెరువు చనన్. 143

వ. మందభాగ్యుల మయినమావంశంబున జరత్కారుం డనుపాపకర్ముండు పుట్టి దారపరిగ్రహంబు సేయను సంతానంబు వడయను నొల్ల కున్న వాఁ డే మాతని పితృపితామహులను మాపట్టినయవురుగంటవేళ్లెల్లం గాలుండు మూషిక వ్యాజంబునం దరతరంబ కొఱికిన నొక్కవేర తక్కియున్నయది యదియును జరత్కారుం డనపత్యుం డైనం డెగు నే మధఃపాతుల మగుదు మాతం డప త్యంబు వడసెనేని యూర్ధ్వగతుల మగుదుము. 144

తే. నీవు మాచుట్టమ[7]వపోలె నెమ్మితోడ, నవహితుండ వై మా[8]పల్కులాదరించి
తాజరత్కారుఁ గని చెప్పవయ్య వాని, నెఱుఁగుదేని మాపడియొడునీయవస్థ. 145

వ. అనిన విని జరత్కారుం డతికారుణ్యచిత్తుం డయి యపత్యార్థం బవశ్యంబు వివాహంబు గావల[9]యు నని యెంతయుం బ్రొద్దు చింతించి తనపితృవర్గంబున కి ట్లనియె. 146

క. మీరలు నాపితృదేవత, లారాధ్యుల రేను మీకు నాత్మజుఁడ జర
త్కారుఁ డనువాఁడ ముందఱ, దారపరిగ్రహము సేయఁ దగులదు బుద్ధిన్. 147

క. మి మ్మిట్లు చూచి మీకు హి, త మ్మెట్లగు [10]నట్ల కా ముదంబున దారా
ర్థమ్ము ప్రవర్తింపఁగఁ జి, త్త మ్మిప్పుడు పుట్టెనాకు ధర్మస్థితివై. 148

వ. అనిన విని యమ్మహామునులు జరత్కారుపల్కులకు సంతసిల్లి యి ట్లనిరి. 149

చ. [11]తగియొడుపుత్త్రులం బడసి ధర్మ్మవు దప్పక తమ్ము నుత్తముల్
పొగడఁగ [12]మన్మహామతులు పొందుగతుల్ గడుఘోరనిష్ఠతోఁ
దగిలి తపంబు సేసియును దక్షిణ లిమ్ముగ నిచ్చి యజ్ఞముల్
నెగడఁగఁజేసియుం బడయ నేర రపుత్త్రకు లైనమర్మతుల్. 150

---

1 దరి. 2 జేర. 3 యుండుట. 4 తపంబే. 5 డిత్తపంబే. నడరించెద ననిన. 6 ముల. 7 వు. 8 పలు కాదరించి, యాజరత్కారుఁ. 9 యుఁ గాకేమి యని. 10 నట్లుగా. 11 తగినసుపుత్త్రులం. 12. స.

జరత్కారుండు వివాహంబు చేసికొనఁ బూనుట.

వ. కావున నీవు కృతదారపరిగ్రహుండ వై సంతానంబు వడసి మమ్ము [1]నూర్ధ్వ లోకగతులం జేయు మనిన జరత్కారుం డట్లేని నాకు సనామ్ని యయిన దాని వివాహంబు గావలయు నని వారికి నమస్కరించి వీడ్కొని సనామకన్యాన్వేషణ పరుం డై భూవలయం బెల్లఁ గలయం గ్రుమ్మరి. 151

తరువోజ. అనవరతవ్రతాయాసఖేదమున నతికృశం బగుచున్న యంగంబునందుఁ,
దనరి [2]యేర్పడ సిరల్ దద్దయు ముదిమిఁ దల వడంకుచు నుండఁ దనపితృవరుల,
ఘనముగా నూర్ధ్వాభిగమనులఁ జేయఁ గడఁగి వివాహంబు గా జరత్కారుఁ,
డనఘుండు దనకోర్కి కనురూపయైన యట్టికన్యకఁ గానఁడయ్యె మర్త్యమున. 152

వ. ఇట్లు జరత్కారుండు వివాహాపేక్షం బ్రతీక్షించుచున్న వాసుకియుం దనచారుల వలన నంతయు నెఱింగి నిజసహోదరి యైనజరత్కారుం దోడ్కొని జర త్కారుమహామునిపాలికిం బోయి యి ట్లనియె. 153

శా. ధన్యం బయ్యె భవత్కులం బతికృతార్థం బయ్యె నస్మత్కులం
బన్యోన్యానుగుణాభిధానములఁ జిత్తానంద మొందెఁ వివే
కన్యాయాన్విత భూసురోత్తమ జరత్కారూ జగన్మాన్య యి
క్కన్యాభిక్షఁ బరిగ్రహింపుము జరత్కారుర్వ మదీయానుజన్. 154

వ. అనిన విని యొడంబడి జరత్కారుండు సనామ యగుటంజేసి యక్కన్యకను వివాహం బై ప్రథమసమాగమంబునం దనధర్మపత్నికి సమయంబు సేసె నాకు నీ వెన్నండేని యవమానంబు [3]దలంచితి నాఁడ నిన్నుం బాసి పోవుదు నని నాఁటంగోలె. 155

క. వాలుపయి నడచున ట్లు, బ్బాలిక నడునడ నడుంగి భయమున నియమా
భీలుఁ డగుపతికిఁ బవళ్ళల్, రేలును నేమఱక పరిచరించుచు నుండెన్. 156

క. అనవరతభక్తిఁ బాయక, తనపతికిం బ్రియము సేసి తద్దయు గర్భం
బనురక్తిఁ దాల్చి యొప్పెను, దినకరగర్భ యగుపూర్వదిక్కన్నివోలెన్. 157

వ. అక్కోమలి యొక్కనాఁడు దనకుఱువు దలయంపిగాఁ గృష్ణాజినాస్తరణంబున నిజనాథుండు నిద్రితుం డై యున్న యవసరంబున నాదిత్యుం డస్తగిరిశిఖరా సన్నుం డగుటయు సంధ్యాసమయోచితక్రియలు నిర్వర్తింపఁ దదాశ్రమవాసు లైనమునులు గడంగుటం జూచి యాత్మగతంబున. 158

సీ. సంధ్యలం దొనరించుసద్విధుల్ గడచిన ధర్మలోపం బగుఁ దడయ కేల
బోధింప వై తని భూసురప్రవరుండుఁ బదరునో బోధింపఁబడి యవజ్ఞ

---

1 నూర్ధ్వగతు. 2 యేర్పడి న (రా) రల్ ...ముదిసి తలవడంకుచునుండు తన. పైపాఠమే మూలానుగుణము. ముదిమిచే నంగవైకల్యముఁ జెందినది జరత్కారుఁడేకాని పితరులుగారు. 3 దలంచి తప్పుడ.

దగునె నా కిట్లు నిద్రాభంగ మొనరింప నని యల్లునో దీని కల్లెనేని
యలుక [1]య పడుదుఁగా కగునె ధర్మక్రియాలోపంబు హృదయంబులో సహింప
ఆ. నని వినిశ్చితాత్మ యై నిజపతిఁ బ్రబోధించె మునియు నిద్ర దేఱి యలిగి
యేల నిద్ర జెఱిచి [2]తిపుడు నావుడు జర,త్కారు విట్టులనియెఁ గరమువెఱచి.
క. ఇనుఁ డస్తమింపఁ బోయిన, ననఘా [3]బోధింపవలసె ననవుడు నామే
ల్క-ునంతకు నుండక యినుఁ, డొనరఁగ నస్తాద్రి కేగ నోడఁడె చెపుమా. 160
వ. [4]నీవు నా కవమానంబు దలంచితివి నీయొద్ద నుండ నొల్లఁ దొల్లి నీకు నాచేసిన
సమయంబు నిట్టిద నీగర్భంబున నున్న వాఁడు సూర్యానలసమప్రభుం డైనపుత్త్రుం
డుభయ [5]కులదుఃఖోద్ధరణసమర్థుండు సుమ్ము నీవు భగవక నీయగ్రజునొద్దనుండు
మని జరత్కారువు నూరార్చి జరత్కారుండు తపోవనంబునకుం జనియె నిట జర
త్కారువును దనయగ్రజుం డైనవాసుకియొద్దకు వచ్చి తద్వృత్తాంతం బంతయు
నెఱింగించి యుండునంత. 161
క. ఆపూర్ణ తేజుఁ డపగత, పాపుఁ డపాకృతభవానుబంధుఁడు నిజమా
తాపిత్రపక్ష ప్రబలభ,యాపహుఁ డాస్తీకుఁ డుదితుఁ డై [6]పెరిఁగెఁ బ్రభన్. 162
తే. చ్యవనసుతుఁ డైనప్రమితితోఁ జదివె సకల, వేదవేదాంగములు నిజవిమలబుద్ధి
నెఱిఁగె సకలశాస్త్రంబుల[7]నెల్లయందు,నధికసాత్త్వికుఁ డాస్తీకుఁ డనఁగ జనులు.
వ. అట జనమేజయుండును దక్షకవిషానలంబునం దనజనకుపంచత్వం బుదంకువలన
నెఱింగి మంత్రులం జూచి యిదియేమినిమిత్తంబు దీని సవిస్తరంబుగాఁ జెప్పుం
డనిన మంత్రు లిట్లనిరి. 164

జనమేజయునకుఁ బరీక్షితుశాపకారణంబు మంత్రులు చెప్పుట.

సీ. అభిమన్యునకు విరాటాత్మజ యైనయుత్తరకును బుట్టినధర్మమూర్తి
కౌరవాన్వయపరిక్షీయమున నుదయించి [8]ప్రథఁ బరీక్షితుఁడునాఁబరఁగువాఁడు
ధర్మార్థకామముల్ దప్పక సలుపుచుఁ బూని భూప్రజ నెల్లఁ బుణ్యచరిత
ననఘుఁడై రక్షించి యఱువదియేఁడులు రాజ్యంబు సేసినరాజవృషభుఁ
ఆ. [9]డధికధర్మమార్గుఁ డైననీయట్టిస,త్పుత్త్రుఁ బడసి [10]యున్నపుణ్యుఁ డన్య
నాథమకుటమణిగణప్రభా[11]రంజిత, పాదపంకజుండు భరతనిభుఁడు. 165
వ. భవత్పితామహుం డైనపాండురాజునుంబోలె మృగయాసక్తుం డై యొక్క
నాఁడు మహాగహనంబులఁ బెక్కుమృగంబుల నెగచి చంపి తనచేత నేటువడి
పాఱినమృగంబువెంటం దగిలి మహాధనుర్ధరుం డై యజ్ఞమృగంబుపిఱుందం బఱచు
రుద్రుండునుం బోలె.

---

1 నేఁ బడుదు. 2 తీవు 3 మేల్కొనుప. 4 అని పల్కి నీవు నా కవమానంబు చేసితింక. 5 పక్షదుఃఖో. 6 ప్రథఁ బెరిఁగె (బరఁగె, వెలిఁగె) న్. 7 నెందు నధిక, సత్త్వఁ డాస్తీకుఁడ యనంగ జనులు భువిని,. 8 ప్రభఁ. 9 దఖిలధర్మమూర్తి. 10 నట్టి. 11 భాసిత; విలసిత.

పృథ్వీవృత్తము. అమిత్రమదభేది యొక్కరుండ [1]యమ్మృగాన్వేషణ
భ్రమాకులితచిత్తుఁ డై తగిలి పాఱుచుఁ ముందటఁ
శమీశాకుఁ డనువాని నొక్కమునిసత్తమున్ సంతత
క్షమాదమసమన్వితుం గనియెఁ గాననాంతంబునన్. 167

వ. కని మునీంద్రా నాచేత నేటువడి మృగం బమ్మతోన యిట వచ్చె నది యొక్కఁడం
బాఱె నీ వెఱుంగుదేని చెప్పు మనిన నమ్మునిమౌనవ్రతుండు గావునఁ బలుక
కున్నం గినిసి తత్సమీపంబున నపగతప్రాణం బై పడియున్న పాముం దనవింటి
కొప్పున నెత్తి యమ్మునియఱుతం దగులవైచి క్రమ్మఱి హస్తిపురంబునకు వచ్చి
యున్నంత. 168

ఆ. ఆశమీశాకుపుత్త్రుఁ డంబుజసంభవు, గుఱిచి భక్తితోడ ఘోరతపము
సేయుచున్న సుప్రసిద్ధుండు శృంగి యఁట,వాఁడు శృంగిసముఁ డవంధ్యకోపి. 169

క. తనజనకునఱుతఁ బవనా,శనశవముఁ దగిల్చి రాజసమునఁ బరీక్షి
జ్జనపాలు [2]చనుట కృశుఁ డను, మునివలన నెఱిఁగి కోపమూర్ఛాన్వితుఁ డై.170

వ. శాపజలంబు లెత్తికొని విజనంబైన విపి[3]నస్థానంబున విజితేంద్రియుం డై మొద
వులచన్నులు వత్సంబులు గుడుచునప్పు డుద్గతం బగుపయఃఫేనంబ తన కాహా
రంబుగా మౌనవ్రతంబునం దపంబు సేయుచున్న మహావృద్ధు మదీయజనకు
నవమానించినపరీక్షితుండు నేఁడు మొదలుగా సప్తదివసంబులలోనఁ దక్షకవి
[4]షాగ్ని దగ్ధుండై యమసదనంబున కరిగెడుమని శాపంబిచ్చి తండ్రిపాలికిం జని.

క. ఉరగకళేబర మంసాం,తరమునఁ బడి వ్రేలు చునికిఁ దలఁపక యచల
స్థిరుఁ డై పరమధ్యానా, వరతేంద్రియవృత్తి నున్నవాని శమీశాకున్. 172

వ. కని యయ్యురగకళేబరంబుఁ బాఱవైచి తత్క్షణంబ ప్రబుద్ధనయనుం డైనతండ్రి
కభివాదనంబు నేసి బాష్పపూరితనయనుండై శృంగి పరీక్షితు నుద్దేశించి తన
చేసినశాపస్థితి నెప్పిన విని శమీశాకుండు [5]గరం బడలి యిట్లనియె 173

క. క్రోధమ తపముం జెఱుచును, క్రోధమ యణిమాదు లైనగుణములఁ బాపుం
క్రోధమ ధర్మక్రియలకు, బాధ యగుం క్రోధిగాఁ దపస్వికిఁ జన్నే ? 174

క. క్షమ లేనితపసితపమును, భ్రమత్తుసంపదయు ధర్మ బాహ్యప్రభురా
జ్యము భిన్నకుంభమున తో,యములట్టుల యధ్రువంబు లగు నివి యెల్లన్. 175

వ. [6]క్షమ విడిచి నీవు దృష్టాదృష్టవిరుద్ధంబైనక్రోధంబుఁ జేకొని సకలక్షమారక్షకుం
డైనపరీక్షితునకుం బరిక్షింపక శాపం బిచ్చి చెట్ట నేసి[7]తివి రాజరక్షితు లై
కాదె మహామును లతిఘోరతపంబు నేయుచు వేదవిహితధర్మంబులు నడపుచు

---

1 యై మృగా. 2 సనుట. 3 నాంతరం. 4 పానలంబున దగ్ధుం డై. 5 కరం బలిగి, కరంబు దుఃఖితుండై. 6 కావున నీ విట్లు క్షమ విడిచి. 7 తది యెట్లనిన.

మహాశక్తిమంతు లయి యున్నవా రట్టిరాజుల కపకారంబు సేయునంతకంటె
మిక్కిలిపాతకం బొం డెద్ది మఱియు భరతకుల[1]పవిత్రుం డైనపరీక్షితు రాజ
సామాన్యంగా [2]పగచితే. 176

ఉ. క్షత్రియవంశ్యు లై ధరణిఁ గావఁగఁ బుట్టినవారు బ్రాహ్మణ
క్షత్రియవైశ్యశూద్రు లనఁగాఁ గలనాలుగుజాతులఁ స్వచా
రిత్ర[3]ము దప్పకుండఁగఁ బరీక్షితు కాచినయట్లు రామమాం
ధాత్ర[4]రఘుక్షితీశులు ముదంబునఁ గాచిరె యేయుగంబులన్. 177

వ. అతండు మృగయావ్యసనంబున నపరిమితక్షుత్పిపాసాపరిశ్రాంతుం డయి యెఱుం
గక నా కవజ్ఞఁ జేసె నేనును దాని సహించితి నమ్మహాత్మునకు నీయిచ్చిన
శాపంబుఁ గ్రమ్మఱింప [5]నేర్తేని ల గ్గగు ననిన శృంగి యి ట్లనియె. 178

క. అలుక మెయి మున్న పలికితి, నలుకనినాపలుకు తీక్ష్ణమై యింతకు ను
జ్వలదహనాకృతిఁ బక్షకుఁ, దలరఁగఁ బ్రేరేప కేల తా నెడ నుడుగున్. 179

వ. నావచనం బమోఘుం బనిన శమీకుండు శోకాకులితచిత్తుం డై తనశిష్యగౌ
రముఖుం డనువానిం బిలిచి దీని నంతయుఁ బరీక్షితున కెఱిఁగించి తక్షకు
వలనిభయంబు దలంగునట్టియుపాయంబు సేసికొ మ్మనిచెప్పి రమ్మనిన వాఁడు
నప్పుడ పరీక్షితుపాలికిం జని యి ట్లనియె. 180

సీ. అడవిలో నేకాంత మతిఘోరతపము మై నున్న మాగురులపై నురగశవము
వైచుట విని యల్గి వారితనూజుండు శృంగి యన్వాఁడు కార్చిచ్చునట్టి
శాపంబు నీ కిచ్చె సప్తాహములలోన నాపరీక్షితుఁడు నాయలుకఁ జేసి
తక్షకవిషమున దగ్ధుఁడయ్యెడు మని దానికి గురులు సంతాప మంది

ఆ. భూతలేశ నన్నుఁ బుత్తెంచి రిప్పుడు, తద్భయంబు లెల్లఁ దలఁగునట్టి
మంత్రతంత్రవిధు లమర్చి యేమఱి కుండు,నది నిరంతరంబు ననియుఁ [6]గఱప.181

వ. అని చెప్పి గౌరముఖుం డరిగినం బరిక్షీణహృదయుండై తనచేసిన
వ్యతిక్రమంబునకు సంతాపించి శమీకునుపశమనంబునకు మెచ్చి శృంగి శాపం
బునకు వెఱచి మంత్రివర్గంబుతో విచారించి యాత్మరక్షయం దప్రమాదుండై.

మ. సకలోర్వీశుఁ డతిప్రయత్నపరుఁ డై సర్వక్రియాదక్షత
తక్షకకోటుల్ పనిసేయఁగా ఘనతరైకస్తంభహర్మ్యంబుఁ ద
క్షకభీతిఁ రచియింపఁ బంచి దృఢరక్షఁ దానిలో నుండెఁ బా
యకరాత్రిందివజాగరూకహితభృత్యామాత్యవర్గంబుతోన్. 183

వ. మఱియు [7]విషాపహారంబు లయి మహావీర్యవంతంబు లయిన మంత్రతంత్రం
బులు గలిగి యాజ్ఞాసిద్ధు లైనవిషవైద్యుల నొద్దఁ బెట్టికొని పరీక్షితుం

---

1 ప్రదీపకుం. 2 దలంచితే యని వెండియు నిట్లనియె. 3 లు. 4 భగీరథాదులు. 5 నోపుదేనిఁ గ్రమ్మఱింపు మనిన విని. 6 గఱపి (పె). 7 విషోపసంహారంబు.

డుండునంత నట తక్షకుండు విప్రవచనప్ర[1]చోదితుం డయి పరీక్షితునొద్దకు
నెవ్విధంబునఁ బోవ నగునో యని చింతించుచుండె నట దొల్లి. 184

కాశ్యపునకుఁ దక్షకుఁడు గోరినధనం బిచ్చి మరల్చుట.

మత్తాక్కర. ధరణిఁ జరాచరభూతసంఘుంబుఁ దమవిషవహ్ని
నురగంబు లేర్చుచు ననికి కలిగి పయోరుహగర్భుఁ
డురగవిషాపేతజీవసంజీవనోపదేశంబు
గరుణఁ గాశ్యపునకు నిచ్చె నఖిలలోకహితంబుపొంకె. 185

వ. అట్టికాశ్యపుం డనుబ్రహ్మర్షి శృంగిశాపంబునఁ బరీక్షితుండు తక్షకదష్టుం డగు
నేఁడు సప్తమదివసం బకె యేను వాని [2]నవేతజీవు సంజీవితుం జేసి నావిద్యా
బలంబు మెఱయుదు మఱి యదియునుం గాక. 186

తే. ధరణి యెల్లను రక్షించుధర్మచరితు
[3]నాపరిక్షితు రక్షించి యతనిచేత
నపరిమితధనప్రాప్తుండ నగుదుఁ గీర్తి
యును ధనము ధర్మువును [4]నాకుఁ గొనుటయుఱదె. 187

వ. అని విచారించి హస్తిపురంబునకుం బోవువానిఁ దక్షకుండు వృద్ధవిప్రుం డయి
వనంబులో నెదురం గని మునీంద్రా యెట వోయె దేమికార్యంబున కనిన
వానికిం గశ్యపుం డిట్లనియె. 188

క. తక్షకుఁ డనుపన్నగుఁడు ప,రీక్షితుఁ గఱచునఁట నేఁ డరిందము నతనిన్
రక్షింపఁగఁ బోయెద శుభ,దక్షిణు నామంత్రతంత్రదాక్షిణ్యమునన్. 189

క. అనిన విని నగుచు వాఁ డి, ట్లనియెను దక్షకుఁడ నేన యశనినిపాతం
బున బ్రదుకఁగ నగునేనియు, ననఘా మద్విషనిహతుల కగునే బ్రదుకన్. 190

వ. నీమందులు మంత్రంబులు [6]నాయందు నీకుం బనిసేయవు క్రమ్మఱిపొమ్ము కాదేని
నీవ చూడ నివ్వటివృక్షంబుఁ గఱచి నావిషానలంబున భస్మంబుసేసెద నోపుదేని
దీనిని సంజీవితంబుఁ జేయు మని తక్షకుం డావృక్షంబుఁ గఱచిన. 191

ఆ. అయ్యహీంద్రవిషమహా[7]నలదగ్ధ మై, విపులపత్రదీర్ఘవిటపతతుల
గగనమండలంబుఁ గప్పినయవ్వట,తరువు భస్మ మయ్యెఁ దత్క్షణంబ. 192

వ. కాశ్యపుండును నప్పుడ యాభస్మచయంబు గూడఁ ద్రోచి తనమంత్రతంత్ర
శక్తిం జేసి యెప్పటియట్ల వృక్షంబుగాఁ జేసినం జూచి తక్షకుం డతివిస్మయం
బంది మునీంద్రా నీవిద్యాబలంబున నిచి సంజీవితం బయ్యెనేనియు నతికుపితవిప్ర
శాపవ్యపగతాయుష్యం డైనపరీక్షితుండు సంజీవితుండు గా నోపండు వాని
యిచ్చుధనంబుకంటె నాయం దధికధనంబు గొనిపో మ్మనినఁ గశ్యపుండును దన

---

1 బోధితుం. 2 విషనిర్ముక్తునిం ; నవిషాహతుం ; విషాపగతుం. 3 ఁడాపరిక్షీతు.
4 గొనుటురదె నాకు. 5 క్షిత. 6 నాయందుఁ బనిసేయవు 7 శని.

దివ్యజ్ఞానంబున నట్లకా నెఱింగి తక్షకుచేత ననంతం బైనయర్థంబుగొని క్రమ్మఱి చనియె నిట్లు విజనం బైనవిపినాంతరంబున నైనయయ్యురువురవృత్తాంతంబు మీరె క్లేశింగితి రంచేని వినుము. 193

తే. ఇప్పురంబున బ్రాహ్మణుం డింధనార్థ, మేగి మున్న యూవృక్షంబు నెక్కి దాని
తోన దగ్ధుఁ డై మఱి దానితోన లబ్ధ, జీవుఁ డై వచ్చి జనులకుఁ జెప్పె దీని. 194

తక్షకవిషాగ్ని చేఁ బరీక్షితుండు హర్మ్యంబుతోడ దగ్ధుం డగుట.

వ. అట్లు కశ్యపుం గ్రమ్మఱించి తక్షకుండు తత్క్షణంబ నాగకుమారులం బిలిచి మీరలు విప్రుల రయి సురభికుసుమస్వాదువన్యఫలంబులు పలాశపర్ణపుటికలం బెట్టికొని పరీక్షితుపాలికిం జని యిం డని పంచి తానును వారితోడన యదృశ్య రూపుం డయి వచ్చిన. 195

చ. ద్విజవరులం గుమారుల నతిప్రియదర్శను లైన వారి ఋ
గ్యజుషపదక్రమంబులు క్రియఁ గుణియించుచు వచ్చువారి న
గ్గజపురవల్లభుండు గని గ్రక్కున డాయఁగఁ బిల్చి మెచ్చి [1]భా
వజసుభగుండు చేకొనియె వారలు దెచ్చినవాని నన్నిటిన్. 196

క. వారల నర్హప్రియస,త్కారులఁ గావించి పుచ్చి కాలనియోగ
ప్రేరితుఁ డై యమరేంద్ర,కారుఁడు తద్వన్యఫలజిఘుత్సాపేక్షన్. 197

వ. మఱియు. 198

ఉ. సూరెల నున్నమంత్రులను జుట్టములం గడుఁ గూర్చు [2]మిత్రులఁ
సారబలుండు చూచి మునిశాపదినంబులు వోవుదెంచె నం
భోరుహమిత్రుఁ డస్తగిరిఁ బొందెడు నం చొగిఁ దత్ఫలావలుల్
వారల కెల్లఁ బెట్టి యనవద్యుఁడు దా నొకపండు చెచ్చెరన్. 199

క. ఱొని వ్రచ్చుడు లోపల న, ల్లనిక్రిమియై తోఁచి [3]చూడ లత్తుకవర్ణం
బునఁ బొమ్మై విషవహ్నులు, దనుకఁగఁ గురుపీరుఁ గఱచి తక్షకుఁ డరిగెన్. 220

వ. తత్పరిజనంబు లందఱు నశనిపాతంబున బెదరి చెదరినట్లు గనుకనిం బఱచి రయ్యేకస్తంభహర్మ్యంబును దక్షకువిషాగ్ని దగ్ధం బయ్యె నట్లు భవజ్జనకుండు పరలోకగతుండైనం బురోహితపురస్సరానేకభూసురవరులు [4]యథావిధిం బర లోకక్రియలు నిర్వర్తించి రంత. 201

జనమేజయమహారాజు సర్పయాగము సేయుట.

క. ఆయుష్మంతుఁడ వై ల,క్ష్మీయుత బాల్యంబునంద మీయన్వయరా
జ్యాయత్తమహీభారం, బాయతభుజ నీవు దాల్చి తభిషిక్తుఁడ వై. 202

---

1 భా, వజనిభుఁ డర్థిఁ జేకొనియు...వానినన్నియుఁన్. 2 వారల; భృత్యుల. 3 మఱియు. 4 యథాకాలవిధిం.

ఉ. పెంచితి ధర్మమార్గమునఁ బ్రీతి యొనగ్చుచు ధారుణీప్రజఁ
మంచి తనేకయాగముల మానుగ దక్షిణ లిచ్చి విప్రులఁ
నించితి సజ్జనస్తుతుల నిర్మలమైనయశంబు దిక్కులఁ
సంచితపుణ్య సర్వగుణసంపద నెవ్వరు నీసమానులే. 203

ఉ. కాదన కిట్టిపాటియపకారముఁ దక్షకుఁ డేకవిప్ర[1]సం
బోధనఁజేసి చేసె నృపపుంగవ నీవు ననేకభూసురా
పాదితసర్పయాగమున భస్మము సేయుము తక్షకాదికా
కోదరసంహతిఁ హుతవహోగ్రసమగ్రశిఖాచయంబులన్. 204

వ. అనిన విని జనమేజయుండు కోపోద్దీపిత[2]చిత్తుం డై సర్పయాగంబు నేయ సమ
కట్టి పురోహితులను ఋత్విజులను బిలువం బంచి వారల కిట్లనియె. 205

చ. తనవిషవహ్ని మజ్జనకుఁ దక్షకుఁ డెట్లు దహించె నట్ల యే
ను సహామిత్రబాంధవజనుం డగుతక్షకు నుగ్రహవ్యవా
హనశిఖలఁ దహించి దివిజాధిపలోకనివాసుఁ డైనమ
జ్జనకున కీయుదంకునకు సాధుమతంబుగఁ బ్రీతిఁ జేసెదన్. 206

వ. సర్పయాగం బిట్టిదని శాస్త్రవిధానంబు గలదేని చెప్పుం డనిన ఋత్విజు లిట్లనిరి

మత్తకోకిలము. నీతదర్థమ కాఁగ దేవవినిర్మితం బిది యన్యు లు
ర్వీతలేశ్వర దీనిఁ జేయరు వింటి మేము పురాణవి
ఖ్యాత మాద్యము నావుడుఁ విని కౌరవప్రవరుండు సం
జాతనిశ్చయుఁ డయ్యె నప్పుడు సర్పయాగము సేయఁగాన్. 208

వ. ఇట్లు కృతనిశ్చయుండై జనమేజయుండు కాశిరాజపుత్రి యయిన వపుష్టయను
మహాదేవి ధర్మపత్నిగా సర్పయాగదీక్షితుం డయి శాస్త్రోపదిష్టప్రమాణలక్షణ
నిపుణశిల్పాచార్యవినిర్మితంబును యజ్ఞోపకరణానేకద్రవ్యసంభారసంభృతంబును
బ్రభూతధనధాన్యసంపూర్ణంబును స్వస్వనియుక్తక్రియారంభసంభ్రమ పరిభ్రమ
ద్బ్రాహ్మణనివహంబును నయిన యజ్ఞాయతనంబున నున్నయారాజునకు నొక్క
వాస్తువిద్యానిపుణుం డైనపౌరాణికుం డిట్లనియె. 209

క. అనఘా యీయజ్ఞము విధి, సనాథ[3]ఋత్విక్ప్రయోగసంపూర్ణం బ
య్యును గడచన నేరదు నడు,మన యుడుగును భూసురోత్తమనిమిత్తమునన్.

వ. [4]అనిన వానివచనం బవకర్ణించి రాజనియుక్తు లయి చ్యవనకులవిఖ్యాతుం
డైన చండభార్గవుండు హోతగాఁ బింగళుం డధ్వర్యుండుగా శార్ఙ్గరవుండు
బ్రహ్మగాఁ గౌత్సుం డుద్గాతగా వ్యాస వైశంపాయన పైలజైమిని సుమంతు

---

1 సం, పాదనఁజేసి చేసె నృప (వల్లభ) పావన; సం, చోదనచేతఁ జేసె రిపుసూదన (నృప సుందర). 2 ముఖుం. 3 విద్వత్ప్ర). 4 ఈవచనము గ్రంథమున కొకతీరుగా నున్నది. అన్నియుఁ గొంచెముగా మూలవిరోధము లే.

శుక శ్వేతకేతు మార్ద్ద లోల్ద్దాలక మాండవ్య కౌశిక కౌండిన్య శాండిల్య క్రౌమథక కోహ లాసిత దేవల నారద పర్వత మైత్రే యాత్రేయ కుండజఠర కాలఘట వాత్స్య శ్రుతశ్రవో దేవశర్మ శర్మద రోమ శోదంక హరిత రురు పులోమ సోమశ్రవసు లాదిగాఁ గలమహాములు సదస్యులుగా నీలాంబరపరి ధానులును ధూమసంరక్త[1]నయనులును నై యాజ్ఞికు లగ్నిముఖంబు నేసి వేల్వం దొడంగిన. 211

క. ధరణిసురమంత్రహోమ, స్ఫురణను వివశు లయి భూరిభుజగప్రభు లాం
డొరుఁ బిలుచుచు నధికభయా,తురులై కుండాగ్ను లందుఁ దొరఁగిరి పెలుచన్.

వ. మఱియుఁ గోటిశ మానస పూర్ణశల పాల హరీమక పిచ్ఛిల కౌణప చక్రకాల వేగ ప్రకాలన హిరణ్యబాహు శరణ కటుక కాలదంతకాదు లయినవాసుకి కులసంభవులును, బుచ్ఛాండక మండలక పిండసేక్తృ రణేభ కోచ్ఛిఖ శరభ భంగ బిల్వతేజో విరోహణ శిలి శలకర మూక సుకుమార ప్రవేపన ముద్గర శిశురోమ సురోమ మహాహన్వాదు లయినతక్షకకులసంభవులును, బౌరావత పారిజాత పాండర హరిణ కృశ విహంగ శరభ మోద ప్రమోద సంహతాప నాదు లయిన ఐరావతకులసంభవులును, నేరక కుండల వేణి వేణీస్కంధ కుమారక బాహుక శృంగబేర ధూర్తక ప్రాతరాతకాదు లయిన కౌరవ్య కులసంభవులును, శంకుకర్ణ పిఠరక కుఠార సుఖసేచక పూర్ణాంగద పూర్ణ ముఖ ప్రహాస శకుని దర్వ్యమాహత కామఠక సుషేణ మాన సావ్యయ భైరవ ముండ వేదాంగ పిశంగ చోద్రపారక వృషభ వేగవత్పిండారక మహాహను రక్తాంగ సర్వసారంగ సమృద్ధ పథ వాసక వరాహక వీరణక సుచిత్ర చిత్ర వేగిక పరాశర తరుణక మణిస్కంధారుణాద్యు లయినధృతరాష్ట్రకులసంభ వులును నయి యొక్కొక్కమొగి సహస్రాయుతసంఖ్యలు గలిగి. [2] 213

మ. అతివేగాకులచిత్తు లై [3]పడి రుదాత్తాశీవిషా[4]గ్నుల్ సితా
సితపీతారుణవర్ణదేహులు నవాసృగ్రక్తనేత్రుల్ మహో
న్నతు లేకత్రికపంచసప్తనవనానామస్తకుల్ పల్వు రు
ద్ధతనాగేంద్రులు బ్రహ్మదండహతి నార్తధ్వాను లై వహ్నిలోన్. 214

క. తడఁబడఁ బడియెడురవమును, బడి కాలెడురవముఁ గాలి పలుడెఱఁగుల వ్ర
స్నెడురవమును దిగ్వలయము, గడుకొని మ్రోయించె సురగకాయోత్థిత మై. 216

వ. అంత. 216

క. తక్షకుఁ డతిభీతుం డై, యాక్షణమున నరిగె సురగణాధిప నన్నున్
గక్షింపుమ రక్షింపుమ, గక్షింపుమ యనుచు నప్పురందరుకడకున్. 217

---

1 నయనముఖమండలు లై యాజకు. 2 ఈవచనము బహువిధముగా నున్నది. 3 పడిరి వాతాంశి. 4 దుల్.

వ. అప్పురందరుండును దొల్లి కమలజావాక్యంబున వాసుకిప్రముఖసర్పకులముఖ్యులకు సర్పసత్రభయంబు లేమి యొఱింగినవాఁడయి వాని నోడ కుండు మని చేకొని యుండె నిట వాసుకియు జనమేజయసమారబ్ధసర్పసత్రపరిత్రస్తుండై ద్వియోజనత్రియోజనాయామస్థూలవ్యాళనివహంబులు నిజవంశభాగ్నృవంశజనితంబు లయినవి జననీవాగ్దండపీడితంబు లయి యగ్నికుండంబులం బడుటకు శోకించి తనచెలియలి జరత్కారువుం జూచి యిట్లనియె. 218

క. ప్రస్తుతఫణిసత్రభ[1]య,త్రస్తాత్ముల మైనయస్మదాదుల కెల్లన్
స్వస్తి యొనర్పఁగ నవసర, [2]మాస్తీకున కయ్యె నిప్పుడంబుజనేత్రా. 219

క. విమలతపో[3]విభవంబునఁ, గమలజు[4]నట్టింట విగతకల్మషుఁ [5]డాస్తీ
కమహాముని [6]యాతనివచ,నమున మహాహికులరక్షణం బగుఁ బేర్మిన్. 220

వ. బ్రహ్మవచనంబు నిట్టిద కా విని యేలాపుత్త్రుండు మాకుం జెప్పె జరత్కారు మహామునికి నిన్ను వివాహంబు సేయుటయు నేతదర్థంబ యిం కొక్కనిమేషం బేని యుపేక్షించిన సకలసర్పప్రళయం బగుం గావున నాస్తీకుండు జనమేజయ మహీపాలుపాలికిం బోయి సర్పయాగం బుడిగించి రక్షింపవలయుననిన నయ్యగ్రజావచనంబులు విని జరత్కారువు [7]గొడుకు మొగంబు చూచి భవన్మాతుల నియోగంబు సేయు మనిన నాస్తీకుం డిట్లనియె. 221

ఆస్తీకుండు సర్పయాగంబు నివారించుట.

క. కడవఁబడి మున్ను వహ్నిం, గడుకొని పడినవియ కాని క్రక్రూసుతులం
బడ నీ నింక నవశ్యము, నుడిగింతును సర్పయాగ మోడకుఁ డింకన్. 222

వ. అని యాస్తీకుండు వాసుకిప్రముఖుల నెల్ల నాశ్వాసించి సకలవేదవేదాంగపారగు లయినవిప్రవరులతోడం జని జనమేజయ [8]సర్పసత్రసదనంబునకుం జనుదెంచి స్వదేహకాంతి సభాంతరం బెల్ల వెలుంగుచుండ స్వస్తివచనపూర్వకంబుగా నిట్లని స్తుతియించె. 223

మ. రజనీనాథకులైకభూషణుఁడవై రాజర్షివై ధారుణీ
ప్రజ నెల్లన్ దయతోడ ధర్మచరితం బాలించుచుం దొంటిధ
ర్మజు నాభాగు భగీరథున్ దశరథున్ మాంధాతృ రాముఁ రఘున్
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాత పారీక్షితా. 224

తరలము. కువలయంబున వారికోరినకోర్కికిం [9]దగ నీవు పాం
డవకులంబు వెలుంగఁ బుట్టి దృఢంబుగా నృపలక్ష్మితో

---

1 యా, యస్తాత్తుల. 2 మస్తికునకు సిప్పు డయ్యె నంబుజనేత్రీ. 3 మహిమంబున. 4 ఁడెట్లట్లు; నట్లితఁడు. 5 డాయ, స్తిమహా. 6 యాతని. 7 ఆస్తీకుఁడు పరోక్షముననుండి పిలువఁబడినట్లు సంస్కృతమున నున్నది. 8 సమారబ్ధసర్ప. 9 దగి.

నవనిరాజ్యభరంబు [1]దాల్చినయంతనుండి మఖంబులం
దివిరి యిష్టధనంబు లిచ్చుటఁ దృప్తు లైరి మహాద్విజుల్. 225

ఉ. అమ్మనుజేంద్రుఁ డైన నలుయజ్ఞము ధర్మజరాజసూయయ
జ్ఞమ్ముఁ బ్రయాగఁ జేసిన ప్రజాపతియజ్ఞముఁ బౌండ్రపాణియ
జ్ఞమ్మును గృష్ణయజ్ఞము నిశాకరయజ్ఞము నీమనోజ్ఞ య
జ్ఞమ్మును నొక్కరూప విలసన్మహిమం గురువంశవర్ధనా. 226

చ. వితతమఖప్రయోగవిధివిత్తము లుత్తమధీయుతుల్ జగ
న్నుతసుమహాతపోధను లనుగ్రహవిగ్రహశక్తియుక్తు లీ
క్రతువున [2]ఋత్విజుల్ కమలగర్భసమానులు పూర్వదిక్పతి
క్రతువున యాజకోత్తములకంటెఁ బ్రసిద్ధులు సర్వవిద్యలన్. 227

శా. విద్వన్ముఖ్యుఁడు [3]ధర్మమూర్తి త్రిజగద్విఖ్యాత[4]తేజుండు కృ
ష్ణద్వైపాయనుఁ డేగుదెంచి సుతశిష్యబ్రహ్మసంఘంబుతో
సద్వంద్యుండు సదస్యుఁ డయ్యె ననినఁ శక్యంబె వర్ణింప సా
క్షాద్విష్ణుండవ నీవు భూపతులలోఁ గౌరవ్యవంశోత్తమా. 228

ఉ. ఆర్తిహర క్రియాభిరతుఁ డై కృతసన్నిధియై ప్రదక్షిణా
వర్తశిఖాగ్రహస్తముల వహ్ని మహాద్విజదివ్యమంత్రని
ర్వర్తితహవ్యముల్ గొనుచు వారిజవైరికు లేఁక నీకు సం
పూర్తమనోరథంబులును బుణ్యఫలంబులు నిచ్చుచుండెడున్. 229

వ. అని జనమేజయు నాతనియజ్ఞమహిమను ఋత్విజులను సదస్యులను నగ్నిభట్టా
రకు ననురూపశుభవచనంబులఁ బ్రస్తుతించిన నా స్తీకున కందఱును బ్రీతులయి
రంత జనమేజయుం డా స్తీకుం జూచి మునీంద్రా నీ కెద్ది యిష్టంబు దానినయిత్తు
నడుగు మనినఁ గరంబు సంతసిల్లి యా స్తీకుం డి ట్లనియె. 230

ఉ. మానితసత్యవాక్య యభిమన్యు[5]కులోద్వహ శాంతమన్యుసం
తానుఁడ వై దయాభి [6]నిరతస్థితి నీవు మదీయబంధుసం
తానమనోజ్వరం బుపరతంబుగ నాకు[7] ఁబ్రియంబుగా మహో
ర్వీనుత సర్పయాగ ముడివింపుము కావుము సర్పసంహతిన్. 231

చ. అనిన సదస్య లందఱుఁ బ్రియంబున నిట్టివిశిష్టవిప్రము
ఖ్యునకు మహాతపోధనునకుం దగుపాత్రున కెద్ది యిచ్చినఁ
ఘనముగ నక్షయం బగును గావున నీద్విజనాథుకోర్కిఁ బెం
పున వృథ సేయఁగాఁ దగదు భూవలయేశ్వర యిమ్ము నెమ్మితోన్. 232

---

1 బూనిన. 2 యాజుల్. 3 వేద. 4 సత్త్వుఁడు. 5 తనూభవ; కులోద్భవ. 6 నియత స్థితి.
7 ముదంబుగా. 8 మగు నక్షయంబు నగుఁ; మును నక్షయంబు నగుఁ.

వ. అనిన సర్వజనానుమతంబుగా జనమేజయుం డాస్తీక ప్రార్థనం జేసి సర్పయాగం బుడిగించె నయ్యవసరంబున. 233

మ. అతులోర్వీసురముఖ్యమంత్రహుతమాహాత్మ్యంబునఁ వాసవ
చ్యుతుఁ డైముందర తక్షకుం డురువిషాగ్నుల్ దూల వాత్యారయో
ద్ధతి నుద్భూతవివర్ధితాయతబృహద్దావాగ్ని వోలెఁ విచే
ష్టితుఁ డై మేఘపథంబునం దిరుగుచుండెఁ విస్మితుల్ గా జనుల్. 234

క. [1]ఆతని నత్యగ్రానల, పాతోన్ముఖుఁ డైనవానిఁ బడ కుండఁగ నో
హో తక్షక క్రమ్మఱు మని, యాతతభయుఁ గ్రమ్మరించె [2]నాస్తీకుఁ డెడన్. 235

మ. జననీశాపభయప్రపీడితమహాసర్పేంద్రులఁ సర్పయా
గనిమిత్తోద్ధతమృత్యువక్త్రగతులం గా కుండఁగాఁ గాచె నం
చును [3]నాస్తీకమునీంద్ర నందులసదస్యుల్ సంతసం బంది బో
రనఁ గీర్తించిరి సంతతస్తుతిపదారావంబు రమ్యంబుగన్. 236

క. ఒనర జరత్కారుమునీం, ద్రునకు జరత్కారునకు సుతుం డైనమహా
మునివరు [4]నాస్తీకుని ముద, మునఁ దలఁచిన నురగభయముఁ బొందదు జనులన్. 238

వ. మఱియు నయ్యాస్తీకుచరితంబు విన్న వారికి సర్వోపద్రవభయం బగు నని. 238

క. రాజమహేంద్ర కవీంద్రస, మాజసురక్షోజ రాజమార్తాండ ధరి
త్రీ[6]జననుతచారిత్ర వి, రాజిత గుణరత్న రాజరాజనరేంద్రా. 239

వసంతతిలకవృత్తము. వీరావతార సుకవిస్తుత నిత్యధర్మ
ప్రారంభ [7]శిష్టపరిపాలనసక్త రాజా
నారాయణాఖ్య కరుణారసపూర్ణ వీర
శ్రీరమ్యరాజకులశేఖర విష్ణుమూర్తీ. 240

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయిన శ్రీమహాభారతంబు నం దాదిపర్వంబున నాగగరుడోత్పత్తియు సముద్రమథనంబును నమృతసంభవంబును సౌపర్ణాఖ్యానంబును జనమేజయసర్పయాగంబును నాస్తీకుచరితంబును నన్నది ద్వితీయాశ్వాసము.

---

1 ఆతఱి. 2 నస్తికు (డెదురన్). ఁడంతన్ వ్రాతప్రతులలో నెల్ల 'ఆస్తికుఁ' డనుటకు మూఁగుఁగా 'నస్తికుఁ' డనియే యున్నది. 3 నయ్యస్తికసంయమీంద్రుని సద. 4 నస్తికుని ముదం, బునఁ. 5 బొరయదు. 6 (జననుత సురరాజవి; జననుత రుచిరత్నవి; జననుత కవిరాజవి) రాజితగుణరత్నవి; జననుతగుణరత్నవి; రాజిత నృపరత్నవి. 7 విశ్వ.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - తృతీయాశ్వాసము.



మచ్ఛకుక్ష్యవంశశి
ఖామణి మనుమార్గ రాజకంఠీరవ ధై
ర్యామరధరణీధర ధర
ణీమండన ధర్మనిరత నిత్యాభ్యుదయా. 1

వ్యాసుఁడు జనమేజయునకు భారతకథం దెలుప వైశంపాయను నియోగించుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు జనమేజయుం డుపసంహృత సర్పసత్త్రుం డయి యథావిధి సంపూర్ణదక్షిణల ఋత్విజులను సదస్యులనుం బూజించి దీనానాథజనంబులకుఁ గోరినధనంబు లిచ్చి [1]యనేకపురాణపుణ్యకథా శ్రవణకుతూహలపరుం డగుచు విద్వజ్జనగోష్ఠి నుండి యొక్కనాఁడు. 2

మ. పరమబ్రహ్మనిధిం బరాశరసుతున్ బ్రహ్మర్షిముఖ్యున్ దయా
పరుఁ గౌరవ్యపితామహున్ [2]జనహిత ప్రారంభుఁ గృష్ణాజినాం
బరు నీలాంబుదవర్ణ దేహు ననురూప ప్రాంశు నుద్యద్దివా
కర[3]రుక్పింగజటాకలాపు గతరాగద్వేషు నిర్మత్సరున్. 3

వ. వైశంపాయనప్రభృతిశిష్యవర్గంబులతో ననేకమునిగణపరివృతుం డయి కనక మణిమయోచ్చాసనంబుననున్న వ్యాసభట్టారకు నతిభక్తి నర్ఘ్యపాద్యాదివిధు లం బూజించి వినయవినమితశిరస్కుండై నమస్కరించి జనమేజయుం డిట్లనియె.

సీ. ప్రీతితో మీరును భీష్మాదికురువృద్ధరాజులు నుండి భూరాజ్యవిభవ
మెల్ల విభాగించి యిచ్చినం దమతమవృత్తుల నుండక [4]వీఁగి పాండు
ధృతరాష్ట్రనందనుల్ ధృతి చెడి వా రేమికారణంబున బ్రజాక్షయముగాఁగ
భారతయుద్ధ మపారపరాక్రముల్ చేసిరి మీపంపు నేయ వైరి

---

1 యనేకరసాన్వితపుణ్యకథాశ్రవణకృతసమాధానుండై. 2 సుని. 3 సత్పింగ.
4 వీకఁ బాండు.

ఆ. యెఱిఁగి యెఱిఁగి వారి నేటికి వారింప, రిట్టిగోత్రకలహ మేల పుట్టె
దీనికలతెఱంగు దెలియంగ నానతి, యిండు నాకు సన్మునీంద్రవంద్య. 5

వ. అని యిట్లు పాండవధార్తరాష్ట్రవిభేదన[1]కథాశ్రవణకుతూహలపరుం డయి యడిగిన జనమేజయునకుం గరుణించి కృష్ణద్వైపాయనుండు వైశంపాయన మునిం జూచి శ్రీమహాభారతకథాఖ్యానం బాద్యంతం బితనికి సవిస్తరంబుగాఁ జెప్పు మని పంచి చనిన. 6

భారతమహిమము.

క. జనమేజయుండు విద్వ,జ్జనపరివృతుఁ డై సమస్తజనపాలసభా
జనయోగ్యుని వైశంపా,యనమునిఁ బూజించె[2]వినతుఁ డై వినువేడ్కన్. 7

వ. ఆవైశంపాయనుండును నఖిలభువనవంద్యుం డయినకృష్ణద్వైపాయనమునీంద్రు నకు నమస్కారంబు సేసి విద్వజ్జనంబులయనుగ్రహంబు వడసి. 8

సీ. కమనీయధర్మార్థ కామమోక్షములకు నత్యంతసాధనం బయినదాని
వేడ్కతోఁ [3]దవిలి తఁ వినుచున్న వారల కభిమతశుభకరం బయినదాని
రాజుల కఖిలభూరాజ్యాభివృద్ధినిత్యాభ్యుదయప్రదం బయినదాని
వాజ్మనఃకాయప్రవర్తితానేకజన్మాఘనిబర్హణం బయినదాని
ఆ. సత్యవాక్ప్రబంధశతసహస్రశ్లోక, సంఖ్య [4]మయినదాని సర్వలోక
పూజ్య మయినదాని బుధనుతవ్యాసమ,హాముని ప్రణీత మయినదాని. 9

చ. వినుతపరాక్రముల్ ధృతవివేకులు స[5]త్యసమన్వితుల్ యశో
ధనులు కృతజ్ఞు లుత్తములు ధర్మపరుల్ శరణాగతానుకం
పను లనఁగాఁ బ్రసిద్ధు లగుభారతవీరులసద్గుణానుకీ
ర్తనముల నొప్పుదాని విదితం బగుదాని సభాంతరంబులన్. 10

శా. ఆయుష్యం బితిహాసవస్తుసముదాయం బైహికాముష్మిక
శ్రేయఃప్రాప్తినిమిత్త ముత్తమసభాసేవ్యంబు లోకాగమ
న్యాయైకాంతగృహం[6]బు నాఁ బరఁగి నానావేదవేదాంతవి
ద్యాయుక్తం బగుదానిఁ జెప్పఁ దొడఁగెం దద్భారతాఖ్యానమున్. 11

పాండవధార్తరాష్ట్రుల భేదకారణసంగ్రహము.

సీ. పాండుకుమారులు పాండుభూపతిపరోక్షంబున హస్తిపురంబునందు
ధృతరాష్ట్రునొద్దఁ దత్సుతులతో నొక్కటఁ బెరుఁగుచు భూసురవరులవలన
వేదంబులును ధనుర్వేదాదివిద్యలుఁ గఱచుచుఁ గడలేనియెఱుకఁ దనరు
చున్నఁ దద్విపులగుణోన్నతి సైఁపక దుర్యోధనుండు దుష్కార్య మెత్తి

---

1 కారణకథా. 2 భక్తుఁ. 3 దయుఁ దగ వినువా (రలకును దృ,) రి కెల్ల దృష్టాదృష్టశుభ.
4 గలుగు. 5 త్త్వ. 6 బనాఁ.

ఆ. దుగ్ధయమున శకుని కర్ణ దుశ్శాసనుల్, గఱపఁ బాండవులకు నటియ చేయఁ
గడఁగెఁ బాండవులును గడుధార్మికులు గాన, పొరయ[1]రైరి వారిదురితవిధుల.

వ. అది యెట్లనిన నొక్కనాఁడు జలక్రీడాపరిశ్రమవిచేష్టితుం డయి ప్రమాణకోటి స్థలంబున నిద్రితుం డైనభీమసేను నతిఘనలతాపాశబద్ధుం జేసి గంగమడుపునం ద్రోచిన నాతం డనంతసత్త్వుండు గావునఁ దద్బంధంబులెల్ల దెగ నీల్గి మీఁదికి నెగసె మఱి యొక్కనాఁ డతివ్యాయామఖేదంబున సుప్తుం డైనవాని సర్వాంగంబులయందుఁ గృష్ణసర్పంబులం [2]బట్టికఱపించిన నాతండు వజ్రమయదేహుండు గావునఁ దద్విషదంష్ట్రలు నాఁటవయ్యె మఱియు నొక్కనాఁడు భోజనసమయంబున వానికి విషంబు వెట్టిన నతండు దివ్యపురుషుండు గావునఁ దద్విషం బన్నంబుతోడన జీర్ణంబయ్యె మఱియు వారల కెల్ల నపాయంబు సేయ సమకట్టి.

సీ. వదలక కురుపతి వారణావతమున లక్కయిల్ గావించి యక్కజముగ
నందఱఁ జొన్పి యం దనలంబు దరికొల్పఁ బనిచినఁ బాండునందను లెఱింగి
విదురోపదిష్టభూవివరంబునం దప్రక్రాంతు లై బ్రదికి నిశ్చింతు లయిరి
ధర్మువు నుచితంబుఁ దప్పనివారల సదమలాచారుల నుదితసత్త్వ
ఆ. రతుల నఖిలలోకహితమహారంభుల, భూరిగుణుల నిర్జితారివర్గు
లై వెలుంగువారి నైవంబ రక్షించు, దురితవిధుల నెపుడుఁ బొరయ కుండ. 14

వ. ఇట్లు దుర్యోధనుచేయునపాయంబులవలనం బాయుచుఁ బాండవులు లాక్షా గృహదాహంబువలన నట్టియు లై జననీసహితంబుగా వనంబులకుం జనిన నందు భీమసేనుండు హిడింబాసురుం జంపి వానిచెలియలి హిడింబను వివాహం బై యేకచక్రపురంబున కేగి యందు బకాసురుం జంపి విప్రులం* గాచె మఱి యందఱు విప్రవేషంబున ద్రుపదపురంబునకుం జని యందు ద్రౌపదీస్వయంవరంబున మత్స్యయంత్రం బర్జునుం డశ్రమంబున నురుల నేసి సకలరాజలోకంబు నొడిచి ద్రౌపదిం*జేకొనిన దాని నేవురు గురువచనంబున వివాహం బై ద్రుపదపురంబున నొక్కసంవత్సరం బున్న నెఱింగి ధృతరాష్ట్రుండు వారి రావించి వారల కర్ధరాజ్యం బిచ్చి యింద్రప్రస్థపురంబున నుండం బనిచిన నందుఁ బాండవులు రాజ్యంబు సేయుచున్నంత. 15

క. ద్వారవతి కేగి యర్జునుఁ, డారంగ సుభద్రఁ బెండ్లి యై వచ్చి మహా
వీరు నభిమన్యుఁ గులవి,స్తారకు సత్పుత్రు నతిముదంబునఁ బడసెన్. 16

వ. మఱియు నగ్ని దేవుచేత దివ్యరథంబును దివ్యాశ్వంబులును గాండీవదేవదత్తం బులును నక్షయబాణతూణీరంబులుం బడసి సురగణంబులతో సురపతి నోర్చి

---

1 వయ్యె ...లు 2 బె. * వ్రాతప్రతులలో నీగుఱు తుంచినచోటుల, 'జని యందు, గాచి, జేకొని' అని యసమాపకములుగానే యున్నది. ఈసవరణ లెందును లేవు.

ఖాండవదహనంబున నగ్ని దేవుం *దనిపె మఱి మయువలన సభా ప్రాప్తుం డై
భీమునిచేత జరాసంధుం జంపించి దిగ్విజయంబు సేసి సార్వభౌముండై ధర్మరాజు
రాజసూయమహాయజ్ఞంబుఁ గావించె నివి మొదలుగాఁగలపాండవులగుణసంప
దలు చూచి సహింప నోపక దుర్యోధనుండు శకునికైతవంబున మాయాద్యూ
తంబున ధర్మరాజుం బరాజితుం జేసి పండ్రెం డేఁడులు వనవాసంబును నొక్క
యేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబునుగా సమయంబు సేసి భూమి వెలువరిం
చినం జని పాండవులు వనవాసంబున నున్నంత. 17

చ. పరమగుహూపదేశమునఁ బార్థుఁడు పార్థివ[1]వంశశేఖరుం
డరిదితపంబునఁ భుజబలాతిశయంబున నీశుఁ బన్నగా
భరణుఁ బ్రసన్నుఁ జేసి దయఁ బాశుపతాదికదివ్యబాణముల్
హరసురరాజదేవనివహంబులచేఁ బడసెం బ్రియంబునన్. 18

అక్కర. వరమునఁ బదియు రెం డేఁడు లజ్ఞాతవాస మొక్కేఁడు
జనపదంబున నుండి [2]తపన నయ్యేండ్లు సలిపి సద్వృత్తు
లనఘులు మును వేఁడికొనక మఱి భారతాజి సేయంగ
మొనసిరి పాండవకౌరవుల భేదమూల మిట్టిదియ. 19

వ. ఇట్టి భరతకులముఖ్యులవంశచరితానుకీర్తనంబునం జేసి యిక్కథ శ్రీమహా
భారతంబు నాఁ బరఁగె. 20

శా. ఆనారాయణపాండవేయగుణమాహాత్మ్యమలజ్యోత్స్నఁ జి
త్తానందం బొనరించుచుఁ జనుల కర్థాంశుప్రకాశంబుతో
మానై సాత్యవతేయ[3]ధీవనధి జన్మశ్రీమహాభారతా
ఖ్యానాఖ్యామృతసూతి యెప్పు నిఖలాఘధ్వాంతవిధ్వంసి యై. 21

ఉపరిచరవసుమహారాజువృత్తాంతము.

వ. మఱియు నిట్టిశ్రీమహాభారతంబునకుం గర్త యయినశ్రీవేదవ్యాసునిజన్మంబు
సవిస్తరంబుగాఁ జెప్పెద వినుము. 22

సీ. వాసవప్రతినుండు వసు వనునాతండు చేదిభూనాథుండు శిష్టలోక
నుతకీర్తి మృగయావినోదార్థ మడవికిఁ జని యొక్కమునిజనాశ్రమమునందు
[4]సేశ్వేదమున మహానిష్ఠతో సన్నస్తశస్త్రుఁడై తప మొప్పుఁ జలుపుచున్న
నాతనిపాలికి నమరగణంబుతో నింద్రుండు వచ్చి తా నిట్టు లనియె

ఆ. ధరణిఁ బ్రజఁ గరంబు దయతోడ వర్ణధ,ర్మాభిరక్షఁ[5] జేసి యమలచరిత
నేలి రాజ్యవిభవ మిది యేల యని తప,శ్చరణ నునికి నీక చనియె ననఘ. 23

---

*ఇచ్చటను 'దనిపి' అనియ యున్నది. 1 రత్న. 2 తగఁగ. 3 దేవనది. 4 నిశ్చేష్టమున.
5 బెనిచి.

వ. నీవర్ణధర్మప్రతిపాలనంబునకుఁ దపంబునకు మెచ్చితి నీవు నాతోడం జెలిమి
సేసి నాయొద్దకు వచ్చుచుం బోవుచు మహీరాజ్యంబు సేయుచు నుండు మని
వానికి దేవత్వంబును గనకరత్నమయం బైనదివ్యవిమానంబును నెడ్డానినేని
తాల్చిన నాయుధంబులు దాఁక నోడు నట్టివాడనివనజంబులు గలిగిన యింద్ర
మాల యను కమలమాలికయును దుష్టనిగ్రహశిష్టపరిపాలనక్షమం బైన
యొక్కవేణుయష్టియు నిచ్చిన నవ్వసువును దద్విమానారూఢుండై యుపరి
లోకంబునం జరించుటంజేసి యుపరిచరుండు నాఁ బరఁగి యక్కమలమాలిక
యుఁ దనకుం జిహ్నంబుగా నవ్వేణుయష్టికి మహావిభవంబు మెఱసి యేఁటేఁట
నింద్రోత్సవం బనునుత్సవంబు సేయుచు నీశ్వరునకు నింద్రాదిదేవతలకు నతి
ప్రీతి సేసె నది మొదలుగా రాజు లెల్లం బ్రతిసంవత్సరంబు నింద్రోత్సవంబు
సేయు చుండుదురు. 24

క. ఘనముగ నయ్యింద్రోత్సవ, మొనరించుమహీపతులకు నొగి నాయుర్వ
ర్ధనము నగుఁ [1]బెరుఁగు సంతతి, యనవరతము ధరణిఁ బ్రజకు నభివృద్ధి యగున్.

వ. అట్టియింద్రోత్సవంబున నతిప్రీతుం డయినయింద్రువరంబున నుపరిచరుండు
బృహద్రథ మణివాహన సౌబల యదు రాజన్య లనియొడికొడుకుల నేవురం
బడసి వారలం బెక్కుదేశంబుల కభిషిక్తులం జేసిన నయ్యేవురువాసవులు
వేఱువేఱ వంశకరు లయి పరఁగి రట్లుపరిచరుండు లబ్ధసంతానుం డయి రాజర్షి
యయి రాజ్యంబు సేయుచు నిజపురసమీపంబునం బాఱినశుక్తిమతి యను
మహానదిం గోలాహలం బనుపర్వతంబు గామించి యడ్డంబు వడిన దానిం దన
పాదంబునంజేసి తలఁగం ద్రోచిన నన్నదికిఁ బర్వతసమాగమంబున వసుపదుం
డనుకొడుకును గిరిక యనుకూఁతుఁగుం బుట్టిన నయ్యిరువురను శుక్తిమతి
దద్దయు భక్తిమతి యై గిరినిరోధంబు బొంది యుపకారంబు సేసినయుపరిచరు
నకు మెచ్చి కానిక యిచ్చిన నాతండు వసుపదుం దనకు సేనాపతిం జేసికొని
గిరికం దనకు ధర్మపత్నిఁగాఁ జేకొని యున్నంత నగ్గిరిక ఋతుమతి యయిన
దీనికి మృగమాంసంబు దెచ్చి పెట్టు మని తనపితృదేవతలు పంచిన నప్పు
డయ్యుపరిచరుండు మృగవధార్థంబు వనంబున కరిగి 26

సీ. పలుకులముద్దును గలికిక్రాల్గన్నుల తెలివును వలుదచన్నుల బెడంగు
నలఘుకాంచీపదస్థలములయొప్పును లలితాననేందుమండలమురుచియు
నళినీలకుటిలకుంతలముల కాంతియు నెలజవ్వనంబున విలసనమును
నలసభావంబునఁ బొలుపును మెలుపును గలుగునగ్గిరికన తలఁచి తలఁచి

ఆ. ముదితయందుఁ దనదుహృదయంబు నిలుపుటఁ, జేసి రాగ మడర భాసురముగ .
రమణతో వనాంతరమున రేతస్స్కంద, మయ్యె నవనిపతికి నెయ్య మొనర. 27

---

1 బేరు.

వ. అయ్యమోఘవీర్యం బొక్కయజీర్ణపర్ణపుటంబున నిమ్ముగా సంగ్రహించి యొక్కడేగయఱుతం గట్టి దీనిం గొనిపోయి గిరిక కిమ్మని యుపరిచరుండు పనిచిన నదియు నతిత్వరితగతి నాకాశం గడచి యాకాశంబునం బఱచునప్పుడు. 28

క. ఆనిష మని దానిం గొనఁ,గా మది సమకట్టి యొక్కఖగ మాఖగముఁ
వ్యోమమునఁ దాఁక దివి సం,గ్రామం బొరెంటి కయ్యఁ గడురభసమునన్. 29

క. సునిశితతుండహతిని వ్ర,స్సినపర్ణపుటంబు వాసి చెదరుచు నృపనం
దనువీర్యము యమునానది, వనమధ్యమునందు వాయువశమునఁ బడియెన్. 30

వ. తొల్లి బ్రహ్మశాపనిమిత్తంబున నద్రిక యనునప్సరస యమునయందు మీనయి క్రుమ్మరుచున్న యది యవ్వసువీర్యబిందుద్వయంబు త్రావి గర్భంబు దాల్చిన దశమమాసంబునందు. 31

తే. తెరవలలు వైచి జాలరుల్ దిగిచి దాని, యుదరదళనంబు సేసి యందొక్కకొడుకు
నొక్కకూఁతును గని వారి నొనరఁ దెచ్చి, దాశరాజున కిచ్చిరి తత్క్షణంబ. 32

మత్స్యగంధివృత్తాంతము.

వ. అయ్యద్రికయు మానుషప్రసవం బొనరించినం దనకు శాపమోక్షణం బగునని బ్రహ్మవచనంబు గలుగుటంజేసి మీనయోని విడిచి దివ్యవనిత యయి దేవలోకంబునకుం జనియె. మఱియును మత్స్యోదరంబునఁ బుట్టినయకొడుకు మత్స్యరాజు నాఁ బరఁగి ధర్మపరుం డయి మత్స్యదేశంబున కధిపతి యయ్యె నక్కూఁతును దాశరాజు దనకూఁతుంగాఁ జేకొని పెంచినం బెరుఁగుచు. 33

క. అంబుజముఖి యక్కన్య ప్రి,యం బొనరఁగ మత్స్యగంధి యనఁగా ధర్మా
ర్థంబుగఁ దనతండ్రినియో,గంబున నయ్యమున నోడఁ గడపుచునుండెన్. 34

వ. అంత. 35

చ. గతమదమత్సరుండు త్రిజగద్వినుతుండు వసిష్ఠపౌత్రుఁ డు
న్నతమతి శక్తిపుత్రుఁ డఘనాశనఘోరతపోధనుండు సు
వ్రతుఁ డయి తీర్థయాత్ర చనువాఁడు పరాశరుఁ డన్తనీంద్రుఁ డ
య్యతివఁ దలోదరిం గనియె నయ్యమునానదియోడ రేవునన్. 36

వ. ఇ శ్లోకతంబ యేకవస్త్ర యై యోడ నెక్క వచ్చుహారి నిరీక్షించుచున్న సత్యవతిం జూచి యామునివరుండు దానియందు మదనపరవశుం డై దానిజన్మంబు దనదివ్యజ్ఞానంబున నెఱింగి యయ్యోడ యొక్కి దానితో నొక్కటఁ జని చని. 37

సీ. చపలాక్షిచూపులచాడ్పున కెడ మెచ్చుఁ జిక్కనిచనుఁగవఁ జీఱఁ గోరు
నన్నువకౌఁదీగయందంబు మది నిల్పు జఘన [1]చక్రంబుపైఁ జలుపు దృష్టి
యభిలాష మేర్పడునట్లుండఁగాఁ బల్కు వేడ్కతో మఱుమాట వినఁగఁదివురు
నతిఘనలజ్జావనత యగునక్కన్య పైఁ బడి లజ్జయుఁ బాపఁ గడఁగు

---

1 తలంబు.

ఆ. నెంతశాంతు లయ్యు నెంతజితేంద్రియు, లయ్యుఁ గడువివిక్త మయినచోట
సతులగోష్ఠిఁ జిత్తచలన మొందుదు రెందుఁ, గాముశక్తి[1]నోర్వఁగలరె జనులు.

వ. ఇట్లు విగతలజ్జాపరవశుం డయి మునివరుండు దనయభిప్రాయం బక్కన్యక కెఱిం
గించిన నదియును దీని గొడంబడనినాఁడు నా కలిగి యిమ్ముని శాపం బిచ్చునో
యని వెఱచి యి ట్లనియె. 39

తరలము. తనువు మీనొ్వల వల్చుజాలరిదాన [2]నట్లును గాక యే
ననఘ కన్యకఁ గన్యకావ్రత మంతరించిన నెట్లు మ
జ్జనకునింటికిఁ బోవ నేర్తుఁ బ్రసాదబుద్ధి యొనర్పు స
మ్మునిగణోత్తమ నాకు దోషవిముక్తి యె ట్లగు నట్లుగాన్. 40

వ. అనిన నమ్మునివరుండు గరంబు సంతోషించి నాకు నిష్టంబు సేసినదాన నీకన్యా
త్వంబు దూషితంబు గా దోడకు మని దానికి వరం విచ్చి నీవు వసువనురాజర్షి
వీర్యంబునం బుట్టినదానవుగాని సూతకులప్రసూతవు కావని చెప్పి దానిశరీర
సౌగంధ్యంబు యోజనంబునంగోలె జనులకు నేర్పడునట్లుగాఁ బ్రసాదించిన
నది గంధవతి యనియు యోజనగంధి యనియుఁ బరఁగి తత్ప్రసాదంబున
ననేకదివ్యాంబరాభరణభూషితయు నయి యమునానదీద్వీపంబున నోడ చేర్చి. 41

తే. ఎల్లవారును జూడంగ నిట్టిబయల, [3]నెట్లు సంగమ మగు నని యింతి యన్న
నమ్మునీంద్రుండు గావించె నప్పు డఖిల, దృష్టిపథరోధినీహారతిమిర మంత. 42

శ్రీ వేదవ్యాసమునీంద్రునియవతారము.

క. పరమేష్ఠికల్పుఁ డగున,ప్పరాశరుసమాగమమునఁ బరమగుణై కా
భరణకు ననవద్యమనో,హరమూర్తికి సత్యవతికి నమ్మునిశక్తిన్. 43

క. సద్యోగర్భంబున నహి,మద్యుతితేజుండు వేదమయుఁ డఖిలమునీం
ద్రాద్యుఁడు వేదవ్యాసుం, డుదయజ్ఞానంబుతోడ నుదితుం డయ్యెన్. 44

క. ఆయమునాద్వీపమున న,మేయుఁడు కృష్ణుండు [4]లీలమెయిఁ గృష్ణాద్వై
పాయనుఁ డనఁ బరఁగి వచ,శ్శ్రీయుతుఁడు తపంబువలనఁ జిత్తము నిలిపెన్. 45

వ. పరాశరుండు సత్యవతి గోరినవరంబు లిచ్చి నిజేచ్ఛ నరిగె నంతఁ గృష్ణాద్వై
పాయనుండును గృష్ణాజినపరిధానకపిలజటామండలదండకమండలుమండితుం
డై తల్లిముందట నిలిచి కరకమలంబులు మొగిచి మ్రొక్కి మీకుం బని
గలయప్పుడ నన్నుం దలంచునది యాఋణంబ వత్తు నని సకలలోకపావనుం
డఖిలలోకహితార్థంబుగాఁ దపోవనంబునకుం జని యందు మహాఘోరతపంబు
నేయుచు. 46

---

1 నొంపఁ. 2 నట్లులు. 3 నెట్లగు సమాగమం బని. 4 పుట్టి మెయిఁ గృష్ణాద్వై; పుట్టి మేది నిలో ద్వై.

ఉ. సంచితపుణ్యుఁ డంబురుహసంభవునంశము [1]దాల్చి పుట్టి లో
కాంచితుఁ డైనవాఁడు నిఖిలాగమపుంజము నేర్పడఁ విభా
గించి జగంబులందు వెలిఁగించి సమస్తజగద్ధితంబుగాఁ
బంచమవేద మైపరఁగు భారతసంహితఁ జేసె [2]నున్నతిన్. 47

భీష్మాదివీరులు దేవదానవాదులయంశంబువలనఁ బుట్టుట.

వ. మఱియు దేవ దైత్య దానవ ముని యక్ష పక్షి గంధర్వాదుల యంశంబులు దాల్చి భీష్మాది మహావీరులు భారతయుద్ధంబు సేయ ననేకులు పుట్టిరి వారల కొలంది యెఱింగి చెప్ప ననేక కాలం బనేకసహస్రముఖంబులవారికైన నలవిగా దనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 48

క. అమరాసురముఖ్యులయం,శములను మహిఁ బుట్టి సకలజనపాలకసం
ఘములకు భారతరణరం,గమునను లయ మొంద నేమి కారణమనినన్. 49

వ. జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 50

సీ. పరశురాముండు భీకరనిజకోపాగ్ని నుగ్రుఁడై యిరువదియొక్కమాఱు
ధాత్రీతలం బపక్షత్రంబు సేసినఁ దత్క్షత్రసతులు సంతానకాంక్ష
వెలయంగ ఋతుకాలముల మహావిప్రులదయఁ జేసి ధర్మ్మవు దప్పకుండఁ
బడసిరి పలువుర గొడుకులఁ గూఁతుల నిప్పాటఁ దత్క్షత్ర మెసఁగి యుర్వీ
ఆ. బర్వి రాజధర్మ్మపథనీతి [3]విడువక, జారచోరదుష్టజనులబాధఁ
బొరయ కుండ నిఖిలభూప్రజాపాలనఁ, జేయుచుండె శిష్టసేవ్య మగుచు. 51

వ. ఇట్లు బ్రాహ్మణవీర్యప్రభవు లయినక్షత్త్రియులు ధర్మ్మమార్గంబునం బ్రజాభరక్షణంబు సేయుటంజేసి వర్ణాశ్రమధర్మ్మస్థితులు దప్పక ప్రవర్తిల్లుటయు బ్రహ్మక్షత్త్రంబుల కాయుర్వ్యర్థనంబును ననవరతయాగతర్పితపర్జన్యప్రసాదంబునం గోరినయప్పుడు వానలు గురియుచు సకలసస్యసమృద్ధియుఁ బ్రజావృద్ధియు నైన భూదేవి ప్రజాభారపీడితయై సురాసురమునిగణపరివృతులై యున్న హరిహర హిరణ్యగర్భులకడకుం జని యిట్లనియె. 52

క. భూరిప్రజానిరంతర, భారము దాల్చు టిది కరము భారము దయతో
మీ రీభారమునకుఁ బ్రతి,కారము గావించి నన్నుఁ గావుం డనినన్. 53

క. వనజాసనుననుమతమున, వనరుహనాభుండు వాసవప్రముఖసుప
ర్వనికాయాంశంబులతోఁ, దనరఁగఁ బుట్టించె నుర్విఁ దనయంశమ్మున్. 54

క. దితిసుతదానవయక్షు, ప్రతతులయంశములఁ బుట్టి ప్రజలకు విహితా
హితు లగుచుండి రనేకులు, జితకా[4]శులు ధరణిపతులు శిశుపాలాదుల్. 55

చ. అతులబలాఢ్యు లైనయమరాంశసముద్భవు లెల్లఁ బొండుభూ
పతిసుతపక్షు మైసురవిపక్షుగణాంశజు లెల్ల దుర్మ్మదో

---

1 గాంచి. 2 సన్ను. 3 నసఘుమై 4 యులు ధరణిమోఁద.

ద్ధతకురురాజపక్షమయి థారుణిభారము వాయ ఘోరభా
రతరణభూమి నీల్గిరి పరస్పరయుద్ధము సేసి వీరు లై. 56

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 57

క. ఆదిత్యదైత్యదానవు, లాదిగఁ గలభూతరాశి దగుసంభవముల్
మేదినిఁ దదంశముల మ,ర్త్యోదయములు నాకుఁ జెప్పు మొగి నేర్పడఁగాన్. 58

దేవదానవప్రముఖులయుత్పత్తిక్రమము.

వ. అనిన విని జనమేజయునకు వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి సకలజగ
దుత్పత్తినిమిత్తభూతుం డైనబ్రహ్మకు మానసపుత్త్రు లైనమరీచియు నంగిర
సుండును నత్రియుఁ బులస్త్యుండును బులహుండును క్రతువును ననునార్వ్వరు
పుట్టి రందు మరీచికిఁ గశ్యపప్రజాపతి పుట్టెఁ గశ్యపునలనఁ జరాచరభూతరాశి
యెల్ల నుద్భవిల్లె నె ట్లనిన బ్రహ్మదక్షిణాంగుష్ఠంబున దక్షుండును వామాంగుష్ఠం
బున ధరణి యనుస్త్రీయునుం బుట్టిన నయ్యిరువురకును. 59

క. సుతు లనఘులు వేవురు దమ,యుతులై యుదయించి సాంఖ్యయోగాభ్యాసో
న్నతిఁ జేసి ముక్తులై భూ,రితేజు లందఱును నూర్ధ్వరేతసు లైనన్. 60

వ. పదంపడి యేఁబండ్రు గూఁతులుం బుట్టిన వారల నెల్ల దక్షుం డపుత్రకుండు
గావునఁ బుత్త్రికరణంబు సేసి యందుఁ గీర్తి లక్ష్మి ధృతి మేధా పుష్టి శ్రద్ధా
క్రియా బుద్ధి లజ్జా మతు లనువనితలఁ బదుండ్రను ధర్ముం డనుమనువున కిచ్చె
నశ్వినాద్యు లైనయిరువదేడ్వురను జంద్రునకిచ్చె *నదితి దితి దనుకాలానాయు
స్సింహికాముని కపిలా వినతా క్రోధాప్రాధా క్రూరా కద్రువ లనుపదుమువ్వ్వి
రను గశ్యపున కిచ్చె నం దదితి యనుదానికి ధాతృ మిత్రార్యమ శక్ర వరు
ణాంశుభగ వివస్వ త్పూషసవితృ త్వష్టృ విష్ణు లనంగా ద్వాదశాదిత్యులు
పుట్టిరి మఱియును. 61

క. దితి యనుదానికి నప్రతి,హతబలుఁడు హిరణ్యకశిపుఁ డనఁ బుట్టె సుతుం
డతనికి నేవురు పుట్టిరి, ప్రతాప[1]బలయుతులు సుతులు ప్రహ్లాదాదుల్. 62

వ. ఆప్రహ్లాద సంహ్లా దానుహ్లాద శిబి బాష్కళులయందుఁ బ్రహ్లాదునకు విరోచన
కుంభ నికుంభు లనంగా మువ్వురు పుట్టి రందు విరోచనునకు బలి పుట్టె బలికి
బాణాసురుండు పుట్టె దను వనుదానికి*విప్రచిత్తి శంబర నముచి పులో మాసి
లోమ కేశి దుర్జయాదు లయినదానవులు నలువం డ్రు పుట్టిరి వారలపుత్త్రపౌత్త్ర
వర్గం బసంఖ్యాతం బై ప్రవర్తిల్లెఁ గాల యనుదానికి వినాశన క్రోధాదు లైన
మం డ్రు పుట్టిరి. 63

---

* ఈవచనములయందెల్ల నామమూల లన్యోన్యవిరుద్ధము లై సంస్కృతములో వివదించు చున్నవి. 1 గుణం.

ఆ. [1]అజితశక్తియుతుల నాయువ యనుదాని, కజరు లధికవీర్య్య లతులభూరి
భుజులు శక్రరిపులు పుట్టిరి నలువురు, [2]విజయ బల వీర వృత్రు లనఁగ. 64

వ. మఱియు సింహిక యనుదానికి రాహువు పుట్టె మని యనుదానికి భీమసేనో
గ్రసేనాదు లయినగంధర్వులు పదారుర్వురు పుట్టిరి కపిల యనుదానికి నమృతంబును
గోగణంబులును బ్రాహ్మణులును ఘృతాచీ మేనకాదు లయినయప్సరసలును
బుట్టిరి వినత యనుదానికి ననూరుండును గరుడండును బుట్టి రం దనూరునకు
శేని యనుదానికి సంపాతిజటాయువులు పుట్టిరి క్రోధ యనుదానికిఁ గ్రోధవశ
గణంబు పుట్టెఁ బ్రాధ యనుదానికి సిద్ధాదులు పుట్టిరి క్రూర యనుదానికి
సుచంద్ర చంద్రహంత్రాదులు పుట్టిరి కద్రువ యనుదానికి శేష వాసుకి పురోగ
మానేకభుజంగముఖ్యులు పుట్టిరి. 65

సీ. మఱి యంగిరసుఁ డనుమానసపుత్రున కయ్యు[3]తథ్యుండు బృహస్పతియును
సంవర్తుఁడును గుణాశ్రయయోగసిద్ధి యన్కూఁతురు బుట్టి రక్కొడుకులందు
[4]వినుము బృహస్పతి వేల్పుల కాచార్యుఁ డై లోకపూజితుఁ డై వెలింగె
మానుగా నత్రి యన్మానసపుత్రున కుద్భవించిరి ధర్మ్మయుతచరిత్రు
ఆ. లఖిలవేదవేదు లాద్య లనేకులు, దీప్తరవిసహస్రతేజు లనఘు
లధికతరతపోమహత్త్వసంభృతవిశ్వ,భరులు సత్యపరులు పరమమునులు. 66

వ. మఱియుఁ బులస్త్యుం డనుమానసపుత్రునకు ననేకరాక్షసులు పుట్టిరి పులహుం
డనుమానసపుత్రునకుఁ గిన్నరకింపురుషాదులు పుట్టిరి క్రతు వనుమానసపుత్రు
నకు సత్యవ్రతపరాయణు లైనపతంగసహచరులు పుట్టిరి పైతామహుం డైన
[5]దేవుం డనుమనువునకుఁ బ్రజాపతి పుట్టె వానికి ధూమ్రా బ్రహ్మవిద్యా మన
స్వినీ రతా శ్వసా శాండిలీ ప్రభాత లనంగా నేడ్వురు భార్యలై రందు ధూమ్రకు
ధరుండును బ్రహ్మవిద్యకు ధ్రువుండును మనస్వినికి సోముండును రతకు నహం
డును శ్వసకు ననిలుండును శాండిలికి నగ్నియుఁ బ్రభాతకుఁ బ్రత్యూషప్రభాసు
లనంగా నెనమండ్రువసువులును బుట్టి రందు ధరుం డనువసువునకు ద్రవిణుం
డును హుతహవ్యవహుండును బుట్టిరి ధ్రువుం డనువసువునకుఁ గాలుండు
పుట్టె సోముం డనువసువునకు మనోహర యనుదానికి వర్చసుండును శిబిరుం
డును బ్రాణుఁడును రమణుండును బృథ యనుకూఁతురునుం బుట్టిరి పృథకుఁ
బదుండ్రు గంధర్వపతులు పుట్టిరి యహుం డనువసువునకు జ్యోతి పుట్టె ననిలుం
డనువసువునకు శివ యనుదానికి మనోజవుండును నవిజ్ఞాతగతియునుం బుట్టిరి
యగ్ని యనువసువునకుఁ గుమారుండు పుట్టెఁ బ్రత్యూషుం డనువసువునకు ఋషి

---

1 అతుల. 2 విజయధీరవీరవృత్రు లనఁగ ; వీరబలతితీక్షవిక్రుతు లన. 3 చక్ష్యుండు. 4 విభుఁడు. 5 దేవమునికిఁ.

యైన దేవలుండు పుట్టెఁ బ్రభాసుం డనువసువునకు బృహస్పతిచెలియ యైనయోగ
సిద్ధికి విశ్వకర్మపుట్టె. 67

క. ఆవిశ్వకర్మ నిర్మిత, దేవవిమానుండు నిఖిలదివ్యాభరణ
శ్రీవిరచనపరితోషిత, దేవుఁడు శిల్పప్రజాపతియు నై నెగడెన్. 68

వ. మఱియు స్థాణునకు మానసపుత్త్రు లైనమృగ వ్యాధ శర్వ నిరృ త్యాజైకపా
దహిర్బుధ్న్య పినాకి దహనేశ్వర కపాలి స్థాణు [1]భర్షులనంగానేకాదశరుద్రులు
పుట్టిరి మఱి బ్రహ్మదక్షిణస్తనంబున ధర్మం డనుమనువు పుట్టె వానికి శమ
కామహర్ష లనంగా మువ్వురు పుట్టిరి యామువ్వురకుఁ గ్రమంబునఁ బ్రాప్తి రతి
నందలనంగా మువ్వురు భార్య లైరి సవిత్రునకు బడబారూపధారిణి యైన
త్వాష్ట్రికి నాశ్వినులు పుట్టిరి బ్రహ్మహృదయంబున భృగుండు పుట్టె వానికిఁ గవి
పుట్టె వానికి శుక్రుండు పుట్టి యసురుల కాచార్యం డయ్యె వానికిఁ జండా
మర్కత్వష్ట్ర ధరాత్త్రు లనంగా నలువురు గొడుకులు పుట్టిరి వా రసురులకు
యాజ్ఞికులైరి మఱియును. 69

సీ. విగతాఘుఁ డైనయాభృగునకుఁ బుత్త్రుఁడై చ్యవనుండు పుట్టె భార్గవవరుండు
జనవంద్యుఁ డతనికి మనుకన్యకకుఁ బుట్టె నూరుల నౌర్వుండు భూరికీర్తి
యతనికి నూర్వురు [2]సుతులు ఋచీకాదు లుదయించి రఖిలభూవిదితతేజు
లందు [3]ఋచీకున కొందంగ జమదగ్ని యనుముని పుట్టె నాతనికిఁ బుట్టి
ఆ. రలఘుమతులు సుతులు నలువురు వారిలోఁ, బరశురాముఁ డాదిపురుష[4]మూర్తి
దండితాహితుండు [5]గొండుక యయ్యెను, దద్గుణములందుఁ బెద్ద యయ్యె. 70

వ. మఱియు బ్రహ్మకు ధాతయు విధాతయు ననంగా నిద్దఱుమనుసహాయులై పుట్టిరి
వారితోడను లక్ష్మి పుట్టె లక్ష్మికి మానసపుత్త్రు లనేకులు పుట్టిరి వరుణునకు
జ్యేష్ఠకు బలుండును సుర యనుకూఁతురునుం బుట్టిరి సురయం దధర్ముండు పుట్టె
నాయధర్మునకు నిరృతికి భయ మహాభయ మృత్యువు లనఁగా మువ్వురు పుట్టిరి
మఱియుఁ దామ్రకుఁ గాకియు శ్యేనియు భాసియు ధృతరాష్ట్రియు శుకియు నన
నేవురు కన్యలు పుట్టిరి యందుఁ గాకి యనుదానికి నులూకంబులు పుట్టె శ్యేని
యనుదానికి శ్యేనంబులు పుట్టె భాసి యనుదానికి భాసగృధ్రాదులు పుట్టె ధృత
రాష్ట్రి యనుదానికి హంసచక్రవాకంబులు పుట్టె శుకి యనుదానికి శుకంబులు
పుట్టె మఱియుం గ్రోధునకు మృగియు మృగమందయు హరియు భద్రమనసయు
మాతంగియు శార్దూలియు శ్వేతయు సురభియు సురసయు ననఁ దొమ్మండ్రు పుట్టి
రందు మృగి యనుదానికి మృగంబులు పుట్టె మృగమంద యనుదానికి ఋక్ష
చమర సృమరాదులు పుట్టె భద్రమనస యనుదానికి నైరావణంబు పుట్టె నై

---

1 భగు. 2 సుతవరుల్ రుచికాదు. 3 నాఋుచికున. 4 నిభుఁడు. 5 కొండిక ; కొండొక.

రావణంబునకు దేవనాగంబులు పుట్టె హరి యనుదానికి వానరగణంబులు పుట్టె మాతంగి యనుదానికి గజంబులు పుట్టె శార్దూలి యనుదానికి సింహవ్యాఘ్రంబులు పుట్టె శ్వేత యనుదానికి దిగ్గజంబులు పుట్టె సురభి యనుదానికి రోహిణియు గంధర్వియు ననలయు ననం బుట్టిరందు రోహిణికిఁ బశుగణంబులు పుట్టె గంధర్వి యనుదానికి హయంబులు పుట్టె ననలకు గిరి వృక్ష లతా గుల్మంబులు పుట్టె సురసకు సర్పంబులు పుట్టె నిది సకలభూతసంభవప్రకారంబు.[1] 71

చ. దివిజ మునీంద్ర దానవ దితిప్రభవాదిసమస్తభూతసం
భవముఁ గృతావధాను లయి భక్తిమెయిన్ వినుచున్న పుణ్యమా
నవులకు నిక్కువం బగు మనఃప్రియనిత్యసుఖంబులుం జిరా
యువు బహుపుత్రలాభవిభవోన్నతియున్ దురితప్రశాంతియున్. 72

దేవదానవాద్యంశములచే భూమియందుఁ బుట్టినవారిక్రమము.

వ. మఱియు మర్త్యలోకంబునందు దేవదైత్యదానవులయంశావతారంబుల వివరించెద వినుము. 73

క. యాదవవంశంబున జగ,దాదిజుఁ డగువిష్ణుదేవునంశంబున ను
ద్వాదిల్లెఁ గృష్ణుఁ డపగత,ఖేదుఁడు వసుదేవదేవకీదేవులకున్. 74

క. శ్రీ వెలుఁగ రోహిణికి వసు,దేవున కుదయించె విష్ణుదేవాంశమునన్
భూవంద్యుఁ డనంతుఁడు బల,దేవుండు ప్రలంబముఖ్యదితిజాంతకుఁ డై. 75

వ. మఱియు లక్ష్మియంశంబున రుక్మిణి యుదయించె సనత్కుమారునంశంబునఁ బ్రద్యుమ్నుండు పుట్టె నప్సరసలయంశంబులఁ గృష్ణునిషోడశసహస్రాంతఃపుర వనితలు పుట్టి రయ్యయి వేల్పులయంశంబుల వృష్ణి యదు భోజాంధక వంశంబుల వీరు లనేకులు పుట్టిరి మఱియు. 76

క. ముదమునఁ బ్రభాసుఁ డనునెని,మిది యగువసునంశమునను మేదిని భీష్ముం
డుదయించె సర్వవిద్యా,విదుఁ డపజితపరశురామవీర్యుఁడు[2]బలిమిన్. 77

క. అనఘుఁ[3]డు సురగురునంశం,బునను భరద్వాజుకలశమునఁ బుట్టె శరా
సనవిద్యాచార్యుఁడు భూ,[4]వినుతుఁడు ద్రోణుండు నిఖిలవేదవిదుం డై. 78

క. అలఘుఁడు కామక్రోధా,దుల [5]యేకత్వమునఁ బుట్టె ద్రోణునకు మహా
బలుఁ డశ్వత్థామ రిపు, ప్రళయాంతకుఁ డస్త్రశస్త్రపరిణ[6]తుఁ డగుచున్. 79

వ. *మఱియు నేకాదశరుద్రులయంశంబునఁ గృపుఁడు పుట్టె సూర్యునంశంబునఁ గర్ణుండు పుట్టె ద్వాపరాంశంబున శకుని పుట్టె నరిష్టాపుత్త్రుం డయినహంసుం డనుగంధర్వవిభుండు ధృతరాష్ట్రుం డయి పుట్టె మఱి యనువేల్పు గాంధారి యై

---

1 ఈ వచన మన్నివ్రాఁతప్రతులయందు పరస్పరవిరుద్ధము. సంస్కృతక్రమభిన్నము. 2 పోరఁ. 3 డగుశుక్రునంశం. 4 వినుతుం డగుద్రోణుఁ డఖిలవిద్యావిదుఁ. 5 యంశమునందుఁ. 6 తమతి యై. *ఇందును నామమాల భిన్నక్రమమై యున్నది.

పుట్టె మఱియు నయ్యిద్దఱకుం గలియంశంబున దుర్యోధనుండు పుట్టెఁ బౌల స్త్య భ్రాతృవర్గంబు దుశ్శాసనాదిదుర్యోధనానుజశతం బై పుట్టె హిరణ్యకశిపుండు శిశుపాలుం డై పుట్టె సంహ్లాదుండు శల్యుం డై పుట్టె ననుహ్లాదుండు ధృష్ట కేతుండై పుట్టె శిబి యనువాఁడు ద్రుమసేనుండై పుట్టె బాష్కళుండు భగ దత్తుం డై పుట్టె విప్రచిత్తి యనుదానవుండు జరాసంధుండై పుట్టె నయశ్శిరుం డును నశ్వశీర్షుండును నయశ్శంకుండును గగనమూర్ధుండును వేగవంతుండును ననువా రేవురుదానవులు గేకయరాజు లయి పుట్టిరి కేతుమంతుం డమితౌజుం డై పుట్టె స్వర్భానుం డుగ్రసేనుం డై పుట్టె జంభుండు విశోకుం డై పుట్టె నశ్వ పతి కృతవర్మయై పుట్టె వృషపర్వుండు దీర్ఘప్రజ్ఞుం డై పుట్టె నజరుండు నుల్లుం డై పుట్టె నశ్వగ్రీవుండు రోచమానుండై పుట్టె సూక్ష్ముండు బృహద్రథుం డై పుట్టెఁ దుహుండుఁ డనువాఁడు సేనాబిందుం డై పుట్టె నేకచక్రుండు ప్రతి వింధ్యుం డై పుట్టె విరూపాక్షుండు చిత్రవర్మ యై పుట్టె హరుండును నరిహారుఁ డును సుబాహు బాహ్లీకు లై పుట్టిరి చంద్రవక్త్రుండు ముంజకేశుం డై పుట్టె నికుంభుండు దేవాపి యై పుట్టె శరభుండు సోమదత్తుం డై పుట్టెఁ జంద్రుండు చంద్రవర్మ యై పుట్టె నక్రుండు బుషికుం డై పుట్టె మయూరుండు పశ్వుండై పుట్టె సుపర్ణుండు క్రోధకీర్తియై పుట్టె రాహువు క్రోధుం డై పుట్టెఁ జంద్ర హంత శునకుం డై పుట్టె నశ్వుఁ డనువాఁ డశోకుం డై పుట్టె భద్రహస్తుండు నందుండై పుట్టె దీర్ఘజిహ్వుండు గాశిరాజై పుట్టెఁ జంద్రవినాశనుండు జానకియై పుట్టె బలినుండు పౌండ్రమత్స్యుండై పుట్టె వృత్రుండు మణిమంతుం డై పుట్టెఁ గాలాపుత్త్రు లెనమండ్రు క్రమంబున జయత్సే నాపరాజిత నిషధాధిపతి శ్రేణిమ న్మహాజోఽభీరు సముద్రసేన బృహత్క్షులై పుట్టిరి క్రోధవశగణంబువలన మద్రక కర్ణ వేష్ట సిద్ధార్థ కీటక సువీర సుబాహు మహావీర బాహ్లీక క్రథ విచిత్ర సురథ శ్రీమన్నీల చీరవాసో భూమిపాల దంతవక్త్ర రుక్మి జనమేజ యాషాఢ వాయువేగ భూరితేజ ఏకలవ్య సుమిత్ర వాటధాన గోముఖ కారూషక క్షేమధూర్తి శ్రుతాయు రుద్వహ బృహత్సేన క్షేమాగ్రతీర్థ కుహర మతిమ దీశ్వరాదు లనేకులు పుట్టిరి కాలనేమి కంసుం డై పుట్టె స్త్రీపుంసరూపధరుం డైనగుహ్యకుండు శిఖండి యై పుట్టె మరుద్గణాంశంబునఁ బాండురాజు పుట్టె. 80

క. మరుతులయంశంబునఁ బు,ట్టిరి మువ్వురు వివిధరణపటిష్ఠబలులు సు
స్థిరయశులు ద్రుపద సాత్యకి, విరాటభూపతులు భువనవిశ్రుత[1]చరితుల్. 81

క. మాండవ్యుం డనుమునివరు, చండతరక్రోధజనితశాపంబున ధ
ర్మం డఖిలధర్మతత్త్వవి,దుం డై విదురుఁ డనఁ బేర్మితో నుదయించెన్. 82

1 శౌర్యుల్.

క. ప్రియ మొనరఁగ సిద్ధియు బు;ద్ధియు ననుదేవతలు వసుమతిని గుంతియు మా
ద్రియు నై పుట్టిరి పాండు, ప్రియపత్నులు నిఖిలజగదభీష్టచరిత్రల్. 83

సీ. యమునంశమునఁ బుట్టె నధిపతి ధర్మజుం డనిలాంశమునఁ బుట్టె ననిలజుండు
శక్రాంశమున ధనంజయుఁ డుదయించె నాశ్వినులయంశముల నూర్జితులు నకుల
సహదేవు లనవద్యచరితులు పుట్టిరి శ్రీమూర్తి యై యాజ్ఞసేని పుట్టె
నగ్నియంశమున జితారి ధృష్టద్యుమ్నుఁ డనఁ బుట్టె ద్రుపదరాజాన్వయమున
ఆ. ననఘు యిది సురాసురాంశావతారకీ,ర్తనము దీని వినినఁ దవిలి భక్తిఁ
జదివినను సమస్తజనులకు నఖిలదే,వాసురాదు లిత్తు రభిమతములు. 84

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె 85

సీ. అభ్యస్తవేద వేదాంగులు వి[1]ధిదత్తదక్షిణా[2]ప్రీణితధరణిదేవు
లనవరతాశ్వమేధావభృథస్నానపూతమూర్తులు కృతపుణ్య లహిత
వర్గజయుల్ ప్రాప్తవర్గచతుష్టయుల్ [3]సత్త్వాదిసద్గుణజన్మనిలయు
లాభరతాదిమహామహీపాలకు లిద్ధయశో[4]ర్థు లెందేనిఁ బుట్టి
ఆ. రట్టికారవాన్వయంబుఁ బొండవనృప, రత్నములకు వారిరాశి యైన
దాని వినఁగ వలతుఁ దద్దయుఁ బ్రీతితో, విప్రముఖ్య నాకు విస్తరింపు. 86

వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డి ట్లనియె. 87

కౌరవవంశవివరణము.

చ. నిరుపమధర్మమార్గపరినిష్ఠితు లై మహియెల్లఁ గాచుచుం
బరఁగినతొంటిపూరు కురుపాండుమహీశులపేర్మిఁజేసి భూ
భరవహనక్షమం బగుచుఁ బౌరవకౌరవపాండవాన్వయం
బురుగుణసంపదం బెరిఁగి యొప్పె సమస్తజగత్ప్రసిద్ధ మై. 88

వ. అది యె ట్లనినం దొల్లి దాక్షాయణి యైన యదితికిఁ గశ్యపునకుం బుట్టిన వివ
స్వంతునకు వైవస్వతుం డనుమనువును యముండును శనైశ్చరుండును యము
నయుఁ దపతియు ననం బుట్టి రందు వైవస్వతుం డనుమనువువలన బ్రహ్మ
క్షత్త్రియ వైశ్యశూద్రాదు లైనమానవులు పుట్టిరి మఱియు వానికి వేనప్రముఖు
లైనరాజు లేఁబండ్రు పుట్టి వంశకరులై తమలోన యుద్ధంబు సేసి చనిరి
మఱియు నమ్మనుపుత్త్రి యైన యిల యనుదానికి సోమపుత్త్రుం డైనబుధునకుఁ
బురూరవుఁడు పుట్టి చక్రవర్తి యై. 89

క. ఇమ్మహిఁ ద్రయోదశద్వీ,పమ్ములు [5]దనశౌర్యశక్తిఁ బాలించి మదాం
ధ్యమ్మున విప్రోత్తమవి,త్తమ్ములు దా నపహరించె ధనలోభమునన్. 90

క. విని దాని నుడుపఁగా బ్ర,హ్మానియుక్తుం డై సనత్కుమారుఁడు మహికిం
జనుదెంచె బ్రహ్మలోకం,బుననుండి యనేకదివ్యమునిసంఘముతోన్. 91

---

1 ధ్యుక్త. 2 తర్పిత. 3 సత్యా. 4 మూర్తు లెందుఁ. 5 దోశ్శౌర్య.

వ. పురూరవుండును రాజ్యగర్వంబున నమ్మునుల[1]కు దర్శనం బీ నొల్లక యపహసించిన నలిగి వారలు వాని నున్మత్తుంగా శపియించిన వాఁడు గంధర్వలోకంబున నూర్వశీసహితుండై యుండె నట్టిపురూరవునకు నూర్వశికి నాయువు ధీమంతుండు నమానసువు దృఢాయువు వనాయువు శతాయువు ననువారుగొడుకులు పుట్టి రం దాయువునకు స్వర్భానవి యనుదానికి నహుష వృద్ధశర్మ రజిగ యానేనసు లనంగా నేవురు పుట్టిరి వారియందు నహుషుండు రాజ్యాభిషిక్తుం డై. 92

మ. చతురంభోధిపరీతభూవలయముక్ సద్వీపసారణ్యస
క్షితిభృత్కం బగుదాని భూరిభుజశక్తింజేసి పాలించుచుం
గ్రతువుల్ నూ ఱొనరించి కీర్తి వెలయంగా దిక్కులక నిర్జితా
హితుఁ డై యానహుషుండు దాఁ బడసె దేవేంద్రత్వముం బేర్మితోన్. 93

వ. అట్టి నహుషునకుఁ [2]బ్రియంవద యనుదానికి యతి యయాతి సంయాత్యాయాత్యయతి ధ్రువు లనంగా నార్వురు పుట్టి రందు యయాతి రాజై యనేక యాగంబులు నేసి శుక్రపుత్రి యయినదేవయానియందు యదు తుర్వసులను నిద్దఱు గొడుకులం బడసె వృషపర్వపుత్రి యయినశర్మిష్ఠయందు ద్రుహ్యానుపూరు లనంగా మువ్వురుకొడుకులం బడసి రాజ్యంబుసేయుచు శుక్రశాపంబున జరాభారపీడితుం డై కొడుకుల నందఱం బిలిచి యి ట్లనియె. 94

సీ. విషయోపభోగాభిలషణ మింకను నాకు వదలక పెరుఁగుచున్నదియుఁ గాన
నందనులార మీయం దొక్కరుండు నా దగుజరాభారంబు దగిలి తాల్చి
తనజవ్వనంబు నా కొనరంగ నెవ్వఁ డీ నోపు నాతండ సద్వీపసకల
ధారుణీసామ్రాజ్యభారయోగ్యుం డగు ననియడిగిన నగ్రతనయుఁ డయిన
ఆ. యదువుఁ దొట్టిసుతులు ముదిమికి నోపక, తలలు వాంచి యున్న వెలయఁ దండ్రి
పనుపుఁజేసి ముదిమిగొని జవ్వనంబిచ్చెఁ, బూరుఁ డనుసుతుండు భూరియశుఁడు. 96

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె.

యయాతిమహారాజుచరిత్రము.

తే. వర్ణధర్మముల్ గాచుచు వసుధయెల్ల, ననఘచరితుఁ డై యేలినయయ్యయాతి
భూసురోత్తమ భార్గవపుత్రి యైన, దేవయానిని దా నెట్లు దేవిఁ జేసె. 97

తే. విపులతేజంబునను దపోవీర్యమునను, జగదనుగ్రహనిగ్రహశక్తియుక్తుఁ
డయినయట్టియయాతికి నలిగి యేమి, కారణంబున శాపంబు కావ్యుఁ డిచ్చె. 98

వ. మఱియు నస్మద్వంశకరుం డయినయయాతిచరితంబు విన వలతుం జెప్పు మని యడిగిన వానికి వైశంపాయనుం డి ట్లనియె. 99

---

1 కవసరం. 2 ప్రియవాస; ప్రియవాహి; ప్రియమానస.

క. మనుజాధిప వృషపర్వం, డనుదానవపతికి శుక్రుఁ డాచార్యం డై
యనిమిషవిరోధులకుఁ బ్రియ, మొనరించుచు వివిధవిధినయోపాయములన్. 100

క. దేవాసురరణమున గత,జీవితు లగునసురవరులఁ జెచ్చెర మృతసం
జీవని యనువిద్యఁ బున,ర్జీవులఁగాఁ బ్రతిదినంబుఁ జేయుచు నుండెన్. 101

వ. దాని నెఱింగి దేవతలెల్ల నతిభీతులై యసురుల నోర్వనోపక శుక్రువలన మృత
సంజీవని వడసి తే నోపునట్టిమహాసత్త్వం డెవ్వం డగునో యని విచారించి
బృహస్పతిపుత్త్రుం డయినకచునికడకుం జని యి ట్లనిరి. 102

క. పోరను మృతసంజీవని, కారణమున నిహతు లయ్యుఁ గా రసురవరుల్
వారల నోర్వఁగ మన కతి,భారము దుర్వారవీర్యబలయుతు లగుటన్. 103

క. మనపఱిఁబున వా ర,ద్దనుజులచే నిహతు లయ్యుఁ దగ మృతసంజీ
వని లేమిఁ జేసి యమసా,దనమున కరుగుదురు వీర్యదర్పితు లయ్యున్. 104

క. కావున మృతసంజీవనిఁ, దే వలయును శుక్రువలన ధృతిఁ బడసి తప
శ్శ్రీనిభవ దాని[1]బలమునఁ, గావంగా వలయు సురనికాయ[2]బలంబున్. 105

క. బాలుండవు [3]నియమవ్రత, శీలుండవు నిన్నుఁ బ్రీతిఁ జేకొని తద్వి
ద్యాలలనాదానముఁ గరు,ణాలయుఁ డై చేయు నమ్మహాముని నీకున్. 106

వ. దుహితృస్నేహంబునంజేసి యద్దేవయానిపలుకులు శుక్రుం డతిక్రమింపండు
గావున నీనేర్చువిధంబున దానిచిత్తంబు వడసి శుక్రు నారాధించిన నీ కిష్టసిద్ధి
యగు నని దేవతలు ప్రార్థించి పంచినం గచుండును దేవహితార్థంబు వృషపర్వ
పురంబునకుం జని యచ్చట వేదాధ్యయనశీలుం డయి సకలదైత్యదానవగణో
పాధ్యాయుం డయి యున్నశుక్రుం గని నమస్కరించి యి ట్లనియె. 107

క. వీను గచుం డనువాఁడ మ,హానియమసమన్వితుఁడ బృహస్పతిసుతుఁడఁ
మానుగ వచ్చితి నీకును, భానునిభా శిష్యవృత్తిఁ బని సేయంగన్. 108

వ. అనిన నమ్మునికుమారునిసుకుమారత్వంబును వినయప్రియవచనమృదుమధుర
త్వంబును ననవరతనియమవ్రతప్రకాశితప్రశాంతత్వంబునుం జూచి శుక్రుండతి
స్నేహంబున వీనిం బూజించిన బృహస్పతిం బూజించిన[4]యట్ల యని యభ్యాగత
పూజల వాని సంతుష్టుంగాఁ జేసి శిష్యుంగాఁ జేసికొని యున్నంత నక్కచుండు.

సీ. పని యేమి పంచినఁ బదపడి చేసెద ననక తఁ బంచినయాజ్ఞణంబ
చేయుచు నిజగురుచిత్తవృత్తికిఁ గడు ననుకూలుఁ డై వినయంబుతోడ
మనమునఁ జెయ్వులమాటల భక్తి నేకాకారుఁ డై మఱి యంతకంటె
దేవయానికి సువిధేయుఁడై ప్రియహితభాషణములఁ బుష్పఫలవిశేష

ఆ. దానములను సంతతప్రీతిఁ జేయుచు, నివ్వీధమునఁ బెక్కులేండ్లు నిష్ఠ
గురుని గురుతనూజఁ గొలిచి యయ్యరువుర, నెమ్మి వడసెఁ దనదు నేర్పు పేర్మి.

---

1 పెంపున. 2 ముసెల్లక. 3 గురుహితనయ. 4 సమానం బని.

వ. ఇట్లు గురుశుశ్రూషాకౌశలంబునఁ గచుండు శుక్రునకుం బ్రియశిష్యుం డై
యున్న నెఱింగి దానవులు సహింప నోపక బృహస్పతితోడియలుక నక్కచు
నొక్కనాఁడు హోమధేనువులంగాచుచు వనంబున నేకతంబ యున్న వాని వధి
యించి విశాలసాలస్కంధంబున బంధించి చని రంత నాదిత్యుం డస్తగిరిశిఖరగతుం
డగుడు [1]మగుడి హోమధేనువు లింటికి వచ్చిన వానితోడన కచుండు రాకున్న
దేవయాని దనమనంబున [2]మలమల మఱుంగుచుం బోయి తండ్రి కిట్లనియె.111

ఉ వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె ధేనువుల్
నేఁ డిట వచ్చె నేకతమ నిష్ఠమెయిన్ భవదగ్నిహోత్రముల్
పోఁడిగ వేల్వఁగాఁ బడియెఁ బ్రొద్దును బోయెఁ గచుండు నేనియున్
రాఁడు వనంబులోన మృగరాట్సపన్నగబాధ నొందెనో. 112

కచుండు దానవహతుం డై మృతసంజీవనిచే బ్రదుకుట.

వ అనిన విని శుక్రుండు దనదివ్యదృష్టి నసురవ్యాపాదితుం డైనకచుం గని వానిం
దోడ్కొని తేర మృతసంజీవనిం బంచిన నదియును బ్రసాదం బని యతిత్వరిత
గతిం జని విగతజీవుం డయినకచు నప్పుడ సంజీవితుం జేసి తోడ్కొనివచ్చినం
జూచి శుక్రుండును దేవయానియు [3]సంతసిల్లి యున్నంతఁ గొన్నిదినంబులకు
వెండియు నొక్కనాఁడు. 113

క. అడవికిఁ బువ్వులు దేరఁగ, వడి నరిగినకచునిఁ జంపి [4]వారక దనుజుల్
పొడవు సెడఁ గాల్చి సురతోఁ, దడయక యబ్బాది శుక్రుఁ ద్రావించి రొగిన్.
వ. శుక్రుండును సురాపానమోహితుం డయి యున్నఁ దొల్లింటియట్ల దేవయాని
గచుం గానక దుఃఖితయై నేఁడును గచుండు రాక మసలె నసురులచేత నిహతుం
డయ్యెం గావలయు నని శోకించిన దానిం జూచి శుక్రుం డిట్లనియె. 115

క. [5]వగవక సంజీవనిపెం, పగణిత గర్వమున నసురు లాకచుతోడం
బగఁ గొని చంపెద రాతఁడు, సుగతికిఁ జనుఁగాక యేల శోకింపంగన్. 116

వ. అనిన దేవయాని యిట్లనియె. 117

మ. మతిలోకోత్తరుఁ డైనయంగిరసుమన్మం డాశ్రితుం డాబృహ
స్పతికిం బుత్త్రుఁడు మీకు శిష్యుఁడు సురూపబ్రహ్మచర్యాశ్రమ
వ్రతసంపన్నుఁ డకారణంబ దనుజవ్యాపాదితుం డైన న
చ్యుతధర్మజ్ఞు మహాత్మ యక్కచున కే శోకింప కెట్లుండుదున్. 118

వ. వానిం జూచి కాని కుడువ నొల్లనని దేవయాని యేడ్చుచున్నఁ బెద్దయుం బ్రొద్దు
నకుఁ బ్రసన్నుండై శుక్రుండు దనయోగదృష్టిం జూచి లోకాలోకపర్యంతభువ

---

1 వ్రాఁతప్రతులలో 'మగుడి' యనియే యున్నది. 2 మలుమల. 3 సంతోసిల్లి; సంతో
సిల్లి-వ్రాఁతప్రతులయం దిట్లున్నది. 4 నానిని...పొడవడఁగఁ. 5 'వగువక' వ్రాఁతప్రతులయం
దిట్లున్నది. 6 ర్యాన్విత; ర్యశ్రుత.

నాంతరంబునఁ గచుం గానక సురాసమ్మిశ్రభస్మమయుం డై తనయుదరంబున
నున్న యక్కచుం గని సుర సేసినదోషంబును నసురులవలన నైనయపకారం
బును నెఱిఁగి. 119

ఆ. మొదలి పెక్కుజన్మములఁ బుణ్యకర్మముల్, పరఁగఁ బెక్కు సేసి పడయఁబడిన
యట్టియెఱుక జనుల కాక్షణమాత్రన, చెఱుచు మద్యసేవ సేయ నగునె. 120

క. భూసురు లాదిగఁ గలజను, లీసుర సేవించి రేని యిది మొదలుగఁ బా
పాస్తిఁ బతితు లగుదురు, చేసితి మర్యాద దీనిఁ జేకొనుఁడు జనుల్. 121

వ అని శుక్రుండు సురాపానంబు మహాపాతకంబుగా శపియించి తనయుదరంబున
నున్నకచు నప్పుడ సంజీవితుం జేసిన నంద యుండి కచుండు శుక్రున కిట్లనియె.

క. తనువును [1]జీవము సత్త్వం,బును బడసితి నీప్రసాదమున నీయుదరం
బనఘా వెలువడుమార్గం, బొనరింపుము నాకు భూసురోత్తమ దయతోన్. 123

వ. అనిన నాయుదరంబు భేదిల్లినంగాని యిమ్మునికుమారుండు వెలువడనేరం డుదర
భేదనంబున మూర్ఛితుండ నయిననన్ను సంజీవితుం జేయవలయు నని శుక్రుండు
కచునకు సంజీవని నుపదేశించిన. 124

క. ఉదరభిదాముఖమున న,భ్యుదితుం డై నిర్గమించె బుధనుతుఁడు కచుం
డుదయాద్రిదరీముఖమున, నుదితుం డగుపూర్ణహిమమయూఖుఁడపోలెన్. 125

వ. అంత. 126

తే. విగతజీవుఁ డై పడియున్న వేదమూర్తి, యతనిచేత సంజీవితుఁ డై వెలింగె
దనుజమంత్రి యుచ్చారణ దక్షుచేత, నభిహితం బగుశబ్దంబు నట్లుసోలె. 127

వ. ఇట్లతిప్రయత్నంబున గచుండు శుక్రువలన సంజీవని వడసి పెద్దకాలం బుండి
యొక్కనాఁడు శుక్రుచేత ననుజ్ఞాతుం డయి దేవలోకంబునకుం బోవుచుండి
దేవయాన కతిప్రియపూర్వకంబునం జెప్పిన నదియును దద్వియోగదుఃఖిత యై
కచున కిట్లనియె. 128

ఉ. నీవును బ్రహ్మచారివి వినీతుఁడ వేనును గన్యకఁ మహీ
దేవకులావతంస రవితేజ వివాహము నీకు నాకు ముఁ
భావజ[2]శక్తి నైనయది పన్నుగ నన్నుఁ బరిగ్రహింపు సం
జీవనితోడ శుక్రుదయఁ జేయుము నాకుఁ [3]బ్రియంబు నావుడున్. 129

క. ఆకచుఁ డత్యంతవిషా,కాకులుఁ డై లోకనింద్య మగునర్థము నీ
వాకునకుఁ దెచ్చు టుచితమె, నాకు సహోదరివి నీవు నాచిత్తమునన్. 130

క. గురులకు శిష్యులు పుత్త్రులు, పరమార్థమ లోకధర్మపథ మది దీనిం
బరికింప[4]క యీపలుకులు, తరుణీ గురుపుత్త్రి నీకుఁ దగునే [5]పలుకన్. 131

---

1 జవమును; 'జవసత్త్వము' లని జనశ్రుతి. 2 యుక్తి. 3 బ్రియంబు నావుడున్. వ. అప్పుడు; మనఃప్రియం (బగున్) బుగాన్. వ. నావుడు. 4 ఁగ; ని. 5 చెపుమా.

వ. అనిన నాకచునకు దేవయాని కరం బలిగి నీవు నామనోరథంబు విఫలంబుగాఁ జేసినవాఁడవు నీకు సంజీవని పనిసేయ కుండెడుమని శాపం బిచ్చినఁ గచుం డేను ధర్మపథంబు దప్పనివాఁడను నీవచనంబున నాకు సంజీవని పనిసేయ దయ్యెనేని నాచేత నుపదేశంబు గొన్న వారికిఁ బని సేయుంగాక మఱి నీవు ధర్మవిరోధంబు దలంచితివి కావున నిన్ను బ్రాహ్మణుండు వివాహంబు గా కుండెడు మని దేవ యానికిఁ బ్రతిశాపం బిచ్చి తత్క్షణంబ. 132

క. దేవగురునందనుం డమ,రావాసంబునకు నరిగి యమరులకును సం
జీవని యుపదేశించి సు,ధీవిభుఁ డొనరించు చుండె దేవహితంబుల్. 133

వ. ఇట వృషపర్వకూఁతురు శర్మిష్ఠ యనుకన్యక యొక్కనాఁడు కన్యకాసహస్రపరి వృత యయి దేవయానీసహితంబు వనంబునకుం జని యొక్కసరోవరతీరంబునఁ దమతమపరిధానంబులు పెట్టి జలక్రీడ లాడుచున్న నవి సురగరువలిచేతం బ్రేరి తంబు లయి కలసిన నొండొరులం గడవఁ గొలను వెలువడుసంభ్రమంబున నక్కన్యక లన్యోన్యపరిధానంబులు వీడ్వడం గొని కట్టునెడ దేవయానిపుట్టంబు శర్మిష్ఠ గట్టికొనిన మఱి దానిపరిధానంబు దేవయాని పుచ్చుకొనక రోసి శర్మిష్ఠం జూచి యి ట్లనియె. 134

క. లోకోత్తరచరితుం డగు, నాకావ్యతనూజ నీకు నారాధను నేఁ
బ్రాకటభూసురకన్యక, నీకట్టినమైల గట్ట నేర్తునె చెపుమా. 135

వ. అనిన శర్మిష్ఠ యి ట్లనియె. 136

క. మాయయ్యకుఁ బాయక పని, సేయుచు దీవించి ప్రియము[1]సేయుచు నుండున్
మాయయ్య[2]వెండి మహిమలు, నాయొద్దన పలుక నీకు[3]నానయు లేదే. 137

వ. నాకట్టినపుట్టంబు నీకుం గట్టం గాదు గాకేమి యని గర్వంబున నెగ్గు లాడి దేవయాని నొక్కనూతం [4]ద్రోచి శర్మిష్ఠ కన్యకాసహస్రపరివృత యయి క్రమ్మఱి వచ్చి నిజనివాసంబున నుండె నంత. 138

యయాతి నూతం బడినదేవయాని నుద్ధరించుట.

ఉ. ఆనహుషాత్మజుం డగుయయాతి యధిజ్యధనుస్సహాయుఁ డై
యానతశాత్రవుండు మృగయా [5]లసలోలనిబద్ధబుద్ధిఁ ద
త్కాననమెల్లఁ గ్రుమ్మరి నికామ[6]పథిశ్రమఁ డేగుదెంచె నం
దానలినాక్షి యున్న విపినాంతరకూప[7]తటంబునొద్దకున్. 139

సీ. చనుదెంచి యమ్మహాజనపతి జల మపేక్షించి యచ్చో విశ్రమించి చూచి
తత్కూపమున విలసత్కాలఘనవల్లి యన్నిష్టసఖి నూఁచి యున్న దాని

---

1 సెప్పుచు. 2 పహిమ వెండియు. 3 నానతి (నాయము) గలదే. 4 ద్రోపించి. 5 రస. 6 భృత. 7 వనంబు.

గురుకుచయుగముపైఁ బరువడిఁ దొరఁగెడు కన్నీరు పూరించుచున్నదానిఁ
దనసమీపమునకు జనులయాగమనంబు పన్నుగాఁ గోరుచు నున్నదాని
ఆ. వరుణదేవుతోడఁ గర మల్లి జలనివా,సంబు విడిచి భూస్థలంబువలని
కరుగుదేర నున్న వరుణేంద్రుదేవియ, పోనిదాని దేవయాని గనియె. 140

వ. కని నీ వెవ్వారిదాన వి ట్లేల యేకతంబ యివ్విపినాంతరకూపంబున నున్నదాన
వనిన విని దేవయాని యెప్పుడుం దమవిహారించుచున్న యవ్వనంబునకు మృగ
యావినోదార్థంబు యయాతి వచ్చుటం జేసి తొల్లియుఁ జూచినది గావున నాతని
నెఱిఁగి యి ట్లనియె. 141

తరలము. అమరసన్నిభ యేను ఘోరసురాసురాహవభూమి న
య్యమరవీరులచేత మర్దితు లైనదానవులక్ గత
[1]భ్రములఁగాఁ దనవిద్య పెంపునఁ బ్రాహ్మజీవులఁ జేసి య
త్యమితశక్తిమెయిక్ వెలింగినయట్టిభార్గవుకూఁతురన్. 142

వ. దేవయాని యనుదానఁ బ్రమాదవశంబున నిన్నూతం బడి వెలువడ నేర కున్న
దానను నన్నుద్ధరించి రక్షింపు మనిన నవ్విప్రకన్యకయందుఁ దద్దయు
దయాళుం డై. 143

చ. జలధివిలోలవీచివిలసత్కలకాంచిసమంచితావనీ
తలవహనక్షమం బయిన దక్షిణహస్తమునం దదున్నమ
ద్గళదురుఘుర్మవారికణక్రమకరాబ్జము వట్టి నూతిలో
వెలువడఁ గోమలిం దిగిచె విశ్రుతకీర్తి యయాతి ప్రీతితోన్. 144

వ. ఇట్లు దేవయాని నుద్ధరించి యయాతి నిజపురంబున కరిగె నిట దేవయానియు
శర్మిష్ఠ నేసినయెగ్గువలన విముక్తయయి తన్ను రోయుచు వచ్చుదాని ఘూర్ణిక
యనుపరిచారికం గని యేను వృషపర్వపురంబు సొర నొల్ల శర్మిష్ఠచేత నాపడిన
యవమానంబు మదీయజనకున కెఱిఁగింపు మని పంచిన నదియును నతిత్వరిత
గతిం జని తద్వృత్తాంతం బంతయు శుక్రునకుం జెప్పిన శుక్రుండును నాక్షణంబ
కోపఘూర్ణితబాష్పపూరితనయనయై యున్న దేవయానిం గని యి ట్లనియె. 145

క. అనుపమనియమాన్వితు లై, యనూనదక్షిణలఁ గ్రతుసహస్రంబులు సే
సినవారికంటె నక్రో,ధనుఁడ గరం బధికుఁ డండ్రు తత్త్వ[2]విధిజ్ఞుల్. 146

క. అలిగిన నలుగక యెగ్గులు, పలికిన మఱి విననియట్ల ప్రతివచనంబుల్
వలుకక బన్నమువడి [3]యెడఁ, దలఁపక యున్నతఁడ చూవె [4]ధర్మజ్ఞుఁ డిలన్. 147

వ. కావున బుద్ధి గలవారికిఁ గ్రోధంబు గొనియాడం దగదు శర్మిష్ఠ రాచకూఁతురు
[5]గొండుకయది దానితోడి దేమి రమ్మనిన దేవయాని యి ట్లనియె. 148

---

1 భ్రమ. 2 జ్ఞ లిలన్. 3 యున్, ఎదఁ. 4 తత్త్వ. 5 కొండికి; కొండొక.

క. కడుననురక్తియు నేర్పును, గడఁకయుఁ గలవారి నుఱక కడవఁగ నెగ్గుల్
నొడివెడువివేకశూన్యుల, కడ నుండెడునంతకంటెఁ గష్టము గీలడే. 149

వ. ఈవృషపర్వపురం బేను జొర నొల్ల నెటయేనియుం బోదు ననిన శుక్రుండు నాకు నీవ గతివి నీతోడ నేనును వత్తు ననుచుఁ గూతుం[1]బట్టువఱుచుచున్న యంత నంతయుఁ జారులవలన నెఱింగి వృషపర్వుండు శుక్రునొద్దకు వచ్చి నమస్కరించి యిట్లనియె. 150

ఉ. దేవతలక్ జయించుచు నతిస్థిరసంప[2]దలం ద్వదీయవి
ద్యావిభవంబు పెంపునన దానవు లుద్ధతు లైరి కానినాఁ
డీవనరాశిలోఁ జొరరె యింతకు నంతకకోపు లైనయ
ద్దేవపతాకినీపతులదివ్యనిశాతమహాయుధాహతిన్. 151

క. వారణఘోటకభాండా, గారంబులు మొదలు గాఁగ గలధనములతో
సూరినుత [3]యిందఱము నీ, వారకములు గాఁగ మమ్ము వగవుము బుద్ధిన్. 152

శర్మిష్ఠ దాసి యై దేవయానిం గొలుచుట.

వ. ఈదేవయాని కెద్ది యిష్టంబు దానిన యిత్తు నడుగు మనిన దేవయాని సంతసిల్లి యట్లని శర్మిష్ఠఁ గన్యకాసహస్రంబుతో నాకు దాసిగా నీవలయు నిడియ నా కిష్టంబు దీనిన యిచ్చునది యనిన వృషపర్వుం డప్పు డక్కూఁతు రావించి కన్యకాసహస్రంబుతో దేవయానికి దాసిగా నిచ్చి శుక్రునకు మనఃప్రియంబు సేసిన శర్మిష్ఠయు నగ్గురువచనంబునఁ గన్యకాసహస్రంబుతో నిత్యంబును దేవయానిం గొలుచుచుండె నంత నొక్కనాఁడు. 153

క. వనకేళీకౌతుకమునఁ, జనియెను శర్మిష్ఠఁ దొట్టిసఖు లెల్ల ముదం
బునఁ గొలిచి రాఁగ విభవము, దన కమరఁగ దేవయాని తద్వనమునకున్. 154

వ. ఇట్లరిగి దేవయాని యవ్వనంబునఁ గన్యకలుం దానును బుష్పాపచయంబు సేయుచు విమల[4]జలప్రవాహావిలసితం బైనయొక్కసెలయేటికెలన నవవికచకుసుమసుకుమారకోరకనికరభరితసహకార కురవక వకుళాశోక తమాల[5]సాలచ్ఛాయాశీతల [6]సికతాతలంబున నిష్టవినోదంబుల నున్న యవసరంబున. 155

సీ అంగనాజనులయుత్తుంగసంగతకుచకుంకుమచందనపంకములయు
వారివ ధమ్మిల్లభారావకలితదివ్యామోదనవపుష్పదామములయు
వారివ ముఖసకర్పూరతాంబూలాదివాసనాసురభినిశ్వాసములయు
వారివ పరిధానచారుధూపములయు విలసితసౌరభావలులు దాల్చి

---

1 కొడంబఱిచు. 2 దులై. 3 యిన్నియును నీ, వారకములు గాఁగ; యిందఱము నీ, వారమకా మమ్ము నెపుడు. 4 జలనిర్ఝర; నిర్ఝరప్రవాహావిలసితం...యొక్కయేటికెలన. 5 తరు. 6 శిలాతలప్రదేశంబున; రమ్యప్రదేశంబున,

NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D. P. R. I.
Acc. No.

తే. యనిలుఁ డనుదూత వోయి తోడ్కొ[1]నియుఁ దెడ్డ
దేవయానిపాలికి మృగతృష్ణఁ జేసి
కాననంబునఁ గ్రుమ్మరువాని వీరు
నతి[2]పరిశ్రాంతుఁ డైనయయాతి నంత. 156

క. తరళనయనాబ్జదళములు, నెరయఁగఁ బై మున్న చక్షి నవపుత్తు బూజా
చిరి నవకుసుమమయాలం,కరణవిశేషముల నచటికాంతలు వీరిన్. 157

యయాతిమహారాజు దేవయానిని వివాహం బగుట.

వ. అయ్యయాతియుఁ దత్ప్రదేశంబున సుఖోపవిష్టుండై దేవయానిఁ దొల్లి యెఱిం
గినవాఁడై యతిశయరూపలావణ్యగుణసుందరి యయినశర్మిష్ఠ నెఱుంగ వేఁడి
మీ రెవ్వరివారలు మీకులగోత్రనామంబు లెఱుంగ వలతుం జెప్పుం డనిన
రాజునకు దేవయాని యి ట్లనియె. 158

తే. నన్ను మున్న యెఱుంగు దిన్నాతి నాకు, దాసి వృషపర్వుఁ డనుమహాదానవేంద్రు
కన్య నాయెద్ద నెప్పుడుఁ గదలకుండు, ననఘు మఱి దీని శర్మిష్ఠ యంద్రు జనులు.

ఉ. నిగ్రహ మేది నన్ను [4]ధరణిప్రభ కూపము వెల్వరించునాఁ
డుగ్రమయూఖసాఖ్యముగ నున్నతదక్షిణపాణిఁ జేసి భూ
పాగ్రణి నాదుదక్షిణకరాబ్జము వట్టితి కాన మున్ను పా
ణిగ్రహణంబు నేసి తది నీయెడ విస్మృతిఁ బొందఁ బాడియే. 160

ఉ. నన్ను వివాహమై నహుషనందన యీలలితాంగిఁ దొట్టి యీ
కన్నియ లందఱున్ దివిజకన్యలతో నెన యైనవారు నీ
కున్నతిఁ బ్రీతి సేయఁగ నృపోత్తమ వాసవుఁ బోలి లీలతో
నిన్నరలోకభోగము లనేకము లందుము నీవు నావుడున్. 161

వ. క్షత్త్రియకన్యకల బ్రాహ్మణులు వివాహం బగుదురు గాక యధర్మోత్తరంబుగా
క్షత్త్రియులు బ్రాహ్మణకన్యకల వివాహం బగుదురే నీపలుకులు ధర్మవిరుద్ధం
బులు మఱియు సర్వవర్ణాశ్రమధర్మంబులు సంకరంబులు గా కుండ రక్షించు
చున్న యేన [6]యిట్టియధర్మంబున కొడంబడితినేని జగత్ప్రవృత్తి విపరీతం బగు
ననిన నయ్యయాతికి దేవయాని యి ట్లనియె. 162

క. వెలయఁగ ధర్మాధర్మం,బులు [7]నడపుచు నిఖిలలోకపూజ్యం బై ని
ర్మలుఁ డగుశుక్రుఁడు పంచిన, నలఘుభుజా నను వివాహ మగుదే యనినన్.

వ. అమ్మహామునివచ్చి యిది ధర్మవిరుద్ధంబు గా దని చెప్పెనేని నిన్ను వివాహం
బగుదు నని యయాతి యొడంబడిన దేవయాని యప్పుడు శుక్రుఁ రావించిన. 164

క. తనదివ్యతేజమున న,వ్వస మెల్ల వెలుంగుచుండ వచ్చెను భృగునం

---

1 నుచు వచ్చె. 2 పథి. 3 వాఁడయ్యె నెఱుంగనివాఁడ పోలె నతిశయ. 4 ధరణీ
వర. 5 ఎద. 6 నీయం దధర్మంబు జేసిన జగ. 7 చెప్పుచు; సలుపుచు. 8 మతీ; గుణా.

దనుఁడు నిజనందనకుఁ బ్రియ, మొనరింపఁగ[1]ఁ దలఁచి దానియొద్దకుఁ బ్రీతిన్.165

క. అతిసంభ్రమమున నవనీ,పతి విహితోత్థానుఁ డై తపశ్శక్తిఁ బ్రజా
పతినిభుఁ డగుభార్గవునకు, నతిభక్తిం బ్రణమితోత్తమాంగుం డయ్యెన్. 166

వ. మఱియు దేవయానియు శర్మిష్ఠయుం గన్యకాసహస్రంబును నత్యంతభక్తితోఁ
గ్రమంబున వమస్కరించి రంత దేవయాని శుక్రున కిట్లనియె. 167

ఆ. ఇన్న రేంద్రుచేత మున్న గృహీతమై, యున్న నాకరంబు గ్రన్న నింక
నొరున కర్హ మగునె పరిణయవిషయమై, ధరఁ బరిగ్రహింపఁ బరమమూర్తి. 168

వ. కావున నాకు నీజన్మంబునఁ బతి యయాతియ యిఁకండు భవదర్చనంబున
నన్ను వివాహం బగుదు ననియె నిందు ధర్మవిరోధంబు లేకుండునట్లుగాఁ బ్రసా
దింపవలయు ననిన శుక్రుండు గరుణించి యయాతికి నీకును నయినయీవివా
హంబునం దపక్రమదోషంబు లేకుండెడు మని వరం బిచ్చి యయ్యిరువురకుం
బరమోత్సవంబున వివాహంబు నేసి శర్మిష్ఠం జూపి యిది వృషపర్వనికూఁతురు
దీనికిం బ్రియంబున నన్నపానభూషణాచ్ఛాదనమాల్యానులేపనాదుల సంతో
షంబు నేయునది శయనవిషయంబునఁ బరిహరించునది యని పంచి కూఁతు నల్లు
నింబూజించిన నయ్యయాతియు శుక్రునివీడ్కొని దేవయానిని శర్మిష్ఠను గన్యకా
సహస్రంబును దోడ్కొని నిజపురంబునకుం జని యంతఃపురరమ్యహర్మ్యతలం
బున దేవయాని నునిచి తదనుమతంబున నశోక[2]వనికాసమీపంబున నొక్క
గృహంబునందుఁ గన్యకాసహస్రంబుతో శర్మిష్ఠ నునిచి దేవయానియందు
సుఖోపభోగపరుం డై యున్నఁ [3]గొండొకకాలంబునకు దేవయానికి యదు
తుర్వసు లనుకొడుకులు పుట్టి రంత శర్మిష్ఠ సంప్రాప్తయౌవనయు ఋతుమతియు
నై యాత్మగతంబున. 169

చ. అసదృశయౌవనం బిది యనన్యధనం బగునొక్కొ నాకు ని
క్కుసుమసముద్గమంబును నగోచరధుర్గమదుర్గవల్లరీ
కుసుమసముద్గమం బగునొకో పతిలాభము లేమిఁ జేసి యొ
ప్పెసఁ[4]గఁగ దేవయాని పతి నేమితపం బొనరించి కాంచెనో. 170

క. పతిఁ బడసి సుతులఁ బడయఁగ, నతివలు గోరుదురు గోరినట్టుల [5]తనకుం
బతిఁ బడసి సుతులఁ బడసెను, సతు లీభార్గవికి భాగ్యసంపద నెనయే. 171

తరువోజ. ఈరాజునంద నాహృదయంబు దవిలి యెప్పుడు నుండు నన్నీతఁడు గరము
కారుణ్యమునఁ బ్రీతి గలయట్లు సూచుఁ గమలాక్షి భార్గవకన్య దా నెట్లు
గోరి యీతనిఁ దనకును బతిఁ జేసికొనియె నటుల యేను గోరి లోకైక
భారధురంధరుఁ బరహితధర్మపరు నహుషాత్మజుఁ బతిఁ జేసికొందు. 172

---

1 వలసి...నంతక. 2 వనికాసమీపగృహంబున ; వనంబునం దాసన్నగృహంబున. 3 బెద్ద.
4 గెడు. 5 తాను.

యయాతి శర్మిష్ఠకుఁ బుత్రదానంబు సేయుట.

వ. అని విచారించుచున్న యవసరంబున దానిపుణ్యస్వరూపంబు సన్నిహితం బైన య ట్లొక్కనాఁడు యయాతి యశోకవనికాలోకనతత్పరుం డై వచ్చువాఁ డేక తంబ యున్న శర్మిష్ఠం గనిన నదియును సంభ్రమవినయావనత యై తనవలన నమ్మహీపతి ప్రసన్నచిత్తుం డగుట యెఱింగి కరకమలంబులు మొగిచి యిట్లనియె.

ఉ. నీలగళోపమాన కమనీయగుణోన్నతిఁ జెప్పఁ జాలు న
న్నేలినదేవయానికి నరేశ్వర భర్తవు గాన నాకునుం
బోలఁగ భర్త వీవ యిది భూనుత ధర్మపథంబు నిక్కువం
బౌలును దాసియుఁ సుతుఁడు నన్నవి వాయని[1]ధర్మముల్ మహిన్. 174

వ. అద్దేవయానిం బరిగ్రహించినప్పుడ తద్ధనం బగుట నేనును భవత్పరిగ్రహంబ కావున నన్నుం గరుణించి నాకు ఋతుకాలోచితంబుఁ బ్రసాదింపవలయు ననిన నయ్యయాతి యి ట్లనియె. 175

క. లలితాంగి శయన మొక్కఁడు, వెలిగా రుచిరాన్నపానవివిధాభరణా
దుల శర్మిష్ఠకు నిష్టము, సొలయక చేయు మని నన్ను శుక్రుఁడు పంచెన్. 176

వ. ఏ నమ్మహాముని వచనంబున కప్పు డొడంబడితి నెట్లు బొంక నేర్తు ననిన శర్మిష్ఠ యి ట్లనియె. 177

క. చను బొంకఁగఁ బ్రాణాత్యయ,మున సర్వధనాపహరణమున వధగా వ
చ్చినవి ప్రార్థమున [2]వధూ, జనసంగమమున వివాహసమయములందున్. 178

వ. ఈయేనింటియందు నసత్యదోషంబు లే దని మునివచనప్రమాణంబు గలదు నీవు వివాహసమయంబున నొడంబడితివి కావున నసత్యదోషంబు నిన్నుఁ బొంద దనిన నయ్యయాతి యొడంబడి శర్మిష్ఠకు నభిమతం బొనరించె నదియుఁ దత్సమా గమంబున గర్భిణి యై కొడుకుం గనిన విస్మయం బంది దేవయాని దానికడకు వచ్చి యి ట్లనియె. 179

తే. బాల వయ్యు నత్యుత్తమశీలవినయ, గౌరవాన్విత వై నిర్వికారవృత్తి
నున్న నీకున్న యునికిన సన్నుతాంగి,సుతుఁడుపుట్టుట యిది గడుఁజోద్యమయ్యె.

వ. అది యె ట్లని యడిగిన శర్మిష్ఠ లజ్జావనతవదన యయి యి ట్లను నెందేనినుండి యొక్కమహాముని నిఖిలవేదవేదాంగపారగుండు వచ్చి ఋతుమతి నై యున్న నన్నుం జూచి నాకుఁ బుత్రోత్పత్తిఁ బ్రసాదించె ననిన విని దేవయాని నిజ నివాసంబునకుం జనియె శర్మిష్ఠయు నయ్యయాతివలనం గ్రమంబున ద్రుహ్యాను పూరు లనంగా మువ్వురు గొడుకులం బడసి యున్నంత నొక్కనాఁడు.

సీ. కరువలిచేఁ దూలుకపిలజటాలియ కర మొప్పుశిఖలుగాఁ గనకరత్న
మయజాలభూషణామలదేహదీప్తుల తేజంబుగాఁ బ్రవిదీప్యమాన

---

1 యర్థ. 2 గవా, శనయానంబుల.

యాగశతంబుల నర్చితం బైనమూఁ డగ్నులు ప్రత్యక్షు మైనయట్లు
దనమ్రోల శర్మిష్ఠతనయులు గ్రీడించుచుండంగ నున్నయయ్యుర్వి జేని
ఆ. కడకు నేగుదెంచెఁ గన్యలు దనుజాధి, రాజసుతయుఁ దోడ రాఁగ నొప్పి
దేవి దేవయాని దేవేంద్రు దేవియ, పోలె నెంతయును విభూతి మెఱసి. 182
వ. ఇ ట్లరుగుదెంచి యధికతేజస్వ లయి యయాతిప్రతిరూపంబులుబోని యబ్బాల
కులం జూచి యక్కుమారు లెక్కడివా రెవ్వరికొడుకు లని యయాతి నడిగి
యలబ్ధప్రతివచన యై మితల్లిదండ్రు లెవ్వ రని యక్కుమారుల నడిగిన. 183
క. తరుణప్రదేశినుల మా,సరముగ వారలు యయాతిశర్మిష్ఠలఁ జూ
పిరి తండ్రియుఁ దల్లియు నని, కర మనురాగిల్లెఁ గన్యకానివహంబున్. 184
వ. ఇట్లు దన్నెఱుంగకుండ నయ్యయాతి శర్మిష్ఠవలన లబ్ధసంతానుం డగుట యప్పు
డెఱింగి. 185
చ. [1]పతివిహితానురాగమున భార్గవపుత్రి యయాతిచేత వం
చిత యయి వాఁడు దానవికిఁ జేసిననెయ్య మెఱింగి కోపదుర్గ
ఖిత యయి తండ్రిపాలి కతిఖేదమునం జని దీర్ఘనేత్రని
ర్గతజలధారలం [2]గడిగెఁ గాంత తదీయపదాబ్జయుగ్మమున్. 186

శుక్రుఁడు యయాతికి శాపం బిచ్చుట.

వ. అయ్యయాతియు దానిం బట్టువఱచుచుఁ దోడన చని శుక్రుం గని నమస్క
రించి యున్న నద్దేవయాని గద్గదవచన యై యధర్మంబున ధర్మంబు గీడ్వఱిచి
యిమ్మహీశుం డాసురంబున నాసురియం దనురక్తుం డై పుత్త్రత్రయంబు వడసి
నా కవమానంబు సేసె ననిన విని శుక్రుండు యయాతి కలిగి నీవు యౌవన
గర్వంబున [3]రాగాంధుండ వై నాకూఁతున కప్రియంబు సేసితివి కావున జరా
భారపీడితుండవు గమ్మని శాపం బిచ్చిన నయ్యయాతి శుక్రున కిట్లనియె. 187
క. ఋతుమతి యై పుత్రార్థము, పతిఁ గోరినభార్యయందుఁ బ్రతికూలుం డై
ఋతువిఫలత్వము సేసిన, నతనికి మఱి భ్రూణహత్య యగు నండ్రు బుధుల్.
క. దానికి భీతుఁడ నై య,[4]మ్మానవతీప్రార్థనం గ్రమం బొనరఁగ సం
తానము వడసితి నెదలో, దీనికి [5]నలుగంగఁ దగునె దివ్యమునీంద్రా. 189
వ. ఏ నిద్దేవయాని యందు విషయోపభోగతృప్తుండఁ గాను జరాభారంబుఁ దాల్ప
నోప ననిప్రార్థించిన విని వానికి శుక్రుండు గరుణించి యట్లైని నీముదిమి నీకొడు
కులయం దొక్కనిపయింబెట్టి వానిజవ్వనంబు నీవు గొని రాజ్యసుఖంబు లను
భవింపుము నీవు విషయోపభోగతృప్తుండ వైన మఱి నీముదిమి నీవ తాల్చి వాని
జవ్వనంబు వానికి నిచ్చునది నీముదిమిఁ దాల్చినపుత్త్రుండ రాజ్యంబున కర్హుండును

---

1 ప్రతి. 2 దడిపె. 3 మదాంధుండ. 4 మ్మానిని ప్రార్థించినం. 5 కోపింప (నగునె; జనునె) నేల.

వంశకర్తయు నగు ననిన నయ్యయాతి శుక్రు వీడ్కొని దేవయానీసహితుండై
తనపురంబునకు వచ్చి శుక్రు శాపంబున జరాభారంబుఁ దాల్చిన వానికి. 190

క. తల వడఁకఁ దొడఁగె నింద్రియ,ములగర్వ మడంగె నంగములు వదలె వలీ
పలితంబు లయ్యె వగరును, దలయేరును నుక్కిసయును [1]దలకొనుదెంచెన్. 191

యయాతి యదుప్రముఖులకు శాపం బిచ్చుట.

వ. ఇట్లు జరాక్రాంతుం డైనయయాతి గొడుకుల నెల్ల రావించి నాకు విషయసుఖ
తృప్తిలే కున్నయది గావున మీయం దొక్కరుండు నాముదిమి గొని తనజవ్వ
నంబు నా కిచ్చునది యనిన విని యదుతుర్వసుద్రుహ్యానులు దండ్రి కి ట్లనిరి.

ఆ. తగిలి జరయు రుజయు దైవవశంబున, నయ్యనేని [2]వాని ననుభవింత్రు
గాక యెఱఁగి యెఱఁగి కడఁగి యూరెంటిఁ జే,కొందురయ్య యెట్టికుమతులైన. 193

క. నరలు గల[3]కాము నైనను, దరుణులు రోయుదురు [4]డాయ ధనపతి యయ్యుం
బురుషుఁడు దుర్వారజరా, పరిభూతి నభీష్టభోగబాహ్యుఁడ కాఁడే. 194

వ. అని యెఱిఁగింపఁబడ కున్న నలిగి యయాతి యదువంశంబునవారు రాజ్యంబున
[5]కయోగ్యులుగాఁ దుర్వసువంశంబునవారు ధర్మాధర్మవివేకశూన్యులై సంకీర్ణవర్ణ
కిరాతులకు రాజులుగా ద్రుహ్యవంశంబునవారు పుడుపప్లవసంతార్యంబైనదేశంబు
నకు రాజులుగా జరాదూషకుం డగుట ననువంశంబునవారు ముదియు నంతకు
నుండక జవ్వనంబునన పంచత్వంబున కరుగువారునుంగా శాపం బిచ్చి యానలు
పురకుం[6]గొండుకవాని శర్మిష్ఠాపుత్రుఁ బూరుం బిలిచి యడిగిన వాఁడు దండ్రి
కోరినయట్ల చేసిన నవయౌవనుం డై యయాతి యభిమతసుఖంబులు సహస్ర
వర్షంబు లనుభవించి తృప్తుం డై పూరుజవ్వనంబు వానిక యిచ్చి తన జరా
భారంబుఁ దాన తాల్చి నిజాజ్ఞావిధేయచతురంతమహీతలబ్రహ్మక్షత్రాది వర్ణ
ముఖ్యుల నెల్ల రావించి మంత్రిపురోహితసామంతానంతపౌరజనసమక్షంబున
సకలక్షోణీచక్రసామ్రాజ్యంబునకుఁ బూరు నభిషిక్తుం జేసిన సర్వప్రకృతి జనంబు
లారాజున కి ట్లనిరి. 195

మ. అవిచారం బని పల్క నోడెదము ధర్మాభిజ్ఞ నీయగ్రసం
భవుఁ డత్యున్నతశక్తియుక్తుఁడు మహీభారప్రగల్భుండు భా
ర్గవదౌహిత్రుఁడు పాత్రుఁ డీయదుఁడు లోకఖ్యాతుఁ డుండంగ నీ
భువనేశత్వభరంబుఁ బూన్పుఁ దగునే పూరుక జఘున్యాత్మజున్. 196

వ. అనిన వారల కయ్యయాతి యి ట్లనియె. 197

క. యదుఁ డగ్రతనూజుఁడు నా, హృదయసముద్భవుఁడు వాఁడయిన మద్వచనం
బిది యేటిది యని కడు దు,ర్మదుఁ డై చేయక కృతావమానుం డయ్యెన్. 198

---

1 దటి. 2 తారయ. 3 మరుని. 4 గవయ. 5 కనర్హులుగాఁ...సంకీర్ణవర్ణప్రదులై కిరాతదేశంబులకు...రుడుప (రుదక) ప్లవరహితం. 6 కొండిక; కొండొక.

క. తనయుండు దల్లిదండ్రులు, పనిచినపని సేయఁడేని పలు [1]కెడలోఁ జే
కొనఁడేని వాఁడు తనయుం, డనఁబడునే పితృధనమున కర్హుం డగునే. 199

క. పూరుఁడు గొండుక యయ్యును, భూరిగుణజ్యేష్ఠుఁడును సుపుత్రుఁడు నవనీ
భార[2]సహిష్ణుఁడు నాతఁడ, కోరినకార్యంబు[3]దీర్చి కుశలుం డగుటన్. 200

వ. నాజరాభారంబుఁ దాల్చినపుత్రుండ రాజ్యంబున కర్హుండును వంశకర్తయు [4]నగు శుక్రవచనంబును నిట్టిద యని యయాతి ప్రకృతిజనంబుల నొడంబఱిచి పూరు నఖిలభూభారధురంధరుం జేసి యదుప్రభృతులఁ బ్రత్యంతభూములకు రాజులం జేసి తాను వేదవేదాంగపారగు లయిన బ్రాహ్మణులతోడం దపోవనంబునకుం జని యందుఁ గందమూలఫలాశనుండై వన్యంబులయినఫలంబుల హవ్యకవ్యంబుల నగ్నిభట్టారకుం బితృదేవతలం దనుపుచు వానప్రస్థవిధానంబుఁ దప్పక శిలోంఛవృత్తి నతిథిభుక్తశేషం బుపయోగించుచు నియతాత్ముండై జిత క్రోధాధివర్గుండును నయి సహస్రవర్షంబులు దపంబు సలిపి సర్వసంగవిముక్తుం డై సర్వద్వంద్వంబులును విడిచి ముప్పదియేండ్లు నిరాహారుం డయి యొక్కయేఁడు వాయుభక్షకుం డయి పంచాగ్ని మధ్యంబున నిల్చియొక్కయేఁడు నీటిలోనేకపాదంబున నిలిచి మహాఘోరతపంబు [5]సేసి దివ్యవిమానంబున దేవలోకంబునకుం జని యందు దేవర్షిగణపూజితుండై బ్రహ్మలోకంబునకుం జని యందు బ్రహ్మర్షిగణపూజితుం డై యనేకకల్పంబు లుండి క్రమ్మఱి నింద్రలోకంబునకు వచ్చిన నింద్రుండు వానిం బూజించి యి ట్లనియె. 201

ఆ. కొడుకుజవ్వనంబుఁ గొని [6]నీవు నిజరాజ్య, భూరిభరము వానిఁ బూన్పుచప్పు
డతని కెడ్డి గఱపి తని యడిగిన హరి, కయ్యయాతి యిట్టు లనుచుఁ బలికె. 202

యయాతి పూరునకు బోధించిననీతులు.

క. ఎఱుక గలవారిచరితలు, గఱచుచు సజ్జనులగోష్ఠిఁ గదలక ధర్మం
బెఱుఁగుచు నెఱిఁగినదానిని, మఱవ కనుష్ఠించునది [7]సమంజసబుద్ధిన్. 203

క. ఇచ్చునది ధనము పాత్రున, కచ్చుగ నొరు వేఁడ కుండునది యభిముఖు లై
వచ్చినయాశార్థుల వృథ, పుచ్చక చేయునది సర్వభూతప్రీతిన్. 204

క. మనమునకుఁ బ్రియంబును హిత, మును బథ్యముఁదథ్యమును నమోఘముమధురం
బును బరిమితమును నగుపలు, కొనరఁగఁ బలుకునది ధర్మయుతముగ సభలన్.

సీ. వదనబాణాసనవ్యక్తముక్తము లైనపలుకు లన్యఁడువాఁడిబాణతతులఁ
బరమర్మలక్ష్యముల్ పాయక భేదించుచుండెడుదుర్జనయోధవరుల

---

1 కెద. 2 సహిష్ణుండును నా. 3 జేసి. 4 నగు నని. 5 సేసిన నింద్రుండు ప్రత్యక్షుం బై దివ్యవిమానం బొసంగిన దాని నెక్కి దేవలోకంబు. 6 యిచ్చి భూచక్ర. 7 సమంచిత; సమస్థిర.

కడ నుండ *కున్న ది కరుణ యార్జవ మక్షజయము సత్యంబును శమము శౌచ
మనుపీనియెద నిల్పునది శత్రుషడ్వర్గజయ మందునది శుద్ధశాంతబుద్ధి
తే మదముఁ గామంబు గ్రోధంబు మత్సరంబు
లోభమును మోహమును ననులోనిసహజ
వైరివర్గంబు [1]నొడిచినవాఁడ యెడుచు
నశమంబున వెలుపలియహితతతుల. 206

వ. అని పూరుం గఱపితి నమ్మహాపురుషుం డొరులకుఁ గఱపునట్టిసర్వగుణసంపన్నుం డనిన విని యింద్రుండు వెండియు నయ్యయాతి కిట్లనియె. 207

క. ఏమితపం బొనరించితి, భూమీశ్వర పుణ్యలోకభోగంబులఁ దే
జోమహిమ ననుభవించితి, సామాన్యమె శతసహస్రసంవత్సరముల్. 208

వ. అనిన నయ్యింద్రున కయ్యయాతి యిట్లనియె. 209

క. సుర దైత్య యక్ష రాక్షస, నర ఖేచర సిద్ధ మునిగణ ప్రవరులభా
సురతపములు నా దగుదు,ష్కరఘోరతపంబు సరియుఁ గా వమరేంద్రా. 210

ఇంద్రుండు యయాతిని స్వర్గలోకభ్రష్టునిఁ జేయుట.

వ. అని తనతపోభిమానంబున మహర్షులతపంబు లవమానించి పలికిన నయ్యయాతి గర్వంబునకు సహింపక యింద్రుం డలిగి నీకు దేవలోకసుఖానుభవంబులందుఁ బుణ్యసమాప్తి యయ్యె నీగర్వంబు ని న్నింత సేసె నింక నధోలోకంబున కరుగు మనిన వాఁడును మనుష్యలోకంబునకుం బోవ నోప నంతరిక్షంబున సద్భావనంబున సత్సంగతి నుండునట్లుగా నాకుఁ బ్రసాదింపు మని యింద్రు ననుమతంబు వడసి. 211

తే. అంతరిక్షంబువలన దిగంతరములు
వెలుగఁ జనుదెంచునాతని[2]విమలదీప్తి
సూచి సద్గణములు గడుఁ జోద్యమంది
రురుతరద్యుతి యిది యేమియొకొ్క యనుచు. 212

వ. అంత నయ్యయాతిదౌహిత్రులై నయష్టకుండును ప్రతర్దనుండును వసుమంతుండును నౌశీనరుం డయినశిబియు ననువారలు సద్భవననివాసులు దమయొద్దకుం జనుదెంచినయయాతి నధికతేజోమయు ననంతపుణ్యామూర్తిం గని నిసర్గస్నేహంబున నభ్యాగతపూజల సంతుష్టుం జేసి నీవెవ్వండ వెందుండి యేమికారణంబున నిందులకు వచ్చి తని యడిగిన వారలకు నయ్యయాతి యిట్లనియె. 213

క. అనవద్యధర్మచరితం,బున నున్నతుఁ డైననహుషపుత్త్రుఁడఁ బూరుం
డనుమధ్యమలోకేశ్వరు, జనకుండ యయాతి యనఁగ[3] ఁజనియెడువాఁడన్. 214

---

* ఉన్నది = ఉండునది. 1 నుడిచిన...యుడుచు...వెలికృత్రిమారితతుల. 2 విపుల. 3 సడి
సను; డాలిన.

క. అమితతపోవిభవంబునఁ, గమలజులోకంబు మొదలు గాఁ గలసురలో
కములందుఁ బుణ్యఫలములఁ, గ్రమమున భోగించి యింద్రుకడ కేఁ జనినన్. 215

క. సురపతి నాతపమున క, చ్చెరువడి నీతపము పేర్మిఁ జెప్పుమ యనినఁ
సురసిద్ధమునీంద్రతప, [1]శ్చరణలు నాతపముతోడ సరి గా వంటిన్. 216

చ. అమరవిభుండు దాని విని యల్గి మదంబున నుత్తమావమా
నము దగునయ్య చేయ నని నన్ను నధోభువనప్రపాతసం
భ్రమవివశాత్ముఁ జేసె నది పాడియ యెందును నల్ప మయ్యె ద
ర్పము బహుకాలసంచితతపఃఫలహాని యొనర్ప కుండునే. 217

వ. ఇట్లు కుపితశతమఖవచన[2]ప్రపీడితుండ నయి తదాదేశంబున సద్భవనంబునకు
వచ్చితి ననిన నాతండు దమకు మాతామహుం డగుటయు నతనిమహత్త్వం
బును సార్వలౌకికత్వంబును సర్వజ్ఞానసంపత్తియు నెఱింగి యష్టకాదులు సక
ధర్మాధర్మంబులు సుగతిదుర్గతిస్వరూపంబులు జీవులగర్భోత్పత్తిప్రకారంబులు
వర్ణాశ్రమధర్మంబులు నడిగిన వారల కయ్యయాతి యి ట్లనియె. 218

ఆ. సర్వభూతదయకు సత్యవాక్యమునకు, నుత్తమంబు ధర్మ మొం డెఱుంగ
నొరులనొప్పి [3]కోడ కుపతాప మొనరించు, నదియ కడు నధర్మ మనిరి బుధులు.

ఆ. వేదవిహితవిధుల నాదరించుట యూర్ధ్వగతికిఁ దెరువు విధులఁ గడచియెందు
నాఁగఁబడినవాని [4]లోఁగక చేయుట, యధమగతికి మార్గ మనిరి మునులు. 220

వ. మఱియు గర్భయోనియందు ఋతుపుష్పరససంయుక్తంబగుచు రేతంబు గాడ్పు
చేతం బ్రేరితం బయి కలసిన నందుఁ బంచతన్మాత్ర[5]లు పొడ వయి క్రమంబున
నవయవంబు లేర్పడి లబ్ధజీవులయి యుద్భవిల్లి శ్రోత్రంబుల శబ్దంబును నేత్రంబుల
రూపంబును ఘ్రాణంబున గంధంబును జిహ్వను రసంబును ద్వక్కున స్పర్శంబును
మనంబున సర్వంబును నెఱుంగుచుఁ బూర్వకర్మనియోగంబున దుష్కృతంబును
సుకృతంబును జేయుచు దుష్కృతబాహుళ్యంబునఁ బుణ్యంబు గీడ్పఱిచి బుద్ధి
విరహితంబు లైనతిర్యగ్యోనులందుఁ బుట్టుదురు సుకృతబాహుళ్యంబునఁ బాపంబు
గీడ్పఱిచి బుద్ధియుక్తులై మనుష్యయోనులందుఁ బుట్టి యుక్తాచారులును
దత్త్వవిదులును నయి దేవత్వంబునం బొంది విశుద్ధజ్ఞాను లయి ముక్తు లగు
దురు మఱి యుక్తాచారు లెవ్వ రనిన గురుశుశ్రూష సేయుచు నిత్యాధ్యయ
నాగ్నికార్యంబులయం దప్రమత్తులయి శమదమశౌచంబులు దాల్చి [6]యవిప్లుత
బ్రహ్మచర్యు లయినబ్రహ్మచారులును బాపంబునకుఁ బరోపతాపంబునకు వెఱచి
ధర్మ్యం బైనవిత్తంబున నతిథులం బూజించుచు యజ్ఞంబులు సేయుచుఁ బరుల
యానిధనంబులు పరిగ్రహింపక నిత్యానుష్ఠానపరు లయినగృహస్థులును నియ

---

1 శ్చరిత. 2 ప్రతిమం. 3 కోఅకు ను (కోర్చి యు) పతాప మొందని, యదియ చూయ ధర్మ. 4 నాఁగ. 5 లొడ లయి 6 యధిగత; యవిఘ్నిత.

తాహారు లై సర్వసంగంబులు విడిచి జితేంద్రియు లైనవానప్రస్థులును వనం బులనుండి గ్రామ్యవస్తువుల నుపయోగింపక గ్రామంబులనుండి శరీరధారణా ర్థంబు నియతస్వల్పభోజనులయి నగరప్రవేశంబు పరిహరించి కామక్రోధాదులం బొరయక శౌచాలంక్రియారతులయి సర్వద్వంద్వంబులు నొడిచి సర్వసంగ వివర్జితు లయి యేకచరు లయి యనేకనికేతను లయినయతులును ననువీరలు దమతమపుణ్యాచారంబులంజేసి క్రిందం బదితరంబులవారిని మీఁదం బదితరం బులవారిని దమ్మును నుద్ధరింతురు గావున. 221

క. మానాగ్నిహోత్రమును మఱి, మానాధ్యయనమును మానమానంబు నవి
జ్ఞానమున మానయజ్ఞము, నా నయథార్థంబు లివియు నాలుగు నుర్విన్. 222

వ. అని యయాతి యష్టకాదు లడిగినవాని నెల్ల సంక్షేపరూపంబునం జెప్పుటయు వార లి ట్లనిరి. 223

తే. సకలధర్మవిదుండవు సర్వలోక, వర్తనము లెఱింగినపుణ్యకర్త వీవు [యనిన.
నెయ్య మొనరంగ నెఱిఁగింపుమయ్య మాకు, వెలయఁ బుణ్యాలోకంబులు గలవె

వ. మీకుం బుణ్యాలోకంబులు గల వని యయాతి సెప్పిన విని యన్నలువురు సంతో షించి యేము నీ దౌహిత్రులము సుమ్మని తమ్మెఱింగించి వానికిఁ బుణ్యాలోకంబు లిచ్చి న ట్లయ్యయాతి సత్సంగతిఁజేసి తానును దౌహిత్రులు నూర్ధ్వలోకంబు నకుం జనియె ననిన. 225

క. ఆయతుల[1]పుణ్యునకు నన, సూయునకుఁ బరీక్షిదగ్రసుతునకు వైశం
పాయనుఁ డనంతపుణ్య ఘ, లాయత్తము గాఁగఁ జెప్పె ననికడుఁ బ్రీతిన్. 226

క. వీరశ్రీవనితాశ్రిత, భూరిస్థిరబాహుదండ బుధనుతసుగుణా
ధార గలియుగపవిత్రపు, రారాతిపదాబ్జపూజనాసక్తమతీ. 227

మత్తకోకిలము. దండితాహితవీర సూరినిధాన దానవినోద కో
దండపార్థపరాక్రమప్రియధామ దిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీ పరగండభైరవ వైరివే
దండగండవిదారిఘోరతరాసిభాసిభుజార్గళా. 223

గద్యము ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతము నం దాదిపర్వంబున శ్రీమహాభారతకథాప్రారంభంబును వ్యాసుజన్మంబును దేవ దైత్య దానవ ముని యక్ష పక్షి గంధర్వాదినానావిధభూతసంభవంబును దదం శావతారంబును రాజవంశోత్పత్తియు యయాతిచరితంబును నన్నది తృతీయా శ్వాసము.

---

1 చరిత్రము.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - చతుర్థాశ్వాసము.



లలనా స్తనఘటితవి
శాలోరస్థ్సల వివేకచతురానన వా
ణీలీలాస్పద విలస
చ్ఛుక్లాన్వయపయోధిసంపూర్ణశశీ. 1

వ అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు యయాతికిఁ బుత్త్రుం డయినపూరుండు సకలమహీరాజ్యంబు సేయుచు వంశకర్త యయిన వానికిఁ గౌసల్య యనుదానికి జనమేజయుండు పుట్టి రాజై యశ్వమేధత్రయంబుఁ జేసి ప్రఖ్యాతి నొందె నాజనమేజయునకు ననంత యనుదానికిఁ [1]ప్రాచీశుండు పుట్టి పరాక్రమంబున సుదయాచలపర్యంతంబు ప్రాగ్దిగ్విజయంబుసేసి ప్రాచీశుండునాఁ బరఁగె నట్టిప్రాచీశునకు నశ్మకి యనుదానికి సంయాతి పుట్టె వానికి వరాంగి యనుదానికి నహాంయాతి పుట్టె వానికిం గృతవీర్యపుత్త్రి యైనభానుమతికి సార్వభౌముండు పుట్టె వానికిఁ గేకయరాజపుత్త్రి యైనసునందకు జయత్సేనుండు పుట్టె వానికి[2] వైదర్భి యైనసుశ్రవసకు నవాచీనుండు పుట్టె నయ్యవాచీనునకు విదర్భరాజపుత్త్రి యైనమర్యాదకు (నరిహుండు పుట్టె వానికి నాంగి యనుదానికి) మహాభౌముండు పుట్టె నామహాభౌమునకుం బ్రసేనజిత్పుత్త్రియైన సుపుష్టకు నయుతానీకుండు పుట్టె [3]వానికిం బృథుశ్రవసునిపుత్త్రి యైనకామకు నక్రోధనుండు పుట్టె వానికిం గాళింగి యైనకరంభ యనుదానికి దేవాతిథి పుట్టె వానికి వైదేహి యయినమర్యాదకు ఋచీకుండు పుట్టె వానికి నాంగి

---

1 ప్రాచీన్వంతుండు. 2 వైదేహి యైనసుభద్రకు సురాచీనుండు. 3 అయుతానీకునకుఁ బ్రియసేనపుత్త్రి యైనభానుమతికి...గాళింది...కరందమ...దేవాపి...పరాంగి...దేవల...మతిమంతుండు (ఇట్లు భిన్నభిన్నముగా నున్నది.)

యైనసుదేవ యనుదానికి బుత్రుండు పుట్టె బుత్రునకుఁ దత్కపుత్రి యయిన
జ్వాల యనుదానికి మతినారుండు పుట్టి. 2

క. ఇమ్ముగ సరస్వతీతీ,రమ్మునఁ బండ్రెండువత్సరమ్ములు విధివా
ర్ధమ్మున సద్గుణసముదా,య మ్మెలఁగఁగఁ జేసె సత్త్రయాగము [1]నిష్ఠన్. 3

క. ఈతనికి సరస్వతీనది, మతి ననురక్త యయి వాని మానుగఁ దనకుం
బతిఁ జేసికొనియె ధర్మ,స్థితి నయ్యిరువురకు[2] ఁద్రసుఁడు ధీరుఁడు పుట్టెన్. 4

వ. ఆత్రసునకుఁ గాళింది యనుదానికి నీలినుండు పుట్టె వానికి రథంతరి యను
దానికి దుష్యంతుండు పుట్టెఁ బుట్టి యనన్యసాధారణగుణయుక్తుం డై. 5

క. బాలహరిణములఁ బట్టెడు, [4]లీలను విషమాటవీచలితకేసరిణా
ర్ధ్రాలేభశరభములఁ దన,బాలత్వమునంద యెగిచి పట్టుచు మఱియున్. 6

క. ఉర్వీరుహనివహాముతోఁ, బర్వతములు వెఱికి యొండుపర్వతములపైఁ
బర్వఁగ వైచుచు యావన,గర్వంబున నొప్పె నుర్వీఁ గడు నధికుం డై. 7

శా. ఆదుష్యంతుఁ డనంతసత్త్వుఁడు సమస్తాశాంతమాతంగమ
ర్యాదాలంకృత మైనభూవలయ మాత్మాయత్త మై యుండఁగా
నాదిత్యాంశుసమారదుర్గమమహోగ్రారణ్యదేశాళితో
నాదిపుత్రచరిత్ర నేలె నజితుం డై బాహువీర్యంబునన్. 8

క. ఆతనిరాజ్యంబున ను,ర్వీతలము ప్రజాసమృద్ధి వెలసి రుజాశో
కాతంకక్షయశంకా,పేతం బై ధర్మచరితఁ బెరుఁగుచు నుండెన్. 9

వ. అమ్మహీపతి యొక్కనాఁడు మృగయావినోదార్థి యయి యాదిత్యహయంబుల
కంటె వడి గలవాహనంబులు [5]పూనినరథం బెక్కి యాజానేయతురంగారూఢు
లైనయాశ్వికులు పరివేష్టించి రాఁగ ననంతకుంతశక్తిచాపకృపాణపాణు లయిన
వీరభటసహస్రంబులతోఁ జని వనంబులోనిమృగంబులం జుట్టి ముట్టి. 10

క. కలయఁగ [6]నార్పులబొబ్బల, యులివున నవ్వింపిన మనుమహోదధిఁ బెలుచం
గలఁచెను దుష్యంతమహా,బలమందరనగము సత్త్వభయజననం బై. 11

క. సరభసపరిచలితమహా, శరభ ద్విపరిపు వరాహ శార్దూల మద
ద్విరదాదిప్రకరభయం,కరవనమధ్యమున నృపతి గడుఁ గడిమి మెయిన్. 12

క. ఓసరిలి పఱచుమృగముల, నేసియు డాసినమృగముల నెగిచి భుజాస్ఫా
ర్వేసియుఁ జంపెను మృగయా,వ్యాసక్తి నపారఘోరవన్యమృగాలిన్. 13

---

1 నెమ్మిన్; పేర్మిన్. 2 'తంసు' అని ప్రాఁతప్రతులయందున్నది సంస్కృతమును నిట్లే. 3 'కిలిలుండు' అనునది తప్పు. సంస్కృతమున 'ఈలినం తు సుతం తంసుర్జనయామాస'; 'ఈలినో జనయామాస దుష్యన్తమ్' అని యున్నది. 4 లీల మహాటవికిఁ జని చలింపక మృగశా. 5 పూన్చిన. 6 నార్పును బొబ్బయుం, నులివు (ను) న.

వ. ఇట్లు పెక్కుమృగంబుల నెగిచి చంపుచు మఱియుఁ జంపెడువేడుక నతిదూరం
బున కరిగిన నాతనిరథవేగంబు ననుగమింప నోపక యధికక్షుత్పిపాసాపర
వశు లయి పదాతు లయ్యయి ప్రదేశంబుల విశ్రమించి రంత దుష్యంతుండు
కతిపయామాత్యపరిజనపురోహితసహితుం డై కొండొకనేల యరిగి ముందట
నొక్కపుణ్యనదీతీరంబున వివిధసురభిసుమఫలభారవినమ్రతరులతాగుల్మపరి
శోభితం బయినయొక్కవనంబు గని. 14

క. అమరపతిఖాండవమునకు, రమణను వైశ్రవణుచైత్రరథమునకు సమా
నముగా దీనిని భూభాగమునకు రచియించెనొకొ్క కమలజుఁడు దయన్. 15

వ. అని దానిరమణీయభావంబుఁ బొగడుచుఁ [1]జనుదెంచి యవ్వనంబు సొచ్చు
నప్పుడు. 16

చ. అతిరుచిరాగతుం డయినయాతనికిఁ హృదయప్రమోద మా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జితకుసుమామోదావళులు సేసలు [2]వెట్టినయట్టి వైరి సం
పతదళినీనినాదమృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్. 17

వ. మఱియును. 18

క. కాఱడవిఁ బఱచుమృగముల, నూఱడకం [3]దిగిచి డస్సి యున్నతనిశ్రమం
బాఱఁగ నెడఁ బరితాపము, దీఱఁగఁ బై వీచె నన్న దీపవనంబుల్. 19

మానిని. ఏచి తనర్చి తలిర్చినక్రోవుల ని మ్మగుతావుల జొంపములం
బూచినమంచియశోకములఁ సురపొన్నలఁ బొన్నల గేదఁగులం
గాచి బెడంగుగఁ బండినయాసహకారములం గదళీతతులం
జూచుచు వీనుల కిం పెసఁగఁ వినుచుఁ శుకకోకిలసుస్వరముల్. 20

కవిరాజవిరాజితము చనిచని ముందట నాజ్యహవిర్ధ్వతసౌరభధూమలతాతతులం
బెనఁగిన మ్రాఁకులకొమ్మలమీఁద నపేతలతాంతము లైనను బా
యనిమధుపప్రకరంబులఁ జూచి జనాధిపుఁ డంత నెఱింగెఁ దపో
వన మిది యల్ల డె దివ్యమునీంద్రనివాసము దా నగు నంచు నెడన్. 21

వ ఇట్లు హృదయసుఖావహం బగు చున్న యవ్వనంబులో నరిగి యరిగి యన
వరతపదక్రమసత్యమానమహాద్విజవేదధ్వనులను నవిచ్ఛిన్న హుతాయమానాగ్ని
హోత్రస్వాహాశబ్దంబులను ననేకమునిగణ[4]ప్రణీతవచనవిషయవిభాగవినిర్ణయ
న్యాయనిపుణవిద్వత్సభాసంభాషణఘోషంబులను [5]బ్రతిపక్షదుర్వి భేదప్రమాణ
విచార్యమాణవేదార్థమీమాంసకగోష్ఠీవివాదనాదంబులనుం జేసి మ్రోయుచు
యజ్ఞప్రయోగప్రవీణులయినయాజ్ఞికులకును విహితానుష్ఠానాసక్తులయినయను

---

1 జొత్తెంచు. 2 చల్లిన. 3 దెగిచి. 4 ప్రణుత. 5 పర.

ష్ఠాతలకును నధికతపోనిరతు లయినమహాతపోధనులకును నివాసంబయినపుణ్య
నదీతీరంబునఁ దద్దయురమ్యంబయి గంగాతీరంబున నరనారాయణస్థానంబునుం
బోలె జగత్పావనం బగు చున్నకణ్వమహాముని యాశ్రమంబు గని యందు. 22

సీ. శ్రవణసుఖంబుగా సామగానంబులు చదివెడుశుకములచదువు దగిలి
కదలక వినుచుండుకరులును గరికరశీతలచ్ఛాయఁ దచ్ఛీకరాంబు
కణములచల్లనిగా డ్వాసపడి వానిఁ జెంది సుఖం బున్నసింహములును
భూసురప్రవరులు భూతబలుల్ దెచ్చి పెట్టునీవారాన్నపిండతతులు
తే. గడఁగి భక్షింప నొక్కటఁ గలసియాడు, చున్నయెలుకలుఁ బిల్లులు నొండుసహజ
వైరివర్గంబులయు సహావాస మపుడు, సూచి మునిశక్తి కెంతయుఁ జోద్యమంది.

వ. ఇక్కాశ్యపుం డైనకణ్వమహామునీంద్రునకు నమస్కరించి వచ్చెద నావచ్చు
నంతకు నందఱు నిచ్చోటన యుండునది యని. 24

చ వలయునమాత్యులం దగినవారల నుండఁగఁ బంచి థారుణీ
తలవిభుఁ డొక్కరుండ చని తన్విఁ బయోజదళాయతాక్షి సం
కులమిళితాళినీలపరికుంచితకోమలకుంతలఁ శకుం
తల యనుకన్యకం గనియెఁ దన్మునివల్లభమందిరంబునన్. 25

వ. అదియును ననంతవిలాసంబున జయంతుండపోనిదుష్యంతు నెఱింగి యతిసంభ్ర
మంబున నాసనార్ఘ్యపాద్యాదివిధులం బూజించి కుశలం బడిగియున్న నక్కన్య
కం జూచి దుష్యంతుం డిట్లనియె. 26

ఉ. క్రచ్చఱి వేఁట వచ్చి యిట కణ్వమహామునిఁ జూచి పోవఁగా
వచ్చితి [1]మెందుఁ బోయిరొకొ వా రనిన విని యూలతాంగి వా
రిచ్చటనుండి యీక్షణమ యేఁగిరి కానకుఁ బండ్లు దేర మీ
వచ్చు నెఱింగిరేని జనవల్లభ వారును వత్తు రింతకున్. 27

వ. వారు వచ్చునంతకు నొక్కముహూర్తం బుండునది యనిన విని యక్కోమలి
వినయంబునకు మృదుమధురవచనంబులకు సంతసిల్లి దానిం గన్యకఁగా నెఱింగి
మనోజరాజ్యలక్ష్మీయుంబోనిదాని సర్వలక్షణలక్షితంబు లయినసర్వావయవం
బులుం జూచి సంచలితహృదయుండై నీ వెవ్వరికూఁతురవిట్టి[2]రూపలావణ్యవిలాస
విభ్రమగుణసుందరి విందుల కేల వచ్చి తని యడిగిన నది యిట్లనియె. 28

శకుంతల దుష్యంతునకుఁ దనజన్మక్రమం బెఱింగించుట.

క. జగతీవల్లభ యే న,త్యగణితధర్మస్వరూపుఁ డని జనములు దఁ
బొగడఁగ జగదారాధ్యుం, డగుకణ్వమహామునీంద్రునాత్మజ ననినన్. 29

చ. ఇది మునికన్యయేని మఱియేలొకొ యీలలితాంగియందు నా
హృదయము దద్దయుం దవిలె నిప్పలు కింతను నమ్మ నేర [3]న

---

1 మెందు వోయిరొకొ. 2 రూపలావణ్యగుణసుందరి. 3 నా, యెద.

య్యెద విజితేంద్రియుం డనఁగ నిమ్మునిఁ బాయక విందు నంచు దా
నిది కలరూ పెఱుంగ నవనీపతి యుత్సుకుఁ డయ్యె నాత్మలోన్. 30

వ. ఇట్లు దుష్యంతుం డాశకుంతలజన్మం బెఱుంగ వేఁడి వెండియు దాని కిట్లనియె.

తే. ఉత్తమాశ్రమనిష్ఠితుఁ డూర్ధ్వరేతుఁ, డైనకణ్వమహాముని యనఘచరితుఁ
డట్టిముని కెట్లు గూఁతుర వైతి దీని, నాకు నెఱుఁగంగ జెప్పుము నలిననేత్ర. 32

వ. అని యడిగిన నారాజునకు శకుంతల యిట్లనియె. 33

క. ఇక్కమలాక్షి శకుంతల, యొక్కఁడియది దీనిజన్మ మెవ్విధ మని త
మ్మొక్కమునినాథుఁ డడిగిన, నిక్కాశ్యపు లర్థిఁ జెప్పి రేను వినంగన్. 34

వ. నాజన్మప్రకారంబు మాయయ్య యమ్మునికిం జెప్పినవిధంబు చెప్పెదఁ జిత్తగించి
విను మని యాదుష్యంతునకు శకుంతల యిట్లనియె. 35

సీ. అనఘుఁడు రాజర్షి యై తపశ్శక్తిమై బ్రహ్మర్షిభావంబుఁ బడసి యున్న
సన్తునీశ్వరుఁడు విశ్వామిత్రుఁ డతిఘోరతపము సేయుచు నున్నఁ దత్తపమున
కెంతయు వెఱచి దేవేశ్వరుఁ డప్సరోగణములలో నగ్రగణ్య యైన
దాని మేనక యనుధవళాక్షిఁ బిలిచి విశ్వామిత్రుపాలికిఁ జని తదీయ

ఆ. ఘోరతపము చెఱిచి కోమలి నాదైన, దేవరాజ్యమహిమఁ దివిరి నీవు
గావు మనిన నదియుఁ గడుభయంపడి యమ, రేశ్వరునకు మ్రొక్కి యిట్టులనియె.

చ. వనజభవప్రభావుఁ డగువాని వసిష్ఠు నపత్యశోక మ
న్యాననిధిలోన ముంచినయవారితసత్త్వుఁడు నిన్నుఁ దొట్టియీ
యనిమిషు లెల్ల [1]వానికి భయంపడు చుండుదు రట్టియుగ్రకో
పనుకడ కిప్ప డేగుమని పాడియె యిప్పని నన్నుఁ బంపఁగాన్. 37

ఉ. అమ్మునిఁ యల్గి చూచుడును నాక్షణమాత్రన గోత్రధారుణీ
ధ్రమ్ములు వ్రయ్య నయ్యసుము దక్కఁగ నంబుధు లింకు మూఁడులో
కమ్ములు దిర్దిరం దిరుగుఁ గాడ్పు చలింపఁగ నోడు నుగ్రతం
బమ్మినయట్టికోపపరుపాలికి భామలు వోవ [2]నోడరే 38

వ. అయినను నానేర్చువిధంబున నమ్మునివరుచిత్తంబు మెత్తన చిత్తజాయత్తం బగు
నట్లుగాఁ జేసెద నని వాసవు వీడ్కొని మేనక తనకు మందమలయానిలంబు
దోడుగాఁ జనుదెంచి హిమవత్పర్వతప్రదేశంబునం దపంబు సేయుచున్న
విశ్వామిత్రుతపోవనంబు సొత్తెంచిన. 39

క. చల్లనిదక్షిణమారుత, మల్లన వీతెంచెఁ దగిలి యాలలనాథ
మ్మిల్లకుసుమాంగరాగస,ముల్లసనసుగంధి యగుచు మునివరుమ్రోఁదన్. 40

వ. అంత. 41

---

1 వానిక. 2 నేర్తురే.

చ. అనిమిషకాంతయుఁ నవలతాంతవిభూషణలీల నల్లన
ల్లన వనకేళిలాలసవిలాసగతిం జనుదెంచి ముందటం
గనియె [1]మహాముని ప్రవరుఁ గౌశికుఁ గౌశికచిత్తభీతిసం
జననమహాతపశ్చరణసంయతచిత్తు నిరస్తచిత్తజున్. 42

క. అంబుజలోచన గని విన,యంబున నమ్మునికి మ్రొక్కి యనురాగముతో
డం బుష్పాపచయవ్యా,జంబున విహరించుచుండె సఖులుం దానున్. 43

చ. అలసత యొప్పఁగాఁ దరుణి యమ్మునివల్లభు మ్రోల నున్న సం
మిళితసుగంధబంధురసమీరవశంబునఁ దూలి బొల్లపై
వలు వెడలఁ బయల్పడియె [2]వల్లకుచంబులుఁ గట్టియుగ్మముఁ
లలితకృశోదరంబుఁ దరళత్రివళీయుతరోమరాజియున్. 44

క. అందుఁ దనదృష్టి నాటుడుఁ, గందర్పనిశాతసాయకంబులు పెలుచఁ
డెందమునఁ గాఁడిన ధృతి సెడి, కంది మునీంద్రుండు దానిఁ గవయం దివిరెన్. 45

వ. మేనకయు విశ్వామిత్రునిష్టంబునకుం దగినకామోపభోగంబులం బెద్దకాలంబు
రమియించిన నయ్యిద్దఱకు నిక్కన్యక పుట్టిన దీని మాలిని యనునొక్కయేటి
పులినతలంబునం బెట్టి మేనక దేవలోకంబునకుం జనియె విశ్వామిత్రుండును
దపోవనంబునకుం జనియె నంత నమ్మునిప్రభావంబున. 46

ఆ. చెలఁగి లేవ నేడ్చుచిఱుతకదానిఁ గ్రవ్యాద ఘోరమృగము లశనిబుద్ధిఁ
బట్ట కుండఁ జెట్టుపలఁ గప్పి రక్షించు,కొని శకుంతతతులు గూడి యుండె 47

వ. అంత నేము శిష్యగణంబులతోడ సమిత్కుసుమఫలాహరణార్థం బక్కడకుం
జని యమ్మాలినీపులినతలంబున శకుంతరక్షితయై యున్నకూఁతు నత్యంతకాంతి
మతి నవనీతలంబున కవతరించినతరుణశశిరేఖయుంబోనిదాని నెత్తుకొని వచ్చి
శకుంతరక్షిత యగుటంజేసి శకుంతల యనునామంబిడి కరంబు గారవంబునం
బెనిచితిమి. 48

మధురాక్ష. తనర జనకుండు నన్నప్రదాతయును భయత్రాత
యును ననఁగ నింతులకు మువ్వు రొగిన గురువులు వీర
లనఘు యపనేత మఱియు నిరంతరాధ్యాపకుండు
ననఁగఁ బుగుషున కియ్యేవు రనయంబును గురువులు. 49

వ. అనం బరఁగినశాస్త్రార్థంబున నేము దీనికి భయత్రాతల మగుటంజేసి గురుల మిది
యును మాచే నభివర్ధిత యగుటంజేసి మాకు హృదయానందని యైనకూఁతు
రని కణ్వమహామును లమ్మునికిం జెప్పినవిధం బంతయు సవిస్తరంబుగా శకుంతల
నెప్పిన విని దుష్యంతుం డాత్తగతంబున. 50

---

1 మునీశ్వర. 2 వట్రువచన్నులు. 3 కాంక్ష, డాయ.

దుష్యంతుండు శకుంతలను వివాహంబు సేసికొనఁ గోరుట.

చ. ఇది మునినాథకన్య యని యెంతయు నిస్పృహావృత్తి నున్నఁ నా
హృదయము రాజపుత్త్రి నని యిక్కమలాక్షి నిజాభిజాత్యసం
పద నెఱిఁగించినఁ మదనబాణ[1]పరంపర కిప్పు డుండ నా
స్పద మయి సంచలించె నళిపాతవికంపితపంకజాకృతిన్. 51

వ. అనుచు మదనాతురుం డయి దుష్యంతుండు దనయం దక్కోమలియనురాగం బుపలక్షించి యి ట్లనియె. 52

క. ఈవల్కలాజినములకు, నీవన్యఫలాశనముల కీవిటపకుటీ
రావాసములకు నుచిత మె, నీవిలసితరూపకాంతినిర్మలగుణముల్. 53

ఉ. ఈమునిపల్లె నుండు టిది యేల కరంబనురాగ మొప్పఁగా
భామిని నాకు భార్య వయి భాసురలీల నశేషరాజ్యల
క్ష్మీమహనీయసౌఖ్యముల మేలుగ నందు మనిందితేందుపా
దామలతుంగహర్మ్యముల హారిహిరణ్మయకుట్టిమంబులన్. 54

సీ. బ్రాహ్మంబు దైవంబుఁ బరఁగ నార్షంబుఁ బ్రాజాపత్యమును రాక్షసంబు నాసు
రంబు గాంధర్వంబు రమణఁ బై శాచంబు ననునెనిమిదివివాహములయందుఁ
గడుఁ బ్రశస్తములు సత్క్షత్రవంశ్యులకు గాంధర్వరాక్షసములు ధర్మయుక్తి
నీకును నాకును నెమ్మిఁ బరస్పరప్రేమంబు గాముండు పెంపఁ దొడఁగెఁ
ఆ గాన [2]యెడయుఁ జేయఁగా నేల గాంధర్వ, విధివివాహమగుట వినవె యుక్త
మనిన లజ్జఁ జేసి యవనతవదనయై, యూలతాంగి యిట్లులనియెఁ బతికి. 55

క. కరుణానిరతులు ధర్మ,స్వరూపు లింతకు మదీయజనకులు సనుదెం
తురు వారు వచ్చి నీ కిచ్చిరేని పాణిగ్ర[3]హణము సేయుము నన్నున్. 56

వ అనిన దానికి దుష్యంతుం డి ట్లనియె. 57

తే. తనకు మఱితానచుట్టంబు తానతనకు, గతియుఁ దన్నిచ్చుచోఁ దానకర్తయనఁగ
వనజనేత్ర గాంధర్వవివాహ[4]మతిర,హస్యమును నమంత్రకమునునగుచునొప్పు. 58

వ. అని దుష్యంతుండు గాంధర్వవివాహస్వరూపంబు సెప్పి శకుంతల నొడంబఱిచిన
నది యి ట్లనియె. 59

చ. నరనుత నీప్రసాదమున నా కుదయించిననందనుఁ మహీ
గురుతరయౌవరాజ్యమునకుఁ దయతో నభిషిక్తుఁ జేయఁగా
వరము ప్రసన్నబుద్ధి ననవద్యముగా దయసేయు నెమ్మితో
నిరుపమదాన య ట్లయిన నీకును నాకును సంగమం బగున్. 60

వ. అనిన విని శకుంతల కెంతయు సంతోషంబుగా దానికోరినవరం బిచ్చి గాం
ధర్వవివాహంబున నభిమతసుఖంబు లనుభవించి యక్కోమలి వీడ్కొని నిన్నుఁ

---

1 పరంపరఁ గుంద నిప్పు డా. 2 తడవు. 3 హంబు. 4 మిది. 5 కీర్తి.

దోడ్కొ ని రా నస్మత్పి తానవర్ణంబుఁ గణ్వమహాముని పాలికిం బు త్తెంచెద నని యూఱడ నొడివి దుష్యంతుండు నిజపురంబునకుం జనియె నిట శకుంతలయుఁ దనచేసినదాని మునివరుం డెఱిఁగి యలిగెనునో యని వెఱచుచుండె నంత నమ్మహాముని వనంబుననుండి కందమూలఫలంబులు గొని చనుదెంచి లలిత శృంగారభావంబున లజ్జావనతవదనయు నతిభీతచి త్తయునై యున్నకూఁతుం జూచి తనదివ్యజ్ఞానంబున నంతవృత్తాంతంబు నెఱిఁగి ఋత్తియులకు గాంధర్వ వివాహంబు విధిచోదితంబ యని సంతసిల్లి శకుంతల కి ట్లనియె. 61

తే. తల్లి నీకులగోత్రసౌందర్యములకుఁ, దగినపతిఁ గంటి దానికిఁ దగఁగ గర్భ
మయ్యె నీదుగర్భమునవాఁ డఖిలభువన, వహనమహనీయుఁడగుచక్రవ ర్తిసుమ్ము.

వ. నీధగ్మచరితంబునకు మెచ్చితి నీవు గోరినవరం బిచ్చెద వేఁడు మనిన శకుంతలయు నాచి త్తం బెప్పుడు ధర్మ్మవునంద తగిలి యుండను నా కుద్భవిల్లెడుపుత్త్రుండు దీర్ఘాయురారోగ్యశ్వర్య్యబలసమన్వితుండును వంశక ర్తయుఁగాను వలయునని న నమ్మహాముని కరుణించి దానికోరినవరం బిచ్చి యథాకాలవిధుల గర్భసంస్కార రక్షణంబులు సేయించి యున్నంత వర్షత్రయంబు సంపూర్ణం బైనశకుం తలకు భరతుం డుదయించి కణ్వనిర్వ ర్తితజాతకర్మాదిక్రియాకలాపుండయి పెరుఁగుచుఁ గరతలాలంకృతచక్రుండును జక్రవ ర్తిలక్షణలక్షితుండును సింహ సంహాననుండును దీర్ఘ బాహుండును ననంతజవస త్త్వసంపన్నుండును నై పరఁగుచు. 63

మ. అమితోగ్రాటవిలోనఁ గ్రుమ్మరువరాహ [1]వ్యాళ శార్దూల ఖ
డ్గ మదేభాదులఁ బట్టి తెచ్చి ఘనుఁ డై కణ్వాశ్రమోపాంతభూ
జములం దోలిన కట్టుచుం బలిమిమై శాకుంతలుం డొప్పె వ
న్యమదేభంబుల నెక్కుచుం దగిలి నానాశైశవక్రీడలన్. 64

వ. ఇట్లు వనంబులోనిసర్వస త్త్వంబులను దనమహాస త్త్వంబునంజేసి దమియించు చున్నయాతనిం జూచి యాశ్చర్య్యం బంది యందలిమును లెల్ల నాతనికి సర్వ దమనుం డనునామంబుఁ జేసిరి కణ్వమహాముని యు నక్కుమారు నుదారతేజో రూపవిక్రమగుణంబులకు సంతసిల్లి వీఁ డఖిలభువనయౌవరాజ్యాభిషేకంబునకు సమర్థుం [2]డగుసమయం బరుగుదెంచె నని విచారించి యొక్కనాఁడు గూఁతున కి ట్లనియె. 65

ఆ. ఎట్టిసాధ్వులకును బుట్టినయిండ్లను, బెద్దకాల మునికి తద్ద తగదు
పతులకడన యునికి సతులకు ధర్మ్మవు, సతుల కేఁగుగడయుఁ బతుల చూవె. 66

---

1 క్రూరశార్దూల నా,గ మృగేంద్రాదులఁ. 2 డరుగుదెంచె.

కణ్వమహాముని శకుంతలను దుష్యంతుపాలికిం బంపుట.

వ. కావున నీ విక్కమారునిం దోడ్కొని నీపతిపాలికి నరుగుమని మహాతపోధను లైనతనశిష్యులం గొందఱఁ దోడు వంచిన శకుంతలయు దౌష్యంతుందోడ్కొని దుష్యంతుపాలికి వచ్చి సకలసామంతమంత్రిపురోహితప్రధానపౌరజనపరివృతుం డై యున్నయారాజుం గనుంగొని. 67

క. గురునాశ్రమంబునను ము, న్నరుగఁ బతివలనఁ గనినయనురాగమునా
దరణము ననుగ్రహంబును, గరుణయు సంభ్రమమునపుడు గానక యెడలోన్. 68

క. ఎఱుఁగఁడొకొ నన్ను నెఱిఁగియు, నెఱుఁగనియట్లుండునొకొ్కయెడద వ్యగుట్
మఱచెనొకొ ముగ్ధ లధిపులు, మఱవరె బహుకార్యభారమగ్నులు గారే. 69

చ. తలఁపఁగ నాఁడు వల్కినవిధం 1బెడఁ దప్పఁగ వీడెనొకొ్క చూ
డ్కులు విరసంబు లై కరము క్రూరము లైననిమి త్త మేమియో
కలయఁగఁ బల్కరించి రుపకారులు నై రని నమ్మి యుండఁగా
వలవదు బుద్ధిమంతులు నవప్రియ లైనధరాధినాథులన్. 70

వ. అని తలంచి చింతాక్రాంత యై శకుంతల వెండియు నాత్మగతంబున. 71

క. మఱచినఁ దలఁపింపఁగ నగు, నెఱుఁగనినాఁ డెల్ల 2పాటు నెఱిఁగింప నగుట్
మఱి యెఱిఁగి యెఱుఁగ నొల్లని, కఱటిం దెలుపంగఁ గమలగర్భునివశమే. 72

వ. అయినను వచ్చి మిన్నక పోవంగాదు కావున నాపూర్వవృత్తాంతం బెల్ల నెఱిం గించి యే నిక్కమారుం జూపుదు ననని మనంబున నిశ్చయించి శకుంతల యా రాజున కి ట్లనియె. 73

క. జననాథ వేఁటనెపమున, గొనకొని కణ్వాశ్రమమునకుఁ వచ్చి ముదం
బున 3నందు నాకు నీయి,చ్చినవరము దలంపవలయుఁ జిత్తములోనన్. 74

క. బాలార్కతేజుఁ డగునీ, బాలుఁడు నీకొడుకు వీనిఁ బౌరవకులర
త్నాలంకారునుదారగు,ణాలయు యువరాజు జేయు మభిషేకమునన్. 75

వ. అనిన విని దుష్యంతుండు దాని నంతయు నెఱింగియు నెఱుంగనివాఁడపోలె
ని ట్లనియె. 76

క. ఏ నెఱుఁగ నిన్ను నెక్కడి, దానవు మిన్నకయ యనుచితంబులు పలుకం
గా నేల యరుగు మంబురు,హానన యెందుండి వచ్చి తందులకు వడిన్. 77

వ. అనిన విని వెలువెల్లనై వెచ్చనూర్చి నిశ్చేష్టితయై కెందమ్మి రేకులవలనం దొరంగు
జలకణంబులపోలెఁ గోపారుణితనయనంబుల బాష్పకణంబులు దొరఁగం దల

---

1 బులు దప్పగఁ జూచు నొకొ్క ; బెడఁ దప్పదలంచె నొకొ్క ; బెడఁ దప్పక యుండు నొకొ్క ; బెడదట్ట దలఁపంగ లేఁడొ ; ఇంక ననేకపాఠము లున్నవి. 2 వెంట. 3 నాఁడు.

వాంచి యారాజుం గటాక్షించుచు హృదయసంతాపంబు దనకుఁదాన యుపశ
మించుకొని పెద్దయుంబ్రొద్దు చింతించి శకుంతల యారాజున కిట్లనియె. 78

ఆ. ఏల యెఱుక లేనియితరులయట్ల నీ, వెఱుఁగ ననుచుఁ బలికె దెఱఁగి యెఱఁగి
యేన కాని దీని నెఱుఁగ రిం దొరు లని, తప్పఁ బలుక నగునె ధార్మికులకు. 79

చ. విమలయశోనిధీ పురుషవృత్త మెఱుంగుచు నుండుఁ జూవె వే
దములును బంచభూతములు ధర్మవు సంధ్యలు నంతరాత్మయుఁ
యమునుఁడును జంద్రసూర్యులు నహంబును రాత్రియు నన్మహోపదా
ర్థము లివి యుండఁగా నరుఁడు [1]దక్కొ-న నేర్చునె తన్ను మ్రుచ్చిలన్. 80

క. నాయెఱఁగినట్ల యిన్నియు, నీయిచ్చినవరము ధారుణీవర యెఱుఁగుక
నాయందుఁ దొంటియట్టుల, చేయు మనుగ్రహ మవజ్ఞసేయం దగునే. 81

క. సతియును గుణవతియుఁ బ్రజా,వతియు సనువ్రతయు నైనవనిత నవజ్ఞా
న్వితదృష్టిఁ జూచునతిదు,ర్మతి కిహాముం బరముఁ గలదె మతిఁ బరికింపన్. 82

క. సంతతగృహమేధిఫలం, బంతయుఁ బడయంగ నోపు ననుగుణభార్యా
వంతుం డగువాఁడు క్రియా,వంతుఁడు దాంతుండుఁ బుత్రవంతుండు నగున్. 84

వ. మఱియును.

సీ. ధర్మార్థకామసాధన కుపకరణంబు గృహనీతివిద్యకు గృహము విమల
చారిత్రశిక్ష కాచార్యకం బన్వయస్థితికి మూలంబు సద్గతికి నూత
గౌరవంబున కేక కారణం బున్నతస్థిరగుణమణుల కాకరము హృదయ
సంతోషమునకు సంజనకంబు భార్యయ చూవె భర్తకు నొండ్లుగావు ప్రియము

ఆ. లెట్టిఘట్టములను నెట్టియాపదలను, నెట్టితీఱములను ముట్టఁబడిన
వంత లెల్లఁ బాయు నింతులఁ బ్రజలను, నొనరఁ జూడఁ గనినజనుల కెందు. 85

వ. మఱియు భార్య పురుషునం దర్ధం బగుటంజేసి పురుషునకు మున్న పరేత యైన
పతివ్రత పరలోకంబునం దనపురుషుం గూడఁ దదాగమనంబు ప్రతీక్షించు
చుండుఁ బురుషుండు మున్న పరేతుం డైనఁ బదంపడి తానును బరేత యై
తనపురుషుం గూడ నరుగునట్టిభార్య నవమానించుట యధర్మంబు మఱియునుం
బురుషుండు భార్యయందుఁ బ్రవేశించి గర్భంబునఁ బుత్రుం డై తాన యుద్భ
విల్లుఁ గావున నట్లా దట్లా త్మసంభవసి యనునిది యాదిగాఁ గలవేదవచనంబుల
యందును జనకుండును బుత్రుండును ననుభేదంబు లేదు. 86

క. వినుఁ గార్హపత్య మనున,య్యనలము విహరింపఁబడి తదాహవనీయం
బన వెలుఁగునట్ల వెలుఁగును, జనకుఁడు దాఁ బుత్రుఁ డై నిజద్యుతితోడన్. 87

క. తాన తననీడ నీళ్లుల,లో నేర్పడఁ జూచునట్లు లోకస్తుత త
త్సూనుఁ జనకుండు సూచి మ,హానందముఁ బొందు నతిశయప్రీతిమెయిన్. 88

---

1 దక్కఁగ.

వ. పున్నామో నరకాత్త్రాయత ఇతి పుత్త్ర యనువేదవచనంబు గలదు గావునఁ
బుణ్యాచారుం డయినపుత్త్రుం డుభయపక్షంబులవారి నుద్ధరించుఁ గావున. 89

క. నీపుణ్యతనువువలనన, యీపుత్త్రకుఁ డుద్భవిల్లి యెంతయు నొప్పున్
దీపంబువలన నొండొక, దీపము [1]ప్రభవించినట్లు తేజం బెసఁగన్. 90

మ. విపరీతప్రతిభాష లేమిటికి సుర్వీనాథ యీపుత్త్రగా
త్రపరిష్వంగసుఖంబు సేకొనుము ముక్తాహారకర్పూరసాం
ద్రపరాగప్రసరంబుఁ జందనముఁ జంద్రజ్యోత్స్నయుం బుత్త్రగా
త్రపరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే. 91

క. అనఘుఁడు వంశకరుం డై, పెనుపున నీసుతుఁడు వాజపేయంబులు నూ
ఱొనరించు నని సరస్వతి, [2]వినిచె మునులు వినఁగ నాకు వినువీథిదెసన్. 92

క. భూరిగుణు నిట్టికులవి,స్తారకు దారకు నుదారధర్మప్రియ ని
ష్కారణము తప్పఁ జూడఁగ, సారమతీ చనునె నాఁటిసత్యము [3]గలుగన్. 93

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికంటె సూనృత
వ్రత యొక[4]బావి మేలు మఱి బావులు నూఱిటికంటె నొక్కస
త్కృతు వది మేలు తత్కృతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృత[5]వాక్యము మేలు సూడఁగన్. 94

క. వెలయంగ నశ్వమేధం,బులు వేయును నొక్కసత్యమును నిరుగడలం
దుల నిడి [6]తూఁపఁగ సత్యము, వలనన ములు [7]సూపు గౌరవంబున పేర్మిన్. 95

తే. సర్వతీర్థాభిగమనంబు సర్వవేద, సమధిగమము సత్యంబుతో సరియుఁ [8]గావ
యెఱుఁగు మెల్లధర్మంబుల కెందుఁ బెద్ద,యంద్రు సత్యంబు ధర్మజ్ఞు లైన[9]మునులు.

క. కావున సత్యము మిక్కిలి, గా విమలప్రతిభఁ దలఁచి కణ్వాశ్రమసం
భావితసమయస్థితి దయఁ, గావింపుము గొడుకుఁ జూడు కరుణాదృష్టిన్. 97

క. పుత్త్రవరుఁ డైనవిశ్వా,మిత్రునకుఁ బవిత్ర యైనమేనకకుఁ స
త్పుత్త్రి నయి బొంకు వలుకఁగ, ధాత్రీతలనాథ [10]యంతధర్మేతరనే. 98

వ. అనిన శకుంతలపలుకులు సేకొన నొల్లక దుష్యంతుం డి ట్లనియె. 99

క. *ఏ నెట నీ వెట సుతుఁ డెట, యే నెన్నఁడు దొల్లి చూచి యెఱుఁగను నిన్నున్
మానిను లసత్యవచనలు, నా నిట్టు లసత్యభాషణం బుచితంబే. 100

---

1 ముట్టించి; పుట్టించి. 2 వినిపించెను మునులు వినఁగ. 3 గలఁగున్. 4 వాపి మేలు మఱి వాపులు. 5 మెంతయు. 6 తూచ్చఁగ. 7 సూపె. 8 గావు, ఎఱుఁగు. 9 వారు. 10 యింత.

*"క. వనకన్యక యఁట నే నఁట. వనమున గాంధర్వమున వివాహం బఁట నం, దనుఁ గనె నఁట మఱిచితి నఁట, వినఁగూడునె యిట్టిభంగి విపరీతోక్తుల్." ఈపద్య మాదిపర్వమున నున్నదని అప్పకవి వ్రాసియున్నాఁడు ఐనచో నిచ్చోఁచన యుండఁబోలు.

క. పొడువునఁ బ్రాయంబునఁ గడుఁ, గడిఁదిబలంబునను జూడఁగా నసదృశు నీ
కొడు కని యీతని నెంతయు, నెడమడుగుగఁ జూపఁ దెత్తె యిందఱు నగఁగాన్.

వ. ఇట్టిలోకవిరుద్ధంబుల కే మోడుదు మయుక్తంబు లయినపలుకులు వలుకక నీ
యాశ్రమంబునకుం బొమ్మనిన శకుంతల యత్యంతసంతాపితాంతఃకరణ యై 102

మథ్యాక్కర. తడయక పుట్టిననాఁడ తల్లిచేఁ దండ్రిచే విడువఁ
బడితి నిప్పుడు పతిచేతను విడువఁబడియెదనొకొక్క
నుడువులు వేయు నిం కేల యిప్పాటినోములు దొల్లి
కడఁగి నోఁచితిని గా కేమి యనుచును గండె డెందమున. 103

వ. ఇట్లు దద్దయు దుఃఖించి విగతాశయై బోరనఁ దొరఁగుబాష్ప[1]జలంబు లందంద
యొత్తికొనుచు నింక దైవంబ కాని యొండుశరణంబు లేదని యప్పరమపతివ్రత
తనయుం దోడ్కొని క్రమ్మఱి పోవ నున్నయవసరంబున. 104

చ. గొనకొని పీఁడు నీకును శకుంతలకుం బ్రియనందనుండు నే
కొని భరియింపు మీతని శకుంతల సత్యము వల్కె సాధ్వి స
ద్వినుత మహాపతివ్రత వివేకముతో ననె దివ్యవాణి దా
వినిచె ధరాధినాథునకు విస్మయ[2]మందఁగఁ దత్సభాసదుల్. 105

వ. ఇట్లల్ల వారలకు నతిహర్షంబుగా శకుంతలపతివ్రతాత్వంబును సత్యంబును భర
తోత్పత్తియుఁ బ్రశంసించు వేలుపులపలుకు లతివ్యక్తంబు లయి యాకాశంబు
వలన వీతెంచిన విని దుష్యంతుండు సభాసదులు విన ని ట్లనియె. 106

తే. ఏను నీయింతియునుగాని యెఱుఁగ రన్య, లర్థిఁగణ్వమహాముని యాశ్రమంబు
నందు గాంధర్వవిధివివాహమునఁ గరము, నెమ్మిఁ జేసిన దీనిఁ బాణి[4]గ్రహణము.

తే. అన్య లెఱుఁగమిఁ జేసి లోకాపవాద, భీతి నెఱిఁగియు నిత్తన్విఁ బ్రీతి దప్పి
యెఱుఁగ నంటిని నిందఱు కిప్పుడెఱుఁగఁ, జెప్పె నాకాశవాణి యచ్చెరువుగాఁగ.

వ. అని మహానురాగంబునం గొడుకు నెత్తికొని హర్షపులక లెసఁగ నాలింగనంబు
నేసి శకుంతలామహాదేవి నతిప్రణయగౌరవంబున సంభావించి యాపరాజ్యంబు
నకు భరతు నభిషిక్తుంజేసి పెద్దకాలంబు రాజ్యసుఖంబు లనుభవించి తనరాజ్య
భారం బంతయు భరతుం బూన్చి దుష్యంతుండు దపోవనంబున కరిగిన. 109

చ. భరతుఁ డశేషభూభువనభారధురంధరుఁ డై వసుంధరం
బరఁగి యనేకయాగములఁ బాయక భాస్కరజహ్నికన్యకా
సురుచిరతీరదేశముల సువ్రతుఁ డై యెసరించి భూరిభూ
సురులకు నిచ్చె దక్షిణలు శుద్ధసువర్ణ[5]గవాశ్వహస్తులన్. 110

వ. మఱియు నతీతానాగతు లైననిజవంశంబున రాజుల కెల్ల వంశకర్తయయ్యె నట్టి
భరతునకుఁ గైకేయి యైనసునందకు భుమన్యుండు పుట్టె వానికి దాశార్హాపుత్త్రి

---

1 కణం. 2 మందిరి త. 3 తన్వి. 4 గ్రహంబు. 5 గవాశ్వరత్నములన్.

యైనవిజయకు సుహోత్రుండు పుట్టె వానికి నిక్ష్వాకుకన్య యైనసువర్ణకు హస్తి పుట్టె నతనిపేరం గౌరవ్యరాజధాని యైననగరంబు హస్తిపురంబు నాఁ బరఁగె నట్టిహస్తికిం ద్రిగర్తరాజపుత్రి యైనయశోధరకు వికుంఠనుండు పుట్టె వానికి దాశార్హాపుత్రి యైనవసుదేవకు నజమీఢుండు పుట్టె నయ్యజమీఢునకుఁ గైకేయియు గాంధారియు ఋక్షయు ననుమువ్వురుస్త్రీలకు. 111

క. బలయుతులు నూటయిరువది, నలుపురు సుతు లుద్భవిల్లి నానాదేశం
బులకుఁ బతులైరి మఱి వా,రలలో సంవరణుఁ డఖిలరాజోన్నతుఁ డై. 112

క. అలఘుఁడు పౌరవకులవ,ర్ధనుఁ డద్దిననాథతనయఁ దపతి వివాహం
బొనరంగ నయ్యె నిరువుర,కును వంశకరుండు పుట్టెఁ గురుఁ డున్నతుఁ డై. 113

వ. వానిపేరం గురుక్షేత్రంబునాఁ బరఁగె నట్టికురునకు 'దాశార్హాయైనశుభాంగికిని విదూరథుండు పుట్టె వానికి మాధవియయినసంప్రియకు ననశ్వుండుపుట్టెనయ్య నశ్వునకు' మాగధియైన[1]యమృతకుం బరీక్షితుండు పుట్టె వానికి బహుదానసుత యయినసుయశకు భీమసేనుండు పుట్టె వానికిం గైకేయియయినకుమారికిఁ బ్రతి శ్రవసుండు పుట్టె వానికిఁ బ్రతీపుఁడు పుట్టెఁ బ్రతీపునకు [2]శిబిపుత్రి యయిన సునందకు దేవాపి శంతను బాహ్లీకు లనఁగా మువ్వురు పుట్టి రందు దేవాపి బాల్యంబునంద తపోవనంబున కరిగిన శంతనుండు రాజయ్యె వానికి గంగాదేవికి దేవవ్రతుం డైనభీష్ముండు పుట్టె మఱి యాశంతనునకు యోజనగంధి యయిన సత్యవతికిం జిత్రాంగద విచిత్రవీర్య లనంగా నిద్దఱు గొడుకులు పుట్టి రందుఁ జిత్రాంగదుండు బాల్యంబున గంధర్వనిహతుం డయిన వానికిం గొండుకవాని విచిత్రవీర్య రాజ్యాభిషిక్తుం జేసి భీష్ముండు కాశీరాజదుహితల నంబికాంబాలిక లనువారి నిద్దఱ విచిత్రవీర్యునకు వివాహంబు సేసిన * 114

చ. అతిశయరూపయౌవన[3]గుణాధికసుందర మైనయాసతీ
ద్వితయమునందు సంతతరతిక్రీ వివశుం డయి రాజకృత్యముల్
మతి నొకనాఁడుఁ జేయ కహిమద్యుతితేజుఁడు రాజయక్ష్మబా
ధితుఁ డయి దేవలోక[4]సుదతీప్రియుఁ డయ్యె విచిత్రవీర్యుఁడున్. 115

వ. అంత బాహ్యాంతిసంతానవిచ్ఛేదంబుగా వచ్చిన సత్యవతీనియుక్తుం డై సకలధర్మ వేదవిభాగకర్తయైన కృష్ణద్వైపాయనుండు దేవరన్యాయంబున నంబికయందు ధృతరాష్ట్రుని నంబాలికయందుఁ బాండురాజును నంబికాపరిచారికయందు విదురునిం బుట్టించిన నందు ధృతరాష్ట్రునకు గాంధారికి వ్యాసవరప్రసాదంబున దుర్యోధనుం డాదిగా నూర్వురు గొడుకులు పుట్టిరి పాండురాజునియోగంబునఁ గుంతీమాద్రులకు ధర్మానిలశక్రాశ్వినుల ప్రసాదంబున ధర్మజభీమార్జునకులసహదేవు లనంగా

---

1 సుబలకుం. 2 భీమసేనపుత్రి. *నామమాల భిన్నభిన్నము. 3 విహారవిభాసిను లై స. 4 సుగతి.

నేవురు గొడుకులు పుట్టి రయ్యేవురకుం బాంచాలి ధర్మపత్ని యయ్యె దాని
యందు ధర్మరాజునకుఁ బ్రతివింధ్యుండును భీమసేనునకు శ్రుతసోముండును నర్జు
నకు శ్రుతకీర్తియు నకులునకు శతానీకుండును సహదేవునకు శ్రుతసేనుండును
ననఁ బంచోపపాండవులు పుట్టిరి మఱి ధర్మరాజునకు స్వయంవరలబ్ధ యైనదేవిక
యనుదానికి యౌధేయుండు పుట్టె భీమసేనునకు జరంధరకు సర్వగుండు పుట్టె
నర్జునునకు సుభద్రకు నభిమన్యుండు పుట్టె నకులునకుఁ జైద్య యయినకరేణు
మతికి నిరమిత్రుండు పుట్టె సహదేవునకు స్వయంవరలబ్ధ యైనవిజయకు సుహో
త్రుండు పుట్టె మఱియు భీమసేనునకు హిడింబకు ఘటోత్కచుండుపుట్టె నిప్పా
టం బాండవపుత్త్రు లైనపదునొక్కండ్రయందును వంశకరుం డైనయభిమన్యునకు
విరాటపుత్త్రి యయినయుత్తరకుం బరీక్షితుండు పుట్టె. 116

క. అతనికి ననంతపుణ్యా, న్విత యనఁ దగుమాద్రవతికి నీ వఖిలజగ
న్నుత జనమేజయ పుట్టితి, ధృతిఁ బాండవవంశమునకుఁ దేజం బెసఁగన్. 117

వ. మఱియు నీకును వపుష్టమకును శతానీకశంకుకర్ణులు పుట్టి రందు శతానీకునకు
వైదేహికి నశ్వమేధదత్తుండు పుట్టె. 118

క. వీ రై లులుఁ బౌరవులును, భారతులును గౌరవులును బాండవులు ననఁ
వీరు లయి పరఁగి రి[1]ది నయ, పారగ భవదీయవంశపరిపాటి మెయిన్. 119

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 120

క. నరవరుఁ డగుశంతనున క,మరనదికిని నెట్లు సంగమం బయ్యె మహా
పురుషుండు భీష్ముఁ డె ట్లయ్యెరువురకును బుట్టె దీని నెఱిఁగింపు [2]మొగిన్. 121

వ. మఱి పాండవధార్తరాష్ట్రసంభవంబును సవిస్తరంబుగా విన వలతుం జెప్పు
మనిన వానికి వైశంపాయనుం డి ట్లని చెప్పెఁ దొల్లి యిక్ష్వాకువంశంబున మహా
భిషుం డనువాఁడు పుట్టి మహాధర్మశీలుం డై యశ్వమేధసహస్రంబును రా జ
సూయశతంబునుం జేసి యింద్రాదిదేవతలం దనిపి దేవలోకంబునకుం జని
యందు దేవర్షిగణంబులతోఁ బితామహుం గొల్చు చున్న యవసరంబున గంగా
దేవి స్త్రీరూపధారిణి యయి బ్రహ్మసభకు వచ్చిన. 122

తే. ఊరుమూలమేర్పడఁగనయ్యువిదవలువ, దొలఁగె ననిలంబుచేత విధూతమగుచు
నమరు లెల్లఁ బరాఙ్ముఖు లైరి దాని, సాభిలాషుఁ డై చూచె మహాభిషుండు. 123

ఆ. దాని నెఱిఁగి కమలయోని వానికిఁ గర, మల్గి మర్త్యయోనియందుఁ బుట్టు
మనుచు శాప మిచ్చె నొనరంగ వాఁడును, గరము [3]భీతిఁ గరయుగంబు మొగిచి.

వ. మర్త్యలోకంబున రాజర్షివంశంబులలోనఁ బుణ్యచరిత్రుండు ప్రతీపుండ కావున
వానికిం బుత్త్రుండ వై జన్మించెద నొరులయందు జనింప నోప నని కమలభవు

---

1 వినయ...మహిత్. 2 తగత్. 3 వెఱచి.

ననుమతంబు వడసె గంగయు నమ్మహాభిషునిమహానుభావంబును రూపసౌందర్యం
బులును దనయందలియభిలాషయు నెఱింగి తానును మనోజబాణబాధితయయి
వానిన తలంచుచు మర్త్యలోకంబునకు వచ్చునది యెదుర. 125

క. అనిమిషలోకవియోగం,బున దుగ్ధితు లయి వసిష్ఠమునివరుశాపం
బున వచ్చువారి వసువుల, నెనమండ్రం గాంచి గంగ యెంతయుఁ [1]బ్రీతిన్. 126

క. [2]ద్యుతి దఱిఁగి [3]నిజనియోగ,చ్యుతిఁ బొందను మీకు నొండుచోటికి నరుగం
గత మేమి యనిన విని య,య్యతివకు సురనదికి నిట్లు లని రవ్వసువుల్. 127

వ. ఏము వసిష్ఠమునివరుశాపంబునంజేసి మర్త్యలోకంబునం[4]దెయ్యేనియు నొక్క
పుణ్యవతి యైనస్త్రీయందు జన్మింపం బోయెద మని దుగ్ధించి తమశాపప్రకా
రంబు గంగాదేవికి నెఱింగించి యే మొండుచోట జన్మింప నోపము నీయందు
బుట్టెదము మఱి మహాభిషుండు ప్రతీపునకు శంతనుం డై పుట్టెడుఁ గావున
వానికి నీకును సమాగమం బగు మాజన్మంబునకు నిమిత్తం బౌతండ యగు
ననిన విని గంగ సంతసిల్లి యి ట్లనియె. 128

క. నా కభిమతంబు నిట్టిద, మీకును నుపకార మగు సమీహితబుద్ధిం
జేకొని చేసెద మీర ల,శోకస్థితి నుండుఁ డనుచు సురనది కరుణన్. 129

వ. వసువులకు మనఁగ్రియంబుగాఁ బల్కిన విని వారును గంగయనుగ్రహంబువడసి
నీవు మాకు నుపకారంబు నేయ నోపుదేని నేము నీకుఁ గ్రమక్రమంబునం బుట్టి
నప్పుడ మమ్ము నీళ్లనైచుచు మర్త్యలోకంబునం బెద్దకాలం బుండకుండునట్లుగా
జేయునది మాకు వసిష్ఠమహాముని యనుజ్ఞయు నిట్టిద యనిన గంగయు నట్ల
చేయుదు మఱి మీ రెల్ల స్వర్గతు లైన నాకొక్కకొడుకు దీర్ఘాయుష్మంతుండై
యుండెడువిధం బె ట్లనిన దానికి వసువు లి ట్లనిరి. 130

క. మాయం దొకొక్కకొళ్లతు, రీయార్థముఁ దాల్చి శుభచరిత్రుం డై దీ
ర్ఘాయుష్యం డష్టమవసు, వాయతభుజుఁ డుండు నీకు నాత్మోద్భవుఁ డై. 131

వ. అని యిట్లు గంగావసువు లొండొరులు సమయంబుసేసికొని చని రంత నిక్కడ.

క. వీరుఁడు ప్రతీపుఁ డఖిల,క్ష్మారాజ్యసుఖములఁ దనిసి మానుగ గంగా
తీరమునఁ దపము నేయుచు, భారతకులుఁ డుండె ధర్మపరుఁ డై నిష్ఠన్. 133

వ. ఇట్లు యమనియమవ్రతపరాయణుం డై యున్న వానికిం బ్రత్యక్షుం బై యొక్క
నాఁడు. 134

ఉ. గంగ నిజాంగదీప్తి లెసఁగం జనుదెంచి లతాంగి [5]సంగతో
త్తుంగపయోధరద్వితయతోయరుహా[6]నన చారునేత్ర ది
వ్యాంగన యై ప్రతీపవసుధాధిపుశాలవిశాలదక్షిణో
త్సంగమునందు మన్మథవశంబున నుండెఁ గరంబు లీలతోన్. 135

---

1 గరుణన్. 2 ధృతి. 3 నైజ; దివిజ. 4 దెండేనియు. 5 సంతతో. 6 యత.

వ. ప్రతీపుండును దానిం జూచి యచ్చెరు వంది నీ వెందులదాన విట్లేల నాకుఱు
వెక్కి తనిన నది యి ట్లనియె. 136

ఆ. ఏను జహ్నుకన్య నింద్రసమాన నీ, సద్గుణావళులకు సంతసిల్లి
భానుతేజ నీకు భార్య గా వచ్చితి, నిష్టమునఁ బరిగ్రహింపు నన్ను. 137

చ. అనినఁ బ్రతీపుఁ డి ట్లనియె నంబురుహానన యగ్ని సాక్షికం
బునఁ బరిణీత యైనసతిఁ బొల్పుగ నొక్కతఁ గాని యన్యలఁ
మనమునఁ నేనియుం దలఁప మానిని యిట్టిజితాత్ము నన్ను ని
ట్లని పలుకంగ నీ కగునె యన్యులఁ బల్కినయట్ల బేల వై. 138

వ. మఱి యదియునుం గాక స్త్రీభాగం బయిన డాపలికుఱు వెక్కక పురుషభాగంబై
పుత్త్రారోహణయోగ్యం బైననావలపలికుఱు వెక్కిది గావున నాపుత్త్రునకు
భార్య వగు మనిన నదియు నట్ల చేయుదు నని యదృశ్యయయ్యె నంతం బ్రతీ
పుఁడును బుత్త్రార్థి యై సకలతీర్థంబులయందు సునందాదేవియుం దానును వేద
విహితవ్రతంబులు సలుపుచుఁ బెద్దకాలంబు దపంబు నేసిన. 139

ఆ. అధికపుణ్యమూర్తు లైనయయ్యిరువుర, కమరనిభుఁడు కారవాన్వయంబు
వెలుఁగు చుండఁ బుట్టె వీరాగ్రగణ్యుండు, సంతతార్థదాని శంతనుండు. 140

వ. ఇ ట్లుదయించి పెరిఁగి సంప్రాప్తయౌవనుం డైనకొడుకుం జూచి ప్రతీపుండు
తనకు నక్షయపుణ్యలోకంబులు గలిగె నని సంతసించి సకలరాజ్యభార ధౌరేయుఁ
గా నభిషిక్తుం జేసి కొడుకున కి ట్లనియె. 141

మధ్యాక్కర. తనుమధ్య దా నొక్కకన్యక సురనదీతటమున నన్నుఁ
గనిన నక్కన్యకఁ జూచి నీ విట్టికమనీయరూప
వొనర నాసుతునకు భార్య వగు మన్న నొడఁబడి యియ్య
కొనియెఁ గావున దానిఁ దగ వివాహ మగుము నెయ్యమునను. 142

వ. మఱి యక్కోమలికులగోత్రనామంబు లడుగక దానియిష్టంబు సలుపు మని
కొడుకుం బంచి ప్రతీపుఁడు తపోవనంబునకుం జనియె నీట శంతనుండు రాజ్యంబు
సేయుచు నొక్కనాఁడు మహాధనుర్ధరుం డై మృగయావినోదంబులఁ దగిలి
యొక్కరుండును వనస్థులోఁ గ్రుమ్మరువాఁ డనిలాలోలకల్లోలమాలాస్ఫాలన
సముచ్చలజ్జలకణాసారశిశిరశిశిరం బగు చున్న గంగాపులినతలంబున. 143

క. తరళాయతలోచన న,త్యురుకుచఁ దేజోభిరామ నుత్తమదివ్యాం
బరమాల్యమణిమయాలం,కరణోజ్జ్వలవేష నొక్కకన్యకఁ గనియెన్. 144

చ. కని వనకన్యయో దనుజకన్యకయో భుజగేంద్రకన్యయో
యనిమిషకన్యయో యిది వియచ్చరకన్యకయో యపూర్వ మీ

వనమున కిట్టు లేకతమ వచ్చునె మానవకన్య యంచు న
య్యనఘుఁడు దానిఁ జిత్తమున నాదట వోవక చూచెఁ బ్రీతితోన్. 145

వ. అదియు నమ్మహీపతిరూపయౌవనసౌందర్యవిలాసంబుల కోటువడి మహానురాగం
బున వానిన చూచు చున్నంత- 146

క. ఇరువురు నొండొరులఁ గడు, సురుచిరముగఁజూచువాఁడిచూడ్కులుదనకుఁ
శరములుగాఁ గొని యేసెను, మరుఁ డయ్యిరువుర మనోభిమానచ్యుతిగాన్. 147

వ శంతనుండు దానిం జూచి నీ వెందులదాన వి ట్లేల యేకతంబ యున్నదాన వని
యడుగ నోడి మిన్నక యున్న నాతండు తనయందు దృఢానురాగుం డగుట
యెఱింగి యది యి ట్లనియె. 148

క. భూనాథ నీకు భార్యం, గా నన్నుఁ బరిగ్రహింపఁ గడుకొని యిష్టం
బేని సమయంబు సేయుము, మానుగ నా కిష్ట మయినమార్గముఁ బ్రీతిన్. 149

గంగాశంతనులసమయము.

వ. అది యె ట్లంచేని యే నెద్ది నేసినను దానికి నొడంబడి వారింప కుండను నన్ను
నప్రియంబులు వలుకక యుండను వలయు నట్లైన నీకు భార్య నై యభిమత
సుఖంబు లొనరింతు నటు గాక నీ వెప్పుడేని నన్ను నప్రియంబులు వలుకు దప్పుడ
నిన్నుఁ బాసిపోదు ననిన శంతనుండు నొడంబడి దానింబరిగ్రహించె గంగయు
మనుష్యస్త్రీరూపధారిణి యై వాని కిష్టోపభోగంబులు సలుపు చుండె నంత. 150

సీ. వరుణుఁ డాదిగఁ గలవసువులు దోడ్తోన పుట్టుచు నున్న నప్పాలఁతి వారి
[1]నల్లన పుట్టినయప్పుడ కొనిపోయి నిర్దయ యై గంగనీరిలోన
[2]వైచిన నెఱిఁగి యవ్వసుమతీనాథుండు తనయుల నిట్లుల దయయు లేక
గంగలో వైచెదు కడునధర్మం బేల చేసెదు [3]నా నోడుఁ జెలువ దన్నుఁ
ఆ బాసి పోవు ననియుఁ బలుకక యెప్పటి, యట్ల నెమ్మి నుండు నంతఁ బుట్టెఁ
దనయుఁ డష్టముండు దల్లిదండ్రుల కతి, ప్రీతియును ముదంబుఁ బెరుఁగుచుండ.

వ. అక్కొడుకుం జూచి పుత్త్రమోహంబునఁ జంప నీ నోపక శంతనుండు గంగ
కి ట్లనియె. 152

క. పడయంగ రానికొడుకులఁ, గడుఁ బలుపురఁ బడసి పుత్త్రఘాతిని వై తీ
కొడుకు నుదయార్కతేజుని, విడువఁగ నే నోప ననుచు వేడుకతోడన్. 153

వ. దాని నప్రియంబులు వలికి వారించిన నదియుం దొల్లి చేసినసమయంబు దలంచి
నీతోడిసంగతి నాకు నింతియ యేను బుణ్యజలప్రవాహ[4]పవిత్రతతిం ద్రిభువన
పావని యనం బరఁగినగంగఁ జూ మ్మీవసువులు వసిష్ఠుశాపంబున వసుమతిం బుట్టు

---

1 నెల్లఁ బుట్టిన యప్పు డల్లన కొని. 2 పైచుట యెఱిఁగియు వసు. 3 నావుడుఁ. 4 పవిత్రీకృత త్రిభువనపావని యైనగంగఁ.

చుండి యే మొండుచోట జన్మింప నోపము నీయంద పుట్టెదము మర్త్యంబునం
బెద్దకాలం బుండ కుండ మమ్ము ముక్తులం జేయు మని నన్నుం బ్రార్థించిన దేవ
హితార్థంబు మనుష్యస్త్రీరూపంబు దాల్చి నీవలన వసువులం బుట్టించితి దీన
నీకుం బుణ్యలోకంబు లక్షయంబు లగు మఱియు నియ్యష్టమపుత్రుండు వసు
ప్రలయం బొక్కొక్కళ్లఁ 1చతుర్థార్ధంబులు వాల్చి సకలధర్మమూర్తి యయి పుట్టిన
వాఁడు లోకహితార్థంబుగా మర్త్యంబునం బెద్దకాలం బుండు ననిన గంగకు
శంతనుం డి ట్లనియె. 154

క. వసువు లనువా రవేత, వ్యసనులు దేవతలు లోకవంద్యులు వారిక్
వసుమతిఁ బుట్టఁగ శాపము, వసిష్ఠముని యేల యిచ్చె వారిజనేత్రా. 155

వ. మఱి వసువులు పుట్టుచు స్వర్గంబునకుం జనుటయు నీయష్టమవసువు మర్త్యం
బునం బెద్దకాలం బునికియు నేమికారణం బని యడిగిన వానికి గంగ యిట్లనియె.

చ. అతులతపంబునన్ వరుణుఁ డన్మునిచే బహుపుణ్యకర్మసు
స్థితిఁ బ్రభవింపఁగాఁబడినదివ్యమునీంద్రుఁ డశేషలోకపూ
జితుఁడు వసిష్ఠుఁ డాశ్రమముఁ జేసి తపం బొనరించె బ్రహ్మస
మ్మితుఁ డురురత్నరాజితసుమేరుమహీధరకందరంబునన్. 157

వ. మఱియు దక్షప్రజాపతిపుత్రి యయినసురభికిం గశ్యపునకుం బుట్టిననందిని దనకు
హోమధేను వయి కోరినవస్తువులు గురియు చుండఁ దపంబు సేయు చున్న
వసిష్ఠునాశ్రమంబునకు వసువు లెనమండ్రును భార్యాసహితులై క్రీడార్థంబు
వచ్చి వసిష్ఠహోమధేనువుం జూచి దానిశీలంబునకు విస్మయం బందుచున్న చో
నం దష్టమవసుభార్య పతి కి ట్లనియె. 158

ఆ. దీనిపాలుద్రావి మానవుల్ పదియువే, లేండ్లు జరయు రుజయు నెఱుఁగ కమర
భావమున సుఖంబు జీవింతు రటె దీని, నేలఁ గనినవాఁడ వొందుఁ బెద్ద. 159

వ. మర్త్యలోకంబున నుశీనరపతికూఁతురు జితవతి యనుకోమలి నాప్రియసఖి యే
నెప్పుడు దానికిఁ బ్రియంబు గోరుచుండుదు నిమ్మొదవు నమ్ముదిత కిచ్చి పుత్త
మనినఁ బ్రణయినివచనంబుల కనుగుణంబుగాఁ బ్రభాసుండు నిజభ్రాతృచోదితుం
డయి వసిష్ఠహోమధేనువుం బట్టికొని పోయిన నమ్మునియుఁ దనహోమ
ధేనువుం గానక వనంబెల్లఁ గలయ రోసి తనయోగదృష్టిం జూచి వసువులు
గొనిపోక యెఱింగి. 160

ఆ. మనుజయోనిఁ బుట్టుఁ డని వారి కప్పుడు, కోప మడర మునియు శాప మిచ్చె
భయము వొంది వివశు లయి వచ్చి వారును, వినయ మొనర నిట్టులనిరి మునికి.

వ. నీవు ధర్మమూర్తివి మాచేసినయజ్ఞానంబు సహించి మర్త్యంబునం బెద్దకాలం
బుండ కుండ మా కనుగ్రహింప వలయు నని ప్రార్థించిన నమ్ముని ప్రసన్నుం

1 చతుర్థాంశంబులు.

డయి మీకోరినయట్ల యగు నష్టమును డయినయీప్రభాసుండు పెద్దయు నప
రాధంబుఁ జేసెం గావున వీఁడు మర్త్యలోకంబునం బెద్దకాలం బుండు నన
పత్యుండు నగుననియె నని గంగాదేవి తనస్వరూపంబుఁజూపి వసూత్పత్తియు స్వర్గ
గమననిమిత్తంబును గాంగేయజన్మస్థితియునుం జెప్పి దేవవ్రతుం డయినయిక్ష్వా
కారుండు పెఱుఁగునంతకు నాయొద్దన యుండెడు మని శంతను నొడంబఱిచి
కొడుకుం దోడ్కొని యరిగిన విస్మయంబంది శంతనుండు దానితోడియిష్టోప
భోగంబులం బెద్దకాలంబు సనిన నల్పకాలంబకా వగచుచు హస్తిపురంబునకు
వచ్చి. 162

మ. తన కాజ్ఞావశవర్తు లై మహి సమస్తక్షత్త్రివంశేశు లె
ల్లను భక్తిం బని సేయు చుండఁగ విశాలం బైనసత్కీర్తి ది
గ్వనితాహారకదామలీల వెలుఁగఁ వారాశిపర్యంతభూ
జనరక్షాపరుఁ డయ్యె శంతనుఁడు రాజ్యద్రాజధర్మస్థితిన్. 163

వ. ఇట్లు లోకం బెల్లఁ దనధర్మమార్గంబ పొగడు చుండ సుఖం బుండి యాతం
డొక్కనాఁడు మృగయావ్యాజంబున గంగాసమీపంబునం జనువాఁడు దన్నుం
బాసి తనుత్వంబుఁ దాల్చినట్లు గడునల్పప్రవాహం బై యున్న దాని గంగానదిం
జూచి యిది యేమినిమిత్తంబో యనుచుం గొండొకనేల యరిగి. 164

తరలము. కనియె ముందట నమ్మహీపతి గాంగసైకతభూములం
బనుగొనఁ ధను వభ్యసించుచు బాణసంహతి [1]సేతుగా
ఘనముగా నమరాపగౌఘముఁ గట్టియున్న కుమారు న
త్యనఘు నాత్మసమాను నాత్మజు నాపగేయు మహాయశున్. 165

వ. కని పుట్టిననాఁడ చూచినవాఁడు గావున నప్పు డెఱుంగనేరక విస్మయాకులిత
చిత్తుం డయి యుండెఁ గుమారుండు నాతనిం జూచి తండ్రిగా నెఱుంగ
నేరకయు నిసర్గస్నేహమోహితుండు నయి యుండె నంత. 166

గంగ భీష్మునిం దెచ్చి శంతనున కిచ్చుట.

తే. దివ్యభూషణాలంకృతదేహుఁ డైన, కొడుకువలపలిచే యూఁది [2]కోమలాంగి
దివ్యనది ప్రీతితోఁ జనుదెంచి పతికిఁ, జూపి భూనాథ వీఁడు నీసూనుఁ డనియె. 168

వ. మఱియు.

సీ. సాంగంబు లగుచుండ సకలవేదంబులు సదివె వసిష్ఠుతో సకలధర్మ
శాస్త్రాదిబహువిధశాస్త్రముల్ శుక్రబృహస్పతుల్ నేర్చినయట్ల నేర్చెఁ
బరమాస్త్రవిద్య నప్పరశురాముం డెంత దఱుఁ డంతియ కడుదఱుఁ డయ్యె
నాత్మవిజ్ఞానంబునందు సనత్కుమారాదులయట్టిఁడ యనఘమూర్తి

ఆ. కొప్పుగొనుము వీని నుర్వీశ యని సుతు, నిచ్చి గంగ సనిన నెఱిఁగి తనయు
నెమ్మిఁ దోడుకొనుచు నిధిఁ గన్న వేదయ, పోలె సంతసిల్లి భూవిభుండు. 169

---

1 సేతు (వ్యక్తి) నక్ష. 2 కొని లతాంగి,

వ. తనపురంబునకు వచ్చి సకలరాజన్యప్రధానసమక్షంబున గాంగేయునకు యౌవ
రాజ్యాభిషేకంబు సేసి కొడుకుతోడివినోదంబులం దగిలి నాలుగు వత్స
రంబు లనన్యవ్యాపారుం డై యుండి యొక్కనాఁడు యమునాతీరంబున వేఁట
లాడుచుఁ గ్రుమ్మరువాఁ డపూర్వసురభిగంధం బాఘ్రాణించి దానివచ్చినవల
నారయుచు నరిగి యమునాతీరంబున. 170

క. కనకావదాతకోమల,తనులతఁ దనుమధ్యఁ గమలదళనేత్రను యో
జనగంధి నవనినాథుఁడు, గనియెను సురకన్యవోనికన్నియ నంతన్. 171

ఉ. దానిశరీరసౌరభము దానివిలోలవిలోకనంబులున్
దానిమనోహరాకృతియు దానిశుచిస్మితవక్త్రకాంతియున్
దానివిలాసముం గడుముదంబునఁ జూచి మనోజబాణసం
తానహతాత్ముఁ డై నృపతి దానికి ని ట్లనియెం బ్రియంబునన్. 172

ఉ. ఎందులదాన వేకతమ యియ్యమునానది నోడ[1]సల్పుచున్
సుందరి నీకు నున్కి యిది చూడఁగఁ దా నుచితంబె నావుడున్
మందమనోజ్ఞహాసముఖమండల మెత్తి మృగాక్షి చూచి సం
క్రందనసన్నిభున్ నృపతిఁ గన్యక యి ట్లని పల్కెఁ బ్రీతితోన్. 173

వ. ఏను దాశరాజుకూఁతురఁ దండ్రినియోగంబున నిక్కార్యంబు ధర్తార్థంబు
సేయు చుండుదు ననిన దాని యభినవరూపసౌందర్యంబులు దొల్లియు విని
యెఱింగినవాఁడై యకోమలిం గామించి దాశరాజుకడకుం జని తనయభి
ప్రాయం బెఱింగించిన నతండును సంతసిల్లి శంతను నత్యంతభక్తిం బూజించి
యి ట్లనియె. 174

తే. పుట్టినప్పుడ కన్యకఁ బోలునట్టి, వరున కిచ్చుట యిది లోకవర్తనంబు
వసుమతీనాథ నీయట్టివరున కిచ్చి, ధన్యులము గామె యిక్కన్యఁ దద్దవేర్మి. 175

వ. అయినను నాడెందంబునం గలదానిం జెప్పెద నిక్కన్యక నీకు ధర్మపత్నిఁగాఁ
జేయునట్టియిష్టంబు గలదేని నావేఁడినదాని నిమ్మనిన శంతనుండు దాని నీ
నగునేని యిచ్చెదఁ గానినాఁ డీ నేర నది యేది సెప్పు మనిన దాశరా జిట్లనియె.

మథ్యాక్కర. భూపాల నీకు నికోమలియందుఁ బుట్టినసుతుఁడు
నీపరోక్షంబున రాజు గావలె నెమ్మి ని ట్లీఁగ
నోపుదే యనిన శంతనుఁడు గాంగేయు యువరాజుఁ దలఁచి
యీపల్కు దక్కఁగ నొండు వేఁడుమ యిచ్చెద ననిన. 177

వ. నా కొండెద్దియు నిష్టంబు లే దనిన విని యద్దాశరాజుచేతం బ్రతిహతమనో
రథుం డయి క్రమ్మఱి వచ్చి శంతనుండు చింతాక్రాంతుం డయి సత్యవతిన

1 నడ్పుచుక్ ; రేపునక్.

తలంచుచు [1]వీతకార్యావసరుం డయి యున్న నొక్కనాఁడు గాంగేయుండు
తండ్రిపాలికి వచ్చి యి ట్లనియె. 178

చ. భవదభిరక్షితక్షితికి బాధ యొనర్పఁగ నోపునట్టి శా
త్రవనివహంబు లేదు వసుధాప్రజ కెల్ల ననంతసంతతో
త్సవముల రాజులెల్ల ననిశంబు విధేయుల నీకు నిట్లు మా
నవవృషభేంద్ర యేలోకొ మనగిపరితాపముఁ బొంది యుండఁగన్. 179

వ. అనిన విని బెద్దయుం బ్రొద్దు చింతించి శంతనుండు గొడుకున కి ట్లనియె. 180

క. వినవయ్య యేకపుత్త్రిఁడు, ననపత్యుఁడు నొక్కరూప యని ధర్మ్మవులఁ
విని నీకుఁ దోడు పుత్త్రుల, ననఘా పడయంగ నిష్ట మయినది నాకున్. 181

క. జనవినుత యగ్నిహోత్రం,బును సంతానమును వేదములు నెడతెగఁగాఁ
జన దుత్తమవంశజులకు, ననిరి మహాధర్మ్మనిపుణు లైనమునీంద్రుల్. 182

క. నీ వస్త్రశస్త్రవిద్యా, కోవిదుఁడవు రణములందుఁ గ్రూరుఁడ వరివి
ద్రావణసాహసికుండవు, గావున నీయునికి నమ్మఁగా నోప నెడన్. 183

వ. బహుపుత్త్రార్థంబు యత్నంబు సేయ వలయు వివాహం బయ్యెద ననిన విని
గాంగేయుండు వృద్ధామాత్యపురోహితసుహృజ్జనంబులతో విచారించి[2]యోజన
గంధి రాజుచిత్తంబునం గలుగుట యెఱింగి యనేక రాజన్యసైన్యసమన్వితుం
డయి దాశరాజుకడకుం జని మారాజునకు సత్యవతిని దేవింగా నిచ్చునది
యని యడిగిన నాతండును దేవవ్రతుం బూజించి నీవు ధర్మ్మశీలుండ వర్థానర్థ
విదుండవు సకలకార్యసమర్థుండవు గుర్వ్వర్థంబు గన్యార్థివై వచ్చితివి కావునం
గృతార్థుండ నైతి నెవ్వనియేనివీర్యంబున నిక్కన్య యుద్భవిల్లె నట్టియుపరి
చరుం డనురాజర్షి యీసత్యవతి నొరుల కీవలవదు శంతనునక యిచ్చునది
యనుటంజేసి తొల్లి యసితుం డయినదేవలుండు కన్యార్థి యయి వచ్చి ప్రత్యా
ఖ్యాతుం డయ్యె నిట్టిసంబంధ మెవ్వరికిఁ బడయ నగు. 184

క. వినుమైనను సాపత్న్యం, బనుదోషము కలదు దీన నదియును నీచే
తన సంపాద్యము నీ వలి,గిన నడ్డమె పురహరాజకేశవ లయినన్. 185

వ. ఆదోషం బెట్లు పరిహృతం బగునట్లుగా నీచిత్తంబునం దలంచి వివాహంబు
[3]సేయు మనిన గాంగేయుం డిట్లనియె. 186

చ. వినుఁడు ప్రసిద్ధు లైనపృథివీపతు [4]లిందఱు నే గురుప్రయో
జనమునఁ జేసితిఁ సమయసంస్థితి యీలలితాంగి కుద్భవిం
చినతనయుండ రాజ్యమును జేయఁగ నర్హుఁడు వాఁడ మాకు నె
ల్లను బతి వాఁడ కౌరవకులస్థితికారుఁ డుదారసంపదన్. 187

---

1 నివృత్త. 2 యోజనగంధి (యందు) వలన రాజుచిత్తంబు దగులుట. 3 ఘటియింపు.
4 లందఱు.

వ. అని సభాసదుల కెల్ల [1]రోమహర్షణంబుగా సత్యవ్రతుం డయినదేవవ్రతుండు పలికిన వెండియు దాశరాజు ట్లనియె. 188

క. నీ వఖిలధర్మ[2]విదుఁడవు, గావున నీ కిట్లు చేయఁగా దొరకొనియెఁ
భావిభవత్సుతు లిట్టిరె, నీవిహితస్థితియు సలుప నేర్తురె యనినన్. 189

క. ధృతిఁ బూని బ్రహ్మచర్య, వ్రత మున్నతిఁ దాల్చితిని ధ్రువంబుగ ననప
త్యత యైనను లోకము లా,యతిఁ బెక్కులు గలవు నాకు ననుభావ్యము లై. 190

వ. అని యిట్లు సత్యవతిని దనతండ్రికి వివాహంబు సేయుపొంతఁ నిజరాజ్యపరిత్యాగంబును బ్రహ్మచర్యవ్రతపరిగ్రహంబునుం జేసినదేవవ్రతుసత్యవ్రతంబునకు గురుకార్యధురంధరత్వంబునకు మెచ్చి దేవర్షిగణంబులు నాతనిపయిం బుష్పవృష్టిఁ గురిసి భీష్ముం డని పొగడిరి దాశరాజును గరంబు సంతసిల్లి శంతనునకు సత్యవతి నిచ్చె నంత. 191

మ ఇనతేజుం డతిభక్తిఁ గాంచనరథం బెక్కించి యక్కన్యఁ దో
డ్కొని తెచ్చెం దనతల్లి సత్యవతినిఁ క్ష్మోణీజనుల్ దన్ను బో
రనఁ గీర్తింపఁగ శంతనుం డతిమనోరాగంబునం బొంద శాం
తనవుం డాతతకీర్తి హస్తిపురికిం దత్కాతుకారంభుఁ డై. 192

వ. శంతనుండును బరమానురాగంబున సత్యవతిని వివాహం బై యతిమానుషం బయినయాభీష్మసత్యవ్రతంబునకు సంతసిల్లి యాతనికి స్వచ్ఛందమరణంబుగా వరం బిచ్చి సత్యవతియందుఁ జిత్రాంగదవిచిత్రవీర్యు లన నిద్దఱు గొడుకులం బడసి వారలు సంప్రాప్తయౌవనులు గా కుండఁ బరలోకగతుం డైనఁ దండ్రికి భీష్ముండు పరలోకక్రియలు నిర్వర్తించి చిత్రాంగదు రాజ్యాభిషిక్తుం జేసిన నాతండును నతివ్యాలోలుండై గర్వంబున నెవ్వరి [3]నుఱక సుర దనుజ మనుజ గంధర్వాదుల నాక్షేపించుచున్న వాని కలిగి చిత్రాంగదుం డనుగంధర్వపతి యుద్ధార్థి యయి వచ్చినం గురుక్షేత్రంబునందు. 193

క. నరగంధర్వాధిపు ల,య్యిరువురు చిత్రాంగదులు సహింపక యని నొం
డొరుఁ దాఁకి వీఁకఁ [4]బొడిచిరి, హిరణ్వతీతీరమున నహీనబలాఢ్యుల్. 194

క. వదలక మాయాయుద్ధా,తిదక్షుఁ డయి వంచనోన్నతిఁ గంధర్వుం
డుదితరవితేజుఁ జిత్రాం,గదుఁ జంపె విచిత్రపత్త్రికార్ముకహస్తున్. 195

వ. ఇట్లు చిత్రాంగదుండు గంధర్వనిహతుం డైనఁ దత్పరోక్షంబున భీష్ముండు విచిత్రవీర్యుం గౌరవరాజ్యంబున కభిషిక్తుం జేసిన. 196

క. వసునిభుఁడు పైతృకం బగు, వసుధారాజ్యంబు భీష్మవచనమున గత
వ్యసనుఁ డయి [5]తాల్చెఁ దేజం, బెసఁగంగ విచిత్రవీర్యుఁ డిద్ధయశుం డై. 197

---

1 మహాహర్షంబు గా. 2 మూర్తివి. 3 సరకుగొనక. 4 బోరిరి. 5 యేలెఁ.

వ. అట్టివిచిత్రవీర్య నారూఢయౌవనుం జూచి భీష్ముండు వివాహాయత్నపరుం డయి తనచారులవలనం గాశీరాజుకూఁతులస్వయంవరోత్సవంబు విని ధనుర్ధరుం డయి రథం బెక్కి యొక్కరుండును వారణాసీపురంబునకుం జని యందు స్వయంవరం బునకు మూఁగినరాజలోకం బెల్ల వెఱచి వెఱఁగుపడి చూచుచుండ నక్కన్యకలఁ దనరథం బెక్కించికొని యెల్లవారలు విన ని ట్లనియె. 198

క. నాయనుజునకు వివాహము, సేయఁగఁ గన్యాత్రయంబుఁ జేకొని బలిమిం
బోయెద నడ్డం బగువా, రాయతభుజశక్తి నడ్డ మగుఁ డాజిమొనన్. 199

వ. బ్రాహ్మంబు మొదలుగాఁ గలయెనిమిది వివాహములయందు క్షత్త్రియులకు గాంధర్వరాక్షసంబు లుత్తమంబులు స్వయంవరంబున జయించి వివాహంబగుట యంతకంటె నత్యుత్తమంబు గావున నిమ్మూఁగిన రాజలోకంబు నెల్ల నోడించి యిక్కన్యలం దోడ్కొని నాచనుట యిది ధర్మంబ యని కాశీరాజునకుం జెప్పి వీడ్కొని భీష్ముండు వచ్చునప్పుడు. 200

మ. నరనాగాశ్వవరూథయూథములతో నానావనీనాథు లు
ద్ధురు లై యొక్కట నొండొరుం జఱచి యుత్తుంగానిలోద్ధూతసా
గరసంక్షోభసమంబుగాఁ గలఁగి వీక్ష వీరు లై తాఁకి యే
సిరి దేవవ్రతుపై నభోవలయ మచ్ఛిద్రంబు గా నమ్ములన్. 201

క. వారల నందఱ రౌద్రా, కారుం డై కసిమసంగి గాంగేయుఁడు దు
ర్వారపటుబాణనిహతిని, వీరాహవరంగమునకు విముఖులఁ జేసెన్. 202

క. నెఱి నుఱక వైరివీరుల, నెఱఁకుల దూఱంగ నేయునృపపుంగవునం
పఱి కోర్వక [1]పిఱుసని రని, వెఱచి విషణ్ణు లయి సకలవిషయాధిపతుల్. 203

వ ఇట్లు నిఖలక్షత్త్రియక్షయార్థం బలిగినపరశురాముండునుంబోలెఁ గడు నలిగి పరశురామశిష్యుం డాక్షత్త్రవర్గంబు నెల్లఁ దనశరధారావర్షంబున ముంచి యోడించి యేకవీరుం డయి[2] వచ్చువాఁడు పిఱుంద సమరసన్నద్ధుం డయి సాల్వుండు సనుదెంచి.
204

సాల్వుఁడు భీష్మునితో యుద్ధంబు సేయుట.

ఉ. ఈవసుధాధినాథుల జయించినయట్టిద కాదు చక్క నై
పోవక నిల్వ నా కెదిరి పోర మదీయధనుర్విముక్త నా
నావిధమార్గణోగ్రగహనంబున దిగ్భ్రమఁ బొంద కెమ్మెయిం
బోవఁగఁ బోలు నీ కనుచుఁ బూరుకులోత్తముఁ దాఁకె వీఁకతోన్. 205

వ. భీష్ముండును దనరథంబు [3]నివర్తింపించి సంవర్తసమయనర్తియుంబోలె నతి రౌద్రాకారుం డయి నిలిచిన. 206

---

1 పిఱుఁదేఁడిరి ; పురివీడిరి. 2 వచ్చువాని...సంరంభుం. 3 నివర్తించి.

చ. అనిలజవంబునం బఱచునమ్మదనాగ మెదిర్చి క్రమ్మఱఁ
చినపరికాఁడపోలెఁ గురుసింహవరూథము నిట్లు గ్రమ్మఱఁ
చునె యితఁ డంచునుం దగిలి చూపఱ సాల్వమహీశువిక్రమం
బొనరఁగ నల్లడం బొగడుచుండిరి విస్మయసక్తచిత్తులై. 207

వ. అంత. 208

క. ధృతిమెయి శతసంఖ్యయు దశ, శతసంఖ్యయు శతసహస్రసంఖ్యయును శతా
యుతసంఖ్యయుఁ గా దేవ, వ్రతుమీఁదను సాల్వఁ డేసె వాఁడిశరంబుల్. 209

క. ఘనభుజుఁ డన్నియు నడుమన, తునియఁగ వడి నేసి వాని తురగ[1]చయస్యం
దనసూతుల నొక్కొకయ, మ్మునఁ ద్రెళ్లఁగ నేసె భరతముఖ్యుఁడు పోరన్. 210

క. రథమును రథ్యంబులు సా, రథియును వృథ యైన భగ్నరథుఁ డై భాగీ
రథికొడుకుచేత విమనో, రథుఁ డై సాల్వుండు నిజపురంబున కరిగెన్. 211

వ. ఇట్లు సకలరాజలోకంబు నెల్ల నశ్రమంబున నోడించి సాల్వరాజు మందలవిడిచి పరాక్రమలబ్ధ లయిన కాశీరాజదుహితల నంబాంబాలికాంబికలం దోడ్కొని వచ్చి భీష్ముండు విచిత్రవీర్యునకు వివాహంబు నేయ నున్న నందుఁ బెద్దయది యైనయంబ యిట్లనియె. 212

ఆ. పరఁగ నన్ను సాల్వపతి వరియించినఁ, దండ్రిచేతఁ బూర్వదత్త నైతి
నమ్మహీశునకు నయంబున నెయ్యొది, ధర్మ మెఱిఁగి దానిఁ [2]దలఁపు మిపుడు. 213

వ. అనిన విని భీష్ముండు ధర్మవిదు లయినబ్రాహ్మణుల యనుమతంబున దాని సాల్వ రాజున కిచ్చి పుచ్చి మహోత్సవంబున నయ్యిరువురు కన్యకల విచిత్రవీర్యునకు వివాహంబు నేసిన. 214

ఉ. లాలితరూపయౌవనవిలాసవిభాసిను లైనయంబికాం
బాలికలఁ వివాహ మయి భారతవంశకరుండు గామలీ
లాలలితానుభోగరసలాలసుఁ డై నిజరాజ్యభారచిం
తాలసుఁ డయ్యెఁ గామికి [3]నయంబున నొండు దలంపఁ బోలునే. 215

వ. ఇట్లు సకలవ్యాపారరహితుం డై కాశీరాజదుహితల నయ్యిరువుర నతిప్రణయ గౌరవంబునం దగిలి. 216

సీ. అమలసుధారమ్యహర్మ్యతలంబుల నవకుసుమామోదనందనములఁ
గృతకాద్రికందరక్రీడాగృహాంగణవివిధ [4]రత్నోపలవేదికలను
గలహంసకలనాదకమనీయకమలినీదీర్ఘికానైకతతీరములను
రమియించుచును గామరాగాధికాసక్తిఁ జేసి శోషించి విచిత్రవీర్యఁ
ఆ. డమరపురికి జనిన నతనికిఁ బరలోక, విధుల శాస్త్ర[5]దృష్టి వెలయఁ జేసె

---

1 ధను (శిర) స్స్యందన. 2 తలఁపుఁ డీరు. 3 మనంబున నొండు దలంపు గల్గునే.
4 'రత్నోజ్జ్వల' యని యొకకల్పితపాఠము. 5 యుక్తి.

నాపగాతనూజుఁ డఖిలబాంధవులయు, బ్రాహ్మణులయుఁ దోడ భానునిభుఁడు.

వ. మఱియు నత్యంతశోకార్ణవంబున మునింగినతల్లిని మఱఁదండ్రను నాశ్వాసించి యరాజకం బయినరాజ్యం బకలంకంబుగాఁ బ్రతిపాలించుచున్నకొడుకు నఖిల ధర్మవిదు గాంగేయుం జూచి సత్యవతి యి ట్లనియె. 218

క. శంతనుసంతానంబును, సంతతకీర్తియును బిండ [1]సంస్కృతియును న
త్యంతమహీభారమును బ,రంతప నీయంద చిరతరం బై నిలిచెన్. 219

చ. జననుత సర్వధర్మవులు సర్వజగత్పరివర్తనక్రమం
బును మఱిసర్వవంశములుఁ బుట్టినసూర్మము నీవ నిక్కువం
బనఘ యెఱుంగు దున్నతగుణాఢ్యుఁడవుఁ భరతాన్వయావలం
బనుఁడవు నీవ ని న్నొకఁడు పంచెదఁ జేయుము మత్ప్రియంబుగాన్. 220

క. ఇక్ష్వాకువంశంబున నీ, వొక్కరుఁడవ యున్న వాఁడ వుర్వీరాజ్యం
బెక్కటి సేకొని తేజము, దిక్కుల వెలిఁగింపు సంతతియుఁ బడయు మొగిన్. 221

క. నిరతంబు బ్రహ్మ మొదలుగ, వరుసన యెడతెగక యిట్లు వచ్చినవంశం
బురుభుజ నీ వుండఁగ నీ,తరమున విచ్ఛిన్న మగుట ధర్మ్మవె యనినన్. 222

క. విని భీష్ముఁ డనియె మీ కి, ట్లని యానతి [2]యీఁగఁ దగునె యమ్మెయి నాప
లిక్కినపల్కును మఱి నాతా,ల్చినవ్రతమును జెఱుప నంతచిఱుతనె [3]చెపుఁడా.

క. హిమకరుఁడు శైత్యమును న,ర్యముఁడు మహాతేజమును హుతాశనుఁ డుష్ణ
త్వము విడిచిరేని గుర్వ,ర్థము నాచేకొనిన సద్వ్రతంబు విడుతునే. 224

వ. పృథివ్యాదిమహాభూతంబులు గంధాదిగుణంబుల నెట్లు విడువ వట్ల యేనును గురుకార్యంబున మీశులాక్షంబుగా సర్వజనసమక్షంబున నాచేసినసమయ స్థితి విడువ నది య ట్లుండె మీ రానతిచ్చినట్లు నాయెఱుంగనిధర్మ్మవులు లేవు శంతనుసంతానంబు శాశ్వతం బగునట్లుగా క్షత్రధర్మ్మంబు నెప్పెద నాచెప్పిన దాని ధర్మ్మార్థవిదు లయి లోకయాత్రానిపుణు లయినపురోహితప్రముఖనిఖిల బ్రాహ్మణవరులతో విచారించి చేయునది యని భీష్ముం డందఱు విన ని ట్లనియె.

చ. పితృవధజాతకోపపరిపీడితుఁ డై జమదగ్నిసూనుఁ డు
ద్ధతబలు హైహయుఁ సమరదర్పితుఁ జంపి యశేషధారుణీ
పతులను జంపె గర్భగత [4]బాలురు నాదిగ నట్టిచోటఁ ద
త్సుతులకుఁ దొల్లి ధర్మ్మవిధి సంతతి నిల్పరె భూసురోత్తముల్. 226

దీర్ఘతమునివృత్తాంతము.

వ. మఱి యదియునుం గాక యుచథ్యుం డనుమునివరునిపత్ని మమత యనుదాని గర్భిణి నభ్యాగతుం డయి బృహస్పతి దేవరన్యాయంబున నభిలషించినఁ దదీయగర్భస్థుం డయినపుత్రుం జెఱిచి యిది ధర్మ్మవిరుద్ధం బని యాక్రోశించిన

---

1 సత్క్రియయును. 2 యీయఁ. 3 చెపుమా. 4 బాలుర.

వానికి నలిగి బృహస్పతి సర్వభూతేప్సితంబైనయి క్కార్యంబునందు నాకుఁ బ్రతి
కూలుండ వయితివి కావున దీర్ఘతమంబును బొందు మని శాపం బిచ్చిన వాఁడును
దీర్ఘతముండు నాఁ బుట్టి సకలవేదవేదాంగవిదుం డయి జాత్యంధుం డయ్యును
తనవిద్యాబలంబునఁ బెద్దకాలంబునకుఁ బ్రద్వేషిణి యనునొక్క బ్రాహ్మణి
వివాహం బయి గౌతమాదు లయినకొడుకులం బెక్కండ్రం బడసిన నది లబ్ధ
పుత్ర యై తన్ను మెచ్చకున్న ని ళ్లేల నన్ను మెచ్చువని దీర్ఘతముండు ప్రద్వే
షిణి నడిగిన నది యి ట్లనియె 227

తే. పతియు భరియించుఁ గావున భర్త యయ్యె
భామ భరియింపఁబడుఁ గాన భార్య యయ్యెఁ
బరఁగ నవి మనయందు వీడ్వడియె నిన్ను
నేన యెల్లకాలము భరియింతుఁ గాన 228

ఆ. ఎంతకాల మయిన నిప్పాట భరియింప, నోప నింక నరుగు మొండుగడకు
ననిన నిర్దయాత్మ లని దీర్ఘతముఁ డల్గి, సతుల కెల్ల నపుడు శాప మిచ్చె. 229

క. పతిహీన లయినభామిను, లతిధనవతు లయ్యుఁ గులజ లయ్యును ననలం
కృత లయ్యెడు మాంగల్యర,హితలయ్యెడుఁగృపణవృత్తినిదియు మొదలుగాన్.

వ. అని శాపం బిచ్చినదీర్ఘతమునకు నలిగి ప్రద్వేషిణి యిమ్ముదుకని నెటయేనియుం
గొనిపోం డని తనకొడుకులం బంచిన వారును నయాచ్యచథ్య నతివృద్ధు జాత్యంధు
నింధనంబులతో బంధించి మోహాంధు లయి గంగలో విడిచిన నమ్మునియును
బ్రవాహవేగంబునఁ బెక్కుదేశంబులు గడచి చనియె నంతనొక్కనాఁడు బలి
యనురాజు గంగాభిషేకార్థంబు వచ్చినవాఁ డయ్యంధనబంధనంబున నుండియు
నుదాత్తానుదాత్తస్వరితప్రచయస్వరభేదంబు లేర్పడ సలక్షణంబుగా వేదంబులం
జదువుచుఁ దరంగఘట్టనంబునం దనయున్నదరిం జేర వచ్చినవానిఁ దీరంబుఁ జేర్చి
యింధనబంధనంబులు విడిచి మహర్షి మామతేయుంగా నెఱిఁగి తన్నెఱింగించి
నమస్కారంబు నేసి యి ట్లనియె. 231

క. ఎందుండి వచ్చి తిందుల, కెందుల కేఁగుదు మహామునీశ్వర విద్వ
ద్వందిత నాపుణ్యంబునఁ, జెందితి ని న్నిష్టఫలముఁ జెందినపాటన్.

వ. ఏ నపుత్రకుండ నై యెవ్విధంబునను సంతానంబు వడయ నేర కున్న వాఁడ
నాకు సంతానదానంబు దయసేయు మని యతనిం బూజించి తనపురంబునకుం
దోడ్కొని చని ఋతుమతి యై యున్న తనదేవి సుదేష్ణ యనుదాని సమర్పించిన
నదియును. 223

ఆ. పుట్టుఁజీకు వృద్ధుఁ బూతిగంధాననుఁ, వేదజడునిఁ బొంద వెలఁది రోసి
తన్నపోనిదానిఁ దన్వీఁ గోమలిఁ దన, దాదికూఁతుఁ బంచెఁ దపసికడకు. 234

వ. ఆదీర్ఘతముండును దానివలనఁ గాక్షీవదాదుల నేకాదశపుత్త్రులం బుట్టించిన
బలియును సంతసిల్లి వీరలు నాపుత్త్రికులే యనిన నమ్మునివానికి ట్లనియె. 235

క. వీరలు నీకులపుత్త్రులు, గారు భవద్దేవిచాదిగాదిలిసుతకుఁ
భూరిభుజ యుద్భవించిన, వారు మహాధర్మపరు లవారితసత్త్వుల్. 236

వ. అనిన నబ్బలి సంతానార్థిగావున వెండియు నమ్మునిం బ్రార్థించి తత్ప్రసాదంబువడసి సుదేష్ణ నియోగించిన దీక్షితముండును దానియంగంబులెల్ల నంటిచూచి వంశకరుండును మహాసత్త్వుండును నయ్యోడుకొడుకు నీకుం బుట్టు నని యనుగ్రహించిన దానికి నంగరా జనురాజర్షి పుట్టె నివ్విధంబున నుత్తమక్షత్త్రియక్షేత్త్రంబులందు ధర్మమార్గంబున బ్రాహ్మణులవలనం బుట్టి వంశకరు లయినక్షత్త్రియు లనేకులు గలరు. 237

క. కావున నియతాత్మ జగ, త్పావను ధర్మస్వరూపు బ్రాహ్మణుఁ బడయం
గా వలయు వాఁడు సంతతిఁ, గానించు విచిత్రవీర్యకక్షేత్రములన్. 238

వ. అనిన భీష్మపలుకులకు సంతోషించి సత్యవతి దొల్లి కొండుకనాఁడు దనకన్యయై యున్న కాలంబునఁ బరాశరుండు దన్నుఁ గామించుటయు నమ్మునివరంబునఁదన కన్యాత్వంబు దూషితంబు గాకునికియుఁ దత్ప్రసాదంబునంజేసి యమునాద్వీపంబునఁ గృష్ణద్వైపాయనుండు గానీనుం డయి సద్యోగర్భంబునఁ బుట్టి పని గలయప్పుడ తన్నుఁ దలంచునది యనిచెప్పి తపోవనంబునకుం జనుటయును భీష్మునకుం జెప్పి నిజతపోదహనదగ్ధపాపేంధనుం డయినకృష్ణద్వైపాయనుం [1]డఖిలధర్మమూర్తి నిత్యసత్యవచనుండు నానియోగంబున నీయనుమతంబున భవదాభ్యాత్మక్షేత్రంబులయందు సంతానంబు వడయు ననిన సత్యవతివలన నమ్మహర్షి కీర్తనంబు విని భీష్ముండు కరకమలంబులు మొగిచి వ్యాసభట్టారకుఁ డున్నదిక్కునకు మ్రొక్కి తొల్లి జగంబు లుత్పాదించిన యాదిమబ్రహ్మకుం గలసామర్థ్యంబు గల వేదవ్యాసుం డిక్కురువంశంబుఁ [2]బ్రతిష్ఠించునది యెల్లవారికి నభిమతంబ యనిన సత్యవతి కురువంశోద్వహనార్థంబు పారాశర్యం దలంచుడు నాక్షణంబ. 239

ఉ. నీలగిరీంద్రశృంగమున నిర్మల మైనసువర్ణవల్లరీ
జాలమువోనిపింగళవిశాలజటాచయ మొప్పఁగా వచ
శ్శ్మశ్రులలితుండు వచ్చి నిలిచెఁ హరినీలవినీలవిగ్రహా
రాళరుచుల్ వెలుంగఁగఁ బరాశరసూనుఁడు తల్లిముందటన్. 240

వ. సత్యవతియును బెద్దకాలంబునకు వచ్చినయాప్రథమపుత్త్రు నతిహర్షంబునం గౌఁగిలించికొని యవిరళపయోధరపయోధారల నానందబాష్పధారలంజేసి యభిషేకించుచున్న నమ్మునివరుండును దల్లి బాష్పజలంబులు దుడిచి యభివాదనంబుసేసి పురోహితపురస్సరభూసురవరులతో విధిపూర్వకంబుగా భీష్ముండు సేసినయర్ఘ్యాది పూజలు సేకొని సుఖాసీనుం డై యున్న నమ్మహామునిఁ గుశలం బడిగి సత్యవతి యిట్లనియె. 241

---

1 డఖిలలోకపూజ్యుం డఖిలధర్మమూర్తి. 2 బ్రతిష్ఠించుట యెల్లవారికి.

క. జనకునకును స్వామిత్వము, తనయోద్దేశమునఁ గలిమి తథ్యమ యది య
జ్జననికిఁ గలుగున కావునఁ, జనుఁ బనిఁ బంపంగ నిన్ను జననుత నాకున్. 242

చ. అనుపమరాజ్యసంపదకు నర్హుఁడు వంశము [1]విస్తరింప నో
పినసుచరిత్రుఁ డీసుతుఁడు భీష్ముఁడు దొల్లియు దండ్రికిం బ్రియం
బనఘుఁడు సేయుచుండి నిఖిలావనిరాజ్యనివర్తనంబునుం
దనరఁగ బ్రహ్మచర్యమును దాల్చె జగద్విదితప్రతిజ్ఞుఁ డై. 243

క. ఈయన్వయవిచ్ఛేదము, నీయెఱుఁగనియదియె సన్తునిస్తుత జగముల్
నీయంద నిలిచినవి గా, వే యిక్కాలత్రయప్రవృత్తులతోడన్. 244

క. ధృతి నీయనుజుం డై వి, శ్రుతుఁ డైనవిచిత్రవీర్యసుక్షేత్రములన్
సుతులం బడయుము కుల మవి, రతసంతతి నెగడ దేవరన్యాయమునన్. 245

క. నీకారణమున వంశ మ, నాకుల మై నిలుచుటయుఁ దదాప్తులుఁ బ్రజలున్
శోకభయంబులు విడుతురు, నాకును భీష్మునకుఁ గడు మనఃప్రియ మెసఁగన్. 246

క. అని సత్యవతి నియోగిం, చిన వేదవ్యాసుఁ డట్ల చేయుదు నిది యెం
దును గలధర్మ్మ మెప్పుడు, వినఁబడు నానాపురాణవివిధశ్రుతులన్. 247

వ. ఇక్కాశీరాజదుహితలయందు ధర్మ్మస్థితిం బుత్రోత్పత్తిఁ గావించెద వీరలు నా
చెప్పినవ్రతం బొకసంవత్సరంబు సేసి శుద్ధాత్మలగుదురేని సత్పుత్రులు పుట్టుదు
రనిన సత్యవతి యిట్లనియె. 248

క. ప్రకటముగ వంశ[2]విస్తా, రకు లగుపుత్రకులఁ జెచ్చెరం బడయు మరా
జక మయినధారుణీప్రజ, కొకనిమిషం బయినఁ బ్రకృతి నుండఁగ లావే. 249

చ అవని యరాజకం బయినయప్పుడ భూప్రజయందు సర్వధ
ర్మ్మవులుఁ దొలంగు దేవమునిముఖ్యులు వాయుదు [3]రోలి వృష్టి లే
దవు మఱి యర్ఘువుల్ దఱుఁగు నందురు గావునఁ గాలయాపనం
బవితథవాక్య చేయక నయంబున రాజ్యము నిల్పు మిత్తఱిన్. 250

క. దయ నీచే నుత్పాదిత, లయినసుతులు దమ్మెఱుంగునంతకు భీష్మం
డయనయశాలి సమర్థుం, డయి చేకొని రాజ్యభార మూరయుచుండున్. 251

వ. అని సత్యవతి కృష్ణద్వైపాయను నియోగించి ఋతుమతియు శుచిస్నాతయు
నైయున్న యంబికకడకుం జని క్షేత్రజ్ఞుం డైనవాఁడు సుపుత్రుండు గావున ధర్మ్యం
బైనవిధానంబున నీపు రాజ్యధురంధరుం డయినకొడుకుం బడసి భరతవంశంబు
నిలుపు మెల్లధర్మ్మంబులకంటెఁ గులంబు నిలుపుటయ మిక్కిలి ధర్మ్మంబు నేఁటి
రాత్రి నీకడకు దేవరుండు వచ్చుం దదాగమనంబుఁ బ్రతీక్షించి యుండునది

---

1 నిస్తులం. 2 నిస్తారకు. 3 రోలి...యగ్ఘువుల్ ...నం ద్రది గావున.

యని కోడలి నొడంబఱిచి యనేకసహస్ర [1]మహీసురులను దేవతలను ఋషులను
నిష్టభోజనంబులం దనిపి యున్న నారాత్రియందు. 252

క. తివిరి సుతజన్మ [2]మెట్టిం, డవునొకొ దేవరుఁడు నాకు ననుచును నవప
ల్లవకోమలాంగి యంబిక, ధవళేక్షణ విమలశయనతలమున నున్నన్. 253

మధ్యాక్కర. అవసరజ్ఞుం డయి వ్యాసుఁ డేతెంచె నంత నత్తపసి
[3]కవిలగడ్డంబును గవిలజడలును గవిలకన్నులును
దవినయన్నవనల్ల నైనదీర్ఘపుందనువును జూచి
యువిద గన్నుంగవ మొగిచి తెఱవక యుండె భయమున. 254

వ. కృష్ణద్వైపాయనుండును దానికిం [4]బుత్రదానంబు నేసి యీయంబికయందు బలపరాక్రమవంతుం డయినకొడుకు పుట్టు వాఁడు మాతృదోషంబున నంధుం డగు ననిన విని విషణ్ణచిత్త యయి సత్యవతి వెండియుం గృష్ణద్వైపాయనుం బ్రార్థించి యింక నంబాలికయం దొక్కకొడుకుం [5]బడయు మని నియోగించిన నెప్పటియట్ల యమ్మునివరుండు నంబాలికకడకుం జనిన నదియుం దనవేషంబునకు వెఱచి వెల్లనై యున్న నక్కోమలికిం బుత్రదానంబు నేసి యీయంబాలికయందు మహాబలపరాక్రమగుణవంతుండు వంశకరుండు నగుపుత్త్రుండు పుట్టు వాఁడును మాతృదోషంబునఁ బాండుదేహం డగు నని చెప్పి యరిగిన. 255

ధృతరాష్ట్రపాండురాజులజననము.

క. బలవన్మదనాగాయుత, బలయుతుఁడు సుతుండు పుట్టుఁ బ్రజ్ఞాచక్షుం
డలఘుఁడు ధృతరాష్ట్రుం డా, లలసకు నంబికకుఁ గురుకులప్రవరుం డై. 256

క. అంబాలికకును గుణర, త్నాంబుధి పాండురవిరాజితాంగుఁడు ప్రభవిం
చెం బాండురాజు గురువం, శంబు ప్రతిష్ఠింప ధర్మ[6]సర్వజ్ఞుం డై. 257

వ. ఇట్లు క్రమంబునం బుట్టినధృతరాష్ట్రపాండుకుమారులకు బ్రాహ్మణసమేతుండై భీష్ముండు జాతకర్మాదిక్రియ లొనరించి నంత నాంబికేయు జాత్యంధుం జూచి దుఃఖితయయి సత్యవతి వెండియుఁ బౌరాశర్యుం దలంచుడు నాక్షణంబ యమ్మునివరుండు వచ్చి పని యేమి యని యన్న నీయంబికకుఁ బ్రథమపుత్త్రుం డంధుం డయ్యె నింక నొక్కకొడుకు రూపవంతుం బడయుమనిన నియతాత్మ యగు నేని సుపుత్త్రుండు పుట్టు ననవుడు సత్యవతి తొల్లింటియట్ల కోడలి నియోగించిన నక్కోమలి యమ్మునివరువికృతవేషరూపగంధంబుల కోపక రోసి తనదాసి ననేక భూషణాలంకృతం జేసి తనశయనతలంబున నుండం బంచిన వ్యాసభట్టార

---

1 మహీసురులకు దేవతలకు నిష్టభోజనారాధనలం దుష్టి. 2 మెన్నం, డవునొకొ దేవరుని (వలన) కరుణ. 3 గవురుగడ్డంబును గపిలజడలు. 4 పుత్రాధానం. 5 రూపగుణవంతుం బడయుఁ. 6 సర్వస్వం డై; సంయుక్తుం డై; సంపరితుం డై; సంచితమతి యై; సంపన్నుం డై; సత్యవ్రతుఁడై సామగ్ర్యం డై.

కుండు వచ్చి దానిచేసినయిష్టోపభోగంబులం దుష్టుం డై దానికిం బుత్త్రదానంబు
నేసిన. 258

ఆ. చండకోపుఁ డయినమాండవ్యమునివరు, శాపమున జముండు సంభవిల్లె
విదురుఁ డనఁగ ధర్మవిదుఁడు పారాశర్య, వీర్యమున[1]ను భువి నవార్యబలుఁడఁ.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 260

ఆ. సకలజీవరాశిసుకృతదుష్కృతఫల, మెఱిఁగి నడపు చున్న యిట్టిధర్ముఁ
డొండ శూద్రయోనియందు మాండవ్యుచే, శప్తుఁ డై య దేల సంభవించె. 261

వ. అని యడిగిన వానికి వైశంపాయనుం డి ట్లని చెప్పె మాండవ్యుం డనుబ్రహ్మర్షి
దొల్లి మహీవలయంబునం గలతీర్థంబు లెల్ల నేకచారి యయి సేవించి యొక్క
నగరంబున కెడగలుగునడవిలో నాశ్రమంబు గావించి తద్ద్వారవృక్షమూలంబున
నూర్ధ్వబాహుం డయి మౌనవ్రతంబునం దపంబు సేయుచున్ననన్న గరంబు
రాజునర్థంబు మ్రుచ్చిలికొని మ్రుచ్చు లారెకులచేత ననుధావ్యమానుఁ లై
మాండవ్యసమీపంబునంబోఁ యయ్యాశ్రమంబులో డాఁగిన వారివెనుదగిలి
వచ్చినయా రెకు లమ్మునిం గని రాజధనాపహారు లయినచోరులు నీయొద్దన పాఱి
రెటవోయి రెఱుంగుదేని చెప్పు మనిన నమ్ముని మౌనవ్రతుండు గావునఁ బలుక
కున్నం గినిసి యయ్యాశ్రమంబులోఁ జొచ్చి వెదకి ధనంబుతోడ నామ్రుచ్చులం
బట్టికొని. 262

ఆ. తాన చోరులకును దాపికాఁ డై వేష,ధారి మిన్న కేని తపము సేయు
చున్నయట్టు వలుక కున్న వాఁ డని యెగ్గు, లాడి యా రెకులు నయంబు లేక. 263

వ. మాండవ్య నామ్రుచ్చులతోన కట్టికొని వచ్చి రాజునకుం జూపి ధనం బొప్పించిన
రాజు నామ్రుచ్చులం జంపించి తపోవేషంబున నున్నమ్రు చ్చని యమ్మాండవ్యునిఁ
బురంబువెలి శూలప్రోతుం జేయించిన. 264

క. మునివరుఁ డ ట్లుండియుఁ దన, మనమున నతిశాంతుఁ డయి సమత్వమునఁ దప
మ్మొనరించె ననశనుం డ,య్యును బహుకాలంబు ప్రాణయుక్తుం డగుచున్. 265

వ. ఇట్లు శరీరదుఃఖంబు దలంపక తపంబు సేయుచున్న యమ్మునితపంబు వేర్మికి మెచ్చి
మహామునులు పక్షులయి రాత్రి వచ్చి మునీంద్రా యిట్టిమహాతపస్వి వైన నీకిట్టి
దుఃఖంబు గావించినవా రెవ్వ రని యడిగిన వారికి నమ్మాండవ్యుం డి ట్లనియె.

తే. ఎఱిఁగియెఱిఁగినన్న డుగంగ నేలదీని, సుఖముదుఃఖంబుబ్రా ప్తించుచోటనరుఁడు
దగిలి తనకర్మవశమునఁ దనకుఁ దాన, కర్త గా కన్యులకు నేమికారణంబు. 267

వ అని యమ్మహామునులతో మాండవ్యుండు పలికినపలుకు లన్నగరరక్షకులు విని
వచ్చి రాజున కెఱిఁగించిన రాజునుం బఱతెంచి శూలప్రోతుం డయి యున్న
మాండవ్యునకు నమస్కరించి నాచేసినయజ్ఞానంబు సహించి నాకుం బ్రసాదింప

---

1 నవార్యవీర్యబలుఁడు.

వలయు నని శూలంబువలన నమ్మునిం బాచుచో నది పుచ్చ రాకున్న దాని మొదలు మె త్తన తునిమించినఁ దత్కంతపార్శ్వంబునందు శూలశేషం బంతర్గతం బై యుండె దానంజేసి యామునిమాండవ్యుండు నాఁ బరఁగుచు నమ్మహాముని ఘోరతపంబుసేసి యెల్లలోకంబులు గమించి యొక్కనాఁడు యమునిపురంబునకుం జని ధర్మరాజున కి ట్లనియె. 268

క. దండధర యిట్టిదారుణ, దండమునకు నేమిదుష్కృతముఁ జేసితి ను
గ్రుండ వయి తగనిదండము, దండింపఁగ బ్రాహ్మణుండఁ దగునే నన్నున్. 269

వ. అనిన మాండవ్యునకు ధర్మరా జి ట్లనియె. 270

క. [1]సొలయక తూనిఁగలం గొ,ట్టులఁ బెట్టితి నీవు నీచిఱుతకాలము త
త్ఫల మిప్పు డనుభవించితి, తొలఁగునె హింసాపరులకు దుగిఖ ప్రాప్తుల్. 271

వ. అనిన విని మాండవ్యుం డలిగి జన్మంబు మొదలుగాఁ బదునాలుగువత్సరంబులు [2]దాఁటునంతకుఁ బురుషుండు బాలుండు వాఁ డెద్దినేసినఁ బాపంబుం బెద్దపొర యండు వానికి నొరు లెగ్గు సేసినఁ బాతకు లగుదు రిది నాచేసినమర్యాద నీవిట్టి ధర్మంబు దలంపక బాల్యంబున నల్పదోషంబుఁ జేసిన నాకు బ్రాహ్మణోచితంబు గాని క్రూరదండంబు గావించినవాఁడవు మర్త్యలోకంబున శూద్రయోనిం బుట్టు మని శాపం బిచ్చుటంజేసి వాఁడు విదురుం డై పుట్టె. 272

క. అని మాండవ్యాఖ్యానము, జనమేజయునకు నుదారచరితునకుఁ బ్రియం
బునఁ జెప్పెను వైశంపా,యనుఁ డవితథపుణ్యవచనుఁ డని కడు భక్తిన్. 273

క. సత్యాశ్రయ కులశేఖర, నిత్యోదయ రాజరాజనృప సుకవిజన
స్తుత్యమహాగుణ విమలా,దిత్యాగ్రతనూజ విమలధీరమణీయా. 274

ద్రుతవిలంబితము. త్రిభువనాంకుశదీప్తినిధీ సమ, స్తభువనాశ్రయధర్మధురంధరా
శుభయశఃపరిశోభితపూర్వది,క్ప్రిభువిలాస కృపారసబంధురా. 275

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం దాదిపర్వంబునం గౌరవవంశకీర్తనంబును గంగాశంతనుసమాగమంబును వసూత్ప
త్తియు స్వర్గగమనంబును దదంశసంభూతంబున గాంగేయుజన్మంబును దద్రాజ్య నివర్తనంబును బ్రహ్మచర్యవ్రతప్రతిజ్ఞాపరిపాలనంబును సత్యవతీవివాహంబును జిత్రాంగదవిచిత్రవీర్యులజన్మంబును జిత్రాంగదమరణానంతరంబున భీష్ముండు విచిత్రవీర్య రాజ్యంబున నిలుపుటయు. విచిత్రవీర్యనివివాహంబును వానిపరో క్షంబునఁ గృష్ణద్వైపాయనువలన ధృతరాష్ట్రపాండురాజుల జన్మంబును మాం డవ్యశాపంబున విదురుజన్మంబును నన్నది చతుర్థాశ్వాసము.

---

1 సొలవక. 2 దాఁకఁ బురుషుండు.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - పంచమాశ్వాసము.



నాథమూర్తి విబుధని
ధాన మహాదానతర్పితద్విజవర వేఁ
గీనాథ పార్థనిభ యభి
మానమహార్ణవమహేంద్రమహిమాతిశయా. 1

ధృతరాష్ట్ర పాండుకుమారులు పెరుఁగుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములనులకుం జెప్పె నట్లు ధృతరాష్ట్రపాండుకు మారులు భీష్మాభిరక్షితులై [1]పెరుఁగుచు నుపనయనానంతరంబున నధ్యయనం బొనరించి రాజవిద్యలయందు జితశ్రమము లై యున్నంత. 2

సీ. అమరాపగాసుతుననుశాసనంబునఁ గౌరవరాజ్యంబు గడు [2]వెలింగెఁ
గురుభూము లుత్తర కురువులకంటెను నధికలక్ష్మీయుక్తి నతిశయిల్లెఁ
ధర్మాభిసంరక్షితం బైనభూప్రజ కెంతయు నభివృద్ధి యొసఁగు చుండెఁ
వలసినయప్పుడు వానలు గురియుట సస్యసమృద్ధి ప్రశస్త మయ్యెఁ

ఆ. [3]బాఁడి సేఁపెఁ బుష్పఫలభరితంబు లై, తరువనంబు లొప్పె ధర్మకర్మ
నిరతిఁజేసి కరము నెమ్మితో ననోన్యహితముఁ జేయుచుండి రెల్లజనులు. 3

మ. అమలాచారపవిత్రభూసురవరేణ్యాగారపుణ్యప్రదే
శములం దధ్యయనారవంబు [4]విధివత్సాన్నిహాస్వధాస్వస్తిక
బ్దములుఁ మంగళతూర్యఘోషములు నుద్యత్తోకతుకాశీర్మ్నా
దములుఁ రమ్యతరంబు లయ్యె ధరణిం దద్రాజ్యసంవృద్ధితోన్. 4

వ. ఇట్లు [5]బ్రహ్మోత్తరంబుగాఁ బ్రజావృద్ధియు సస్యసమృద్ధియు నగు చుండ నాంబి

---

1 యుపనయ...శ్రములై పెరుఁగు చున్నంత. 2 వ్రాతప్రతులయందు 'వెలుంగె' అని యున్నది. 3 బాండ్లు సేఁపెఁ. 4 లు వషట్సాన్నిహా. 5 ధర్మోత్తరంబుగాఁ.

కేయు ధృతరాష్ట్రు రాజ్యాభిషిక్తుంజేసి భీష్ముండు దనకు విల్లును విదురుబుద్ధి
యును సహాయంబులుగా రాజ్యంబు రక్షించుచున్నంత. 5

ఉ. [1]ఆయము గర్వముఁ విడిచి యన్యపతుల్ పని సేయ నిట్లు గాం
గేయభుజాబలంబున నికృత్తవిరోధిసమాజుఁ డై కుమా
రాయితశక్తిశాలి ధృతరాష్ట్రుఁడు రాజ్యము సేయుచుండె న
త్యాయతకీర్తితోఁ దనకు హస్తిపురం బది రాజధానిగాన్. 6

వ. ఇట్లు రాజ్యంబు సేయుచు నారూఢయౌవనుండైన యాధృతరాష్ట్రునకు వివా
హంబు సేయ సమకట్టి భీష్ముండు గాంధారపతి యయిన సుబలుకూఁతు గాం
ధారి యనుదాని నతిశయరూపలావణ్యశీలాభిజాత్యసమన్వితఁగా బ్రాహ్మణుల
వలన విని విదురున కిట్లనియె. 7

క. ఈవంశము విచ్ఛేదము, గా వచ్చినఁ గులము నిలువఁగా సత్యవతీ
దేవివచనమున సంతతి, గావించెను వ్యాసుఁ డనుజగత్కర్త దయన్ 8

క. ఈకులము వివర్ధింపఁగ, నా కభిమత మేను వింటి నలినేక్షణ దా
నేకశతసుతులఁ బడయఁగ, నా కన్యక వరము వడసె [3]నఁట హారుచేతన్. 9

వ. కావున ధృతరాష్ట్రునకు గాంధారిని వివాహంబు సేయుదము గాంధారపతి
మనతోడిసంబంధంబునకుం దగు నని నిశ్చయించి సుబలుపాలికిఁ దగు ముదు
సల్లం బంచిన సుబలుండును సుముఖుండై కురుకుల[3]విస్తారకుం డయినధృత
రాష్ట్రుండ యిక్కన్యకకు నర్హుండు గావున నారాజునకు గాంధారి నిచ్చితి ననిన
వానిబాంధుజనంబు లెల్లఁ దమలో ని ట్లనిరి. 10

తే. అంగములలోన మేలుత్తమాంగమందు, నుత్తమంబులు గన్నుల యుర్వీజనుల
కట్టికన్నులు లేవను టంతెకాక, యుత్తముఁడు గాఁడె సద్గుణయుక్తి నతఁడు. 11

ధృతరాష్ట్రుఁడు గాంధారిని వివాహంబు సేసికొనుట.

వ. అనిన వారిపలుకులు విని గాంధారి ధృతరాష్ట్రునకుఁ బితృవచనదత్తఁగాఁ
దన్ను నిశ్చయించి నాకుఁ బతి యమ్మహీపతియ కాని యొరుల నొల్లనని పరమ
పతివ్రత పరపురుషసందర్శనంబు పరిహరించి తనపతి కనుగుణంబుగా [4]నేత్ర
పట్టంబు గట్టికొని యుండె నంత నక్కన్యం దోడ్కొని దానిసహోదరుం డయిన
శకుని మహావిభూతితో హస్తిపురంబునకు వచ్చిన ధృతరాష్ట్రుండును బరమోత్స
వంబున గాంధారిని వివాహంబై దానితోఁ బుట్టినకన్యకల సత్యవ్రతయు సత్య
సేనయు సుదేష్ణయు సంహితయుఁ దేజశ్శ్రవయు సుశ్రవయు [5]నికృతియు
శుభయు సంభవయు దశార్ణయు ననుపదుంద్ర నొక్కలగ్నంబున వివాహం
బయి మఱియును. 12

---

1 ఆయతగర్వముల్: 2 వ్రాతప్రతులయం దెల్ల 'నఁట' యనుటకు మాఱుగా 'నటె' యనియె యున్నది. 3 నిస్తారకుం. 4 నేత్రపట్టంబునం దనఁ నేత్రంబులు. 5 నుర్వియు.

క. కులమును రూపము శీలముఁ, గలకన్యలఁ దెచ్చి తెచ్చి గాంగేయుం డీ
నలఘుఁడు ధృతరాష్ట్రుఁడు కుల,తిలకుఁడు [1]వివాహమయ్యె దేవీశతమున్. 13

వ. అంత. 14

సీ. వేదంబులందుఁ బ్రవీణుఁ డై మఱి[2]సర్వశాస్త్రంబులందుఁగౌశలము మెఱసి
యసికుంతకార్ముకాద్యాయుధవిద్యలయందు జితశ్రముఁ డై తురంగ
సింధురారోహణశిక్షల దక్షుఁడై నీతిప్రయోగముల్ నెఱయ నేర్చి
యతిమనోహరనవయౌవనారూఢుఁడై [3]కఱి లేనిహిమరశ్మి కాంతి దాల్చి

ఆ. పెరుఁగుచున్నకొడుకుఁ బృథువక్షునాయత,బాహు దీర్ఘదేహుఁ బొండుఁజూచి
వీనివలనఁ గులము [4]వెలుఁగు నంచును నెడ్డ, జాహ్నవీసుతుండు సంతసిల్లి. 15

వ. ఇక్కుమారున కెందు వివాహంబుసేయుద మని విదురుతో విచారించుచుండె
నంతఁ దొల్లి. 16

కుంతిచరిత్రము.

సీ. యాదవకులవిభుఁ డగుశూరుఁ డనునాతఁ డాత్మతనూజలయందుఁ బెద్ద
దాని నంబుజముఖి ధవళాక్షి వసుదేవుచెలియలిఁ బృథ యనుచెలువఁ బ్రీతిఁ
దనమేనయత్తనందనుఁ డపుత్రకుఁ డైనయాకుంతిభోజున కర్థితోడఁ
గూతుఁగా నిచ్చినఁ గోమలి యాతనియింటఁ దా నుండి యనేకవిప్ర

తే. వరుల [5]కతిథిజనులకు నవారితముగఁ, దండ్రిపని నిష్టమృష్టాన్నదాన మెనరఁ
జేయుచున్న దుర్వాసుఁ డక[6]సిద్ధమునియు, వచ్చెనతిథియై భోజనవాంఛఁజేసి.

వ. కుంతియు నమ్మునివరుకోరినయాహారంబు వెట్టిన సంతుష్టుండై యమ్మునివరుం
డిట్లనియె నీమంత్రంబున నీ వెయ్యేని నొక్కవేల్పు నారాధించి తవ్వేల్పు నీకో
రినయట్టిపుత్రకుల నిచ్చు నని [7]యాపద్ధర్మంబుగా నొక్కదివ్యమంత్రంబుఁ
బ్రసాదించి చనిన నమ్మంత్రశక్తి యెఱుంగ వేఁడి కుంతి యొక్కనాఁ డేకాం
తంబ గంగకుం జని గంగనీళ్లఁ గాళ్లు మొగంబుఁ గడిగికొని. 18

క. అమ్మంత్రము దన దగుహృద,యమ్మున నక్కన్య నిలిపి యాదిత్యున క
ర్ఘ మ్మెత్తి నాకు నిమ్ము ప్రి,యమ్మున నీయట్టికొడుకు నంబుజమిత్రా. 19

క. అని కేలు మొగిచి [8]మ్రొక్కిన, వనజాయతనేత్రకడకు వచ్చెను గగనం
బుననుండి కమలమిత్రుఁడు, తనతీవ్రకరత్వరాముడిగి తరుణద్యుతితోన్. 20

వ. అక్కన్యకయు నట్టితేజోరూపంబు సూచి విస్మయంబునను భయంబునను గడు
సంభ్రమించి నడునడ నడుంగుచున్నదాని నోడ కుండు మని సూర్యుండు ప్రస

---

1 ఇట 'ప్రతిగ్రహించె' అని యొకపాఠము కలదు. కాని యం దౌచిత్యము పోషింపఁ బడలేదు. 2 ధర్మ. 3 కడ. 4 వెలుఁగుఁ బొమ్మని యెద. 5 కతిథులకును ననివారిత ముగ, దండ్రి (పని నిత్య) పనుపున నిష్టాన్న...జేయ దుర్వాసుఁ డనియెడు సిద్ధమూని. 6 బరమా ర్థంబుగా. 7 నిలిచిన. 8 ముడిపి తరుణత్వమునన్.

న్నుం డై నీకోరినవరం బీవచ్చితి ననిన గొంతియు లజ్జావనతవదనయై యొక్క బ్రహ్మవిదుండు నాకుం గరుణించి యిమ్మంత్రం బుపదేశించిన దానిశ క్తి నెఱుంగ వేఁడి యజ్ఞానంబున నిన్నుం ద్రిలోకైకదీపకుం ద్రిపురుషమూ ర్తిఁ ద్రివేద మయు [1]రావించినయాయపరాధంబు నాకు సహింపవలయు. 21

ఆ. ఎఱుక లేమిఁ జేసి యింతు లెప్పుడు నప,రాధయుతలు సాపరాధ లయిన
వారిఁ గరుణ నెల్ల వారును రక్షింతు, రనుచు సూర్యునకు లతాంగి మ్రొక్కె. 22

వ. సూర్యుండును నీకు దుర్వాసుం డిచ్చినవరంబును మంత్రంబుశ క్తియు నెఱుంగుదు మదీయదర్శనంబు వృథగాదు నీయభిమతంబు సేయుదు ననిన గొంతి యిట్లనియె.

ఆ. ఏను మంత్రశ క్తియెఱుఁగక కోరితిఁ, గన్య కిదియు [2]గుణము గాదు నాక
నాకు గర్భ మయిన నాతలిదండ్రులుఁ, జుట్టపులును నన్నుఁ జూచి నగరె. 24

వ. అనిన విని సూర్యుండు దానికిఁ గరుణించి నీకు సద్యోగర్భంబునఁ బుత్త్రుఁ డుద్భవిల్లు నీకన్యాత్వంబును దూషితంబు గా దని వరం బిచ్చినఁ దత్క్షణంబ యక్కన్యకకు నంశుమంతునంశంబునం గానీనుం డై.

కర్ణుఁడు జనియించి సూతగృహంబు సేరుట.

చ. సలలిత మైనపుట్టుఁగవచంబు నిసర్గజ మైనకుండలం
బులయుగళంబు నొప్పుఁగ సుపుత్త్రుఁడు కర్ణుఁడు పుట్టె సూర్యమం
డలమొకో భూతలంబున బెడం గయి దీ ప్తిసహా స్రకంబుతో
వెలిఁగెడు నా నిజద్యుతి సవి స్తరలీల వెలుంగు చుండఁగాన్. 26

వ. అంత నాదిత్యుం డాకాశంబున కరిగినఁ గొడుకుం జూచి కుంతి దద్దయు విస్మ
యం బంది యెద్దియుం జేయునది నేరక. 27

తరువోజ. ఏల యమ్మని నాకు నిచ్చె నిమ్మంత్ర మిమ్మంత్రశ క్తి యే నెఱుఁగంగ వేఁడి
యేల పుత్త్రికుఁ గోరి యెంతయుభ క్తి నినుఁ దలంచితి బ్రీతి నినుఁడును నాకు
నేల సద్యోగర్భ మిచ్చుఁ గుమారుఁడేల యప్పుడ యుదయించె నిం కెట్టు
లీలోకపరివాద మే నుడిగింతు నింతకు నింతయు నెఱుఁగరె జనులు. 28

వసంతతిలకము. ఈబాలు నెత్తికొని యింటికిఁ జన్న నన్నా
నాబంధు లందఱు మనంబున నే మనా [3]రె
ట్లీబాలు సూర్యనిభు నిట్టుల డించి పోవం
గా బుద్ధి వుట్టు నని కన్య మనంబులోనన్. 29

వ. వందురి వగచుచున్న [4]దానిపుణ్యస్వరూపం బనా నాదిత్యప్రేరితం బయి
యనర్ఘరత్నవసుభరితం బయినయొక్కమంజస నదీప్రవాహవేగంబునం దన

---

1 నారాధించితి నీయపరాధంబు. 2 గోరఁ గాదు నాక. 3 రే, యీ బాలసూర్య నిభు (నే, నిటువెట్టి) నెట్టులు డించి;...నిట్టులు—వుట్టదని. 4 దానిపుణ్యంబున.

యొద్దకు వచ్చినదానిలోఁ జెచ్చెరఁ దనకొడుకుం బెట్టి కుంతి నిజగృహంబునకు
వచ్చె నంత. 30

ఆ. ఘనభుజుండు రాధ యనుదానిపతి యొక్క,సూతుఁ డరుగుదెంచి చూచి రత్న
పుంజభరిత మయినమంజసలో నున్న, కొడుకు దానితోన కొనుచు వచ్చి. 31

క. తనభార్యకు రాధకు ని,చ్చిన నదియును గరము సంతసిల్లి కుమారుం
గని చన్నులు నేఁపి ముదం,బునఁ బెనిచెను సుహృదు లెట్టిపుణ్యమొ యనఁగన్

వ. ఇట్లు వసునివహంబుతో వచ్చుటంజేసి వసుషేణుం డనునామంబునం బరఁగి
కర్ణుండు రాధేయుం డై సూతగృహంబునం బెరుఁగు చుండె నంత నిట. 33

పాండురాజు వివాహమై దిగ్విజయము సేయుట.

సీ. యదుకులవిమలపయఃపయోనిధిసుధాకర రేఖఁ గమనీయ కాంతినిలయ
ననవరతాన్న దానాభితర్పితమునివిప్రజనాశీఃపవిత్ర మూర్తి
వినయాభిమానవివేకసౌజన్యాది సదమలగుణరత్న జన్మభూమిఁ
బరమపతివ్రతాభరణాభిశోభితఁ దామరసేక్షణఁ దాల్మి యందుఁ

ఆ. బృథివిఁ బోనిదానిఁ బృథ యనుకన్యక, నధికవీరుఁ డై స్వయంవరమునఁ
బడసి పరనరేంద్రపరిభావి యప్పాండు,వరుఁడు పేర్మితో వివాహమయ్యె. 34

వ. మఱియు భీష్మానుమతంబున మద్రరాజతనయ మాద్రి యనుదాని మహోత్స
వంబున వివాహంబై పాండురాజు భరతకుల[1]రత్నాకరుం డై పరాక్రమంబున
నెవ్వరిని మెచ్చక యపారచతురంగబలసమన్వితుం డై. 35

మ. ధ్వజినీపాతభరంబునం దలరఁగా ధాత్రీధరాహీంద్రమూ
ర్ధజరత్నప్రకరంబు లున్న తగజేంద్రస్యందనప్రోల్లస
ద్ధ్వజవాతాహతిఁ దూలఁగా జలదబృందం బీక్రియఁ సర్వది
గ్విజయార్థం బరిగెం గురుప్రభుండు దోర్వీర్యప్రకాశార్థి యై. 36

క. అతులప్రతాపలీలా,యుతుఁడై ప్రాగ్దక్షిణాపరోత్తరదిగ్భా
పతుల నిజశాసనవశీ,కృతులం గావించెఁ దనదుకీర్తి వెలుంగన్. 37

మహాస్రగ్ధర. అతిరౌద్రాకారలీలాయతదవదహనోగ్రసేనానిపీడా
హతులై నానావిధోపాయనములు గొని సౌహార్దవాంఛన జయశ్రీ
శ్రితబాహుం గానఁగా వచ్చిరి సకలజగత్సేవ్యమానున మహేంద్ర
ప్రతిముం గౌరవ్యవంశప్రభు నఖిలమహీపాలు రాంబాలికేయున్. 38

చ. లలితహయద్విపంబుల విలాసినులన మణిరూప్యకాంచనా
వలుల నజావిగోమహిషవర్గములన బహుభూషణంబులన
బలువిడిఁ గప్పముల్ ధరణిపాలురచేఁ గొని నూఱువేల్ గజం
బులఁ [2]బెఱికించి తెచ్చెఁ గురుముఖ్యుఁ డకుప్యధనమ్ము లిమ్ములన్. 39

---

1 రత్నాలంకారం డై. 2 బెఱిగించి.

క. శరనిధిపరివృతవిశ్వం,భరఁ గలభూపతులు పాండు [1]పతికృతమునఁ గిం
కరులై ప్రతిసమకల్పిత, కరులై రది మొదలు గాఁగఁ గౌరవ్యులకున్. 40

పాండురాజు సత్కృత్యములు.

వ ఇట్లు పాండురాజు దిగ్విజయంబు సేసి తదుపార్జితంబు లైనయపరిమితధనంబులఁ
దెచ్చి ధృతరాష్ట్రానుమతంబున భీష్మునకు సత్యవతికిం దమతల్లు లైనకౌసల్య
లకు విదురునకు సుహృజ్జనులకు బ్రాహ్మణులకు నిచ్చి వారివలన ననేకాశీర్
ప్రశంసలు వడసి సుఖం బున్నంత. 41

చ. వినుతయశుండు పాండునృపవీరుఁడు దిగ్విజయంబు సేసె పెం
పునఁ గొని వచ్చి యిచ్చిన యపూర్వమహాధనరాశిపేర్మి వా
రనివిభవంబుతోడ ధృతరాష్ట్రుఁడు సేసె శతాశ్వమేధముల్
దనరఁగ భూసురేశులకు దక్షిణ లిచ్చి యథోచితంబుగన్. 42

వ .మఱియు నప్పాండురాజు వినయవిధేయత్వంబున ధృతరాష్ట్రున కభిమతకార్య
కరణంబున బాంధవులకు ననుకూలత్వంబున సుహృజ్జనులకుఁ బరిశ్రమజ్ఞానం
బున విద్వాంసులకుఁ గారుణ్యదానంబున ననాథులకు నయంబున [2]మహీపతులకు
సంతోషంబు సేయుచు. 43

క. మండితగుణసంపద నధి,కుం డగుచుం బూరుభరతకురుపతులకుఁ దు
ల్యుం డయి వంశకరుం డగుఁ, బాండుమహీశుఁ డని బుధసభలు దనుఁబొగడన్. 44

క నానాద్రవ్యనిరంతర,దానముల ననూనయజ్ఞదక్షిణలను థా
త్రీనాథుఁడు బ్రాహ్మణులను, శ్రీనిలయులఁ జేయు చుండె శిష్టప్రియుఁడై. 45

వేట వోయినపాండురాజునకు శాపంబు గలుగుట.

వ. మఱియు ననేకవినోదంబులను ననవరత కామానురూప విషయసుఖానుభవంబు
లనుం బ్రొద్దు పుచ్చుచు నాతండు మృగయావ్యసనంబునం దగిలి. 46

ఉ. వాసవసన్నిభుండు హిమవన్నగదక్షిణపార్శ్వభూములఁ
శ్రీసతి వోనికుంతియును జెల్వగుమాద్రియుఁ దోడ రాఁగ బా
ణాసనబాణభాసితమహాభుజుఁ డై విహరించుచుండె ని
చ్ఛాసదృశంబు గా గజవశాద్వయమధ్యగజేంద్రలీలతోన్. 47

వ. మఱియుఁ దనకు ధృతరాష్ట్రుం డిష్టాన్నపానమాల్యానులేపనభూషణాదులు
నిత్యంబునుం బుత్తెంచు చుండ వనవాసవ్యాసంగంబున నుండి యొక్కనాఁడు
పెక్కుమృగంబుల నెగచి యొక్కటినేనియు నేయం గానక కినిసి యొక్కయెడ.

క. మనసిజరాగంబునఁ బెనఁ,గినయిట్టిని లేడిఁ జూచి కృతహస్తుఁడు పె
ల్చిన యేనమ్ముల నారెం,టిని ద్రెళ్లఁగ నేసెఁ గడుఁ గఠినహృదయుం డై. 49

వ. ఇట్లేసి యబ్బాణంబులు పుచ్చికొని యున్నయప్పాండురాజుం జూచి యమ్మిథునం

---

1 పతితర; పరికృత. 2 •నభయంకరత్వంబున మహీ (పతు) ప్రజలకు. 3 రాఁ గృపాణబా.

బునం దల్పావశిష్టజీవం బై పడి యున్నమృగంబు మనుష్యవచనంబుల
ని ట్లనియె. 50

తరలము. హరిపరాక్రమ యేను గిందముఁ డన్మునిఁ మృగముల్ నిరం
తరము నిట్లు రమింపఁ బోయిన దద్రతం బెడఁ గోరి సుం
దరమృగాకృతి నేను భార్యయు దారుణాటవిఁ గామభో
గరతి నుండితి మిష్టచారిమృగవ్రజంబులపొత్తునన్. 51

వ. మృగంబుల మై యున్నమమ్ము వధియించిన దీన నీకు దోషంబు లేదు వేఁట
లాడుటయు మృగంబులఁ జంపుటయు రాజులకుఁ [1]గర్తవ్యంబ యయినను. 52

తే. పఱవ నోపక యున్న మైమఱచి పెంటిఁ
బెనఁగి యున్నసు బ్రసవింప మొనసియున్నఁ
దెవులుగొని యున్న మృగముల దివిరి యేయ
రెఱచి యాహారముగ మనునెఱుకు లయిన. 53

చ. ఇన[2]సమతేజు లై ధరణి నెన్నఁడు ధర్మపథంబు దప్పఁ బ్రో
క్కని భరతాదిరాజులజగన్నుతవంశమునందుఁ బుట్టి య
త్యనఘచరిత్ర యిట్లు దగునయ్య యధర్మువు నేయ నీయెఱుం
గనినృపధర్ములుల్ గలవె కౌరవపుంగవ గౌరవస్థితిన్. 54

వ. అని తన్ను నిందించి పలికిన నామృగంబు పలుకుల కలిగి పాండురా జి ట్లనియె.

తే. పగఱఁ గని సైఁతు రేనియు మృగకులంబుఁ, గని సహింపరు రాజులు మొనసివానిఁ
గ్రంచఱంగఁజంపుదురు నమ్మించి చంపఁ,జనదు మాయాబలంబునఁ జనదు చంప. 55

వ. తొల్లి యగస్త్యమహాముసీంద్రుండు మృగమాంసంబున నిత్యశ్రాద్ధంబు నేయు
చుండి రాజులకు మృగవధదోషంబు లేకుండ [3]నిర్మించె దీని నీకు నిందింపం
దగునే యనుచున్న నామృగంబు బాణఘాతక్షతవేదన సహింపనోపక సర్వ
ప్రాణు[4]లకు సాధారణం బయి యిష్టం బగుసుఖావసరంబున నున్నమమ్ము
ననపరాధుల వధించితి గావున నీవునుం బ్రియాసంగమం బయినయప్పుడ
పంచత్వం బొందెదు మని నీప్రియయు నిన్ను ననుగమించు నని పాండురాజు
నకు శాపం బిచ్చి గతప్రాణములై పడియున్నమృగంబులం జూచి శోకించి
పాండురాజు పరమనిర్వేదనపరుం డయి. 57

క. ఎట్టివిశిష్టకులంబునఁ, బుట్టియు సదసద్వివేకములు గల్గియు మున్
గట్టినకర్మఫలంబులు, నెట్టన భోగింప కుండ నేర్తురె మనుజుల్. 58

వ. కామవ్యామోహితుం డయి కొండుకనాఁడు మదీయజనకుండు పరలోకగతుం
డైనఁ దత్క్షేత్రంబున ధర్మమయుం డయినకృష్ణద్వైపాయనమునివలన నుద్భవిల్లి
ధర్మప్రవృత్తుండ నై యున్నసా కిట్టిదుర్వ్యసనంబు కర్మవశంబున సంభవించె

---

1 ధర్మంబు. 2 నిభ. 3 నిర్ణయించె. 4 లందు సాధారణరూపం బై యిష్టం. 5 ణు లై.

నింక మునివృత్తియ యుచితంబు గావున సర్వసంగమంబులు విడిచి సర్వభూతంబుల యందు సమచిత్తుండ నై హింస దలంపక నిత్యంబు నొకొక్కక వనస్పతియందు నొకొక్కవన్యఫలంబు భిక్షు గొని యసంభవం బయిననాఁ డుపవాసంబు సేసి వృక్షమూలంబున నుండి పాంసుపరిచ్ఛన్న దేహుండ నయి. 59

సీ. ఇంద్రియార్థంబులం దింద్రియవ్యాపార ముడిగించి క్రియలెల్ల విడిచి [1]పుణ్య
పాపబంధంబుల నోపి బంధింపంగఁబడక మనోవృత్తి నొడిచి నాకు
నిది ప్రియం బప్రియం బిది నింద యిది మహాస్తుతి యిది యనక సంతతనితాంత
సంతోషయుతుఁడ నై వంతయు భయమును శీతాతపంబులు వాతగతియు

ఆ నెఱుఁగ కివ్విధమున [2]మఱచి శరీరంబు, మరణజీవితముల కురువిషాద
[3]తోషవృత్తు లుడిగి భీషణాటవి నుండి, చేసెదను దపంబు భాసురముగ. 60

వ. అని నిశ్చయించి గొంతిని మాద్రినిం జూచి మీర లిందుండి నవయక హస్తి పురంబునకుం జని నాతపోవృత్తి నునికి రాజునకు సత్యవతీదేవికి భీష్మునకు విదురునకుం గౌసల్యలకు వృద్ధపురోహిత బ్రాహ్మణులకుం జెప్పి యం దుండుం డనిన వారలు బాష్పధారాపూరితనయన లయి యిట్టియుగ్రతపంబు విడిచి మమ్ము విడువనియట్టియాశ్రమంబుననుండి తపంబు నేయునది యేము నిన్ను విడిచి పోవ నోపము మమ్ము విడిచితేని యిప్పుడ ప్రాణంబుల విడుతు మనిన వారల నిశ్చయం బెఱింగి యట్లేని నాయొద్దన యుండుం డేను వానప్రస్థాశ్రమంబున వల్కలంబులు గట్టి రేపును మధ్యాహ్నంబునప్పుడును స్నానంబు సేసి వేల్చుచుం గందమూలఫలాశనుండ నై పితృదేవతల వాక్కలివన్యఫలంబులం దనుపుచుఁ గ్రమంబున దేహమోక్షణంబు సేయుదు ననియప్పుడు. 61

పృథ్వి. అమూల్యమణిభూషణంబులు గజాశ్వబృందంబులుఁ
సమృద్ధధనధాన్యరాసులుఁ బ్రశస్తగోవర్గముం
గ్రమంబునను భూసురేశుల కగణ్యపుణ్యార్థి యై
యమర్త్యనిభుఁ డిచ్చెఁ బాండువిభుఁ డత్యుదారస్థితిన్. 62

వ. మఱియుం గలవస్తువు లెల్లను ధృతరాష్ట్రున కిచ్చి పుచ్చి మమతాహంకార విముక్తుం డై ధర్మపత్ను లయిరువురుఁ దనయట్ల తపస్విను లై తోడ రా నుత్తరాభిముఖుం డై యరిగి నాగశైలంబును జైత్రరథంబును హిమవంతం బునుం గడచి సురసిద్ధసేవితం బయినగంధమాదనంబునం గొండొకకాలంబుండి యింద్రద్యుమ్నం బనుకొలనును హంసకూటంబును నతిక్రమించి. 63

పాండురాజు శతశృంగంబునందుఁ దపోవృత్తి నుండుట.

మ. యతిసంఘంబులసంగతిఁ దురితకర్మాపేతుఁ డై యేఁగి సం
తతసిద్ధామరయక్షసేవితసముద్యచ్ఛృంగ మై యున్న యా

---

1 పుచ్చి. 2 నివుర. 3 (రోష) తోషవృత్తు లుడిచి.

శతశృంగం బనుపర్వతంబున శుభాచారుండు నిత్యవ్రతో
ద్యతుఁ డై ఘోరతపంబు సేసె మునిబృందం బద్భుతం బందఁగన్. 64

వ. ఇట్లు శతశృంగంబున నుత్తరభాగంబునందుఁ దపంబుసేయుచు బ్రహ్మఋషి సమానుం డై దివ్యవిమానంబు లెక్కి వచ్చుచుం బోవుచున్న దేవగణంబుల చేత సంకీర్ణం బై నస్వర్గమార్గంబున నుత్తరాభిముఖులై యూర్ధ్వలోకంబున కనాయాసంబున నరిగెడుమునిసహస్రంబుం జూచి మీర లెందులకుఁ బోయెద రని యడిగిన నప్పాండురాజునకు వార లి ట్లనిరి. 65

క. అమవస గావున నేఁ డ,క్కమలజుఁ గొలువఁగ మహర్షిగణములు పిత్రసం
ఘములును బోదురు బ్రహ్మో,డమునం గలవార లం దొడంగూడంగాన్. 66

వ. అది కారణంబుగా నేమును బ్రహ్మలోకంబునకుం బోయెద మనిన నమ్మునుల పిఱుంద భార్యాద్వయసహితుం డై సమవిషమప్రదేశంబులం జనుచున్న యప్పాండురాజుం జూచి ఋషు లి ట్లనిరి. 67

క. [1]వీర లతిలలితమృదులా,కారలు గిరివిషమగహనగహ్వారముల రా
నేరరు గావున నిట చను,దేరక నిలువుండ యివియు దేవపథంబుల్. 68

క. అనిన విని నరుల కక్కడఁ, జనఁ బోలమి యొఱఁగి పాండుజనపాలకుఁ డి
ట్లనియెను స్వర్గద్వారం, బనపత్యులు గాన నోప రఁట మును లయ్యెన్. 69

వ. అపుత్రస్య గతిర్నాస్తి యనువేదవచనంబు గలదు గావున నే నపుత్రకుండ నేమి సేయుదు ననిన మునులును గరుణించి యోగదృష్టి ననాగతం బెఱింగి నీవపుత్రకుండవు గావు దైవాధిష్ఠితం బైనసంతానంబు నీకు ధర్మానిలశక్రాశ్వినుల వరంబున నగు నక్షయలోకంబులుం బడయుదువు గావున సంతానార్థంబు యత్నంబు సేయు మనిన విని పాండురా జాత్మగతంబునఁ బురుషుండు పుట్టుచుండి దేవఋషిపితృమనుష్యులఋణంబులు నాలుగింటితోడం బుట్టి యథాకాలవిధుల వానివలన విముక్తుండు గావలయు నట్లు గానివానికిఁ బుణ్యలోకంబులు లేవు యజ్ఞంబులంజేసి దేవతలఋణంబును దపస్స్వాధ్యాయబ్రహ్మచర్యవ్రతంబులంజేసి ఋషులఋణంబును శ్రాద్ధపుత్రలాభంబులంజేసి పితరుల ఋణంబును [2]నానృశంస్యంబునంజేసి మనుష్యులఋణంబునుం బాప వలయు నందుఁ బితరులఋణంబు దక్కఁ దక్కినమూఁడు ఋణంబులవలన విముక్తుండ నయితి. 70

తే. దేహనాశంబుతోడన తీఱు నెల్ల, ఋణములును మఱి పితరులఋణము దేహ
నాశ మయినను దీఱదు నాకు నదియ, తక్కియున్న ది యే నెట్లు దానిఁ బాతు.

---

1 మీర...కారులు గిరిగహనకుంజగహ్వర...నీ వుండు మివియ. 3 సూనృతధనార్జనంబులం జేసి; అనృతంబు పొరయమిం జేసి.

వ. అని దుఃఖించి మృగశాపంబు దలంచి తనవలన సంతానం బయ్యెడివిధంబు లేమి యెఱింగినవాఁ డై యొక్కనాఁ డేకాంతంబ గొంతి కి ట్లనియె. 72

ఉ. దానములం దపంబుల సదక్షిణయజ్ఞములన్ విహీనసం
తానుల కూర్ధ్వలోకసుపథం[1]బు లవశ్యము గావు లబ్ధసం
తానుల యెందుఁ బూజ్య లిది తథ్యము గావున నొండు దక్కి సం
తానము నాకు నయ్యెడువిధం బొనరింపుము ధర్మసంస్థితిన్. 73

క. అనపత్యుఁడ నై జీవిం,చిన మృతిఁబొందినను నిర్విశేషంబ యిహం
బును బరమును నఫలతఁ గా,వున సంతతి వడయు ధర్మువున ధర్మసతీ. 74

వ. [2]ఔరస క్షేత్రజ దత్తక కృత్రిమ గూఢోత్ప న్నాపవిద్ధు లనునార్వ్వురు పుత్త్రులు బంధువులు దాయాదులు నగుదురు కానీన సహోఢ క్రీత పౌనర్భవ స్వయం దత్త జ్ఞాతు లనునార్వ్వురు పుత్త్రులు బంధువు లగుదురు గాని దాయాదులు గారట్టి పుత్త్రులలో నౌరసున కించుకయ తక్కువగాని తక్కటిపుత్త్రులకంటె క్షేత్ర జుండుత్కృష్టుం డందును దేవరన్యాయజాతుండు త్తముం డంద్రు గావున నస్మ న్ని యోగంబునం జేసి ధర్మమార్గంబున క్షేత్రజులం బడసిన నేనును బుత్త్ర వంతుల పుణ్యలోకంబులు వడయ నేర్తు నిచ్చలుం గేకయరా జైనశారదండా యని పుత్రోత్పాదనంబునం దశక్తుం డయి తనధర్మపత్ని నీచెలియలి శ్రుతసేనం బుత్త్రార్థంబు నియోగించిన నది బ్రాహ్మణవచనంబునం బుణ్యస్నాత యై పుంస వనహోమంబు సేయించి ఋత్విజులవలన దుర్జయాదు లయినకొడుకుల ముప్పువురం బడసెఁ బుత్త్రలాభంబున ననంతపుణ్యఫలం బగుట నది ధర్మ్యంబయినయాచారం బనిన విని యిట్లనియె. 75

క. భరతకులశ్రేష్ఠుఁడ వయి, పరఁగిన నీ కేము ధర్మపత్నుల మయి యిం
కొరుల మనుష్యుల నంతగ,కరణంబులఁ దలఁప బొందఁ గా నోపుదుమే. 76

వ. భవత్ప్రసాదంబున మాయందుఁ బుత్రోత్పత్తి యగు నెట్లనిన దీని కనుగుణం బయినది యొక్కపుణ్యకథఁ దొల్లి పౌరాణికులవలన నావినినదానిం జెప్పెదఁ జిత్తగించి వినుమని పాండురాజునకుఁ గుంతి యిట్లనియె 77

వ్యుషితాశ్వుం డనురాజువృత్తాంతము.

చ. అతులబలప్రతాపమహిమాధికుఁ డై వ్యుషితాశ్వుఁ డన్మహీ
పతి నయధర్మతత్పరుఁడు పౌరవవంశజుఁ డశ్వమేధముల్
శత మొనరించుచుండి భుజశక్తి జయించె మహీశులం బ్రవ
ర్ధితయశుఁ డై ప్రతీచ్యుల నుదీచ్యులఁ బ్రాచ్యుల దాక్షిణాత్యులన్. 78

---

1 బులు వశ్యము. 2 ఔరస క్షేత్రజ కృత్రిమ పౌనర్భవ కానీన గూఢోత్పన్ను...దత్త (క్రీతా) కృత కాపవిద్ధ సహోఢ జ్ఞాతిరేతు (దౌహిత్రు) లను నార్వ్వురు.

క. ఆతనియజ్ఞంబునఁ బరు,హూతపురస్సరమరుద్గణోత్తము లధిక
ప్రీతిఁ జనుదెంచి హవ్యము, లాతతహస్తములఁ గొందు రగ్నిముఖమునన్. 79

వ. అట్టి వ్యుషితాశ్వుండు కాక్షీవతి యైనభద్ర యును తనభార్యయందు ననవరత కామాసక్తిం జేసి యక్ష్మరుజాక్రాంతుం డయి యస్తమించిన నది పుత్రాలాభ దుఃఖిత యయి పతివియోగంబు సహింప నోపక. 80

తే. పతియు లేక జీవించు నయ్యతివ [1]కయిన, జీవనముకంటె దానికిఁ జావ లగ్గు
కాన నీతోన చనుదెంతుఁ గాని నిన్నుఁ, బాసి యిందుండఁ గా నోప వాసవాభ. 81

వ. కాదేని నాకు [2]నీపుణ్యమూర్తిప్రతిమూర్తు లైనపుత్త్రులం బ్రసాదింపు మని దర్భాస్తరణశాయిని యై యాశవంబుఁ గౌఁగిలించుకొని విలాపించు చున్న దానికి వానిశరీరముననుండి యొక్కదివ్యవాణి యి ట్లనియె. 82

క. విదితముగ నీకు వర మి,చ్చెద నోడకు లెమ్ము గుణవశీకృతభువనుల్
సదమలచరిత్రు లాత్మజు, లుదయింతురు పగవ కుండు ముదితేందుముఖీ. 83

వ. ఋతుమతి వయినయష్టమదివసంబున నేనిం జతుర్దశదివసంబున నేని శుచి యై శయనంబున నుండి నన్నుఁ దలంపు మనిన నదియుం దద్వచనానురూపంబు నేసి మువ్వురుసాల్వులును నల్వురుమద్రులునుంగా నేడ్వురు గొడుకులం బడసె నది గావున నీవు మాయందు [3]ననుగ్రహంబున నపత్యంబు వడయు మనినం గుంతిం జూచి పాండురాజు ధర్మ్యం బయినయొక్కపురాణకథఁ జెప్పెదఁ దొల్లి స్త్రీలు పురుషులచేత [4]ననావృత లయి స్వతంత్రవృత్తి నఖిలప్రాణిసాధారణం బైనధర్మంబునం దమతమవర్ణంబులయందు ఋతుకాలంబు దప్పక నియతా నియతపురుష లయి ప్రవర్తిల్లు చున్న నుద్దాలకుం డనునొక్కమహాముని భార్య నతిసాధ్వి నధికతపోనిధి యైనశ్వేతకేతుతల్లి ఋతుమతి యైనదాని నొక్కవృద్ధ విప్రుం డతిథి యై వచ్చి పుత్రార్థంబు గామించిన శ్వేతకేతుం డలిగి యిది ధర్మ్య మిరుద్ధం బని యాక్రోశించి దాని సహింపనోపక. 84

సీ. ఇది యాదిగా సతు లెన్నండుఁ బరపురుషార్థినుల్ గాఁ జన దన్యపురుష
సంగమంబునఁ జేసి సకలపాతకములు నగుఁ బరిగ్రహభూత లయినసతుల
[5]కిట్టిద మర్యాద యిమ్మనుష్యుల కెల్లఁ జేసితి లోకప్రసిద్ధి గాఁగ
ననిధర్మ్యమైనమర్యాద మానవులకుఁ దద్దయు హితముగా ధర్మమూర్తి
ఆ. యబ్జభవసమానుఁ డగుశ్వేతకేతుండు, నిలిపె నదియు ధారుణీజనంబు
నందు లోకపూజ్యమై ప్రవర్తిల్లుచు, నుండె శిష్టసంప్రయుక్తిఁ జేసి. 85

వ. మఱియుఁ దిర్యగ్యోనులయందును నుత్తరకురుదేశంబులయందును మొదలింటి

---

1 కైన. 2 నీపుణ్యమూర్తియందు మూర్తిమంతు (నీపుణ్యమూర్తి మూర్తు) లైన...శాయి యైన యాశవంబు. 3 దైవానుగ్రహంబున. 4 నవారిత లై. 5 కిట్టిద కాఁగ నే నిమ్మనుష్యుల.

ధర్మంబ యిప్పుడుం బ్రవర్తిల్లుచుండు నట్లు మనుష్యాలయందు శ్వేతకేతుండు సేసినధర్మస్థితికారణంబున నాటంగోలె. 86

క. పురుషులచే ధర్మస్థితిఁ, బరిగ్రహింపంగఁ బడినభార్యలకు నిరం
తరము నిజపురుషభక్తియుఁ, బరపురుష[1]విసర్జనంబుఁ బరిచిత మయ్యెన్. 87

తే. భర్తచేత నియోగింపఁ బడక సతికి, నెద్దియును జేయఁ గాఁ దగ డెద్ది యైన
భర్తచేత నియోగింపఁబడినదానిఁ, జేయ కునికి దోషం బని చెప్పె మనువు. 88

వ. పతి నియోగించినదానిం జేయనినాఁడు భార్యకుం బాతకం బని యెఱింగికాదె తొల్లి సౌదాసుం డైనకల్మాషపాదుం డనురాజర్షి చేత నియుక్తయై వానిభార్య మదయంతి యనునది వసిష్ఠు వలన నశ్మకుం డనుపుత్త్రుం బడసె నస్మజ్జన్మంబు నిట్టిద మహాముని యయినకృష్ణద్వైపాయనువలనఁ గురుకులవృద్ధిపొందఁ నే ముద్భవిల్లితిమి కావున నీ విన్నికారణంబులు విచారించి నానియోగంబు సేయుము. 89

చ. అలయక ధర్మశాస్త్రములయందుఁ బురాణములందుఁ జెప్పె ను
త్పలదళనేత్ర [2]విందుమ యపత్యము మే లని కావున య శో
నిలయులఁ బుత్త్రులం బడయు నీ కొనరించెద సంగతాంగులీ
దళవిలసన్మదీయకరతామరసద్వయ యోజితాంజలిన్. 90

వ. అని పుత్త్రముఖావలోకనలోలత్వంబున దీనవదనుం డై దేవిం బ్రార్థించినఁ గుంతియుం బుత్త్రోత్పాదనోన్ముఖ యై కుంతిభోజునింటఁ దనకొండుకనాఁడు దుర్వాసునిచేతం బడసినమంత్రంబు తెఱంగు పతి కెఱిఁగించి యమ్మంత్రంబున కిది యవసరం బయ్యె నేవేల్పు నారాధింతు నాన తి మ్మనిన సంతసిల్లి కుంతీదేవికిం బాండురా జి ట్లనియె. 91

క. లలితాంగి యెల్ల లోకం,బులు ధర్మువునంద నిలుచుఁ బొలుపుగ ధర్మం
దలఁపుము మఱి యాతఁడె వే,ల్పులలోపలఁ బెద్ద ధర్మువున సత్యమునన్. 92

వ. అని నియోగించినఁ గుంతియుం బతికిఁ బ్రదక్షిణంబుఁ జేసి సమాహితచిత్త యై మహాముని యిచ్చినమంత్రంబు [3]విధివంతంబుఁ జేసి ధర్ముని నారాధించిన నాధర్మండును యోగమూర్తిధరుం డై వచ్చి వరం బిచ్చినం గుంతియుఁ దత్ప్రసాదంబున గర్భంబు దాల్చి సంవత్సరంబు పరిపూర్ణం బైన. 93

కుంతీదేవియందు ధర్మరాజుజననము.

ఉ. శాత్రవజైత్ర తేజమున సర్వదిశల్ వెలుఁగొంద నైంద్రన
క్షత్రయుతుండు గా శశిప్రకాశజయోన్నత మైనయష్టమీ
మిత్రముఖగ్రహప్రతతి మేలుగ నాభిజితోదయంబునం
బుత్త్రుఁడు ధర్మువంశమునఁ బుట్టె నతిస్థిరధర్మమూర్తి యై. 94

---

1 విపర్జితంబుఁ 2 విందుము నసత్యము. 3 విధివత్తుగాఁ.

క. ధరణీసురు లాదిగ ను,ర్వరలోఁ గలసర్వభూతవర్గం బెల్లం
బరమోత్సవ మొందెను గుణ,శరణ్యుఁ డగుధర్మజన్మజన్మదినమునన్. 95

క. శతశృంగనిలయు లగుసం, [1]శితవ్రతులు విప్రవరులు సేసిరి ధర్మ
స్థితి జాతకర్మ మత్యు,న్నతిఁ బొండు ప్రథమపుత్రునకు హర్షముతోన్. 96

క. కురుకులవిభుఁ డగు ధర్మ,స్థిరమతి యగు నీతఁ డనుచు ధృతిఁజేసి యుధి
ష్ఠిరుఁ డనునామముఁ దా ను,చ్చరించె నాకాశవాణి జనవినుతముగాన్. 97

వ. ఇట్లు పుత్రోదయంబునఁ బరమహర్షసంపూర్ణహృదయుం డై పాండురాజు కుంతీ మాద్రీసహితుం డై శతశృంగంబున నున్నయవసరంబున నట ముందఱి ధృత రాష్ట్రావలన గాంధారి కృష్ణద్వైపాయనువరంబున గర్భంబు దాల్చి యొక్క సంవత్సరంబు నిండినఁ బ్రసూతి గాకున్నం బదరుచుఁ బుత్రలాభ లాలస యయి యున్నయది యప్పు డయ్యుధిష్ఠిరజన్మంబు విని [2]మన్యుతాపంబున నుదరతాడ నంబుఁ జేసికొనిన గర్భపాతం బగుడు. 98

క దాని నెఱిఁగి పరాశర,సూనుఁడు చనుదెంచి సుబలసుతఁ జూచి మనో
హీన వయి గర్భపాతము, గా నిట్టులు నేయు టిదియుఁ గర్తవ్యంబే. 99

క. ఇమ్మాంసపేశి నేకశ,తమ్ముదయింతురు సుతులు ముదమ్మున నిది త
థ్యమ్మింక నైన నతియ,త్నమ్మున రక్షింపు దీని నావచనమునన్. 100

వ. అని [3]గాంధారిం బదరి తొల్లి వేదంబులు విభాగించినమహానుభావుం డమ్మాంస పేశి నేకోత్తరశతఖండంబులుగా విభాగించి వీని వేఱువేఱ ఘృతకుండంబులం బెట్టి శీతలజలంబులం దడుపుచు నుండునది యిందు నూర్వురు గొడుకులు నొక్కకూఁతురుం బుట్టుదు రని చెప్పి చనినఁ దద్వచనప్రకారంబు చేయించి గాంధారీధృతరాష్ట్రులు సంతసిల్లి యున్న నిట శతశృంగంబున. 101

చ. నిరుపమకీర్తి పాండుధరణీపతి వెండియుఁ గుంతిఁ జూచి యం
బురుహదళాక్షి యింక నొకపుత్త్రు నుదారచరిత్రు నుత్తమ
స్థిరజవసత్త్వ నయ్యనిలదేవుదయం [4]గలిగింపు పెంపుతోఁ
గురుకులరక్షకుం డతఁ డగున్ బలవద్భుజవిక్రమోన్నతిన్. 102

వ. అని పనిచిన నెప్పటియట్ల కుంతీదేవి వాయుదేవు నారాధించి తత్ప్రసాదంబున గర్భంబు దాల్చి సంవత్సరంబు సంపూర్ణం బగుడు. 103

చ. సుతుఁడు నభస్వదంశమున సుస్థిరుఁ డై యుదయించినఁ మహా
యతికృతజాతకర్ముఁ డగునాతని ఖ్యాతతవీర్యవిక్రమో
న్నతునకు భీమసేనుఁ డనునామముఁ దానొనరించె దివ్యవా
క్కృతి శతశృంగశైలనివసన్మునిసంఘము సంతసిల్లఁగన్. 104

---

1 శితవ్రతులును విప్ర (సిద్ధ) వరులు. 2 మనస్తాపంబున. 3 గాంధారి కలిగి. 4 జని యింపు నెమ్మితోఁ గురుకులరక్షుఁ డాతఁడ యగున్.

దుర్యోధనాదులజననము.

క అనిలజుపుట్టినదివసము, నన యట దుర్యోధనుండు నరనుతధృతరా
ష్ట్రునకుఁ గాంధారికి నగ్రనందనుఁడు ఘనుఁడు పుట్టుఁ గలియంశమునన్. 105

శా. ఆదుర్యోధనుఁ డుద్భవిల్లుడును గ్రవ్యాదారవంబుల్ శివా
నాదంబుల్ మదఘూకఘూంకృతులు నానారాసభధ్వానముల్
భూదిక్కంపము గాఁ జెలంగె విగతాంభోభృన్న భోవీథియం
దాదిత్యద్యుతి మాయఁగాఁ గురిసె ను గ్రాసృజ్మహావర్షముల్. 106

వ. మఱియు దుర్యోధనజన్మానంతరంబున ధృతరాష్ట్రునకు వైశ్యాపుత్త్రుం డయిన
యుయుత్సుండుపుట్టె నంతగాంధారికి నొకొక్కదివసంబున నొకొక్కరుండు
గాఁ గ్రమంబున దుశ్శాసన దుస్సహ దుశ్శల జలసంధ సమ సహ విం దానువింద
దుర్ధర సుబాహు దుష్ప్రధర్షణ దుర్మర్షణ దుర్ముఖ దుష్కర్ణ కర్ణవివింశతి వికర్ణ
శల సత్త్వ సులోచన చిత్రోపచిత్ర చిత్రాక్ష చారుచిత్ర శరాసన దుర్మద
దుర్విగాహ వివిత్సు వికటానన ోర్ణనాభ సునాభ నం దోపనందక చిత్ర బాణ
చిత్రవర్మ సువర్మ దుర్విమోచ నాయోబాహు మహాబాహు చిత్రాంగ చిత్ర
కుండల భీమవేగ భీమబల బలాకి బలవర్ధ నోగ్రాయుధ సుషేణ కుండధార
మహోదర చిత్రాయుధ నిషంగి పాశి బృందారక దృఢవర్మ దృఢక్షత్ర సోమకీ
ర్త్యనూదర దృఢసంధ జరాసంధ సత సువా గుగ్రశ్రవ ఉగ్రసేన సేనానీ
దుష్పరాజ యాపరాజిత కుండశాయి విశాలాక్ష దురాధర దృఢహస్త సుహస్త
వాతవేగ సువర్చ ఆదిత్యకేతు బహ్వాశి నాగదత్తాగ్రయాయి కవచిక్రథనకుండ
ధనుర్ధరోగ్ర భీమరథవీర బాహ్వాలోలు పాభయరౌద్రకర్మదృఢ రథాశ్రయా
నాధృష్య కుండభేది విరావి ప్రమథ ప్రమాథి దీర్ఘరోమ దీర్ఘబాహువ్యూఢోరు
కనకధ్వజ కుండాశి విరజసు లనంగా నూర్వురు గొడుకులు పుట్టిన. 107

తే. ఆతనూజుల కందఱి కనుజ యై ల,తాంగి దుశ్శల యనుకూఁతు రమరఁ బుట్టె
నందు దౌహిత్రవంతులదైనపుణ్య,గతియుఁ గాంతునేనని పొంగెఁ గౌరవుండు.

వ. ఇ ట్లేకోత్తరశతపుత్త్రులం బడసి కృతార్థుండై యున్నధృతరాష్ట్రునకడకు భీష్మవిదు
రాదిబంధుజనంబులుఁ బురోహితప్రముఖబ్రాహ్మణవరులును వచ్చి యొక్కనాఁ
డేకాంతంబ యి ట్లనిరి. 109

క. మనదుర్యోధనుజన్మం,బునఁ బెక్కులు దుర్నిమిత్తములు పుట్టె జగ
జ్జనసంక్షయజననుం డగు, ననిపలికెద రెఱుక గలమహాత్ములు వానిన్. 110

క. కులమునకు నఖిలలోకం,బులకు నపాయంబు సేయుపురుషాధముఁ ని
ర్మూల [1]దూషించి జగంబును, గులమును రక్షించుటుఁదె కువలయనాథా. 111

వ. కావున నిప్పుడు దుర్యోధను దూషింతము నీకు వెండియుఁ బుత్త్రశతంబుసంపూ

---

1 వధియించి.

ర్ణం బయి పెరుఁగుచున్నయది యనిన ధృతరాష్ట్రుండు పుత్రమోహంబున
నప్పలుకులు విన నోపకుండె నంత నట శతశృంగంబునఁ గుంతీదేవి భీమసేను
సుపుత్రుం బడసి దశమదివసంబున వేల్పులకు [1]మ్రొక్కఁ గొడుకు నెత్తికొని
దేవగృహంబునకుఁ బోవునెడ నతివిషమగహనగిరిగహ్వరంబుననుండి యొక్క
పులి వెలువడి యామిషార్థి యయి పయికి లంఘించిన. 112

క. వీరుఁడు పాండుమహీపతి, దారుణబాణత్రయమునఁ దదాత్మఘ్రంబుల్
ధారుణిఁ ద్రెళ్లఁగ నడుమన, భూరిభుజుం డేసి కాఁచె బుత్త్రుం దేవిన్. 113

క. ఊరుశార్దూలభయంబునఁ, బరవశ యయి కుంతి యున్న బాలకుఁడు శిలో
త్కరముపయిఁ బడియెఁ [2]దనని,ష్ఠురతనుహతిఁ జేసి రాలు చూర్ణంబులుగాన్. 114

వ. దానిం జూచి పాండురాజు సంభ్రమంబునఁ బఱతెంచి విస్మితుం డై కొడుకు నెత్తి
కొని కుంతీదేవిం దోడ్కొని వేల్పులకు మ్రొక్కించి [3]మగుడి నిజాశ్రమంబునకు
వచ్చి సుఖం బుండి గాంధారీధృతరాష్ట్రులకుఁ బుత్త్రశతంబు పుట్టుట విని ఋషుల
వలన దివ్యమంత్రోపదేశంబుఁ గొని. 115

ఇంద్రప్రసాదంబునఁ గుంతి కర్జునుఁ డుదయించుట.

క. కొడుకుం ద్రిలోకవిజయుం, బడయుదు ననిఘోర మగుతపం బొనరింపం
దొడఁగె సురరాజు నెడలో, నిడికొని యేకాగ్రబుద్ధి [4]నేకాంతమునన్. 116

వ. ఇట్లతినిష్ఠ నేకపాదస్థితుం డయి తపంబు సేయుచుఁ గుంతి నొక్కసంవత్సరంబు
వ్రతంబు సేయం బంచి యున్న నప్పాండురాజున కింద్రుండు ప్రత్యక్షుం బై. 117

క. పుత్త్రుఁడు నీ కుదయించు న,మిత్త్రక్షయకరుఁడు బంధుమిత్త్రాంబుజస
న్మిత్త్రుం డని వర మిచ్చిన, ధాత్రీపతి పొంగి పృథకుఁ దా ని ట్లనియెన్. 118

క. ధనమున విద్యను సంతతిఁ, దనిసినవా రెందుఁ గలరె ధవళేక్షణ కా
వున నా కింకను బలువురఁ, దనయులఁ బడయంగవలయు ధర్మువుపేర్మిన్. 119

చ. అమరగణంబులోనఁ [5]బరమార్థమ యింద్రుఁడు పెద్ద సర్వలో
కములకు వల్లభుం డతఁడ కావున నయ్యమరాధిపప్రసా
దమున సుతుక్ష సురేంద్రసము ధర్మసమన్వితు నస్మదీయవం
శము [6]వెలిఁగింపఁగాఁ బడయు సర్వజగత్పరిరక్షణక్షమున్. 120

వ. అని నియోగించినఁ గుంతియుఁ దొల్లిటియట్ల దుర్వాసునిచ్చిన మంత్రంబున
నింద్రు నారాధించినఁ దత్ప్రసాదంబునఁ గుంతికి. 121

క. స్థిరపౌరుషుండు లోకో, త్తరుఁ డుత్తరఫల్గునీప్రథమపాదమునన్
సురరాజునంశమున భా,సురతేజుఁడు వంశకరుఁడు సుతుఁ డుదయించెన్. 122

---

1 మ్రొక్కింపఁ. 2 దదాత్మ, సురతను...చూర్ణం బయ్యెన్. 3 వ్రాతప్రతులందును ప్రథమముద్రితప్రతులందును 'మగుడి' యనియె యున్నది. 4 నిష్ఠాత్మం డై. 5 బరమార్థము నింద్రుఁడు. 6 వ్రాతప్రతులఁ బెక్కింట 'వెలుగింప' అని యున్నది.

వ. అయ్యవసరంబున. 123

సీ. [1]విను కార్తవీర్యకంజెను వీరుఁ డగుట నర్జుననామ మీతండ యొనరఁ దాల్చు
నీతండ యనిఁ బురుహూతాదిసురుల నోడించి ఖాండవము దహించు బలిమి
నీతండ నిఖిలావనీతలేశుల నోర్చి రాజసూయము ధర్మరాజు [2]నునుచు
నీతండ వేల్పులచేత దివ్యాస్త్రముల్ వడసి విరోధుల నొడుచుఁ గడిమి

ఆ. ననుచు నవపయోదనినదగంభీర మై, నెగసె దివ్యవాణి గగనపీఠిఁ
గురిసెఁ బుష్పవృష్టి సురదుందుభిధ్వనుల్, చెలఁగు సకలభువనవలయ మద్రువ.

వ. మఱియు మరీచ్యాదిప్రజాపతులును ధాత్రాదిద్వాదశాదిత్యులును మృగవ్యా
ధాదిరుద్రులును వరుణాదివసువులును భరద్వాజాదిమహర్షులును భీమసేనాదిగం
ధర్వులును శేషాదిమహానాగముఖ్యులును వైనతేయాదిఖచరులును మేనకాద్యప్స
రసలును నాశ్వినులును విశ్వేదేవతలును [3]జనుదెంచిన. 125

క. శతశృంగనగేంద్రము శత,ధృతిసర్గదినంబ పోలెఁ ద్రిభువనభూత
ప్రతతిఁ బరిపూర్ణ శోభా, ధృతి నింద్రతనూజుజన్మదినమున నొప్పెన్. 126

మాలిని. సరససురవధూలాస్యంబులుఁ [4]హృద్యవిద్యా
ధరపటుపటహాతోద్యంబులుం గిన్నరీకిం
పురుషలలితగీతంబుల్ మహారమ్య మయ్యెఁ
వరమునిదివిజాశీర్వాదనాదంబుతోడన్. 127

వ. పాండురాజు పరమోత్సవంబునం గుంతివలనఁ బురుషత్రయసమానం బయిన
పుత్త్రిత్రయంబు వడసి త్రిభువనరాజ్యంబు వడసినంతియ సంతసిల్లి కుమారుల
తోడివినోదంబులం దగిలి యున్నంత మాద్రి దనయందుఁ బుత్త్రిజన్మంబువడయు
నుపాయంబు లేమికి దుఃఖించి యాత్మగతంబున. 123

ఉ. కోరినకోర్కికిం దగఁగఁ గుంతి సుతత్రితయంబుఁ గాంచె గాం
ధారియు నక్కడఁ సుతశతంబు ముదం బొనరంగఁ గాంచె నేఁ
బోరచియాఁడుఁబుట్టువునఁ బుట్టి నిరర్థకజీవ నైతి సం
సారసుఖావహం బయిన సత్సుతజన్మముఁ గానఁ బోలమిన్. 129

మాద్రికి నకులసహదేవులు పుట్టుట.

వ. అని వగచుచు నొక్కనాఁ డేకాంతంబ పతియొద్ద గద్గదవచన యై తనమనో
వాంఛితంబుఁ జెప్పి కుంతీదేవియనుగ్రహంబుం బడయ నగునేని కొడుకులం బడ
యుదు న ట్లయిన నాకును నీకును లోకంబులకును హితం బగుఁ గావున నాకుఁ
బుత్త్రోత్పాదనంబు దయసేయం గుంతీదేవికి నానతి యి మ్మనిన మాద్రికిఁ
బాండురా జి ట్లనియె. 130

---

1 ఘన. 2 ననుచు. 3 మఱియు స్వర్గంబుననున్న రాజులుం జనుదెంచిన. 4 సిద్ధ.
5 ద్యన్నినాదంబులుం గిం.

క. నావచనమున నపత్యముఁ, గావించును గుంతి నీకుఁ గడు నెయ్యముతో
నీవగచినయీయర్థమ, చూవె మనంబునఁ దలంతుఁ జొలయక యేనున్. 131

వ. అని పలికి యప్పుడ కుంతీదేవిం బిలిచి మద్రరాజపుత్రి దయిన మనోవాంఛి
తంబుఁ జెప్పి సకలలోకకల్యాణకారు లాశ్వినులు గావున వారి నారాధించి
యపత్యంబు పడయు మనిన గొంతియుం బతివచనానురూపంబుసేసి మాద్రికి
నపత్యంబు వడసిన. 132

తే. కవలవారుసూర్యేందుప్రకాశతేజు, లాశ్వినులయంశములఁ బుట్టి[1]రమరగుణులు
వారలకుఁ బ్రీతి నాకాశవాణిసేసె, నకులసహదేవు లనియెడు నామయుగము.

క. ఊర్జితులు యుధిష్ఠిరభీ,మార్జుననకులసహదేవు లన నిట్లు వివే
కార్జితయశు లుదయించిరి, నిర్జరులవరప్రసాదనిర్మితశక్తిన్. 134

వ. అంత. 135

సీ. మృగశాపభయమున జగతీశుఁ డప్పాండుపతి శతశృంగపర్వతమునందుఁ
బత్నిసమేతుఁ డై యత్నంబుతోఁ ఘోరతప మొనరించుచు విపులశక్తి
నమరవరప్రసాదమున ధర్మస్థితిఁ గొడుకుల నేవురఁ బడసె ననియు
విని వసుదేవుండు మనమున హర్షించి యనుజను మఱఁదిని ఘనుఁడు చూడఁ

తే. దనపురోహితుఁ గశ్యపుం డనుమహాత్ముఁ, [2]జిరి పుత్తెంచె నవ్విప్రుచేత భాగి
నేయు లగుకుమారులకు నమేయరత్న, భూషణావళు లిచ్చి విశేషలీల. 136

వ. అక్కశ్యపుండును జనుదెంచి పృథామాద్రీసహితుం డయి యున్న యప్పాండు
రాజుం గని వసుదేవుసందేశంబుఁ జెప్పి యక్కుమారులకు రత్నభూషణాంబరంబు
లిచ్చి క్రమంబునఁ జౌలోపనయనంబు లొనరించి వేదాధ్యయనంబు సేయించు
చున్నంత వసంతసమయంబు నఖిలజీవలోకానందజననంబై చనుదెంచుచున్న .137

వసంతవర్ణనము.

లయగ్రాహి.—

కమ్మనిలతాంతములకు మ్రొనసి వచ్చుమధుపవ్రాతగీతనినదమ్ము లెసఁగెం జూ
తమ్ములలసత్కిసలయమ్ముల[3]సుగంధిముకుళమ్ములనునానుచు ముద మ్మొనరవాచా
లమ్ము లగుకోకిలకులమ్ములరవమ్ము మధురమ్మగుచు [4]విన్చె ననిశమ్ము సుమనోభా
రమ్ముల నశోకనికరమ్ములును జంపకచయమ్ములును గింశుకవనమ్ములును నొప్పెన్.

లయగ్రాహి.—

చందనతమాల[5]తరులందు నగరుద్రుమములందుఁ గదళీవనములందు లవలీమా
కందతరుషండములయందు ననిమిషాలదకవిందసరసీ[6]వనములందు వనరాజీ

---

1 రమల. 2 బ్రీతి. 3 సు (స) గంధవకుళమ్ముల. 4 వీచె. 5 లత. 6 చయము.

[1]కందళితపుష్పమకరందరసమును దగులుచుం దనుపుసౌరభము నొంది జనచిత్తా
నందముగఁ బ్రోషితులడెందము[2]లలందురఁగమందమలయానిలమమందగతి[3]వీచెన్.

పాండురాజుమరణము.

వ. ఇట్లు సర్వభూతసమ్మోహనం బయినవసంతసమయంబునం బాండురాజు మదన సమ్మోహనమార్గణ [4]బంధీకృతమానసుం డై మద్రరాజపుత్రి వైనమనోహరా కృతియందు మనంబు నిలిపి యున్నంత నొక్కనాఁడు కుంతీదేవి బ్రాహ్మణ[5]భోజనంబు సేయించుచుండి మాద్రీరక్షణంబునం దేమఱి మఱచి యున్న యవసరంబున.

ఉ. చారుసువర్ణహాసినవచంపక[6]భూషయు సిందువారము
క్తారమణీయయుక్త వకుళదామ[7]వతంసయు నై యపూర్వశ్యాం
గారవిలాసలీల యెసఁగం దనముందట నున్న మాద్రి నం
భోరుహనేత్రఁ జూచి కురుపుంగవుఁ డంగజరాగమత్తుఁ డై. 141

క. కిందమునాపము డెందము, నం దలఁపక శాపభయమునక మాద్రి గడుక్
వందురి వారింపఁగ బలి,మిం దత్సంభోగసుఖసమీహితుఁ డయ్యెన్. 142

వ. దానం జేసి విగతజీవుం డైనయప్పాండురాజుం గౌఁగిలించికొని [8]మాద్రి యఱచుచున్న దానియాక్రందనధ్వని విని వెఱచి కుంతీదేవి గొడుకులుం దానును బఱతెంచి పతియడుగులపయింబడి యేడ్చుచున్న నెఱింగి శతశృంగనివాసు లగుమును లెల్లం దెరలి వచ్చి చూచి శోకవిస్మయాకులితచిత్తు లయి రంతఁ గుంతీదేవి మాద్రి కిట్లనియె. 143

ఉ. నా కెడ యిమ్ము లెమ్ము కురునాథుమనఁగ్రియధర్మపత్ని [9]నే
నేకత మెట్టు లుండుదు మహీపతితోడన పోదుఁ బుత్రులం
జేకొని పెన్పు నా[10]పనుపుఁ జేయుము నావుడు మాద్రి దద్దయుఁ
శోకపరీతచిత్త యగుచుం బృథ కిట్లనియెం[11]బ్రియంబునన్. 144

తరువోజ. [12]కురువంశవిస్తారకులధర్మయుక్తిఁగొడుకులఁబడసియిక్కురుకుంజరునకుఁ
గరము మనఁగ్రీతి గావించుపుణ్యగతికిఁ గారణమవై కమలాక్షి నీవు
దిరముగా నిష్టంబు దీర్చి తే నిందు ధృతిఁ బతియిష్టంబు దీర్పన కాన
యరిగెదఁ బతితోడ నన్యలోకంబునందైనఁ బ్రీతిసేయఁగఁ గాంతు ననియు. 145

వ. మఱియు మృగశాపభయం బెఱింగియు ని ట్లేమఱినయతిప్రమత్తురాల నే

---

1 సందళిత. 2 లు వందురఁగ...నిందగతి. 3 'వీఁచె' అని కొన్నియెడల సానుస్వార ముగ నున్నది. 4 విదళిన మందీకృతహృదయుండై (మానసుండై). 5 భోజ(నంబు వెట్టు చుండి) నయత్నంబు సేయించుచుండి. 6 భూషణ. 7 సుగంధియుఁ. 8 యేడ్చుచున్నమాద్రి యాక్రందన. 9 నై, యేకత మేల యుండుదు. 10 పలుకుఁ. 11 భయంబుతోన్; ముదంబునన్. 12 కురుకులనిస్తారకులధర్మయుతుల...గావించి...గారణ మైన...నీవు,...బతికోర్కి...సెందు...గాంతు ననియె.

నిందుండి పుత్త్రుల రక్షింప నేర నన్ను వారింప వలవదు కొడుకుల నేమఱక రక్షించునది యని చెప్పి కుంతీదేవి వీడ్కొని మునిసహస్రంబునకు మ్రొక్కి మద్రరాజపుత్త్రి పతితోడన చితారూఢ యై యగ్నిశిఖల నపగతప్రాణ యయ్యె నంత నయ్యిరువురయంగంబులు సంగ్రహించుకొని మహామునులు కుంతీదేవిం గొడుకుల నూరార్చి. 146

క. ధరణీరాజ్యవిభూతిని, బరిజ[1]నులను బాంధవులను బ్రజ విడిచి తప
శ్చరణ తపస్వుల తనకున్, శరణం బని నమ్మి పాండుజనపతి నెమ్మిన్. 147

క. కొడుకుల నిందఱి [2]నిల్లడ, యిడి పరలోకమున కరిగె నెడ సేయక యి
ప్పుడ వీరలఁ గురువృద్ధుల, కడకుం గొనిపోవవలయు గజపురమునకున్ 148

పాండవులు హస్తిపురంబు చేరుట.

వ. అని తమలో విచారించి కుంతీదేవిని గుమారులం దోడ్కొని [3]మును లెల్ల హస్తిపురంబునకు వచ్చినంత. 149

చ. సురలవరప్రసాదమునఁ [4]జూరె సుపుత్త్రులఁ బాండురాజు భా
సురముగఁ గాంచెఁ దత్సుతులఁ జూతము రం డని పౌరు లెల్ల నొం
డొరులకుఁ జెప్పుచుం [5]దెరలి యొండొరులం గడవంగ వచ్చి చూ
చిరి భుజవిక్ర[6]మాధరితసింహకిశోరులఁ బాండవేయులన్. 150

ఉ. వీరలు దైవశక్తిఁ బ్రభవించినవా[7]రగు టేమిసందియం
[8]బీరమణీయకాంతి నుపమింపఁగ వేల్పుల [9]కారె యిట్టియా
కారవిశేషసంపదఁ బ్రకాశితతేజము పేర్మిఁ జూడ సా
ధారణమర్త్యులే యని ముదంబునఁ బౌరులు దమ్ముఁ జూడఁగాన్. 151

వ. మునిసహస్రపరివృతు లయి జననీసహితంబు పాండురాజుకుమారులు రాజ
మార్గంబు దఱియ వచ్చి రాజమందిరద్వారాసన్ను లగునంత మంత్రిపురోహిత
బ్రాహ్మణనివహంబులు దుర్యోధన దుశ్శాసనప్రముఖధార్తరాష్ట్రశతంబును
నెదురువచ్చి పాండవులం దోడ్కొని తెచ్చిన భీష్మవిదురధృతరాష్ట్రసత్యసత్యంబి
కాంబొలికలు మొదలుగా నమ్మునులకు నమస్కరించి రంతం దమకు మ్రొక్కిన
కుమారుల నతిస్నేహంబున నెత్తికొని కుంతిని బ్రియపూర్వకంబున సంభావించి
పాండురాజవియోగదుఃఖితు లయి మహాశోకంబునం దేలు చున్న విదురధృత
రాష్ట్రుల గాంధారీసహితం బూరార్చి యమ్మునులయం దొక్కవృద్ధతపస్వి ముని
సహస్రానుమతంబున నిట్లనియె. 152

---

1 నులయు...వులయు. 2 నిక్కడ; తల్లడ...సురలోక. 3 కొందఱు మహామును.
4 ఇట 'చూరె' యనునది 'చూడరె' అనునర్థమునఁ బ్రయోగింపఁబడినది. 'భూరితపంబునఁ జూరె ప్రజాపతుల్, బహువిధసృష్టినిర్వహణనిపుణు లైరి' (భార. అశ్వ. 2. ఆ.) పా. చూవె. 5 దరలి... గడువంగ. 6 మోపమిత; మోన్నతుల; మాకలిత; మోద్ధళిత. 7 రను. 8 బేర మణీయ 9 కాక.

ఉ. భానునిభుండు పాండుజనపాలుఁడు ఘోరతపంబు నేసి ధ
ర్మానిలవాసవాశ్వినుల దైనవరం[1]బునశక్తి వేర్మితో
నీనరనాథనందనుల నేవుర వంశవివృద్ధి[2]పొందఁ బం
చాననసత్త్వులం బడసె నాశతశృంగమహానగంబునన్. 153

క. త్రిదశాధినాథసదృశుఁడు, త్రిదశాలయమునకు మాద్రిదేవియుఁ దానున్
ముద మొనర నరిగె నేఁటికిఁ, బదియేడగునాఁడు దురితబంధచ్యుతుఁ డై. 154

క. కమనీయలీల నొక్కట, [3]నమరపురంబునకుఁ జనినయయ్యిరువురయం
గము లివి పితృమేధవిధి, క్రమ మొనరఁగ సంస్కరింపఁ గడఁగుడు వీనిన్. 155

వ. ఈదేవియును బతితోడన పోవ సమకట్టినం బుత్రరక్షణార్థంబు మునిగణప్రార్థిత యై యెట్టకేనియు ధృతప్రాణ యయ్యె నిక్కుమారులు కురుకులవిస్తారకులు దేవ మూర్తులు యుధిష్ఠిరభీమార్జుననకులసహదేవు లనంగా దేవాధిష్ఠితనామంబులు దాల్చి బ్రహ్మర్షిప్రణీతోపనయను లై శ్రుతాధ్యయనసంపన్నులగుచుఁ బెరుఁగు చున్న వారు వీరలం జేకొని కురువృద్ధులు ధర్మబుద్ధి రక్షించునది యని చెప్పి సిద్ధ చారణంబులతో నమ్మహామును లంతర్ధానంబునేసి రంత వ్యాసభీష్మధృతరాష్ట్రుల యనుమతంబున. 156

సీ. వెలయంగఁ బితృమేధవిధివిచక్షణ[4]శీలసద్భాసురోపదేశక్రమమున
నధికవిభూతితో నతిపవిత్రప్రదేశమున నయ్యంగముల్ సంస్కరించి
పుణ్యాస్థామృతంబుల నొప్పఁగా శ్రాద్ధవిధి యొనరించి తద్విప్రతతికి
నగ్రహారములు దివ్యాంబరాభరణశయ్యాసనచ్ఛత్రగవాశ్వకరుల
ఆ. నిచ్చి సర్వజనుల కెల్లను భోజన, దాన మొనరఁ జేసి ధర్మవిదుఁడు
విదురుఁ డట్లు పాండువిభునకుఁ జేయించె, నవ్యలోకహితము లైనవిధులు. 157

వ. అంతఁ గృష్ణద్వైపాయనుండు వారి కందఱికి దుఃఖోపశమనంబు నేసి యొక్క నాఁడు సత్యవతికి నేకాంతంబున ని ట్లనియె. 158

క. మతిఁ దలఁపఁగ సంసారం, బతిచంచల మెండమావులట్టుల సంప
త్ప్రీతము లతిక్షణికంబులు, గత కాలము మేలు వచ్చుకాలముకంటెన్. 159

క. క్రూరులు విలుప్త[7]ధర్మా,చారులు ధృతరాష్ట్రసుతులు లసద్వృత్తులు ని
ష్కారణవైరులు వీరల, కారణమున [8]నెగులు పుట్టుఁ గౌరవ్యులకున్. 160

వ. దాని ధృతరాష్ట్రుండు తాన యనుభవించుం గాని మీ రీదారుణంబుఁ జూడక వీరి విడిచి తపోవనంబున కరుగుం డని చెప్పి చనిన సత్యవతియుఁ బారాశర్య నుపదేశంబు భీష్మవిదురుల కెఱిఁగించి కోడండ్ర నంబికాంబాలికలందోడ్కొని

---

1 బుల.....దా. 2 బొందఁ. 3 యమసాదనమునకుఁ. 4 లీల. 5 ర రాజు.
6 కన్నఁ. 7 కర్మవి. 8 నెగ్గు.

వనంబునకుం జని తానును వారు నతిఘోరతపంబు సేసి కొండొకకాలమునకు
శరీరంబులు విడిచి పుణ్యగతికిం బోయి రిట ధృతరాష్ట్రుండును. 161

క. తనసుతులు పాండుసుతు లని, మనమున భేదింప కతిసమంజసభావం
బున నొక్కరూప కాఁ జే, కొని యుండెం బాండురాజుకొడుకులఁ బ్రీతిన్. 162

క. ధృతరాష్ట్రునెయ్యమున సం,తతవర్ధితు లగుచుఁ బాండుతనయులు వినయా
న్వితులు కుమారక్రీడా, రతు లయి యొడఁగూడి థార్తరాష్ట్రులతోడన్. 163

క. [1]గిఱుపునెడ సేయునెడ వడిఁ,బఱచునెడం బెనఁగునెడ నపారబలంబుల్
మెఱయునెడ భీమునకు నం, [2]దొఱఁగి పడ్డఁదొడఁగి రుద్ధతులు రాజసుతుల్.

క. వదలక [3]పెనఁగి పదుండ్రం, బదియేవుర నొక్కపెట్టఁ బట్టి ధరిత్రిం
జెదరఁ [4]బడ వైచి పవనజుఁ, డదయుం డయి వీఁపు లొలియ నందఱి నీడ్చున్.

సీ కూడి జలక్రీడ లాడుచోఁ గడఁగి యాధృతరాష్ట్రతనయుల నతులశక్తి
[5]లెక్కించియుఁ బదుండ్ర నొక్కొక్కభుజమునఁ నెక్కించుకొనివారియుక్కడంగ
[6]గ్రంచఱి నీరిలో ముంచుచు నెత్తుచుఁ [7]గారించి తీరంబు చేరఁ బెట్టుఁ
గోరి ఫలార్థులై వారల యొక్కిన మ్రాఁకుల [8]మొదళుల వీఁకఁ బట్టి
ఆ. వడిఁ గదల్చుఁ బండ్లు దడఁబడి వారల, తోన ధరణిమీఁదఁ దొరఁగుచుండ
నిట్టిపాట గాడ్పుపట్టిచే దుశ్శాస,నాదు లెల్ల బాధితాత్ము లైరి. 166

వ. దాని సహింపఁ జాలక యొక్కనాఁడు దుర్యోధనుండు శకునిదుశ్శాసనాదులతో
విచారించి యి ట్లనియె 167

పృథ్వి. ఉపాంశువధఁ జేసి మధ్యము మదోద్ధతుం జంపి ని
స్సపత్నముగ ధర్మనందను నశక్తు బంధించి యే
నపాండవముగా సముద్రవలయాఖిలక్షోణి మ
త్కృపాణపటుశక్తి నత్యధికకీర్తి నై యేలెదన్. 168

దుర్యోధనుఁడు భీమునిఁ జంపింపఁ దివురుట.

వ. అని పాపబుద్ధియందుఁ గృతనిశ్చయుం డై దుర్యోధనుండు భీష్మవిదుర లెఱుంగ
కుండ భీమున కపాయంబు సేయ సమకట్టి యంతరం బన్వేషించు చున్నంత
నొక్కనాఁడు జలక్రీడావసరంబున. 169

ఉ. వేడుక నొక్కరుండు శతవీరకుమారులతోడఁ జల్లుఁబో
రాడి జయించి [9]యందఱ ననంతపరిశ్రమపారవశ్యముం

---

1 కిఱువునెడ; విఱువునెడ; కఱచునెడ. 2 దఱు గీడ్పడఁ జొచ్చి రుద్ధతను. 3 పెనంగి పదువుర. 4 వడి. 5 లెక్కించక; సృక్కించుచు. 6 గొంచక. 7 'తీరంబు నలమట దేఱఁబెట్టు' దీనిచేఁ 'గొంచక' యనునది సమంజసము. 8 మూలముల్. 9 యంతట...తం.

గూడిప్రమాణకోటి ననఘుండు సమీరణనందనుండు మే
యాడక నిద్రవోయె శిశిరానిలముల్ పయి వీచు చుండఁగన్. 170

క. ఆపవనజు నతిఘనలతి, కాపాశావలుల [1]నంటఁ గట్టించి మహా
కోపమున గంగమడువునఁ, ద్రోపించె సుయోధనుండు [2]దురితకరుం డై. 171

క. అనిల[3]సుతుం డంతన మే, ల్కాని నీల్గుడు నతనివజ్రఘనకాయముఁ బొం
దినలతికాజాలము లె, ల్లను ద్రెస్సె మృణాళనాళలతికల పోలెన్. 172

ఆ. కర్మబంధనములు గ్రక్కునఁ బాయుడుఁ, బుణ్యగతికి నేగు పురుషునట్లు
బంధనంబు లెల్లఁ బాయుడు భీముండు, నీరిలోననుండి నెగయుదెంచె. 173

వ. మఱియు నొక్కనాఁడు. 174

క. జనపతి పంపఁగ సారథి, ఘనవిషకృష్ణోరగములఁ గఱపించె శ్రమం
బున నిద్రితుఁ డైనప్రభం, జనసుతుసర్వాంగమర్మసంధుల నెల్లన్. 175

క. అవిరళవిషఫణిదంష్ట్రలు, పవనజువజ్రమయతనువుపయితోలును నో
పవ భేదింపఁగఁ బాప, వ్యవసాయులచెయ్వు లర్థవంతము లగునే. 176

చ. అలఘుబలుండు భీముఁడును నంతన మేల్కాని యవ్విషోరగం
బులఁ జరణంబులం జమరి ముక్కున వాతను నెత్తు రొల్కఁగాఁ
దలరఁగ సారథిం జఱచెఁ [4]దా నపహస్తమునఁ వసుంధరా
తలమునఁ ద్రెళ్లె సారథియుఁ దత్క్షణమాత్రన ముక్తజీవుఁ డై. 177

క. మఱియును నొకనాఁ డెవ్వరు, నెఱుఁగక యుండంగఁ గౌరవేంద్రుఁడు ధర్మం
బెఱుఁగక విష మన్నముతో, గుఱుకొని పెట్టించె గాడ్పుకొడుకున కలుకన్. 178

క. సముఁడై యయుత్సుఁ డయ్యఁ,న్నము దుష్టం బగుటఁ జెప్పినం గుడిచె విషా
న్నము నాఁకటి పెలుచను నది, [5]యమృతాన్నం బయ్యె జీర్ణమై మారుతికిన్.

వ. ఇట్లు దుర్యోధనుండు భీమునకుఁ దనచేసినయొగ్గు లెల్లను గృతఘ్ను నకుం జేసిన లగ్గులునుంబోలె నిష్ఫలంబు లైన సిగ్గువడి వెండియుఁ బాండవుల కెల్ల నపాయంబు సేయ నుపాయంబుఁ జింతించుచుండె నంత భీష్మునియోగంబున. 180

క. విలువిద్యఁ గఱచుచుండిరి, బలయుతులు కుమారకులు కృపద్రోణాచా
ర్యులతోడఁ గలసి యొక్కట, నలఘుపరాక్రమసమేతు లధికస్ఫూర్తన్. 181

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 182

తే. కృపుఁడు ద్రోణుండు ననఁగ సత్కీర్తు లైన, వారిజన్మప్రకారంబు వారు వచ్చి
కౌరవుల కెల్ల గురు లైనకారణంబు, విప్రముఖ్య నాకెఱుఁగంగ విస్తరింపు.

వ. అని యడిగిన వైశంపాయనుం డిట్లనియె. 184

---

1 నంతఁ. 2 దుష్టాత్ముం డై. 3 సుతుఁ డంతఁ దా మే, ల్కాని నీల్గుడు; సుతుఁ డంత మేల్కాని, కని నీల్గుడు నతని వజ్రకాయంబునఁ...జాలలతికల పోలెన్ (జాలలలితము లగుచున్).
4. దాపలి. 5 యమృతం బై జీర్ణమయ్యె నమ్మారుతికిన్.

కృపాచార్యులజన్మవృత్తాంతము.

సీ. వినవయ్య గౌతముం డనఁ బ్రసిద్ధుం డైనమునికి శరద్వంతుఁ డనుమహాత్ముఁ
డురుతరతేజుఁ డై శరసమూహంబుతో నుదయించి వేదముల్ చదువ నొల్ల
కతిఘోరతపమున నుతభూసురో త్తముల్ వేదముల్ చదువున ట్లాదరమున
సర్వాస్త్రవిదుఁడు ధనుర్వేద మొప్పుగఁ బడసి మహానిష్ఠఁ గడఁగి తపము
ఆ. సేయు చున్న దివిజనాయకుఁ డతిభీతి, నెఱిఁగి వానితపముఁ జెఱుపఁ బనిచె
జలజనయనఁ దరుణి [1]జలపది యనియెడు, దాని నదియు వచ్చె వానికడకు. 185

క. అమ్ముదితఁ జూచి కామునిశ,రమ్ములచే విద్ధుఁ డై శరద్వంతుఁడు చి
త్తమ్ములర మదనరాగర,సమ్మునఁ ద న్నెఱుఁగకుండెఁ [2]జంచలతనుఁ డై. 186

క. ఆతరుణికటాక్షేక్షణ, పాతము గౌతమున కపుడు పటుబాణధనుగి
పాతముతోడన రేతగి,పాతము గావించె రాగపరవశుఁ డగుటన్. 187

వ. దాని నెఱింగి శరద్వంతుం డయ్యాశ్రమంబు విడిచి చని యొండుచోటందపంబు
సేయుచుండె నవ్వీర్యం బొక్కశర స్తంబంబున ద్వివిధం బయి పడిన నం దొక
కొడుకునుం గూఁతురుం బుట్టి రంత శంతనుండు మృగయావినోదార్థం బరిగిన
వానిసేనాచరుం డాశర స్తంబంబున నున్న కొడుకుం గూఁతుఁ దత్సమీపంబున
నున్న శరచాపకృష్ణాజినంబులుం జూచి యివి యెయ్యేనియు నొక్కధనుర్వేద
విదుం డయినబ్రాహ్మణునపత్యం బగు నని శంతనునకుం జూపిన శంతనుండును
వారలఁ జేకొని కృపాయత్తచిత్తుండయి పెనుచుటంజేసి యయ్యిరువురుఁ గృపుఁ
డును గృపియు ననం బెరుగుచున్నంత. 188

క. చనుదెంచి శరద్వంతుం, డనవద్యుఁడు దనయపత్య మని వారిని శం
తనున కెఱిఁగించి కృపు న, త్యనుపము నుపనీతుఁ జేసె నధికప్రీతిన్. 189

శా. వేదంబుల్ చదివించె భూసురులతో [3]విఖ్యాతి గా నాత్మసం
వేదిం జేసెఁ జతుర్విధం బగుధనుర్వేదంబు నానాస్త్రవి
ద్యాదాక్షిణ్యముతోడఁ దాన కఱపెం దద్విత్తముల్ సూచి సం
వాదుల్ గాఁ దననందనుం గృపు శరద్వంతుండు దాంతాత్ముఁ డై. 190

వ. అట్టి కృపాచార్య రావించి భీష్ముం డతిభక్తిం బూజించి వానితోడఁ దనమను
మల నందఱ విలువిద్యఁ గఱపం బంచిన. 191

క. సవిశేషముగ ధనుర్వే,దవిశారదు లైరి కడుజితశ్రములై పాం
డవధృతరాష్ట్రాత్మజయా,దవు లాదిగ రాజసుతులు తత్కృపజిక్కున్. 192

ద్రోణాచార్యులజన్మవృత్తాంతము.

వ. మఱియు వారల కాచార్యుం డైనద్రోణుజన్మంబును వానిచరిత్రంబును జెప్పెద
విను మని జనమేజయునకు వైశంపాయనుం డి ట్లనియె. 193

---

1 'జానపది' యని మూలము. 2 సంచలితుం. 3 విఖ్యాతుఁ.

క. సద్వినుతచరిత్రుండు భ,రద్వాజుం డనుమునీశ్వరప్రవరుఁడు గం
గాద్వారమునఁ దపంబు జ,గద్వంద్యుఁడు సేయుచుండె గతకల్మషుఁ డై. 194

సీ. అమ్ముని యొక్కనాఁ డభిషేచనార్థంబు గంగకుఁ జని మున్న కరము వేడ్క
నందు జలక్రీడ లాడుచు నున్న యప్సరస ఘృతాచి యన్నదమలాంగి
పటుపవనావేతపరిధాన యైనయయ్యవసరంబునఁ జూచి యమ్మృగాక్షిఁ
గామించి యున్నఁ దత్కామరాగంబున యతిరేకమునఁజేసి యాక్షణంబ

తే. తనకు శుక్లపాతం బైనదానిఁ [1]దెచ్చి,ద్రోణమున సంగ్రహించిన ద్రోణుఁడనఁగఁ
బుట్టె శుక్రునంశంబునఁ బుణ్యమూర్తి, ధర్మతత్త్వజ్ఞుఁడై భరద్వాజమునికి. 195

వ. మఱియు ననంతరంబ భరద్వాజసఖుం డైనపృషతుం డనుపాంచాలపతి మహా
ఘోరతపంబు సేయుచు నొక్కనాఁడు దనసమీపంబున వాసంతికాకుసుమా
పచయవినోదంబున నున్న యప్సరస మేనక యనుదానిం జూచి మదనరాగం
బున రేతస్స్కందం బయిన దానిం దనపాదంబునఁ బ్రచ్ఛాదించిన నందు ద్రుపదుం
డనుకొడుకు మరుదంశంబునఁ బుట్టిన వాని భరద్వాజాశ్రమంబునం బెట్టి
చని పృషతుండు పాంచాలదేశంబున రాజ్యంబు సేయుచుండె ద్రుపదుండును
ద్రోణునితోడ నొక్కట వేదాధ్యయనంబు నేసి విలువిద్యయుం గఱచి యా
పృషతుపరోక్షంబునం బాంచాలదేశంబున కభిషిక్తుం డయ్యె ద్రోణుం డగ్ని
వేశుం డనుమహామునివలన ధనుర్విద్యాపారగుండై తత్ప్రసాదంబున నాగ్నే
యాస్త్రం బాదిగా ననేకదివ్యబాణంబులు వడసి భరద్వాజునియోగంబునఁ
బుత్రలాభార్థంబు కృపునిచెలియలిఁ గృపి యనుదాని వివాహం బయి దానియం
దశ్వత్థామ యనుకొడుకుం బడసి యొక్కనాఁడు. 196

క. అనవరతము బ్రాహ్మణులకుఁ, దనియఁగ ధన మిచ్చు జామదగ్న్యుఁడు రాముం
డనుజనవాదపరంపర, విని యరిగెను వానికడకు విత్తాపేక్షన్. 197

క. అరిగి మహేంద్రాచలమునఁ, బరమతపోవృత్తి నున్న భార్గవు లోకో
త్తరు భూరికఠ్ఠినిర్మల, చరితుని ద్రోణుండు గాంచి సద్వినయమునన్. 198

వ. ఏను భారద్వాజుండ ద్రోణుం డనువాఁడ నర్థార్థి నై నీకడకు వచ్చితి ననినఁ
బరశురాముం డిట్లనియె. 199

చ. కలధన మెల్ల ముందఱి జగన్నుత విప్రుల కిచ్చి వార్ధిమే
ఖలనిఖిలోర్వి యంతయును గశ్యపుఁ డన్మని కిచ్చితిఁ శరం
బులును శరీకశస్త్రములుఁ బొల్పుగ నున్నవి వీనిలోన నీ
వలసినవస్తువుల్ గొను ధ్రువంబుగ నిచ్చెద నీకు నావుడున్. 200

క. ధనములలో నత్యుత్తమ, ధనములు శస్త్రాస్త్రములు ముదంబున వీనిం
గొని కృతకృత్యుఁ డ నగుదును, జనునుత నాకొసఁగు మస్త్రశస్త్రచయంబుల్. 201

---

1 జేతి.

వ. అని పరశురాముచేత దివ్యాస్త్రంబులు ప్రయోగరహస్యమంత్రంబులతోడం బడసి ధనుర్విద్యయు నభ్యసించి ధనార్థి యయి తనబాలసఖుం డైనద్రుపదు పాలికిం జని యేను ద్రోణుండ నీబాలసఖుండ సహాధ్యాయుండ నన్నెఱుంగుదే యని ప్రణయపూర్వకంబుగాఁ బలికిన విని యప్పలుకులు విన సహింపక ద్రుపదుం డిట్లనియె. 202

చ. కొలఁది యెఱుంగ కిట్టిపలుకుల్ వలుకం దగుఁ గాదు నాక నఁ
బలుగుఁదనంబునం బలుకఁ బాడియె నీసఖి నంచుఁ బేదవి
ప్రులకును ధారుణీశులకుఁ బోలఁగ సఖ్యము సంభవించునే
పలుకక వేగ బొ మ్మకట పాఱుఁడు సంగడికాఁడె యెందునున్. 203

చ. ధనపతితో దరిద్రునకుఁ బ త్త్వవిదుం డగువానితోడ మూ
ర్ఖునకుఁ బ్రశాంతుతోడఁ గడుఁ గ్రూరునకుఁ గృణశూరుతోడ భీ
రునకు వరూథితోడ నవరూథికి సజ్జనుతోడఁ గష్టదు
ర్జనునకు నెవ్విధంబునను సఖ్యము దా నొడఁగూడ నేర్చునే. 204

క సమశీలశ్రుతయుతులకు, సమధనవంతులకు సమసుచారిత్రులకుం
దమలో సఖ్యమును వివాహము నగుఁ గా కగునె రెండు నసమానులకున్.

వ. మఱి యట్లుం గాక రాజులకుఁ గార్యవశంబునంజేసి మిత్రామిత్రసంబంధం బులు సంభవించుం గావున మాయట్టిరాజులకుఁ మీయట్టిపేదపాఱువారలతోఁ గార్యకారణం బైనసఖ్యం బెన్నండును గానేర దని ద్రుపదుం డైశ్వర్యగర్వం బున మెచ్చక పలికిన విని ద్రోణుం డవమానజనితమన్యుఘూర్ణ మానమాన సుం డయి యెద్దియుం జేయునది నేరక పుత్రకళత్రాగ్నిహోత్రశిష్యగణంబు లతో హస్తిపురంబునకు వచ్చె నంత [1]నప్పురబహిరంగణంబున ధృతరాష్ట్ర పాండునందను లందఱుఁ గందుకక్రీడాపరు లయి వేడుకతో నాడుచున్నంత నక్కాంచనకందుకం బొక్కనూతం బడి. 206

ద్రోణుఁడు హస్తిపురంబునకు వచ్చుట.

ఆ. నీరిలో[2]నఁ దోఁచుతారకప్రతిబింబ, మొకొక్క యనఁగ వెలుఁగుచున్నయపుడు
రాచ[3]కొడుకు లెల్లఁ జూచుచు నుండిరి, దానిఁ బుచ్చుకొనువిధంబు లేక. 207

వ. అట్టియవసరంబున. 208

క నానావిధశరశరధుల,తో నున్నతచాపధరుఁడు ద్రోణుఁడు వారిం
గానఁ జనుదెంచి యంతయుఁ, దా నప్పు డెఱింగి రాజతనయుల కనియెన్. 209

చ. భరతకులప్రసూతులరు భాసురశస్త్రమహాస్త్రవిద్యలం
గరము ప్రసిద్ధుఁ డై పరఁగుగౌతమశిష్యుల రిట్టిమీకు దు

1 నప్పు డప్పురబాహ్యంబున. 2 నఖండ. 3 కొమరు.

ష్కరముగ నూతిలోఁ బడిన కాంచనవీటఁ గొనంగ నేర కొం
డొరుల మొగంబు చూచి నగు చుండఁగఁ జన్నె యుపాయహీనతన్. 210

వ. దీని బాణపరంపరం జేసి పుచ్చియిచ్చెదఁ జూడుఁ డీవిద్య యొరు లెవ్వరు నేర రని ద్రోణుం డొక్కబాణం బభిమంత్రించి దృష్టిముష్టిసౌష్ఠవంబు లొప్ప నక్కందు కంబు నాటనేసి దానిపుంఖంబు మఱియొకబాణంబున నేసి తత్పుంఖం బొం డొకబాణంబున నేసి వరుసన బాణరజ్జువు గావించి దానిం దిగిచికొని యిచ్చినం జూచి రాజకుమారు లెల్ల విస్మయం బంది ద్రోణుం దోడ్కొని చని భీష్మున కంత యు నెఱింగించిన నాతండును. 211

క. ఆసన్నపలితు ననఘు శ, రాసనగురు భూరిసత్త్వ నసితకృశాంగున్
భూసురవరు ద్రోణు గుణో, ద్భాసితు వినినట్లు చూచి పరమప్రీతిన్. 212

క. ఎందుండి వచ్చి తిందుల, కెం దుండఁగ నీకు నిష్ట మెఱిఁగింపుము స
ద్వందిత యని యడిగిన సా, నందుఁడు ద్రోణుండు భీష్మునకు ని ట్లనియెన్. 213

వ. ఏ నగ్ని వేశుం డనుమహాముని వరునొద్ద బ్రహ్మచర్యాశ్రమంబున వేదాధ్యయనం బుసేసి ధనుర్వేదం బభ్యసించుచున్న నాఁడు పాంచాలపతియైనపృషతుపుత్త్రుండు ద్రుపదుం డనువాఁడు నాకిష్టసఖుం డయి యెల్లవిద్యలు గఱపి యేను బాంచాల విషయంబునకు రాజనయిననాఁడు నాయొద్దకు వచ్చునది నారాజ్యభోగంబులు నీవు ననుభవింప నర్హుండ వని నన్నుఁ బ్రార్థించి చని పృషతుపరోక్షంబునఁ దద్దేశంబునకు రా జయి యున్న నేను గురునియుక్తుండ నై గౌతమిం బాణిగ్రహణంబు నేసి యిక్కుమారు నశ్వత్థామ నధికతేజస్వి నాత్మజుం బడసి ధనంబు లేమిం గుటుంబభరణంబునం దసమర్థుండ నయి యుండియు. 214

క. పురుషవిశేషవివేకా, పరిచయు లగుధరణిపతులపాలికిఁ బోవం
బరులందు దుష్ప్రతిగ్రహ, భర [1]మెదలో రోసి ధర్మపథమున నున్నన్. 215

క. ధనపతులబాలురు ముదం, బున నిత్యముఁ బాలు ద్రావఁ బోయిన నస్మ
త్తనయుండు వీఁడు బాల్యం, బున నేడ్చెను బాలు నాకుఁ బోయుం డనుచున్.

వ. దానింజూచి దారిద్ర్యంబునకంటెఁ గష్టం బొండెద్దియు లేదు దీని నాబాలసఖుం డగుపాంచాలుపాలికిం బోయి [2]పాచికొందు నాతండు దనదేశంబున కభిషిక్తుం డుగాఁ బోవుచుండి నన్ను రాఁ బనిచి పోయె. 217

మత్తకోకిలము. వేఁడు రెంతయుఁ గష్ట మైనను వేఱు లేనిసుహృజ్జనున్
వేఁడికో లుచితంబ కావున వేడ్కతోఁ జని సోమకున్
వేఁడినన్ ధన మోపఁ డేనియు వీనిమాత్రకు నాలుగే
పాఁడికుట్టుల నీఁడె వీనికిఁ బాలు ద్రావుచు నుండఁగాన్. 218

---

1 మెడ్డమె. 2 పాపి.

వ. అని నిశ్చయించి ద్రుపదునొద్దకుం బోయి నన్నెఱింగించిన నాతండు దనరాజ్య
మదంబున నన్నును దన్నును నెఱుంగక యేను రాజను నీవు పేదపాఱుండవు
నాకును నీకును నెక్కుడిసఖ్యం బని పలికిన వానిచేత నవమానితుండ నయి
వచ్చితి నని ద్రోణుండు దనవృత్తాంతం బంతయుఁ జెప్పిన. 219

క. విని రోయుతీఁగ గాళ్లం, [1]బెనగెం దా ననుచుఁ బొంగి భీష్ముఁడు ద్రోణున్
ఘనభుజు నభీష్ట[2]పూజా, ధనదానవిధానముల ముదంబునఁ దనిపెన్. 220

వ. మఱియును. 221

చ. మనుమల నెల్లఁ జూపి మతిమంతుఁడు శాంతనవుండు వీరిఁ జే
కొని గురువృత్తిమెఁ గఱపు ఘోరశరాసనవిద్య లెల్లఁ బెం
పున జమదగ్నిసూనుఁడును బోలఁడు ని న్నని విందు విల్లునే
ర్పున నయనైపుణంబుననుఁ భూరిపరాక్రమగర్వసంపదన్. 222

వ. అని కుమారుల నెల్లం జూపి ద్రోణునకు శిష్యులంగా సమర్పించిన ద్రోణుండును
వారలం జేకొని యందఱు కిట్లనియె. 223

తే. అస్త్రవిద్యలు గఱచి నాదైనయిష్ట, మొగిన తీర్పంగ నిం దెవ్వఁ డోపు ననినఁ
బాయ మొగమిడి కౌరవుల్ పలుకకుండి, రేను దీర్చెదననిోపూనె నింద్రసుతుఁడు.

వ. ఇట్లు దనయిష్టంబు దీర్పం బూనినయర్జును నాచార్యం డతిస్నేహంబునఁ గౌఁగి
లించుకొని కరంబు సంతసిల్లి కుమారుల కెల్ల విలువిద్యఁ గఱపుచున్న నానా
దేశంబులం గలరాజపుత్రు లెల్ల వచ్చి వారితోడఁ గలసి కఱచుచుండిరి మఱియు
సూతపుత్రుం డయినరాధేయుండును ధనుర్విద్యాకౌశలంబున నర్జునితోడ
మచ్చరించుచు దుర్యోధనపక్షపాతి యై యుండెనంత. 225

క. నరుఁ డస్త్రశస్త్రవిద్యా, పరిణతి నధికుఁ డయి వినయపరుఁ డయి శశ్వ
ద్గురుపూజాయత్నంబునఁ, బరఁగుచు సంప్రీతుఁ జేసె భారద్వాజున్. 226

వ. అయ్యర్జునుతోడివిద్యామత్సరంబునఁ జీకటి నాతం డేయనేర కుండ వలయునని
తలంచి యశ్వత్థామ రహస్యంబున నన్నసాధకుం బిలిచి యెన్నండును నరునకు
నంధకారంబునఁ గుడువం బెట్టకుమీ యనిపంచిన వాఁడును [4]దద్వచనాను
రూపంబు సేయు చున్న నొక్కనాఁటిరాత్రియందు.

ఉ. వాసవనందనుండు గుడువం గుడువం బటుమారుతాహతిం
జేసి చలించి దీపశిఖ చెచ్చెరఁ బోవుడు భోజనక్రియా
భ్యాసవశంబునం గుడిచి పన్నుగ నిట్టుల విద్య లెల్ల న
భ్యాసవశంబునం బడయ భారము లే దని నిశ్చితాత్ముఁ డై. 228

క. పాయక చీఁకటియందును, నేయం[6]గా నభ్యసించు నిట్టియెడం గౌం

---

1 బెనఁగెఁ గదా యనుచుఁ. 2 పూజల, ధనధాన్య. 3 పల్కఁ. 4 దద్వచనమార్గంబు.
5 రుచి...బాయుడు. 6 దా నభ్యసించె.

తేయుధనుర్జ్యాధ్వని విని, ధీయుక్తుఁడు ద్రోణుఁ డగుగు దెంచి ముదమునన్. 229

సీ. ఆతనియస్త్రవిద్యాభియోగమునకుఁ బ్రియశిష్యవృత్తికిఁ బెద్ద మెచ్చి
యన్న ధనుర్ధరు లన్యులు నీకంటె నధికులు గా కుండునట్లు గాఁగఁ
గఱపుదు విలువిద్య ఘనముగా ననిపల్కి ద్వంద్వసంకీర్ణయుద్ధములతెఱఁగు
రథమహీవాజివారణములపై నుండి దృఢచిత్రసౌష్ఠవస్థితుల నేయ

తే. బహువిధవ్యూహభేదనోపాయములను, సంప్రయోగరహస్యాతిశయముగాఁగఁ
గఱపె నర్జునుఁ [1]దొంటిభార్గవుఁడు వింట, నిట్టిఁడే యని పొగడంగ నెల్లజనులు.

ఏకలవ్యుం డనువాఁడు ద్రోణు నారాధించి విలువిద్య గఱచుట.

వ. మఱియు గదాకార్ముకప్రాసాసితోమరకుంతశక్త్యాది వివిధాయుధంబులయందును గుమారుల నందఱి జితశ్రములం జేయుచున్న ద్రోణాచార్యులమహాప్రసిద్ధి విని హిరణ్యధన్వ్వండనునెఱుకురాజుకొడు కేకలవ్యుండనువాఁడు ధనుర్విద్యాగ్రహణార్థి యయి వచ్చిన వాని నిషాదపుత్రుం డని శిష్యుంగాఁ జేకొన కున్న వాఁడును ద్రోణుననుజ్ఞ వడసి చని వనంబులోన. 231

తే. వినయమునద్రోణురూపు మన్ననమర్చి, దానికతిభక్తితోడఁ బ్రదక్షిణంబుఁ
జేసి మ్రొక్కుచు సంతతాభ్యాసశక్తి, నస్త్రవిద్యారహస్యంబు లర్థిఁ బడసె. 232

క. ఇట పాండవకౌరవు లొ, కొఁకట నందఱు గురుననుజ్ఞ గొని మృగయాలం
పటు లై వనమున కరిగిరి, పటుతరజవసారమేయభటనివహముతోన్. 233

వ. [2]మఱియు నందొక్కభటునికుక్క తోడుదప్పిపఱచి యొక్కెడ నేకతంబ యేయుచున్న నేకలవ్యసమీపంబున మొఱఁగిన నయ్యేలుంగు విని దానిముఖంబునం దేడుబాణంబు [3]లొక్కటఁ దొడిగి యక్కజంబుగానతిలాఘువంబున వాఁ డేసిన నది శరపూరితముఖం బయి కురుకుమారులయొద్దకుం బోఁజొచ్చి విస్మయం బంది య ట్లేసినవాఁ డెవ్వఁడో యని రోయుచు వచ్చువారు ముందఱ.

ఉ. తేజితబాణహస్తు దృఢదీర్ఘుమలీమసకృష్ణదేహుఁ గృ
ష్ణాజినవస్తు నస్త్రవిషయాప్తవిషాదు నిషాదుఁ జూచి యా
రాజకుమారు లందఱుఁ బరస్పరవక్త్రవిలోకనక్రియా
వ్యాజమునం దదీక్షణనివారితు లై రతిమత్సరంబునన్. 235

వ. అక్కుమారులు వాని శరలాఘువంబునకు మెచ్చి నీ వెవ్వండ వెవ్వరిచేత విలువిద్యఁ గఱచి తని యడిగిన వారికి నయ్యేలుఁ కిట్లనియె. 236

క. వినుఁ డే హిరణ్యధన్వుం, డనువనచరనాథుకొడుక నాచార్యుఁడు ద్రో
ణునకుఁ శిష్యుఁడ నెందును, ననవద్యుఁడ నేకలవ్యుఁ డనువాఁడ మహిన్. 237

---

1 తొల్లి. 2 ఇట్టిరిగి వనంబులోఁ గ్రమ్మఱుచు మఱియు. 3 లొక్క య మ్మేసిన య క్కజంబుగా.

వ. అనిన విని కురుకుమారు లందఱు [1]మగుడి వచ్చి ద్రోణున కంతయుఁ జెప్పి రంత నర్జునుం డేకాంతంబ యొక్కనాఁ డాచార్యున కిట్లనియె. 238

క. విలువిద్య నొరులు నీ కన్నులమున లే కుండ నిన్నుఁ గఱపుదు ననిముఖ
బలికితిరి నాక కా దీ, త్రిలోకముల కధికుఁ జూచితిమి యొకయెఱుకన్. 239

క. నాకంటెను మీకంటెను, లోకములో నధికుఁ డతిబలుండు ధనుర్వి
ద్యాకౌశలమున నాతఁడు, మీకుం బ్రియశిష్యుఁ డఁట యమిథ్యావచనా. 240

వ. అనిన విని ద్రోణుం డదరిపడి వానిం జూతము రమ్మని యర్జునుం దోడ్కొని యనవరతశరాసనాభ్యాసనిరతుం డయి యున్న యేకలవ్యుకడ కేగిన నెఱింగి వాఁడు నెదురు పఱతెంచి ద్రోణునకు మ్రొక్కి తనశరీరంబు సర్వస్వంబును నివేదించి యేను మీశిష్యుండ మి మ్మారాధించి యివ్విలువిద్యఁ గఱచితి నని కరంబులు మొగిచి యున్నం జూచి ద్రోణుం డట్లేని మాకు గురుదక్షిణ యిమ్మనిన [2]సంతసిల్లి వాఁ డిట్లనియె. 241

క. ఇదె దేహం బిదె యర్థం, బిదె నాపరిజనసమూహ మిన్నిటిలో నె
య్యది మీ కిష్టము దానిన, ముద మొదవఁగ నిత్తుఁ గొనుఁ డమోఘం బనినన్.

క. [3]నెమ్మని నీదక్షిణహ, స్తమ్మున పెనువ్రేలు దునిమి దక్షిణ యి మ్మి
ష్ట మ్మి[4]ది నా కనవుడు విన,యమ్మున వాఁ డిచ్చె దాని నాచార్యునకున్. 243

తే. దక్షిణాంగుష్ఠ మిచ్చినదానఁ జేసి, బాణసంధానలాఘవ[5]భంగ మయిన
నెఱుకు విలువిద్య[6]కలిమికి హీనుఁడయ్యెఁ, బార్థునకుమనోరుజయును బాసె నంత.

క. విలువిద్య నొరులు నీ కన్నులమున లే కుండ నిన్నుఁ గఱపుదు ననిముఖ
బలరిపుసుతునకుఁ బలికిన, పలు కప్పుడు గురుఁడు నేసెఁ బరమార్థముగన్. 245

మత్తకోకిలము భూపనందను లివ్విధంబున భూరిశస్త్రమహాస్త్రవి
ద్యోపదేశపరిగ్రహస్థితి నున్న నందఱియందు వి
ద్యోపదేశము దుర్లభమైనను నుత్తమోత్తముఁ డయ్యె వి
ద్యాపరిశ్రమకౌశలంబున దండితారి నరుం డిలన్. 246

క. అనిలాత్మజుబలమును న,ర్జును కార్ముకకౌశలంబు శూరగుణంబుల్
మనమున సహింపనోపక, [7]పనరుచు ధృతరాష్ట్రసుతులు వందిరి తమలోన్. 247

ద్రోణుఁ డస్త్రవిద్యం దనశిష్యులఁ బరీక్షించుట.

వ. అక్కుమారులధనుర్విద్యాకౌశలం బెఱుంగ వేఁడి యొక్కనాఁడు ద్రోణుండు గృత్రిమం బయినభాసం బనుపక్షి నొక్కవృక్షశాఖాగ్రంబున లక్ష్యంబుగా రచియించి దాని నందఱకుం జూపి మీమీధనువుల బాణంబులు సంధించి నాపంచినయప్పుడ యిప్పక్షితలఁ దెగ నేయుం డే నొకళ్లొకళ్లన పంచెద నని

---

1 'మగుడి' యనియే వ్రాత ప్రతులు. 2 సంతో (తో) సిల్లి. 3 నెమ్మి స్నీ. 4 దియనాకు నన విన. 5 బంధ. 6 గరిమకు;ఁ గ్రీడికి;ఁ గట్టికి. 7 వనరిరి...వందురి.

ముందఱి ధర్మనందనుం బిలిచి యీవృక్షశాఖాగ్రంబున నున్నపక్షి నిమ్ముగా
నీక్షించి మద్వచనానంతరంబున శరమోక్షణంబు సేయు మనిన నతండును వల్లె
యని గురువచనంబు సేసి యున్న నయ్యుధిష్ఠిరునకు ద్రోణుం డి ట్లనియె. 248

తే. వృక్షశాఖాగ్రమున నున్నపక్షిశిరము, దెల్లముగఁ జూచితే మహీవల్లభుండ
యనిన నిమ్ముగఁజూచితి ననిన వెండి,యును గురుఁడు ధర్మజున కిట్టులనియెఁ బ్రీతి.

క. జననుత యీవృక్షంబున, న్నును మఱి నీ భ్రాతృవరులనుం జూచితె నీ
వనవుడుఁ జూచితి ననినటి, ననఘా వృక్షమున నున్న యవ్విహగముతోన్. 250

వ. అనిన విని ద్రోణుండు ధర్మజుం బదరి నీదృష్టి చెదరె నీవు దీని నేయ నోపవు
పాయు మని యివ్విధంబున దుర్యోధనాదు లైనధార్తరాష్ట్రులను భీమసేననకుల
సహదేవులను నానాదేశాగతు లయినరాజపుత్త్రులను గ్రమంబున నడిగిన వారలు
ధర్మనందనుచెప్పినట్ల చెప్పిన నందఱి నించించి పురందరనందనుం బిలిచి వారి
నడిగినయట్ల యడిగిన నాచార్యునకు నర్జునుం డి ట్లనియె. 251

క. పక్షిశిరంబు దిరంబుగ, నీక్షించితి నొండు గాన నెద్దియు ననినన్
లక్షించి యేయు మని సూ, క్ష్మేక్షణు ద్రోణుండు పనిచె నింద్రతనూజున్. 252

క. గురువచనానంతరమున, నరుఁ డప్పుడు శరవిమోక్షణము సేయుడుఁ జె
చ్చెరఁ బక్షిశిరము దెగి త,ద్ధరణీరుహశాఖనుండి ధారుణిఁ బడియెన్. 253

వ. ఇట్లశ్రమంబునఁ గృత్రిమపక్షితలఁ దెగ నేసినయర్జునునచలితదృష్టికి లక్ష్యవేధి
త్వంబునకు మెచ్చి ద్రోణుం డాతనికి ధనుర్వేదరహస్యంబు లుపదేశించె నంత.

క. మానుగ రాజకుమారుల,తో[1]నొక్కట నొక్కనాఁడు ద్రోణుఁడు గంగా
స్నానార్థ మరిగి యందు మ,హానియమస్థుఁ డయి [2]నీళ్ల్గ నాడుచు నున్నన్. 255

క. వెఱచఱప నీరిలో నొ, క్కెఱగా నొక మొసలి చూడ్కికి నగోచర మై
పఱతెంచి కుంభసంభవు, చిఱువొడ వడిఁ బట్టికొనియె శిష్యులు బెదరన్. 256

క. దాని విడిపింప ద్రోణుఁడు, దా నపుడు సమర్థుఁ డయ్యు దడయక పనిచెన్
దీని విడిపింపుఁ డని నృప,సూనుల శరసజ్య చాపశోభితకరులన్. 257

శా. దానిన్ నేరక యందఱున్ వివశు లై తా రున్న నన్నీరిలోఁ
గానం గానిశరీరముం గలమహో గ్రగ్రాహమున్ గోత్రభి
త్సూనుం డేనుశరంబులన్ విపులతేజుం డెసి శక్తిన్ మహా
సేనప్రఖ్యుఁడు ద్రోణుజంఘ విడిపించెన్ విక్రమం బొప్పఁగాన్. 258

వ. అమ్మహాగ్రగ్రాహంబు పార్థబాణపంచకవిభిన్నదేహం బయి పంచత్వంబుఁ
బొందినం జూచి ద్రోణుం డర్జునుధనుర్గికాశలంబునకుఁ దనయం దతిస్నేహం
బునకు మెచ్చి వీనిచే ద్రుపదుండు బంధుసహితంబు పరాజితుం డగు నని తన

---

1 'ఒక్కట' ఇదియఁ బెక్కిఁట కళగాఁ జూపట్టెడి. 2 నీళులాడు; నీటనాడు; తీర్థమాడు.

మనంబున సంతోషించి వానికి ననేకదివ్యబాణంబు లిచ్చె నని యర్జునుకొండుక
నాఁటిపరాక్రమగుణసంపదలు వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పెనని.259

క. వ్యసనవివర్జిత మాన,వ్యసగోత్రపవిత్ర విష్ణువర్ధనన్మృప స
ప్తసముద్రముద్రితాఖిల, వసుధాజనగీతకీర్తి వాసవమూర్తీ. 260

వనమయూరము.—

రాజకులశేఖర పరంతప వివేక
భ్రాజిత జగద్వలయభాసురసముద్య
త్తేజ నిరవద్య యువతీమదన వీరో
గ్రాజివిజయా త్రిభువనాంకుశ నరేంద్రా. 261

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతం
బునం దాదిపర్వంబున ధృతరాష్ట్రపాండురాజులవివాహంబును బాండురాజ
దిగ్విజయంబును బాండవధార్తరాష్ట్రసంభవంబును బాండురాజనిర్యాణంబును
గృపద్రోణజన్మకథనంబును గుమారాస్త్రవిద్యాగ్రహణంబును నన్నది పంచమా
శ్వాసము.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - షష్ఠాశ్వాసము.



జయవిభాసి వినమ
ద్రాజన్యకిరీటమణివిరాజితపాదాం
భోజ భువనైకసుందర
రాజాన్వయతిలక రాజరాజనరేంద్రా. 1

వ. అక్కథకుండు శౌనకాదిమహాములులకుం జెప్పె నట్లు కృతాస్త్రశస్త్రు లయిన రాజకుమారులవిద్యాకౌశలంబు వ్యాస గాంగేయ విదుర కృప శల్య శకుని సోమదత్తాదులసమక్షంబునం జూప సమకట్టి యొక్కనాఁడు ద్రోణుండు ధృత రాష్ట్రున కిట్లనియె. 2

కుమారాస్త్రవిద్యాసందర్శనకథాప్రారంభము.

క. ఘోరాస్త్రశస్త్రవిద్యల, నారూఢములందు నిపుణు లైరి కుమారుల్
[1]వీరలయవిరలవిద్యా, పారము సను టెఱుఁగ వలయు భవదీయసభన్. 3

వ. అనిన నట్ల చేయుదు నని ధృతరాష్ట్రుండు గుమారులవిద్యాసందర్శన రంగంబు రమ్యంబుగాఁ జేయింపు మని విదురుం బంచిన నతండు వల్లె యని శాస్త్ర విహిత ప్రమాణోపేతవృత్తాయామంబును నపాకృతవృక్షగుల్మవల్మీక వల్మీకం బును నంగీకృతపూర్వోత్తరప్లవంబును సమీకృతనిమ్నోన్నతప్రదేశంబును దూరీకృతకంటకపాషాణశల్యశకలంబును విరజీకృతరజోధూసరస్థలంబును విర చితబహువిధప్రేక్షాగారాంచిత మంచమణిమయప్రపంచంబును నానాధ్వజ నవపల్లవతోరణచందనమాల్యాలంకృత ద్వారదేశంబును బ్రతిదిశనిర్వర్తితశాం తికబలివిధానంబునుంగాఁ జేయించినం బంచాంగశుద్ధిదినశుభముహూర్తం బున ధృతరాష్ట్రుండు గాంధారీపురస్కృతదేవీశతపరివృతుం డై వివిధభూషణ

---

1 మీరలు వీరలవిద్యా, పారము.

భూషితానేకవిలాసినీనివహంబుతోఁ జనుదెంచి విలంబితకదంబకస్థూలముక్తా
ఫలదామరమణీయం బై యాబద్ధమరకతవజ్రవైడూర్యపద్మరాగప్రవాళప్రభా
ప్రకరవ్యతికరవిరచితాపూర్వ[1]సురచాపచారుగౌరవం బై యతిమనోహరంబైన
శాతకుంభమయప్రేక్షాగారంబున నున్న. 4

తే. అందుఁ గర [2]మొప్పి సుందరీబృంద మఖిల, రత్నరాజితకనకధరాధరేంద్ర
కందరాంతరమున నున్నసుందరామృ, తాశనాంగనాబృందంబు ననుకరించె. 5

తే. సుతులవిద్యాప్రవీణతఁ జూచువేడ్క, నెంతయును సంతసంబునఁ గుంతిదేవి
రాజసన్నిధి గాంధారరాజపుత్రి, కెలన నుండె [3]నునీలితనలిననేత్ర. 6

వ. మఱియును. 7

సీ. వ్యాసపురస్కృతావనిదేవనివహంబుఁ గృపశల్యశకునిగాంగేయవిదుర
సోమదత్తాదిభాసురగురుబాంధవమిత్రవర్గంబు నమేయమంత్రి
సామంతమండలేశ్వరసమూహంబును గాయకవైతాళికప్రవరులుఁ
దమతమనియమితస్థానంబులం దోలి నుండిరి బోరన నులిసె భేరు
ఆ. లస్త్రదర్శనాగతాఖిలక్షత్రియ, వైశ్యశూద్రవివిధవర్ణజనుల
కలకలంబు ప్రళయకాలసంక్షోభితాం,భోనిధిస్వనంబుఁబోలెఁ జెలఁగె. 8

వ. అట్టియవసరంబున నాచార్యుండు శుక్లాంబరాభరణమాల్యానులేపనయజ్ఞోప
వీతపలితకేశశ్మశ్రుశోభితదేహుం డై రంగమధ్యంబున నశ్వత్థామసహితుం డై
విముక్తజలదజాలవియన్మధ్యంబున నంగారకసహితుం డైనయాదిత్యుండునుం
బోలె నున్న నగణ్యభూసురవరేణ్యపుణ్యాహవాచనానంతరంబున. 9

శా. ద్రోణాచార్యపిఱుంద నొప్పి కృతహస్తుల్ బద్ధగోధాంగుళి
త్రాణుల్ మార్గణపూర్ణతూణులు మహోధస్వుల్ కుమారుల్ తను
త్రాణోపేతులు రంగమధ్యమున నంతఁ నిల్చి రుద్యద్గుణ
శ్రేణీరమ్యులు ధర్మజప్రముఖు లై జ్యేష్ఠానుపూర్వంబుగాన్. 10

వ. అట్లు నిలిచి యాచార్యుననుమతంబున. 11

సీ. అసి[4]చర్మకౌశలం బమరంగఁ జూపెడువారును దృఢసౌష్ఠవంబు లొప్పఁ
దమతమనామాంకితము లైనశరముల నేర్పడ లక్ష్యంబు లేయువారు
హయమదద్విరదరథారూఢదక్షతఁ బ్రకటించువారును బ్రాసశక్తి
కుంతతోమరగదాకుశలత్వ మెఱిఁగించువారును గా నిట్లు వసుధలోన
ఆ. రాజసుతులతోడ రమణఁ బొండవధృత,రాష్ట్రసుతులు వృద్ధరాజులొద్దఁ
దద్దయును ముదమునఁ దమతమవిద్యలు, మెఱసి రెల్లజనులు మెచ్చి పొగడ. 12

---

1 శుభావహసురచాపప్రభావం బై. 2 మొప్పె.....ననుకరించి. 3 ను న్మీలితాక్షి
యును నగుచు. 4 వర్మ. లే లోని.

భీమదుర్యోధనులు దమగదాకౌశలంబు సూపుట.

వ. అంత ననంతబలపరాక్రము లగుభీమదుర్యోధను లుద్యద్గదాహస్తులయి మహా
మత్సరంబుతో నేకశృంగసముత్తుంగశైలద్వయంబునను కరించుచు వశానిమి త్త
క్రుద్ధగంధసింధురంబులుంబోలె నొండొరులం దాఁకి సవ్యాపసవ్యచిత్రమం
డలమార్గంబుల గదాకౌశలంబు మెఱయునెడ. 13

మ. అవనీచక్రము పాదఘాతహతి నల్లాడంగ [1]నత్యుచ్చభై
రవహుంకారరవంబునన్ వియదగారం బెల్ల భేదిల్లఁ బాం
డవకౌరవ్యగదావిఘట్టన మకాండప్రోత్థ మై భావిపాం
డవకౌరవ్యరణాభిసూచనపటిష్ఠం బయ్యె ఘోరాకృతిన్. 14

క. ఆరాజసుతులవిద్యా, పారగపటుచేష్టితములఁ బరువడి నగ్గాం
ధారీధృతరాష్ట్రుల కతి, ధీరుఁడు విదురుండు సెప్పి తెలుపుచు నుండెన్. 15

వ. [2]అంత భీమదుర్యోధనులగదాకౌశలంబు సూచుజనులపరిపాతజనితపరస్పర
క్రోధవచనంబులు విని ద్రోణుండు రంగభంగభయంబున నశ్వత్థామం బంచి
వారి నిద్దఱ వారించి వారాశియుంబోలె బోరన మ్రోయు చున్నవాదిత్ర
[3]శబ్దంబు లుడిపి నాప్రియశిష్యుం డయినయర్జునుధనుర్గికౌశలంబుఁ జూడుం
డనిన నయ్యాచార్యవచనానంతరంబున. 16

ఉ. హారివిచిత్రహేమకవచావృతుఁ డున్నతచాపచారుదీ
ర్ఘోరుభుజుండు భాస్వదసితోత్పలవర్ణుఁడు సేంద్రచాపశో
భారుచిమేఘమో యనఁగఁ బొండవమధ్యముఁ డొప్పి బద్ధతూ
ణీరుఁడు రంగమధ్యమున నిల్చె జనంబులు దన్నె చూడఁగన్. 17

క. నరు నింద్రాత్మజు నింద్రా,వరజ[4]సఖున్ వీరుఁ బొండవప్రవరు ధను
ర్ధరుఁ జూచి చూప లెల్లం, బరమాద్భుతచిత్తు లగుచుఁ బలికిరి తమలోన్. 18

తే. వీఁడె కృతహస్తుఁ డఖలాస్త్రవిద్యలందు, వీఁడె యగ్రగణ్యుఁడుర్ధర్మవిదులలోన
వీఁడె భరతవంశం బెల్ల వెలుఁగఁ గుంతి, కడుపు చల్లగాఁ బుట్టినఘునభుజుండు. 19

క. అని పలుకుజనులపలుకులు, విని గొంతి యనంతహర్ష విస్తారితలో
చన యై నందను నృపనం,దనసంఘములోనఁ జూచి తద్దయుఁ బొంగెన్. 20

క. చారుమనస్సమ్మదరస, పూరము వెలి వేర్చినట్లు పొలఁతికి విగళ
ద్భూరిస్తనజనితపయో,ధారలు నానంద బొప్పుధారలు నొప్పెన్. 21

వ. అయ్యర్జునుస్తుతివచనంబు లొక్కట జనసంఘంబువలన నెగసి వియత్తలవిదళ
నం బయిన నమ్మహాధ్వని విని యదరిపడి ధృతరాష్ట్రుం డిది యేమిరభసం బని
విదురు నడిగిన నాతం డి ట్లనియె. 22

---

1 నత్యుగ్ర. 2 అయ్యనసరంబున (మఱియు). 3 జనశబ్దంబు. 4 సమ్. 5 ధను
ర్విదుల.

క. భూరిభుజుం డగ్గునుఁ డతి,శూరుఁడు ధనయస్త్రవిద్యఁ జూపఁగ రంగ
త్వారంభుఁ డయిన నతని న,వారితముగఁ బొగడుజనరవం బిది యధిపా. 23

క. [1]అనవుడు ధృతరాష్ట్రుఁడు ధన, మనమున సంతోష మంది మానుగ వీనుల్
గనినఫలమునకు నిప్పుడు, వినఁ గంటిని బాండుసుతులవిద్యాశక్తుల్. 24

క. భూరినిజద్యుతితోడఁ బృ,థారణిసంభూతపాండవాగ్నిత్రితయం
బారఁగ నస్మత్కులదురి, తోరుతరారణ్యదాహ మున్నతిఁ జేయున్. 25

అర్జునుండు ధనయస్త్రవిద్యాకౌశలంబు సూపుట.

వ. అని పొగడు చుండ నర్జునుం డాచార్యననుమతంబున నస్త్రలాఘవ[2]వైచిత్ర్య
ప్రకాశనపరుం డయి యెల్లవారును జూచు చుండ. 26

సీ. ఆగ్నేయశరమున నతిభీకరాగ్నియు వారుణాస్త్రమున దుర్వారజలము
ననిలబాణంబున నధికానిలంబును మేఘాస్త్రమున మహామేఘచయముఁ
బుట్టించు మఱియును భూమిబాణంబున భూప్రవిష్టుం డగుభూరిఘోర
శైలబాణంబున శైలరూపము దాల్చు వీరుఁ డదృశ్యాస్త్రవిద్యవేర్మిఁ
తే. దానదృశ్యదేహుండగుఁదత్క్షణంబ, హ్రస్వుఁడగుదీర్ఘుఁడగుసూక్ష్ముఁడగురయంబు
తోడ రథమధ్యగతుఁడగు [3]ధూర్గతుండు,నగు మహీతలగతుఁడగు నద్భుతముగ. 27

వ. మఱియుంబాతెడుసింహవ్యాఘ్రవరాహాదిమృగంబులముఖంబులం దొక్కొక్క
యమ్మేసి[4]నట్లు యేనేసి యమ్ము లతిలాఘవంబున నేసియు రజ్జుసమాలంబితం
బయినగోశృంగంబునం దేకవింశతిశరంబులు వరుసన నాట నేసియు నిట్లస్త్ర
విద్యావైచిత్ర్యంబు మెఱసి గదాఖడ్గాదివివిధాయుధదక్షతంజూపి యర్జునుండు
జనుల కాశ్చర్యంబు సేయు చున్నంతఁ గర్ణుండు నిజవిద్యాకౌశలంబు మెఱయ
సమకట్టి రంగద్వారంబున నిలిచి భుజాస్ఫాలనంబు నేసిన. 28

మ. జను లెల్లం గడు సంభ్రమింపఁగ నజస్రం బై భుజాస్ఫాలన
ధ్వని శైలప్రకరంబుపైఁ బడుమహాదంభోళిశబ్దం [5]బయో
యన వీతెంచినఁ బాండవుల్ సనిరి ద్రోణాచార్య డాయక సుయో
ధను వేష్టించిరి తమ్ములందఱును [6]దద్ద్వారంబు వీక్షించుచున్. 29

వ. అంత. 30

శా. సాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు శశ్వత్కుండలోద్భాసితు
బాలార్కప్రతిమున్ శరాసనధరున్ బద్ధోగ్రనిస్త్రింశు శో
ర్యాలంకారు సువర్ణవర్ణ ఘనుఁ గర్ణాఖ్యున్ జగత్కర్ణపూ
ర్ణాలోలద్గుణుఁ జూచి చూపఱు ప్రభూతాశ్చర్యు లై రచ్చటన్. 31

---

1 అన విని...గనినఫల మిపుడ కంటిని, వినఁ గంటిని. 2 విచిత్రప్రకాశిత పరుం. 3 తురగ గతుఁడు; దూరగతుఁడు...నశ్రమమున. 4 వానిపుంఖంబులం దేనేసి యమ్ము. 5 బొళో. 6 దద్ధ్వానంబ.

వ. కర్ణుండును జనుల నందఱి నదల్చి చొ త్తెంచి రంగమధ్యంబున నిలిచి కలయం
జూచి కృపద్రోణాచార్యులకు నమస్కరించి సజలజలధరధ్వానగంభీరరవంబున
నర్జును నాక్షేపించి యి ట్లనియె. 32

క. నీవ కడు నేర్పుకాఁడవు, గా వలవదు వీనిఁ గొన్ని గఱచితి మేమున్
నీవిద్య లెల్లఁ జూపుదు, మే 1వీరుల సూ ది మేలుమే లని పొగడన్. 33

క. అనిన నినతనయుపలుకులు, జనులకు విస్మయము సవ్యసాచికిఁ గోపం
బును సిగ్గును మఱి దుర్యో,ధనునకుఁ బ్రీతియును జేసెఁ దత్క్షణమాత్రన్. 34

వ. అంత ద్రోణుచేత ననుజ్ఞాతుం డయి కర్ణుం డర్జునుచూపినయస్త్రవిద్యావిశేషంబు
లెల్ల నశ్రమంబునఁ జూపినఁ జూచి దుర్యోధనుండు దానుం దమ్ములును
గర్ణునిం గౌఁగిలించుకొని నాతో బద్ధసఖ్యుండ వయి నాకును బాంధవులకును
హితంబు సేసి నన్నుం గురురాజ్యం బేలించి నాయైశ్వర్యం బుపయోగింపు
మనిన నట్ల చేయుదు నని కర్ణుం డొడంబడి యిమ్మోఁగినరాజలోకంబును
నీవును జూడఁ బార్థుతో ద్వంద్వయుద్ధంబు సేయవలయు ననిన ధార్తరాష్ట్ర
మధ్యంబున నున్నయక్కర్ణుం జూచి పార్థుం డి ట్లనియె. 35

క. పిలువంగఁబడక సభలకు, బలిమిం జని పలుకుపాపభాగుల లోకం
బులకుఁ జన వేఁడి పలికెదు, 2పలువ యొఱుంగవు పరాత్మపరిమాణంబుల్. 36

క. అనిన విని పార్థునకు ని,ట్లనియె నినాత్మజుఁడు 3దుర్బలాయాసమ్మే
పనిబంధమ్ములు వలుకక, ఘననిశితాస్త్రములఁ బలుకఁ గడగుము నాతోన్. 37

క. ఈరంగభూమి యస్త్రవి,శారదు లగువారి కెల్ల సామాన్యముగా
కారయ వీరికిఁ జొర నగు, వీరికిఁ గా దనువిచారవిషయము గలదే. 38

వ. అని గర్వించి దుర్యోధనానుమతంబునఁ బార్థుతో ద్వంద్వయుద్ధంబు సేయం
బూని రణసన్నద్ధుం డయి రవితనయుండు రంగమధ్యంబున నున్నంత నర్జునుం
డును నాచార్యభ్రాతృచోదితుం డై యుగాంతకాలానలుండునుంబోలెఁ బ్రతి
ఘటించి నిలిచిన. 39

కర్ణార్జునులద్వంద్వయుద్ధము.

మ. జనితామర్షణుఁ డంతఁ బార్థుపయిఁ బర్జన్యాస్త్ర మక్కర్ణుఁ 4డే
సె నపారం బయి భూనభోంతరముఁ దజ్జీమూతయూథంబు గ
ప్పినఁ దద్ధ్వాంతతిరోహితాపఘనుఁ డై బీభత్సుఁ డుండెఁ బిరో
చనుఁ డాత్మద్యుతి విస్తరించె సుతుఁ పై సంప్రీతచేతస్కుఁ డై. 40

వ. అయ్యవసరంబున దుర్యోధనుం దొట్టి ధృతరాష్ట్రనందను లందఱుఁ గర్ణువలన
నుండిరి భీష్మద్రోణకృపపాండవులు పార్థువలన నుండి రంత. 41

---

1 వీరలు. 2 పలుదెఱఁగుల నాత్మవినుతి. 3 దుర్బలాభ్యాసా (క్షేప) పేక్ష. 4 డే, సె నఘోరం బయి; డే, సిన ఘోరం బయి.

క. రవిసుతపార్థులఘోరా,హవమునకును వెఱచు చున్నయది కుంతి తదు
ద్భవఘనతరశరతిమిరౌ,ఘవృతాంగుఁ దనూజుఁ జూడఁ గానక వంతన్. 42

క. ధృతి దఱిఁగి మోహమూర్ఛా,న్విత యైనను సంభ్రమించి విదురుఁడు ప్రత్యూ
గతజీవఁ జేసె నప్పుడ, యతిశీతలచందనోదకాసేకమునన్. 43

వ. అంత నర్జునుం డనిలబౌణంబున నమ్మేఘపటలంబు పఱివ నేసి యాదిత్యసమతేజుం
డయి యున్న విదురదర్శితు లైనయక్రూర్జునులం జూచి కుంతి సంతసిల్లె నపుడు
ధర్మవిదుం డఖిలద్వంద్వయుద్ధసమాచారనిపుణుండు కృపాచార్యుం డయ్యద్దఱి
నడుమ నిలిచి కర్ణున కిట్లనియె. 44

చ. కురుకులజుండు పాండునకుఁ గుంతికిఁ బుత్రుఁడు రాజధర్మబం
ధురచరితుండు నీ వితనితోడ రణం బొనరించెదేని వి
స్తరముగ నీదువంశమును దల్లిని దండ్రిని జెప్పు చెప్పినఁ
దోర యగు దేని నీ కెవరి దోర్బలశక్తి నితండు సూపెడిన్. 45

వ. అనిన విని కర్ణుండు దనకులంబును దల్లిదండ్రులను జెప్ప సిగ్గువడి తల వాంచి
యున్నం జూచి దుర్యోధనుఁడు గృపున కిట్లనియె. 46

క. కులము గలవాఁడు శౌర్యము, గల్గువాఁడును నధికసేన గలవాఁడును భూ
తలమున రా జనునామము, విలసిల్లఁగఁ బాల్చు మూఁడువిధములపేర్మిన్. 47

తే. రాజవరుఁ డైనపార్థుతో రాజు గాని, యీతఁ డని సేయఁగాఁ దగఁడేని వీని
నెల్ల వారును జూడంగ నీక్షణంబ, రాజుఁ జేసెద నే నంగరాజ్య మిచ్చి. 48

వ. అని యప్పుడ భీష్మధృతరాష్ట్రులకుం జెప్పి వారియనుమతంబున మహామహీ
సురసహస్రంబునకు గోసహస్రాయుతంబు దానంబు సేసి యంగరాజ్యంబునకు
వీఁ డర్హుం డయ్యెడు మనుబ్రాహ్మణవచనంబు వడసి కర్ణుం గాంచనపీఠంబున
నునిచి యంగరాజ్యమున కభిషిక్తుం జేసినఁ గర్ణుండు మణిమకుటకేయూర
హారాదిభూషణభూషితుం డై సకలరాజచిహ్నంబుల నొప్పి పరమహర్షంబు
తోడం గురుపతి కిట్లనియె. 49

క. బృహదబ్ధిమేఖలాఖిల, మహీతలక్షత్రవరసమక్షమున మహా
మహిమాన్వితుఁగా నన్నును, మహీశుఁగాఁ జేసి తతిసమర్థత వెలయన్. 50

క. దీనికి సదృశముగా మఱి, యే నేమి యొనర్తు నీకు నిష్టం బనినన్
మానుగ నాతోఁ జెలిమి మ,హీనుతముగఁ జేయు మిదియ యిష్టము నాకున్. 51

వ. అనిన విని దుర్యోధనున కెంతయు సంతోషంబుగాఁ గర్ణుం డతనితోడియిష్టసఖ
త్వంబున కొడంబడియె నంతఁ గొడుకురాజ్యాభిషేకోత్సవంబు సూచి హర్షప
రవశుం డయి సూతుండు రథంబు డిగ్గి కర్ణునొద్దకుం బఱతెంచినఁ గర్ణుండును బిత్రు
గౌరవంబున సంభ్రమించి వినయవినమితోత్తమాంగుం డయిన. 52

తే. కడఁగి సూతుండు పుత్త్రకుఁ గౌఁగిలించి,కొని తదీయ[1]మూర్ధ్రాఘ్రాణ మొనరఁజేసి
యంగరాజ్యాభిషేకార్ద్ర మైనశిరముఁ, దడిపె వెండియు హర్షాశ్రుతతులఁజేసి.53

వ. దానిం జూచి భీముండు గర్ణుని సూతకులసంభవుంగా నెఱింగి నగుచు నిట్లనియె.

క. నీదుకులమునకుఁ దగఁగఁ బ్ర,[2]తోదముగొని రథము[3]గడపఁ దోడఁగుము నృపథ
ర్తోదయుఁ డగునర్జునుతోఁ, గా దనక రణంబు సేయఁగా నీ కగునే. 55

వ. మఱి యదియునుం గాక. 56

తే. ఉత్తమక్షత్త్రియప్రవరోప[4]యోగ్య, మైనయంగరాజ్యంబు నీ కర్హ మగునె
మంత్రపూతమై గుయయజమానభక్ష్య,మగుపురోడాశ మది గుక్కకర్హమగునె.

వ. అనినం గర్ణుండు [5]వెల్ల నయి యెద్దియుం జేయునది నేరక దీర్ఘోష్ణనిశ్వాస వ్యాకులితవదనుం డయి యూకాశంబువలన నున్నయూదిత్యుం జూచుచు మిన్న కుండెనంత [6]నంతర్విలులితుం డయినయక్కర్ణుం జూచి భ్రాతృపద్మవనమధ్యంబున నుండి దుర్యోధనమదాంధగంధసింధురంబు వెలువడి వచ్చి కడునలిగి భీమున కిట్లనియె.

క. అనిలజ నీ కిట్లని ప,లక్కను దలఁపను నగునె లేడికడుపునఁ బులి పు
ట్టునె యిట్టిదివ్యతేజం,బునవాఁ డధమాన్వయమునఁ బుట్టునె చెపుమా. 59

సీ. సూరులజన్మంబు సురలజన్మంబును నేఱులజన్మంబు నెఱుఁగ నగునె
మొగిని దధీచియెమ్మునఁ బుట్ట దయ్యెనే వాసవాయుధ మైనవజ్ర మదియు
గాంగేయుఁ డన మఱి కార్తికేయుం డన నాగ్నేయుఁ డన రౌద్రుఁడనఁగ శరవ
ణోద్భవుం డన గుహుం డుద్భవిల్లఁడె శరస్తంబజన్ముఁడు గాఁడె ధర్మవిదుఁడు
తే. గృపుఁడు ఘటసంభవుఁడుగాఁడెకీర్తిపరుఁడు,వరుఁడుద్రోణుండువిప్రులవలనఁబుట్ట
రైరె సత్క్షత్త్రియప్రభు లవనిఁ గావఁ, గడఁగి మీజన్మములు నిట్లకావె[7]వినఁగ.

వ. [8]వానితోడిదేమి దివ్యలక్షణలక్షితుండును సహజకవచకుండలమండితుండును బ్రకృతిపురుషుండు గాఁడు దనబాహుబలంబున నీయంగరాజ్యంబునకు కాదు సకల మహీరాజ్యంబునకు నర్హుం డగు ననుచున్న యంత నాదిత్యుం డస్తగతుం డైన నస్త్రసందర్శనరంగంబు వెలువడి దుర్యోధనుండు గర్ణుం దోడ్కొని కరదీపికాసహస్రంబుతో నిజమందిరంబున కరిగెఁ బాండవులును భీష్మద్రోణవిదురకృపాచార్యులతో నిజనివాసంబుల కరిగిరి. 61

ఆ. కుంతి [9]యంత సహజకుండలకవచాభి,రాముఁ గర్ణుఁ జూచి రవిసమానుఁ
బ్రత్యభిజ్ఞ నెఱిఁగి ప్రథమపుత్త్రస్నేహ, మెఱుకపడక యుండ నింతి యుండె. 62

క. వినుతధనుర్విద్యావిదు, ఘనుఁ గర్ణు సహాయుఁ బడసి కౌరవవిభుఁ డ
ర్జునువలనిభయము నెడి యో,మ్మునఁ జే యిడి నిద్రవోయె ముదితాత్ముం డై. 63

---

1 మూర్ధ్న. 2 మోదముతో. 3 'గడుప' అని వ్రాతప్రతులు. 4 భోగ్య. 5 వెలు వెల్లనై. 6 నంతగఖిన్నుం; నతివ్రీడితుం. 7 తలఁప. 8 దాని. 9 యపుడు.

వ. అంతఁ బ్రభాతం బగుటయు సమయకృత్యంబులు దీర్చి యాచార్యుండు శిష్యుల
నెల్ల రావించి నాకు గురుదక్షిణ యిం డనిన నందఱు మ్రొక్కి యెదురనిలిచి
మీ కెద్ది యిష్టంబు సెప్పుం డనిన విని [1]యవివేకకారణదారుణైశ్వర్యావ
లిప్తుం డైనద్రుపదు [2]నోడించి పట్టి తెం డిదియ నాకు గురుదక్షిణ యని పంచిన.64

కౌరవపాండవులు గురుదక్షిణార్థంబు ద్రుపదుం బట్టఁ జనుట.

క. వల్లె యని రాజనందను, లెల్లను సమకట్టి రథము లెక్కి దిశల్ భే
దిల్లఁగ గర్జిల్లి నిశా,తోల్లసితకృపాణకార్ముకోద్యతకరు లై. 65

ఉత్సాహము. ఏల దీని నెడయుఁ జేయ నీక్షణంబ యేఁగి పాం
చాలుఁ బట్టి తెత్త మధికశౌర్యలీల మెఱయఁగాఁ
బోలు ననుచుఁ బెరిఁగి రాజపుత్త్రు లరిగి యార్చి పాం
చాలు[3]పురము ముట్టికొని రసంఖ్యబలసమేతు లై. 66

వ. పాండవులును రథంబు లెక్కి ద్రోణుం బరివేష్టించి పిఱుంద నరిగి రంత నర్జునుం
డాచార్యున కిట్లనియె. 67

క. వడిగొని కౌరవు లొండొరుఁ, [4]గడవఁగ మును చనిరి వారిగర్వసు సూడం
గడిమిని ద్రుపదాధిపుతోఁ, బొడువఁగఁ దమ కలవి యగునె భుజవీర్యమునన్. 68

క. అతఁగులచే ద్రుపదుఁ [5]డనవ,హితుఁ డై పట్టువడ నంతహీనుఁడె శౌర్యో
న్నతుఁ డధికధనుర్విద్యా,న్వితుఁడు భవత్సఖుఁ డనంగ వినరొకొ వానిన్. 69

వ. అనుచుఁ బాంచాలుపురం బాసన్నంబుగాఁ జనుదెంచునంతకు ముందఱి చని
దుర్యోధన యుయుత్సు దుశ్శాసన వికర్ణ జలసంధాదు లైనధార్తరాష్ట్రులనేక
నృపకుమారసహితు లై పాంచాలుపురం బవరోధించినఁ బాంచాలపతి యలిగి
యపారచతురంగబలసమేతుం డై కౌరవులం దాఁకి. 70

క. శరనికరసహస్రంబులఁ, బరువడి నందఱను గప్పెఁ బ్రాగ్భూధారా
ధర మురుధారాజలముల, సరసిజములఁ గప్పునట్లు సంరంభమునన్. 71

క. కలయ నసిముసలదండం,బులు గొని కాంపిల్యనగరమునజను లెల్లన్
నలిరేఁగి యార్చి కౌరవ, బలసుభటులఁ బొడిచి రాజి బడలువడంగన్. 72

క. ధృతరాష్ట్రకుమారులు నవ, హితు లై పాంచాలుమీఁద నేసిరి సాంద్రా
తతబాణప్రకరతిరో,హిత మై రవికిరణజాల మేర్పడ కుండన్. 73

క. హారలశరములు నడుమన, వారించుచు నధికలాఘవంబున వారిన్
ఘోరశరవిద్ధమర్మ్ములఁ, గా రణమున సోమకుండు ఘనుఁ డై యేసెన్. 74

క. నానావిధమార్గణముల, నానామార్గముల నేసినం గురువీరుల్
వానిం జూచి[7]భయంపడి, నానాతనుఁగా మనంబునఁ వగచి రనిన్. 75

---

1 దారుణైశ్వర్య (లతా) వలిప్తుఁడు (పరిపేష్టితుండు) మదా(బఁ)వలిప్తుండు. 2 నోడించి.
3 ప్రోలు. 4 'గడువఁగ' అని వ్రాతప్రతులు. 5. డుబల, హృతుఁ 6 సహింపక.

వ. ఇట్లు పాంచాలుబాణవృష్టికి నిలుపోపక కురుకుమారులు కుమారశర[1]నిహతసు
రారికుమారులుంబోలె వెఱచటీచి పాండవులయొద్దకుం బఱతెంచినం జూచి
యర్జునుం[2]డాచార్యధర్మజులకు నమస్కరించి మీర లింద యుండుండేనీక్షణంబ
యప్పాంచాలుం బట్టి తెచ్చెద నని విజృంభించి సంరంభంబున భీమసేనుండు
దనకు సేనాగ్రచరుండు గా మాద్రేయులు రథచక్రరక్షకులుగా ద్రుపదరాజ
వాహినీసముద్రంబు దటీయం [3]జొచ్చిన. 76

క. కరిఘటలఁ దాఁకి భీముఁడు, గరటతటీకుంభ[4]బింబకరముఖముల జ
ర్జరితములఁ జేసె నిష్ఠుర,తరవజ్రనిపాతపటుగదాఘాతములన్. 77

ఉ. దారుణ మై వృకోదరుగదాకులిశాహతి నన్యవాహినీ
వారణసంచయం బభినవక్షతశోణితధార లొప్ప సం
చారితధాతునిర్ఝరవిశాలశిలోచ్చయసంచయాభ మై
వీరరణంబునం బడియె విక్షతహస్తిపవృక్షపంక్తితోన్. 78

చ. అనిలజుఁ డుగ్రుఁ డై ద్రుపదుహస్తిఘటావలి నశ్వసంహతిఁ
ఘనరథకోటిభగ్నములుగా సమరంబునఁ జేసి వేదదు
ర్మనుజులఁ జంప నేల యని మానుగ గోపుఁడు గోగణంబులఁ
గొనకొని రొప్పునట్లు లధికుం డెగిచెం బృథుదండహస్తుఁ డై. 79

స్రగ్ధర. అంతం గౌంతేయుఁ డత్యాయతయశుఁడు నరుం డల్లి పాంచాలుదంతి
ధ్వాంతంబుఁ వానివాహోత్తమతుహినతతిం దద్భటోదారతారా
సంతానంబుఁ శరాంశూచ్చయవిభవమునఁ శాంతిఁ బొందించి యుద్య
ద్ధ్వాంతారాతిప్రభుం డై తనరుచు వెలిఁగెం దద్రణవ్యోమవీథిన్. 80

క. ఆతనిఁ జూచి సహింపక, యాతతకార్ముకుఁడు ద్రుపదుననుజుఁడు శౌర్యో
పేతుఁడు సత్యజితుం డను,[7]నాతఁడు ధీరుఁ డయి తాఁకె నతిరభసమునన్. 81

క. కడఁగి ద్రుపదానుజుఁడు నె,వ్వడిఁ గవ్వడి నేసె నూఱువాఁడిశరములం
గడు నలిగి వాని నన్నియు, నడుమన తునియంగ నేసె నరుఁ డస్త్రములన్. 82

క. వివిధాస్త్రకోవిదుఁడు వా,సవి వానిరథంబు [8]బార్ష్ణిసారథుల మహిం
గువలువడ నేసె నుగ్రా,హవమునకును వాఁడు విముఖుఁ డై చెడి పఱవన్. 83

వ. అంత. 84

క. శరమోక్షణవేగనిరం,తరమండలితోరుచాపదండుఁ డ[9]కాండో
ద్ధురదండధరుఁడపోలెను, హరినందనుఁ దాకె ద్రుపదుఁ డత్యుద్ధతుఁ డై. 85

---

1 నిహతికిం గాక పాఱు సురారి. 2 డాశ్చర్యంబు నొంది నగుచు నాచార్య. 3 జొత్తెంచిన. 4 (పిండ) కముఖంబుల; కంబులవడి జర్జరితముగ. 5 జారుణ. 6 రుచి వెలుఁగున్. 7 నాతఁడు వీరుఁ డయి (బీభత్సు); నాతం డజితుఁడయి. 8 రథ్య. 9 కామో.

మ. పరమాస్త్రైకవిశారదుల్ బలయుతుల్ పాంచాలకౌంతేయు లొం
డొరులక్ మూర్కొని యేయునప్పుడు దదీయోగ్రాజిరంగంబు దు
స్తరనీరంధ్రనిశాతసాయకతమస్సంఛన్న మైనం బర
స్పరయుద్ధంబులు దక్కి [1]యోధులు నిశాభ్రాంతాత్ము లై రచ్చటన్. 86

ఆర్జునుఁడు ద్రుపదుం బట్టి కట్టి తెచ్చుట.

వ. అట్టిమహాద్వంద్వయుద్ధంబున విజిగీషుండయి పాంచాలుండు పాండవమధ్యము
ధనుర్మధ్యంబు భగ్నంబుగా నొక్కబాణంబున నేసి యార్చిన నలిగి వాసవ
సుతుం [2]డుద్యతాసిహస్తుం డయి శైలస్థలంబుమీఁదికి లంఘించుసింహంబునుం
బోలె ద్రుపదురథంబుమీఁదికి లంఘించి వానిం బట్టికొనినఁ దత్సైన్యంబు హాహా
ధ్వను లెసంగ మహార్ణవంబునుంబోలె మ్రోయుచుండె నంత. 87

క. [3]ప్రక్షీణదర్పు ద్రుపదు ర,థాక్షమతోఁ గట్టి తెచ్చి యర్జునుఁడు క్రియా
దక్షుం డయి గురునకు గురు, దక్షిణ [4]గా నిచ్చి చేసె దత్సమ్మదమున్. 88

వ. ద్రోణుండు నర్జునుచేసినపరాక్రమంబునకుఁ బరమహృష్టహృదయుం డై ద్రుపదుం
జూచి నగుచు ని ట్లనియె. 89

క. వీ రెవ్వరయ్య ద్రుపదమ,హారాజులె [5]యిట్లు కృపణు లయి పట్టువడఁ
వీరికి వలనెనె [6]యహహా మ,హారాజ్యమదాంధకార మది వానెనొకో. 90

ఆ. ఇంక నైన మమ్ము నెఱుఁగంగ నగునొక్కొ, యనుచు నుల్లసంబు లాడి ద్రుపదు
విడిచి పుచ్చె గురుఁడు విప్రులయలుకయుఁ, దృణహుతాశనంబు దీర్ఘ్ముమగునె.

వ. ఇట్లు ద్రుపదుండు ద్రోణుచేత విముక్తుం డయ్యుఁ గోపపాశబద్ధుం డయి యప్పటి
భవంబునకుం బ్రతీకారంబు సేయ సమకట్టి బ్రాహ్మణోపాస్తి సేయు చుండె
నంత నిట ధృతరాష్ట్రుండు యుధిష్ఠిరు రాజ్యభారధురంధరుం గా నెఱింగి భీష్మ
విదురులతోఁ విచారించి యౌవరాజ్యాభిషిక్తుం జేసిన. 92

చ. నలువురు దమ్ములుఁ బలిమి నాలుగుదిక్కులు నోర్చి సర్వభూ
తలమున రాజనందనులదర్ప మడంచుచు భూరివస్తురా
సులు గొని వచ్చి యీఁ గొని విశుద్ధయశోనిధి యొప్పె ధర్మజుం
డలఘుఁడు యౌవరాజ్యయుతుఁ డయ్యును బెంపున సార్వభౌముఁ డై. 93

వ. మఱియును. 94

క. బద్ధపరంపర నొప్పె మ,దోద్ధతగజరథతురంగయుద్ధముల గదా
యుద్ధమునఁ జూడ నెందుఁ బ్ర,సిద్ధుఁడు మధ్యముఁడ యనువిశిష్టస్తవముల్. 95

చ. అనుపమకార్ముకాదివివిధాయుధవిద్యలయందుఁ గోవిదుం
డనఁగ నజయ్యుఁ డై పరఁగునర్జునుఁ బోలఁగ నన్య లెందు లే

---

1 జోదులు దిశా (భయ) భ్రాంతాత్ములై రందఱున్. 2 డుద్ధరితా. 3 ఆక్షీణబలుఁడు.
4 దా. 5 ఇంత. 6 ఇపుడు.

రనుజనఘోష ముచ్చరిత మయ్యె మరుచ్చలితోచ్చవీచిని
స్వనముఖరాబ్ధివేష్టితవిశాలమహీవలయాంతరంబునన్. 96

క. యము లమితశౌర్య లరినృప,యము లమలచరిత్రనిరతు లనఁగా నత్యు
త్తమభక్తి నన్నలకు విన,యము మెఱయుచు నుండి రధికు లై బహుకళలన్. 97

వ. ఇట్లు పాండుకుమారు లపారగుణంబుల నెల్లవారికి నారాధ్యు లయి పరఁగు
చున్న నందు ధనుర్విద్య నర్జునుదృఢముష్టిలాఘవలక్ష్యవేధిత్వదూరాపాతజిత
శ్రమత్వంబులకు నసిగదాశక్తితోమరాదిప్రహరణప్రవీణతకుం బరమహీపాల
పరాజయోత్పాదనపరాక్రమంబునకుఁ దనవలనిభక్తిస్నేహంబులకు మెచ్చి భార
ద్వాజుండు వానికి బ్రహ్మశిరం బనుదివ్యబాణంబు సప్రయోగనివర్తనంబుగా
నిచ్చి యి ట్లనియె. 98

ఉ. దీని నగస్తి నాఁ బరఁగుదివ్యమునీంద్రుఁడు దొల్లి ప్రీతితో
భూనుత యగ్ని వేశుఁ డనుభూరిమునీంద్రున కిచ్చె వారలున్
మానుగ నాకు నిచ్చిరి క్రమంబున నేనును నీకు నిచ్చితిన్
దీనికి నీవ యర్హుఁడవు తేజమునం గడుఁబెద్ద గావునన్. 99

వ. దీని మానవులయందుఁ బ్రయోగింపకుండునది యల్పతేజులయందుఁ బ్రయుక్తం
బయి యిది జగంబులఁ గాల్చు నిన్ను బాధించునట్టిమానవులు గలిగిరేని
ప్రయోగించునది వారి నశ్రమంబున సాధించు నని దానిమహిమ నెప్పి నీవు
నీబంధుసమక్షంబున నాకు గురుదక్షిణ యిమ్మది యెయ్యది యనిన నాయుద్ధంబు
సేయునపుడు నాతో నెన్నఁడుఁ బ్రతియుద్ధంబు సేయకుండు మిదియ నాకు గురు
దక్షిణ యనిన నర్జునుండు వల్లె యని యాచార్యునకు నమస్కరించి దానికొడం
బడియె నంత దుర్యోధనుండు యుధిష్ఠిరుయౌవరాజ్యాభిషేకంబునకు భీమార్జు
నయములపరాక్రమంబునకు మనంబున సహింపక కర్ణశకునిదుశ్శాసనులతో
మంతనం బుండి యి ట్లనియె. 100

సీ. ఆయుధవిద్యలయందు జితశ్రము లనియును రణశూరు లనియు సంత
తోత్సాహులనియు నత్యుద్ధతు లనియును భయమందుచుండుదుఁ బాండవులకు
దానిపై నిప్పుడు ధర్మజు యువరాజుఁ జేసె రా జే నేమి సేయువాఁడ
నృపనీతి యెయ్యది నిరతంబుగా మీర నా కెఱిఁగింపుఁడు నయముతోడ
ఆ. ననిన వినియుఁ గణికుఁ డనువాఁడు సౌబలు, నాప్తమంత్రి నీతులందుఁ గరము
కుశలుఁ డైనవాఁడు కురుకులవల్లభు, నిష్టమునకుఁ దగఁగ నిట్టులనియె. 101

తరువోజ. ధరణీశుఁ డుద్యతదండుఁ డై యుచితదండవిధానంబుఁ దప్పక ధర్మ
చరితులఁగా మహీజనుల రక్షించి సద్వృత్తుఁ డగునది సర్వవర్ణములు
వరుసన తమతమవర్ణధర్మముల ప్రవర్తిల్లుదురు గడవక దండభీతి

నరిమిత్రవర్జితుఁ డై సమ[1]బుద్ధి యగుమహీవల్లభుననుశాసనమున. 102

క. గుఱుకొని కాశ్యకార్యము, లెఱుఁగక దుశ్చరితుఁ డై యహితుఁ డగునేనిఁ
మఱవక [2]గురు నైనను జను, లెఱుఁగఁగ శాసించునది మహీశుఁడు బుద్ధిన్. 103

క. ధీరమతియుతులతోఁడ వి,చారము సేయునది మును విచారితపూర్వ
ప్రారబ్ధ మైనకార్యము, పారముఁ బొందును విభూతిపదదూరం బై. 104

క. జనపాలుఁడు మృదుకర్మం,బున నైనను గ్రూరకర్మమున నైనను నే
గ్పున నుద్ధరించునది ద, న్ననపాయతఁ బొంది చేయునది ధర్మంబుల్. 105

క. అమలినమతి నాత్మచ్ఛి,ద్రము లన్యు లెఱుంగ కుండఁ దా నన్యచ్ఛి
ద్రము లిమ్ముగ నెఱుఁగుచు దే,శముఁ గాలము నెఱిఁగి మిత్రసంపన్నుం డై

క. బలహీను లైనచో శ,త్రులఁ జెఱుచుట నీతి యధికదోర్వీర్యసుహృ
ద్బలు లైనవారిఁ జెఱుపఁగ, నలవియె యక్లేశసాధ్య లగుదురె మీఁదన్. 107

క. అలయక పరాత్మకృత్యం,బులఁ [3]బతి యెఱుఁగునది దూతముఖమునఁ బరభూ
ములవృత్తాంతము లెఱుఁగఁగఁ, బలుమఱుఁ బుచ్చునది వివిధపాషండతతిన్. 108

క. నానావిహారశైలో, ద్యానసభాతీర్థదేవతాగృహమృగయా
స్థానముల కరుగునెడ మును, మానుగ శోధింపవలయు మానవతతికిన్. 109

తే. వీరు నమ్మంగఁ దగుదురు వీరు నమ్మఁ, దగరు నాకు నా వలవదు తత్త్వబుద్ధి
నెవ్వరిని విశ్వసింపక యెల్లప్రొద్దు, నాత్మరక్షాపరుం డగునది విభుండు. 110

ఉ. ఇమ్ముగ నాత్మరక్ష విధియించువిధంబున మంత్రరక్ష య
త్నమ్మునఁ జేయఁగా వలయుఁ దత్పరిరక్షణశక్తి నెల్లకా
ర్యమ్ములు సిద్ధిఁ బొందుఁ బరమార్థము మంత్రవిభేద మైనఁ గా
ర్యమ్ములు నిర్వహింపఁగ బృహస్పతికైనను నేరఁ బోలునే. 111

క. పలుమఱు శపథంబులు నం,జలియును నభివాదనమును సామప్రియభా
షలు మిథ్యావినయంబులుఁ, గలయవి దుష్టస్వభావకాపురుషులకున్. 112

క. తన కి మ్మగునంతకు దు,ర్జనుఁ డిష్టుఁడపోలె నుండి సర్వమపోలెం
దన కి మ్మగుడును గఱచును, ఘనదారుణకర్మగరళ[4]ఘనదంష్ట్రలచేన్. 113

క. కడునలుకయుఁ గూర్మియు నే,ర్పడ నెఱిఁగించునది వానిఫలకాలము పె
న్నిబడుగును గాడ్పును జనులకుఁ, బడుటయు[5]వీచుటయు నెఱుకపడియెడుభంగిన్.

క. తఱి యగునంతకు రిపుఁ దన, యటికటఁ బెట్టికొని యుండునది దఱి యగుడుం
జెఱుచునది తాతిమీఁదను, వఱలఁగ మృద్ఘటము నెత్తివై చినభంగిన్. 115

క. తన కపకారము [6]ముసు జే,సినజనుఁ డల్పుఁ డని నమ్మి చేకొని యుండం
జన దొకయించుకము ల్లయి,నను బాదతలమున నున్న [7]నడవఁగ నగునే. 116

---

1 వృత్తి. 2 సుతు. 3 మది నె. 4 ఖరదంష్ట్రలన్ (చింత్యము). 5 'వీఁచు' వ్రాఁతప్రతులయందు సానుస్వారముగఁ బాపట్టుచున్నయది. 6 మది. 7 ఁగడవఁగ లావే.

క. బాలుఁ డని [1]నమ్మి రిపుతో, నేలిదమునఁ గలసి యునికి యెంతయు వల దు
తీఁ్రలానలకణ మించుక, చాలదె కాల్పంగ నుగ్రశైలాటవులన్. 117

క. మొనసి యపకారిఁ గడ నిడి, కొనియుండెడు[2]నృపతి దీర్ఘకుజశాఖాగ్రం
బున నుండి నిద్రవోయెడు, మనుజునకు సమానుఁ డగుఁ బ్రమత్తత్వమునన్.

చ. తడయక సామభేదముల దానములఁ దయతోడ నమ్మఁగా
నొడివియు సత్య మిచ్చియు జనుఁ జననాథకృతాపకారులం
గడఁగి వధింపఁగా [3]ననుట కావ్యమతం బిది గాన యెట్టులుం
గడుకొని శత్రులం జెఱుపఁ గాంచుట కార్యము రాజనీతి[4]మైన్. 119

వ. కావున సర్వప్రకారంబుల నపకారకారణు లయినవారిం బరుల నయిన బాంధ
వుల నయిన నుపేక్షింపక యాత్మరక్షాపరుండ వగు దూరంబు నేసి దూషించు
నది యనినఁ గణికుమతంబు విని దుర్యోధనుం [5]డొడంబడి చింతాపరుం డై
యొక్కనాఁడు ధృతరాష్ట్రున కిట్లనియె. 120

దుర్యోధనుఁడు దండ్రితోఁ దనమనోదుఃఖంబు చెల్పుట.

తే. వీరు లని పాండుసుతులకు వెఱతు నేను, వెఱచుటకుఁ[6]దోడుగా నిఫ్డు విభుఁడవీవు
పాండవజ్యేష్ఠునకుఁ బ్రీతిఁ బరమయావ, రాజ్య మిచ్చితి కురువృద్ధరాజులొద్ద.

వ. దానఁజేసి పౌరజానపదబ్రాహ్మణప్రధానవరులు ధర్మజున కనురక్తులయి నిన్నును
భీష్మునిఁ నాదరింపక ప్రజ్ఞాచక్షుండు రాజ్యంబు నేయ సమర్థుండుగాఁడు భీష్ముండు
సమర్థుం డయ్యును ముందఱ రాజ్యభారనివర్తనంబునందుఁ గృతప్రతిజ్ఞుండయ్యెం
గావునఁ బాండవజ్యేష్ఠుం డైన యుధిష్ఠిరునకు రాజ్యాభిషేకంబు సేయుద
మతండు తరుణుం డయ్యును గుణవృద్ధుండు ధర్మశీలుండు పరాక్రమవంతు లైన
తమ్ములు గలవాఁడు రాజ్యప్రతిష్ఠితుం డయి వృద్ధుల నమాత్యుల బంధుమిత్రు
లను దొల్లింటికంటె మిక్కిలిగాఁ బూజార్హులనెల్లం బూజించుఁ బితామహుం
డైనభీష్ముని సపుత్రకుం డైనధృతరాష్ట్రుని నతిభక్తి నభీష్టభోగానుభవపరులంగా
సుఖం బనుచుదీనికి విదురుండు నొడంబడు నని యెప్పుడుఁ దమలో విచారింతు
[7]రు దీని వింటె కర్ణశూలాయమానంబు లైనమూర్ఖప్రకృతులపలుకులు విన
నోపఁ బాండవుల నిష్పారంబువలనఁ బాయునట్లుగాఁ జేయ వలయు నేమి
నేయుదు ననినఁ గొడుకునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 122

చ. జనపతి యైనవానికిఁ బ్రచండమహాహితుములాహవాంతరం
బున మృతిఁ బొంది యెండె మఱిపుత్త్రులపైఁ దనరాజ్యభార మె

---

1 తలఁచి...యిది కార్యమె యఁ. 2 కుమతి. 3 (ఁగనుట); (నగుట); ఁజనుట కార్య మతం - ఇదియ యుచితముగఁ దోఁచెడిని. 4 కిఁ. 5 డు సంతోషపరవశుం డై యొక్కనాఁ డేకాంతంబున ధృతరాష్ట్రుకడకుం జని యిట్లనియె. 6 దగ నిప్పుడు...నీవు. 7 రిప్పలుకు లేని వింటి. 8 హాత్తున కా; హాత్మత (మతి) నా. 9 పయిం, నిపైఁ.

ల్లను నియమించి యేఁగి గిరులం దప మొప్పఁగఁ జేసి యొండెఁ గా
కనిమిషలోకభోగసుఖ మందఁగఁ బోలునె శాశ్వతంబుగన్. 123

వ. రా జయ్యెడువాఁడు దనరాజ్యభారంబు దాన చూచి యరయవలయు నేను షడంగసహితంబుగా వేదాధ్యయనంబుసేసి యర్థశాస్త్రంబులందుఁ గృతనిశ్చ యుండ నయి బలంబు గలిగియు నంగవైకల్యంబునం బరచక్రంబులకుం బ్రతి వ్యూహంబులు రచియింప నేరమిం జేసి రాజ్యంబునకుఁ దగ కున్న. 124

ఉ. లోకనుతుండు పాండుఁ డమలుండు మహాగుణరత్నపూర్ణ రా
త్నాకరుఁ డత్యుదారమతి నంధుఁడ నైనను నన్ను రాజుఁగాఁ
జేకొని నాకు భక్తిఁ బని సేయుచు సర్వజగజ్జిగీషుఁ డై
యీకురువంశరాజ్యభర మింతయుఁ దాల్చెఁ బరాక్రమంబునన్. 125

క. పరచక్రపతులచే భీ,కరుఁ డై ధనరాసు లదిమి కప్పము గొని చె
చ్చెరఁ దెచ్చి యిచ్చి నన్నును, భరతకుల శ్రేష్ఠుఁ [1]డునిచె బహుయజ్ఞంబుల్.

వ మఱియు వానికంటె గుణంబుల మిక్కిలి యయి జనంబులకు ననురక్తు లై పరఁ గుచున్న పాండురాజుకుమారుల నెవ్విధంబునఁ బాప నేర్తు నని దుఃఖించిన ధృతరాష్ట్రునకు దుర్యోధనుం డి ట్లనియె. 127

సీ. పైతృకం బగులక్ష్మి పాండుభూపతి మున్ను తాల్చుటఁజేసి తత్తనయుఁడై న
ధర్మజుఁ డిప్పుడు దాల్చిన నాతనితనయుండు మఱి దాని దాల్చు మీఁద
నిప్పాటఁ బాండువంశేశుల వసుమతీరాజ్యార్హ లగుదురు రాజ్యమునకుఁ
బరువడి [2]మే మింతఁ బొపిన మాపుత్రపౌత్రవర్గంబునుఁ బాయ నింక
ఆ నొరులఁ గొలిచి కుడువ నోప మే మట్లు గా, కుండ మమ్ముఁ జేయ నోపుదేని
పాండురాజుతోంటిభక్తియు నస్మాండు,తనయులందు దయయుఁ దలఁపకుండు.

వ ఈరాజ్యంబు మొదలింటం గోలె భవదీయం బయినది ప్రకృతిజనులు వశ్యులు గా కున్నను గ్రమాగతం బయి మాకు నప్రయత్నలభ్యంబగుఁ దొల్లి పాండు రాజు రాజై గుణంబులం బ్రజానురాగంబు వడయుటంజేసి యెల్లవారును ధర్మ రాజురాజ్యంబ వలతురు దాని నెఱింగియ కాదె యేను నిత్యదానసమ్మానంబులం బ్రకృతిజనంబులకు సంతోషంబు సేయుచు నుండుదు నిందులదుష్టజనులాపక్ష పాతవచనంబు లుడుగునంతకు నుపాయంబునఁ గొంతిని బాండవులను దదీయ భృత్యామాత్యవర్గంబుతో వారణావతంబునకుం బుత్తము మనకు రాజ్యంబు సుప్రతిష్ఠితం బైన మఱి వారలిందులకు వత్తు రనిన దుర్యోధనునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 129

తరువోజ. ఏ నెల్లప్రొద్దు నాయెడ లోనఁ దలఁతు నీయభిప్రాయంబ యిది దారుణంబు
గాన వాకునకుఁ జొల్కఁ తేర నోపఁ గడఁగి పాండవుల నేకత మెట్టు లనుప

---

1 డనిచె బహుయజ్ఞ (యత్న; యాగ) ములన్. 2 నే మింత.

గా నగు మఱి దీని గాంగేయవిదురకలశజాశ్వత్థామగౌతములో బుద్ధి
గా నొడంబడుదు[1] రెకాదయ్య యనినఁ గౌరవజ్యేష్ఠుండు ఘనుఁ డిట్లు లనియె.

వ. భవదనుజ్ఞాగౌరవంబున గాంగేయాదులు దీనికి నొడంబడుదురు వారు కౌరవుల కెల్ల సములై యుండియు నావారల యెట్లనిన నశ్వత్థామ నాకిష్టుం డగుట నన్ను బాయకుండు పుత్రస్నేహంబున ద్రోణుండును భారద్వాజుని భాగినేయునిం బాయ నేరమిం జేసి కృపాచార్యుండును నాయొద్దన యుందురు మఱి భీష్ముండు మధ్యస్థుం డగుటఁ బాండవులం బరిగ్రహింపఁడు విదురుండు పాండవపక్షపాతి యయ్యెను నొక్కరుండు నా కహితంబు సేయ నోపండు గావున నిక్కార్యం బున దోషంబు లేదు వినిద్రకరణం బయిననాహృదయశల్యంబు బాచి న న్నుద్ధరింపవల తేని యిక్కార్యంబున కొడంబడుదు మని ధృతరాష్ట్రు నెట్టకేలకు నొడంబఱిచి దుర్యోధనుం డప్పుడు. 131

క. వలను గలమంత్రివరులం, బిలిచి పృథానందనులకుఁ బ్రియముగ మీ రి
మ్ముల వారణావతంబును, వెలయఁగఁ బొగడుండు వారు [2]విని తగుల నెడన్.

వ. అని పంచిన వారును వారణావతంబు ననవరతసురభికుసుమఫలభారనమ్రశాఖా విశాలతరుపనరేఖాలంకృతం బనియును వనజలకేళికందుకమృగయాదివివిధ విహారహారిప్రదేశాభిశోభితంబనియును నవసుధాధౌతసౌధసుధాకరనికరప్రభా పటలప్రధ్వంసితాసితపక్షదోషం బనియును నిరస్తదోషానుషంగమంగళమహా రత్న రాజివిరాజితవిపులవిపణివీథీవిహసితాలకావిలాసం బనియును మనోరమా నేకసుఖానుభోగభాగిమహాభాగజనసమృద్ధం బనియును బుణ్యనదీప్రవాహశోభి తం బనియును వర్ణించి యప్పురంబునంద పాండునందనుల జాతకౌతూహాలచిత్తు లంజేసి యున్నఁ గొండొకకాలంబునకు ధృతరాష్ట్రుండు దుర్యోధనదుష్టనచన ప్రబోధితుం డయి యొక్కనాఁడు 133

ధృతరాష్ట్రుండు పాండవుల వారణావతనగరంబునకుం బోవ నియమించుట.

ఉ. పాండుకుమారులం బిలువఁ బంచి సుహృన్నివహంబునొద్ద న
ప్పాండుఁ దలంచి నిర్గళితబాష్పకరాళకపోలయుగ్ముఁ డై
పాండుమహీశుకంటె నతిభక్తుల మి మ్మొకఁ డేను బంచెదం
బాండుయశోర్థులార యిది పథ్యము కాఁగఁ దలంపుఁ డాత్మలోన్. 134

క. విదితంబుగఁ బుణ్యామర, నదీసమీపమున వారణావతనగరం
బది సర్వసుఖాస్పద మని, వదలక వర్ణింతు రెల్ల వారును దానిన్. 135

క. మీఁదను గుంతియు సహపరి,వారమహామాత్యభృత్యవర్గుల రై నా
నారాజ్యలీలతోఁ జని, సారమతిం జేయుఁ డందు సతతోత్సవముల్. 136

వ. పశుపతినివాసం బయినయప్పుణ్యస్థానంబునం బొండుసహితంబుగా నగణ్యగో

---

1 రేకతమయ్యె. 2 విస్మయ మొదవన్.

హిరణ్యాదిమహాదానంబుల బ్రాహ్మణతర్పణంబు నేసి యందుఁ గొండొక కాలం బుండి వచ్చునది యని పంచిన వల్లెయని పాండవులు గాంధారీధృతరాష్ట్రులకు మ్రొక్కి వీడ్కొని దుర్యోధనాదుల నందఱం బ్రియపూర్వకంబుగ సంభావించి భీష్మద్రోణవిదురకృపాదులకు మ్రొక్కి యనేకవృద్ధబ్రాహ్మణులకు నమస్కారంబునేసి వారలవలన దీర్ఘాయురారోగ్యస్వస్తివచనంబులతోఁ బున ర్దర్శనం బయ్యెడుమని దీవనలు నేఁగొనుచు జననీసహితంబుగా వారణావతంబునకు గమనోన్ముఖు లయి రంత. 137

క. తన[1]వగచిన కార్యము దొర,కొనుటకు ధృతరాష్ట్రిపుత్రకుఁడు పొంగి పురో
చనుఁ బిలి[2]పించి రహస్యం,బున వానికిఁ గరమునెయ్యమున నిట్లనియెన్. 138

తరలము. అలఘుతేజుల వారణావత మన్నురంబునఁ బాండవే
యులఁ బ్రియంబున నుండఁ బంచె గుణోత్తరుండు కురుప్రభుం
డలయ కిప్పుడ నీవు ముఁ చని యందు వారికి నుండఁగా
నిలయముల్ రచియింపు నీదగునేర్పుఁ [3]జూతము చెచ్చెరన్. 139

వ. నాకుం బరమవిశ్వాసవిషయుండ వీ వొక్కరుండవ యిది యనన్యవిషయం
బయినకార్యంబు అప్రమత్తుండవు కావునఁ గా దనక నీవ దీనిం జేయవలయు
వాయుజవంబు లయినవేసడంబులం బూనినయరదం బెక్కి నేఁడ చని వారణా
వతంబున లాక్షాసర్జకరసమిశ్రం బై ఘృతతైలార్ద్రం బయినమృత్తికాపుంజం
బున నొక్కచతుశ్శాల విశాలంబుగా నాయుధశాలసమీపంబున మనోహరం
బుగా నవిరళసుధాధవళితంబు గా నిర్మించి యందుఁ బాండవుల నునిచి వార
లేమఱి నమ్మి కొండొకకాలం బుండ ని న్నొరు లెఱుంగకుండ ని మ్మయినయవ
సరంబునం దద్గృహద్వారంబునందు దహనంబు దరికొలిపి పగఱపంచత్వం
బెఱింగి రమ్ము. 140

క. ఈకార్యసిద్ధి యగుడును, నీకతమున నఖలధారుణీరాజ్యము నా
కేకాధిష్ఠిత మగు నిది, నీకును నిత్యోపభోగనిలయమ కాదే. 141

వ. అని పంచినం బురోచనుం డతిత్వరితగతి నరిగి దుర్యోధనుకఱిపినరూపున వా
రణావతంబున లాక్షాగృహంబు రచియించు చుండె నిట యుధిష్ఠిరభీమార్జున
యమలుం గ్రమంబునం దొల్లి షోడశపంచదశచతుర్దశత్ర యోదశవర్షజాతు
లయి శతశృంగంబున నుండి హస్తిపురంబునకు వచ్చి యందుఁ గౌరవులం గలసి
యస్త్రవిద్యలం గఱచుచుఁ బదుమూఁడేం డ్లుండి యపుడు ధృతరాష్ట్రునియో
గంబున వారణావతంబునకు జననీసహితంబుగాఁ బోవ సమకట్టి మహోజవస త్త్వ
సమేతంబు లయినహయంబులం బూనినరథంబు లెక్కి ధనుర్ధరు లయి హస్తి

---

1 పనిచిన (వలసిన)...గొన, గొనుటకు. 2 చి యతిరహస్యం. 3 జూచెదఁ జె.

పురంబు వెలువడునపు డప్పురంబునం గల బ్రాహ్మణక్షత్రియప్రముఖానేకజనం
బులు శోకసంతప్తహృదయు లయి. 142

సీ. ఇప్పాండుపుత్త్రుల నేలొకో ధృతరాష్ట్రుఁ డేకత [1]మనుపంగ నిచ్చగించె
నిది యధర్మం బని యెఱిఁగి గాంగేయాదు లేల వారింపరో యెఱుఁగరొక్కొ
పితృపితామహులచే భృతపూర్వమై క్రమాగత మైనరాజ్యంబుఁ గరమునెమ్మిఁ
బాండుసుతజ్యేష్ఠు భరతకులశ్రేష్ఠు ధర్మజుఁ బూన్పక ధర్మ పుడిపి

ఆ. యేల వృద్ధరాజు లెడనేసిరో పార్థు, నరిగినెడక మనము నరిగి యతని
యున్న చోన ప్రీతి నుండుద మిం దుండ, నేల యనుచుఁ బౌరు లెల్లఁ దెరలి.

వ. తనపిఱుందన వచ్చువారిం బ్రియపూర్వకంబున నూరార్చి పితృవచనంబు
సేయ కునికి ధర్మవిరుద్ధంబు గావున వారణావతంబునకుం బోయి వచ్చెద మని
యందఱం గ్రమ్మఱించి చను చున్నధర్మనందనుపిఱుంద నొక్కింతనేల యరిగి
విదురుం డొరులు వినియును నెఱుంగ రానివచనంబుల బహుప్రకారవచన
రచనావిశారదుం డైనయుధిష్ఠిరున కెల్లకార్యంబులు గఱపి కొడుకులం గౌఁగి
లించుకొని కుంతిదేవికి మ్రొక్కి పాండురాజుం దలంచి బాష్పపూరితనయనుం డై
క్రమ్మఱి చనియె నిట కుంతియు ధర్మరాజు డాయ వచ్చి యి ట్లనియె. 144

తే విదురుఁడే తెంచి యొరులకు వినియు నెఱుఁగఁ, గానియట్లుండఁబలికినిగఱ పెబుద్ధి
నట్లచేయుదు నంటి వీ వతనిమతము, నెప్పనగునేని యెఱుఁగంగఁ జెప్పుమయ్య.

వ. అనిన నగుచు ధర్మతనయుండు విదురువచనంబుల[2]యభిప్రాయంబులు దల్లి
కిట్లని చెప్పె. 146

ఆ. ఎల్లకార్యగతులు నెఱుఁగుదు రయినను, నెఱుఁగఁ జెప్పవలయు నెఱిఁగినంత
పనియు లేక మిమ్ముఁ బాపినకురుపతి, హితుఁడపోలె మీఁద నెగ్గుసేయు. 147

వ. కావున మీర లేమఱుక విషాగ్నులవలన నప్రమాదులరై యొఱుక గలిగియుండు
నది యని బుద్ధి గఱపి మఱియు దుర్యోధనుచేసెడుదుష్క్రియ లిమ్ముగా
నెఱింగి వానికిం బ్రతీకారంబు సెప్పి పుత్తెంచెద ననియె నని చెప్పిన విని విదురు
దమవలని నెయ్యంబునకు సంతసిల్లుచు నిట్లు బాంధవులు కతిపయప్రయాణం
బుల వారణావతంబున కరుగునంత.

పాండవులు జననీసహితంబుగా వారణావతంబుఁ జేరుట.

సీ. వారణావతమున వా రెల్లఁ బాండవాగమనంబు విని సంతసమునఁ బెరిఁగి
కరమొప్పఁ గరిరథతురగబలాఢ్యు లై యెదురువచ్చిరి మహాముదముతోడఁ
గలయంగ గృహాముల [3]గలువడములు గడువిలసిల్లె నంబరతలము గప్పి
మలయజమృగమదావిలసలిలంబుల నిమ్ముగా నార్ద్రీకృతమ్ము లయిన

తే. యంగళుల నొప్పెఁ గర్పూరరంగవల్లు, లంగనలు గయిసేసి యుత్తుంగహర్మ్య

---

1 మును. 2 యర్థంబు. 3 కలువడఁగలు.

తలము లెక్కిరి తత్పురీవిలసనంబుఁ, జూచుపాండుకుమారులఁ జూచువేడ్క. 149

వ. పాండుకుమారులు ననేకభూసురాశీర్వాదనాదాభినందితులై ఫాల్గునమాసంబున శుక్లపక్షమున నష్టమియు రోహిణినాఁడు వారణావతంబు సొచ్చి సర్వాలంకార సుందరం బైనరాజమందిరంబున నున్నకొన్ని దినంబులకుం బురోచనుండు దన చేసినచతుశ్శాల సకలజననయనాభిరామం బైనదానిం జూపినం జూచి పాండు సుతులు సంతసిల్లి పురోచనశిల్పాచార్యులం బూజించి పుణ్యాహారవపురస్సరంబుగా గృహప్రవేశంబు సేసి రంతం బరాభిప్రాయమాయోపాయప్రయోగ విదుం డైనధర్మతనయుండు దానికృత్రిమరమణీయత నుపలక్షించి యల్లన భీమున కిట్లనియె. 150

క. ఈగృహకుడ్యంబులు లా,క్షాగర్భము లాజ్యతైలగంధులు మఱి శ
స్త్రాగారసమీపము మా,యాగృహ మగు నిది యవశ్య మా గ్నేయం బై. 151

క. దీనితెఱఁ గెఱిఁగినట్ల మ,హానిపుణుఁడు విదురుఁ డురువిషాగ్నులవలనన్
మానుగ నేమఱకుం డని, తాను బ్రబోధించె నేకతమ ననుఁ బ్రీతిన్. 152

వ. కావున మన మిందు విశ్వసించి యుండ వలవ దవశ్యం బగ్నిభయం బగు ననిన విని భీముం డిట్లనియె. 153

ఆ. ఇట్టి [1]దేని మనకు నిం దుండఁగా నేల, యరిగి ముంద [2]ఱున్న యంద యుండి
యెఱిఁగి దీనితోన యిప్పురోచనుఁ గాల్చి, పోద మనిన ధర్మపుత్రుఁ డనియె. 154

క. ఎఱిఁగితిమి దీనితెఱఁ గే,మఱి కెఱుఁగనియట్లు గూఢమతి నుండుద మిం
[3]దఱముఁ బురోచనుకృతకము, నెఱి నేర్పడునంతకును వినీతాత్ములమై. 155

వ. ఇప్పాపగృహప్రకారంబు మన మెఱుంగుట పురోచనుం డెఱిఁగెనేని దుర్యోధనునియోగంబు విఫలంబగు నట్లు కాక శీఘ్రకారులమై దీని దహించిన నక్కడ భీష్మవిదురులు విని కోపించినం గురుకులసముద్రక్షోభం బగు మఱి దాహభయంబున మన మెండుగడకుం బోయిన నెఱిఁగి మనయంతరంబ రోయుచు నద్దురాత్ముండు దుర్యోధనుండు మన కపాయంబు సేయు నెట్లనిన.*

సీ. రాజ్యపదస్థుం డరాజ్యపదస్థులఁ బక్షబలాఢ్యుఁ డపక్షబలుల
విపులార్థవంతుండు విగతార్థ[4]సార్థుల నవసరం బెఱిఁగి వాఁ డశ్రమమున
దూష్యులఁ దుదిదాఁక దూషించు మనల నన్నిష్ఠురునకు నది నీతి [5]గాదె
కావున నొరు లెఱుంగక యుండఁ గడునమ్మి నట్టుల యుండుద మని [6]దినంబు

తే. లెల్ల వేఁట లాడుచు రాత్రు లెల్ల నుద్య,తాయతాయుధహస్తులై యనుదినంబు
నప్పురోచను వంచించి యనఘు లుండి, రప్రమాదులై పాండవు లప్పురమున.

---

1 దైన. 2 నున్న. 3 దఱ మింద...కృతి. *ఈవచనము ప్రతి కొకతీరై యర్థము పొసఁగకున్నది. మాకు మంచి దని తోఁచినగ్రంథమునుండి యీపాఠ మెత్తితిమి. 4 వంతుల. 5 గాన. 6 దివంబు, లే. వేఁటలాడుచు రాత్రులు వివిధసన్న, తాయుధోజ్జ్వల.

లాక్షాగృహదహనము.

వ. [1]అట హస్తిపురంబున విదురుండు దుర్యోధనుదుర్మంత్రం బంతయు నిమ్ముగా నెఱింగి కడువిశ్వాసి నొక్కఖనకు నతికుశలుం బొండవులపాలికిం బుత్తెంచిన వాఁడును వచ్చి రహస్యంబునం బొండవులం గని తన్ను నమ్మునట్లుగా విదురు సాభిజ్ఞానవచనంబు లెఱింగించి యీకృష్ణచతుర్ధశినాఁటిరాత్రి పురోచనుండు లక్కయింట దహనంబు దరికొల్పుం గావున నిం దుండి మీకు వెలువడి పోవు నట్టియుపాయంబు మారాజునియోగంబునం జేయ వచ్చితి ననిచెప్పి లక్క యిల్లు వెలువడునట్లుగా నొక్కబిలంబు నెవ్వరు నెఱుంగ కుండం జేసి వారల కెఱింగించిన భీముండు దాని నిమ్ముగా శోధించి యెఱింగి యుండునంత. 158

క. ధనదానములను బ్రియభో,జనదానములను విశిష్టసద్ద్విజతతులం
దనుపుచు నుండఁగఁ దత్పుర,మున షణ్మాసములు భరతముఖ్యుల కరిగెన్. 159

వ. ఆకృష్ణచతుర్దశినాఁడు కుంతీదేవి యప్పురంబునం గల బ్రాహ్మణపుణ్యాంగనా జనంబుల కెల్ల నిష్టాన్న పానదానంబులం దుష్టి నేసి దేవపూజగావించియున్నెడం బురోచనుపంపిన నిషాదవనిత సపుత్ర యై బహువిధవన్యమూలఫలంబులు దెచ్చి యిచ్చుచుం గుంతీదేవిం బాయక సేవించి పాండవకృత్యంబులు నిత్యం బును నెఱింగించు చుండెడునది నాఁటిరాత్రి యుత్సవంబునం గాలచోదిత యై తానునుం దనయేవురుగొడుకులు నధికమధుపానమదంబున మెయి యెఱుం గక లక్కయింటిపక్కంబున నిద్రవోయిన నర్ధరాత్రంబునప్పుడు భీముండు మేల్కని పురోచనుకంటె ముందటిఁ దాన యుత్సహించి వానిశయనగృహ ద్వారంబున ఘోరానలంబు దరికొలిపి చెచ్చెరఁ దల్లిని నన్నను దమ్ములను బిలంబులోని కనిచి యాయుథాగారంబుతోడన లాక్షాగారంబు హుతాశనున కశనంబు సేసి ఖనకునకుం దమకుశలగమనం బెఱింగించి బిలప్రవిష్టుం డయి కుంతిని ధర్మార్జుననకులసహదేవులను బిలంబు వెలువరించి తోడ్కొని చను నప్పుడు. 160

సీ. కడునిద్రఁ [2]గానక తొడరుచు వడిగొని నడవంగ నేరక తడయుచున్న
నెఱిఁగి చెచ్చెరఁ దల్లి [3]నటికడ నిడి ధర్మసుతవిజయులఁ దనవితత బాహు
[4]యమళంబు నెక్కించి యమల నుత్సంగంబు లెక్కించికొని భీముఁడక్కజముగ
నరిగెడురయమునఁ దరులు చాల్పడి మ్రొగ్గఁ బదఘట్టనంబులఁ జదిసి తాలు

---

1 'భరతకులైకభూషణులు పాండవసింహము లున్న ధారుణీ, శ్వరసదృశప్రభావులు విశాలయశోనిధు లన్యసైన్యసం, హరణవిచిత్రభంగులు శరాసన చక్రగదా కృపాణ, ము, ద్గర వివిధాస్త్రశస్త్రఘనకౌశలముల్ దమలోనఁ జెప్పుచుఁ.' అని కొన్ని ప్రతులలో నొక పద్యము గనుపించుచున్నది. 2 గానమి దొడరుచు...తడవుచున్న. 3 నటికట (అటికవి) ప్రథమరూపము. 4 లమరంగ.

ఆ నుఱుముగాఁగ నిట్లు నెఱయంగ సత్త్వంబు, మెఱసి రాతిరెల్ల నుఱక పవన
తనయుఁ డరిగెఁ బవలు సనినట్లు చీఁకటి, యనక ముండ్లు గండ్లు ననక తెరలి. 161

వ. ఇట వారణావతంబున. 162

చ. అనుపమనిత్యసత్యరతులై వినయాన్వితు లైనపాండునం
దనులకు ధర్మమూర్తులకు ధర్మ వెఱుంగక యిట్టు లెగ్గు నే
సినధృతరాష్ట్రజాధము నశేషసుహృత్సుతబంధుదాహసూ
చన మయి లక్కయి ల్లతికృశానుశిఖాహతిఁ గ్రాఁగె గ్రక్కునన్. 163

వ. తదనంతరంబ ప్రభాతసమయం బగుడును. 164

చ. అతిదురితక్రియాభిరతుఁ డైనపురోచను[1]తోన భస్మసా
త్కృత మయి చెడ్డతద్విపులగేహముఁ దక్షిణదగ్ధ మైనయా
కృతకవిభూతిజాతుషనికేతనముఁ మఱి శస్త్రవేశ్మముఁ
ధృతి నెడి చూడఁగా నరుగుదెంచి జనుల్ గడుసంభ్రమంబుతోన్. 165

మధ్యాక్కర. ప్రోవైనభస్మంబు వాయఁ ద్రోచి యబ్బాదిలో నడఁగి
యేవురు గొడుకులతోడ నం దొక్కయింతి యత్యుగ్ర
పావకదగ్ధ యై యున్నఁ జూచి యప్పోరులు దాని
భావించి కుంతియు సుతులు నని శోకపరవశు లగుచు. 166

మ. బలవంతుల్ భరతాన్వయస్థితికరుల్ భాస్వద్భుజావీర్యని
ర్దళితారాతులు భూరిభూభరమహాధౌరేయకుల్ పాండవే
యులు నిష్కారణ మిట్లు వచ్చి ధృతరాష్ట్రోపాయమాయోత్థిత
జ్వలనజ్వాలలఁ గ్రాఁగిరే యనుచు సంజాతార్తు లై రెంతయున్. 167

వ. అంత విదురప్రేషితుం డయినఖనకుండు పౌరులం గలసి భస్మంబు వాయఁ
ద్రోచువాఁడపోలె నెవ్వరు నెఱుంగ కుండఁ దనచేసినబిలంబుద్వారంబు గప్పి
లక్కయింట నొక్కనిషాదవనిత యేవురు గొడుకులతో దగ్ధ యగుట యెఱింగి
గజపురంబునకుం జని తద్వృత్తాంతంబును బాండవులకుశలగమనంబును విదురు
నకుం జెప్పె నిట వారణావతమ్మున వా రెల్ల నిట్టిదారుణంబు దుర్యోధనకారి
తంబ కా నెఱింగి శోకించి కుంతీపాండవులపంచత్వంబు ధృతరాష్ట్రునకుం
జెప్పి పుచ్చిన. 168

పాండవులు లక్కయింటఁ జచ్చిరని ధృతరాష్ట్రుండు దుఃఖించుట.

ఉ. బాధితశత్రువర్గ లగుపాండుకుమారుల[2]దుఃఖవార్త మ
ర్త్యాధము లైనసౌబలదినాధిపసూనులయొద్ద నప్డు దు
ర్యోధనుఁ డాది గాఁగ సుతు లున్నసభ న్విని దుఃఖితాత్ముఁ డై
యాధృతరాష్ట్రుఁ డా లఱచిన ట్లఱిచెఁ వివిధప్రలాపుఁ డై. 169

---

1 తోడ. 2 దగ్ధ.

వ. మఱియు గాంధారిందొట్టి దేవీజనులయాక్రందనధ్వను లొక్కపెట్ట నంతఁ
పురంబున నెగసె భీష్మాదికురువృద్ధులును విప్రులుం బౌరులును శోకాక్రాంతు
లయిరి విదురుండు పాండవులకుశలస్థితి యెఱింగియు నెఱుంగనియ ట్లుండఱిం
గలసి దుఃఖితుండపోలె నుండె నంత ధృతరాష్ట్రుండు గొడుకులుం దానును
బాంధవులును గుంతీపాండవుల కుదకదానంబు సేసి [1]సంస్కారాదిపరలోక
క్రియలు గంగాతీరంబునం [2]జేయ సమకట్టించి తగువారి బ్రాహ్మణుల నపార
ధనంబులతోడం బుచ్చిన. 170

క. మతిఁ బొండుకుమారులపం,చత విని దురోధనుండు సంతసపడియెఁ
హితుఁ డయినపురోచనుపం,చత కెంతయు జాతదుఃఖ[3]చంచలుఁ డయ్యెన్. 171

వ. అట పాండవులును భాగీరథి లంఘించి దక్షిణాభిముఖు లయి మారుతమార్తాండ
మరీచిగోచరంబు గానిగహనంబున నరుగుచు నధికక్షుత్పిపాసాపరవశులయి
నడవ నోపక యున్న నెప్పటియట్ల యందఱి నెత్తికొని వాయుతనయుండు
వాయువేగంబునఁ జని సాయాహ్నంబున నొక్కవటమహీజాతశీతలశిలాతలం
బున నునిచి దానియగ్రవిటపం బెక్కి నీ రారయు చున్నంత ననతిదూరంబున

మ. ప్రమదాపాదిపయఃప్రపూర్ణ [4]మిదియో పద్మాకరం బంచుఁ ద
త్కమలామోదసుగంధమారుతము వీఁక [5]ము న్నెఱింగించె న
న్రమణం బిల్చె సరోవరం బనిలజా రాజీవరాజీ[6]వస
త్సమదాళివ్రజచక్రవాకబకహంసక్రౌంచనాదంబులన్. 173

వ. ఆదిక్కున కాఁటిణంబ యరిగి యక్కొలను గని యందుఁ గృతావగాహనుండై
కడుపు నిండ నీళ్లు ద్రావి యచ్ఛిద్రకమలపత్రపుటికల నీళ్లు గొని భీముండు
గ్రమ్మఱి వచ్చునంత. 174

క. ధర[7]ణీదిశాప్రసారిత, గురుకరనికరంబు లుడిచికొని దీర్ఘనిరం
తరగతి ఖిన్నుఁడపోలెను, హరిదశ్వుఁడు విశ్రమించె నస్తాద్రిదరిన్. 175

ఉ. అంబురుహాప్తుఁ డస్తశిఖరాంతరితుం డగుడున్ సమస్తజీ
వంబులు నెల్లచో నిజనివాసముఁ బొందుటెడం దమిస్రపుం
జంబులపోలె వెల్వడియె శైలవిశాలగుహాలినుండి నా
గంబులయూథముల్ సరసఘూసపరిగ్రహణోత్సుకంబులై. 176

భీముండు నిద్రితు లైనజననీసోదరులం జూచి చింతిల్లుట.

వ. భీమసేనుండును దద్వటవృక్షంబు క్రింద నధికపథిశ్రాంతులయి పయిపుట్టంబులు
పఱచుకొని తమబాహుదండంబులు దలగడలుగా నిద్రితు లయి యున్న
సహోదరులం దల్లినిం జూచి పరమదుఃఖితుం డై యాత్మగతంబున

---

1 యగ్నిసంస్కారాది. 2 జేయందగువారిని బ్రాహ్మణుల. 3 సంచలు (యఁ.) 4 మిదిగో (యా). 5 దన్నెఱుంగించుచుఁ. వ్రాతప్రతులలో 'ఎఱుంగించు' 'వెలుంగించు' ఇత్యాదు లూకార మధ్యమముగా నున్నవి. 6 పత. 7 ణి దిశాగ్రస్థా (సంపూ) రిత, గురుతరకిరణం.

క త్రిభువనసామ్రాజ్యశ్రీ,ప్రభుఁ డగుధర్మాత్మజుండు ప్రాకృతజనున
ట్లభిరూఢతలంబున ని, ట్లభిభూతుం డగునె నిద్ర నతిఖిన్నుం డై. 178

సీ. కుంతిభోజాధిపుకూఁతురు వసుదేవుచెలియలు మఱియు విచిత్రవీర్య
కోడలు కౌరవకులవిభూషణుఁ డైనసాండుమహాదేవి పరమధర్మ
పరు లైనకొడుకులఁ బడసినయది పుష్పసుకుమారతరమూర్తి శుచిపరార్థ
శయనతలంబున శయనించియుఁ నిద్ర వోవనియది డప్పిఁ బొంది కటికి
ఆ. నేలఁ [1]గండ్లు లొత్త నిద్రవోయినయది, తల్లికంచె నిద్రఁ దగిలి సుతులు
వా[2]ల్మృగముల ఘోరవన మని వగవక, మఱిచియుండి రేమి మాడ్కియొక్కొ
వ. వీరికి నిద్రాభంగము సేయ నోపఁ దమకుం దార మేల్కాని నీళ్లు ద్రావుదురు
గాక యని యక్కమలపత్రపుటికల నీ ల్గిమ్ముగా సంగ్రహించి వెండియుం దన
మనంబున. 180

క. ఖలుఁ డై ధృతరాష్ట్రుఁడు పు,త్రులు దానును గూడి మమ్ము దూరస్థులఁగా
నిలు వెలువరించి లాక్షా, నిలయంబున [3]నునిచెఁ బాపనిష్ఠితబుద్ధిన్. 181

క. కులపాంసను లై యహితం,[4]బులె సేయుచు నుండుచుట్టములఁ బొందక యి
మ్ముల నుండువాఁడ పుణ్యుఁడు, వెలయఁగ గ్రామస్థితైకవృక్షమపోలెన్. 182

క. పరహిత[5]ధనవంతులు సు,స్థిరమూలాన్వితు లపాపధీరతులు పర
స్పరసంశ్రయమున జీవిం,తురు మనుజులు వనములోనిద్రుమములపోలెన్. 183

వ అని ధృతరాష్ట్రిబాంధవత్వంబు నిందించుచు నిబిడాంధకారనీకంధ్రంబులయిన
దిశలు సూచి యున్నంత జనరభసంబు దవ్వుల వీతెంచిన ముందటం బురంబు
గలుగ వలయు [6]నిచ్చోట నేమఱి యునికి యుచితంబు గా దని. 184

క. ఆకాననాంతరంబునఁ, బ్రాకటభుజవిక్రముండు పాండవవజ్ర
ప్రాకారుఁడు [7]జా ముండెను, శోకమనస్కుఁ డయి పవనసూనుం డంతన్. 185

వ. తత్సమీపంబున బాలసాలతరుషండమండపంబున నుండి హిడింబుం డను
నొక్కరక్కసుండు వారి దవ్వులం జూచి మై వెంచి రూక్షకేశంబులు విద్రిచి
యావులించి నీల్గి నీరసవన్యమృగ మాంసభక్షణజాతనిర్వేదనపుండ నయి
పెద్దకాలంబునకు మానవమాంసం బాస్వాదింపం గంటి నని తనచెలియలి
హిడింబ యనుదానిం బిలిచి యి ట్లనియె. 186

ఉ. ఇందుల కిమ్మెయిన్ మనుజు లెన్నఁడు వత్తురె వచ్చిరేని యా
నందముఁ బొంది నిర్భయమునన్ శయనింతురె యిట్లు పంటయిల్
కుండెలు సొచ్చె వేగ చని కోమలి వారలఁ జంపి తెచ్చి నా
కొందఁగ వండి పెట్టుము రసోత్కటమానవమాంసఖండముల్. 187

---

1 గల్లు ; గడుళు ; గాళ్లు. 2 ల్మిక. 3 జొనిపెఁ...నిష్ఠురబుద్ధిన్. 4 బులు. 5 ఫల. 6 వీరలు మేల్కానునంతకు నే నిచ్చోట. 7 జాగరమున...డున్నన్.

హిడింబ భీమసేనునిం జూచి మోహించుట.

వ. అని పనిచిన నదియును నతిత్వరితగతిం జని ముందఱి వారల డాయ శంకించి యొక్కవృక్షంబుమఱువునం గొంత ప్రొద్దుండి. 183

మ. వనజాతాయతనేత్రు నున్నతబృహద్వక్షస్థలున్ సింహసం
హననుం బొండవసింహమున్ హృదయజన్మాకారు నుద్యన్మహా
శనికల్పస్థిరబాహుఁ జూచుచు మనోజాతాగ్నిసంజాతవే
దన యై రాక్షసి కామరూపధర మర్త్యస్త్రీస్వరూపంబుతోన్. 189

క. విలతబహూరత్న [1]రుచిశో,భితభూషణములు వెలుంగ బెడఁ గగునవపు
ప్పితజంగమలత[2]క్రియ ను,న్నతకుచ సనుదెంచెఁ బవననందను డాయన్. 190

క. రమణి నిజభ్రాతృనిధో,గముఁ దలఁపక యపుడు భీముఁ [3]గదిసెఁ బతిన్నే
హమ కామినులకు బలవం,తము పెఱనెయ్యములు వేయుఁ దత్సదృశము లే. 191

వ. ఇట్లు మన్మథవ్యథా[4]శిథిలితమానమానస యయి తనయొద్దకు వచ్చుదానిం బవ
మానసూనుం డవమానపూర్వకంబున నీ వెందులదాన వింతప్రొద్దేల వచ్చి
తెటవోయె దెడ గలిగి పొ మ్మనిన విని హిడింబ యిట్లనియె. 192

క. జననుత యేను హిడింబుం, డనురాక్షసుచెలియలం బ్రియంబున నినుఁ జూ
చినయప్పటఁ గోలెను గడు, [5]మనోభవనిపీడ్యమానమానస నయితిన్. 193

క. నాకుఁ బతి వయిన నిన్నుం, జేకొని మాయన్న యెగ్గు సేయక కాచున్
నాకు మఱి నీవ పతివి గు,ణాకర యిజ్జన్మమున మహాస్నేహమునన్. 194

చ. [6]ఉఱుఁడు సురేంద్రునైన బలియుండు హిడింబుఁడు [7]వానిఘాతికిన్
వెఱవనివారలుం గలరె వీరలు ముంద రెఱుంగ రక్కటా
యెఱిఁగిరయేని యిట్లు దమరియిండుల నుండినయట్లు మెచ్చ కే
మఱి శయనింతురే కడుఁ బ్రమాదము సేసిరి బుద్ధిహీను లై. 195

వ. ఇది హిడింబువనంబు దీనిం జొచ్చి వెలువడుట జముకుత్తుకఁ జొచ్చి వెలువడు
నట్లు యాతం డింతకు వచ్చు వీరితోడి దేమి నీవు నాకుఁ బతివై ప్రాణంబు
రక్షించుకొని నావలన నిష్టోపభోగంబు లందు మేనును గామచారిణిని నీ కిష్టం
బైనచోటికి నిన్నుఁ దోడ్కొని పోవనేర్తు ననిన దానికి భీముం డిట్లనియె. 196

క. విను బేల యెట్టికష్టుఁడుఁ, దనపురుషగుణంబు నెడఁగఁ దల్లిని దోఁబు
ట్టినవారి విడిచి రాగం,బునఁ జపలస్త్రీసుఖంబుఁ బొందునె చెపుమా. 197

వ. అనిన విని హిడింబ వీరి నిందఱ రక్షించుట నీకుఁ బ్రియం బేని యప్పురుషా

---

1 పరి. 2 పోలెన్, లతాంగి; క్రియను, న్నతరుచి. 3 గలసెఁ. 4 కులితమానస.
5 మనసిజబాణప్రభిన్న; మనోజ (మనసిజ) శరపీడ్యమాన. 6 ఉఱుకు. 7 వానివాతికిన్.
8 యిండ్లను నిద్రితు లైనయట్ల యే.

దుండు రాకుండ ముంద [1]వీరి నెత్తికొని పోయెద వీరి నందఱం బ్రబోధింపు
మనిన భీముం డిట్లనియె. 198

తే. అధికవీరుండు రక్కసుఁ డరుగుదెంచు, నని మనంబున భయ మంది వనజనేత్ర
వీరి సుఖసుప్తులై యున్నవారి నిద్ర, సెడఁగ బోధింప నోప నాకడిమి వినుము.

ఉ. క్రచ్చఱి నొక్కరక్కసుఁడ కాఁడు సురాసుర లెల్ల నొక్కఁ డై
వచ్చిన నీవ చూడఁగ నవార్యబలోన్నతిఁ జేసి వారలఁ
ద్రచ్చి వధింతుఁ గాక యిటు వచ్చి శ్రమంపడి యున్న [2]నిచ్చట
న్నై చ్చగువీరి డైనసుఖనిద్రకు భంగము సేయనేర్తునే. 200

వ. పెక్కులు వలుకక యూరక్కసు రాఁ బనుపు మని భీమసేనుండు విజృంభించి
పలుకుచున్నంత నట హిడింబుండు హిడింబ మసలుటకు మహాక్రోధానల
జ్వలితచిత్తుం డయి. 201

సీ. కాలమేఘుంబునుబోలె విశాల మై నీల మై దేహంబు గ్రాలు చుండ
ఘనతటిల్లతితలయ ట్లైనివిదిదంష్ట్రలు మెఱవంగఁ బండులు గొఱికి పెలుచ
నతిరోషలోహితాయతవృత్తనేత్రముల్ దిరుగంగఁ బెట్టుచుఁ బరుషకేశ
జాలంబు గాడ్పునఁ దూలంగఁ గాలోపమానుఁ డై చనుదెంచి మానుషాదుఁ
ఆ. డనుజఁ జూచి కష్టమనుజులఁ గూడి నా, పనుపు సేయ[4] కుండఁ జనునె నీకు
ననుచు సుదరి పలుక విని హిడింబయుఁ గడు, వెఱచి భీమసేనుమఱువు సొచ్చె.

భీమసేనహిడింబాసురులయుద్ధము.

వ. అంత. 203

ఉ. పన్నగవైరివిక్రముఁడు పాండవసింహము దానిఁ జూచి మీ
యన్నను నన్నుఁ జూడుము భయంపడ కుండుమ యంచు వాని న
[5]త్యున్నతుఁ దాఁకి రాక్షస వధోచిత నీబలగర్వ మేదఁగా
నిన్ను వధించి యివ్వనము నెట్టన చేసెద నిర్భయంబుగాన్. 204

క. చక్క నగు మనిన రక్కసుఁ, డక్కజముగఁ బెరిఁగి యియ్య యగు నిప్పుడు నీ
యుక్కును బీరముఁ[6]జూచెద, జిక్కన నిలు మనుచుఁ గడు విజృంభించి వడిన్.

క. చే[7]సమరికొంచుఁ బొడువఁగ, డాసినఁ దద్భుజముతోడ డగ్గఱఁగ జయో
ద్భాసి యయి పట్టికొనియె మ, హాసత్త్వుఁడు భీమసేనుఁ డమ్మనుజాదున్. 206

క. నిరుపద్రవసుఖనిద్రా, నిరతాత్మకు లయినవీరినిద్రకు నస్మ
చ్చరణభుజఘాతశబ్దం, బరుదుగ విఘ్నంబు సేయు నని వగచి [8]మదిన్. 207

---

1 నెటకేని వీరి నిందఱి నిన్ను...వీరం బ్రబో; నిందఱి...పోయెదం బ్రబో. 2 నిచ్చట్; (వీరలట్) నిచ్చగ; (నిచ్చలు) వీరిచ్చైన. 3 తికల...వడిఁ బండ్లు గొఱికికొనుచు. 4 కుంట. 5 త్యున్నతి...మదోద్ధత...మేఁగఁగా. 6 నుడిపెదఁ (జెఱిచెద), జిక్కతి. 7 సఱిచి. 8 వడిన్.

క. వడముడి యూరక్కసు న,య్యెడ కట్టథనుగ్రప్రమాణ మెడ గలుగఁగ [1]నె
వ్వడి నీడ్చె నల్పమృగమును, విడువక గజవైరి యీడ్చువిధమున పోలెన్. 208

వ. అట్టియెడ. 209

చ. చరణహతిఁ [2]లతాతరులు సాల్వడి జర్జరితంబు లై మహిం
దొరఁగఁగ నిట్టు లొండొరులతోడ మదోద్ధతషష్టిహాయన
ద్విరదములట్లు ఘోరరణవీరులు సేసిరి మల్లయుద్ధ ము
ద్ధురబలు లై సమీరణసుతుండు హిడింబుఁడుఁ దద్వనంబునన్. 210

క. భూరిపదఘాతజాతథ, రా రేణుప్రకరధూసరశరీరకు లై
వా రిద్దఱు నొప్పిరి నీ,హారచ్ఛన్నంబు లయినయద్రులపోలెన్. 211

క. ఆరాక్షసుండు భీము న,పారభుజాబంధనమున బంధించి మహా
ధీరధ్వని రోదోంతర, పూరిత మగునట్లు గాఁగ బొబ్బిడి యూర్చెన్. 212

వ. అమ్మహాధ్వని విని కుంతియుఁ గొడుకులును మేల్కొని తమసమీపంబున నతి
మానుషం బైనరూపసౌందర్యంబులతో నున్నహిడింబం జూచి యిది వనదేవ
తయో సురకన్యయో యనుచు విస్మయం బంది రంత నుంతి శాంతవచనంబుల
నీ వెవ్వరిదాన విట యేల వచ్చి తని యడిగిన నది యి ట్లనియె. 213

సీ. నీలజీమూతంబులీల నాశ్లే[3]పించి నల్లనై తోఁతెంచునల్లగృహము
గలహిడింబుం డనుబలితంపురక్కసుచెలియల నాతండు వెలయ మీకు
రోయక యహితంబుసేయ నక్క బంచినఁ జనుదెంచి యేను మీతనయునందుఁ
బతిబుద్ధిఁ దాల్చి [4]యుద్ధతమన్మథాస్త్ర నై మసలితి మసలిన నసుర వచ్చి
తే యలిగి మీతోడ ననున్ను గలయఁబట్టి, మ్రింగ నున్న నయ్యసురతోడం గడంగి
మల్ల యుద్ధంబుసేయుచు నల్ల చోట,నున్న వాఁడు మీసుతుఁడు దరోన్న తుండు.

వ. ననున్ను మిమ్మును రక్షించి యూరక్కసు నుక్కడంగ నశ్రమంబున నిప్పుడు
చంపుం జూడుం డనిన నందఱు లేచి యుద్ధతుఁ లై మల్లయుద్ధంబు సేయుచున్న
భీమహిడింబులం జూచి రంత నచ్చోటికిం జని యర్జునుండు భీమసేనున కి ట్లనియె.

ఉ తూర్పరుణంబు గాఁ దొడఁగె దుష్టనిశాచరవేళ యయ్యెడన్
మార్పము కాలయాపన మమర్పక యప్పిశితాశిఁ బట్టి పా
లార్పఁగనేల నావుడు బలాఢ్యుఁడు భీముఁడు మల్లవిద్య నే
ర్పేర్పడఁగా హిడింబు [5]బలహీనపరాక్రముఁ జేసెఁ జెచ్చెరన్. 216

క. వడి నసురవాత ముక్కున, నుడుగక రక్తప్రవాహ మొలుకఁగ నలుకం
గడగాలు వట్టి వానిని, మడవక పవనజుఁడు నూఁఱుమూఁఱులు వీచెన్. 217

ఆ. లావు నెడఁగ నిట్లు వీవంగఁ బడి గత, చేష్టుఁ డయినయసురఁ జిక్కఁబట్టి
నేలఁ బెట్టి వాని కోలెమ్ము బ్రల్లన, విఱిచి నడుము ద్రుంచి [6]వీచి వైచె. 218

---

1 జేడ్పడ...ఁబెలుచన్. 2 మహా. 3 పించు. 4 యుద్ధత. 5 నతి. 6 విసరి.

వ. అట్టిచిత్రవధంజూచి చిత్రీయమాణచిత్తులై భీమసేనుపరాక్రమంబు వొగడుచు నందఱు హిడింబానుగమ్యమాను లై చని రట్లరుగునెడ భీముండు హిడింబ రాక కొడంబడక రాక్షసులు వైరంబుఁ దలంచి మాయలు సేయుదురు కావున నీవు మాతోడ రా వలవదు నిన్ను విశ్వసింపము నీవును మాయన్నవోయిన తెరువున పొమ్మనిన నది భయంపడి వడవడ వడంకుచున్న దానిం జూచి కరుణా రసార్ద్రచిత్తుం డయి ధర్మరాజు భీమున కిట్లనియె. 219

తే. వధకు నర్హుఁడై వచ్చినవానిఁ జంపి, తదియు ధర్మవ యిది [1]చాల నబల దీని
కలుగఁ జన దాత్మరక్షకు నగ్గలంబు, ధర్మరక్షయ యుత్తమధార్మికులకు. 220

క. ఆపద యయినను ధర్మవ, ప్రాపుగ రక్షింపవలయుఁ బరమార్థము ధ
ర్మాపాయమ ధార్మికులకు, నాపద జన్మాంతరమున ననుగత మగుటన్. 221

వ. దీనియందు రాక్షసభావం బుపలక్షింప వలవదు మాకు నాత్మీ [2]యబుద్ధియ యుండు ననిన హిడింబ ధర్మరాజునకుం గుంతీదేవికిని మ్రొక్కి యేకాంతంబు కుంతి కిట్లనియె నవ్వా సర్వప్రాణులకు సామాన్యంబయ్యును మనోజరాగంబు వనితల కసహ్యం బయి విశేషం బయి యుండు నేను వృకోదరునిమిత్తంబు మదన బాణబాధిత నయి నాచుట్టంబులనుం జెలులను విడిచితి నా యిష్టంబు మీరు గావింపనినాఁ డిప్పుడ ప్రాణంబులు విడుతు నన్ను రక్షించిన మీకు నిష్టంబు లయినదాని నెల్లం దలంచి చేయుదు నిమ్ము గానియెడల మిమ్ముందఱ నెత్తికొని మీ మెచ్చినచోటికిఁ బోవనేర్తు నాపలుకులు నమ్మునది యే నతీతానాగతవర్త మానంబు లెల్లను దెల్లంబుగా నెఱుంగుదు వలయు నేని యనాగతంబు నెప్పెద వినుండు ముందట నొక్కసరోవరంబును నొక్కవనస్పతియునుం గల వవి రెండును శాలిహోత్రుం డనుమహాముని చేతం దపఃప్రభావంబునం బడయం బడినయవి యక్కొలనినీళ్లు ద్రావినవారికి నెన్నండును నాఁకలియును నీరు వట్టును లే వవ్వనస్పతియు శీతవాతాతపవర్షంబులవలన రక్షించు మీర లందున్న మీకడకుఁ గృష్ణద్వైపాయనుండు వచ్చి మీకు హితోపదేశంబు సేయు నని చెప్పిన. 222

క. విని కుంతియుఁ బొండవులును, మనమున విస్మయముపడి సమంజసభావం
బున దాని దివ్యవనితయ, యని తద్దయు నాదరించి రప్పుడు కరుణన్. 223

వ. అంత దానివినయంబునకు ననాగతం బెఱుంగుటకు సంతసిల్లి కుంతి భీమున కిట్లనియె. 224

క. అన్న యిది ధర్మ [3]వని మీ, యన్నను నన్నును నతిప్రియంబున నెదలో
మన్నించి యేమి వనిచిన, గ్రన్నన మీపనుపు సేయఁ గడఁగుము [4]బుద్ధిన్. 225

క. ఇది పరమసాధ్వి దీనిని, మది నొండుగఁ దలఁప వలదు మానుగఁ బుత్రా

---

1 బాల యబల. 2 య యై. 3 వగు. 4 భక్తిన్.

భ్యుదయమగుఁ బొండుహితముగ, నిది కార్య్యము యని పరిగ్రహింపుము నెమ్మిన్.

వ. అని భీమసేను నొడంబఱిచి హిడింబ కనురాగంబుగాఁ జెప్పి నీవు శుచి వయి యుత్తమస్త్రీగుణంబులు దాల్చి భీమునకు మనగిప్రియంబు సేయుము పగల్లిల్లను మాయిష్టంబున విహరించి రాత్రులు మాయొద్దనయుండునది యని నియమించిన భీముండును బుత్త్రజన్మం బగునంతకు దీని మావచనంబునఁ బరిగ్రహించెద ననివారలసమక్షంబున సమయంబు సేసె నంతఁ బొండవులు జననీసహితంబు శాలిహోత్రు నాశ్రమంబునకుం జని ప్రభాతసమయం బక్కొలనఁ గృతస్నానులయి సంధ్యావందనంబులు దీర్చి శాలిహోత్రుచేతం బూజితు లయి తద్వనస్పతిచ్ఛాయా శీతలతలంబున విశ్రమించి విగతక్షుత్పిపాసు లై సుఖం బున్నంత. 227

పొండవులకు వ్యాసుఁడు హితోపదేశంబు సేయుట.

ఉ. పుణ్యతపోమయుండు మునిపూజ్యుఁడు బ్రహ్మసమప్రభుండు బ్ర
హ్మణ్యుఁడు ప్రావృషేణ్యజలదాసితవర్ణుఁ డశేషకిల్బిషా
రణ్యదవానలుం డగుపరాశరనందనుఁ డేగుదెంచెఁ ద
త్పుణ్య[1]చయస్వరూపమునుబోలెఁ గరంబు మనోముదంబుగన్. 228

వ. ఇట్లు వచ్చినవ్యాసమునీంద్రునకు నందఱు నతిభక్తి నమస్కరించి యాసనాద్యాదివిధులం బూజించి యున్న వారలం గరుణార్ద్రదృష్టిం జూచి కృష్ణద్వైపాయనుండిట్లనియె. 229

పద్యకము. కొడుకుపల్కు వినికూడదు నాక దురాత్ముఁ డై
కడఁగి మీకు నపకారము సేసి ధరిత్రి వె
ల్వడఁగఁ బంచెఁ గడుఁబాపమతిక ధృతరాష్ట్రుఁ డె
య్యెడల దుర్జనుల నేమఱి నమ్మఁగఁ బోలునే. 230

వ. దీని నెఱింగి మీకు హితోపదేశంబు సేయ వచ్చితి నిఖిలధర్మవిదుల రయి వినీతుల రయినమీకు బాంధవవియోజనం బయినయీకర్మంబు పురాకృతంబు దీనికి శోకింప వలవదు కొండొకకాలంబునకు మీరును బాంధవులునుం గలసి యెప్పటియట్ల రాజ్యంబు సేయుదు రిది శాలిహోత్రుతపఃప్రభావంబున నైన కొలను దీనిజలంబు లుపయోగించినవారికి బుభుక్షాపిపాసలు లే వివ్వనస్పతియును శీతవాతాతపవర్షంబులవలన రక్షించు నిం దొరు లెఱుంగ కుండఁ గార్యార్థుల లై కతిపయదినంబు లుండి యేకచక్రపురంబున కేగి యందు బ్రాహ్మణభావం బున బ్రాహ్మణగోష్ఠినుండి నారాక ప్రతీక్షించి యుండునది యని కఱపి తనకువిన యావనతులయి కృతాంజలులయినమనుమల దీవించి కౌఁగిలించుకొని బాష్పపూరితనయనయయి మ్రొక్కియున్నకోడలి సూర్చి నీకొడుకు ధర్మనిత్యుం డీయు ధిష్ఠిరుండు నారాయణభుజంబులంబోనితనలువ్రుదమ్ములబలంబున సర్వపార్థి

1 ఫల.

వుల శాసించి సార్వభౌముం డై రాజసూయాశ్వమేధాదిక్రతువులు నేసి పితృ
పైతామహం బైనరాజ్యలక్ష్మి ననుభవించుచుం గురుకులంబు నెల్లఁ బవిత్రంబు
నేయునని శోకోపశమనంబుఁజేసి హిడింబంజూచి దీనిపేరు కమలపాలిక యిది
భీమునకు వశవర్తినియయి పరిచరింప మహాసత్త్వం డయినకొడుకుం గాంచు
నాతండు మి మ్మందఱి నాపద్విషయంబున నుద్ధరించు నని చెప్పి మునివరుండు
తిరోహితుం డైన. 231

క. అమ్మునివరుకఱపినమా,ర్గమ్మునఁ బొండఱులు విగతకల్మష లవిషా
దమ్మున సుఖ ముండిరి విన,య మ్మొప్పఁగ శాలిహోత్రు నాశ్రమభూమిన్. 232

వ. అంత. 233

చ పవనతనూజుఁ డక్కమలపాలికచేత వినీతుఁ డై మహా
ర్ణవవృతభూమిలోఁ గలవనంబుల హంసబలాకసారసా
రవరుచిరాపగావరసరఃపులినంబులఁ బర్వతంబులన్
వివిధవిహారుఁ డై యనుభవించె నభీష్టమనోజభోగముల్. 234

హిడింబయందు ఘటోత్కచుండు పుట్టుట.

చ. నరవరుఁ డైనభీమువలనం బ్రభవించె హిడింబకున్ సుతుం
డురుతరభీమరూపుఁడు ఘటోత్కచనాముఁడు విస్ఫురద్భయం
కరవదనంబు శంకునిభకర్ణములున్ వికృతాక్షులుం బయో
ధర[1]వరవర్ణముల్ వికటదారుణదంష్ట్రలు నొప్పుచుండఁగన్. 235

వ. ఇట్లు సదోష్ణగర్భంబునం గామరూపధరుం డైసఘటోత్కచుండు పుట్టి తత్క్షణంబ
నవయౌవనుండును ననేకాస్త్రశస్త్రకుశలుండును నపరిమితరాక్షసపిశాచబలపరి
వృతుండును నై తల్లిదండ్రులకుం గుంతీదేవికి మ్రొక్కిన నగ్రనందనుం డగుట
నందఱును గరంబు గారవంబునఁ గొనియాడం గొన్నిదినంబు లుండి యొక్క
నాఁ డంజలిపుటఘటితమస్తకుం డయి తండ్రుల కిట్లనియె రాక్షసపిశాచబలం
బులతోడ నాయిమ్ముల నుండెడం బనిగలయప్పుడు నన్నుఁదలంచునది యప్పుడ
వత్తు నని తల్లిం దోడ్కొని యుత్తరాభిముఖుం డయి యరిగె నిట పాండవు
లును శాలిహోత్రునొద్ద ననేకధర్మశాస్త్రనీతిశాస్త్రంబు లభ్యసించి యమ్ముని
వరుఁ వీడ్కొని చని విదర్భమత్స్యత్రిగర్తకీచకవిషయంబులు గడచి యేకచక్రం
బనునగ్రహారంబు గని. 236

క. లలితజటాజినకుశవ,ల్కలధరు లై వేద మొప్పుఁగాఁ జదువుచు ని
మ్ములు బ్రహ్మచారివృత్తిని, వెలయఁగ నం దుండి రొక్క విప్రగృహమునన్. 237

క. [2]ధృతిఁ జదువుచు భిక్షార్థము, ప్రతిగృహాముల కరుగు చున్నభవ్యుని మాన

1 సమ...కుటిల. 2. శ్రుతి.

వ్రతులం బ్రీతులఁ జేసిరి, సతతము నందులగృహస్థసద్ద్విజులు దయన్. 238

క. జలజప్రియతేజుల [1]వీ,రల ధీరుల ధరణివలయరాజ్యశ్రీయో
గ్యుల నిశ్లేలోకో భిక్షా,శులఁ జేసె విధాత్రఁ డంచు శోకింప జనుల్. 239

క. పరమాన్న [2]భక్ష్యభిక్షా, పరిపూర్ణతరంబు లయినపాత్రము లయ్యే
పురు నిత్యంబు నివేదిం,తురు దల్లికిఁ గరము భక్తితో వినయమునన్. 240

వ. కుంతియును దాని రెండుభాగంబులు నేసి యందొక్కభాగంబు భీమునకుం బెట్టి తక్కినభాగంబు గడమకొడుకులుం దానును గుడుచుచు నిట్లు ప్రచ్ఛన్నులై యేకచక్రపురంబున నున్నంత నొక్కనాఁడు ధర్మార్జునయములు భిక్షార్థం బరిగిన నిట కుంతియు భీముండును దమవిడిసినవిప్రగృహంబున నున్నంత నందొక్కఁ డెట్టి యార్తధ్వని యొగసిన విని కుంతీదేవి యెంతయు సంతాపించి భీమున కిట్లనియె. 241

తే. ఇందు సుఖముండితిమియొకలెఱుఁగకుండ, నేలొకో యిప్పుడీవిప్రునింట నార్త
రవము వీతెంచె దీని నారసియెఱుంగ,వలయుఁ దత్ప్రతీకారంబువలయుఁజేయ.

వ. పరమోపకారి యైనయీబ్రాహ్మణునకు నేమిప్రియము సేయ సమకూరునో యని వింతించు చున్నచో నిప్పు డెద్దియేనియు నొక్కదుస్తరం బయినదుఃఖం బీగృహస్థున కయ్యెం గావలయు నామనంబు మలమల మఱఁగెడుఁ గావున దీనిం దగిలి వీరికి మనఃప్రియంబు సేయవలయు. 243

క. కృత మెఱుఁగుట పుణ్యము స,న్మతి దానికి సమము నేత మధ్యను మఱి త
త్కృతమున కగ్గలముగ స,త్కృతి సేయుట యుత్తమంబు కృతబుద్ధులకున్.

వ. అనిన విని భీమసేనుం డిట్లనియె. 245

ఆ. ఎఱిఁగి నాకుఁ జెప్పు మిదియేమి యెవ్వరి,నలన నింత యయ్యె వగవ నేల
యెంతకడిఁది యైన నిది యేను దీర్చి యీ, విప్రునకుఁ బ్రియంబు విస్తరింతు.

వ. అనినం గుంతి యట్ల చేయుదు నని చని దుఃఖపరవశు లయి పరిదేవనంబు సేయుచున్న వారలం జూచి యడుగ నేరక మిన్న కున్నంత బ్రాహ్మణుండు దన బాంధవులు విన నిట్లనియె. 247

క. నలసారము సంసార మ,ఖిలదుఃఖావహాము భయనికేతన మతిచం
చలము పరాధీనం బిం,దులజీవన మేల నమ్ముదురు తత్త్వవిదుల్. 248

క. ఆదిని సంయోగవియో,గాదిద్వంద్వములు దేహి యగువానికి సం
పాదిల్లక తక్కువ పూ,ర్వోదయకర్మమున నెట్టియోగికి నయినన్. 249

తరువోజ. ఏనును బ్రజలును నీధర్మసతియు నేయుపాయంబున నిబ్బారిఁ గడవఁ
గాఁ నేర్తు మెయ్యది గర్జ మిం దుండఁగా దేగుదమ యొండు గడకని ముంద
రే నెంద నెప్పిన నెన్నండు వినద యిది యిట్టిదారుణ మిమ్మెయిఁ జేయఁ

---

1 యవి, రలవీరుల. 2 భైక్షభిక్షా.

గా నున్న విధి యేల కడవంగ నిచ్చుఁ గర్మవిపాకంబు గడవంగ [1]లావె. 250

సీ. మంత్రయుక్తంబుగా మత్పరిణీత యై ధర్మచారిణి యగుదాని వినయ
వతిఁ బ్రజావతి ననువ్రత నెట్టు లసురకు భక్ష్యంబ వగు మని [2]పనుప నేర్తు
ధర్మాభివృద్ధిగాఁ[3]దగువడువునకు నీ నిల్లడ బ్రహ్మచే నిడఁగఁబడిన
యిక్కన్య యతిబాల యిం దుద్భవం బగు దౌహిత్రలాభంబు[4]దలఁగ నెట్లు

ఆ. దీనిఁ బుత్తు మటి మదీయపిండోదక, నిధిఁ దనూజుఁ గులము నిస్తరించు
వానిఁ బితృగణంబువలనిఁ[5]బుణంబుఁ బా,చినమహోపకారిఁ జిఱుతవాని. 251

ఆ. ఎట్టు సూచి చూచి యిది పాప మనక య,య్యసురవాతఁ ద్రోతు నదయవృత్తి
నరిగి యేన యిప్పు డసురకు నాహార, మగుదు వీరిఁ బుచ్చ నగునె నాకు. 252

వ. అని యాత్మపరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుం డై యున్న బ్రాహ్మణుం . జూచి బ్రాహ్మణి యి ట్లనియె. 253

క. మనుజులకు నెవ్విధంబున, ననతిక్రమణీయ మైనయాపద్విషయం
బున సంతాపిం[6]పంగాఁ, జన దని యెఱిఁగియును దగునె సంతాపింపన్. 254

వ. ఆరక్కసున కే నశనం బయ్యెద మీరు వగవ కుండుఁడు భార్యయందుఁ బడయం బడునపత్యంబు నాయందు మున్నపడసితి రేనును ఋణవిముక్త నయితిం బ్రాణవియోగంబు నేసి యయినను భార్య పతికి హితంబు సేయవలయు మటి యట్టుంగాక. 255

ఆ. పురుషుకంటె ముస్ను పరలోక మేఁగిన, సతియ నోఁచినదియు సతులలోనఁ
బురుషహీన యైనఁ బరమపతివ్రత, యయ్యు జగముచేతఁ బ్రయ్యఁ[7]బడదె. 256

ఆ. పడినయామిషంబు పక్షు లపేక్షించు, నట్లు పురుషహీన యయినయువతిఁ
జూచి యెల్ల వారుఁ జులుక నపేక్షింతు, రిదియుఁ బాపమనక [8]హీనమతులు. 257

ఆ. సతి విముక్త యయినఁ బతికిఁ బునర్దార, సంగ్రహంబు నేఁత శాస్త్రమతము
పతివిముక్త యయినసతి కన్యపురుషసం,గ్రహము నేఁత లోకగర్హితంబు. 258

వ. కావున నేను భవద్విహీన నయి యొక్కనిమిషం బేనియు జీవింప నేర నేర్చితి నేనియు నిక్కుమారుల రక్షింప నేర నెట్లనిన శూద్రులు వేదశ్రుతిం బ్రార్థించు నట్లు కులాచారసదృశులు గానివా రిక్కన్యం బ్రార్థించినం దత్ప్రతికారంబు సేయను నిక్కుమారునందు గుణాధానంబు సేయను నాకొలంది గాదు మత్ప రోక్షంబునం బునర్దారపరిగ్రహంబు సేసి గృహస్థధర్మంబును నగ్నిహోత్రం

---

1 లారె. 2 పలుక. 3 దగు (గ) వరునకు నీఁగ. 4 తలఁగ. 5 ఋణం బెల్లఁ, బేఱుచునట్టివానిఁ జిఱుతవాని; ఋణం బెల్లఁ, బాపనోపుసుతుమహోపకారి. ఆ. ఇట్టిచిఱుతవాని (ఇట్టుచూచిచూచి) యిది. 6 పఁగఁ జన, దని యెఱిఁగియు నగునె యిట్టు లని శోకింపన్. 7 బడును. 8 మనరు.

బునుం బుత్త్రులను రక్షించునది యనుచు మరణవ్యవసాయంబునం దున్న
తల్లిని దండ్రిం జూచి కూఁతు రి ట్లనియె. 259

ఆ. ఒలసి యెంత కాల ముండిన నేను మీ, దానఁ గాన యెరులధనమ నన్ను
నెన్నఁ డయిన నొరుల కిచ్చుచో నసురకు, భోజనముగ నిచ్చి పుచ్చుఁ డిపుడ.

తే. తండ్రి చేయుతిలోదకదానవిధులు, పొందుఁ బరలోకగతయైనపుత్త్రియందుఁ
బుత్త్రి చేసినవిధులు దత్పురుషుఁ గాని, తల్లిదండ్రులఁ [1]బొందవు ధర్మయుక్తి.

వ. మీకు నాయం దయ్యెడుదౌహిత్రలాభంబునకంటె మీరిద్దఱు జీపించిన ననేక
పుత్త్రపౌత్రలాభం బగు దానంజేసి కులంబు నిలుచుం గావున నన్నుఁ బుచ్చుం
డనిఁ గూఁతుం గౌఁగిలించుకొని యేడ్చు చున్న వారలకన్నీళ్లు దుడుచుచు. 262

తే. బాలకుం డొక [2]కొండుకకోల చేతఁ
బట్టికొని యేన రక్కసుఁ గిట్టి చంపి
చులుక పత్తు మీ [3]రేడ్వఁగా వలవ దనుచుఁ
గలయ నూరార్చుఁ దన[4]తోకుఁబలుకు లొప్ప. 263

వ. వానియవ్యక్తవచనంబులు విని యందఱు నే డ్పుడిగిన నయ్యవసరంబునం
గుంతీదేవి వారల డాయం బోయి. 264

క. ఇది యేమి తెఱఁగు దీనికి, మొద లెయ్యది నాకుఁ దెల్లముగఁ జెప్పుఁడు తీ
ర్చెద నని విగతాసులఁ దన,మృదువచన[5]ప్రశ్న మనునమృతమున నెత్తెన్. 265

వ. ఇ ట్లడిగినఁ గుంతీదేవికి నవ్విప్రుం డి ట్లనియె. 266

సీ. ఏనేమి సెప్పుదు దీని నెవ్వరికిని మానుషంబునఁ దీర్ప [6]రానిదాని
నయినను జెప్పెదఁ బ్రియహితవచన యీ ప్రోలికి నామడ[7]నేల నల్ల
యమునానదీగహ్వరమున బకుఁ డనురక్కసుం [8]డుండు వాఁ డక్కజముగ
నిందులకాఁపుల నందఱఁ దొల్లి యిల్వరుస మ్రింగుచు నున్నఁ బరమసాధు

ఆ. లగుధరామరేంద్ర లగణితజపహోమ, దానవిధులఁ జేసి వానివలనఁ
గ్రమము వడసి యొక్కసమయంబుఁ జేసి[9]రి,యొనర దానితెఱఁగు వినుము తల్లి.

వ. నిత్యంబు నిలువరుస నొక్కమానిసి రెండెనుపోతులం బూనినశకటంబున నపరి
మితభక్ష్యపిశితమిశ్రాన్నంబు నించికొని పోయిన దానిని వానిని నయ్యనుపోతు
లను భక్షించుచు. 268

ఆ. మనుజభక్షుఁ డిదియ తనకు [10]నప్పనముగా, నొరులవలనిబాధ వొరయ కుండ
దీనిఁ గాచుచుండు [11]నీనాటిరాజును, దలఁపఁ డసుర నోర్వ బలిమి లేమి. 269

ఉ. పోలఁగ ధర్మశీలుఁ డయి భూరిబలాధికుఁ డైనధారుణీ

---

1 బొరయవు. 2 కొండొక. 3 కడలఁగ. 4 ముద్దు. 5 ప్రచయ...దేల్చెన్. 6 ఁగాని. 7 నేల (మేల) నున్న. 8 డుండి. 9 రిం, దొనర. 10 వేతనముగా; జీవితముగా; వర్తనముగా. 11 నే (నీ) నాఁటిరాజులు...రసుర నోర్వ.

పాలకురకు మున్ [1]వడసి భార్యను బుత్త్రుల నర్థయు క్తితో
నోలిన మేలుగాఁ బడసి యూళ్లను నున్న ది యట్లు గానినాఁ
డేల గృహస్థవృత్తి సుఖ మేఁగి వనంబున నున్కి కష్టమే. 270

క. అరి యని విప్రులచేతను, ధరణీశులు [2]రూఁకయును మొదలుగాఁ గొన రె
వ్వీరు నిపాపుఁడు మానిసి, నరిగొనియెడు భక్షణార్థి యై విప్రులచేతన్. 271

వ. పెద్దకాలంబునకు నీయిలువరుస నేఁడు మాకు వచ్చి నిచ్చియుతవాని నారాక
సునకు భక్ష్యంబుఁగాఁ బుచ్చు నోప నేన పోయెద నని దుగిఖించి పలికిన బ్రాహ్మ
ణునకుఁ గుంతి యి ట్లనియె నయ్యా దీనికి సంతాపింప వలవ దీయాపద దలుఁగు
నట్టియుపాయంబు గంటి నీకుం గొడు కొక్కరుండ వాఁడును గడు బాలుండు
బలి గొనిపోవ నర్హుండు గాఁడు నా కేవురు గొడుకులు గలరు వారలలో
నొక్కరుం డారక్కసునకు భవదర్థంబుగా బలి గొనిపోయెడు ననిన దాని
విన నోడి బ్రాహ్మణుండు చెవులు మూసికొని యి ట్లనియె. 272

మత్తాక్కర. అతిథియై వచ్చినబ్రాహ్మణు జీవితార్థి నై నాకు
హితముగా రక్కసువాతఁ ద్రోవ నే నె ట్లొడంబడుదు
మతి నవమానింపఁ గా దనిన విప్రునిమరణంబు దలఁచు
టతిపాతకము పాతకములలో బ్రహ్మహత్యయుఁ బెద్ద. 273

క. ధృతి సెడి వేఁడెడువానిని, నతిథిని సభ్యాగతుని భయస్థుని శరణా
గతుఁ జంపఁగ నొడఁబడు దు,ర్మతి కిహమును బరమును గలదె [3]మదిఁ బరికింపన్.

వ. మఱి యాత్మఘాతంబు మహాపాతకంబు దాని కె ట్లొడంబడి తంటేని యది
యనతిక్రమణీయం [4]బయి యొరులచేతం జేయంబడుటంజేసి నాకుం బాత
కంబు లేదు దానిం జేసినవానికి మహాపాతకం బగుం గావున బ్రాహ్మణహింసకే
నొడంబడనోప ననినఁ గుంతి యి ట్లనియె.

క. ఏనును దీనిన తలఁచి మ,హీనుత విస్రవధ యొద సహింపక మఱి నా
సూను సమర్పించితి మ,త్సూనుం వధింపంగ రక్కసునకు వశంబే. 276

క. ఖలు నసుర నోర్వ నోపెడు, బలయుతుఁగా నెఱిఁగి కొడుకుఁ బంచితిఁ గా కి
మ్మొల శతపుత్త్రులు గలధ,న్యుల కైన ననిష్టుఁ డగుతనూజుఁడు గలఁడే. 277

వ. ఈతనిచేతన తొల్లియుఁ బెక్కండ్రసురలు నిహతు లయిరి వీఁడు మహాబల
సంపన్నుండు మంత్రసిద్ధుం డని భీముం బిలిచి యీబ్రాహ్మణునాపదం దలఁగి
నాకు మనఃప్రియంబు సేయు మనిన వల్లె యని భీముం డారక్కసుఁ జంపం
బూనె బ్రాహ్మణుండును దనబంధువర్గంబుతో సంతసిల్లె నంత ధర్మార్జుననకుల
సహదేవులు వచ్చి పరమహర్షపరిపూర్ణహృదయుం డై యున్న పవనతనయు

---

1 గలిగి...ధర్మయు క్తి. 2 పోఁక. 3 మఱి. 4 బయి యప్రతికారం బయి.

నాకారం బుపలక్షించి విస్తృతు లగుచుండ ధర్మతనయుం డల్లనఁ దల్లికి
ని ట్లనియె. 278

చ. నరనుతకీర్తి యియ్యనిలనందనుఁ డవ్వరితోడనేని భీ
కరసమరంబు సేయ సమకట్టినయట్లు మహోనురాగని
ర్భరమున నున్న వాఁ డితనిభావము సూడఁగ వేఱు వీని సు
స్థిరబలు [1]మీరు పంచితిరొ చెచ్చెరఁ దాన యుపక్రమించెనో. 279

వ. అని యడిగిన ధర్మతనయునకుఁ గుంతీదేవి యాయేకచక్రంబున బ్రాహ్మణుల
బకాసురుండు బాధించుటయుఁ దమవిడిసినయింటి బ్రాహ్మణుని కైనయాపదయు
దానిం దీర్పం బవనతనయు బ్రాహ్మణార్థంబుగాఁ దనసమర్పించుటయుం జెప్పిన
విని ధర్మజుండు దుఃఖించి యిది యేమిసాహసంబు సేసితి రొడ్లకొడుకులకుంగాఁ
దమకొడుకుల విడుచుదుర్బద్ధులునుం గలరె యిది లోకాచారవిరుద్ధంబు మఱి
భీమసేనుఁడు మీకు విడువం దగియెడికొడుకే. 280

సీ. ఇతనివిక్రమ మాశ్రయించియ కాదె యయ్యెడ లక్కయిల్లు వెల్వడఁగఁ గంటి
మడవిలో నిద్రావశాత్ములమై యున్న మనని ద్రఁ జెఱుపఁ గాదని హిడింబు
నెడ గల్గఁ గొనిపోయి యొక్కటి సంపిన దండితశత్రుఁ డీతండ కాఁడె
యితనిబల్మిన కాదె యెంతయు భీతు లై ధృతరాష్ట్రనందనుల్ ధృతి దలంకి

ఆ. నిద్ర లేక తమకు నిలుచునుపాయంబు, లొండు దక్కఁ వెదకుచున్నవారు
బలియు నిట్టిభీము బ్రాహ్మణార్థ్యుగా, నసురవాతఁ ద్రోతు రవ్వ యిట్లు. 281

వ. అక్కట దుఃఖాతిశయంబున మతిభ్రమణం బయ్యెం గా కేమి యనినఁ గొడుకు
నకుఁ గుంతి యి ట్లనియె. 282

ఆ. భ్రమవిమోహలోభభయపరిభూత నై, కొడుకు విడువ నంతవెడఁగనయ్య
యేను భీముశక్తి యెఱుఁగక పంచిన,దానఁగాను వినుము వీనిశక్తి. 283

తే. వీఁడు పుట్టినపదియగునాఁడు పెలుచఁ, బడియె నాచేతనుండి యప్పర్వతమునఁ
బడినవడిఁజేసి బాలకునొడలు దాఁకి, [2]యచటిరా లెల్ల బెల్లు నుగ్గయ్యెఁ జూవె.284

వ. అట్టివజ్రకాయుండు వజ్రధరు నయిన నోర్వనోపునట్టిసమర్థుం డారక్కసు నశ్ర
మంబునం జంపి యిందులబ్రాహ్మణులబాధ యుడుచుం బవనతనయు నుద్దేశించి
సంతాపింప వలవదు మనకు సుఖనివాసంబు నేసి పరమోపకారి యైనయీ
బ్రాహ్మణునకుఁ బ్రత్యుపకారంబు సేయ సమకూరె నూఱిదుము. 285

సీ. ఉత్తమక్షత్రియుం డొరులదుఃఖంబులు దలఁగంగఁ బుట్టినధర్మశీలుఁ
డలయక మృత్యుభయం బైనచో విపుఁగాచి సత్పుణ్యలోకములు వడయు
ధన్యుఁ డై క్షత్రియు దయఁ గాచి బుధలోకకీర్తనీయం బగుకీర్తి వడయు
వైశ్యశూద్రులఁ గాచి వసుధాతలస్థితసర్వప్రజానురంజనము వడయు

---

1 వీరు. 2 యాక్షణంబ రా లెల్ల.

ఆ. ననఘ సన్తునీంద్రుఁ డయినవేదవ్యాసు, వలన దీని నిక్కువముగ వింటి
బ్రాహ్మణులకుఁ బ్రియము పాయక చేయంగఁ, గాన్పచూవె పుణ్యకర్మఫలము.

క. జననుత బ్రాహ్మణకార్యము, సనఁ జేసిన బ్రాహ్మణప్రసాదంబున నీ
కును నీతమ్ములకును నగు, ననవరతశ్రీసుఖాయురైశ్వర్యంబుల్. 287

వ. అనిన విని ధర్మతనయుండు గుంతీదేవికారుణ్యబుద్ధికి బ్రాహ్మణభక్తికి ధర్మచిత్త
యగుటకు సంతసిల్లి తానును భీమసేను నియోగించె నంత భీముం డవ్విప్రున
కి ట్లనియె. 288

ఆ. కడుపు నిండఁ గుడువఁ గానమి రేయెల్లఁ, గన్ను వొంద కున్న గంము దప్పి
యున్న వాఁడ నాకు నోపుదు రేని యా,హారతృప్తి సేయుఁ డట్లులయిన. 289

ఆ. బలము పెద్ద గలిగి పాపిష్ఠు రక్కసుఁ, జంపి యిప్పురమునజనుల కెల్ల
హర్ష మే నొనర్తు ననవుడు విప్రుఁడు, దానుఁ జుట్టములను దలఁచుకొఁబ. 290

తరలము. పలుదెఱంగులపిండివంటలుఁ బప్పుఁ గూడును నేతికుం
డలు గుడంబు దధిప్రపూర్ణఘటంబులుం గొని వచ్చి యా
నలఘుసత్త్వుఁడు మారుతాత్మజుఁ డన్నిటఁ [1]గతఖేదుఁ జే
బలము గల్గి కడంగె నప్పుడు బ్రాహ్మణార్థముసేయఁగాన్. 291

వ. ఇట్లు భీమసేనుం డిష్టాన్నోపభోగంబునం దృప్తుం డయి భక్ష్యాన్న పిపూర్ణం
బయినశకటంబు నెక్కి దక్షిణాభిముఖుం డయి బకాసురుం డున్న చోటికిం
జని యార్ద్రశుష్కకళేబరపుర్గంధనిందితం బయినబకస్థానంబు డాయక యెడ
గలిగి యమునాతీరంబున శకటంబు నిలిపి యూరక్కసుం బిలుచుచు వానివచ్చు
నంతకు మిన్నకుండనేల యని కాళ్లు మొగముఁ గడిగికొని యాచమించి యా
శకటంబుపయి కూడు గుడుచుచుండె నట బకాసురుండును. 292

ఆ. ప్రొద్దు నేఁడు పెద్దవోయె నిత్యము నిట, డెచ్చి యిచ్చుబలియుఁ డెచ్చి యీఁగ
నొల్ల కెలుఁగులిచ్చు చున్నవాఁ డమ్మను,జాధముండు మెచ్చుఁ డయ్యో ననుచు.

ఆ. అలిగి యూడు గఱచి యూఁకటిపెలుచన, నిలువ నోప కసుర నింగి చాఁకఁ
బెరిఁగి యరుగుదెంచె భీమరూపంబుతోఁ, నుగ్రభంగి భీముఁ డున్న దెసకు. 294

సీ. చనుదెంచి ముందట శకటంబుపై నుండి యోడక కుడుచుచు నున్న భీము
దవ్వులఁ జూచి నిత్యము నాకు నియమించికొని వచ్చుకూ డేల కుడిచె దీవు
గడుఁ గ్రొవ్వి రేకచక్రంబున[3]వారల కే నింతయెల్లిద మేల యైతి
నని డాయ వచ్చి యయ్యనిలనందనువీఁపుఁ బిడికిటఁ బొడిచిన బెదర కసుర

ఆ. వలను సూడ కొండు వగవక యొప్పటి, యట్ల కుడుచుచున్న నలిగి బకుఁడు
పీని[4]బాగు సూడ వే అంచు డాసిన, తరువుఁ బెఱికికొనుచుఁ దాఁకుదెంచె.

---

1 గడు తృప్తుఁ. 2 పిశితపూర్ణం. 3 పాఱుల. 4 బాస సూడ వేఱుం (వెఱిఁగం) చు.

వ. అంతకు ముందఱ భీమసేనుం డంతకుఁడును గుడిచి యనంతబలసమేతుం డై
యంత కాకారంబున మల్లసఱచుకొని యార్చుచు. 296

ఉ. ఇంచుక యేసి పాపమున కెన్నఁడు రోయక యెల్లవారి బా
ధించి మనుష్యమాంసములు దించును గ్రొవ్వితి వానినెల్లఁ గ్ర
క్కించెద నీమదాంధ్య ముడిగించెద నిప్పుడ కాలుఁ ద్రోలి కే
గించెదఁ జక్కనై నిలుము గిట్టి రణంబున రాక్షసాధమా. 297

భీమసేనుఁడు బకాసురుం జంపుట.

వ. అనుచు సమీరణసుతుండు దనసమీపంబున నున్న విశాలసాలవృక్షంబు వెఱికి
కొని రక్కసుపై వైచిన వాఁడును దనచేతివృక్షంబున దాని భగ్నంబుఁ
జేసె ని ట్లిగువురు నొక్కపడి వృక్షయుద్ధంబు సేసి యాసన్నమహీరుహాంబులు
సమసిన మల్లయుద్ధసన్నద్ధులై. 298

చ పరువడి నొండొరుం [1]బెనఁగి పట్టుచుఁ ద్రోచుచు నీడ్చుచుం బర
స్పరజయకాంక్షు లైనబకపాండవవీరులపాదఘట్టన
ధరణితలంబు గ్రక్కదలెఁ దన్నికటద్రుమవల్లు లెల్లఁ జ
ర్ఱితము లయ్యె నిష్ఠురవిశాలశిలల్ నుఱు మయ్యె నయ్యెడన్. 299

ఉ. ఇద్దఱిహుంకృతిధ్వనులు నిద్దఱిభూరిభుజారవంబు న
య్యిద్దఱిముష్టిఘాతజని[2]తేద్ధభయంకరనిస్వనంబు న
య్యిద్దఱిపాదఘట్టితమహీరవముల్ వినఁ జూపఱెల్లనుం
దద్దయుభీతి నచ్చటికిఁ దా రెడ గల్గఁగఁ బాఱి రొక్కఁడై. 300

వ. ఇట్లు భీమబకాసురు లాసురంబునం బెనంగి మల్లయుద్ధంబు సేయునెడ. 301

క. కడఁగి వృకోదరుఁ డసురం, [3]బడఁగ వడిఁ వైచి వామపాదంబునఁ జే
డ్పడ వానిఱొమ్ముఁ బాఁచెం, గడుకొని యసురయును లేచి కడు నుద్ధతుఁడై.

క. అనిలసుతుఁ బట్టికొని పె,ల్చిన త్రోచి కడంగి కనకశైలనికుంజం
బునుబోనివానివక్షము, దనదృఢతరముష్టిఁ బొడిచెఁ దద్దయు నలుకన్. 303

వ. భీముండు [4]వాని హీనసత్త్వంగా నెఱింగి సురహస్తిహస్తాకారంబు లైనసవ్య
దక్షిణహస్తంబుల నమ్మనుజకంటకుకటికంధ ప్రదేశంబులు వట్టికొని. 304

ఉ. దారుణజానుదండమున దండధర ప్రతిముండు భీకరా
కారుఁడు వానివీఁపు విఱుగం బొడిచెం బిశితంబుతోఁ నవ
ద్వారములఁ మహారుధిరధారలు బోరన నొల్కఁ మాంసపిం
డారుణవారిఘోరనదు లై పఱవఁ విపినాంతరంబునన్. 305

వ. ఇట్లు బకాసురుండు భీముచేత నిహతుం డయి విగతజీవితుం డగు చుండ్రి యటి

---

1 దిగిచి. 2 తేతర (రిత) దారుణ. 3 బడఁగా ధర. 4 వాని పోటునంజేసి. ఏ పూర.

చిన నమ్మహాధ్వని విని వానిబాంధవు లైనరక్కసులు పెక్కండ్రు పఱతెంచిన
వారలం జూచి భీముం డిట్లనియె. 306

తే. ఇంక నెన్నండు రక్కసు లిద్దురాత్మ,నట్లు మనుజులఁ దినకుండుఁ [1]డడరి మనుజ
భక్షణము సేసితిర యేని బకునియట్లు, చత్తు రని రక్కసులకెల్లఁ జాఁటు వినఁగ.

వ. అంత నారాక్షసులు భీతు లై భీముచేసినసమయంబున కొడంబడి నాఁటంగోలె
నేకచక్రనివాసులకు నుపద్రవంబుఁ జేయ నోడి రట్లు భీముండు బకాసురుంజంపి
వానిం జంపుట జగద్విదితంబుగాఁ దత్కళేబరం బీడ్చుకొని వచ్చి నగరద్వార
సమీపంబున వైచి యందులవిప్రులకు సంతోషంబు సేసి నిజనివాసంబునకుం
జని తద్వృత్తాంతం బంతయుఁ దల్లికి సహోదరులకుం జెప్పి యున్నంత. 308

ఉ. వీఁ డొకమంత్రసిద్ధుఁ డగువిప్రుఁ డసాధ్యబలుఁ బకాసురుఁ
నేఁ డనిఁ జంపెనట్టి యితనిం జని చూతమ యంచుఁ జెచ్చెరం
బోఁడిగ వేత్రకీయమునభూసురు లాదిగ వచ్చి చూచి ర
వ్వాఁడిమగంటిమిఁ వెలయువాని వృకోదరు నెల్లవారలున్. 309

క. అని యిట్లు పాండునృపనం,దనులచరిత్రంబు నెప్పుఁ దా వైశంపా
యనుఁడు జనమేజయున కని, జనవినుత చరిత్రపాత్ర సౌజన్యనిధీ. 310

క. [2]మలహారినాథ విలస, చ్ఛళుక్యకులతిలక రాజసర్వజ్ఞ రిపు
ప్రలయప్రతాప పరనృప, లలనాననకమలహారిణలాంఛనమూర్తీ. 311

మాలిని. ప్రణమదఖిలధాత్రీపాలకాలోలచూడా
మణిగణకిరణశ్రీమండితాంఘ్రీ నరేంద్రా
గ్రణి నిఖిలమహీరక్షామణీ రాజనారా
యణ విమలమతీ శీతాంశువంశ ప్ర[3]కాశీ 312

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం
దాదిపర్వంబున గుమారాస్త్రవిద్యాసందర్శనంబును ద్రుపదగ్రహణ మోక్ష
ణంబును దుర్యోధనుదుర్మంత్రంబును వారణావతయాత్రయు జతుగృహా
దాహంబును విదురోపదిష్టద్వారంబునం బాండవాపక్రమణంబును హిడింబు
వధయును హిడింబావివాహంబును ఘటోత్కచసంభవంబును విప్రగృహంబున
నజ్ఞాతచర్యయును బకాసురవధయును నన్నది షష్ఠాశ్వాసము.

---

1 నదియు మనుజ...సేసి శేనియుఁ. 2 మలయహరి. 3 కాళా.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - సప్తమాశ్వాసము.



రాజరాజ వీర
శ్రీరమణీరమ్య గంధసింధురహాయశి
కౌరూఢదక్ష దక్షిణ
ఖారిదయాలబ్ధసుస్థిరైశ్వర్యపదా. 1

ధృష్టద్యుమ్న ద్రౌపదుల యుత్పత్తివృత్తాంతము.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములనులకుం జెప్పె నట్లు పాండవులు విప్రవేషం బున నేకచక్రపురంబునందు వేదాధ్యయనంబు సేయుచు విప్రగృహంబున నున్న కొన్నిదినంబులకు నొక్కబ్రాహ్మణుండు ద్రుపదపురంబుననుండి చను డెంచి విశ్రమార్థి యైన నాగృహస్థుండు వాని నభ్యాగతపూజల సంతుష్టుం జేసి యున్నంతఁ గుంతీదేవి గొడుకులుం దాను నవ్విప్రు నతిప్రీతి నుపాసించి యయ్యా మీర లెందుండి వచ్చితి రేదేశంబులు రమ్యంబు లెందులరాజులు గుణవంతు లని యడిగిన నవ్విప్రుం డి ట్లనియె. 2

చ. సొలయక యెల్లదేశములుఁ జూచితి [1]నెందుఁ బ్రసిద్ధు లైనరా
జులసుచరిత్రసంపదలుఁ జూచితి నాద్రుపదేశుదేశమున్
బొలుపున నొండుదేశములు పోల్పఁగ నెవ్వియు లేవు సద్గుణం
బులఁ బతు లెవ్వరుఁ ద్రుపదుఁ బోలఁగ లేరు ధరాతలంబునన్. 3

వ. ఆద్రుపదుండు దనకూఁతు నగ్నికుండసముద్భవ యైనదాని నయోనిజ నగణ్య పుణ్యలావణ్య గుణసమన్విత [2]ననురూపుఁ డైన రాజపుత్త్రునకు వివాహంబు నేయం గానక స్వయంవరంబు రచియించుచున్న వాఁ డనినం గుంతియు ధర్మ తనయుండును విస్మితులై యదిటియేమికారణంబున నయోనిజ యయ్యె నక్కన్య

1 నందు. 2 నభిమతరూపసంపన్నుం. 3 'ఏమిగారణంబు' అనియే పలు వ్రాతప్రతులు.

నెవ్విధంబున ద్రుపదుఁడు వడసె దీని సనిస్తరంబుగాఁ జెప్పు మనిన నవ్విప్రుండు వారల కిట్లనియెఁ. 4

సీ. ఆది భరద్వాజుఁ డనుమునికలశంబునం దుద్భవించినయనఘమూర్తి
ద్రోణుండు మఱి పృషతున కుద్భవించినద్రుపదుండు నొక్కటఁ దొడఁగి యిష్ట
సఖు లయి వేదముల్ సదివి ధనుర్వేద మగ్ని వేశులతోడ నర్థిఁ గఱచి
చని ద్రుపదుండు పాంచాలభూములకు రాజైన భారద్వాజుఁ డతనికడకు
ఆ. నరిగి వానిచేత నవమానితుం డయి, హస్తిపురికి వచ్చి యఖిలకురుకు
మారవరుల నెల్ల మానుగా[1]శస్త్రకో, విదులఁ జేసె లోకవిదితయశుఁడు. 5

వ. ఇట్లు దనవలన విలువిద్య గఱచిన పాండవకౌరవకుమారులం జూచి ద్రోణుండు నా కవమానంబు సేసినయపాంచాలు నోడించి పట్టికొని తెం డిదియ నాకు గురుదక్షిణ యగు ననిపంచిన వల్లె యని యందఱు నాద్రుపదుపయిం బోయి వాని చేత నిర్జితు లయిన నర్జునుండుఁ ద్రుపదుతోడ మహాయుద్ధంబు సేసి వానిం బట్టి కొనివచ్చి ద్రోణున కొప్పించిన నతండును 6

ఆ. ఉల్లసంబు లాడి యోడకు పో మ్మని, ద్రుపదు విడిచి పుచ్చె ద్రోణుచేత
నట్లు విడువఁబడి[2]యు నవమానతప్తుఁ డై, పృషతనందనుండు పెద్ద యలిగి. 7

వ. రణరంగంబున ద్రోణు వధియించునట్టికొడుకు నర్జునునకు దేవి యగునట్టి కూఁతునుం బడయుదు నని బ్రహ్మవిదు లయినబ్రాహ్మణులనివాసంబులకుం జని నిత్యంబును బ్రాహ్మణోపాస్తి సేయుచు నొక్కనాఁడు గంగాకూలంబునందు వానప్రస్థవృత్తినున్న యాజోపయాజులను వారినిద్దఱ ననవరతవ్రతవ్యాసక్తులం గాశ్యపగోత్రులం గని వారికి నమస్కరించి యందుఁ గొండుక యయ్యను దపో మహిమ నెవ్వారికంటెఁ బెద్దయైనవాని నుపయాజు నుపాసించి యిట్లనియె. 8

క. మునినాథ నాకు సత్సుత, జననం బగునట్టిక్రతువు సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్ష[3]గోధేనువులన్. 9

వ. అనిన నుపయాజుం డే నిట్టి ఫలంబు నపేక్షింప నెవ్వరేని ఫలార్థు లగుదు రందుల కేగు మనిన ద్రుపదుండు వెండియు వానిన యొక్కసంవత్సరం బారాధించిన నమ్మునివరుండు నీయభిమతంబు సేయుం బొమ్మనిన ద్రుపదుం డరిగి సహి

తే. అనఘచరితుఁడు మాయన్న వనములోనఁ
జనుచు నొక్కనాఁ డొక్కపం డొనరఁ గాంచి
కొనియె శుచి యగు శుచియుఁ గా దని యెఱుంగఁ
బడనిభూమితలంబుపైఁ బడినదాని. 11

వ. ఫలార్థి యయినవాఁడు తత్ఫలానుబంధంబు లయినదోషంబులు పరికింపండు గావున నమ్మునివరుండు నీయభిమతంబు సేయుం బొమ్మనిన ద్రుపదుం డరిగి సహి

---

1 శస్త్రాస్త్ర. 2 తదవ. 3 గోధనచయమున్.

తాధ్యయనాగ్నిహోత్రాదు లయినపంచమహాయజ్ఞంబులు సేయుచు శిలోంఛ
వృత్తి [1]భైక్షసంధారితకుటుం[2]బభారుండై ఘోరతపోవృత్తి నున్న యాజుం గని
నమస్కరించి యిట్లనియె. 12

క. మునినాథ నాకు సత్సుత, జననం బగునట్టిక్రతువు సద్విధిఁ గావిం
చినఁ గృతకృత్యుఁడ నగుదుం, గొను మిచ్చెద నీకు లక్షగోధేనువులన్. 13

వ. అని ప్రార్థించి వెండియు నాద్రుపదుండు యాజున కిట్లనియె. 14

క. భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నా కపాయము నేనెఱ
ఘోరాజి నతని నోర్చున,పారపరాక్రము సుపుత్రుఁ బడయఁగ వల[3]యున్. 15

క. [4]షడరత్నిధనుర్ధరుఁ డై,య్యెడ నజితుఁడు గాన వాని హీనుంగాఁ జే
యుఁడు నాకుఁ జతుర్వర్గము, వడయుట యని పృషతసుతుఁడు ప్రార్థించె మునిన్.

వ. అయ్యాజుండును యాజకత్వంబున కొడంబడి నీకోర్కికిం దగినయట్టికొడుకునుం
గూఁతురుం బుట్టుదు రోడ కుండు [5]మని యజ్ఞోపకరణద్రవ్యంబులు సమకట్టికొని
యథావిధి నుపయాజుండు సహాయుండుగా సౌత్రామణి యయినకోకిలాదేవి
పత్నిగా ద్రుపదునకుం బుత్రకామేష్టి నేయించిన నందు మంత్రాహుతులం
దృప్తుం డయినయగ్ని దేవువలన. 17

క. జ్వాలాభీలాంగుఁడు కర,వాలబృహచ్చాపధరుఁడు వరవర్మకిరీ
టాలంకారుఁడు వహ్నియ, పోలె రథారూఢుఁ డొక్కపుత్త్రుఁడు పుట్టెన్. 18

వ. మఱియు. 19

తరలము. కులపవిత్ర సితేతరోత్పలకోమలామలవర్ణ యు
త్పలసుగంధి లసన్ముహోత్పలపత్రనేత్ర [6]యరాళకుం
తలవిభాసిని దివ్యతేజముఁ దాల్చి యొక్కకుమారి ద
జ్జ్వలనకుండమునందుఁ బుట్టెఁ బ్రసన్నమూర్తి ముదంబుతోన్. 20

వ. ఇట్లు పుట్టినకొడుకునకుం గూఁతునకు ధృష్టద్యుమ్నుండును గృష్ణయు నను
నామంబు లాకాశవాణి జన[7]వినుతంబుగా నుచ్చరించె నట్లు ద్రుపదుండు లబ్ధ
సుతానుం డయి సంతసిల్లి యాజునకు యథోక్తదక్షిణ లిచ్చి బ్రాహ్మణులం
బూజించి ధృష్టద్యుమ్ను ని ధనుర్వేదపారగుం జేయించి యున్నంత నక్కన్య
యిపుడు [8]వివాహప్రాప్త యయిన. 21

ద్రౌపదీవివాహప్రయత్నము.

ఉ. మానితు లైనపాండవకుమారులుఁ గుంతియు లక్కయింట ను
గ్రానలదగ్ధు లై రని ధరామరముఖ్యు లెఱింగి చెప్పఁగా

---

1 భైక్షఫలాశన (సంభావిత.) 2 బా. (బ) ధారుం. 3 తున్. 4 కడుగర్వి...నె
య్యెడ...గానిసుతు నహీనుంగా. 5 మనిన...ద్రుపదుందు-ఈపాఠ మసంగతమే. 6 మదాళి.
7 విదితం. 8 వివాహ సమయోచిత.

నానరనాయకుండు విని యాతతశోకమహానలజ్వాల
న్మానసుఁ డయ్యె బంధుజనమంత్రిపురోహితవిప్రసన్నిధిన్. 22

వ. మఱియును. 23

సీ. ఇంద్రసమానున కిందీవరశ్యామ సుందరాంగున కింద్రనందనునకు
దేవిఁగాఁ బ్రీతితో దీని నీఁ గాంచితి నని యున్నచో విధాతృనకు నిట్లు
పాడియె విష్ణు మాపాదింప నమ్మహాధ్వరమునఁ బుట్టినసరసిజాక్షి
నే నెట్టు లొరులకు నీ నేర్తు నని దుగిఖపరవశుఁ డయి యున్నధరణిపతికిఁ
ఆ. దత్పురోహితుండు దా నిట్టు లనియె న,ప్పాండవులనుగుఱిచి బహు[1]విధంబు
లగునిమిత్తములు నయంబునఁ జూచితి, నెగ్గులేదు వారికెల్ల లగ్గు. 24

వ. తొల్లి దేవేంద్రుండు గొండొకకాలం బదృశ్యుం డై యుండిన నతనిం గానక
శచీదేవి శోకింపం బోయిన నుపశ్రుతిం జేసి బృహస్పతి దానికి దేవేంద్రాగమ
నంబు నెఱపె ననివేదవచనంబుల వినంబడుం గావున నేను నుపశ్రుతిం జూచితి
నిది దప్పదు పాండవులు పరలోకగతులు గారు పరమానందంబున నున్నవారు
వార లెందుండియు నిందులకు వత్తురు నీవును సుచిత్తుండ వయి స్వయంవరం
బిప్పారంబున ఘోషింపం బంపు మిది కన్యా[2]దానంబునందు రాజులకు శాస్త్ర
చోదితం బనినం బురోహితువచనంబునం జేసి యాఱుడి ద్రుపదుండు నేఁటికి
డెబ్బదియే నగుదివసంబునం బౌషమాసంబున శుక్లపక్షంబున నష్టమియు
రోహిణినాఁడు స్వయంవరం బని ఘోషింపం బంచి. 25

క. ఎవ్వరికిని మోపెట్టను, దివ్వను శక్యంబు గానిదృఢకార్ముకమున్
ద వ్వై ్వ దివమునఁ దిరిగెడు, నవ్వీలసత్కనకమత్స్యయంత్రముఁ జేసెన్. 26

క. ధరణిఁ గలరాజులెల్లను, బురుడునఁ గాంపిల్యనగరమున కరిగెద రొం
డొరులం గడవఁగ నని భూ,సురవరుఁ డెఱిఁగించెఁ బృషతసుతుకథయెల్లన్. 27

వ. దాని విని పాండునందను లందులకుం బోవ నున్నఁ గొడుకులయభిప్రాయం
బెఱింగి కుంతీదేవి యి ట్లనియె. 28

క. కడుఁ బెద్దకాల ముండితి, మొడఁబడి ీయిం దెంతకాల మున్నను మన క
య్యెడులాభ మేమి మఱి యె,ప్పుడు నుచితమె యొరులయిండ్లపొత్తుననుండన్.

వ. దక్షిణపాంచాలంబు గరంబు రమ్యం బనియును బొంచాలపతి పరమధార్మికుం
డనియును వింటిమి మఱి యట్లుం గాక. 30

క. అడుగకయు విప్రవరులకు, నడరఁగ నద్దేశమున గృహస్థులు భక్తిం
గుడువఁగఁ బెట్టుదు రెప్పుడుఁ, గడుహృద్యము లయినమోదకంబులతోడన్. 31

వ. అందులకుం బోవుద మనినం గొడుకులెల్ల వల్లె యని మీపంచినవిధంబ చేయం
గలవార మని యొడంబడి తమయున్న యింటిబ్రాహ్మణున[4]కుం జెప్పి వీడ్కొని 32

---

1 ఫలంబు. 2 దానంబుకంటె...చోదితధర్మం. 3 యి ట్లైంత. 4 కొడంబడం జెప్పి.

పాండవులు ద్రుపదపురంబున కరుగుచు వ్యాసమహర్షి గనుట.

చ. ఉరుసరసీవనంబులు మహోగ్రనగంబులు నేఱులుఁ గుదు
స్తరవిపినంబులుం గడచి ధన్యులు పాండుకుమారకుల్ నిరం
తరగతి నేఁగుచుం గనిరి ధర్మసమేతుఁ బితామహుం దమో
హరు హరిమూర్తి నార్తిహరు నాదిమునీంద్రుఁ బరాశరాత్మజున్. 33

వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు [1]నందఱు నమస్కారంబు సేసిన వారలం జూచి కరుణారసపూరితాంతఃకరణుఁ డయి వ్యాసభట్టారకుం డిట్లనియె. 34

క. ధర్మసుతుఁ డున్న చోటను, ధర్మువునకు హాని గలఁ దె ధారుణి నైనఁ
ధర్మువ తాత్పర్యముగా, నిర్మలమతి నెగడునది వినీతాత్ములఁ గై. 35

సీ. తా నొక్కమునికన్య దనకర్మ [2]వశమునఁ బతి బడయంగ నోపక యుపేత
దౌర్భాగ్యయై ఘోరతప [3]మొనరించిన చానికి శివుఁడు ప్రత్యక్ష మయ్యి
వేఁడుము వర మన్న వేడ్కతోఁ బతిదాన మని యేనుమాఱు లయ్యబల[4]వేఁడె
న ట్లేని నీకు దేహాంతరంబునఁ బతు లగుదు రేవురు పరమార్థ మనియు

ఆ. హరుఁడు కరుణ నిచ్చె నది యిప్డు పాంచాల, పతికిఁ గృష్ణ యనఁగఁ బంకజాక్షి
యుద్భవిల్లె పెరుగుచున్నది తత్స్వయం,వరము సేయుచున్న వాఁడు వాఁడు. 36

వ. మీరు ద్రుపదపురంబునకు నరుగునది యందు మీకు ల గ్గగు నని చెప్పి కృష్ణ
ద్వైపాయనుం డరిగినఁ బాండునందనులు జననీసహితం బనవరతంబు రాత్రులుం
బగళ్లును బయనంబు వోవువా రొక్కనాఁ డర్ధరాత్రంబున గంగయందు సోమ
శ్రవం బనుతీర్థంబున స్నానార్థు లై యర్జునుండు ప్రకాశార్థంబును రక్షణార్థం
బునుం గా నొక్కకొఱవి నేతఁ బట్టుకొని ముందఱం బోవ నందఱు నరుగునెడ
నంగారపర్ణుఁ డనుగంధర్వుం డంగనాసహితంబు గంగకు నంతప్రొద్దు జలక్రీడా
ర్థంబు వచ్చినవాఁ డప్పాండవులపాదధ్వని విని యలిగి విల్లు గొని గుణధ్వనిఁ జేసి
వారి కిట్లనియె. 37

క. ఇల నర్ధరాత్రమును సం,ధ్యలు రెండును భూతయక్షదానవగంధ
ర్వుల త్రిమ్మరియెడుప్రొద్దులు, వెలయఁగ నిం దవనిచరులు వెఱతురు నడవన్.

అర్జునుఁ డంగారపర్ణుని జయించుట.

వ ఇవ్వేళలయందుఁ గ్రుమ్మరియెడువారి నెంత బలవంతులనై నను రాజుల నయినను
నిగ్రహింతుము నన్ను డాయకుం డెడ గలిగి పొం డే నంగారపర్ణుం డనుగంధ
ర్వుండఁ గుబేరుసఖుండ నెప్పుడు నిందు విహరించుచుండుదు న న్నెఱుంగరె
యివ్వనంబును [6]గంగాతీరంబును నంగారపర్ణంబులు నా జగద్విదితంబులు దీని
మానవులు సొర నోడుదు రనిన వాని కర్జునుం డిట్లనియె 39

---

1 నమస్కరించి కృతాంజలు లై యున్నవారలం. 2 ఫలమున. 3 మొప్పఁజేసిన. 4 వేఁడ. 5 ర్వులు గ్రుమ్మఱియెడు. 6 గంగయు.

క. నడు రేయి సంధ్యలందును, నడవఁగ నోడుదు రశక్తనరు లొరులు భయం
పడు[1]దుమె యే మెయ్యెడ నె,ప్పుడు నడతుమ యధికశక్తిపురుషుల మగుటన్.

క. అడవులు నేఱులు [2]నివి నీ, వడసినయవి యట్టి పుణ్యభాగీరథి యి
ప్పుడమిఁ గలజనుల కెల్లను, నెడపక సేవ్యంబు కాక యివి నీయదియే. 41

సీ. హైమవతోత్తుంగహేమశృంగంబుననుండి భూమికి వచ్చి యుదధిఁ గూడె
గంగ నా[3]నేడు దెఱంగుల నదియు మందాకిని నా సత్పథంబునందు
సురసిద్ధమునివియచ్చరసేవ్య యయ్యె న[4]య్యధమలోకంబునయందు భోగ
వతి యన నొప్పె నున్నతి నిట్లు త్రిభువనపావని యైన యిప్పరమమూర్తిఁ

ఆ. బార్వతీశమకుటబంధబంధురతరా, వాస గంగ నాడ వచ్చి నీవు
వలవ దనిన నుడుగువారము గాము నీ, విష్ణువచనములకు వెఱతు మెట్లు. 42

వ. అనుచు నిజజననీభ్రాత్రసహితుం డయి గంగాభిషేకార్థంబు చనుచెంచునయ్య
ర్జునుపయి నంగారపర్ణుం డతినిశితసాయకంబు లేసిన నర్జునుం డలిగి తనచేతి
కొఱవి విదిర్చి యయ్యస్త్రములు దన్నుం దాఁక కుండం గాచికొని వాని కిట్లనియె.

ఆ. వెడఁగ యిట్టిపాటి వెఱపించుటలును మా, యలును నేమిసేయు నస్త్రవిదులఁ
బెక్కు లయ్య నీబిభీషికల్ నుఱువులు, విరియునట్లు లిందు విరియుఁ జూవె. 44

సీ. అగ్ని దేవుండు బృహస్పతి కిచ్చె ము న్నతఁడు భరద్వాజుఁ డనఁగఁ బరఁగు
ముని కిచ్చె నమ్మహాముని భార్గవున కిచ్చె భార్గవుండును గుంభభవున కిచ్చె
నమ్మహాత్ముండు నా కతిదయ నిచ్చె నియ్యనలాస్త్ర మని దాని నమ్మహోగ్ర
గంధర్వుపై వైచె ఘనుఁ డింద్రసుతుఁ డంతఁ దద్రథం బప్పుడ దగ్ధ మయిన

ఆ. నగ్ని దాహభీతి నంగారపర్ణుండు, బమ్మరిల్లి నేలఁ బడిన వానిఁ
గొప్పు వట్టి యీడ్చికొని వచ్చె ధర్మజు, కడకు నింద్రసుతుఁడు కలిమి మెఱసి.

క. వానిమనోవల్లభ కుం,భీనసి యనునది గరంబు భీతి నశేషో
ర్వీనాథులార దయఁ బతి, దానము నా కిండు మీకు ధర్మువు పెరుఁగున్. 46

క. అని యఱచుచున్న దానికి, ననఘుఁడు గరుణించి పాండవాగ్రజుఁ డయ్యా
ర్జునుఁ జూచి వీని విడువుమ, యని [6]నోడినవాని హీను నయశోవీర్యున్. 47

ఆ. అనిన నరుఁడు వల్లె యని వాని కనియె గం,ధర్వ నిన్నుఁ గరుణ ధర్మరాజు
గురుకులేశ్వరుం డశరణశరణ్యుండు, విడువఁ బనిచె నింక వెఱవ కుండు. 48

---

1 దురు మే. 2 నీవని (నిడ నీ) పడసినయవి యెట్లు. 3 'మూఁడుదెఱంగుల' ఇది కల్పితపాఠము. సం. భా. 'పురా హిమవతశ్చైషా హేమశృఙ్గాద్వినిస్సృతా, గఙ్గా గత్వా సముద్రామ్భఃసప్తధా సమపద్యత. గఙ్గాం చ యమునాం చైవ పఙ్కజాతాం సరస్వతీమ్, రథస్థాం సరయూం చైవ గోమతీం గణ్డకీం తథా. ఆపర్యుషిత పాపాస్తే నదీస్సప్త పిబన్తి యే.' 4 య్యెరగలో (కంబున నొనర) కమునఁ బెంపొందిన...యిప్పరమ (తీర్థ మంధకారిమకుట) నదిని బార్వతీశమకుట. 5 దారి. 6 నుడివె నవార్యవీర్య నాయతశౌర్యున్; నోడిన...నపగతశౌర్యున్.

వ. అని వాని నాశ్వాసించి మందల విడిచిన నట్లు నిర్జితుం డై యర్జునున కంగార పర్ణం డి ట్లనియె. 49

మ. అని నీచేతఁ బరాజితుండ నయి నాయంగారపర్ణత్వ మిం
కను దాల్పక మది [1]నంత నిస్త్రపుఁడనే గర్వం బడంగ రణం
బున ము న్నో డియుఁ బూర్వనామమునఁ బెంపుక గర్వముం దాల్చువాఁ
డనఘా సత్సభలందు మెచ్చుఁబడునే హాసాస్పదీభూతుఁ డై 50

వ. నీయాగ్నేయాస్త్రంబున దగ్ధరథుండ నయ్యును గంధర్వమాయ ననేకరత్నవిచి త్రితం బైనరథంబు వడసి యిది మొదలుగాఁ జిత్రరథుండ నయ్యోద నీపరాక్ర మంబునకు మెచ్చితి నీతోడిసఖ్యంబు నా కభిమతం బయినయది నాతపంబునం బడయంబడినచాక్షుషి యనువిద్య నీకిచ్చెద దీనిం దొల్లి మనువువలన సోముండు వడసె సోమునివలన గంధర్వపతి యయినవిశ్వావసుండు వడసె నాతనివలన నేను బడసితి నెవ్వం డేని మూఁడులోకంబులుం జూడ నిచ్చగించు నాతండు దన యిచ్చకుం దగ నివ్విద్య పెంపున సర్వంబునుం జూచు నేము దీననచేసి కాదె మానవులకు విశేషుల మై వేల్పులచేత శాసింపంబడక జీవించెద మిది కాపురుష ప్రాప్తం బై ఫలియింపదు నీవు తాపత్యవంశవర్ధనుండవు మహాపురుషుండవు నీకు సఫలం బగు నీదివ్యవిద్య గొను మిచ్చెద దీనిఁ గొనుసప్పుడు షణ్మాస వ్రతంబు సేయవలయు నీవు నీకు నాగ్నేయాస్త్రం బిచ్చునది మఱి మహాజవ సత్త్వంబులుఁ గామవర్ణంబులుఁ గామగమనంబులు నయిన గంధర్వహయంబుల మీ కేపురకుం జెఱు నూఱుసేసి యిచ్చెద. 51

సీ. వృత్రుపై గీర్వాణవిభుఁడు ముక్త వజ్రంబు వైచిన నది వానివజ్రకఠిన
పటుమస్తకంబునఁ బడి పాతరయమునఁ బదివ్రయ్య లైనఁ దదాభగచయము
క్రమమున బ్రాహ్మణక్షత్రవిట్శూద్రులయందు వేదంబును నాయుధమును
హాలము శుశ్రూషయు నయ్యె వజ్రంబున వాహంబులందు జనంబు నయ్యె
తే. నట్టిజవమున నభిమతం బగుచునున్న, యట్టిహయసమూహంబయ్యె యవనిపతుల
కఖిలభువనముల్ రక్షించునపుడు సకల,సాధనములలో ను త్తమసాధనంబు. 52

వ. అనిన వాని కర్జునుం డి ట్లనియె. 53

ఆ. ఎంతమిత్రు లైన నెన్నండు నొరులచే, విద్యయును [2]జయంబు వి త్తచయము
గొనఁగనొల్లనాకుఁ[3]గూ ర్తేని యనలాస్త్ర,మనఘ నీవు గొనుము హయములిమ్ము.

వ. నీతోడ బద్ధసఖ్యంబుఁ జేసెద మఱి మమ్ముఁ బరమధార్మికులం బరమబ్రహ్మణ్యుల నేమికారణంబున నుదరి పలికి తనిన గంధర్వుం డి ట్లనియె. 55

క. విమలము లయి లోకత్రిత,యమునఁ బ్రవర్తిల్లుమీమహాగుణములు ని

---

1 లజ్జితుండనయితిఁ ...బడంగఁ. 2 శ్రుతంబు; శుభంబు. 3 'ఏని' ఇది కళ. ద్రుత ప్రకృతికముగాఁగూడఁ గొన్నియెడలఁ గానంబడియెడి.

త్యము విందు నారదప్రము,ఖమునీశ్వరసిద్ధసాధ్యగణములవలనన్. 56

క. మేరునగో త్తంసమహీ,భారధురంధరుల మిమ్ముఁ బొండవుల గుణో
దారుల ధీరుల నెఱుఁగని, వా రెవ్వరుఁ గలరె భరతవంశో త్తములన్. 57

వ. ఏను మిమ్ము నెఱింగియు మీకు నగ్నిపరిగ్రహంబును బ్రాహ్మణసంగ్రహంబును
లేమిం జేసి పరుసంబులు పలికితి మఱియును. 58

ఉ. ఇంతులగోష్ఠి నున్న యతఁ డెంతవివేకము గల్గె*నేని య
త్యంతమదాభిభూతుఁ డగు ధర్మ్మవు దప్పు బ్రియం బెఱుంగఁ డే
నెంతవివేకి నయ్యును సహింపక యింతులయొద్దఁ బల్కఁ తిక్
వింతయె కామునశ్క్తి యుడివింపఁగ శక్యమె యెట్టివారికిన్. 59

క. సుర[1]గరుడవిషోరగయ,క్షరాక్షసపిశాచభూతగంధర్వులు నో
పరు ధిక్కరింప బ్రాహ్మణ,పురస్కృతులఁ బుణ్యమతుల భూతలపతులన్. 60

సీ. అనవద్య వేదవేదాంగవిశారదు జపహోమయజ్ఞప్రశస్తు సత్య
వచను విప్రోత్తము వర్ణచతుష్టయసాధనసఖు సదాచారు సూరి
సేవ్యుఁ బురోహితుఁ జేసినభూపతి యేలు నుర్వీతలం బెల్ల నిందుఁ
బరలోకమునఁ బుణ్యపురులలోకంబులు వడయు జయస్వర్గఫలము సూవె

ఆ. రాజ్య మటియు నుర్వరాసురవిరహితుఁ, డయినపతికిఁ గేవలాభిజాత్య
శౌర్యమహిమఁ బడయ సమకూరునయ్య తా,పత్య నిత్యసత్యభాషణుండ. 61

వ. మీరు ధర్మ్మానిలశక్రాశ్వినులవరంబునం బొండురాజునకుం గుంతికిం బుట్టినవారలు
ధర్మ్మవిదులరు వేదవేదాంగధనుర్వేదపారగుం డయినభారద్వాజుశిష్యుల రక్షల
లోకహితులరుం గావునం బురోహితరహితుల రై యుండఁ దగదు. 62

ఆ. పాండుపుత్ర నీవు బ్రహ్మచర్యస్థుండ, వగుటఁ జేసి మన్మథార్తి నన్ను
నొడిచి తెందు రాత్రి యుద్ధంబు నేసి కా,మోపభోగనిరతుఁ డోటు వడఁడె. 63

వ. మఱియుఁ గామప్రవృత్తుం డయ్యును మహీపతి మహీసురవరపురస్సరుఁ డగు
నేని యెల్లయుద్ధంబుల శత్రుల జయించు. 64

ఉ. వేదము వేదియుం గలుగు విప్రవరేణ్యుఁ డగణ్యపుణ్యసం
పాది పురోహితుం డయినఁ బొపము వొందునె భూపతిం బ్రతా
పోదయ కాన మీ దగుగుణోన్నతికిం దగ ధర్మ్మతత్త్వసం
వేదిఁ బురస్కరింపుఁడు పవిత్రచరిత్రు మహీసురోత్తమున్. 65

తే. అనిన వానికి నర్జునుం డనియె మమ్ము, ననఘు తాపత్య్ లని పల్క తతిముదమున
నేము కౌంతేయులము మఱియెట్లు సెప్పుమయ్య తపతి కపత్యాల మైన తెఱఁగు.

---

* ఒండు రెండు ప్రతుల ద్రుతప్రకృతికముగా నున్నది. 1 ఖచరయక్షరాక్షస, గరుడోరగ సిద్ధసాధ్య.

తపతీసంవరణోపాఖ్యానము.

వ. అనిన నర్జునునకు నంగారపర్ణుం డి ట్లనియె. 67

సీ. ఆదిత్యునకుఁ బుత్రి యనఘు సావిత్రికి ననుజ యుత్తమలక్షణామలాంగి
తపతి యక్కన్యక ధవళాయతేక్షణ యౌవనసంప్రాప్త యైన దానిఁ
జూచి యక్కన్యకసురుచిరగుణముల కనుగుణుం డగునిర్మలాభిజాత్యుఁ
బతి నెవ్విధంబునఁ బడయుదునో యని తలఁచుచు నున్న యత్తపనుగుఱిచి
ఆ. భక్తిఁ దపము సేసెఁ బ్రభుఁ డజామిాధనం,దనుఁడు భరతకులుఁడు ధర్మవిదుఁడు
సర్వగుణయుతుండు సంవరణుం డను, వాఁడు కృతజపోపవాసవిధుల. 68

చ. గగనమునందు నెందు నధికప్రభ నేను వెలుంగునట్లు లి
జ్జగతిఁ బ్రసిద్ధుఁడై వెలుఁగుసంవరణుండ మదీయపుత్రికిం
దగుపతి వీని కిచ్చెద ముదంబున నీలలితాంగి నంచు మా
నుగ నెడ నిశ్చయించెఁ దపనుండు దదీయతపఃప్రసన్నుఁ డై. 69

వ. అంత నొక్కనాఁడు సంవరణుండు మృగయావినోదార్థి యయి వనంబునఁ
బరిభ్రమించి యధికక్షుత్పిపాసాపీడితపతితతురంగుం డయి యేకతంబ పాద
చారి యై చని యొక్కపర్వతవనోద్దేశంబునందు. 70

క. కనియె నొకకన్యఁ గోమల, కనకప్రభ నిజశరీరకాంతి సుపాంతం
బున వృక్షలతావలిఁ గాం,చనమయముగఁ జేయుచున్న చంద్రనిభాస్యన్. 71

సంవరణుండు దపతిం జూచి మోహించుట.

వ. కని యనిమిషలోచనుం డయి మనంబున ని ట్లని వితర్కించె. 72

సీ. త్రిభువనలక్ష్మి యేతెంచి యేకాంత మి ట్లేలొకో యున్నది యివ్వనమున
గగనమణిప్రభ గగనంబునందుండి యవనీతలప్రాప్త యయ్యె నొకొ
శంభుండు లావణ్యసద్గుణసముదాయ మింద యిమ్ముగ సంగ్రహించె నొకొ
పొలఁతియంగంబులఁ బొందినభూషణశ్రీ యేమిపుణ్యంబుఁ జేసె నొకొ
ఆ. యమరకన్య యొకొ యక్షకన్యక యొకొ, సిద్ధకన్య యొకొ శ్రీసమృద్ధి
సర్వలక్షణప్రశస్తాంగి యిది దివ్య, కన్య యగు ననంతకాంతివేర్మి. 73

చ. నెఱిగురులుక్ విలోలసితనేత్రయుగంబున నొప్పు లొలుక్వా
తెఱయును దీని[1]యానమునఁ జెల్వి కరంబు మనోహరంబు నా
యెఱిఁగినయంతనుండి సతి నిట్టిలతాలలితాంగిఁ జూచి యే
నెఱుఁగ సురేంద్రకన్యకలు నిట్టిరె రూపవిలాససంపదన్. 74

వ. అని వితర్కించుచు మదనకర్కశమార్గణలక్ష్యీభూతచేతస్కుం డయి తదీయ
గుణమయపాశబద్ధుండునుంబోలెఁ గదలనేరక తన్ని వేశితచేతనుండునుంబోలెఁ

---

1 యానమును.

దన్నెఱుంగక తద్రూపామృతపానంబున ననిమిషత్వంబునం బొందిన తననయ
నంబులు దానియంద నిలిపి యక్కన్యక కిట్లనియె. 75

ఆ. ఎఱుఁగఁ జెప్పు మబల యెవ్వరిదాన వి, ట్లేల యున్నదాన వేకతంబ
క్రూరవనమృగములు గ్రుమ్మరుచున్నయీ, విజనవిషమశైలవిపినభూమి. 76

క. అని పలుకుచున్న నృపనం,దనునకు మఱుమాట యీక తామరసనిభా
నన మేఘుమధ్యసౌదా, మనివోలె నడంగె దృష్టిమార్గము గడపన్. 77

వ. ఇట్లదృశ్య యయినయక్కన్యకం గానక మానవపతి మానరహితుం డయి
మహీతలంబుపయిం బడి విలాపించుచున్న నాతని నభినవయౌవనవిభ్రమో
ద్భాసితు నంగజాకారుం జూచి తపతియుం దానును మదనబాణబాధితయై తన
రూపంబుఁ జూపి మధురవచనంబుల ని ట్లేల మోహగతుండ వయి తని పలికిన
దానికి సంవరణుం డిట్లనియె. 78

చ. ధరణి నతిప్రతాపబలదర్పములన్ విన నేన పెద్ద నె
వ్వరికిని మున్ భయంపడనివాఁడ భయార్తుఁడ నైతి [1]నిప్డు పం
కరుహదళాయతాక్షి దయఁ గావుము నన్ను భవన్నిమిత్తదు
ర్భరతరపంచబాణహతిఁ బంచతఁ బొందక యుండునట్లుగాన్. 79

వ. నన్ను గాంధర్వవివాహంబున వరియింపు మనిన సంవరణునకుఁ దపతి యిట్లనియె.

క. భువనైకదీపకుం డగు, సవితృనకుఁ దనూజ మతియు సావిత్రికి నే
నవరజ నవినయవర్జిత, నవనీశ్వర వినుము తపతి యనుసురకన్యన్. 81

వ. నాయందు నీకుం బ్రీతి గల దేని మదీయజనకు నడుగుము నన్నిచ్చు నింతులకు
స్వాతంత్ర్యంబు లేమి నీ వెఱుంగుదువు గాదె కావున ననవరతజపనియమప్ర ణి
పాతంబుల నాదిత్యు నారాధింపు మని చెప్పి తపతి యాదిత్యమండలంబున కరిగె
నంత సంవరణుండు మూర్ఛాగతుం డయి పడియున్న నాతనియమాత్యుండు
వచ్చి శీతలజలపరిషేచనంబు సేసిన మూర్ఛదేఱి యమ్మహీపతి మహాభక్తి నప్పర్వ
తంబున నుండి సూర్యు నారాధించుచు. 82

చ. ప్రతిహతరాగకోపభయుఁ బంకరుహప్రభవప్రభావు దూ
రితదురితున్ మునీశ్వరవరిష్ఠు వసిష్ఠమహాముని బురో
హితు నతిభక్తితోఁ దలఁచె నిష్ట మెఱింగి వసిష్ఠుఁడున్ సమా
హితమతి నేగుదెంచి కనియెం బ్రభు సంవరణుం బ్రియంబునన్. 83

వ. ఇట్లు దలంచినపండ్రెం డగుదివసంబునకు వచ్చి వసిష్ఠుం డవిరతవ్రతోపవాస
కృశశరీరుం డయి యున్నసంవరణుం జూచి యాతండు తపనసుత యయిన
తపతియందు బద్ధానురాగుం డగుట తనయోగదృష్టి నెఱింగి. 84

---

1 నీవు.

చ. జగదభివంద్యుఁ డాఖ్యణమ సమ్మతి సంవరణ ప్రయోజనం
బొగి నొనరింపఁగా నియుతయోజనముల్ చని లోకలోచనుం
డగుదిననాథు నాతతసహస్రకరుం గని సంస్తుతించె న
త్యగణితవేదమంత్రముల నమ్మునినాథుఁ డతిప్రియంబునన్. 85

వ. సూర్యుండు వసిష్ఠమహాముని నతిగౌరవంబున సంభావించి భవదాగమనప్రయో
జనంబు సెప్పు మనిన వసిష్ఠుం డిట్లనియె. 86

సీ. అలఘుండు పౌరవకులశేఖరుండు సంవరణుఁ డన్వాఁ డనవరతకీర్తి
విదితుండు ధర్మార్థవిదుఁడు నీపుత్రికి నగణితగుణములఁ దగువరుండు
గావున నతనికి దేవిఁగాఁ దపతి నీ పలయుఁ గూఁతులఁ గన్న ఫలము దగిన
వరులకు సద్ధర్మచరితుల కీఁ గాన్పఁ కాదె నావుడు సూర్యుఁ డాదరించి

ఆ. వరుఁడు రాజవంశకరుఁడు సంవరణుండ, యనుగుణుండు దీని కని కరంబు
గారవమున నిచ్చి యాబుషితోడఁ బు, త్తెంచెఁ దపతిఁ గురుకులాంచితునకు. 87

వ. ఇట్లొక్కనిమిషంబున మున్నూటయఱువదినాలుగు యోజనంబులు పఱచు
నాదిత్యరథంబుతో నశ్రమంబున నరిగి తపనదత్త యయిన తపతిం దోడ్కొని
వచ్చి వసిష్ఠుండు విధివంతంబుగా సంవరణునకుం దపతి వివాహంబు సేయించెఁ
గావున మహోత్సులయినపురోహితులం బడసినరాజుల కభీష్టంబులయినశుభంబుల
గుట నిశ్చయంబ యిట్లు సంవరణుండు మహోత్సవంబునం దపతి వివాహం
బయి. 88

క. ఆతరుణియందుఁ జేతో, జాతసుఖప్రీతిఁ దగిలి శైలాటవుల
వీతనృపకార్యధర్మ, వ్రాతుం డయి పదియు రెండు వర్షము లుండెన్. 89

వ. దానంజేసి మహీతలంబున కనావృష్టియయిన నెఱింగి వసిష్ఠుండు శాంతికపౌష్టిక
విధు లొనరించి సంవరణుం దోడ్కొని హస్తిపురంబున కరిగిన నఖిలప్రజకు నను
రాగం బయ్యె ననావృష్టిదోషంబునుం బాసె నంత సంవరణునకుం దపతికిం
దాపత్యం డై కురువంశకరుండు కురుండు పుట్టె నది మొదలుగా మీరును
దాపత్యుల రయితి రని గంధర్వుండు చెప్పిన నర్జునుండు వెండియు ని ట్లనియె.

క. నుతముగ నస్మత్కులభూ, పతులకు [1]నాద్యులకుఁ బుణ్యభాగులకుఁ బురో
హితుఁ డయినవసిష్ఠుమహా, త్మతఁ జెప్పుము వినఁగ వలతు మది నేర్పడఁగాన్. 91

వ. అనిన గంధర్వుం డిట్లనియె. 92

క. ధృతి నెవ్వనినేని పురో, హితుఁ గాఁ బుణ్యమునఁ బడసి యిక్ష్వాకులలో
దితు లైనపతులు రాజ్యశ్రీ, న్నతి నొప్పం జేసి రుర్వి నానాక్రతువుల్. 93

క. బల మతి కామక్రోధం, బులు రెండు జయింపఁబడి తపోవీర్యబలం
బులఁ జేసి చేయునవి ని,చ్చలు నెవ్వని[2]యేనిపాదసంవాహంబుల్. 94

సీ. శమహీనుఁ డైనవిశ్వామిత్రుఁ జేసిన యపకారమునఁ జేసి యాత్మసుతులు

---

1 నార్యు. 2 పాదపాంసు.

యమసదనంబున కరిగిన వారలఁ దనతపోవీర్య[1]సత్త్వములపేర్మిఁ
గ్రమ్మఱఁజంపఁగ శక్తి గలిగియు వేల నయ్యంబుధి గడవనియట్ల ఖాంతుఁ
డయి యెవ్వఁడేని కృతాంతకుఁ గడవంగ నొల్లండ యట్టియత్యుగ్ర తేజుఁ
ఆ. డగు వసిష్ఠమునిమహోత్మతఁ జెప్ప నా, యలవి యయ్య యనిన నవ్వసిష్ఠ
గాధిసుతుల కేమి కారణంబున నిట్టి, వైర మయ్యె నెఱుఁగ వలతు దీని. 95

ఆంగారపర్ణుఁ డర్జునునకు వసిష్ఠమహిమ సెప్పుట.

వ. చెప్పు మని యర్జునుం డడిగిన గంధర్వుం డిట్లని చెప్పెఁ దొల్లి కన్యాకుబ్జంబున
గాధిపుత్త్రుండు విశ్వామిత్రుం డనురాజు నిరమిత్రంబుగా ధాత్రి నేలుచు నొక్క-
నాఁడు మృగయార్థం బరిగి యపారబలసమేతుం డయి ఘోరారణ్యంబునం
గ్రమ్మరి పడి వడి కడు డస్సి వసిష్ఠునాశ్రమంబాశ్రయించిన నమ్మునివరుండు విశ్వా
మిత్రు నతిప్రీతిం బూజించి వానికిని వానిసేనకు నభిమతంబు లైనయాహారం
బులు గురియ నందిని యనుతనహోమధేనువుం బంచిన నదియు. 96

క. ఘృతనదులును నోదనపర్వతములు దధికుల్యములు నవారితరసపూ
రితబహువిధౌపదంశో,న్నతపుంజంబులును దత్క్షణంబునఁ గురిసెన్. 97

వ. ఇట్లు చతుర్విధాహారంబుల నందఱుం దృప్తులం జేసి యున్న యానందినిం జూచి
విశ్వామిత్రుండు విస్మితుం డయి యాత్మగతంబున

మ. మృదురోమములును శంకునిభకర్ణముల్ మెత్తనివలుఁద
పొదుఁగును నిడుదచన్నులును గుఱుచలై పొలుచుకొమ్ములును
సదమలశరదిందుశంఖనిభ మైనచాయయుఁ గలుగు
మొద విది నిధి సేరినట్లు సేరె నిమ్మునికిఁ బుణ్యమున. 99

వ. అని పెద్దయుం బ్రొద్దు చింతించి తత్పరిగ్రహకుతూహలహృదయుండయి విశ్వా
మిత్రుండు వసిష్ఠున కిట్లనియె. 100

తే. దీనికంటెను నొప్పెడివాని నొక్క, లక్ష మొదవుల నిచ్చెద నక్షయముగ
రాజ్య మయిన నిచ్చెద జగత్పూజ్య నాకు, నిమ్ము నీహోమధేనువు నెమ్మితోడ. 101

చ అనిన వసిష్ఠుఁ డిట్లనియె నంతధనంబును నట్టిరాజ్యముం
గొన నగునయ్య యిచ్చిడిపికుట్టికి నీ కిది యేల యేను దీ
నన పితృదేవతాతిథిజనంబులఁ దృప్తులఁ జేయు చుండుదుఁ
జననుత దీనిఁ బ్రోచుటయె చాలుఁ దపస్వుల కేల సంపదల్. 102

వ. దీనినొరుల కీఁ గా దనిన నలిగి విశ్వామిత్రుండు నేను క్షత్త్రియుండ నిగ్రహాను
గ్రహసమర్థుండ నీవు బ్రాహ్మణుండవు ఖాంతుండ వేమి సేయనోపుదు దీనికి లక్ష
మొదవుల నీఁబోయిన నొల్లవ యిమ్మొదవు నవశ్యంబును బలిమినైనం బరిగ్ర
హింతు ననినం దినిం బట్టికొనఁ బంచినం బలుకక వసిష్ఠుండు చూచుచుండె. 103

---

1 మంత్ర.

ఆ. పరులవలన బాధ వొరయ కుండఁగ సాధు,జనులధనము గాచుజనవిభుండు
కరుణ దప్పి తాన హరియించువాఁ డగు,నేని సాధులోక మేమి సేయు. 104

వ. ఇట్లు విశ్వామిత్రుండు వసిష్ఠహోమధేనువుం బట్టికొనఁ బంచిన నది పట్టీక జనులవలనికి శాదండతాడనంబులం బీడింపంబడి యఱచుచు వసిష్ఠునొద్దకు వచ్చి యిట్లనియె. 105

క. న న్నేల యుపేక్షించితి, రిన్నరుల కధర్మపరుల కిచ్చితిరే వి
ద్వన్నాథ యిదియు ధర్మమె, యన్నను విని పలుక కుండె నమ్మునియంతన్. 106

వ. తదీయాభిప్రాయం బెఱింగి నందినియుఁ దనవత్సంబుఁ బట్టికొన వచ్చినజనుల కలిగి చిందఱఁ రేఁగి నిదాఘసమయమధ్యందినదినకరమూర్తియుంబోలె దుర్నిరీక్ష్య యయి యంగవిక్షేపంబున నంగారవృష్టిఁ గురియుచు వాలంబున శబరులను శకృన్మూత్రంబుల శకయవనపౌండ్రపుళిందద్రవిళసింహళులను ఫేనంబున దరదబర్బరులను బుట్టించిన. 107

క. నలిరేఁగి కలఁగి తద్బల,ములు విశ్వామిత్రసైన్యముల కేనుమడుం
గులుపెరిఁగి మూఁడుయోజన,ములువాఱఁగనెగిచె నొక్కమొగిఁ బ్రతిబలమున్.

వ. అట్టిబ్రహ్మతేజోజనితం బయినప్రభావంబుఁ జూచి విశ్వామిత్రుండు విలక్షముఖుండై క్షత్రబలంబు నిందించి యెల్లబలంబులకు మిక్కిలి తపోబలంబ యని. 109

చ. పొలు పగురాజ్యసంపదుపభోగము లెల్లఁ దృణంబుగా మదిం
దలఁచి విరక్తుఁ డై విడిచి దారుణశైలవనాంతరంబులక్
వెలయఁ దపంబు సేసి గుణవిశ్రుతుఁ డై పడసెక్ మహాతపో
బలమున సర్వసంపదలు బ్రహ్మఋషిత్వము దివ్యశక్తియున్. 110

వ. ఆవిశ్వామిత్రుం డిక్ష్వాకుకులసంభవుం డైనకల్మాషపాదుం డనురాజునకు యాజకత్వం బపేక్షించి తత్పురోహితుం డయినవసిష్ఠుతో బద్ధవైరుండయి తదపకారంబు రోయుచున్నంత నొక్కనాఁడు కల్మాషపాదుండు వేఁటపోయి రమ్యారణ్యభ్రమణఖిన్నుం డయి విశ్రమార్థంబు వసిష్ఠాశ్రమంబునకుం జనువాఁడు దన కభిముఖుం డయి వచ్చువాని వసిష్ఠపుత్రుం బుత్రశతాగ్రజు నధికతపశ్శక్తి యుక్తు శక్తి యనుమహాముని గని తెరువు దొలంగు మని రాజాభిమానంబున మెచ్చక పలికిన నమ్మునివరుం డిట్లనియె. 111

ఆ. ఎట్టిరాజులును మహీసురోత్తము లెదు, రరుగుదెంచునప్పు డధికభక్తి
[1]నెరఁగి ప్రియము వలికి తెరు విత్తు రిట్టిద, ధర్మ మీవు దీని దలఁప వెట్టి. 112

శక్తిమహాముని కల్మాషపాదుని శపియించుట.

వ. ఏను ధర్మపథంబున నున్న వాఁడ నేల తొలంగుదు ననిన నలిగి కల్మాషపాదుండు దనచేతికశకోల నమ్మునీంద్రుని ప్రేసిన నవమానితుండయి కోపాపణితనయనం

1 దివిరి; దెరలి.

బుల నతనిం జూచి నీవు రాక్షసాకారంబున నకారణంబ నాకు నికారంబు సేసితి
కావున రాక్షసుండ వయి మనుష్యపిశితంబ యశనంబుగా నుండు మని శాపం
బిచ్చినఁ గల్మాషపాదుం డమ్మహాముని వసిష్ఠతనయుంగా నెఱింగి నాకు శాప
వ్యసాయంబు ప్రసాదింప వలయు నని ప్రార్థించుచున్న సచ్ఛోటికి విశ్వా
మిత్రుండు వచ్చి వారలు ద న్నెఱుంగకుండ నంతర్ధాతుం డయి కల్మాషపాదు
నంతర్గతుం డయి యుండ నొక్కరక్కసుం గింకరుం డనువానిం బంచిన వాఁడు
విశ్వామిత్రునాదేశంబునను శక్తిశాపంబుననుంజేసి కల్మాషపాదునంతరాత్మ
నావేశించి యున్నంత. 113

తే. రాక్షసావిష్టుఁ డైనట్టి రాజ్యలీల, విడిచి త న్నెఱుంగక తదావేశరహితుఁ
డైనయప్పుడు రాజ్యకార్యంబులందు, బద్ధబుద్ధి యై కల్మాషపాదుఁ డుండె. 114

వ. ఆకల్మాషపాదు నొక్కనాఁ డొక్క బ్రాహ్మణుం డధికతీర్థార్థుం డయి వచ్చి
సమాంసం బయినభోజనం బడిగిన నిచ్చి పోయి వాఁ డంతఃపురంబుననుండి మఱచి
యర్ధరాత్రంబునప్పుడు దలంచి దనభానసంబువానిం బిలిచి యే నొక్క బ్రాహ్మణు
నకుం గుడువ నిచ్చి పచ్చి మఱచి యుండితిం జెచ్చెర నవ్విప్రునకు మాంసం
బుతోఁ గుడువం బెట్టు మని పంచిన వాఁడు నింతప్రొద్దు మాంసంబు వడయనేర
ననిన నప్పుడు రాక్షసాధిష్ఠితుం డగుటంజేసి మనుష్యమాంసంబుతో నయినం
గుడువంబెట్టు మనిన సూపకారుండు వధ్యస్థానంబునకుం జని మనుష్యమాంసంబు
దెచ్చి యిమ్ముగా వండి పెట్టిన నవ్విప్రుండు దనదివ్యదృష్టిం జూచి దాని మానవ
మాంసంబుగా నెఱింగి కడు నలిగి. 115

క. తివిరి యభోజ్యం బగుమా,నవమాంసముతోడ భోజనము పెట్టినవాఁ
డవు నీవు మనుష్యాదుఁడ, వవు మని వాఁ డిచ్చె శాప మన్నరపతికిన్. 116

వ. ఇట్లు బ్రాహ్మణశాపంబునం గల్మాషపాదుండు మానుషభావంబు విడిచి రాక్ష
సుండై శక్తియొద్ద వచ్చి నీకారణంబున నిట్టిశాపవ్యాపారంబు సంభవించె దీని
ఫలంబు ముందఱి నీవ యనుభవింపు మని శక్తి నపగతప్రాణుం జేసి విశ్వామిత్రు
చేతఁ బ్రచోదితుం డయి పదంపడి వసిష్ఠపుత్రుల నందఱి వధియించిన. 117

తే. సుతుల రాక్షసనిహతులఁజూచి పరమ, యోగధరుఁడయ్యుఁ బుత్రవియోగశోక
భరము దాల్చె వసిష్ఠుం డపారభూరి, ధరణిభరము [1]నగేంద్రుండు దాల్చునట్లు. 118

చ. అమిత[2]వివృద్ధశోకవివశాత్మకుఁ డై మది నాత్మఘాతదో
షమును దలంప కెంతయు[3]విషాదమునన్ బలవద్ధవాగ్ని మ
ధ్యము వడిఁ జొచ్చినన్ బృహదుదగ్రశిఖానల మాక్షణంబ యు
ష్ణము చెడి శీత మయ్యె మునినాథున కుగ్రతపంబు పెంపునన్. 119

---

1 నాగేంద్రుండు; ఖగేంద్రుండు. 2 తనూజ. 3 నసహ్యమునన్.

ఉ. పంబినశోకభారమునఁ బ్రాణవిమోక్షముఁ గోరి కంఠదే
శంబున రాయి గట్టికొని సన్మునినాథుఁడు నిశ్చితాత్ముఁ డై
యంబుధిఁ జొచ్చినం గడు భయంపడి [1]వార్ధి లసత్తరంగహా
స్తంబుల నెత్తి పెట్టుఁ [2]దనసైకతతీరముఁ జేర నమ్మునిన్. 120

చ. సుతశతవర్జితాశ్రమము చూడఁగ నోపక మేరుపర్వతో
న్నతపృథుశృంగ మెక్కి పడినన్ ముని వల్లభుదేహబంధ మ
ఱుత మయి తూలసంచయనికాశత నొప్పె ననంతసంతత
వ్రతనియమప్రభావు లగువారలఁ బొందునె దేహదుఃఖముల్. 121

మధ్యాక్కర. వదలక మరణార్థి యగుచు మునినాథవరుఁడు దా నొక్క
నది నుదగ్రగ్రాహవతిఁ బ్రవేశించినను మునినంట
నది యోడి శతవిధంబులఁ బరిద్రుత యయి స్థలం బయిన
నది యాది గాఁగ శతద్రునామ యై యన్నది యొప్పె. 122

మధ్యాక్కర. ఘనపాకము[3]లఁజేసి యొల్లయంగముల్ గలయ బంధించి
కొని యొక్కనదిఁ జొచ్చి మునిఁగినను వంతఁ గూరి యన్నదియుఁ
దనదివ్యశక్తి నప్పాశము[4]ల విడిచి తన్మునినాథుఁ
బనుగొనఁ దీరంబు చేరఁ బెట్టి విపాశ నాఁ బరఁగె. 123

వ. ఇట్లు పెక్కువిధంబుల శరీరపరిత్యాగంబునందుఁ గృతనిశ్చయుం డయ్యును
నప్రాప్తమరణుం డయి వసిష్ఠుండు నిజాశ్రమంబునకు వచ్చువాఁడు దన
పిఱుంద వచ్చుకొండలి నదృశ్యంతి యనుదాని శక్తిభార్య నప్పు డెఱింగి దాని
యుదరంబుననుండి షడంగాలంకృతవేదధ్వని గరంబు మధురం బై వీతెంచిన
విని విస్మితుం డయి. 124

తే. శక్తిచదువునుబోలె సువ్యక్త మగుచు, వీనులకు నిది యమృతోపమాన మయ్యె
వేదనాదంబు దీనిపుణ్యోదరమున, నున్నవాఁడు సుతుండు విద్వన్ను తుండు. 125

వ. అనవరతవేదాధ్యయనశీలుం డయినశక్తిచదువు వినుచుం బండ్రెండేఁడులు గర్భంబు
నుండి సకలవేదంబులు ధరియించినవా డీపౌత్రముఖంబు చూచి యేను గృతా
ర్థుండ నగుదు నని వసిష్ఠుండు మరణవ్యవసాయనివృత్తుండై నిజాశ్రమంబున
నుండునంత నొక్కనాఁడు రాక్షసరూపధరుండై రౌద్రాకారంబున వచ్చు కల్మాష
పాదుం జూచి యదృశ్యంతి వెఱచిన దాని నోడ కుండు మని మునివరుండు
హుంకారంబున రాక్షసు వారించి వానిపయి మంత్రపూతంబు లైన కమండలు
జలం[5]బు లొలికిన. 126

---

1 వార్ధితర త్తరంగ; వారిధిత త్తరంగ. 2 నుచితస్థితి. 3 లను సర్వాంగములు దాన కదియ. 4 లుడిచి. 5 ములు చిలికిన.

వసిష్ఠువలనఁ గల్మాషపాదుండు శాపవిముక్తిఁ బొందుట.

క. [1]భూపాథముండు బ్రాహ్మణ, శాపంబునఁ బదియు రెండుసంవత్సరముల్
పాపమతి నుండి రాక్షస, రూపము చెడి యపుడు మనుజరూపముఁ దాల్చెన్. 127

వ. ఇట్లు శాపవిముక్తుం డై కల్మాషపాదుండు వసిష్ఠునకు నమస్కరించి ముకుళిత కరకమలుం డై మునీంద్రా నీప్రసాదంబున శాపంబువలనం బాసి కృతార్థుండనయితి ననిన వానికి వసిష్ఠుం డిట్లనియె. 128

చ. గుణముల నొప్పి బ్రాహ్మణులకుం గడు భక్తుఁడ వై సమస్తధా
రుణిప్రజ[2]గూర్పఁగా విగతరోషుఁడ వై సుఖ ముండు మింక బ్రా
హ్మణుల కవజ్ఞ [3]సేయక శమత్వము చేకొను మింద్రుఁ డైన బ్రా
హ్మణుల కవజ్ఞ సేసి యవమానముఁ బొందుఁ బ్రతాపహీనుఁ డై. 129

వ. అని కఱపిన నట్ల చేయుదు నని యమ్మహీపతి వసిష్ఠుం దోడ్కొని యయోధ్యా పురంబున కరిగి సకలప్రజానురాగకరుం డయి యమ్మునివరు నతిభక్తిం బూజించుచుఁ దొల్లి రాక్షసుం డయి మదయంతీసహితంబు వనంబునం గ్రుమ్మరియొడి కాలం బొక్కబ్రాహ్మణమిథునంబు ఋతుకాలప్రవృత్తి నున్నం గని యాఁకంటి పెల్లున నందు బ్రాహ్మణుం బట్టికొని భక్షించిన నతిదుఃఖిత యై యాబ్రాహ్మణభార్య పరమపతివ్రత యాంగిరసి యనునది పురుషవియోగంబునం బుత్రార్థం బయిననిజప్రయత్నంబు విఫలం బగుటకు శోకించి వనితాసంభోగంబున నీవును నాపురుషునట్ల పంచత్వంబునుం బొందు మని శాపం బిచ్చి వసిష్ఠువలన నీకుఁ బుత్రలాభం బగు నని చెప్పి యగ్నిప్రవేశంబు సేసినం బదంపడి దీని నంతయు మదయంతివలన నెఱింగినవాఁ డై తనకుఁ బుత్రోత్పాదన సామర్థ్యంబు లేమిం దలంచి కల్మాషపాదుండు పుత్రార్థి యయి వసిష్ఠున కిట్లనియె. 130

క. మనుకులపవిత్రుఁ బుత్రకు, ననసన్నిభు నాకుఁ బడయు[4]మే నెట్లయినన్
మునినాథ నీప్రసాదం, బునఁ బితరులవలన ఋణవిముక్తుఁడ నగుదున్. 131

వ అని తనభార్య యైనమదయంతి యనుదానిని ఋతుమతి సమర్పించిన నదియు వసిష్ఠుప్రసాదంబున గర్భిణియయి పండ్రెండేఁడులు గర్భంబు మోచి వేసరి యొక్కయశ్మశకలంబున నుదరభేదనంబుఁ జేసిన నశ్మకుం డనురాజర్షి పుట్టె నటయదృశ్యంతికిం బరాశరుం డుదయించి వసిష్ఠనిర్మితజాతకర్మాదికుం డయి పెరుఁగుచు నొక్కనాఁడు రాక్షసభక్షణంబునం దనజనకుపంచత్వంబు దల్లివలన విని కోపదహనదందహ్యమానహృదయుం డయి తపోమహత్త్వంబున నఖిలలోక సంహారంబు సేయుదు నని యున్న మనుమని వారించి వసిష్ఠుం డిట్లనియె. 132

---

1 భూపాలవరుఁడు; భూపోత్తముండు. 2 కొప్పుగా; గొల్వఁగా; బ్రోచుచుఁ. 3 సేయకు సమత్వము. 4 నే మె ట్ల; మే న ట్ల.

సీ. వినవయ్య కృతవీర్యుఁ డనుజనపతి దొల్లి భృగువంశయాజ్యుఁడై పెక్కు క్రతువు
లొనరించి యగణితధనదానముల వారిఁ దృప్తులఁ గావించి దివికిఁ జనిన
నతనివంశమునవా రతిధనలుబ్ధు లై కృతవీర్యధన మెల్లఁ గ్లేపి సేసి
కొని డాఁచియున్న వా రని భార్గవుల నెల్లఁ బలికిన భార్గవుల్ భయము వొంది
తే కొంద అర్థము వారిక కూర్చి యిచ్చి, రవనిసురవంశ్యులకు నిచ్చి రందుఁ గొంద
ఱెవ్వరికి నీక తమతమయిండ్లఁ బాఁతి,కొని సుఖంబుండి రథము లై కొంద అందు.

వ. అంత నాక్షత్రియు లొక్కభార్గవునియిల్లు గ్రొచ్చి యనంతం బయినయర్థంబుం గని యలిగి రాజధనవంచకు లైరని భార్గవుల నెల్ల నిగ్రహించి గర్భంబుల నున్న యర్భకులు మొదలుగా వధియించిన వెఱచి భార్గవులభార్య లెల్ల హిమవంతంబునకుం బాఱిన నం దొక్కభృగుపత్ని భయంపడి తనయూరుదేశంబున గర్భంబు ధరియించిన నెఱిఁగి క్షత్రియులు దాని భేదింప సమకట్టి వచ్చిన నంతకు ముందఱి. 134

క. భువనోపప్లవసమయో,ద్భవభానునిభప్రభావిభాసితుఁ డయి భా
ర్గవుఁ డూరుదేశమున ను,ద్భవించె మహిం వెలుఁగుచుండఁ బ్రభుఁ డౌర్వుఁ డనన్.

మ. అమితౌజుం డగువానిఁ జూచి కృతవీర్యమ్మాన్యజక్షత్రియా
ధము లెల్లఁ హతదృష్టు లై కృపణతం దత్పర్వతారణ్యదే
శములం గ్రుమ్మరు చుండి రంధు లయి నిశ్శంకం బతిక్రూరక
ర్మములం దుద్యతు లైనవారికి నశర్మప్రాప్తి గా కుండునే. 136

వ. అ ట్లాక్షత్రియు లందఱు భృగుపత్నియొద్దకు వచ్చి మాకు దృష్టిదానంబుఁ బ్రసాదింప వలయు ననిన వేఁడిన నది వారల కిట్లనియె. 137

మథ్యాక్కర. ఏను మీదృష్టులు గొన్నదానఁ గా నిక్కుమారుండు
భానుతేజుండు మీచేఁ దనగురులు పరిభూతు లయిన
దానికి నలిగి మీపాపబుద్ధికిఁ దగ నిట్లు సేసె
వీని మీ రెఱుఁగరె భార్గవకులము వెలిఁగించువాని 138

వ. ఇక్కుమారుండు నూఱుసంవత్సరంబులు నాయూరుగర్భంబున నుండి సకల వేద వేదాంగంబులు నేర్చినవాఁడు మహాతపోనిధి మీకుం గరుణించు నితనిం బ్రార్థింపుం డనిన నాక్షత్రియులు నతిభక్తు లై యూర్వుం బ్రార్థించి తత్ప్రసాదం బున దృష్టులు వడసి చని రంత నౌర్వుండు దనపితృబంధుజను లెల్ల నొక్కటం బరలోకగతు లగుటకు దుఃఖించి సకలలోకప్రళయార్థంబుగా ఘోరతపంబు సేయం దొడంగిన 139

చ. అతనితపంబుపెంపునఁ జరాచరసంభృత మైన విష్టప
త్రితయము భీతిఁ బొందిన ధృతిం బితృలోకనివాసు లైనత

త్పితృవరు లెల్ల వచ్చి కడుఁ బ్రీతి నపాకృతగర్వ్ నౌర్వ్ న
ప్రతిమతపోవిభాసిఁ గని పల్కిరి తద్దయు శాంతచిత్తు లై. 140

పితృదేవత లౌర్వుని శాంతచిత్తునిఁ జేయుట.

వ. అయ్యా నీతపోమహత్త్వంబుఁ జూచి లోకంబు లెల్ల భయంపడియెడు లోకానుగ్రహంబుగా నీరోషంబు విడువుము మే మసమర్థులమై ఋత్త్రియులచేత వధియింపంబడినవారము గాము ధనలుబ్ధుల మయి ధనంబు దాఁచినవారము గాము ధనము వలసినం గుబేరుండు దాన మాకుఁ దెచ్చి యిచ్చుం దపోమహత్త్వంబున మాకు నాయువు గడుం బెద్ద యైన నిర్వేదించి మనుష్యలోకంబున నుండ నొల్లక యాత్మఘాతంబునం బుణ్యలోకంబులు లేమింజేసి దానిం బరిహరించి యాఋత్త్రియులతో వైరం బమర్చికొని తన్నిమిత్తంబున దేహంబులు విడిచితిమి భార్గవుల తేజంబు నొరులు పరిభవింప నోపుదురె కావున నీవు దీనికింగా సర్వజనోపద్రవంబు సేయ వలవ దిది మా కభీష్టం బనిన నౌర్వుండు వారల కిట్లనియె. 141

మత్తకోకిలము. మానితం బగునాతపోమహిమం ద్రిలోకపరాభవం
బేను జేయఁగఁ బూని చేసితి నిట్టి దొక్క ప్రతిజ్ఞ ముఖ్
దీని నెట్టులు గ్రమ్మఁజేంతు మదీయభాషిత మెన్నఁడు
న్నేని మోఘము గాదు దిగ్ధరణీరవీందు లెఱుంగఁగాన్. 142

క. మతి మఱచి యని స్తీర్ణ, ప్రతిజ్ఞుఁ డగువానికోపపటుదహన మని
ర్గత మయి వడి నరణిసము, త్థితదహనమ పోలె నాత్మదేహము నేర్చున్. 143

క. అలయక నిమిత్తజం బగు, నలుకను ఋమియించి శాంతుఁ డగుపురుషుం డి
మ్ముల రక్షింపఁగ నోపునె, పొలుపుగ ధర్మార్థకామములు సమములుగాన్. 144

తే. పాపులై ఋత్త్రియాధములో భార్గవులకు, నట్లు హింసగావించునాఁ డార్తనాద
మూరుగర్భగతుండ నై యుండి వినిన, నాఁడ కోప మసహ్యమై నన్నుఁ బొండె.

తే. ఎఱుక గలఁడేని మఱి శక్తుఁడేని[1]యన్యు,లన్యులకు హింసగావించునపుడదానిఁ
బూని వారింప కున్న నప్పురుషుఁ డేగు, హింస సేసినవారలయేగుగతికి. 146

వ. కావున లోకంబులయందు సామర్థ్యంబుగలిగి పాపప్రతిషేధంబు సేయనివారలనుద్దేశించి యలిగితి నేనును మీవచనం బతిక్రమింప నోడుదు సకలలోకదహనోద్యతం బయిన నాకోపబహ్నంబు నిగృహీతం బయిన నన్న దహించు నేమి సేయువాఁడ మీరు సర్వలోకహితులగు నాకును లోకంబులకును హితం బగునట్లుగా నుపదేశింపుఁ డనిన నౌర్వునకుం బితరు లిట్లనిరి. 147

ఆ జలములంద యుండు సర్వ[2]లోకంబులు, గాన నీమహోగ్రకలుషవహ్ని
జలధిలోన విడిచి సత్యప్రతిజ్ఞుండ, వగుము జలధిజలము నది [3]దహించు. 148

---

1 క్రూరు. ('ఏని' కళయు, ద్రుతప్రకృతికముగా నున్నది.) 2 సత్త్వంబు. 3 వహించు.

వ. అనిన నౌర్వుండు పితృదేవతాదేశంబునఁ దనకోపానలంబు సముద్రంబులో వైచిన నది యశ్వాస్యానలంబు నా నశ్వముఖంబున నబ్ధిజలంబుల ద్రావుచుండు నిది వేదంబులయందు వినంబడియెడుకథ గావున నీవును నౌర్వునట్లు ధర్మవిదుండవు భువనపరిభావి యైనయీక్రోధంబు విడువుమనిన వసిష్ఠువచనంబునం బరాశరుండు గోపం బుపసంహరించి రాక్షసవినాశార్థంబుగా సత్త్రయాగంబు సేయం గడంగిన. 149

తే. శక్తి రాక్షసనిహతుఁడై చనిన శోక,దహనహతుఁ డై వసిష్ఠుండు దానిఁ దలఁచి
కడుఁ బ్రశాంతాత్ముఁడయ్యె రాక్షసవినాశ,[1] మొలసిమనుమనివారింపకుండెనంత.

క. ఘోరాకారులు కృతహా,హారవులు సబాలవృద్ధు లయి పడిరి దురా
చారులు రాక్షసులు మునిఁ, ప్రారబ్ధాధ్వరసమిద్ధపావకశిఖలన్. 151

వ. ఇట్లు పరాశరుండు గావించుసత్త్రియాగంబున నైనరాక్షసకులప్రళయంబుఁజూచి పులస్త్యపులహక్రతువులు మహాముసిసంఘంబులతో వసిష్ఠాశ్రమంబునకు వచ్చి.

క. అగ్ని హతిఁ జేసి మానవ, భుగ్ని వహాము మరణబాధఁ బొందించుచు మూఁ
డగ్నులయొద్దను నాలవ, యగ్ని యనఁ వెలుఁగుచున్న యమ్మునినాథున్. 153

క. పరమతపోనిలయు దినే,శ్వరదీప్తిసహస్రతేజు శాక్తేయుఁ బరా
శరుఁ గని యందఱుఁ బ్రార్థిం,చిరి రాక్షసమారణంబు [2]నేయకు మనుచున్. 154

వ. పరాశరుండును బులస్త్యాదిమహాముని ప్రార్థితుం డై రాక్షస సత్త్రయాగం బుపసంహరించి తన్ని యోగంబున నయ్యగ్ని హిమవదుత్తరపార్శ్వంబున వైచిన నదియును [3]బర్వంబుల నందు వృక్షులతాగుల్మ శిలాభక్షణంబు సేయు చుండెనని యిట్లు గంధర్వుండు తాపత్యవసిష్ఠోపాఖ్యానంబు చెప్పిన విని యర్జునుండు వాని కిట్లనియె. 155

ఉ. మాకు నతిప్రియుండవు సమస్తనిదుండవు చెప్పు మయ్య యీ
లోకములోనివర్తనములుం దగువారి నెఱుంగు దెవ్వనిం
బ్రాకటధర్మతత్త్వవిదు బ్రాహ్మణముఖ్యుఁ బురోహితుండుగాఁ
జేకొనువార మట్టిబుధసేవితుఁ గానఁగ మాకు [4]నెం దగున్. 156

వ. అనిన గంధర్వుండు పెద్దయుంబ్రొద్దు విచారించి యిచ్చోటికిం గుఱుంగట నుత్కచం బనుపుణ్యతీర్థంబునం దపంబుసేయు చున్న వాని ధౌమ్యుం డను బ్రాహ్మణునిఁ బురోహితుఁగాఁ బ్రార్థింపుం డమ్మహాత్ముండు మీకుఁ బురోహితుం డైన సర్వార్థసిద్ధి యగు ననిన సంతసిల్లి వానికి నాగ్నేయాస్త్రంబు విధ్యుక్తంబుగా నిచ్చి మాకు నీ యిచ్చినహాయంబుల నీయంద సంగ్రహించి యుండుము ప్రయోజ

---

1 మొనసి; మొనర; 2 సేయక యుండఁ. 3 పర్వతంబులందు...వృక్షరాక్షసశిలా. 4 నీఁ దగుఁ.

నంబు గలనాఁడు గొనిపోయెద మని గంధర్వు వీడొక్కని పాండవులు భాగీరథి
ను త్తరించి యుత్కచం బనుపుణ్యతీర్థంబున కరిగి యందు. 157

పాండవులు ధౌమ్యునిఁ బురోహితుఁగా వరియించుట.

ఉ. వీతసమస్తదోషుఁ డయి వేడ్కఁ దపం బొనరించు చున్న వి
ఖ్యాతుఁ బురోహితప్రవరుఁ గా వరియించిరి భక్తితో జగ
త్ప్రాతచరిత్రు సాధుజనపూజితు ధార్మికు ధౌమ్య దేవల
భ్రాతృవరుఁ మహోత్సహితభాషణు భూసురవంశభూషణున్. 158

వ. ధౌమ్యుండును వారి నతిప్రీతిం బూజించి పురోహితత్వంబుం బరిగ్రహించె నట్లు
తేజోవచోరూపబుద్ధివిభవంబుల బృహస్పతిసదృశుం డై వేదవేదాంగవిదుం డైన
ధౌమ్యుం బురోహితుంగాఁ బడసి పాండునందను లశేషమహీరాజ్యంబు వడసి
నంతియ సంతసిల్లి తత్కృతస్వస్త్యయను లయి జననీసహితంబు దక్షిణపాంచా
లంబున కరుగువారు ముందఱ ద్రుపదుపురంబునకుఁ బోయెడు బ్రాహ్మణులం గని
మీ రెందులకుం బోయెద రని యడిగిన వా రి ట్లనిరి. 159

సీ. యజ్ఞసేనప్రభుయజ్ఞమహావేదిఁ గవచశరాసనఖడ్గబాణ
రథయుక్తుఁ డై మహారథుఁడు ధృష్టద్యుమ్నుఁ డన నుదయించిన నతనితోడ
నొక్కటఁ [1]బుట్టిన యక్కన్యకను గృష్ణ నసితోత్పలశ్యామలామలాంగి
మెఱిపునుంబోలెను వఱలునుత్పలగంధి బంధురతనుసౌరభంబు గలుగు

ఆ. దాని ద్రుపదరాజతనయఁ దదీయస్వయంవరోత్సవంబునపుడు సూడఁ
గనిన వారు దృష్టు గనినఫలం బెల్లఁ, గనినవారు పరమకౌతుకమున. 160

వ. అట్టి మహోత్సవంబు చూడ ద్రుపదుపురంబునకుం బోయెద మందులకు నుత్సవ
దర్శనోత్సుకులై దర్శనీయులుం దరుణులును నపారభూరిదక్షిణయజ్ఞకరులును
ననేకశస్త్రాస్త్రవిదులును నయిననానాదేశాధిపతులు నింతకుఁ జనుదెంతు
రనంతధనంబును బ్రాహ్మణులకు వా రిత్తు రట్టె మీరును వారిం జూడ వచ్చెద
రేని యొక్కటఁ బోదము రండు. 161

క. మీయం [2]దీకృష్ణు నుదం,సాయతభుజుఁ జూచి తాన హర్షముతోడం
దోయజముఖి వరియించును, మాయెఱిఁగిన[3] కార్య మిది సమంజసబుద్ధిన్. 162

వ. అని మాటలాడుచు వచ్చుబ్రాహ్మణుల[4]తోడఁ బాండవులు ద్రుపదుపురంబున
కరుగువా రెదుర. 163

క. కృష్ణమృగాజినధరుఁ దరు,ణోష్ణద్యుతితేజుఁ బంకజోద్భవసదృశుం

---

1 గృష్ణ నా నుదయించె నక్కన్య; బుట్టినయకృష్ణ యనుకన్య. 2 దీకృష్ణుని న, త్యా (దా, నా) యతి (దుఁ గృష్ణవర్ణుఁ, హాయత)...న, త్తోయజముఖి. 3 మార్గ మిది. 4 తోడం గలసి పాండవులు కతిపయదినంబు లరుగుచు బ్రాహ్మణవేషధారు లై ద్రుపదుపురంబున.

గృష్ణద్వైపాయను గత, తృష్ణామయుఁ [1]గాంచి రరుగుదెంచుమహాత్మున్. 164

వ. కని వినయమ్మున నమ్మునీంద్రునకు నందఱు నమస్కరించి కృతాంజలు లై యున్న వారికి హృదయానందంబుగా సత్యవతీనందనుం డాగామిశుభంబు [2]లా వేదించి చనినఁ బాండవులును గతిపయదినంబులకు ద్రుపదపురంబు సొచ్చి నాలుగుసముద్రంబులుంబోలె ఘూర్ణిల్లి మ్రోయుచుం బురంబునాలుగుదిక్కుల విడిసి యున్న నానాదేశాగతమహీనాథులబహువిధస్కంధావారంబులఁ జూచుచుం జని యొక్క-
కుంభకారగృహంబున విడిసి త మ్మెవ్వరు నెఱుంగ కుండ బ్రాహ్మణ[3]వృత్తి నుండు
నంతఁ బాంచాలపతి పార్థునకుఁ గూఁతు నీ సమకట్టి పాండవుల నన్వేషించి
యెందునుం గానక. 165

సీ. వైహాయసం బైనవర[4]మత్స్యయంత్రంబు నివ్వెల్లు మోపెట్టి యెవ్వఁ డేను
శరముల నేయు నశ్రమమున నతఁడ నాతనయకు వరుఁ డగు ధర్మయు క్తి
నని చాటఁ బంచిన [5]నాఘూషణము విని యుర్వీశులెల్ల నొండొరులఁ గడవఁ
గడువేడ్కఁ దొడి పూసికట్టి విభూతితోఁ దమతమచిహ్నముల్ దనరి యెఱుక
ఆ. పడఁగ వేఱువేఱ పన్ని భూతలము గ్ర, క్కదల సైన్యపాదఘట్టనమునఁ
బొలుచుద్రుపదరాజపుత్త్రిస్వయంవర, రంగమునకుఁ జనిరి రమణతోడ. 166

వ. అదియును బురంబు పూర్వోత్తరదిగ్భాగంబునం జందనోదక[9]సంసిక్తసమీకృత
స్థలం బయి యగాధోన్నతపరిఖాప్రాకారంబులను విశాలద్వారతోరణంబులను
శైలాసశైలవిలాసాపహసిభాసురగగనతలోల్లేఖశిఖర రమ్యహర్మ్యతలంబులను
బహుప్రకారంబు లైనసారువులనుం జేసి యొప్పుచున్న నందు యథాస్థానంబుల
నానాదేశాధిపతుల నుండం బంచి ద్రుపదుండు వారలనెల్లం బూజించెఁ బరమ
బ్రహ్మణ్యు లైనపాండవులును బ్రాహ్మణసమూహంబులో నుండి పాంచాలరాజు
సమృద్ధినిం జూచి సంతసిల్లి రంత. 167

సీ. ధవళవిభూషణదామానులేపనామలినాంగి సితపుష్పమాల చేతఁ
గొని పుష్పసాయకుకుసుమేతరం బైన యఁఱగుసాయకం బనఁగ జనులు
ధవళాక్షి రంగమధ్యంబునఁ దనుమధ్య దా నొప్పి పాంచాలతనయ యున్న
భూసురప్రవరులపుణ్యాహఘోషంబు విలసిల్లె నాశీర్వృద్ధి[7]తోడ

---

1 గాంచ నరుగు. 2 లుపదేశించి; లాదేశించి. 3 వేషంబున. 4 యంత్ర మత్స్యంబు. 5 నాగ్ఘోసనము; నాఘ్ఘోషములు; నగ్ఘోషణము. 6 పంకసంసిక్త...పరిపూర్ణపరిఖా...ల్లేఖన (ల్లసిత) ... హర్మ్యకనకరేఖానుబంధంబులను ... బహుప్రకారవిరచితపుత్త్రికాయంత్రస్థానంబులను (బహుప్రకారంబు లైనసానువులను) మాణిక్యముకురసంస్థాపితాంతరప్రసిద్ధగవాక్షరజితమనోహరకుడ్యప్రభావిలసితంబులంజేసి యొప్పు చున్న స్వయంవరరంగంబునందు నానాదేశాధిపతుల యథోచితస్థానంబుల నుండ నియమించి ద్రుపదుండు వారల నెల్లం బూజించె ననంతరంబ పరమ బ్రహ్మణ్యు లైనబ్రాహ్మణులను బ్రాహ్మణవేషధారు లైనపాండవులను బూజించినఁ బాండవులును బ్రాహ్మణసమూహంబులోనుండి పాంచాల. 7 పొంటె,

ఆ. ద్రుపదపతిపురోహితుండును గృతపరి, స్తరణుఁడై ప్రయోగదశుఁ డగ్ని
ముఖమునేసి వేల్వ మొనసి వివాహోప, కరణవస్తుచయము గాచి యుండె. 168

వ. అట్టియవసరంబున బోరన మ్రోయుజనులయులివును వాదిత్రనాదంబును వారించి ధృష్టద్యుమ్నుండు మూఁగినరాజలోకంబు నెల్లం జూచి యగ్నిసమీపంబున గంధపుష్పధూపదీపార్చితం బైనవిల్లును నమ్ములను వైహాయసం బైనలక్ష్యం బును వారలకుం జూపి యి ట్లనియె.
169

తరువోజ. ఈవిల్లు మోపెట్టి యేనుబాణముల నీయంత్రమత్స్యంబు నేసినవాఁడ
భావజప్రతిముఁ డిబ్బాలకుఁ దగినపతి యిది మునిశక్తిఁ బడసినవిద్య
గావున మీ రిప్డు గావింపుఁ డిదియ ఘనతరకార్ముకకౌశలోన్నతియు
లావును గలవారలకు నవసరము లలితయశంబుఁ గల్యాణంబుఁ బడయ. 170

వ. అని ధృష్టద్యుమ్నుండు మూఁగిన రాజపుత్త్రులకు నెల్ల నెఱుంగం జెప్పి ద్రుపదరాజపుత్త్రిం జూచి యఖిలజలధివేలావలయవలయితమహీతలంబునం గలరాజనందనులెల్ల నీస్వయంవరంబునకు వచ్చినవారు వీరలం జూడు మని దుర్యోధన దుశ్శాసన దుర్ముఖ ప్రముఖు లయినధృతరాష్ట్రనందనుల నూర్వ్వరం, దత్సమీపంబుననున్న కర్ణాశ్వత్థామ సోమదత్త భూరిశ్రవ శ్రుశ్రుతసేనాదులను, బుత్త్రభ్రాతృసమేతు లయి యున్న శల్య విరాట జరాసంధ గాంధారపతులను, నక్రూర సారణ సాత్యకి సాంబ సంకర్షణ ప్రద్యుమ్న కృష్ణకృతవర్మానిరుద్ధ యుయుధానప్రముఖు లైనయదు వృష్ణి భోజాంధకవరులను, సుమిత్ర సుకుమార సుశర్మ సుదక్షిణ సుషేణ సేనాబిందు చంద్రసేన సముద్రసే నౌశీనర చేకితాన శిశుపాలశ్రేణిమ జ్జనమేజయ జయద్రథ బృహద్రథ సత్యవ్రత చిత్రాంగద శుభాంగద భగీరథ భగదత్త పౌండ్రకవాసుదేవ వత్సరాజప్రభృతులయిన నానాదేశాధీశులను వేదధ్వనిసనాథం బై యొప్పు చున్న బ్రాహ్మణసమూహం బునుం జూపి
171

ఆ. ఇందు లక్ష్య మెవ్వఁ డేసె నాతని వరి,యింపు నెమ్మితోడ నిందువదన
యనిన రాజపుత్త్రి లవ్వల్లు మోపెట్టి, యేయఁ గడఁగి కదలి రెల్లవారు. 172

సీ. అమ్మహోత్సవము నెయ్యమ్మునఁ జూడంగఁ దివిరి యే తెంచినదివిజఖచర
గరుడగంధర్వకిన్నరులవిమానముల్ విలసిల్లె నంబరతలమునందుఁ
బణవవీణావేణురణితానుసార మై రసగీతరవ మెల్ల దెసల నెసఁగె
బోరన వివిధతూర్యారవంబులు మహావననిధిధ్వానంబు ననుకరించె

ఆ. దివ్యమాల్యములయు దివ్యానులేపన,ములయు సౌరభంబు వెలయఁ దాల్చి
రంగమధ్యజనులకుం గడు ముదముగాఁ, జేరి వీచె [1]దివ్యమారుతంబు. 173

చ. అవిరళభస్మమధ్యమున నగ్నికణంబులపోలె బ్రాహ్మణ
ప్రవరులలోన నేర్పడక పాండవు లేవురు నున్నఁ జూచి యా

---

1 మలయ; మంద.

దవవృషభుండు కృష్ణుఁడు ముదంబున వారి నెఱిఁగి పార్థుఁ డీ
యువతిఁ బరిగ్రహించు నని[1]యుం దలఁచెఁ హృదయంబులోపలన్. 174

వ. అంత నారాజనందనులు ద్రుపదరాజనఁదనం జూచి కందర్పబాణబాధితు లయి తమ్మును దమసామర్థ్యమునెఱుంగక యర్థిత్వంబున నవ్వెల్లు మోపెట్టఁబోయి. 175

క. వడి నౌడు గఱచి వలకేల్, నిడుచన [2]గనయమునఁ బెనఁచి నీల్గి బలం బే
ర్పడ విల్లు వంప నోపక, యుడిగిరి నృపసుతులు గొంద ఱొయ్యన లజ్జన్. 176

క. బలవంతులబల మఱిఁగా, [3]మలువక మన్నా/నిపాట మాయాంధను వి
మ్ములఁ జేసిన మోపెట్టఁగఁ, గొలఁదియె యని డాయరైరి కొందఱు దానిన్. 177

మ. ఇది యెట్లుఁ సమకూర దెవ్వరికి ము న్నీ విల్లు మోపెట్టఁ బో
లదు మోపెట్టియు నంతరిక్షమున నాలక్ష్యంబు భేదింపఁగా
నది బ్రహ్మాదుల కైన నిం దలవిగా దంచుఁ విచారించి ని
ర్మదు లై కొందఱు రాజు లేగిరి నిజస్థానార్గముల్ చూచుచున్. 178

అర్జునుఁడు మత్స్యయంత్రంబుఁ దెగ నేయుట.

వ. ఇట్లు రాజపుత్రు లవ్విల్లు మోపెట్ట నోపక విమృత్తు లయిరి మఱి యదువృష్ణిభో
జాంధకులు కృష్ణానుమతంబున సజ్యకర్మంబునం దనారబ్ధు లయి మిన్న కుండి
రంత శిశుపాలజరాసంధశల్యకర్ణులు దర్పితు లై తమతమలావులు మెఱసి
క్రమంబున నలువురు మాషయవముద్గరోమమాత్రంబులు దక్క గొనయం
బెక్కించియు మోపెట్ట [4]నశక్యం బయిన నుక్కుఁసెడి వెక్కిన వారలం జూచి
యగ్రజాననుమతంబున విప్రసభ వెలువడి విజయుండు ధనుస్సమీపంబున కరి
గిన నాతనియుత్సాహంబున కచ్చెరువడి కొందఱు బ్రాహ్మణులు దమలో నిట్లనిరి.

ఉ. ఇమ్మనుజేంద్రనందను లహీనబలుల్ దృఢదీర్ఘబాహవీ
ర్యమ్ములవార లోపర శరాసనకర్మమునం దయుక్తద
ర్పమ్మున నిప్డు నవ్వి పఱుపఁ సమకట్టి నితండు విప్రవం
శమ్మునవారి [5]నెల్లఁ దనశక్తి యెఱుంగక దుర్విదగ్ధుఁ డై. 180

క. అనువారు నందుఁ గొందఱు, ఘనుఁ డీతఁడు వీరికంటెఁ గార్ముకవిద్యం
దనరినవాఁ డయి దీనికి, మొనసెంగా కన్యఁ డిట్లు [6]మొనయం గలఁడే. 181

మ. అమితోత్సాహుఁడు దీర్ఘబాహుపరిఘుం డత్యంతతేజస్వి స
ద్విమలాచారుఁడు [7]విప్రభక్తిపరుఁ డీవిప్రుండు విప్రప్రసా
దమునఁ విప్రుల కెల్ల సంతసముగాఁ దత్కర్మసంసిద్ధి ను
త్తముఁ డై పొందెడు మంచు [8]నుండిరి దయఁ ధాత్రీసురుల్ ప్రీతులై. 182

---

1 యుండెను దా హృద. 2 గొనయమునఁ జేర్చి. 3 మలఁపక మ్రాన్పా)నిభంగి (మలఁగక మ్రాన్పా)ఱుపాట.) 4 నోపక వెక్కి చిక్కిన. 5 కెల్ల. 6 మొనయఁగఁ జేలే. 7 విష్ణు 8 ఁబల్కిరి.

వ. అంత నయ్యర్జునుండు నవ్వింటిసమీపంబునకు వచ్చి గురువులకు నమస్కారంబు
నేసి ధనువునకుఁ బ్రదక్షిణంబుఁ జేసి మ్రొక్కి దాని నెత్తికొని పూర్వపరి
చితం బైనవిల్లు మోపెట్టిన ట్లశ్రమంబున మోపెట్టి జను లాశ్చర్యంబునం
బొందుచుండ నేనమ్ముల నమ్మత్స్యయంత్రంబు నాఁటుణంబ యురుల నేసినం
జూచి బ్రాహ్మణక్షత్రియప్రముఖు లయినజను లెల్ల విస్మితు లయి 183

చ. ఫలపవనాంబుభోజనశుభవ్రతవృత్తులఁ జేసి చూడ దు
ర్బలతను లయ్యు బ్రాహ్మణు లపారతపోబలసంపదఁ మహా
బలయుతు లట్టివారలకు భవ్యుల కెందు నసాధ్య మెద్దియుం
గలదె చరాచరాఖిలజగంబులఁ బెద్దల కారె సద్ద్విజుల్. 184

క. నిమిషాంతరమున ని ట్లశ్రమమున మర్త్యులకు నేయ సమకూరునె యు [డో
త్తముఁడీతఁడు బ్రాహ్మణరూపమున సురేశ్వరుఁడో హరుఁడో భానుఁడొగుహుఁ

క. అని ధరణినుండి పొగడెడు, జనులనిరంతరరవంబు జలధరమార్గం
బుననుండి పొగడుదివ్యుల, యనవరతరవంబు నొక్కఁడయి [1]కడు నొప్పెన్. 186

క. చెలఁగె సురదుందుభిస్వన,ములు ముదమున భూసురోత్తములు పయిపుట్టం
బులు [2]విడిచి వీచియార్చిరి, వెలయఁగ నరుమీఁదఁ బుష్పవృష్టియుఁ గురిసెన్.

వ. అయ్యవసరంబున ధర్మనందనుండు నకులసహదేవానుగమ్యమానుం డయి నిజ
నివాసంబునకుం జనియె నిట ధృష్టద్యుమ్నసహితుం డయి యజ్ఞసేనుండు
మహాసేనతో నర్జునునకు సహాయుం[3]డుగా నరిగె నంత. 188

సీ. ధరణీశనందనుల్ ద న్నతిప్రీతితోఁ జూచుచు నుండంగ సుందరాంగి
తోయజదళనేత్ర ద్రుపదరాజాత్మజ కమనీయగజరాజగమనలీలఁ
జనుదెంచి సురరాజసన్నిభు నభినవయౌవనోద్భాసితు నసితరత్న
రుచిరాంగు నంగజరూపు ధనంజయుఁ దనచేతిసితపుష్పదామకమునఁ

ఆ. బొలఁతి ముదముతోడఁ బూజించె నట్టియు,త్సవముఁ జూచి దానిసైఁప కపుడు
కారవేంద్రుఁ డాదిగాఁ గలభూపతు, లెల్ల నలిగి కలయ నేపు రేఁగి. 189

మత్తకోకిలము. ఏల రాఁ బనిచెఁ మహీశుల నెల్లఁ జుట్టమపోలె ము
న్నేల సత్కృతిఁ జేసె నిందఱి [4]హీరథు లుండఁగా
నేల కన్యక నిచ్చె విప్రున కిందు నేఁడు శతుండు పాం
చాలుఁ డిప్పుడ వీని నిర్గతసత్త్వఁ జేయుద మాజిలోన్. 190

క. తనవిద్యపేర్మి నృపసం,దనఁ బడసెను విప్రుఁ డితసితప్పే కడుదు
ర్జనుఁ డీద్రుపదుఁడు నృపతుల, నన[5]యంబున మెచ్చుఁ డయ్యె నతిగర్వితుఁ డై.

వ. ఏమిదోషంబు సేసియు బ్రాహ్మణుండు వధ్యుండు గాఁడు మనరాజ్యంబును నర్థం

---

1 వీతెంచెఁ. 2 వీఁచి వీఁచి ; వీఁచి వైచి. 3 డై నిలచె (యుండె). 4 హీపతు.
5 యము (నెద) కడు.

బును బ్రాహ్మణార్థంబ కావున నవ్విప్రుతోడి దేమి యని ద్రుపదుపయి నెత్తు దెంచిన ద్రుపదుండును కడు భీతుం డై బ్రాహ్మణులమఱుపు సొచ్చి నిట్లు శరణా గతుం డయినద్రుపదు నోడ కుండు మని బ్రాహ్మణులు దమతమదండాజినంబు లెత్తికొని ప్రతిబలంబులపయి వీచుచున్నంత వారలం జూచి నగుచు నర్జునుం డిట్లనియె. 192

క కడఁగి మదీయాస్త్రము లని,యెడుపటుమంత్రముల నిప్పు డీనృపురిపు ల
న్కడిఁదివిషాగ్నులదర్పం, బుడిగించెదఁ 1దొలఁగి చూచుచుండుఁడు మీరల్.193

అర్జునుండు కర్ణునితో యుద్ధంబు సేసి జయించుట.

వ. అని తానును భీమసేనుండును గ్రమ్మఱి రిపుబలంబుపయి నమితశరంబు లేసె భీమసేనుండు నొక్కవృక్షంబు వెఱికికొని దండహస్తుం డయిన దండధరుండు నుంబోలె నర్జునునకు సహాయుం డయి నిలిచె నంత నయ్యిద్దఱుమహాసంరంభంబుఁ జూచి విస్మితుం డై కృష్ణుండు బలదేవున కిట్లనియె. 194

సీ. తాలాభ మగువిల్లు దాల్చి విరోధుల నెగుచుచు నున్న వాఁ డింద్రతనయుఁ
డాతనికెలన మహావృక్షహస్తుఁ డై యున్నవీరుండు వృకోదరుండు
యంత్రంబు నగుఁ డేసినప్పుడు పోయినయగ్గౌరవర్ణుండు యమతనూజుఁ
డాతనితోడన యరిగినయిరువురుఁ గవలవా రరక్తప్రకాశతేజు
ఆ. లనిన లక్కయింట నగ్నిదాహంబున, నెట్లు బ్రదికిరొక్కో యిమ్మహాత్ము
లెట్టిపుణ్యదిన మెు యేవురఁ జూచితి, మనుచు సంతసిల్లె హాలధరుండు. 195

వ. అంత. 196

క. కురుపతి సూడఁగఁ గర్ణుఁడు, నరుఁ డాఁకెను శల్యుఁ డనిలనందనుఁ డాఁకెఁ
సరభసమున విస్మయ మం,దిరి ధరణీదేవమనుజదేవప్రవరుల్. 197

శా. కర్ణుండుఁ విజయుండు నొండొరులఁ జుల్కఁం దాఁకి చాపంబు లా
కర్ణాంతంబులుగా వడిం దిగిచి యుగ్రక్రోధు లై యేసి రా
పూర్ణం బయ్యెఁ దదీయబాణతతి నంభోభృత్పథం బెల్ల నా
స్తీర్ణం బయ్యె ధరిత్రి యెల్ల 2నవిసెఁ దిక్చక్ర మెల్లఁ వడిన్. 198

క. వీరుఁ డగునరునియేయున, 3పారశరావలుల నడుమ వారింపంగా
నేరక యే టుడిగి మహా, శూరుఁడు రాధేయుఁ డింద్రజున కిట్లనియెన్. 199

క. నాయెదురఁ జక్క నైయని, 4సేయఁగ భార్గవునకును శచీవరునకుఁ గాం
తేయుఁ డగువిజయునకుఁ గా,కాయతభుజశక్తి నొరుల కలవియె ధరణిన్. 200

క. నీ వప్రాకృతబలుఁడవు, నీవిక్రమమునకు విల్లునేర్పునకు మహీ
దేవకులోత్తమ మెచ్చితి, నావుడుఁ బార్థుండు గర్ణునకు ని ట్లనియెన్. 201

---

1 దలఁగి. 2 గుదిసెఁ. 3 వారితశరసమితి. 4 సేయంగా...శివునకు నా కాం; సేయఁగ భార్గవున కిందుశేఖరునకుఁ గాం.

మథ్యాక్కర. ఏను నీచెప్పినవారిలోపల నెవ్వఁడఁ గాను
[1]గానీన సర్వశస్త్రాస్త్రవిదులఁ గడుఁ బ్రసిద్ధుండ
భూసుత బ్రహ్మతేజోధికుఁడ నిన్నుఁ బోరిలో నోర్వఁ
గా నున్నవీరుండ నొండు దక్కఁ లోఁగక చక్కఁ నిలుము. 202

వ. అనిన విని కర్ణుండు బ్రాహ్మణతేజం బజేయం బని విజయుతోడియుద్ధం బొల్లక క్రమ్మఱియె మఱి శల్యభీమసేనులు పెనంగి మల్లయుద్ధంబు సేయునెడ భీముండు భీమబలంబునం బట్టికొని శల్యుం ద్రెళ్ళ వైచిన. 203

ఆ. సెల్లుఁ డట్లు నేలద్రెళ్లి చెచ్చెర లేచి, యొడలు దుడిచికొనుచు నొయ్యఁ జనియె
హానిఁ జూచి నగుచు మానుగా విప్రులు, భూరిసత్త్వ భీముఁ బొగడి రంత.

ఆ. పరశురాముఁడొండె హరుఁడొండె నరుఁడొండె, గాకయొరులుగలరెకర్ణునోర్వ
బలిమి భీముఁడొండె బలదేవుఁడొండెఁగా, కొరులు నరులుశల్యు నోర్వఁగలరె.

వ. వీ రెవ్వరో యెందుండుదురో యెఱుంగ వలయు నని దుర్యోధనాదు లయిన రాజపుత్త్రులెల్ల విస్మితు లయి యున్నవారలం జూచి కృష్ణుం డి ట్లనియె. 206

చ. పరులకు [2]దుష్కరం బయినభాసురకార్యము నేసి తత్స్థాయం
బరమునఁ బత్నిఁగాఁ బడసె వారిరుహాయతనేత్రఁ గృష్ణ నీ
ధరణిసురాన్వయోత్తముఁడు ధర్మవిధిం జెపుఁ డయ్య యింక నె
వ్వరికిని జన్నె [3]వీని ననవద్యపరాక్రము నాక్రమింపఁగాన్. 207

వ. వలవ దుడుగుండని వారించిన నట్లు కృష్ణుచేత నివారితులయి రాజపుత్త్రులు దమతమదేశంబులకుం జని రంత భీమార్జునులును బ్రాహ్మణపరివృతు లయి ద్రుపదరాజపుత్త్రిం దోడ్కొని వచ్చునంత. 203

సీ. ఉత్సవసందర్శనోత్సుకు లై పోయి కడుఁ బెద్దప్రొద్దయ్యఁ గొడుకులేల
మసలిరొ కారవుల్ విసువక వైరంబు [4]గావించుపాపస్వభావు లెఱిఁగి
క్రందునఁ జంపిరో యందుల కేవురు లీలతో నొక్కట నేల యరిగి
రవ్యయుం డయినవేదవ్యాసువచనంబు నిక్కంబు గా కుండు నొకొక్క వేల్పు
ఆ. లాగ భూసురేశులార మీశరణంబ, కాని యొండుగతియుఁ గాన నాకు
శరణ మగుఁడు సుతులఁగరుణతో రక్షింపుఁ, డనుచుఁగుంతి వగచి వనరుచుండె.

అర్జునుండు ద్రౌపదిం దెచ్చి తల్లికి నివేదించుట.

వ. అట్టియవసరంబునఁ దల్లియొద్దకు ధర్మరాజును గవలవారు వచ్చియున్నఁ దద నంతరంబ భీమార్జునులు ద్రౌపదీసహితు లయి చనుదెంచి మ్రొక్కి మే మొక్క భిక్ష దెచ్చితి మని తల్లికి నివేదించిన నెఱుంగక యెప్పటియట్ల కా వగచి కుంతీ దేవి సంతసిల్లి దాని మీరేవురు నుపయోగింపుం డని కొడుకుల నియోగించి

---

1 గాని శస్త్రా...యందుఁ. 2 దుర్లభం...యంత్రము నేసి. 3 పోర. 4 పాటించి; భావించి.

భువనత్రయరాజ్యలక్ష్మీయుంబోలె నున్నయక్కన్నియం జూచి లజ్జించి యధర్మభీత యయి ధర్మతనయున కిట్లనియె. 210

సీ. ఈతన్విఁ దోడ్కొని నీతమ్ము లిరువురు ప్రీతి నేతెంచి యాభిక్షు యొప్పుగొను మని నాకుఁ జెప్పినను నేవురు నుపయోగింపుఁ డంటి నాయుక్తి దొల్లియసృత మెన్నండుఁ గా దనఘ మీ రెప్పుడు మద్వచనాతిక్రమంబు సేయరిది లోకమున లేనియది యేమి సేయంగ నగు నని చింతాకులాత్మ యైనఁ

తే. దల్లి నూరార్చి వాసవతనయుఁ జూచి, పార్థ నీచేతఁ బడయంగఁబడినదీని నగ్నిసన్నిధిఁ బాణిగ్రహంబు నీవ, చేయు మన ధర్మజునకును జిష్ణుఁ డనియె. 211

వ. పెద్దవాఁ డుండఁ [1]గొండుకవానికి వివాహం బగుట ధర్మవిరుద్ధంబు గావున దీని నీ కగ్రమహిషిఁగాఁ బరిగ్రహింపుము మానలువురయనుమతంబును నిట్టిద యనుచున్న యవసరంబున విధిప్రేరణవశంబున. 212

ఉ. ఆలలితాంగియందు హృదయంబులు దృష్టులు నిల్పి పాండుభూపాలతనూజపంచకము పంచశరాహతిఁ బొందె నొక్కతఱ బాలికఁ దొల్లి యేవురకు భామినిఁగా సృజియించి యున్నయయ్యాలరి బ్రహ్మ చెద్ది పరమార్థము గా కది యేల యొం డగున్. 213

వ. ఇట్లు పాంచాలియందు బద్ధానురాగు లయి యున్నతమయేవురయభిప్రాయం బెఱింగి వేదవ్యాసవచనంబులుం దలంచి ధర్మతనయుండు దమ్ముల కిట్లనియె. 214

క. గురువచన[2]స్థితి మన కే,గురకును నిది పత్ని గాఁ దగుం గావున నీ
త్తరుణిని బరిగ్రహింతము, తిరముగ గురువచన మొండు దెఱఁ గేల యగున్. 215

వ. అని పలుకు చున్న యవసరంబున. 216

శా. రాజర్తులు వచ్చి కాంచి రనఘుల్ రామున్డుఁ గృష్ణుండు నయ్యాజామీఢు నజాతశత్రు నృపలోకారాధ్యు నుద్యద్గుణభ్రాజిష్ణుం దమమేనయత్తకొడుకుఁ బాలార్కతులోజ్జ్వలత్తేజఁ భ్రాతృచతుష్కమధ్యగతుఁ గౌంతేయాగ్రజఁ ధర్మజున్. 217

వ కనితమ్మెఱింగించి యతిస్నేహంబున నయ్యధిష్ఠిరునకుం గుంతీదేనికి మ్రొక్కితమకు మ్రొక్కినభీమార్జుననకులసహదేవులం గౌఁగిలించుకొని పరమసమ్మదరసపూరితహృదయు లై యున్న వారలకుశలం బడిగి ధర్మరా జిట్లనియె. 218

క. ఒవ్వమిఁ గౌరవులకుఁ గడు, దవ్వయి మఱి విప్రవేషధారుల మయి మ
మ్మెవ్వరు నెఱుంగ కుండఁగ, నివ్విధమున నున్న నెట్లు లెఱిఁగితి రీరల్. 219

వ. అనిన నగుచు వాసుదేవుం డిట్లనియె. 220

ఉ. అంబుజమిత్రుఁ డంబుదలవాంతరితుం డగుడుం దదీయతే
జంబు జగజ్జనంబులకు శక్యమె కప్పుగ మీరు గూఢభా

---

1 గొండికవారికి. 2 సిద్ధి...నవుం గావున.

వంబున నున్న మీ దగునవారితతేజము భూజనప్రసి
ద్ధం బగుఁ గాక దానిఁ బిహితంబుగ నెవ్వరుఁ జేయ నేర్తురే. 221

వ. సకలరాజసమక్షంబున నిట్టియతిమానుషం బయినయద్భుతకర్మం బర్జునునక కా
కన్యలకుఁ జేయ శక్యంబె యని యెఱింగితిమి మీపరాక్రమంబ మిమ్ము నెఱిం
గించె నధర్మనిరతు లగుధృతరాష్ట్రిదురోధనులు సేసిన లాక్షాగారదాహా
ప్రయోగంబువలన విముక్తుల రయితి రింక మీకు లగ్గగు నని చెప్పి బలదేవ
సహితుం డయి వాసుదేవుం డరిగిన నిట ద్రుపదుండు దనకూఁతునకు వరుం
డైనవాఁ డెవ్వఁడో యేవంశంబునవాఁడో వానిచరితం బెట్టిదో యెఱింగి రమ్మని
ధృష్టద్యుమ్నుం బనిచిన నతండు భీమార్జునద్రౌపదులపిఱుందన వచ్చి తన్నొరు
లెఱుంగకుండ నక్కుంభకారగృహంబున నుండి యంతయు నెఱింగి పోయి
ద్రుపదున కిట్లనియె. 222

సీ. అయ్యిద్దఱును గృష్ణ నట్లొప్పఁ దోడ్కొని చని యొక్కముదుసలిసాని కపుడు
మ్రొక్కి యక్కన్యను మ్రొక్కించి మఱియొక్కగౌరవర్ణుఁడుపంపఁ గడఁకతోడ
నలువురు భూసురనాథగృహంబుల కరిగి భైక్షము దెచ్చి యంతగూడు
నొగిన యయ్యవ్వకు నొప్పించి యున్న నయ్యవ్వయు ద్రౌపది నర్థిఁ బిలిచి

ఆ. బలివిధానములకు బ్రాహ్మణాతిథులకు, నన్న కాంక్షు లై నయధ్వగులకు
నగ్ర మిందుఁ బుచ్చి యయ్యగ్ర శేషంబుఁ, జెలువ రెండుపాళ్లు సేయు మొనర. 223

క. వెడఁదయురంబును నన్నువ, కడుపును దృఢకఠినతనువుఁ గలయాతనికిం
దడర నొకపాలు వెట్టుము, వడి నాగాయుతబలంబువాఁ డతఁ డబలా. 224

వ. మఱియు రెండగుపాలన్నలువురకుం బెట్టి తద్భుక్తిశేషం బేనును నీవు నుపయో
గింత మని పంచినఁ గృష్ణయు నయ్యవ్వ పంచినరూపున నందఱికుంగుడువం బెట్టి
తానును గుడిచి దర్భపూరులు [1]విద్రిచి యందఱకు వేఱువేఱ శయనమ్ములిమ్ముగా
రచియించి వానిపయి వారలకృష్ణాజినంబులు పఱిచి సుఖశయను లై యున్న
వారిపాదంబులకు నుపధానభూత యై శయనించి. 225

ఆ. కఱకుదర్భపూరిపఱపులు భిక్షాన్న, మశన మట్టివారి నతిముదమున
నాదరించెఁ బ్రీతి నాదిగర్భేశ్వరి, యయ్య నేవగింపదయ్యెఁ గృష్ణ. 226

క. కడవసనులుఁ గోలలుఁ గ, ప్పడములు పీరలధనంబు పరికింపఁగ నె
క్కడిదేశికు లని వగవక, మడవక తనుమధ్య నిండుమనమున నుండెన్. 227

సీ. అంత నయ్యేవురు నయ్యయికథ లొప్పఁ జెప్పుచు మఱి రథసింధురాశ్వ
విషయంబులును సమవిషమమహావ్యూహనిర్భేదనోపాయనిపుణవిధులు
నాయుధవిద్యారహస్యప్రయుక్తులుఁ బలికిరి పలికినబాసఁ జూడ
[2]నత్యుత్తమక్షత్రియాన్వయు లగుదురు చరితఁ జూడఁగ విప్రజాతులగుదు

---

1 విదిర్చి. 2 నత్యగ్రిమ.

ఆ. రెఱుఁగ రాదు వారి నీరెండుజాతుల, వార కాని కారు వైశ్యశూద్ర
హీనజాతు లనిన నెంతయు సంతస, మందెఁ బృషతపు'త్త్రుఁ డాత్మలోన 223

వ. వెండియు వారల నిమ్ముగా నెఱుంగ వేఁడి తనపురోహితుం బుత్తెంచినం బురో
హితుండును బ్రాహ్మణసమూహంబుతోడ వచ్చి పాండవులం గని ధర్మరాజా
నియోగంబున భీమసేనుచేత నర్ఘ్యాదివిధుల నర్చితుం డయి యిట్లనియె. 229

ఉ. మీకులగోత్రనామములు మిమ్మును నెమ్మి నెఱుంగ వేఁడి చిం
తాకులుఁ డైనవాఁడు ద్రుపదాధిపుఁ డాతనికిం బ్రియంబుగా
నా కెఱిఁగింపుఁ డింతయు ఘనంబుగ నాతతయంత్రమత్స్యముఁ
వీకున నట్టు లేసినసువిక్రము నాతఁడు గోరుఁ జూడఁగన్. 230

వ. అనిన విని నగుచు ధర్మతనయుండు ద్రుపదపురోహితున కిట్లనియె. 231

క. ఇవ్వైవాహ్యసలక్ష్యా[1]ం, బివ్విలు మోపెట్టి నెట్ట నేసినవీరుం
డివ్వనితకు వరుఁ డగు నని, నెవ్వగ మీరాజు చులుకనియమము సేసెన్. 232

తే. అతఁడునియమించి[2]నట్ల యయ్యంత్రమేసి, యీతఁ డిక్కఁ బ్యఁబడసెనుర్వీశులొద్ద
నేల తా మమ్ము నెఱిఁగెడు నెఱిఁగి యేమి, సేయువాఁడింక మీపతిసెప్పుమయ్యా. 233

క. బలహీనుఁ డైనవానికి, నలవియె మోపెట్టి [3]తివియ నక్కార్ముకముం
గులహీనున కక్కృతాస్త్రున, కలవియె యీలక్ష్య మేయ నశ్రమలీలన్. 234

పాండవులు ద్రుపదమహారాజుగృహంబునకుఁ బోవుట.

వ. మీరాజుమనోరథంబు సఫలం బయ్యె వగవనేల యనిన ధర్మరాజుపలుకు విని
పురోహితుండువోయి ద్రుపదున కెఱిఁగించిన ద్రుపదుండు ధృష్టద్యుమ్నుఁజూచి
చాతుర్వర్ణ్యోచితంబు లయినరథంబులు గొనిపోయి వారలం దోడ్కొని రమ్మని
పంచిన వాఁడును నాక్షణంబ పాండవులపాలికి వచ్చి యీరథంబులెక్కుమా రాజు
నొద్దకు రండనిన నాక్షణంబ పాండవులు రాజయోగ్యంబులయి రత్నాంచితంబు
లయినకాంచనరథంబు లెక్కి కుంతీదేవిని ద్రౌపదిని నొక్కరథం బెక్కించి
తోడ్కొని ధృష్టద్యుమ్నుతో ద్రుపదరాజనివేశంబున కరుగుదెంచి రంత ద్రుప
దుండును వారల కనేకవిధంబు లైనవస్తువు లతిప్రీతిం బుత్తెంచినఁ బరార్థ్యంబు
లైనయొండువస్తువులఁ బరిగ్రహింపక సాంగ్రామికంబు లైనయసి[4]చర్మకార్ముక
బాణతూణీరరథవరూథవాజివారణనివహంబులఁ బరిగ్రహించి తనయొద్దకు
వచ్చువారి. 235

సీ. అజినోత్తరీయుల [5]నతిసంభృతబ్రహ్మతేజుల సముదితాదిత్య[6]సముల
నాజానులంబిమహాబాహుపరిఘుల నత్యున్నతాంసుల నతివిశాల
వక్షుల నవిరళవ్యాయామదృఢకఠినాంగుల [7]వృషభాక్షు లయినవారిఁ

---

1 ము, నివ్వలు...యురులనేసిన...దగువరుఁ డని. 2 నట్టుల యంత్రమత్స్య, మేసి యి.
3 తిగువ. 4 వర్మకార్ముకతూణబాణ. 5 నభి; నధి. 6 నిభుల; యశుల. 7 గమగాక్షు.

బాండుకుమారుల భరతవంశేశులఁ జూచి సుతభ్రాతృసుహృదమాత్య

ఆ. బంధుజనులతోడఁ బరమవిదగ్నహి,సురగణంబుతోడ సోమకుండు
గరము సంతసిల్లె ఘనుల నత్యుత్తమ,క్షత్రవంశ్యవరులఁ గా నెఱింగి. 236

వ మఱియుం దనయొద్దకు వచ్చి యశంకితు లయి క్షత్రియోచితంబు లైనమహాహా
సనంబుల నున్నవారల రాజపుత్రులంగా నెఱింగి సంశయాపనోదనపరుం డై
ధర్మతనయునకు ద్రుపదుం డిట్లనియె నయ్యా మీరు క్షత్రియులరో బ్రాహ్మణు
లరో మాయావు లయి కృష్ణార్థంబు దివంబుననుండి వచ్చినదివ్యులరో యెఱుంగము మాకు సందేహం
బయి యున్నయది మీకలరూ పెఱింగి కాని యిక్కన్య వివాహంబు సేయ
నేర మనిన ద్రుపదునకు ధర్మతనయుం డిట్లనియె. 237

క. క్షత్రియులము పాండుప్రియ, పుత్త్రుల మే నగ్రజుండ భూనుతులు మరు
త్పుత్రార్జునయము లమలచ,రిత్రులు నలువురును వీ రరిందము లెందున్. 238

వ. వీరు కుంతీమహాదేవు లని తన్ను నుం దమ్ములనుం దల్లిని నెఱింగించిన నెఱింగి
ద్రుపదుం డతిహర్షరసావేశపరవశుం డయి పెద్దయుం బ్రొద్దునకుఁ దెలిసి యా
నందజలభరితనయనుం డగుచు నాపుణ్యంబున లాక్షాగృహప్రయోగంబువలన
విముక్తుల రయితి రని సంతసిల్లి తద్వృత్తాంతం బంతయు ధర్మతనయువలన
విని ధృతరాష్ట్రదుర్యోధనుల నిందించి సామప్రియభాషణంబుల నభీష్టసత్కారం
బులను వారిం బూజించి యొక్కనాఁడు పుత్రమిత్రామాత్య బాంధవబ్రాహ్మణ
పరివృతుం డయి ద్రుపదుండు సుఖాసీను లయి యున్న పాండవుల కిట్లనియె.

క. సుత్రామపుత్త్రుఁ డభి[1]జన,పాత్రుండు విచిత్రవీర్యపౌత్త్రుఁడు శుభచా
రిత్రుం డీవిజయుఁడు మ, త్పుత్త్రికి వరుఁ డయ్యె నెట్టిపుణ్యోదయమో. 240

వ. స్వయంవరలబ్ధ యయినయిక్కన్యక నర్జునుండు ధర్మవిధిం బాణిగ్రహణంబు
సేయువాఁ డనిన ద్రుపదునకు ధర్మతనయుం డిట్లనియె నది యెట్లేను వివాహం
బైనఁ బదంపడి భీమసేనుండు వివాహం బయిన మఱి యర్జునుండు వివాహం
బగుఁ గాక ముంద ర్జునునకుఁ బాణిగ్రహణంబు సేయ నెట్లగు ననిన ద్రుప
దుండు ధర్మతనయున కిట్లనియె. 241

తే. అట్ల యగు నేని యిక్కన్య నభిమతముగ, వసుమతీనాథ నీవ వివాహ మగుము
ధర్మమార్గ మెవ్వరికిని దప్ప నగునె, యనిన నాతని కనియె ధర్మాత్మజుండు. 242

వ. ఏవ కా దిక్కన్యక నే మేపురము వివాహం బయ్యెద మస్మన్నాథనియోగం
బిట్టిద యది మాకు నలంఘనీయం బనిన విని విస్మితుండై ద్రుపదుం డిట్లనియె.

క. ఒక్కపురుషునకు భార్యలు, పెక్కం డ్రగు టెందుఁ గలదు పెక్కండ్రకు నా
లొక్కత యగు టేయుగముల, నెక్కథలను వినియు నెఱుఁగ మెవ్వరివలనన్.

---

1 నవ; నుత.

వ. నీవు లౌకికవైదికధర్మస్వరూపవిదుండవు ధర్మాత్మజుండవు నీపలుకులు ధర్మవిరుద్ధంబులు నా నోడుదు మయినను లోకంబున నిది యశ్రుతపూర్వంబు దీని నింక నీవును నేనును గుంతీదేవియును ధృష్టద్యుమ్నుండును విచారించి యెల్లి నిశ్చయింత మని. 245

వ్యాసమహాముని ద్రుపదునియొద్దకు వచ్చుట.

ఉ. ఈహితకార్యసిద్ధి యిది యెట్లొకొ తా సమకూరునంచు సం
దేహముఁ బొంది సోమకయుధిష్ఠిరు లున్నఁ దదీయధర్మసం
దేహనివృత్తి పుట్టఁ జనుదెంచెఁ బరాశరసూనుఁ డాత్మతే
జోహృతసూర్యతేజుఁ డగుచుక దిశ లెల్ల వెలుంగుచుండఁగన్. 246

వ. ఇట్లు వచ్చినకృష్ణద్వైపాయనునకుఁ గుంతీదేవియుఁ బాండవులును బాంచాలుండు నతిభక్తి మ్రొక్కి యమ్మహాముని నిం గాంచనమణిమయోచ్చాసనంబునం నునిచి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి యున్న వారలకుశలం బడిగి హిత మధురసత్యసంభాషణామృతరసప్రవాహసందోహంబున నందఱిం బరమానందహృదయులం జేసి యున్న యమ్మునీంద్రునకు ముకుళితకరకమలుం డయి ద్రుపదుం డిట్లనియె. 247

క. తనపలుకు లోక మెల్లను, గొనియాడఁగఁ దగినలోకగురుఁ డీయమనం
దనుఁ డే మేవురమును నీ, తనుమధ్య వివాహ మయ్యెదము నని పలికెన్. 248

క. మీ రెఱుఁగ[1]నట్టిలోకా,చారము గలదయ్య తొల్లి చన్న మహాత్ముల్
ధీరమతు లిట్లు సేసిన, వా రెవ్వరుఁ గలరె [2]యాప్తవచనానుమతిన్. 249

క. విమలమతి యన్యులకు విష,యమె ధర్మాధర్మనిర్ణయము సేయఁగ ది
వ్యమునీంద్ర దీని సువిచా,రము సేయుము ధర్మసంకరము గా కుండన్. 250

వ. అనిన నాద్రుపదునకుఁ గృష్ణద్వైపాయనుసమక్షంబున ధర్మజుం డిట్లనియె. 251

చ. నగియును బొంకునందు వచనంబు నధర్మవునందుఁ జిత్తముం
దగులదు నాకు నెన్నఁడును ధర్మ మవశ్యము నట్ల కావున
వగవక మాకు నేవురకు వారిజలోచనఁ గృష్ణ నీఁ దగుం
దగ దనునీవిచారములు దక్కి వివాహ మొనర్పు మొప్పుగాన్. 252

వ. మఱియుం దొల్లి [3]గౌతముం డయినజటిలుఁ డనుఋషికూఁతురు తపఃప్రభావంబున నేడ్వురు ఋషులకు నొక్కతియ భార్య యయ్యె ననియును దాక్షాయణి యనుమునికన్యక యేకనామంబునఁ బ్రచేతసు లనంబరఁగినపదుంద్రకు నొక్కతి

---

1 నిట్టి. 2 యాత్మ...(మతీ). ఏ ఇట 'శ్రూయతే హి పురాణేఽపి జటిలా నామ గౌతమీ, ఋషీ నధ్యాసితవతీ సప్త ధర్మభృతాం వరా. తథైవ మునిభా వార్షి తపోభి ర్భావితాత్మనఃి, సంగతాభూ ద్దశ భార్యత్వే నేక నామ్నఃి ప్రచేతసఃి.' అని సంస్కృతము. దీని కనుగుణముగా నొక్కవ్రాతప్రతిలో దాక్షాయణి యనుటకు 'వార్షి' యని చూపట్టెడిని.

య భార్య యయ్యె ననియును గథల వినంబడు మఱి యట్లుం గాక. 253

ఆ. గురులలోనఁ బరమగురువు దల్లియ యట్టి, తల్లివచనమును విధాతృకృతము
నన్యథాకరింప నలవియే యనిన నం, దొఱకు నిట్టు లనియె ద్రుపదవిభుఁడు. 254

వ. ధర్మసూక్ష్మత నిర్ణయింప మన కశక్యంబు త్రిలోకవంద్యుండు త్రికాలప్రవర్తన విజ్ఞాననిధి యీకృష్ణద్వైపాయనుండు విచారించి యెద్ది యానతిచ్చె నదియ యిప్పుడు కర్తవ్యం బనిన విని యమ్మునివరుండు ద్రుపదున కిట్లనియె. 255

సీ. ధర్మతత్త్వజ్ఞుఁ డీధర్మతనూజుండు ధర్మమార్గం బేల తప్పఁ బలుకు
దేవతామూర్తి యిద్దేవి మాధవి యేల తా నెఱుంగక యసృతంబు వలుకు
వీరలపలుకులు వేల్పులమతమును నొక్కఁడ కావున నొండు దక్కఁ
యీయేవురకుఁ గూఁతు నిచ్చి వివాహంబుఁ గావింపు మఱి దీనికల దెఱంగు
ఆ. వినఁగ నిష్ట మేని విను మని ద్రుపదుచే, యూఁది యింటిలోని కొనర నరిగి
తాను నతఁడు నేకతమ యుండి వాని కం,తయును జెప్పఁదొడఁగె ధర్మవిదుఁడు.

ద్రుపదునకు వేదవ్యాసుండు పంచేంద్రోపాఖ్యానంబు సెప్పుట.

వ. ఇది దొల్లి నాలాయని యైనయింద్రసేన యనం బరఁగినపరమపతివ్రత మౌద్గల్యం డనుమహాముని కి భార్య యయి కర్మవశంబున నమ్మునిం గుష్ఠవ్యాధిబాధిత త్వగస్థిభూతకష్టశరీరు వయోవృద్ధు వలీపలితధరు దుర్గంధవదను దుఃఖజీవు నతికోపను విశీర్యమాణనఖత్వచుం బరమభక్తి నారాధించి తదుచ్ఛిష్టంబు కుడుచు చున్న నొక్కనాఁడు. 257

తే. కుడుచునెడవాని పెనువ్రేలుకూటిలోన, దునిసిపడియున్న వ్రేల్వుచ్చితోయజాతి
యేవగింపక యుచ్ఛిష్ట మిష్టలీలఁ, దగిలి కుడుచు చున్నంత నత్తరుణిఁ జూచి. 258

వ. దాని దయినపతిభక్తిగుణంబునకు మెచ్చి మౌద్గల్యుండు ప్రసన్నుం డయి నీ కెద్దియిష్టంబు వేఁడుమిచ్చెద ననిన నది యిట్లనియె మునీంద్రా నాకుం గామోప భోగేచ్ఛ పెద్ద గలదు నీవునుం దపశ్శక్తిఁ గామరూపధరుండ వయి యీ బీభత్సంబగురూపం బుడిగి మనోహరం బయినయాకారంబునం బంచథావిభక్తుండ వయి నన్ను రమియించి కామభోగంబులం దనుపు మనిన నమ్మునిదాని కిష్టం బైనవిధంబున నేను దేహంబులు దాల్చి మర్త్యదేవలోకంబులయందు బ్రహ్మర్షి దేవర్షిపూజితుం డై సూర్యరథం బెక్కి చని యాకాశగంగా జలంబుల నాపుతదేహుం డయి శీతాంశునంశుజాలంబుల వసియించి మేరు కైలాసంబులయందుఁ గ్రీడించుచు ననేకస్థానంబుల ననేకసహస్రవర్షంబులు నాలాయని యైనయింద్రసేన నుపభోగించి తృప్తుండై మౌద్గల్యుండు దాని విడిచి ఘోరతపంబు సేసి బ్రహ్మమయుండై [1]బ్రహ్మలోకంబునకుఁ జనిన నది కామభోగంబులం దనియక కాలవశంబున శరీరంబు విడిచి కాశిరా జనురాజర్షికిం

---

1 బ్రహ్మంబునుం గలిసె.

బుట్టి పెరుఁగుచుం గన్యాత్వమునఁ బెద్దకాలం బుండి తనదౌర్భాగ్యంబునకు నిర్వేదించి పతిం గోరి పశుపతి నుద్దేశించి యుగ్రతపంబు సేయు చున్నంత. 259

తే. దానికడకుఁ బ్రత్యేకంబ ధర్మవాయు, వాసవాశ్వినుల్ ప్రీతు లై వచ్చి దాని
నాత్మదేహాంశుజులకు దేహాంతరమునఁ, బత్నిఁగాఁ గోరి రధికసౌభాగ్యయు క్తి.

వ. అదియును గొండొకకాలంబు జలానిలాహార యై కొండొకకాలంబు నిరాహార యై కొండొకకాలం బేకపాదంబున నిల్చి కొండొకకాలంబు పంచాగ్నిమధ్యం బుననుండి యత్యుగ్రతపంబుసేసిన నీశ్వరుండు ప్రసన్నుం డయి వరంబు వేఁడు మనిన నక్కన్యక నాకుం బతిదానంబుఁ బ్రసాదింపు మని యర్థిత్వంబున నేను మాఱులు వేఁడినం గరుణించి యీశ్వరుండు నీకు దేహాంతరంబున నేవురుపతు లగుదు రనిన నది యిట్లనియె. 261

ఆ. సతికి నొక్కరుండ పతి గాక యొందును, బతులు పలుపు రవుట కతలఁ గలదె
లోకనాథ యిట్టిలోకవిరుద్ధంపు, వరము వడయ నమరవరద యొల్ల. 262

వ. అనిన దానికి రుద్రుం డిట్లనియె. 263

క. నావచనంబున నీ క,న్యేవురుపతులందు ధర్మ వెడపక యుండుం
గావున నిట్టివరం బిం,దీవరదళనేత్ర యిచ్చితిని దయతోడన్. 264

వ. అనిన నది యట్లని నయ్యేవురుపతులయందును బ్రత్యేకసంగమంబునను నాకుఁ గౌమారంబును బతిశుశ్రూషాసిద్ధియుఁ గామభోగేచ్ఛయు సౌభాగ్యంబునుం బ్రసాదింప వలయు ననిన రుద్రుండు దానికోరినవరంబు లెల్ల నిచ్చి గంగా తీరంబున నున్న యింద్రు నాయొద్దకుం దోడ్కొని రమ్మని పంచిన వల్లె యని

క. దక్షాధ్వర[1]మథనునకుఁ బ్ర,దక్షిణపూర్వమున మ్రొక్కి తడయక చని ప
ద్మేక్షణ సహస్రచక్షుఁ బ్ర,తీక్షించుచు నుండె సురనదీతీరమునన్. 266

వ. అట వైవస్వతుండు నైమిశారణ్యంబున సత్రయాగదీక్షితుం డయి ప్రాణి హింస సేయ కుండుటంజేసి మానవు లప్రాప్తమరణు లయి వర్తించు చున్న దాని సహింప నోపక యింద్రాదిదేవత లందఱు బ్రహ్మాపాలికిం జని భట్టారా మర్త్యు లమర్త్యు లయి నర్తిల్లువా రయిన వారికిని మాకును విశేషం బెద్ది యని దుఃఖించిన నయ్యమరుల కమరజ్యేష్ఠుం డిట్లనియె. 267

క. ఎంతకుఁ గృతకార్యం డగు, నంతకుఁ డీ రంతకును భయం బందక ని
శ్చింతమున నుండుఁ డాతం, డంతము నొందించుఁ దొంటియట్టుల నరులన్. 268

క. ఆవైవస్వతువీర్యము, మీవీర్యముఁ దాల్చి [2]సూర్యమిత తేజులు దా
రేవు రుదయింతు రాతని, కావించువిధానమునకుఁ గారణ మగుచున్. 269

వ. అనిన నమరపతిపురోగము లయినయమరు లెల్ల నమరాపగాసవిధాపంబునకుం జనునప్పుడు తత్సలిలమధ్యంబున నొక్కకన్యక యేడ్చు చున్న దానికన్నీళ్లు

1 దమను. 2 హార్యమిత తేజము వా.

కనకకమలంబు లయినం జూచి వేల్పులుం దానును విస్మయం బంది యింద్రుం డక్కన్యయొద్దకుం జని యేడ్చెద వెందులదాన వని యడిగిన నది యింద్రున కిట్లనియె. 270

ఆ. నాదురోదనంబు నన్ను నెఱుంగఁగ, వలత యేని యమరవల్లభుండ
నాపిఱుంద రమ్ము నావుడు నప్పు డ,వ్వనితపజ్జ నరిగె వాసవుండు. 271

వ. ఇట్లక్కన్యకపిఱుంద నరుగువాఁడు ముందఱ హిమవదచలకందరారచితరత్న వేదికాతలంబున సింహాసనాసీనుం డయి [1]వరుణరూపంబున నొక్కతరుణితో జూదం బాడు చున్న యాదిదేవుం గని వరుణుండ కా వగచి సురపతి కరం బలిగి యిట్లనియె. 272

మ. అమితస్థావరజంగమం బయినబ్రహ్మాండంబు దా నింతయుఁ
మమతాగోచర మాత్రిలోకములు నస్మద్బాహుపజ్రానుపా
ల్యము లే నింద్రుఁడ నిట్టిన న్నుఁ బొక లీలఁ జూద మాడంగ ను
త్తమసింహాసన మెక్క నీకుఁ జనునే దర్పించి నాముందటన్. 273

వ. అనిన రుద్రుం డలిగి రౌద్రాకారంబున వానిం జూచి మదీయక్రీడారసభంగంబుఁ జేసినయిద్దుర్మదుం బట్టి తెమ్మని యక్కన్యకం బంచిన నప్పుడు దానికరస్పర్శనం బున విచేష్టితుం డయి మహీతలంబుపయిం బడినయయ్యింద్రునకు రుద్రుం డిట్లనియె 274

క. గర్వించి పలికి తగు నీ, గర్వము భుజవీర్యమును బ్రకాశంబుగ నీ
పర్వత[2]వివరము దెర్చి వి, గుర్వింపుము చూత మనిన గోత్రభిదుండున్. 275

సీ. హరువచనమున నాగిరిరాజ[3]వివరంబు గరములఁ బట్టి చెచ్చెర దినేశ
చండమయూఖముల్ రెండువిధంబులై యుండంగఁ [4]దెర్చి యాఖండలుండు
దనయట్టివారల ఘనశరీరుల నందు నలువుర నన్యుల వెలయఁ జూచి
యే నిట్టు లేలొకో యేనుప్రకారంబు లయితి నిం దనుచు విస్మయముఁ బొంది

ఆ. యున్నఁ జూచి హరుఁడు గ్రన్న నయ్యింద్రుల, నేవురను మహానుభావ మెసఁగ
మనుజయోనిఁ బుట్టుఁడని పంచె గీర్వాణ, హితము సేయుపొంకె మతిఁ దలంచి.

వ. వారలు ధర్మానిలశక్రాశ్వినులు దమకు నాథారకర్తలు గా ధర్మజభీమార్జున నకులసహదేవు లనంగాఁ బుట్టిరి మఱి కమలభవప్రముఖనిఖిలసురగణప్రార్థితుం డయి నారాయణుసితాసితకేశద్వయంబు బలదేవవాసుదేవు లై దేవహితార్థం బుద్భవించిన నందు వాసుదేవుండు వారలకుఁ [5]గార్యసహాయుం డయ్యె న

---

1 ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారపు (2) (11-15-3) 13-5-22 ప్రతులలో 'తరుణ రూపంబున' 'తరుణుండ' అని దిద్ది గీర్వాణపుతీర్వని వ్రాయఁబడియె. 2 శిఖరము (దించి; ద్రచ్చి; దెచ్చి) గూల్చి; శిఖరం బెత్తి. 3 శిఖరంబు. 4 దీర్చి; దెచ్చి; ద్రచ్చి; దించి. 5 కార్యఖడ్గ.

య్యింద్రుల కేవురకును నేకపత్నిగాఁ దపంబు నేసి శ్రీమూర్తియయినయజ్ఞసేని యజ్ఞవేదిం బుట్టి నమ్మవేని వీరలపూర్వదేహంబులఁ జూడుమని కృష్ణద్వైపాయనుండు ద్రుపదునకు దివ్యదృష్టి యిచ్చి చూపిన. 277

ఉ. చారుమణిప్రభాపటలజాలవిచిత్రకిరీటమాలికా
భారములక్ సముద్యదినపావకవర్ణములక్ సువర్ణకే
యూరవిభూషణావళుల నొప్పుచు నున్నతదీయదేహముల్
ధీరుఁడు సూచెఁ దాళసమదీర్ఘతఁ బొల్చినవాని నేనిటిన్. 278

వ. మఱియు సకలలావణ్యమూర్తి యై వారల కేవురకుఁ బత్నిగాఁ దపంబు నేసిన యక్కన్యకపూర్వదేహంబును జూచి విస్మితుం డయి హర్షించి యున్న ద్రుపదునకు వెండియుం గృష్ణద్వైపాయనుం డిట్లనియెఁ దొల్లి నితంతుం డను రాజర్షికొడుకు లనంతబలపరాక్రములు సాల్వేయ శూరసేన శ్రుతసేన బిందు సారాతిసారు లనువా రేవురుం బరస్పరస్నేహవినయంబుల నతిప్రసిద్ధు లయి పెరుఁగుచు నౌశీనరపతికన్యక నజిత యనుదాని స్వయంవరంబునఁ బడసి వివాహం బయి. 279

క. కాంతివిశేషవిలాసా,నంతశ్రీ దనరునజితయం దనఘులు నై
తంతువు లేవురుఁ బడసిరి, సంతానము వేఱువేఱ సత్కులఁ మెసఁగన్. 280

వ. తొల్లింటిమహాత్ములయందును నిట్టిచరితంబులు గలవుం గావునఁ బాండవుల కేవురకు ద్రౌపదిం గ్రమంబునఁ బాణిగ్రహణంబు నేయింపు మిది మనచేసిన యది గాదు దైవాధిష్ఠితం బని ద్రుపదు నొడంబఱిచి కుంతియుఁ బాండవులు నున్నచోటికి ద్రుపదసహితుం డయి కృష్ణద్వైపాయనుండు వచ్చి యుధిష్ఠిరునకి ట్లనియె. 281

ద్రౌపదీవివాహమహోత్సవము.

ఆ. నేఁడు పుణ్యదినము నెమ్మితో రోహిణీ, యుక్తుఁ డయి శశాంకుఁ డున్న వాఁడు
మంత్రవంతముగఁ గ్రమంబున నేవురుఁ, బెండ్లి యగుఁడు కృష్ణఁ బ్రీతితోడ.

వ. అని నిశ్చయించి పంచినం బాంచాలపతియును గరం బనురాగంబునఁ బురం బష్టశోభనంబు నేయించి సమారబ్ధవివాహమహోత్సవుం డయ్యె నంత నిరంతరక్రముకకదళీస్తంభశుంభత్సంభృతనవామ్లూశ్వత్థపల్లవమాలాలంకృత ద్వారతోరణంబులను జందనోదకసంసిక్తప్రాంగణరంగవల్లీకృతకర్పూరమౌక్తికప్రకరంబులను గౌతుకోత్సవమంగళశృంగార [1]వరాంగనాప్రవర్త్యమానస్వనియోగకృత్యంబులను నుత్సవసందర్శనాగతానేకరాజన్యసుహృద్బాంధవబ్రాహ్మణసంకులంబుననుం జేసి యొప్పుచున్న ద్రుపదరాజమందిరంబునం బూర్వోత్తరదిగ్భాగంబున విచిత్రనేత్ర [2]వితతవితానముక్తమౌక్తికకుసుమమాలాలంబనాభిరామం

---

1 వారా. 2 వివిధ.

బును సమీచీనచీనాంశుకవిరచితస్తంభవేష్టనంబును బ్రత్యగ్రపల్లవశాల్యక్షతాంచితకాంచనపూర్ణకలశోపశోభితంబును లాజాజ్యసంపూర్ణసౌవర్ణపాత్రనవసౌరభబహువిధపుష్పసమిత్కుశాl శ్మశమ్యాభిరమ్యంబును నవగోమయశ్యామమరకత2మణిప్రభాపటలవిలిప్తహిరణ్మయవేదీమధ్యసమిద్ధాగ్నికుండమండితంబును సర్వాలంకారసుందరంబు నయినవివాహమండపంబునకుం జని నిజపురోహితుండయినధౌమ్యుండాదిగా ననేకవిద్వన్మహీసురనివహంబుతోఁగరంబొప్పి.

సీ. అనఘులు కృతమంగళాభిషేకులు ధృతసముచితవేషప్రశస్తరత్న
భూషణుల్ గౌరవపుంగవు లేవురు నేతెంచి రంతఁ బూర్ణేందువదన
యధికపిదగ్ధపుణ్యాంగనావిరచితలలితప్రసాధనాలంకృతాంగి
కమలాక్షి కమనీయకాంతాసహస్రంబుతోఁ జనుదెంచె నాద్రుపదతనయ

ఆ. భూరిభూసురేంద్రపుణ్యాహరవమును, మంగళప్రగీతమధురరవము
వివిధతూర్యవేణువీణారవంబును, విస్తరిల్లెవిపులవిభవయుక్తి. 284

క. వితతప్రదక్షిణావ, ర్తితదీప్తశిఖానలమున ధృతి వేల్చెఁ బురో
హితుఁ డగుధౌమ్యుఁడు బుధస,మ్మతుఁడువివాహప్రయుక్తమంత్రాహుతులన్. 285

వ. ఇట్లు వేల్చి ముందఱ ధర్మపుత్రునకు ద్రుపదరాజపుత్త్రిం బాణిగ్రహణంబుసేయించి తొల్లి యేవురకు వివాహంబు సేయునప్పుడు కన్యాత్వంబు దూషితంబుగాకుండ నీశ్వరువరంబునం గౌమారత్వంబు వడసినయక్కన్యకం గ్రమంబున భీమార్జున నకులసహదేవులకుం బాణిగ్రహణంబు సేయించిన. 286

తే. జనులయాశీరవంబును జదలఁ దివురు, దేవదుందుభినాదంబు దివ్యగంధ
మందగంధవహామోదమానకుసుమ, వృష్టియును మహాముదముతో విస్తరిల్లె. 287

వ. అని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పె ననిన. 288

క. విద్యావిలాసపార్థివ, విద్యా4ధర నిఖిలరాజవిద్యానిధి శీ
తద్యుతివిశదయశఃప్ర,సరద్యోతితసర్వలోకరాజమహేంద్రా. 289

స్వాగతము. రాజరాజ గుణరాజిత రాజ, తేజ రాజకులదీప విశిష్టాం
భోజమిత్ర నృపపూజితపాదాం,భోజ భూవినుత పుణ్యవరేణ్యా. 290

గద్యము. ఇది సకలసుకవిజనవినుత నన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం దాదిపర్వంబున ధృష్టద్యుమ్న ద్రౌపదీసంభవకథనంబును కృష్ణద్వైపాయన సందర్శనంబును గంగాతీరంబున నంగారపర్ణు నర్జునుండు జయించుటయుఁ దాపత్యవసిష్ఠారోపాఖ్యానంబును ద్రౌపదీస్వయంవరంబును బంచేంద్రోపాఖ్యానంబును ద్రౌపదీవివాహంబును నన్నది సప్తమాశ్వాసము.

---

1 పలాశరమ్యాభిరమ్యంబును. 2 మణిమాక్తిక...కుట్టిమవిలిప్త. 3 దిశల; నధిక. 4 ధిప... తద్యుతినిజవిశదయశఃప్ర,ద్యో...రాజనరేంద్రా.

శ్రీ

గణేశశారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

ఆదిపర్వము - అష్టమాశ్వాసము.



విభవ[1]నిత్యనిలయ ద
యావర్ధితథారుణీసురాన్వయ [2]వేఁగీ
భూవల్లభ నిఖిలజగ
త్పావనశుభచరిత భావభవనిభసుభగా. 1

పాండవులు ద్రుపదరాజపురంబున నిష్టోపభోగంబు లనుభవించుచు సుఖం బుండుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహాములకుం జెప్పె నట్లు పాండవు లేవురకుం
బాంచాలిం బరమోత్సవంబున వివాహంబు సేయించి ద్రుపదుం డయ్యింపురకు
వేఱువేఱ యనర్ఘ్యమణిఖచితంబు లైనయాభరణంబులను నపరిమితంబు లైన
యర్థరాసులను సౌవర్ణంబులయినశయ్యాసనపరికరంబులను [3]నూఱేసిభద్రగజం
బులను నూఱేసికాంచనరథంబులను వేయేసికాంభోజహయంబులను పదివేవు
రేసి వరవస్త్రాభరణభూషితు లగుదాసదాసీజనంబులను నూఱేసివేలు పాఁడి
మొదవులను నగ్నిసాక్షికంబుగా నరణం బిచ్చిన. 2

క. చతురుదధివలయనిఖిల,క్షితితలసామ్రాజ్యలక్ష్మికిని మూలం బై
సతి యాజ్ఞసేని పతులకు, నతిముద మొనరించెఁ దుల్య మగు[4]శుశ్రూషన్. 3

సీ. కోడలియుత్తమగుణముల కెంతయు సంతోషమునఁ బొంది కుంతిదేవి
లలితాంగి హరియందు లక్ష్మిని మఱి చంద్రునందు రోహిణి నింద్రునందు శచిని
నవ్వసిష్ఠమునీంద్రునం దరుంధతిఁ బోలి సుందరి నీపతులందుఁ బ్రీతిఁ
బతిభక్తి యొప్ప నపత్యంబుఁ బడయుము గురువృద్ధబాంధవాతుర[5]విశిష్ట.

ఆ. జనుల నతిథిజనుల సతతంబుఁ బూజింపు, మన్న దానమున ధరామరేంద్ర
వరులఁ దనుపు మఖిలవసుమతీప్రజ కెల్లఁ, గరుణ గలుగు మమ్మ కమలనేత్ర. 4

---

1 నీతి. 2 వర (నుత) వేఁ, గీవల్లభ. 3 నూఱు నేసి; వేయి నేసి. ఇట్లే కొన్ని ప్రాచీనతాళపత్రగ్రంథములు. 4 పరిచర్యక. 5 విపన్న.

ఉ. పూని పరాక్రమం బెసఁగ భూతలనాథుల నోర్చి వీర లై
యీనవఖండమండితమహీతల మేలుచు నీపతుల్ పదో
జానన రాజసూయమఖమాదిగ నధ్వరపంక్తి సేయుచో
మానుగఁ బత్ని వీ వగుము మానితధర్మవిధానయుక్తితోన్. 5

క. ఇందీవరలోచన నీ,యం దే నభినందితాత్మ నైనట్టులు నీ
నందనులయందుఁ బౌత్రుల, యందును నభినందఁ వగుమ యని దీవించెన్. 6

వ. అట వాసుదేవుండు ద్రౌపదిని బాండవు లేవురు వివాహం బగుట విని సంత
సిల్లి వా రేవురకు వజ్రవైడూర్యమరకతమౌక్తికవిభూషణంబులును నానా
దేశవిచిత్రవస్త్రంబులును ననేకకరితురగరథరత్నశిబికావిలాసినీనివహంబులుం
బుత్తెంచిన. 7

చ. విలసితరాజ్యలీలఁ బరవీరభయంకరు లై గుణంబులఁ
వెలయుచుఁ బాండవుల్ విదితవిక్రము లుండుటఁజేసి దేవతా
దులవలనఁ భయంబు ద్రుపదుం డెఱుఁగండ తదీయదేశముల్
[1]దలరక యొప్పె రోగభయతస్కరడామరవర్జితంబు లై. 8

దుర్యోధనుఁడు దండ్రితో నాలోచించుట.

వ. ఇట్లు పాండవులు ద్రుపదుపురంబున [2]నఖిలరాజ్యవిభవసమన్వితు లయి యొక్క
సంవత్సరం బుండునంత నంతయు నెఱింగి దుర్యోధనచారు లరిగి కర్ణదుశ్శాసన
సౌబలసోమదత్తపరివృతుం డయి యున్న దుర్యోధనునకు మ్రొక్కి యి ట్లనిరి.

సీ. కర్ణశల్యులు మొదల్ గాఁ గలభూపతు లత్యంతబలవంతు లస్త్రవేదు
లుద్ధతుల్ మోపెట్ట నోపనిచాప మశ్రమమున మోపెట్టి చదలఁ దిరుగు
నయ్యంత్ర మేసి మీయందఱుముందటఁ గృష్ణఁ దోడ్కొని యొక్కకృష్ణవర్ణుఁ
[3]డెక్కటి కానీను నేపు రణంబులో నోడించి జయలీల నున్న యాతఁ
ఆ. డర్జునుండు మఱి మహాబాహుబలమున, [4]శల్యుఁ ద్రెళ్ళ వైచి శత్రువరుల
నెల్లఁ దల్లడిల్ల నెగిచినయాతండు, భీమసేనుఁ డమితభీమబలుఁడు. 10

చ. అని మొన నట్లు దాఁకినమహారథులఁ ధృతరాష్ట్రికాజనం
దనుల [5]బలాఢ్యులఁ దళితదర్పులఁ జేసినవారు ధర్మనం
దనయము లుగ్రవీరు లని తద్విధ మంతయు నేర్పడంగఁ జె
ప్పిన విని కౌరవప్రభుఁడుఁ బెల్కుఱి తద్దయు [6]దుగిఖితాత్ముఁ డై. 11

వ. అక్కట పురోచనుం డొక్కరుండ లక్కయింట దగ్ధుం డయ్యెం గా కేమి
దై వానుకూల్యంబు లేక మానుషం బెంత యయ్యు నేమి సేయుఁ బాండవు[7] లేమి

---

1 తలఁ (క) గక. 2 నధికరాజ్య (సత్త్వ). 3 డెక్కటిరణములో నేపునఁ గానీను.
4 శల్యుత్రు ళ్లడంచి. 5 ననేకులఁ విగత. 6 భీతచిత్తుఁ డై. 7 లెంత.

దైవసంపన్ను లైరో యని వగచి యాయవసరంబున ద్రుపదు [1]భేదించి పాండ
వుల నుత్సాదింపవలయు నెట్లనిన. 12

ఉ. యాదవవృష్ణిభోజవరు లందఱుఁ బొండవపక్షపాతు ల
చ్చేదివిభుండు వారలన చేకొనువాఁ డగు [2]పీర లెల్ల నా
త్మోదయవృద్ధిపొంచెను దదున్నతిఁ గోరుదు రట్లు గావునన్
భేదము సేయఁగా వలయుఁ బెల్చున యందఱుఁ గూడ కుండఁగన్. 13

వ. అని దుర్యోధనుండు పాండవపాంచాలవిభేదనోపాయంబుఁ జింతించు చుండె
నంత విదురుండు పాండవాభ్యుదయంబును బొంచాలీస్వయంవరంబును దుర్యో
ధనాదులు భగ్నదర్పు లగుటయు విని సంతసిల్లి పాండవులు ద్రుపదరాజ
పుత్త్రిం బెండ్లి యై ద్రుపదుపురంబున నున్నవా రని ధృతరాష్ట్రునకుం జెప్పిన
నతం డిట్లనియె. 14

ఆ. యజ్ఞసేనుకూఁతు నభిజాత నాతని, యజ్ఞవేది నుదిత యయినదాని
ననఘునిధి వివాహ మయి పాండునందనుల్, [3]మిగుల మిత్రబలసమృద్ధు లయిరి.

క. కొడుకులయభ్యుదయము విని, కడు సంతస మయ్యె నిపుడు కౌరవకుల మే
ర్పడ వెలిఁగె[4]నెల్లరాజుల, నొడిచినభుజవీర్యమున మహోత్సాహమునన్. 16

వ. అని విదురునకు మనగిప్రియంబుగాఁ బలికి యంతగిపురంబునకుం జని యంత
స్తాపం బేర్పడ కుండ నుండునంతఁ [5]గర్ణదుర్యోధనులు ధృతరాష్ట్రిపాలికిం జని
యి ట్లనిరి. 17

క. రేయును బగలును విదురుఁడు, నీయొద్దన యునికిఁజేసి నేరము పలుకన్
మాయిష్టం బెఱిఁగింపఁగ, ధీయుత యెడఁ గంటి మిన్ని దివసంబులకున్. 18

క. విదురుఁడు పాండవహితుఁ డని, మొదలన యెఱిఁగియును నతివిమోహంబునన
విదురువచనంబ నిలుపుదు, హృదయంబున నతఁడు పెద్దయిష్టుఁడు మీకున్.

వ. అనిన వారలకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 20

సీ. పలుకులఁ జెయ్వుఱఁ బొండవులకుఁ బ్రీతి గలయట్ల యుండుదుఁ గాని నాదు
హృదయంబు విదురున కెన్నండు నెఱిఁగింప నేను మీతలఁచినయివ్విధంబ
తలఁచుచు నుండుదు దైవసంపద గలవారలఁ బొండవవరుల నేమి
సేయంగ నగు నెద్ది చెప్పుఁ డిష్టం బింక ననిన విచిత్రవీర్యాత్మజునకు

ఆ. దుష్టచేష్టితుండు దుర్యోధనుం డిట్టు, లనియెఁ జిత్తగింపు మవనినాథ
పాండురాజసుతులఁ బొంచాలపతియొద్ద, నుండకుండఁ జేయు టుచిత మిపుడు.

వ. అది యె ట్లనినం బుత్త్రమిత్రబాంధవబలసంపన్నుం డైనద్రుపదునొద్దఁ బొండవు

---

1 నొడిచి. 2 వార...సిద్ధికంటెను. 3 మిగిలి. 4 నెల్లవారల, నొడిచిరి. 5 కర్ణ దుశ్శాసన సౌబలులతో దుర్యోధనుండు తండ్రిపాలికిం జని (వచ్చి) యి ట్లనియె. (మూలమున కర్ణదుర్యోధను లిద్దఱే వచ్చిరని యున్నది.)

లుండువారైన వారలం గృష్ణబలదేవులు యదువృష్ణిభోజాంధకవర్గములతో వచ్చి కూడిన నెవ్వరు సాధింపనోపరు గావున నెడ సేయక ద్రుపదుండు పాండవుల విడుచునట్లుగా భేదింత మొండె వలను గలవారలం బంచి కౌంతేయమాద్రేయులను దమలో విరక్తు లగునట్లుగాఁ జేయింత మొండె నతిలలితప్రమదాజనంబులఁ బ్రత్యేకంబ యేవురకుం బ్రయోగించి ద్రౌపదివలన విరక్తిఁ బుట్టింత మొండె నేవురకు నొక్కతియ యా లగుట కష్టం బని [1]ద్రోవదిఁ బాండవుల వలన విగతస్నేహఁ గావింత మొండె నుపాంశుప్రయోగంబుల భీము వధియించి తక్కినవారల బలహీనులం జేయుదము. 22

ఆ. గాడ్పు[2]చూలి పిఱుఁదుఁ గావంగ నర్జును, నోర్వ నమరు లైన నోప రాజి
నతఁడు నిహతుఁ డగుడు నశ్రమంబునఁ బార్థు, నొక్కరుండ కర్ణుఁ డోర్వనోపు. 23

వ. ఈయుపాయంబులలో నెయ్యది యుచితంబును నపగతదోషంబును నదీర్ఘసూత్రంబును నగు నట్టిదానిం జెచ్చెర ననుష్ఠించునది యనినఁ గర్ణుం డి ట్లనియె. 24

సీ. ఆర్యవృత్తుండు [3]రాజాధమధర్జితుం డభిమతసంబంధుఁ డయినవాఁడు
గుణవంతు లగుచున్న కొడుకులు గలవాఁడు పాంచాలుఁడేలయప్పాండుసుతుల
వినయసంపన్నుల విడుచువాఁ డగు మఱి పాండునందను లేకపత్నియంద
కర మనురక్తులు గావునఁ దమలోన నేల భేదిల్లుదు రెన్నఁ డయ్యె
ఆ. నొక్కసతికిఁ బతులు పెక్కండ్రు రగు టిది, సతులకోర్కి గాన యతివ కృష్ణ
సుందరాంగి వారియం దేల యపరక్త, యగు మనోముదంబుఁ దగులుఁ గాక. 25

వ. మఱి భీమసేనుండు దొల్లి మీఁచేసినయుపాంశువధల నేమియయ్యె నింకను నట్లు కావున నీయుపాయప్రయోగంబు లన్నియు నుడిగియిప్పుడ పాండవులయందు విక్రమంబు ప్రయోగించుట కార్యంబు. 26

చ. ఘన మగువిక్రమంబునన కాదె జగత్త్రితయంబుఁ బాకశా
సనుఁడు జయించె భూతలము సర్వము ముక్ భరతుండు విక్రమం
బునన జయించె విక్రమము భూరియశఃప్రియ మైనరాజనం
దనులకు సర్వసాధనము [4]ధర్మవు శత్రునిబర్హణంబులన్. 27

వ. కావునఁ జతురంగబలసాధనసన్నద్ధుల మయి యుద్ధంబునం బొంచాలు భంజించి పాండవుల నొండుగడసుండ నీక తోడ్కొని తెత్తమనినఁ గర్ణులకు లాకర్ణించి ధృతరాష్ట్రుం డివియ కార్యం బగునయినను [5]మతిమంతులతో విచారించి చేయుదమని భీష్మ ద్రోణ విదుర శల్య కృపాశ్వత్థామసోమదత్తాదులం బిలువంబంచి యంతయు నెఱిఁగించిన భీష్ముండు దుర్యోధనుం జూచి యి ట్లనియె. 28

మత్తకోకిలము. ధీమ [6]లౌధృతరాష్ట్రపాండు లతిప్రశస్తగుణుల్ ప్రసి

---

1 ద్రౌపదికిం...విగతస్నేహంబు. 2 చూలు. 3 రాజాధర్మవర్జితుం; రాజాన్వయ (వర్ధిష్ణుఁ) వర్ధితుం. 4 తథ్యము...బిలన్. 5 మంత్రులతో. 6 లీ.

ద్ధోరుకీర్తులు నాకు నిద్దఱు నొక్కరూప తలంపఁగా
వీరు వా రన నట్టిబుద్ధివి[1]వేక మెన్నఁడు లేదు గాం
ధారిపుత్రశతంబునందుఁ బృథాతనూజులయందు [2]మున్. 29

భీష్మద్రోణులు దుర్యోధనునకు బుద్ధి సెప్పుట.

వ. అప్పాండవులతోడి విగ్రహంబు సేత కెన్నఁడును నొడంబడనేరఁ బిత్రృపై తా
మహం బయిన రాజ్యంబునకు నీయట్ల వారు నర్హులు గావున వారికి నర్థరాజ్యం
బిచ్చిన నీకును నీబాంధవులకును లోకంబులకును బ్రియం బగు నట్లు గాని
నాఁ డపకీర్తి యగుఁ గీర్తి [3]నిలుపుటయ కాదె జనులకు జన్మఫలంబు. 30

ఆ. కీర్తిలేనివానికిని జీవనంబు నిరర్థకంబ చూవె [4]యవనినాథ
నిత్యమయినధనము నిర్మలకీర్తియ, యట్టికీర్తివడయు [5]టశ్రమంబె. 31

క. ఇలఁ గీర్తి యెంతకాలము, గలిగి ప్రవర్తిల్లె నంత[6]కాలంబును ని
త్యుల కారె కీర్తిగలపు,ణ్యులు కీర్తివిహీనుఁ డెందునుం బూజ్యుండే. 32

వ. కీర్తియు నపకీర్తియు జనులకు స్వర్గనరకనిమిత్తంబులు గావున నపకీర్తి పరి
హరించి పైతృకం బగురాజ్యంబు పాండవుల కిచ్చి వారితోడ బద్ధప్రణయుండ
వయి కీర్తి నిలుపు మనిన భీష్మపలుకులకు సంతసిల్లి ద్రోణుండు దుర్యోధనున
కిట్లనియె. 33

చ. బహుగుణ [7]ముత్తమోత్తమము పథ్యము తథ్యము సాధుసమ్మతం
బహితబలప్రమాథి విపులార్థయుతం బగుటఁ భవత్పితా
మహువచనంబుఁ జేకొనుము మానుగ వారలతోడ [8]నీవు వి
గ్రహ మొనరింప నేమిటికిఁ గౌరవసౌబలకర్ణశిక్షలన్. 34

మ. విలసద్ధర్మవిశుద్ధవృత్తులు వయోవృద్ధుల్ కుశాగ్రీయబు
ద్ధులు మధ్యస్థులు కార్యనిర్ణయసమర్థుల్ మానమాత్సర్యదూ
రులు నాఁజాలినవారిపల్కులకు వైరుద్ధ్యంబు గావించు న
జ్ఞులు భూనాథున కాప్తులుఁ సఖులు నై [9]శోషింతు రత్యంతమున్. 35

చ. తనరుచు దైవయుక్తిమెయి ధర్మవు సత్యముఁ దప్పకున్నయ
య్యనఘులపైతృకం బయినయంశము మిన్నక వజ్రపాణి కై
నను గొనఁ బోలునయ్య కురునందన పాండుతనూజు లున్నవా
రని విని వారికిం దగుప్రియం బొనరింపక యున్కి ధర్మమే. 36

వ. వారితో విగ్రహించుట కార్యంబు గాదు కావునఁ బాండవద్రుపదధృష్టద్యుమ్న
కుంతీద్రౌపదులకుఁ బ్రియపూర్వకంబున నుచితభూషణాంబరావళులు వేఱువేఱ
యిచ్చి పుచ్చి పాండవుల నిందులకుఁ దోడ్కొని వచ్చువారుగా దుశ్శాసనవికర్ణ

---

1 భేద. 2 నున్. 3 రక్షించుటయ కాదె రాజులకు. 4 యవనినాథ. 5 ఁడశ్ర
మంబ. 6 కాలము ధర. 7 వస్తుభూషణము. 8 నిష్ఠు, 9 శోభింతు.

ప్రభృతుల సమకట్టి పఱపు మనిన ద్రోణుపలుకు లవకర్ణించి కర్ణుం డి ట్లనియె. 37

తే. ముదుసళులు దమ కిమ్ముగాఁ జదివికొంద్రు, గాక పతులకు హిత మగుకర్జ మేల
యొలసి చెప్పుదు రహితులఁ గలపికొనుట, ధర్మ వని రిది నయవిరుద్ధంబుగా దె.38

వ మంత్రులు దమతమబుద్ధిదోషంబుల నెట్లునుంబలుకుదురు వారలసాధుత్వంబును నసాధుత్వంబును నెఱుంగ వలయు నె ట్లనినఁ దొల్లి [1]నితంతు వసుమగధరాజు వికలేంద్రియవర్గుం డయి శ్వాసమాత్రంబ తక్క రాజ్యతంత్రంబునం దసమర్థుం డై యున్న నాతనిమంత్రి యేకప్రధానుం డయి రాజ్యతంత్రంబెల్లఁ దనవశంబ యగుటంజేసి వాని నవమానించి తదీయరాజ్యవిభవం బెల్లఁ జేకొనియె వాఁడును విక్రమహీనుం డయి రాజ్యంబు గోల్పడియెం గావున మంత్రులు హితుల పోలె నుండి యహితం బాచరింతురు మీయిద్దఱపలుకులు మాకుం జూడ నహితంబు లనిన నలిగి వానికి ద్రోణుం డి ట్లనియె. 39

క. ఉడుగక యే మహితముఁ బలి, కెడువారము నీవు హితవు [2]క్రియగొనఁగాఁ బ
లెడువాఁడవు మాకంటెను, గడఁ హితుఁడవు నీవకావె కౌరవ్యులకున్. 40

క. [4]నీకఱపుల నిక్కురుకుల, మాకుల్యముఁ బొందు టేమి యాశ్చర్యము సౌ
మ్యాకృతులు గానివారల, వాకులు శిక్షలు నుపద్రవంబుల కావే. 41

వ. అనుచున్నసమయంబున నయ్యిద్ధఱ వారించి విదురుండు ధృతరాష్ట్రున కి ట్లనియె.

సీ. ధర్మార్థవిత్తముల్ తథ్యవాదులు వయోవృద్ధులు మధ్యస్థవిమలమతులు
ద్రోణగాంగేయులు దురితవిదూరులు ని న్నెన్నిడి గఱపిరి నెమ్మితోడ
దానిన చేయుట ధర్మవు వారలకంటె హితుల్ నీకుఁ గలరె యొఱులు
దుర్యోధనుండును దుశ్శాసనుండును గర్ణుండు శకునియుఁ గరము బాలు

ఆ. రెఱుఁగ రిదియు ధర్మ విది యధర్మం బని, యట్టివారిపలుకు లాదరించి
వినక పాండుసుతుల వేగ రావించి వా,రలకుఁ బ్రీతి నర్ధరాజ్య మిమ్ము. 43

మ తమకుం దార యజేయు లెవ్వరికి దోర్దర్పంబునఁ దానిపై
శమితారాతిబలుండు వారలకుఁ బాంచాలప్రభుం డిప్డు సు
ట్టము దా నయ్యెఁ దదాత్మజుం డయినధృష్టద్యుమ్నుఁడుఁ వారితో
సమవీర్యం డొడఁగూడె నిష్టసఖుఁ డై సంబంధబంధంబునన్. 44

మ. బలదేవాచ్యుతసాత్యకుల్ దమకు నొప్పఁ మిత్రులుం గూర్చుమం
త్రులుఁ గా దైవము మానుషంబుఁ గలనిత్యుల్ నీకు దుర్యోధనా

---

1 వినందుండను; నిరవధ్యుండను "శ్రూయతే హి పురా కశ్చిదంబువీచ ఇతీశ్వరః, ఆసీద్రాజగృహే రాజా మాగధానాం మహీక్షితామ్" అని సం. 2 కేవలముగఁ. 3 చూవె.
4 నీకతమున నీ...(నీకఱపుట విని) మాకులతఁ (మాకులితము) బొందుఁడేమి.

దులకంచెం గడు భక్తు లెంతయు వినీతుల్ వీరు లప్పాండుపు
త్రులు నీపుత్రుల కారె వారిఁ దగునే దూరస్థులం జేయఁగాన్. 45

ఉ. ఆహవభూమిలోనఁ బరమార్థము పార్థుఁడు వైరివాహినీ
వ్యూహము వ్రచ్చుచోట మఘవుండును వారికి మార్కొనంగ ను
త్సాహము సేయఁ డన్న లఘు[1]సారు లధీరు లసాహసుల్ నిరు
త్సాహులు ద్రోహులై యెదిరి చత్తురొ మందురొ మానవేశ్వరా. 46

ఉ. ఆయతబాహుఁ డాతనికి నగ్రజుఁ డగ్రణి [2]పోరులందు నా
గాయుతసత్త్వుఁ డుద్ధతయుగాంతకృతాంతనిభుండు భీముఁ డ
వ్వాయుజసవ్యసాచుల నవార్యబలోన్నతిఁ బోలు చున్నమా
ద్రేయు లజేయు లెవ్వరికి దేవసముల్ సమరాంతరంబునన్. 47

క. తమ్ములయట్టుల తనకు వశమ్మయి ధర్మ్మవును ధృతియు సత్యముఁ గారు
ణ్యమ్మును నొప్పఁగఁ జేర్మి నిజమ్ముగ మనుధర్మజున కసాధ్యము గలదే. 48

వ. వారలబలపరాక్రమంబు లెల్లవారికి దృష్టపూర్వంబుల యట్టివారితోడ విగ్ర
హంబు సేయుదుర్బుద్ధులుం గలరె నీపుణ్యమ్మున నమ్మహాత్ములు జననీసహితంబు
లక్కయింట బ్రతికిరి నీయందుఁ బురోచనదిగ్ధం బయినదుర్యశఃపంకంబుఁ
బాండవానుగ్రహాజలంబులంజేసి కడిగికొనుము దుర్యోధనాపరాధంబున నఖిల
మహీప్రజకు నపాయం బగు నని తొల్లియు నీకుం జెప్పితి నట్లు గా కుండ
రక్షింపు మనిన విని ధృతరాష్ట్రుండు విదురున కిట్లనియె. 49

క. నీవును భీష్ముఁడు ద్రోణుఁడు, భూవినుతవిశుద్ధధర్మ్మబుద్ధుల రగుటన్
మీవచనమున [3]కివజ్ఞత, గావింపఁగ నంతకార్యగతిమూఢుఁడనే. 50

వ. మీపంచినవిధంబున నప్పాండవుల కర్ధరాజ్యం బిచ్చెదనని భీష్మవిదుర ద్రోణాదు
లయినబాంధవప్రధానులయు దుర్యోధనాదు లయిన[4]పుత్రులయు సమక్షంబున
నిశ్చయించి యప్పుడ పాండవులం దోడ్తేర విదురుం బంచిన నాతండును ధృత
రాష్ట్రశాసనంబున ద్రుపదపురంబునకుం జని పుత్రభ్రాతృపరివృతుం డైయున్న
ద్రుపదుని వాసుదేవసహితు లై యున్న పాండవులనుం గాంచి ధృతరాష్ట్రుండు
పుత్తెంచినవివిధరత్నభూషణాదుల వేఱువేఱ యిచ్చి తానును వారిచేతఁ బ్రతి
పూజితుం డై కేశవపాండవసమక్షంబున విదురుండు ద్రుపదున కిట్లనియె. 51

మ. అభిజాతుండవు ధర్మ్మశీలుఁడవు నీయం దైనసంబంధ మిం
దభిరమ్యం బనురూప మిష్ట మని సౌహార్దంబునన్ జాహ్నవీ
ప్రభవుండున్ ధృతరాష్ట్రుఁడుం గృపుఁడుఁ గుంభప్రోద్భవుండున్ యశో
విభవాలంకృత సంతసంబు వడి రుర్వీవంద్య లిష్టంబునన్. 52

---

1 సారులు సాహసు లై పరుల్ ...చావక మందురె (చత్తురొ పత్తురొ)...రుల్. 2 వీరు (వార) లందు. 3 కపార్థత (ము). 4 ఁబుత్త్రులే గురు...యంను.

ఉ. తల్లియుఁ గన్న యేవురు నుదాత్తమతుల్ దమయొద్ద వాసినం
దల్లడ మంది యందఱును దద్దయు దుఃఖితచిత్తు లైరి నీ
యల్లురఁ బాండుపుత్త్రులఁ బ్రియంబునఁ జూడఁగఁ గోరు చున్నవా
రెల్లజనంబులుం గురుకులేశ్వరుఁ డాదిగ బంధువర్గమున్. 53

క. గురుగుణయుతు లగుకొడుకులఁ, గురుకులము వెలుంగ [1]నయినకోడలిఁ గృష్ణం
బరమపతివ్రత గొంతిని, గరుణను రాఁ బనిచె రాజు గజపురమునకున్. 54

వ. నీచేత ననుజ్ఞాతు లై కాని వీరలు రా నేరరు గావున వీరలం బుత్తెంచునది
యనిన విదురునకు ద్రుపదుం డిట్లనియె. 55

చ. రవినిభతేజుఁ డైనధృతరాష్ట్రుఁడు పంపఁగ నీవు కార్యగౌ
రవమున వచ్చినప్పుడ తిరంబుగ వీరికి నిష్టసిద్ధి దా
[2]నవు టది యేమి సందియమె యంబుజనాభుఁడు నీవుఁ బాండవ
ప్రవరుల కెల్లప్రొద్దును శుభంబ తలంతురు కాదె నెమ్మితోన్. 56

క. నీవును ద్రోణుండును వసు, దేవతనూజుండు భీష్మధృతరాష్ట్రులు స
ద్భావమున నెద్ది సేయం, గా వగచితి రది హితంబ కా కొం డగునే. 57

వ. అనిన వాసుదేవుం డిట్లనియె. 58

క. ఎవ్వారును నేమి సేయుదు, రివ్విదురుఁడు పాండవులకు హిత మొనరింపన్
నెవ్వగ నొండు దలంపకుఁ, డివ్వీరుల కగు నభీష్ట మిది మొదలుంగాన్. 59

వ. అనిన నందఱికు ధర్మనందనుం డిట్లనియె. 60

క. గురుముఖ్యులు ధృతరాష్ట్రవి, దురభీష్ములు గురులు మాకు ద్రుపదప్రభుఁడున్
గురుఁడు మురాంతకుఁడు జగ, ద్గురుఁ డిందఱమతమునను నగున్ శుభయుక్తుల్.

పాండవులు హస్తిపురంబునకు వచ్చుట.

వ. అని యుధిష్ఠిరుండు [3]హరియనుమతంబు వడసి తమ్ములుం దానును హస్తిపురంబు
నకుఁ బోవ నిశ్చయించి ద్రుపదు వీడ్కొని ప్రయాణోన్ముఖుం డయ్యె నిట్లు
విదురుండు పాండవులఁ బొంచాలిని గుంతీదేవినిం దోడ్కొని వాసుదేవ ధృష్ట
ద్యుమ్న లపరిమితసేనాసమన్వితు లై తోడ రాఁగా వచ్చునంత వారలరాక విని
ధృతరాష్ట్రుండు వికర్ణ చిత్రసేన ద్రోణ కృపాచార్యుల నెదురు పుత్తెంచినం
దత్సైన్యసమేతు లయి మహోత్సవంబుతోఁ బాండవులు గజపురప్రవేశంబు
సేయునప్పుడు వారలం జూచి. 62

సీ. పురజను లెల్లను గర మనురక్తు లై ధర్మస్వరూపుఁ డీధర్మతనయుఁ
డనుజులుఁ దానును జనుదెంచె బాండుభూజనపతి జీవించి మనలఁ గావఁ
బ్రీతితోఁ దా నిప్పు డేతెంచె మే లయ్యె నిమ్మహాత్ములకు దైవమ్ముఁ బురుష
కారంబుఁ గలుగంగ ధారుణీరాజ్యంబు [4]వాయునే యాపదల్ వాయుఁ గాక

---

1 ఁజేయు. 2 నపు డిది (ట). 3 వారియనుమతంబున. 4 వాయునో.

ఆ. దానహోమజపవిధానముల్ మన కివి, గలవ యేని ధరణివలయరాజ్య
మింద యుండి ధర్మనందనుఁ డొనరించు, చుండుఁ గావుతమ యఖండితముగ. 63

వ. అని పౌరులెల్ల దీవించుచుండఁ బౌరవకులనందను లయినపాండునందనులు వచ్చి భీష్మధృతరాష్ట్రాదికురువృద్ధులకు మ్రొక్కి సకలజనానురాగం బొనరించుచు దుర్యోధనాదులతోఁ గలసి యెప్పటియట్ల రాజ్యవిద్యావినోదంబుల నేను సంవత్సరంబు లుండునంత నొక్కనాఁడు ధృతరాష్ట్రుండు భీష్మవిదుర ద్రోణదుర్యోధనాదులసమ క్షంబునఁ బాండవుల కిట్లనియె. 64

ఆ. సర్వలోకకర్మసాక్షి యీకృష్ణుండు, సాక్షి గాఁగ మీకు సకలవృద్ధ
రాజులొద్ద నర్ధరాజ్య మిచ్చితిఁ బొండు, రాజవిభవ మెల్ల రమణఁ గొనుఁడు. 65

వ. అని ధర్మరాజు నభిషిక్తుం జేసి. 66

క. నెమ్మిఁ జని ఖాండవప్ర,స్థమ్ముఁ నివాసమ్ము జేసి తద్దయు ననురా
గ మ్మెసఁగ నుండుఁ డందుఁ ది,రమ్ముగ నని పనిచెఁ బొండురాజాత్మజులన్. 67

వ. పాండవులును ధృతరాష్ట్రశాసనంబునను భీష్మాదులయనుమతంబునను వాసుదేవ సహితు లయి ఖాండవప్రస్థమ్మునకుం జని రంత. 68

విశ్వకర్మ యింద్రప్రస్థపట్టణమును నిర్మించుట.

క. హరి యింద్రుఁ దలఁచె నింద్రుఁడు, కర మనురాగమున విశ్వకర్మను బనిచెన్
సురపురమున కెన యగుపుర, మరుదుగ నిర్మింపు మిర్వి నని కడుఁ బ్రీతిన్. 69

సీ. ద్వైపాయనుండును ధౌమ్యుండు నాదిగా భూసురుల్ సూత్రవిన్యాస మమరఁ
జేసి శాంతికవిధుల్ సేయంగ సుప్రశస్తం బైన[1]రమ్యదేశంబునందు
వాసవాదిష్టుఁ డై వసుధకు నేతెంచి పేర్మితో నవ్విశ్వకర్మ పురము
నిర్మించె నదియును నిరుపమలీలలఁ దనరి యింద్రప్రస్థ మనఁగ నింద్రు
ఆ. పురముతోఁ గుబేరుపురముతో వరుణేంద్ర, పురవరంబుతోడ నురగరాజ
[2]పురవిభూతితోడ నురువిలాసంబుల, సరి యనంగ నొప్పు ధరణిమీఁద. 70

ఉ. ఇమ్ముగ విశ్వకర్మ రచియించినకాంచనహర్మ్యతుంగశృం
గమ్ములరశ్మి రేఖలు ప్రకాశము లై కడుఁ బర్వి తత్పురీ
పమ్మునఁ బొలుచున్నఘనపంక్తులయం దచిరద్యుతిప్రతా
నమ్ములఁ గ్రేణి సేయుచు ననారతమున్ విలసిల్లుఁ దత్పురిన్. 71

చ. అలఘుతరంబు లై తుహినహారిసుధారుచి నిందురోచిరా
కులశశికాంతవేదిపృథు [3]కుంజగళజ్జలనిర్ఝరంబులన్
విలసితజాహ్నవీవిమలవీచివిలోలలసత్పతాకలం
బొలు పగుఁ దత్పురీభవనముల్ హిమశైలముఁ [4]బోలి యున్నతిన్. 72

---

1 శుభముహూర్తంబునందు. 2 పురముతోడ నమరి యుఁరు...సరణి యనఁగ. 3 కుడ్య. 4 గ్రేణి సేయుచున్.

చ. వననిధిలోనిరత్నములు వాసుకిమూర్ధజరత్నసంఘముల్
గొనఁగ న[1]వశ్యముఁ జనులకుఁ సమకూరదు గాన నెప్పుడుం
గొనుఁడు పరార్థ్య[2]రత్నములు గోరినవానిన యిత్తు మత్తెఱుం
గునఁ బచరింతు రంగడులఁ గోమటు లప్పురి [3]నిద్ధరత్నముల్. 73

సీ. వలరాజుసచివులవడువున బెడఁ గగు కర్కశ స్తనములఁ గరము వాఁడి
చూడ్కుల నతిరాగసురుచిరాధరముల [4]మదవిలాసాలసమందగతుల
వక్రాలకంబుల వలుఁదపిఱుందుల దర్పగద్గదభాషితములఁ జేసి
[5]జనులచిత్తములకు సంక్షోభ మొనరించు కామినీజనములు గలిగి సకల

తే. కామభోగములకు సదేకాంతగృహముఁ, బోలిపోలిచియు ధర్మార్థములకునిదియ
యాస్పదంబు నా వర్ణత్రయా[6]నురుద్ధు, లైనజనుల కెంతయు నొప్పునప్పురంబు. 74

క. శరనిధినినాదనిభ మగు, పురఘోషముఁ గీడ్పరించి పొలు పగుఁ గర మ
ప్పురి బ్రహ్మపురిమహీసుర, వరవేదాధ్యయనరవ మవార్యం బగుచున్. 75

చ. పరిఘజలంబులం దమలపంకరుహోత్పలకైరవాదిసుం
దరకుసుమంబులుఁ ఘనపథంబున నుజ్జ్వలతారకానిరం
తరకుసుమంబులుఁ వెలయుఁ దత్పురవప్రమునాదపీఠికా
శిరముల కొప్ప నర్చనలు సేసినపువ్వులయవ్విధంబునన్. 76

చ. తమము నడంచుచుఁ వెలుఁగుతత్పురగోపురశాతకుంభకుం
భములవిచిత్రసన్మణిగభ స్తివితానములఁ విచిత్రవ
ర్ణము లగునాత్మవాహముల నమ్మక పల్మఱుఁ జూచి యన్యవా
హము లని సంశయప్రణిహితాత్ముఁ డగుఁ హరిదశ్వుఁ [7]డెప్పుడున్. 77

చ. సరళ తమాల తాల హరిచందన చంపక నారికేళ కే
సర కదలీ లవంగ పనస క్రము కార్జున కేతకీ లతా
గరు ఘనసార సాల సహకార [8]మహీరుహరాజరాజిసుం
దరనవనందనావళులఁ దత్పురబాహ్యము లొప్పుఁ జూడఁగాన్. 78

మ. అనిలం బప్పురిఁ బౌరచిత్తముల కత్యానంద మొందంగ నం
దిని యన్నేటితరంగలం బెనఁగుచుఁ దివ్యద్రుమాకీర్ణనం
దనసందోహముఁ దూఁగుచుఁ వికచకేతక్యాదినానాలతాం
తనవామోదముఁ బొందుచుఁ సుడియు నిత్యంబుం గరం బిష్టమై. 79

వ. ఇట్టి యింద్రప్రస్థపురంబున నింద్రవిలాసంబుతో వ్యాసవాసుదేవానుమతుండై

---

1 శక్య. 2 వస్తువులు...వచ్చి య (మాకు న) 3 సిద్ధ. 4 మదన విలాసాతి; మదన లీలాలస. 5 జనుల కుత్తములకు (సుతోష.) 6 విరుద్ధు...జనములచే (జనులకుఁ గర.) 7 డప్పుర్కి, డెంతయుఁ. 8 (ముఖార్హ్యమహీజరాజ)...ధరాజరాజి...వళుల; కురంటకకోవిదార సుందరనవచందనా.

ధర్మతనయుండు ధౌమ్యపురస్సరమహీసురప్రవరవేదఘోషంబులు సకలజనాశీ
ర్వాదనాదంబులు మృదుమధురమంగళసంగీతరవంబులు వివిధతూర్యధ్వనులు
నతిసమృద్ధంబు లై యొసంగ వర్ణచతుష్టయంబునుంబోనియనుజ[1]వర్గంబుతో శుభ
ముహూర్తంబునం బురప్రవేశంబు సేసి సర్వప్రకృతిజనానురాగకరుం డయి 80

చ. అనుజులు నల్వురుం దనకు నత్యనురాగమునఁ విధేయు లై
తనరుచు నుండ వేద[2]విహితం బగుయజ్ఞమపోలె సర్వపా
వనశుభమూర్తి యై భువనవంద్యుఁడు ధర్మపరుండు ధర్మనం
దనుఁడు ధరాధిరాజ్యము ముదంబునఁ జేయుచు నుండెఁ [3]బేర్మితోన్. 81

సీ. అనఘు వేదాధ్యయనాసక్తు నారభ్యమాణమహాధ్వరు మనుచరిత్రు
సర్వవర్ణాశ్రమసంరక్షణ[4]క్షము సత్యసంధాను నజాతశత్రు
భరతవంశోత్తముఁ బ్రభు ధర్మనందను రాజుఁగాఁ బడసి సురాజ్ఞి యయ్యె
వసుధ [5]యధిష్ఠానపతి యయ్యె మఱి లక్ష్మి బంధుమంతం బయ్యెఁ బరమధర్మ
ఆ. మన్న రేంద్రునందు నాపూర్ణతరశర, దైందవాతపంబునందుఁ బ్రీతి
సమమ కా సమస్తజనులచిత్తంబు లా,నందరసభరంబు నొందఁ జాల్చె. 82

క. ధరణిప్రజ ధర్మసుతు సు,స్థిరనిర్మలధర్మచరితఁ జేసి రుజాత
స్కరపరరాష్ట్రవిబాధలఁ, బొరయక సంతతసమృద్ధిఁ బొందె విభూతిన్. 83

క. తనరిరి తద్దేశంబున, ననవరతము యజనయాజనాధ్యయనాధ్యా
పనదానములుఁ బ్రతిగ్రహ,మును ననుషట్కర్మములను భూసురవంశ్యుల్. 84

క. పంబి యజనాధ్యయనదా,నంబుల వర్తిల్లె బ్రాహ్మణప్రియ మయి ధ
ర్మ్యం బయి క్షత్రియవైశ్యకు,లం బవిరతపుణ్యకర్మలాలస మగుచున్. 85

క. పరమద్విజశుశ్రూషా, పరు లయి శూద్రాదు లవనిఁ బరఁగిరి ధర్మ
స్థిరమతు లయి ధర్మజుధ,ర్మరాజ్య మభివృద్ధిఁ బొందె మహిమాన్వితమై. 86

వ. అంత. 87

క. నారదుఁడు వచ్చుఁ దద్వచ,నారంభుల రగుఁడు మీర లని కఱపి మహో
దారుఁడు వారల వీడ్కొని, నారాయణుఁ డరిగెఁ దత్క్షణమ తనపురికిన్. 88

వ. పాండునందనులును బరాక్రమప్రణయవశీకృతాఖిలరాజన్యు లయి సుఖం బుండు
నంత నొక్కనాఁడు. 89

తరలము. ప్రవిమలాగమతత్త్వవేది తపఃప్రభాసి జగత్త్రయా
శివకరుండు హితోపదేశము సేయఁగాఁ గడువేడ్కతో
దివిజవంద్యుఁడు ప్రీతితోఁ జనుదెంచె నారదుఁ డంబుజో
ద్భవతనూజుఁడు భానుతేజుఁడు పాండవేయులపాలికిన్. 90

---

1 చతుష్టయంబుతో. 2 విది. 3 నెమ్మితోఁ; లీలతోఁ. 4 క్రము. 5 యథేష్టాన్న... బంధురతర.

మానిని. తమ్ములుఁ దానును ధర్మతనూజుఁడు తత్క్షణసంభృతసంభ్రముఁ డై
యమ్మునినాథవరేణ్యునకుఁ వినయమ్మున మ్రొక్కి సమున్న తపీ
ఠమ్మున నుంచి యథావిధిపూజ లొడంబడఁ జేసి మునీశ్వర నె
య్యమ్మున మీ రిట వచ్చుటఁ జేసి కృతార్థుల మైతిమి యిందఱమున్. 91

వ. మాపుణ్యంబున భవద్దర్శనంబు సంభవించె నని పరమప్రీతహృదయు లై పలికి
పరమభక్తిం బొంచాలి మ్రొక్కించి యున్నంత నందఱ నాశీర్వచనంబుల
నభినందించి వారలకుశలం బడిగి నారదుండు ద్రౌపదిం బోవం బనిచి వా రేవురకు
నేకాంతంబ యి ట్లనియె. 92

సీ. సర్వధర్మజ్ఞుల రుర్వీశపూజ్యుల రన్యోన్యనిత్యసౌహార్దయుతుల
రగణితగుణయుక్తిఁ బొగడంగఁ దగువార లిట్టిమీ[1] కేవుర కిపుడు ద్రుపద
సుత యొక్కతియ ధర్మమతి ధర్మపత్ని యైనది యీక్రమంబు లో కాగమంబు
లందు విరుద్ధ మీసుందరికారణంబున మీకు విప్రీతి పుట్ట కుండ
ఆ. నుండవలయుఁ బ్రియసహోదరుల్ [2]దొల్లిసుం,దోపసుందు లొక్కయువతి కడరి
విగ్రహించి యసురవీరులు దమలోనఁ, బొడిచి మృత్యునిలయమునకుఁ జనిరి.

క. అనిన నది యెట్టు లని యమ,తనయుఁడు గడు వేడ్కతోడఁ దన్నడిగిన నా
తనికిఁ దదీయానుజులకు, నినసన్నిభుఁ డమ్మునీంద్రుఁ డి ట్లని చెప్పెన్. 94

సుందోపసుందోపాఖ్యానము.

వ. తొల్లి దితిపుత్త్రుం డైనహిరణ్యకశిపువంశమున నికుంభుం డనువానికి సుందోప
సుందు లన నిద్దఱు కొడుకులు పుట్టి నియతాత్ము లయి తపంబునన కాని సర్వం
బునుం బడయం గా దని యేకనిశ్చయు లై వింధ్యాచలంబున కరిగి నిగృహీ
తేంద్రియు లై నిదాఘకాలం బెల్లఁ బంచాగ్నిమధ్యంబున నిలిచి వానకాలం
బును శీతకాలంబును జలాశయంబుల వసియించి మఱియు వాయుభక్షులు
నేకపాదస్థితులు నూర్ధ్వబాహులు నధోముఖులును నై పెద్దకాలంబు తపంబు
నేసిన. 95

సీ. వారిదారుణతపోవహ్ని దాహంబున వింధ్యాద్రిదరుల నావిర్భవించి
య[3]త్యుచ్చ మయి ధూమ మాకాశ మెల్లను గప్పిన నమరులు గరము వెఱచి
రత్నంబులను వధూరత్నంబులను జేసి తత్తపోవిఘ్ను విధాననిరతు
లయి ప్రబోధింపంగ నలవి గా కున్నఁ దోయజగర్భపాలికి నరిగి యసుర
ఆ. వరులతపముఁ జెఱుపవలయు నావుడుఁ గమ,లాసనుండు త్రిభువనార్చితుండు
సురహితంబుపొంచె సుందోపసుందుల, కడకు వచ్చె వరము కరుణ [4]నీఁగ. 96

---

1 యే (రే) పుర. 2 సుందోప,...యువతియందుఁ దగిలి (కొఱకు) (కతన)...బోరి మృత్యు. 3 త్యుగ్ర. 4 నొసఁగ.

వ. ఇట్లు పితామహుండు సుందోపసుందులతపంబునకు మెచ్చి సన్నిహితుం డయి మీ కిష్టం బైనవరం బిచ్చెద వేఁడుం డనిన వారలు వారిజాసనునకు ముకుళిత కరకమలు లయి దేవా మాయిష్టంబు దయ సేయ మీకిష్టంబైని మాకుఁ గామరూపత్వంబును గామగమనంబును సకలమాయావిత్వంబును నన్యులచేత నవధ్యత్వంబును నమరత్వంబునుం బ్రసాదింపుం డనిన. 97

ఆ. కమలభవుఁడు వారికమరత్వ మొకొక్కండు, దక్కఁ గోర్కి లెల్ల నక్కజముగఁ
గరుణ నిచ్చె నిట్లు సరసిజగర్భుచే, వరము వడసి యసురవరులు పెఱిగి. 98

క. అనుపమరాజ్యవిభూతిం, దనరి జగద్విజయ కాంక్షి దైత్యులకు ముదం
బొనరఁగ నకాలకౌముది, యనునుత్సవ మొప్పఁ జేసి రగణితబలు లై. 99

క. సురగగుడోరగకిన్నర,పురములు వడిఁ జూఱగొనుచు భూలోకమునం
బరఁగినరాజర్షి మహీ,సురవరులకు బాధసేయుచును గర్వమునన్. 100

క. ద్విజవరవినిర్మితము లగు, యజనస్వాధ్యాయకవ్యహవ్యతపోదా
నజపంబులఁ బితృదేవత, లజస్రమును దృప్తు లగుదు రని కడు నలుకన్. 101

వ. పుణ్యవంతులనిత్యనైమిత్తికాదిషట్కర్మంబులకు విఘ్నంబులు సేయుచు సింహవ్యాఘ్రగజరూపధరు లై వనంబులం దిరుగుచు మునిపల్లియలు సొచ్చి మునులకుఁ బ్రాణభయంబు సేయుచున్న వారలక్రూరకర్మంబులకు వెఱచి వేల్పులు మునులును బురాణమునియైన బ్రహ్మాపాలికిం జని కృతాంజలు లయి జగంబులకు సుందోపసుందులు సేయునుపద్రవంబులు సెప్పిన విని విశ్వగురుండు విస్మితుం డయి వార లన్యులచేత వధ్యులు గారు గావున పరస్పరయుద్ధంబునఁ బంచత్వంబుఁ బొందవలయు ననివిచారించి విశ్వకర్మ రావించి రూపలావణ్యవతి నొక్కయువతి సృజియింపు మని పంచినఁ బ్రసాదం బని మ్రొక్కి యప్పుడు. 102

పృథ్వి. తిలాణుమణికోటిసంఘటితదివ్యదేహంబుతో
దిలోత్తమ యనంగ నొక్కయువతీలలామంబు ను
త్పలాక్షి సృజియించె సర్వగుణభాసిరూపక్రియా
కలావిదుఁడు విశ్వకర్మ తనకౌశలం బేర్పడన్. 103

వ. అదియును సురేంద్రప్రముఖబృందారక మునిబృందపరివృతుం డై యున్న పరమేష్ఠికిం బరమభక్తిం బ్రణమిల్లి పని యేమి యని ముందట నిలిచిన నరవింద సంభవుం డాసుందరిం జూచి సుందోపసుందు లనుదైత్యులు దర్పితులయి జగంబుల కహితంబులు సేయుచు వింధ్యాచలకందరంబున నున్నవారు వార లిద్దఱు నీకారణంబునం దమలో నొండొరులతోఁ బొడిచి దండధరుపురంబున కరుగునట్లుగాఁ జేయు మని పంచిన వల్లె యని. 104

సీ. అబ్జజు వీడ్కొని యది దేవసభకుఁ బ్రదక్షిణం బొనరించి తత్క్షణంబ
తద్రూపసౌందర్యదర్శనలోలుఁ డై యజుఁడు నాలుగుదిక్కులందుఁ దనకుఁ

గావించుకొనియె ముఖంబులు మఱి రెండు కన్నులఁ జూచినం గాదు తృప్తి
యని సురేంద్రుండు సహస్రాక్షుఁడయ్యె నయ్యమరులు కామమోహాంధు లైరి
ఆ. ముదిత యిట్లు సర్వమోహినియై మర్త్య, భువనమునకు మెఱుఁగుఁబోలె నొప్పి
యరుగుదెంచె సుందరాంగి వింధ్యాచల,విపినభూమియెల్ల వెలుఁగు చుండ. 105
క. అమ్ముదితఁ జూచి యన్నయుఁ, దమ్ముఁడు నొక్కట మనోజతాపితు లై రా
గమ్మున ననోన్యస్నే,హమ్ములు చెడి దృష్టి నిలిపి రయ్యవతిపయిన్. 106
క. ఘను లయ్యిరువురు నేకా,సన భోజన యాన నిలయ శయనక్రియలం
దనరెడువా రేకస్త్రీ,వినిహితకాము లయి రఘుఁడు విధినియమమునన్. 107
క. ఇది నావల్లభ యిది నా,హృదయేశ్వరి యనుచుఁ గోరి యిరువురు మదనో
న్మదు లయి పరిగ్రహించిరి, తదీయకమనీయసవ్యదక్షిణకరముల్. 108
వ. ఇట్లు పట్టుకొని. 109
క. సుందరి మాయిద్దఱిలో, [1]నం దెవ్వరి వలతు చెప్పుమా యనవుడుఁ బూ
ర్ణేందుముఖి చూచి మీలో, నం దెవ్వఁడు పొడిచి యొడిచె నతనిన వలతున్.

సుందోపసుందు లొండొరులతోఁ బోరి చచ్చుట.

క. అనవుడు నిద్దఱుఁ [2]దమలోఁ, బొనరియ యొండొరులతోడ [3]భూభుజు లలుకన్
ఘనవజ్రకరులు దాఁకిరి, తనరఁగ నట కొండ గొండఁ దాఁకినభంగిన్. 111
క. విపరీత[4]మతిని సుందుఁడు, నుపసుందుఁడుఁ దాఁకి పొడిచి రొండొరుతోడం
గుపితాత్ము లయి తిలో త్తమ, నెపమున దృఢముష్టిఘాతనిష్ఠాతములన్. 112
క. అనోన్యప్రియభాషణు, లనోన్యహితైషు లసుర లన్యులపోలెఁ
మన్యుపరిప్రేరితు లై, యనోన్యాభిహతిఁ జనిరి యమపురమునకున్. 113
క. ఇంతులనిమిత్తమున ధృతి,మంతులుఁ బొందుదురు భేద [5]మది గావున మీ
రింతయు నెఱిఁగి యొండులు, చింతింపక సమయ [6]మిందు సేయుఁడు బుద్ధిన్. 114
సీ. అనిన నారదమహాముని పల్కు చేకొని దమలో నొడంబడి విమలబుద్ధి
నేవురయందును [7]ద్రౌవది ప్రీతితో నొక్కొక్కయింటఁ దా నొక్కయేఁడు
క్రమమున నుండును గమలాక్షి యెవ్వరియింటఁ దా నుండె నయ్యింటివలనఁ
బెఱవారు చన కుండ నెఱుఁగక చనిరేని వెలయఁగఁ బండ్రెండు నెలలు తీర్థ
ఆ. సేవ సేయుచును విశేషవ్రతంబులు, ధీరవృత్తిఁ జలుపువారుగాను
సన్నుతీంద్రునొద్ద సమయంబు సేసిరి, రాజసుతులు పాండురాజసుతులు.

• 1 నిం దెవ్వరి...మీ వనవుడు...ముఖి వారి కను మీ, యం...గెలిచె. 2 దమకం, బునఁ దమ రొం...బొడిచిరి య (నమలోఁ, బెనఁగిరి యొం...బిట్టగున దనులో, బొనువడ కొం...భూసు తుల) లుకఁ,...కాయఁ లట్టిరు 3 భుజబలు. 4 గతిని.....ల మహా, కుపితా. 5 మతి.6 మిపుడు. 7 (నెలమితో ద్రౌపది) యొక్కొకనింట (యొక్కనియందు) నొక్కొక్కయేఁడు, నొక్కొక్క రునియింట నొక్కయేఁడు.

వ. ఇట్లు హితోపదేశంబు సేసి నారదుం డరిగినం బాండవులు దమచేసినసమయ
స్థితిం దప్పక సలుపుచు సుఖం బుండఁ గొండొకకాలంబున కొక్కనాఁ డొక్క
బ్రాహ్మణుండు మ్రుచ్చులచేతఁ దనహోమ[1]ధేనువుం గోల్పడి వచ్చి యాక్రో
శించిన నశ్రుతపూర్వం బయిన యయ్యాక్రోశంబు విని విస్మితుం డయి విజ
యుండు విప్రుల కయినబాధ దీర్పక యుపేక్షించుట పాతకం బని యప్పుడ
యవ్విప్రు రావించి యిది యేమి కారణం బని యడిగిన విప్రుం డి ట్లనియె. 116

క. యమతనయుధర్మ రాజ్యము, తమరాజ్యమ యని మహాముదంబున విప్రో
త్తము లున్న చోట నే బన్నముపడి కోల్పడితి గోధనము మ్రుచ్చులచేన్. 117

సీ. వదలక మ్రుచ్చుల వధియించి నాహోమధేనువుఁ గ్రమ్మఱఁ దెచ్చియిమ్ము
జననుత దానివత్సంబు నిన్నటఁగోలె నుడుగక యఱచుచు నున్నయదియుఁ
బలుకుల కెడ లేదు బాణాసనము గొని చనుదెమ్ము నాతోడఁ [2]జట్టఁ ననిన
ద్రౌపదీసహితుఁ డై ధర్మరాజాయుధాగారంబునం దున్నఁ గార్ముకంబుఁ
ఆ. బుచ్చికొనఁగఁ దనకుఁ బోలమి యెఱిఁగియు, విప్రునార్తరవము వినఁగ [3]నోప
కర్జునుండు నిజశరాసనగ్రహణార్థ, మాయుధాలయమున కరిగె నపుడు. 118

క. ధరణీసురవరులకుఁ గడు, [4]సెర గై నెడ నెఱిఁగి యెడయుఁ జేయుదురె మహా
పురుషు లని నరుఁడు విలు గొని, యరిగెను మ్రుచ్చులపిఱుంద నవ్విప్ర[5]పనిన్. 119

వ. ఇ ట్లరిగి యర్జునుం డతివీరు లయినచోరుల వధియించి బ్రాహ్మణునకు గోధనంబు
నిచ్చి క్రమ్మఱి వచ్చి ధర్మజునకు మ్రొక్కి లోకంబులమర్యాదలు విచారించి
రక్షించుచున్న మనయందు మర్యాదాభంగం [6]బయ్యె ననుఁ నింతకంటె దుర్యశం
బొం డెద్దియు లేదు గావున నాకు ద్వాదశమాసికవ్రతంబు సలుపవలయు నని
పోవ సమకట్టి యున్న నర్జునునకు యుధిష్ఠిరుం డి ట్లనియె. 120

ఆ. క్రూరకర్మ లయ్యు గోబ్రాహ్మణుల కగు, బాధ లుడుచుజనులఁ బాప[7]చయము
లెట్టియెడలఁ బొంద విం[illegible]ద్రనందన నీకు, సమయభంగభీతిఁ జనఁగ నేల. 121

వ. మఱి యట్లుంగాక తస్కరవధోపేక్షల నశ్వమేధభ్రూణహత్యాలఫలం బగు నని
వేదంబులయందు వినంబడుఁ దస్కరుల వధియించి బ్రాహ్మణహితంబు చేసిన
వాడఁవు నీకు సమయోల్లంఘనప్రాయశ్చిత్తంబు సేయ నేల యనిన నర్జునుం
డి ట్లనియె. 122

క. భూజనపరివాదం బ,వ్యాజంబునఁ బరిహరింపవలయును మనకున్
వ్యాజమున ధర్మలోపం, బౌజిజయా పరిహరింతురయ్య మహాత్ముల్. 123

అర్జునుండు తీర్థయాత్రకుం బనుట.

వ. కావున వ్రతదానంబు నా కనుగ్రహింపవలయు నని మ్రొక్కి యర్జునుం డగ్రజు

---

1 (సంస్కృ)తమున బహువచన మున్నది.) 2 జంట; జక్క. 3 నోడి. 4 చెఱి దగిలిన నెఱిఁగి; సెరగైయుండునెడ నెడయు. 5 బడిన్. నక్కై. 6 బయ్యేనేని యింత. 7 భయము.

వీడొక్కని గురుజనానుమతుం డై యఖిలవేదవేదాంగపారగు లైన బ్రాహ్మణులు
ననేకశాస్త్రవిదు లయి వివిధకథాకథన[1]దక్షు లయినపౌరాణికులును దనకు
సహాయులుగా నరిగి సకలతీర్థసేవ సేయుచు నయ్యెతీర్థంబులందు. 124

ఆ. [2]ధరణిసురుల గురులఁ బరమయోగుల మహా,[3]భాగు లయినయట్టిభాగవతుల
రాజవంశకరుఁడు పూజించుచును వారి,వలనఁ బుణ్యకథలు [4]వెలయ వినుచు. 125

క. గంగాధరపింగజటా, [5]సంగమమంగళవిశాలచటులతరంగ
గంగానది సేవించెను, గంగాద్వారమున విగతకల్మషుఁ డగుచున్. 126

వ. అందు నిత్యంబును గంగాస్నానంబు సేసి తత్తీరంబున హోమంబు సేయుచు
వాసవసుతుండు మహీసురవరసహితుం డయి కొన్నిదివసంబులకు వసియించి
యొక్కనాఁడు ప్రభాతంబ విధిపూర్వకంబునం గృతాభిషేకుం డయి దేవర్షి
పితృతర్పణంబులు సేసి. 127

సీ. వేల్పంగ సమకట్టి వెలువడ నున్న నయ్యింద్రనందను రుచిరేంద్రనీల
సుందరశ్యామాంగు సురరాజకరికరాకారమహాబాహుఁ గట్టఁ జూచి
నలినాక్షి యం దొక్కనాగకన్యక కామపరవశ యై వానిఁ బట్టి తిగిచి
కొని నాగపురమున కొనరంగఁ జని రమ్యహర్మ్యంబునందు నెయ్యమున నునిచె
ఆ. నందు నగ్ని తోంటియట్టు లభ్యర్చితం, బయి వెలుంగుచున్న నర్జునుండు
హోమకార్య మొప్ప నొనరించి యప్పుడ, యింతిఁ జూచి నగుచు నిట్టులనియె.

క. తామరసనేత్ర నీపే,[7]రేమా యెవ్వారితనూజ వి శ్లేల మహా
వ్యామోహిత వై తనవుడుఁ, గోమలి సురరాజపుత్రకున కిట్లనియెన్. 129

వ. ఏ నులూచి యనునాగకన్యక నై రావతకులసంభవుం డయినకౌరవ్యకూఁతుర
నిన్నుం జూచి మనోజబాణబాధిత నయితి నామనోరథంబు [8]సలుపుము. 130

క. నీగుణములు దొల్లియు నా,గీగీతములందు విని తగిలి యిపుడు మనో
రాగమునఁ జూడఁ గంటిని, భాగీరథియందు నిన్నుఁ బరహిత[9]చరితా. 131

వ. అనిన దాని కర్జునుం డిట్లనియె 132

మత్తకోకిల. ద్వాదశమాసికవ్రతము సలుపుదుఁ దరుణి మాయన్న
యాదేశమునఁజేసి సర్వతీర్థము లాడుచు బ్రహ్మ
వాదులసంగతి బ్రహ్మచర్యసువ్రతుఁడ నై యుండి
నీదుమనోరథ మెట్లు సలుపంగ నేర్తు నే [10]నిపుడు. 133

వ. అనిన నవనతానన యయి నాగకన్యక యర్జునుం జూచి ద్రుపదరాజపుత్రియందు
మీ చేసినసమయంబును భవత్తీర్థా[11]గమననిమిత్తంబును వ్రతంబును నెఱుం

---

1 ప్రౌఢు. 2 'ధరణిసురల' అనియే పెక్కుప్రతులు. 3 భాగ్యవంతులయిన. 4 తెలియ. 5 సంగమ...సలిల. 6 బులు. 7 రేమం డ్రెవ్వరి; రేమని యెవ్వరి. 8 సఫలంబు సేయుము. 9 చరితున్. 10 నిపుడ. 11 గమననిమిత్తవ్రతంబును.

గనిదానఁగాను సర్వతీర్థసేవనంబును సర్వవ్రతంబులు సలుపుటయును సర్వదాన ధర్మక్రియలును బ్రాణదానంబుతో సమానంబులు గావు నామనోరథంబు విఫలంబయిన మనోజానలంబునం బ్రాణపరిత్యాగం బగుం గావున నన్ను రక్షింపుము దీన నీకు వ్రతభంగంబు గా దనిన నర్జునుండు దానిమనోరథంబు [1]సలిపి యారాత్రి నాగభువనంబున వసియించి నాగకన్యకయందు సద్యోగర్భంబున నిరావంతుండను కొడుకుంబడసి నాగలోకంబు వెలువడి యాదిత్యోదయంబుతో డన గంగాద్వారంబునకు వచ్చి తదవృత్తాంతం బంతయుఁ దనసహాయు లయిన విప్రులకుం జెప్పి వారలకు హృదయానందంబు సేయుచు. 134

క. విततయశుఁ డరిగి హిమప,ర్వతపార్శ్వంబున నగస్త్యవటమును నత్యు
న్నతభృగుతుంగముఁ జూచుచు, ధృతి నేగి హిరణ్యబిందుతీర్థంబునకున్. 135

వ. అందును గోదాన భూదాన హిరణ్యదానంబు లాదిగాఁ బెక్కుదానంబులు సేసి యజ్ఞార్థంబుగా భూసురోత్తములకు గోసహస్రంబు లిచ్చి ప్రాగ్దేశంబున కరిగి నైమిశారణ్యంబునందు జగన్నాథు నారాయణు నారాధించి యుత్పలినియుఁ గౌశికియు నందయు నపరనందయు గయయు గంగయు గంగాసాగరసంగమంబును జూచుచు. 136

క. ఏలావనరమ్యము లగు, వేలావనములను బవనవిచలద్వీచీ
లాలితసముద్రవిద్రుమ, మాలాపులినస్థలముల మసలుచు లీలన్. 137

వ. కళింగవిషయంబు సొచ్చునంతఁ దోడిబ్రాహ్మణులు కళింగద్వారంబునఁ గ్రమ్మఱి యుత్తరదేశంబులకుం జనిన నందుఁ గతిపయబ్రాహ్మణసహాయుం డయి పార్థుం డరిగి పూర్వసముద్రతీరంబునఁ బురుషోత్తమ[2]దేవరకు నమస్కరించి మహేంద్ర పర్వతంబు చూచుచు. 138

సీ. దక్షిణగంగ నాఁ దద్దయు నొప్పిన గోదావరియు జగదాది యైన
భీమేశ్వరంబును బెడఁగగు చున్న శ్రీపర్వతంబును జూచి యుర్వీలోన
ననఘు మై శిష్టాగ్రహారభూయిష్ఠ మై ధరణిసురోత్తమాధ్వరవిధాన
పుణ్యసమృద్ధ మై పొలుచువేఁగీదేశవిభవంబుఁ జూచుచు విభుఁడు దక్షి
తే. ణాంబురాశితీర్థంబున కరిగి దురిత,హారి యైన కావేరీమహాసముద్ర
సంగమంబున భూసురేశ్వరుల కభిమ,తార్థదానంబుఁ [3]జేసి కృతార్థుఁ డగుచు. 139

వ పదుమూఁడగుమాసంబున [4]మణిపూరపురంబునకుం జని యందున్న రాజుఁ జిత్ర వాహనుం గని వానిచేతం బూజితుం డయి తత్పుత్రిఁ జిత్రాంగద యనుదాని వివాహంబు గా నపేక్షించిన నయ్యర్జునునభిప్రాయం బాప్తులవలన నెఱింగి చిత్రవాహనుం డర్జునున కిట్లనియె. 140

---

1 సఫలంబు సేసి. 2 దేవునకు. 3 లిచ్చి. 4 సంస్కృతమునను దానిచొప్పునఁ గొన్నివ్రాఁతలను 'మణలూరపుర' మని కలను.

క. ధన్యుండ నైతి నీ కీ, కన్యక నీఁ గాంచి యైనఁ గల తెఱఁగు జగ
న్మాన్య యొఱిఁగింపవలయు న,నన్యమనస్కుండ వయి దయ విను మనఘా.
క. మాకులమునందుఁ దొల్లి ప్ర,భాకరుఁ డసురాజవరుఁ డపత్యము దనకుఁ
లేకున్న నుమేశ్వరునకుఁ, బ్రాకటముగ భక్తితోఁ దపం బొనరించెన్. 142

వ. పరమేశ్వరుండును వానికిం గరుణించి నీకు నొకపుత్త్రుం డుద్భవిల్లు నీకులంబున వారికెల్ల సంతానం బిట్ల యగు నని వరం బిచ్చిన నది మొదలుగా మావంశం బున వారి కెల్ల నొక్కొక్కపుత్త్రుండ కా జన్మించుచు వచ్చిన నిప్పుడు నాకు నిక్కన్యక పుట్టె నేను దీనిం [1]బుత్త్రీకరణంబునం బెనిచితి. 143

తే. ఇందుఁ బుట్టినసుతుఁడు[2]మాకిందువంశ్య, వంశనిస్తారకుండు గావలయు నిదియ
యీలతాంగికి నుంకు విట్లీఁగ నోపు, దేని పెండిలియగుమ యీయింతిఁ బ్రీతి.

అర్జునుఁడు చిత్రాంగదను వివాహం బగుట.

వ. అనిన నర్జునుండు చిత్రవాహనువచనంబున కొడంబడి చిత్రాంగదవివాహంబై.

ఉ. అంగజరాజ్యలక్ష్మి పొడ వైనది యొక్కొ యనంగ నొప్పు చి
త్రాంగదయందుఁ బార్థుఁడు మహాప్రణయప్రవణాంతరంగుఁ డై
యంగజభోగసంగమున[3]నమ్మణిపూరపురిఁ సమస్తలో
కాంగణరంగసంగతవిహారయశోంగదుఁ డుండె లీలతోన్. 146

వ. ఇట్లుండి యొక్కనాఁడు తపోధనబ్రాహ్మణసమేతుండై తత్పురోపంబున సముద్ర తీరతీర్థంబులు చూచుచుం జని సౌభద్రం బనుతీర్థంబుఁ గని యందు స్నానంబు సేయ సమకట్టిన నర్జునుం జూచి యందులమును లిట్లనిరి. 147

తరలము. ఇది సారంగ నసాధ్య మెవ్వరి కిందువంశ్యవరేణ్య వి
న్మిదియ కా దివి యేనుతీర్థము లీసముద్రతటంబునఁ
విదితముల్ దురితాపహంబులు వీని నెన్నఁడు నాడ[4]నో
డుదురు సన్మును లిందుఁ గోల్లాసముల్ గొనుఁ వడిఁ జొచ్చుడున్. 148

వ. సౌభద్ర పౌలోమ కారంధమప్రసన్నభారద్వాజంబు లనునామంబుల [5]దక్షిణ సముద్రతీరంబునం బ్రసిద్ధంబులయినయిప్పంచతీర్థంబు లిప్పుడు నూఱేండ్లంగోలె నుగ్రగ్రాహగృహీతంబు లయి దుర్జనగృహీతంబు లయినరాజులవిభవంబులుం బోలె సాధుజనవర్జితంబు లయి యుండు ననిన విని విజయుం డశేషతీర్థసేవార్థి నయి వచ్చిననాకు నీతీర్థంబు లాడ కునికి పౌరుషంబు గా దని యందు. 149

---

1 బుత్త్రకరణంబున రక్షించితి; బుత్త్రికాక (కా) రణంబున వర్ధించితి. "ఏకాచ మమ కన్యేయం కులస్యాత్పాదినీ భృశమ్, పుత్త్రో మమాయమితి మే భావనా పురుషర్షభ." 2 దా నిందయుండి (మా కిందు వాఁడె)...కుఁడు గాఁగ వలయు నిదియ. 3 నమ్మణలూర... హారియశోఘనుఁ (ధనుఁ). 4 న,ల్కుదురు...గోల్లాసఱుల్. 5 దక్షిణాపథంబునం.

క. [1]సాహసికుండై నరుఁ డవ,గాహము సేయుటయు జలము గ్రక్కదల మహా
గ్రాహము బీభత్సు బృహ,ద్బాహుబలుం బట్టికొనియెఁ బఱతెంచి వడిన్. 150

ఆ. దాని నశ్రమమునఁ దజ్జలాశయము వె,ల్వడఁగ వైచె నరుఁడు బాహుశక్తి
నదియుఁ దక్షణంబ యభినవయౌవనో,ద్భాసమానదివ్యభామ యయ్యె. 151

ఉ. ఆలలితాంగిఁ జూచి నరుఁ డద్భుత మంది మృగాయతాక్షి యి
ట్లీల జలేచరత్వమున నిజ్జలధిఁ వసియించి తిప్పు డి
ట్లీల సురూపభామ వయి తెందులదానవు నీవు నావుడుఁ
బాలిక పాండుపుత్రునకుఁ బార్థున కిట్లనియెం బ్రియంబునన్. 152

వ. ఏను[2]వంద యనునప్సరసఁ గుబేరుననుంగ నాసఖులు సౌరభేయియు సమీచియు
బుద్బుదయు లతయు ననువారలు నలువురు నాయట్ల యత్తీర్థంబులం దున్న వా
రలు వారిని శాపవిముక్తులం జేసి రటుంపు మనిన దానికి నర్జునుం డి ట్లనియె.

క. వనజాక్షి యేమి కారణ,మున నుగ్రగ్రాహరూపములు దాల్చితి రీ
రని యడిగిన వేడుక నా,తని కది యి ట్లనుచుఁ జెప్పెఁ దద్విధ మెల్లన్. 154

వ. వినవయ్య యే మేపురము నఖిలలోకపాలపురంబులు సూచుచు భూలోకంబునకు
వచ్చి యొక్కవనంబునం దుగ్రతపంబు సేయు చున్న వాని నత్యంతశాంతు నేకాంత
చారి నగ్నికల్పు నొకబ్రాహ్మణుంగని వానితపంబునకు విఘ్నంబు సేయసమకట్టి.

క. వేడుక నమ్మునిముందటఁ, బొడితి మాడితిమి పెక్కుపరిహాసంబుల్
రూఢిగఁ బలికితి మెట్లుం, జూడఁడు మావలను నీరసుం డన నుండెన్. 156

క. ధృతిహీనులచిత్తముల, ట్లతివలయం దేల తగులు నత్యంతదృఢ
వ్రతులమనంబులు వారల, మతులఁ దృణస్త్రైణములు సమంబుల కావే. 157

వ. ఏము రాగకారణవికారంబులు గావించిన నవి దనకుం గోపకారణంబులయిన
నతికుపితుం డయి బ్రాహ్మణుండు మమ్మేపురను మహాగ్రాహంబులు గా శపి
యించిన నమ్మునివరునకు ముకుళితహస్తల మై యి ట్లంటిమి. 158

చ. అలుగుదురయ్య విప్రులు మహాపురుషుల్ పరుషాపరాధముల్
దలఁగెదువారు ధర్మ్మపులు దప్పక సల్పెదువారు సత్యముల్
పలికెదువారు వారల కషాయము డెందములం దలంచుమా
ర్ద్రులకు విధాతృచేయ్వి న నగుఁ దురితంబులు దుర్వ్యశంబులున్. 159

వ మాసేసినయజ్ఞానంబు సహించి మాకు శాపమోక్షంబుఁ బ్రసాదింపుమనిన నవ్వి
ప్రుండును గరుణించి యెవ్వండేని మీచేత గృహీతుం డయి మీయున్న జలాశ
యంబు మిమ్ము వెలువరించు నాతండ మీకు శాపమోక్షకారణుం డగు ననిన.

సీ. అట్టిమహా[3]బాహుఁడత్యంతబలుఁడెవ్వఁడగునొక్కొ యనుచు నేమరుగుదెంచు
వారము త్రైలోక్య[4]వర్తి నంబుజభవప్రభవు నారదుఁ గని భక్తితోడ

---

1 సాహసికుఁడైన నరుఁ...సేయుఁడును. 2 నంద 'వర్గ' అని మూలము. 3 భాగు. 4 వంద్యు.

మ్రొక్కినమమ్ము నమ్ముని చూచి యి ట్లేల వగఁ బొంది కందినవార లనియు
నడిగి మావృత్తాంత మంతయు మాచేత విని విప్రులకయు విధికృతంబుఁ

ఆ. గ్రమ్మఱింప లావె కావున దక్షిణ, జలధితీరమునఁ బ్రశస్తపంచ
తీర్థములకు నేఁగి ధృతి నందు నూఱేఁడు, లుండుఁ డట్లు మీర లుండునంత. 161

క. జననుతుఁడు పాండుతనయుఁడు, ధనంజయుఁ డశేషతీర్థదర్శనకాంక్షుం
జనుదెంచి మీకు దయ న,మ్మునిచెప్పినయట్ల శాపమోక్షము సేయున్ 162

వ. అనిన నన్నారదువచనంబులు విని వచ్చి మహోగ్రగ్రాహములమై భవదాగమ
నంబు ప్రతీక్షించుచు నిప్పంచతీర్థంబుల నుండి నేఁడు నీకారణంబునం గృతా
ర్థల మయితి మనిన నర్జునుండును గరుణాయత్తచిత్తుం డయి [1]వంద చెప్పిన
యన్నలువురకు శాపమోక్షణంబుసేసిన నమరకన్యక లతిహర్షంబున నమరేంద్ర
నందను దీవించి దేవలోకంబున కరిగి రదిమొదలుగా నిప్పంచతీర్థంబులు
నారితీర్థంబులు నాఁ బరఁగె నర్జునుండును గ్రమ్మతి [2]మణిపూరపురంబునకు వచ్చి
రాజ్యలీల సుఖం బుండి చిత్రాంగదయందు బభ్రువాహనుం డనుపుత్త్రుం బడసి
చిత్రవాహనునకు వంశకరుంగా నిచ్చి వాని వీడ్కొని గోకర్ణంబుఁ జూచుచుఁ
బశ్చిమసముద్రపార్శ్వంబునఁ బ్రభాసం బనుతీర్థంబునకుఁ జని యందులకు
ద్వారావతి[3]పురంబు కుఱుంగలి యని విని. 163

సీ. అందుల కేగి యే నిందీవరశ్యాము నరవిందనాభు నంబురుహనేత్రు
సన్మిత్రుఁ జూచి నాజన్మంబు సఫలంబు సేయుదు నఘములు వాయుపొంతె
నదియునుం గాక ముక్తగదుఁ డనువానిచే వింటిఁ దిలోత్తమకంటె రూప
వతి యట్టి సద్గుణాన్విత యట్టి నా కట్టి భద్రేభగమన సుభద్రఁ జూచు

ఆ. వేడుకయును గలదు విష్ణుభట్టారకు, దయ నభీష్టసిద్ధి దనరు ననియెఁ
దద్ద సంతసిల్లి తద్ద్వారకాపురి, కరుగ నిశ్చయించె నర్జునుండు. 164

వ. మఱియు నప్పురంబునం ద న్నొరు లెఱుంగకుండవలయు ననియు యాదవులు
[4]యతుల కతిభక్తు లనియును మనంబునం దలంచి కృతకయతివేషధరుండయి. 165

క. పరమబ్రహ్మణ్యు జగ,ద్గురు గరుడధ్వజు ననంతగుణు నేకాగ్ర
స్థిరమతి యై నిజహృదయాం,తరసుస్థితుఁ జేసి భక్తిఁ దలఁచుచునుండెన్. 166

క. నరునునికి యెఱిఁగి కృష్ణుఁడు,తిరముగ దయతోఁ బ్రభాసతీర్థమునకు నొ
క్కరుఁడ చనుదెంచె సర్వే,శ్వరుఁ డెప్పుడు భక్తులకుఁ బ్రసన్నుఁడ కాఁడే. 167

అర్జునుఁడు ద్వారకానగరంబునకుఁ జనుట.

వ. ఇట్లు దనకడకు వచ్చినయాదిదేవునకు దేవకీనందనునకు నతిసంభ్రమంబున నమ
స్కరించి పురందరనందనుం డానందజలభరితనయనుం డయి యిట్లనియె. 168

---

1 నంద; వర్గ. 2 మణలూర. 3 నగర మనతిదూరం బున. 4 లతులభక్తు.

ఉ. ద్వాదశమాసికవ్రతము ధర్మవిధిం జరుపంగ నేఁగి గం
గాదిమహానదీహిమవదాదిమహాగిరిదర్శనంబు మా
పాదపయోజదర్శనముఁ బన్నుగఁ జేయుటఁ జేసి పూర్వసం
పాదితసర్వపాపములుఁ బాసె భృశంబుగ నాకు నచ్యుతా. 169

వ. అనిన విని నగుచు నబ్జనాభుం డర్జును నతిస్నేహంబునం గౌఁగిలించుకొని యెల్ల వారలకుశలంబును నడిగి యాతని తీర్థాభిగమననిమిత్తంబును సుభద్రయందు బద్ధానురాగుండగుటయు నుపలక్షించి ద్వారకాపురంబునకుఁ దోడ్కొనియరిగి.

ఉ భ్రాజితశాతకుంభగృహపంక్తులఁ బుష్పితవల్లీవేల్లితో
ర్వీజవనావృతిన్ విమలవిద్రుమవజ్రవిచిత్రవేదికా
రాజిఁ గరంబు రమ్య మగురైవతకాచలకందరంబునన్
రాజకులైకసుందరుఁ బురందరనందను[1]నుంచి లీలతోన్. 171

క. శ్రీపతి గడు నెయ్యంబున, నాపోవక పార్థునొద్ద నారాత్రి ప్రియా
లాపములఁ దగిలి యుండెను, దీపమణుల్ వెలుఁగ భువనదీపుఁడు చానున్. 172

వ. ఇట్లు పరమపురుషులయిన నరనారాయణులు దమపూర్వజన్మసహావాసంబున యట్లప్పుడు పరమానందంబునఁ బరస్పరప్రియమధురసంభాషణంబుల నొక్కటనుండి యారాత్రి సలిపి రంతఁ బ్రభాతంబ వాసుదేవుండు వాసవనందను నందయుండఁ బంచి కాంచనరథారూఢుం డయి పురంబునకుం జని పౌరజనప్రధాన సమక్షంబున రైవతకమహోత్సవంబు ఘోషింపం బంచిన. 173

చ. పొలుపుగఁ బూసి కట్టి తొడి భూరివిభూతి ప్రకాశితంబు గాఁ
గలయఁగఁ దత్పురీజనులు కాంస్యమృదంగ[2]ముకుందవేణుకా
హళపటహధ్వనుల్ చెలఁగ నాటలుఁ బాటలు నొప్ప నెల్లవా
రలుఁ జని చేసి రర్చనలు రైవతకాద్రికి నుత్సవంబుతోన్. 174

చ. గురుకుచయుగ్మముల్ గదలఁ గ్రొమ్ముడులందులపుష్పముల్ పయిం
దొరఁగ నిదాఘబిందువితతుల్ చెదరన్ మదిరామదంబునం
బరవశ లయ్యి నిం పెసఁగఁ బాడుచుఁ దాళము గూడ మెట్టుచుం
[3]దరుణియ లొప్ప నాడిరి ముదంబునఁ [4]దమ్ము జనాలి మెచ్చఁగన్. 175

సీ. సారణ సత్య కాక్రూర విదూరథ సాంబ సంకర్షణ శంబరారి
భాను సుషేణ ోగ్రసేన శైనేయానిరుద్ధ హార్దిక్య గదోద్ధవాది
యాదవు లధికప్రమోదు లై యొక్కటఁ దరుణులుఁ దారును గరి కరేణు
హయశిబికారూఢు లయి తదుత్సవమున కరిగిరి మఱి జగద్గురుఁడు కృష్ణుఁ

---

1 నుంచెఁ బ్రీతితోన్. 2 నినాద మొప్పఁగా : కశంఖభేరికా. 3 'దరుణియ' ఇట్టే పెక్కువ్రాఁతప్రతులు. 4 బౌరులు (గాంతులు) తమ్ముఁ బాడఁగన్.

ఆ. డింద్రలీలతో నుపేంద్రుండు రుక్మిణీదేవి మొదలు గాఁగ దేవు లెల్ల
నొప్పు తోడ రాఁగ నప్పర్వతమునకుఁ, జనియె సకలజనులుఁ [1]దనకు నెరఁగ. 176

వ. ఇట్లరిగి జనార్దనుండు ధనంజయుం దలంచి తత్సమీపగతుం డయి తోడ్కొని
యాతనికి నప్పర్వతరమణీయప్రదేశంబులం జూపుచు విహరించి యిద్దఱు నొక్క
విమలమణివేదికయం దభిమతసంభాషణంబుల నుండునంత. 177

చ. క్వణదణుకింకిణీకలిత కాంచన కాంచికలాపమ్ము రణ
న్మణికలనూపురంబులు [2]సమధ్వని నొప్పఁగ భక్తిఁ బాదచా
రిణి యయి కన్యకాజనపరీత సుభద్ర తదద్రిపూజన
ప్రణతులు నేసె నింద్రసుతుఁ బార్థు నిజేశ్వరుఁగాఁ దలంచుచున్. 178

ఉ. దాని సుభద్రఁగా నెఱిఁగి తత్క్షణజాతమనోజసంచల
న్మానసుఁ డైనయవ్విజయు మానుగఁ జూచి ముసీంద్ర నీకుఁ జ
న్నే నలినాక్షులందు మది నిల్పఁగ నంచును మందహాసగ
ర్భాననుఁ డై రథాంగధరుఁ డాతని కిట్లనియెం బ్రియంబునన్. 179

వ. నీవు సుభద్రయందు బద్ధానురాగుండ వగుట తొల్లియు నే నెఱుంగుదు నోడ
కుండుము నీకోర్కి వసుదేవదేవకీదేవులకుం జెప్పి సఫలంబు సేయుదు నని యర్జు
నునకు హృదయానందంబుగాఁ బలికి యప్పుడ వడిగల చారుల రావించి
[3]ద్వారవతియందర్జునుండున్న వాఁ డనుకుశలవార్త ధర్మజున [4]కెఱిఁగింప నింద్ర
ప్రస్థపురంబునకుం బుచ్చి యున్నంత నచ్చటికి వచ్చి బలదేవాదియాదవు లతి
భక్తులై యతియ కా వగచి యర్జునునకు నమస్కరించి యాతనివలన సర్వ
తీర్థంబులుఁ దత్సేవాఫలంబులును విని సంతసిల్లి యివ్వర్షాకాలంబు మాయంద
యుండి చాతుర్మాస్యంబు సేసి మమ్ముం గృతార్థులం జేయుం డని ప్రార్థించి
పార్థుం దోడ్కొని చని వానికి నన్నపానాదివిధులం బరిచరింప సుభద్రం
బంచి [5]కన్యాపురంబునందు నివాసంబు సేసిన. 180

అర్జునుండు యతిరూపంబున సుభద్రకడ నుండుట.

క. అందు ధృతిమందరుండు పు,రందరనందనుఁడు దనకు [6]రమణగుణశ్రీ
సుందరి సుభద్ర నెయ్యం, బొందఁగఁ బరిచర్య సేయుచుండఁగ నుండెన్. 181

క. ధీరుఁడు యతిరూపంబున, [7]నారఁగ నిం దున్న యాతఁ డర్జునుఁ డని స
త్కారుక్మిణులకుఁ జెప్పె ము,రారాతి రహస్యమున ననంతప్రీతిన్. 182

---

1 నొనర నడువ. 2 సమద్యుతి నొప్ప సభక్తిఁ. 3 గోప్యంబున నర్జునుండు ద్వారవతి యందున్న వా...కెఱుంగించి రం డని 4 బ్రౌ నుదొరగారి ముద్రితప్రతియందును బెక్కువ్రాఁతప్రతుల యందును "ఎఱుఁగించు, కలుగించు, మగుడించు, నిగుడించు, వినుపించు, వెలుఁగించు" ఇత్యాదు లుకారమధ్యములుగా నగపడుచున్నవి. ఇంకను గొన్ని ప్రాచీనముద్రితప్రతులయందును గ్వాచిత్కముగా విట్టే యఁన్నవి. 5 కన్యాగృహం (గారం) బునందు. 6 రమ్య; రమణి. 7 నారయ.

చ. అలయక నాఁడునాఁటికి లతాంగి [1]యపూర్వము లైనభోజనం
బులు గడుభ క్తిఁ బెట్టుచు నపూర్వము లైనవపుర్విలాసయు
క్తులు వెలయించుచుఁ ముదముతోఁ బెనిచెఁ మఱునాఁడునాఁటి క
గ్గల మగు చుండ నెయ్యమును గామవికారము సవ్యసాచికిన్. 183

వ. మఱియును. 184

సీ. అలినీలకుంతలుం డనియును హరినీలసమవర్ణుఁ డనియు నాజానులంబి
తాయతస్థిర బాహుఁ డనియు నారక్తాంతనలినదళాకారనయనుఁ డనియు
నుత్తుంగఘనవిశాలోరస్కుఁ డనియును గవ్వడి యనియును గరము వేడ్క
వివ్వచ్చు నెప్పుడు వినియెడునది దనవినినట్ల యతిఁ జూచి వీఁడు విజయుఁ
ఆ. డొకొ్క యనుచు సంశయోపేతచిత్తయై, యుండి యుండ నోప కొక్కనాఁడు
భోజనావసానమున నున్న యమ్మునిఁ, కిందువదన ప్రీతి నిట్టు లనియె. 185

వ. మునీంద్రా నీయాడనితీర్థంబులుం జూడనిపురంబులు నెఱుంగని రాజకులంబును
లేదని విచారింతు. 186

సీ. అమరావతికి నెన యనఁగ నివ్వసుమతిఁ బరఁగు నింద్రప్రస్థపురవరంబు
చూచితిరే పాండుసుతు లందు సుఖమున్న వారె మాయత్త యంభోరుహాక్షి
కుంతీమహాదేవి కుశలయే [2]యమహావీరుఁ డరుసుఁడు జితారి తీర
గమనోద్యతుం డయ్యెఁ గ్రమ్మతి వచ్చెనే యెఱుఁగుదు రేని నాకెఱుఁగఁ జెప్పుఁ
ఆ. డనిన నేన చూవె యయ్యర్జునుండ నీ, యొద్ద నివ్విధమున నున్న వాఁడఁ
దరుణి నీకు నాకు ధరణీ[4]ధరుండును, జలజభవుఁడు సేసె సంగమంబు. 187

వ. బ్రాహ్మంబు మొదలుగాఁ గలయెనిమిదివివాహంబులయందును గాంధర్వరాక్ష
సంబులు క్షత్రియులకు నుత్తమవివాహంబులు గావున నిది గాంధర్వవివాహం
బున కవసరం బనిన సుభద్ర లజ్జావనతవదన యయి. 188

తే. నన్ను నీ నర్హా లెల్ల నిందున్న వారు, వార యొఱిఁగిచేయుదురు వివాహమనుచు
వనజనేత్ర [5]కన్యాపురంబునకుఁ జనియె, నరిగెఁదనలతాగృహామున కర్జునుండు.

వ. అయ్యిరువురయన్యోన్యప్రణయంబులు దనదివ్యజ్ఞానంబునం జేసి దివ్యపురు
షుండు పురుషోత్తముం [6]డెఱింగి యర్జునునకు భోజనవిధు లమర్ప రుక్మిణీదేవిం
బంచి యొక్కనాఁ డేకాంతంబ దేవకీ వసుదేవ ప్రద్యుమ్న సాంబ సంకర్షణ
సారణ సాత్యకులకు నర్జునుస్థితియును నాతనియందు సుభద్ర నెయ్యంబును
నెఱింగించి తమతోల్లింటివిచారంబున కనుగుణం బగుటకు సంతసిల్లి బలదేవాదు
లెఱుంగకుండ సుభద్రార్జునుల వివాహంబు సేయ సమకట్టి తమనిశ్చయం
బయ్యిరువురకుం జెప్పి పశుపతిపూజామహోత్సవవ్యాజంబున నఖిలయాదవ

---

1 మనోహర మైన...పూర్వవిలాస విశేషభక్తియు, క్తులు...మఱి (ది) నాఁడునాఁటి... చుండె. 2 మఱి మహా. 3 న్ముఖుం; త్పుకుం. 4 ధరుం డను 5 యంతఃపురం. 6 డెఱుంగి.

భోజాంధకవృష్ణివరులతో నంతర్ద్వీపంబునకుం జని. 190

క. అం దమరబృందవంద్యున, కిందుకళాభరణునకు నుమేశ్వరునకు నా
నందం బొందఁగ [1]నందజు, నందకధరుఁ డుత్సవం బొనర్పఁగఁ బంచెన్. 191

క. తగఁగ వివాహం బెన్నం, డగునొకొ యెన్నండు సంగమావాప్తియు మా
కగునొకొయని [2]యెడఁగోరుచు, నొగినిట నుండిరి సుభద్రయును విజయుండున్. 192

క. హరిఁ దలఁచె సుభద్ర పురం,దరుఁ దలఁచె ధనంజయుండు దడయక వా ర
య్యెరువురఁ బెండిలి సేయఁగ, వరదులు తద్ద్వారవతికి వచ్చిరి ప్రీతిన్. 193

ఆర్జునుఁడు సుభద్రను వివాహం బగుట.

వ. ఇట్లు వాసుదేవుండు వసుదేవాక్రూరసారణసాంబసాత్యకిసహితంబుగా నంత
ర్ద్వీపంబుననుండి వచ్చినయనంతరంబ యమరావతినుండి యమరసిద్ధసాధ్యముని
గణపరివృతుండై యమరేంద్రుండు వచ్చె నంత బృహస్పతి యిచ్చినయుత్తమ
లగ్నంబున నగ్ని యమ నిర్ఋతి వరుణ వాయు ధనదేశానాదిసురవరులు నత్రి
భృగు నారద వసిష్ఠ వామదేవ ప్రభృతిమహాములును సదస్యులుగాఁ గశ్యప
ప్రజాపతి హోమకర్తగా నరుంధతియు శచియు సత్యభామయు రుక్మిణియు
నప్సరోగణంబులతోడం బురంధ్రీకార్యంబులు నిర్వహింప సుభద్రార్జునుల
వివాహమహోత్సవం బతిరమ్యం బయ్యె నంత. 194

తరువోజ. అనిమిషప్రభుఁడు నిజాత్మజు ననఘు నర్జునుఁ బ్రీతితో నభిషిక్తుఁ జేసి
మనుజేంద్రుఁ గాంచనమణిమయోత్తుంగమకుటవిభూషణమస్తకుఁ జేసి
యనుపమకేయూరహారాదిభూషణాభిశోభితుఁ జేసి యప్పు డానంద
జనితాంబుకణికార్ద్రచక్షుస్సహస్రజలరుహంబులు దాల్చె సమ్మదం బెసఁగ. 195

మాలిని. నరునకు దయ నిట్లానంద మొందించి యింద్రుం
డరిగె దివికి దివ్యానంతరత్నాంశుజాల
స్ఫురితసురవిమానంబుల్ నభోభాగ మెల్లన్
నెరసి వెలుఁగుచుండన్ నిర్జరశ్రేణితోడన్. 196

వ. ఇట్లు నారాయణుండు నిజారంభంబు సఫలం బగుటకు సంతసిల్లి సంప్రాప్త
మనోరథుం డయినయప్పార్థుం గౌఁగిలించుకొని యక్షయబాణతూణీరబాణాసన
సనాథం బయి పవనజవనహయంబులం బూనినయక్కాంచనరథం బెక్కి
సుభద్రం దోడ్కొని యింద్రప్రస్థపురంబున కరుగు మని పంచి యంతర్ద్వీపంబున
కరిగిన. 197

క. హరి పంచినమార్గంబున, గురువిభుఁడు సుభద్రఁ దోడుకొని చనునెడఁ ద
త్వరపరిరక్షకు లతిభీ,కరులు పృథుశ్రవసుఁ డాదిగాఁ గలవీరుల్. 198

ఉ. వీరుఁడు వీఁడు పాండవుఁడు వృష్ణికులో త్తము లైనసీరిదై

---

1 జగదా., నందకరుండు. 2 యెదఁ.

తా॥ రు లెఱుంగ కుండఁగ మహారథుఁ డై తరుణిఁ సుభద్ర నం
భోరుహనేత్రఁ దోడ్కొనుచుఁ బోయెడి నీతనిఁ బోవ నిచ్చినఁ
ధీరుఁడు మాధవుండు బలదేవుఁడు నల్గుదు రంచు నడ్డమై. 199

క. వీఁకఁ బఱి తెంచి నలుగడఁ, దాఁకిన గడు నలిగి ఘోరతరశరహతి న
మ్లూఁకలు విరియఁగ నర్జునుఁ, [1]డాఁకరమున నేసె నుగ్రుఁ డయి రణభూమిన్. 200

చ. హరితనయుండు పార్థుఁడు రయంబున నందఱి నాహవక్రియా
విరతులఁ జేసి యప్పురముపీథుల వేదుల రమ్యహర్మ్యగో
పురములఁ దద్గిరీంద్రమణిభూముల భూరితటాకపంకజా
కరనవనందనావళులఁ గాండమయంబులఁ జేసె నీసునన్. 201

క. అమరేంద్రసుతుఁడు దనకుం, గమలాక్షి సుభద్ర రథముఁ గడపఁగ ననిలో
నమితయదుసైన్యముల న, శ్రమమున నోడించి లబ్ధజయుఁ డయి యరిగెన్. 202

వ. అట సభాపాలుండు ప్రబలజలధరధ్వానగంభీరభేరీధ్వని నర్జునుపరాక్రమం బెఱిం
గించిన విని యంతర్ద్వీపంబున నున్న బలదేవాదియాదవు లందఱు నాహుణంబ
పురంబునకు వచ్చి సభాసీను లయి 203

క. యాదవుల నాదరింపక, యాదవిఁ దోడ్కొని కిరీటి యరిగెను గంభీ
రోదధిఁ [2]గరములఁ నీఁదం, గా దనక కడంగె నధికగర్వోద్ధతుఁ డై. 204

మత్తకోకిల. వేల పార్థుపరాక్రమంబు సహింప నాతని నాహవ
వ్యాలు నిప్పుడ పట్టి తెత్తము వాతధూతదవానల
జ్వాలకుఁ వనరాశివేల కసంఖ్యయాదవసేనకుఁ
[3]దీలపోవక చక్కఁ నయ్యెడుధీరు లెవ్వరు పోరిలోన్. 205

వ. అని విజృంభించి విలయసమయసముద్ధూతవారాశియుం బోలె ఘూర్ణిల్లుచున్న
యాదవవీరుల వారించి వాసుదేవుం జూచి బలదేవుం డి ట్లనియె. 206

క. నీ వెఱుఁగ కుండ గర్వము, తో విజయుఁడు దాసుభద్రఁ దోడ్కొని బలిమిం
బోవఁగ నంతసమర్థుఁడె, నావుడుఁ గృష్ణుండు రామునకు ని ట్లనియెన్. 207

సీ. భరతకులాగ్రణి పాండవసింహంబు సర్వధర్మజ్ఞుఁ డాసవ్యసాచి
దనమేనమఱఁదలి ధవళాక్షిఁ దోడ్కొని చనియె నాతని కది చనదె చెప్పుఁడ
యప్పార్థుపిఱుఁద మీ రరుగంగ వాఁ డంత యశ్రమసాధ్యుఁడె యాహవమున
నఖిలాస్త్రవిదుఁడు ద్రోణాచార్యశిష్యుండు జితకాశి యని వానిఁ జెప్ప వినరె
ఆ. వలవ దుడుగుఁ డనినవామనుపలు కను, వేలఁ గడవ దయ్యె వృష్ణిభోజ
యాదవాంబురాశి యట ధనంజయుఁడవి, జేయుఁ డభిమతార్థసిద్ధిఁ బొంది 208

➤ అర్జునుఁడు సుభద్రాసహితుండై యింద్రప్రస్థపురంబునకుఁ జనుట. ➤

వ. ఇంద్రప్రస్థపురంబున కభిముఖుండై యానర్తకదేశంబులకుం జని యందు

1 డాఁకక వడి; డాఁకగొనక. 2 చేతులు. 3 బేలుపోవక...వీరు; దేలిపోవక.

ముందఱి ముకుంద ప్రేషితు లయినదాశార్హ వీరులతో నగణ్యారణ్యంబులు గడ
చుచుఁ బుణ్యతీర్థం[1]బులు సూచుచు నానాజనపదంబుల విహరించుచు వచ్చి
యింద్రప్రస్థపురసమీపంబున. 209

ఆ. ఘనభుజుండు నరుఁడు దన[2]తొట్టుపట్టుల, విశ్రమించి భువనవిశ్రుతుండు
మతిఁ దలంచి యాత్మహిత మగునట్లుగా, నిష్టమున సుభద్ర కిట్టు లనియె. 210

వ. మన మివ్విధంబునఁ జనునప్పుడు నిన్నుఁ జూచి ద్రుపదరాజపుత్రి యప్రియంబులు
వలుకునో యప్పరమపతివ్రతపలుకు నిక్కువం బగుం గావున నీ వేకతంబ
గోపాలబాలికలతో ముందఱి నరిగి యక్కోమలిం గను మని పనిచిన సుభద్రయు
నిజేశ్వరుపంచినమార్గంబున నింద్రప్రస్థపురంబునకుం బోయి కుంతీదేవికి
ద్రౌపదికి మ్రొక్కిన. 211

తే. పంకజాక్షి నీపతి ప్రతిపక్షవీర, విజయుఁ డయ్యెడు నీవును వీరపుత్ర
జనని వగు మని దీవించె సంతసంబు,తోడ వసుదేవపుత్రి నాద్రుపదపుత్రి 212

వ. ఇట్లు ద్రోవదిచేత దీవనలు నేకొని కుంతీదేవియొద్ద సుభద్ర యున్నంత నట
యర్జునుండును నసంఖ్యాతదాశార్హసైన్యసమేతుం డై యనేకబ్రాహ్మణాశీర్వా
దంబు లెసంగ నింద్రప్రస్థపురంబుం బ్రవేశంబు సేసి ధౌమ్యునకు ధర్మరాజునకు
భీమునకుఁ గుంతీదేవికి మ్రొక్కి తనకు మ్రొక్కినకవలం గౌఁగిలించుకొని
ద్రౌపదీహృదయానురాగకరుండయి పరమానందంబున నుండు నంత. 213

క. చెలియలు మఱందియును ని,మ్ముల నింద్రప్రస్థనగరమున నభిమతబం
ధులయొద్ద నున్న వా రని, జలశయనుఁడు విని కరంబు సంతుష్టుండై. 214

సీ బలదేవ సాత్యకి ప్రద్యుమ్న వసుదేవు లాదిగా[3]బెరసినయాదవాగ్ర
గణ్యులుఁ దాను నగణ్యమహావస్తువాహనంబులు గొని వాసుదేవుఁ
డనుజకు నరణ మీ నర్థితోఁ జనుదెంచె హరిరాక యెఱిఁగి ధర్మాత్మజుండు
[4]గరము గారవమునఁ గవలను గృష్ణున కెదురు పుత్తెంచిన నింద్రలీల

ఆ. నిందువంశవిభుఁ డుపేంద్రుఁ డింద్రప్రస్థ, పురము సొచ్చె నతివిభూతి మెఱసి
యనుజవరులతోడ నంతఁ బ్రత్యుద్గతుం, డై యుధిష్ఠిరుండు హర్ష మెసఁగ. 215

వ. వసుదేవాదియాదవవృద్ధుల కెల్ల మ్రొక్కి బలదేవ సాత్యకి సారణ ప్రద్యు
మ్నాదుల నుచితప్రియపూర్వకంబున సత్కృతులం జేసిన. 216

ఉ. ఆనకదుందుభిప్రభృతియాదవులుం గురుముఖ్యులుక్ మృదం
గానకదుందుభుల్ సెలఁగ నత్యనురాగముతో నిరంతర
శ్రీనుతు లొప్ప నుత్సవము సేసిరి సప్తదినంబు లిష్టస
మ్మానములక్ మహీసురసమాజసమీహితపూజనంబులన్. 217

---

1 బు లాడుచు. 2 తొంటిపట్టుల. 3 గలిగిన; బరఁగిన. 4 గౌరపంబున భీమఁగవల నాకృష్ణున...ముదముతోడ నింద్రలీల.

వ. అంత. 218

క. నిరుపమపరార్థ్యరుచిసుం,దరరత్నావళుల శోభితము లగువానిఁ
వరదుఁడు సహస్రసంఖ్యా, భరణంబులఁ బార్థునకు సుభద్రకు నిచ్చెన్. 219

వ. మఱియును. 220

సీ. అవిరళక్షరితదానార్ద్రగండస్థలగజసహస్రంబును గనకరత్న
రచిత మై తురగసారథిసహితం బైనరథసహస్రంబును రమ్యభూష .
ణాలంకృతస్త్రీసహస్రంబుఁ గాంచనశిబికాసహస్రంబుఁ జిత్రలలిత
గతి నొప్పు నేనూఱు [1]గాడిదలను సింధు బాహ్లిక కాంభోజ పారసీక

ఆ. జాత మైనతురగశతసహస్రము లఱు, గోధనంబు నధిక ఘోరవీర
దర్పయుక్తు లైనదశలక్షదాశార్హా, వరుల నరణ మిచ్చె వామనుండు. 221

క. క్రమమునను గొంతిదేవిని, యమనందను భీముఁ గవల నాద్రౌపది ను
త్తమరత్నాభరణాదుల, నమరఁగ వేర్వేఱ నెయ్యఁ డయి పూజించెన్. 222

వ. మఱియు బలదేవాదియాదవముఖ్య లెల్ల సుభద్రార్జునులం బూజించి
పాండవులచేతం బ్రతిపూజితు లై ద్వారవతిం జని రుపేంద్రుం డింద్రనందను
తోడి యిష్టవినోదంబుల నింద్రప్రస్థపురంబున నుండె నంత. 223

ఉ. ధన్యుల కాసుభద్రకు శతక్రతుపుత్త్రున కుద్భవించె స
మ్మాన్యయశుండు పుత్త్రుఁ డభిమన్యుఁడు వైన్యనిభుం డనన్యసా
మాన్యపరాక్రమప్రబలమన్యుఁడు పుణ్యచరిత్రుఁ డన్యరా
జన్యభయంకరుండు రణశౌర్యుఁడు పాండవవంశకర్త యై. 224

చ. సుతజననోత్సవంబున విశుద్ధయశుండు యుధిష్ఠిరుండు సం
భృతహృదయప్రమోదుఁ డయి పెంపున నిచ్చె సువర్ణభూషణ
ప్రతతులు గోధనాయుతము బ్రాహ్మణముఖ్యులకుఁ నిరంతర
వ్రతులకు వేదవేదులకు వారిజసంభవునట్టివారికిన్. 225

వ. ఇట్లుదయించినయభిమన్యుండు డల్లిదండ్రులకు సకలజనులకు నానందం బొన
రించుచు దౌమ్యనిర్మితజాతకర్మచౌలోపనయనుం డయి పెరుఁగుచు. 226

మత్తకోకిలము. [2]ఆదిఁగోలెను గృష్ణుచే దయ సావృతుం డయి దౌమ్యతో
వేద మంగయుతంబుగాఁ జవివెఁ ధనంజయుతో ధను
ర్వేద మిమ్ముగ నభ్యసించెఁ బ్రవీరవైరిపతాకినీ
భేదమార్గము లెల్ల నేర్చె [3]నభేద్యవిక్రమసంపదన్. 227

వ. అంత ద్రుపదరాజనందనయుం గ్రమంబునఁ బొండురాజనందనులవలనఁ బ్రతి
వింధ్య శ్రుతసోమ శ్రుతకీర్తి శతానీక శ్రుతసేను లనువారిఁ బంచోపపాండవు

---

1 గాడీలు సింధుజ; గాంధర్వహయముల; ఖరముల మఱిసింధు...పారసీయ. 2 నాఁట.
3 నుపేత (ంద్ర).

లను సుపుత్త్రులం బడసిన. 228

క. సుతవంతు లయి విశుద్ధ, శ్రుతనయవంతు లయి పాండుసుతు లతులగుణా
న్వితులు జగజ్జననుతవి, [1]శ్రుతులు మహారాజ్యలీల సుఖ మున్నంతన్. 229

చ. ఉరుతరదావపావకశిఖోత్కలిత[2]శ్వసనంబులుఁ సితే
తరగతితీవ్రతిగ్మకరథామసహస్రములుఁ బహుప్రవా
హరహితనిమ్న గాతతులు నై కడుదీర్ఘము లై నిదాఘువా
సరములు సర్వజీవుల కసహ్యము లయ్యెను దారుణంబు లై. 230

వ. అట్టిఘర్మదివసంబులు సహింప నోప కర్జునుం డొక్కనాఁడు కృష్ణున కి ట్లనియె. 231

చ. జలరుహనాభ రమ్యగిరిసానువనంబుల వేఁట లాడుచుఁ
జలుపుద మీనిదాఘుదివసంబుల నీవును నేను నున్మిష
న్నలినరజస్సుగంధియమునాహ్రదతుంగతరంగసంగతా
నిలశిశిరస్థలాంతరవినిర్మితనిర్మలహర్మ్యరేఖలన్. 232

వ. అని పురందరనందనుండు గోవిందుననుమతంబు వడసి మిత్రామాత్యభృత్య సమేతు లయి యిద్దఱు నరిగి యథారుచిప్రదేశంబుల విహరించుచు నొక్కనాఁడు ఖాండవవనసమీపంబున నొక్కచందనలతాభవనచంద్రకాంతవేదిక యందు మందశీతలసురభిమారుతం బనుభవించుచు నిష్టకథావినోదంబుల నుండునంత. 233

మాలిని. అసితపథుఁడు విప్రుం డై మహాశ్రాంతలీలఁ
మసృణకపిలకేశశ్మశ్రు లొప్పంగఁ దేజం
బెసఁగ ముదముతో నయ్యిద్దఱఁ డాయ వచ్చెఁ
వసునిభు లగువారిఁ వాసవిఁ వాసుదేవున్. 234

వ. వారు నవ్విప్రు నతిభక్తిం బూజించిన వారలకు నవ్విప్రుం డి ట్లనియె. 235

క. ఏ నమితభోజనుండ న,హీనాగ్ని బలుండ నాకు నిష్టాన్నము స
మ్మానముగఁ [3]బెట్టుఁ డోపుదు, రేని సతృప్తుండ నగుదు నే న ట్లయినన్. 236

వ. అనిన నీ [4]కెడ్డి భోజనం బిష్టంబు దానిన పెట్టెద మడుగు మనిన వారికి నవ్విప్రుం డి ట్లనియె. 237

ఆ. అగ్ని నేను నాకు నాహార మయ్యింద్రు, ఖాండవంబు దీనిఁ గాల్పఁ గడఁగి
యెగవఁబడితి ముంద రింద్రుపంచినమహా, దారుణాంబుధరశతంబుచేత. 238

వ. తక్షకుం డనుపన్న గేంద్రుం డింద్రున కిష్టసఖుం డయి ఖాండవంబునం దుండుటం జేసి దీని నమృతంబు రక్షించున ట్లతిప్రయత్నంబున నింద్రుండు రక్షించు కొనియుండు నది నిమిత్తంబుగా సర్వసత్త్వంబులు నిందు సుఖం బుండు మీరు

---

1 శ్రుతచరితులు రాజ్య. 2 శ్వసితంబులుఁ నిరం. 3 బెట్ట నోపుదు...సుతృప్తుండ. 4 కెట్టి.

మహాసత్త్వుల రక్షలాస్త్రవిదుల రమరేంద్రుండు గావించువిఘాతంబులు మాయస్త్ర బలంబున వారింప నోపుదు రేనును దీని ననాకులంబున నుపయోగించి కృతార్థుండ నగుదు. 239

క. అని యగ్ని దేవుఁ డయ్యర్జునదామోదరుల శౌర్యశోభితులఁ బ్రియం
బునఁ బ్రార్థించెను బలసూ,దనరక్షితఖాండవప్రదాహోత్సుకుఁ డై. 240

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 241

ఆ. ఏమికారణమున నింద్రుఖాండవ మగ్ని, దేవుఁ డట్లు గాల్పఁ దివిరె దీని
విప్రముఖ్య నాకు వినఁగ వేడుక యయ్యె, నెఱుఁగఁ జెప్పుమయ్య యిద్ధచరిత.

శ్వేతకి యనురాజర్షి వృత్తాంతము.

వ. జనమేజయునకు వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి శ్వేతకియనురాజర్షి ఘృత సంపూర్ణదక్షిణానేకాధ్వరుం డయి శతవార్షికసత్త్రయాగంబు నేయ సమకట్టి ఋత్విజులం బ్రార్థించిన ఋత్విజులు నేము నిరంతరక్లేశంబున కోపము నీ వన వరతయజనశీలుండవు నీకు నీశ్వరుండ యాజకత్వంబు నేయ నోపుం గాని యొరు లోప రని విసివి పలికిన నాతండును గైలాసంబున కరిగి కైలాసవాసు నిఖిలలోక వంద్యు నిందుశేఖరు నీశ్వరు నుద్దేశించి యుగ్రతపంబు నేసినఁ బరమేశ్వరుండు ప్రత్యక్షుం బయి వాని కిట్లనియె. 243

క. శ్వేతకి నీతపమున కేఁ, బ్రీతాత్ముఁడ నయితి నీకుఁ బ్రియ మెయ్యది వి
ఖ్యాతముగ నిత్తు దానిన, యాతతమతి వేఁడు మనిన నన్నరపతియున్. 244

వ. దేవా నీప్రసాదంబున శతవార్షికసత్త్రయాగంబు చేసెద నాకు నీవు ఋత్విజుం డవు గావలయు ననినం గరుణించి యాజకత్వంబు బ్రాహ్మణులకు విధిదృష్టం బగుటంజేసి దాని నొరులకుఁ జేయంగాదు గావున నింక నీవు బ్రహ్మచర్యంబునఁ బండ్రెండేండ్లు నిరంతరఘృతవసుధారంజేసి హుతాశనుఁ దృప్తుంజేయు మనిన వాఁడును బరమేశ్వరుపంచినవిధంబున నగ్నితర్పణంబు నేసిన సంతుష్టుం డై యీశ్వరుండు వానిపాలికి వచ్చి యప్పుడ దుర్వాసు రావించి. 245

క. ఈతఁ డనవరతయజన,ప్రీతుం డీతనికి దురితభీతునకు మనఁగ
ప్రీతిగ నార్త్విజ్యమ్ము మ,హాతేజోధికుఁడ చేయుమని దయఁ బంచెన్. 246

వ. శ్వేతకియుఁ దనకు దుర్వాసుండు ఋషిగణంబులతో ఋత్విజుండుగా నభిమతం బయిన సత్త్రయాగంబు నేసె న ట్లా శ్వేతకి చేసిననిరంతరఘృతవసుధారాకార ణంబున నగ్ని దేవుండు దన కగ్నిమాంద్యంబును దేజోహీనతయు దప్పియు నైనఁ బితామహుపాలికిం జని తనశరీరస్థితి చెప్పినఁ బితామహుండును దాని నపరిమితఘృతోపయోగంబున నయిన మహావ్యాధిఁగా నెఱింగి యగ్ని దేవున కిట్లనియె. 247

క. ఈవ్యాధి యొంటఁ దీఱదు, దివ్యౌషధయుక్త మైనదివిజవనంబున్

హవ్యాశన భక్షింపు మ,హావ్యాధిశమంబు దాన నగు నీ కనినన్. 243

క. చని ఖాండవంబుఁ గాల్పఁగ, మొనసి మహాహ స్తియూథములఁ బోనిఘునా
ఘనములచే బాధితుఁ డయి, వనజజుకడ [1]కరిగి హవ్యవాహనుఁ డనియెన్. 249

వ. ఏను మీయానతిచ్చినవిధంబున ఖాండవం బుపయోగింపం బోయి తద్రక్షకులు గావించువిఘాతంబులు వారింపనేరక యేడుమాఱులు విఫలప్రయత్నుండనై తి నింక నెద్ది యుపాయంబు నాకు నెవ్విధంబున ఖాండవభక్షణంబు దొరకొను నని దుఃఖించిన యతనిం జూచి కమలభవుండు కరుణించి భావికార్యం బప్పుడు దలంచియుఁ గొంతకాలంబునకు నరనారాయణు లనునాదిమునులు నరలోకంబున దేవహితార్థం బర్జునవాసుదేవు లయి జన్మించి యీ ఖాండవసమీపంబున విహరింతురు వారు భవత్ప్రార్థితు లై తమయస్త్రబలంబున నఖిలవిఘ్నంబుల నపనయించి నిరాకులంబున నీకు ఖాండవోపయోగంబు ప్రసాదింతు రనిన నగ్ని దేవుండు గరంబు సంతసిల్లి కమలజావచనం బవలంబంబుగాఁ బెద్దకాలం బుండి తద్వచనమార్గంబున నప్పుడు కృష్ణార్జునులం గని ఖాండవదహనార్థంబు ప్రార్థించిన నగ్ని దేవున కర్జునుం డిట్లనియె. 250

ఆగ్ని దేవుండు కృష్ణార్జునులకుఁ జక్రకార్ముకాదు లొసంగుట.

సీ. వారణహస్తానుకారంబు లగువారిధారలు గురియ దుర్వారఘోర
తరవారివాహప్రకరములు వారింప సురనివహంబుతో సురగణేశు
నైన నోర్వను శక్తమైనమహాదివ్యశరసంచయము నా కపరిమితంబు
గల దట్టిసాయకావలికి నా దగుభుజబలశీఘ్రసంధానములకుఁ దగిన

ఆ. ధనువు సర్వవహనఘనరథాశ్వములుఁ గృష్ణునకు నాయుధములు ననఘు యిపుడు
లేమిఁజేసి చూవె యీమహాకార్యంబు, [2]గడఁగ కున్న వార మెడయుఁ జేసి.

వ. అనిన నగ్ని దేవుండును నప్పుడ వరుణుం దలంచి వానిం దనకు సన్నిహితుంజేసికొని తొల్లి నీకు సోముం డిచ్చిన బ్రహ్మనిర్మితకార్ముకంబు నక్షయబాణతూణీరయుగళంబును గంధర్వజహయంబులం బూనినరథంబు నియ్యతిరథుం డయిన యర్జునున కిమ్ము మఱి చక్రంబును గదయును వాసుదేవున కిమ్మని పంచిన. 252

మ. అమరాహీంద్రవియచ్చరాదుల కజేయం బప్రధృష్యం బభే
ద్యము వజ్రస్థిర మన్యసాధనభిదాదక్షంబు నై సర్వలో
కమనోజ్ఞం బయి దివ్యమై వెలుఁగునగ్గాండీవ మక్షచాపర
త్నము నిచ్చెన్ వరుణుండు పార్థునకు నుద్యద్విక్రమోద్భాసికిన్. 253

వ. మఱియుఁ బ్రతిపక్షసంక్షయకరంబు లయినయక్షయ్యశరధులును వివిధాయుధభరితం బై సింహలాంగూలలాలితగోలాంగూలధ్వజవిరాజమానం బై మహాంబుధరధ్వానబంధురం బై మనోవాయువేగసితవాహవాహ్యమానం బై రణిత

---

1 కేఁగి. 2 దొడర.

రమణీయమణికింకిణీకలాపాలంకృతం బై సకలదిగ్విజయాధిష్ఠానం బై యొప్పు చున్న దివ్యరథంబు నర్జునున కిచ్చి సహస్రకరసహస్రదుస్సహ[1]మహాగపటలభా సురంబగుచు దేవ దైత్య దానవ యక్ష రాక్షస పిశా చోరగప్రశమనం బయి వెలుంగుచున్న సుదర్శనం బనుచక్రంబును గౌమోదకి యనుగదయును నారా యణున కిచ్చె నట్లు సంప్రాప్తదివ్యచాపరథాయుధు లయి యున్న నరనారాయ ణులం జూచి యగ్ని దేవుం డి ట్లనియె. 254

క. ఘనభుజ యిది గాండీవం, బనఁ బరఁగినధనువు దీని నస్త్రావలి పె
ల్చన తాఁకి భగ్న మగు న,త్యనుపమవజ్రాభిహత[2]శిలావలివోలెన్. 255

క. ఈరథ మప్రతిహతము స,మీరజవోపేతహాయసమేతము దీనిఁ
భూరిబలుఁ డెక్కి సోముఁడు, ధీరుం డయి తొల్లి యెల్లదిక్కుల[3]నొడిచెన్. 256

క. ఈచక్రము మధుసూదన, నీచేత విముక్త మగుచు నీరిపులఁ ద్రియా
మాచరులఁ జంపి క్రమ్మఱి, నీచేతికి వచ్చు దేవనిర్మితశక్తిన్. 257

కృష్ణార్జును లగ్నిహోత్రునిచే ఖాండవంబు దహింపఁ జేయుట.

వ. అని తత్ప్రభావప్రకారంబు సెప్పినఁ గృష్ణార్జునులు సంతసిల్లి సన్నద్ధు లయి రథం బెక్కి యగ్ని దేవుం జూచి సురాసురపరివృతుం డయి సురపతి వచ్చినను జయింతు మింక శంకింపక ఖాండవదహనార్థం బుపక్రమింపు మనిన నగ్ని దేవుండు హర్షించి తైజసం బయినతనరూపంబు ధరియించి. 258

చ. పెడిలి సువర్ణపర్వతము పెక్కుదెఱంగుల వ్రయ్యునట్టు ల
ప్పుడు వివిధప్రకారముల భూరిశిఖావలి ఖాండవంబున
ల్లడఁ గడుఁ బర్వఁగాఁ బెఱిగి కాల్పఁ దొడంగె హుతాశనుండు నే
డ్పడఁగ వనంబులోనిమృగపక్షిభుజంగమభూతసంఘముల్. 259

వ. అంత. 260

సీ. చక్రధరుం డయ్యు జలరుహనాభుండు గాండీవధరుఁ డయ్యుఁ బాండవుండు
నుండి రవ్వనమున కుభయపార్శ్వంబులఁ దొల్లింటియట్టులు పెల్లురేఁగి
యనలంబు నార్పంగ నార్చుచుఁ బఱతెంచి వనరక్షకులు పార్థునినిశితా స్త్ర
ధారల నపగతదర్పు లై యరిగిరి యమసదనంబున కమితబలులు

ఆ శిఖియు నుగ్రదీర్ఘజిహ్వాలు సాఁచి యు,ద్ధురసమీరణంబు తోడు నేసి
కొని యుగాంతకాలకుపితానలాకారుఁ, డయ్యె ఖాండవమున కద్భుతముగ.

మ ఘనధూమధ్వజదహ్యమానలవలీ కర్పూర తకోల చం
దన కాలాగరు సల్లకీతరులయుద్యద్ధూమధూపానువా
సన నొప్పెఁ సురభీకృతంబు లగుచుఁ సంక్రీడమానామృతా

---

1 మహాప్రభాపటల...దైత్యదానవ. 2 నగావలి. 3 నోర్చెన్; గెలిచెన్.

శనవిద్యాధరసద్విమానవితతుల్ సావిత్రివర్త్మంబునన్. 262

చ. జ్వలనశిఖాలియుఁ విజయుసద్విశిఖాలియుఁ జుట్టు ముట్టినం
దలరి భయాకులంబు లగుతద్వనజీవులయార్తనాద మం
దులియుచు నొక్కపెట్టు దివి నుద్గత మయ్యె నమందమందరా
చలపరివర్తనప్రసభసంక్షుభితార్ణవఘూషఘూర మై. 263

క. నెగయుడు నెగసి పిఱుందం, దగిలెడుమిడుఁగులచేత దగ్ధచ్ఛద మై
గగనమునఁ బఱవ నోపక, ఖగనివహము వహ్నియంద కడువడిఁ బడియెన్. 264

క. తనతేజోజ్వాలము పర్వినఁ దగ్ధము లగునానేకవిధదేహుల దే
హనికాయంబుల బహువిధ,తనువులు గలవాఁడపోలె దహనుం డొప్పెన్. 265

చ. అమితకృశానుదగ్ధ మగునయ్యమరేంద్రవనంబులోనియు
త్తమసలిలాశయావళులతప్తజలంబులయం దవేతజీ
వము లయి తేలు చుండె వరవారిచరంబులు వారిపక్షులుం
గమరె నశేషకోకనదకైరవపంక్తులు శైవలంబులున్. 266

క. అలుగులపడి ఖాండవమునఁ, గలయాశీవిషమహోరగము లెల్ల విషా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్రా, [1]నలబహులజ్వాలలందు నాశము వొందెన్. 267

వ. అంత దేవత లెల్ల మహావహ్నిశిఖాహతికి [2]వెఱచి దేవేంద్రుపాలికిం బోయి ఖాండవంబున కైనయకాండప్రళయంబు సెప్పిన యదరిపడి యింద్రుండు తక్షక రక్షణాపేక్ష నసేకధారాధరనివహంబుతో నతిత్వరితగతి ఖాండవంబునకు వచ్చి హుతాశనుమీఁద మహోధారలు గురియించిన. 268

క. ఆవారిధార లెల్ల మ,హావహ్నిశిఖాహతంబు లయి శుష్కము లై
లా వటి నడుమన యడఁగుటఁ, బావకుపయి నొక్కచినుకుఁ బడ దయ్యె వడిన్.

క. ఉఱుముచు[3]మెఱుముచుఁ బిడుగులు, వఱలఁగ నలుగడలఁబడ నవారితవృష్టుల్
గుఱుకొని కురియఁగఁబం చెను, మఱియును నయ్యనలుమీఁద మఘువుండలుకన్.*

క. పాండుసుతుఁ డంత నానా,కాండసహస్రముల నేసి ఘనముగఁ జేసెన్
[4]ఖాండవగృహము నఖండా,ఖండలధారలకుఁ దూఱఁ గా కుండంగన్. 271

272

వ. ఇట్లు కావించిన.

తే. దాని వెల్వడ నేరక తద్వనంబు, జీవు లెల్లను బావకశిఖలఁ జేసి
దగ్ధు లగుచున్నఁ దక్షకతనయుఁ డశ్వ,సేనుఁ డనుభుజంగమ మగ్నిశిఖల కపుడు.

• 1 నలతీవ్రతరార్చ్చలంద. 2 వనరి. 3 మెఱుచుచుఁ. * ఈ పద్యమునకుఁ దర్వాత "వ. అంత నగ్నిదేవుండు వెఱచి యర్జునున కిట్లనియె. కం. వానకు నోడుదు సకలా,ర్వినాథా వజ్రికైన వెఱవఁ గిరీటీ, వాన సుమీ వాన సుమీ, వానను నీ వోర్వ్వ నేను వాసవు గెలుతున్." అని రెండుపద్యము లున్నవి. 4 ఖాండవమునకు గృహం బా; ఖాండవగృహమును గాండా; ...గాకుండ వడిన్.

ఆ. వెఱచి తల్లిఁ దోఁకఁ గఱపించుకొని దివిఁ, బఱచు[1]వానిఁ జూచి పార్థుఁ డలిగి
వానితల్లిశిరముతోన తత్పుచ్ఛంబు, దునిసి యగ్నిశిఖలఁ దొరఁగ నేసె 274

వ. వెండియు నశ్వసేను నేయఁ సమకట్టినయప్పార్థునకుఁ దత్క్షణంబ మోహిని యను మాయ గావించి యమరేంద్రుఁ డశ్వసేను విడిపించి యందుఁ దఱుకుండు దగ్ధుం డయ్యెన కా వగచి కడు నలిగి. 275

ఇంద్రుండు కృష్ణార్జునులతోఁ బోరుట.

ఉ. ఆనరుమీఁద ఘోరనిశితాశని వై చె నఖండచండరుం
ధూనిలజర్జరీకృతమహాజలధారలతో నిరంతరా
నూనపయోధరప్రకర [2]ముద్ధత మై హరిదంతరంబులఁ
భానుపథంబు నొక్కమొగిఁ బర్వి భయంకరలీలఁ గప్పఁగాన్. 276

ఉ. అన్నవవారివాహనివహమ్ములఁ జూచి భయప్రపన్నుఁ డై
యున్న హుతాశనుఁ విజయుఁ డోడకు మంచును మారుతాస్త్ర మ
త్యున్నతచిత్తుఁ డేసె నదియుఁ విరియించె రయంబుతో సము
త్పన్నసమీరణాహతి నపారపయోదకదంబకంబులన్. 277

వ. *అంత. 278

సీ. బలవైరి కృష్ణుపైఁ బార్థుపైఁ గడు నల్గి పంచినఁ గలయంగఁ బన్ని కడఁగి
సుర గరు డోర గాసుర సిద్ధ గంధర్వ లార్చుచుఁ దాఁకి యుగ్రాహవంబు
సేసిన నమరులఁ జెచ్చెరఁ బార్థుండు భంజించెఁ దనదివ్యబాణశక్తిఁ
జక్రధరుండును జక్రబలంబున గరు డోర గాసుర ఖచరవరులఁ
ఆ. దత్క్షణంబ విగతదర్పులఁ జేసె న,య్యిద్ధఱకు సురాసురేశు లెల్ల
భీతు లగుట [3]చూచి ప్రీతుఁ డై విస్మిత, హృదయుఁ డయ్యె సురగణేశ్వరుండు.

వ. మఱియును వారలబలపరాక్రమంబు లెఱుంగ వేఁడి శక్రుండు శిలావర్ష ంబుఁ గురియించిన. 280

క. నిశితశరవర్ష మున ను,గ్రశిలావర్ష మ్ముఁ జిత్రగతి నస్త్రకలా
కుశలుఁడు నరుఁ డశ్రమమునఁ, బ్రశాంతిఁ బొందించె నమరపాలకుమ్రోలన్. 281

క. కొడుకుభుజవిక్రమమునకుఁ, గడు సంతసపడియుఁ దృష్టి [4]గానక చల మే
ర్పడఁగ హుతాశను నార్పం, గడఁగి మహారౌద్రభంగిఁ గౌశికుఁడు వడిన్. 282

చ. అరుదుగ దివ్యరత్ననివహంబులఁ జేసి వెలుంగుఁ చున్నమం
దరశిఖరంబు నెత్తికొని తద్దహనార్చు లడంగునట్లుగాఁ
దెరలఁగ వైచినం దపనతేజుఁడు పాండుసుతుండు దాని జ
ర్జరితము నేసె వజ్రమయశాతశిలీముఖ్రచండధారలన్. 283

క. ధరణీధరుచక్రమునకుఁ, బురుహూతతనూజబాణముల కనిలో నె

---

1 చున్నఁ. 2 ముద్గత. *ఇది కొన్నిటలేదు. 3 ఁజేసి పెద్దయు విస్మిత. 4 గాక చలం జే. 5 చారు.

వ్వరు మార్కొన నోపరు సుర, గరుడోరగసిద్ధసాధ్యగణములలోనన్. 284
వ. అంత నొక్కయశరీరవాణి పాకశాసనున కిట్లనియె. 285
క. పరమఋషు లయినతొల్లిటి, నరనారాయణులు కృష్ణనామంబుల ను
ర్వర నుదయించిరి నీ క, య్యిరువుర పేర్మియును వింతయే దివిజేంద్రా. 286
చ. అలఘులు కృష్ణపార్థులు మహోత్సులు యాదవకౌరవాన్వయం
బులు [1]వెలిఁగించు చున్న నృపపూజ్యులు వీరల నీకు నోర్వఁగా
నలవియె వీరు దొల్లియ సురాసురయుద్ధమునాఁడు దైత్యులఁ
వెలయఁగ నోర్చి యున్న రణవీరులు గావుట ము న్నెఱుంగవే. 287
వ. నీయిష్టసఖుం డయినతక్షకుం డిం దుండక ముందరన కురుక్షేత్రంబున కరిగి
ఖాండవప్రళయంబునకుఁ దప్పి ఖాండవం బగ్నిచేత దగ్ధం బగు నని తొల్లి
బ్రహ్మవచనంబు గలుగుటంజేసి యిది హుతాశనున కశనం బయ్యె నింక దీనికి
వగవం బని లే దనిన దాని విని సురపతి సురగణంబులతో మరలిన. 288
క. బలయుతులు మనుజసిం[2]హులు, నలిఁ గృష్ణార్జునులు సింహనాదముల వియ
త్తలమును దిక్కులు బధిరం,బులుగాఁ జేసిరి త్రిలోకములు భయమందన్. 289
వ. అట్టియవసరంబున నముచి యనుదనుజుననుజుండు మయుం డనువాఁడు ఖాండ
వంబు వెలువడ నేరక తక్షకుగృహంబునఁ బరిభ్రమించుచున్నంతఁ దన్నగ్ని
చుట్టు ముట్టిన నచ్యుతుండును జంప వచ్చిన నతిభీతుం డయి యర్జునుమఱువు
సొచ్చిన. 290
క. శరణాగతరక్షణత,త్పరుఁడు ధనంజయుఁడు మయునిప్రాణము గాచెం
గరుణను శరణాగతు లగు, పురుషుల రక్షించుకంటెఁ బుణ్యము గలదే. 291
తే. మయుఁడు నశ్వసేనుండును మందపాల, సుతులు నలుగురు శార్ఙ్గకు [4]లతులదావ
దాహభీతి కయ్యారువ్వరుఁ దప్పి రన్య, జీవు లెల్ల నం దపగతజీవు లైరి. 292

మందపాలోపాఖ్యానము.

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కిట్లనియె. 293
క. మయభుజగమోక్షణము ని,ర్ణయముగ నెఱిఁగితి నెఱుంగ నా కర్థిత్వం
బయినది నలుగురు శార్ఙ్గకు, లయమోక్షణ మెట్లు నిర్మలజ్ఞాననిధీ. 294
వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె. 295
క. జనపాల మందపాలుం, డనుమునిముఖ్యుండు దొల్లి యత్యుగ్రతపం
బొనరించె బ్రహ్మచర్యం,బున దివ్యసహస్రవర్షములు నైష్ఠికుఁ డై. 296
క. అమ్మునిఁ యోగాభ్యాసవ,శమ్మున దేహంబు విడిచి చని పుణ్యులలో

---

1 వెలుఁగించు చున్నకృతపుణ్యులు...వీరిఁ దొల్లి...గావుత (వీ-వారల) నీ వెఱుంగవే.
2 హం, బులు కృష్ణులు...ముల భువియు వియ. 3 న్నగ్నియుం నచ్యుతుండును జంప. 4 లతు
లితోగ్ర, దావపహ్నికి నార్వ్వరుఁ.

కమ్ములు సొరఁ గానక వడిఁ, ద్రిమ్మరి దేవతలఁ గాంచి ధృతి ని ట్లనియెన్. 297

వ. నాకుఁ బుణ్యలోకంబులు లేకుండ నే నేమిదుష్కృతంబు నేసితి ననిన నమ్మునీంద్రు నకు దేవత లి ట్లనిరి. 298

క. ఎంతతపం బొనరించియు, సంతానము లేనివారు సద్గతిఁ బొందం
గాంతురె నీతప మేటికి, సంతానము వడయు మరిగి సన్తునినాథా. 299

వ. అనిన విని మందపాలుండు మర్త్యలోకంబునకుఁ దిరిగి వచ్చి నాకుం జెచ్చెరం బెక్కండ్రుపుత్త్రుల నెవ్విధంబునం బడయ నగునో యని చింతించి పక్షులయందు వేగంబ యపత్యంబు పెద్ద యగుటం జూచి తానును శార్ఙ్గకుం డై జరిత యను లావుక పెంటియందు రమియించి దానివలన జరితారిసారిసృక్వస్తంబమిత్రద్రోణు లనువారల నలువురఁ గొడుకులఁ బరమబ్రహ్మవిదులం బడసి వారల ఖాండవం బునంబెట్టి తనపూర్వభార్య యైనలపితయుం దానును విహరించుచు నొక్కనాఁడు ఖాండవదహనోద్యతుం డై వచ్చు చున్న యగ్నిభట్టారకుం గని యగ్నిసూక్తం బుల ని ట్లని స్తుతియించె. 300

క. నీ వఖిలధర్మమూర్తివి, నావీర్యప్రభవు లయిననలువురు సుతులఁ
[1]లావుకలఁ గరుణఁ గావుము, పావక భువనోపకారపర్యాప్తమతీ. 301

వ. అనిన నమ్మందపాలుప్రార్థనం జేసి యానలువురు శార్ఙ్గకులను నగ్ని దేవుండు రక్షించు వాఁ డయ్యె నంత నిట. 302

క. తనయుల నజాతపక్షుల, ననలశిఖాభీతి[2]చంచలాత్ముల నెటయుం
జన నేరనిబాలకులను, జనని నిరీక్షించి శోకసంతాపిత యై. 303

క. వీరలఁ దోడ్కొని పోవఁగ, నేరను బాలకులఁ బెట్టి నిర్దయబుద్ధిన్
వీరలతండ్రిక్రియం జన, నేరను విధికృతము గడవ నేరఁగ లావే. 304

చ. [3]ఖదె ప్రళయాగ్నివోలె దెస లెల్లను గప్పఁగ విస్ఫులింగముల్
వదలక వాయుసారథి జవంబునఁ దా నిట వచ్చె నేమి నే
యుదు సుతులార యీబిలము నొయ్యన పోయి చొరుండు దీనిఁ గ
ప్పెద ఘనపాంసుజాలముల భీమశిఖావళి దాఁక కుండఁగన్. 305

చ. కొడుకుల బ్రహ్మవిత్తములఁ గోరి[4]నయట్టుల వీరి నల్వురం
బడసితి నిమ్మహాత్ముల నపాయము నొందక యుండఁ బెంచుచున్
నడపు మటంచు నన్ను మునినాథుఁడు మీజనకుండు పంచి యి
ప్పుడ యెటయేనిఁ బోయె హుతభుక్ప్రళయంబు దలంప కక్కటా. 306

వ. అని దుఃఖిత యై యున్నతల్లిం జూచి యగ్రతనయుండైన జరితారి యి ట్లనియె.

---

1 లావుకను; లావుకుల. 2 యంతుల నట యిట దొలఁగం. 3 ఇది. 4 ముదం
బున..,బొందక యుండునట్లుగా...దలంపఁ డక్కటా.

తే. బిలము సొచ్చితి[1]మేని నం దెలుక చంపు, నింద యుండితి మేనిఁ దా నేర్చు నగ్ని
యెలుకచేఁ జచ్చుకంటె నీజ్వలనశిఖలఁ,గ్రాఁగి పుణ్యలోకంబులఁ గాంతుమేము.
వ. మఱియు మాంసపిండంబుల మధి యున్నమాకు బిలప్రవేశంబున మూషక
భయంబు నియతం బింద యుండిన నగ్ని భయంబు సంశయితం బె ట్లనిన. 309
క. జ్వలనంబు వాయువశమునఁ, దొలఁగుడు జీవనము మాకు దొరకొనుఁ గృచ్ఛ్రం
బుల సంశయయుత కార్యం,బులు గర్తవ్యములు నియతములు వర్జ్యమ్ములో. 310
వ. కావున నీవు మెచ్చినచోటికిఁ బోవ నోపము మావలనిమోహంబు విడిచి యరుగు
మేము దహనక్లేశంబునం బొందినను నీవు జీవించి పుత్త్రులం బడయనోపుదువు నీ
పుణ్యావశంబున మాకు నగ్ని భయంబు దొలంగెనేని నీవు మాయొద్దకు వచ్చి
యెప్పటియట్ల రక్షింతు వని కొడుకు లెల్ల మ్రొక్కినం జూచి జరితయు బాష్ప
పూరితనయన యై యాసన్నతరుగుల్మగహనదహనమహోత్సాహుం డయి
వచ్చుహవ్యవాహనుం జూచి ప్రాణభయంబున గగనంబున కెగసి చనె నంత. 311
క. నలువురు నాలుగువేద,మ్ములమంత్రంబులను బ్రహ్మముఖములు వోలెఁ
వెలయంగ సంస్తుతించుచు, నలఘులు మాకభయ మభయ మని రయ్యనలున్.
వ. అగ్ని దేవుం డప్పుడు మందపాలుప్రార్థనం దలంచి యన్నలువురుశార్ఙ్గకులు నున్న
వృక్షంబు భక్షింపక పరిహరించిన జరితయు దానిం జూచి సంతసిల్లి కొడుకుల
యొద్దకు వచ్చి సుఖం బుండె నంత నక్కడ మందపాలుండు పురందరువనంబు
దహనుచేత దగ్ధం బగుట యెఱింగి యందున్న జరితను బుత్త్రులం దలంచి యతి
దుఃఖితుం డయి లపిత కి ట్లనియె. 313
క. తరుణుల నజాతపక్షుల, జరణంబులు లేనివారి శార్ఙ్గేయుల న
ల్వుర నొక్కతె యెట దోడ్కొని, యరుగంగా నేర్చు జరిత యాపద గడవన్,
క. మఱచునొకొమఱవకుండియు, నెఱుఁగక యుండునొకొయనలుఁడెఱిఁగియునెడనే
మఱునొకొ పుత్త్రులఁ గావక, గుఱుకొని నమ్మంగ నగునె క్రూరాత్మకులన్. 315
వ. అనిన విని లపిత యి ట్లనియె. 316
క. నాయొద్దన ప్రార్థించిన, వాయుసఖుం డప్పుడు నీకు వరదుం డయి శా
ర్ఙ్గేయుల నలువురఁ గాతును, ధీయుత యని పలికె మఱచి తే మునినాథా. 317
వ. [2]ఆలికి నెయ్యుండ వయి దానియోగక్షేమం బరయం దలంచి తది పులుఁ గెట
యేనియుం బఱచుం గా కేమి యయ్యెడు వగవ కుండు మనిన మందపాలుండు
మందస్మితవదనుం డగుచు వసిష్ఠునట్టిపురుషునైన నరుంధతియట్టిభార్య యైనను
నిర్మిత్తంబున స్త్రీవిషయంబునందు సంశయింప కుండ దిది స్త్రీలకు నైజంబ
యని పలికి ఖాండవంబునకు వచ్చి పుత్త్రసహిత యయి యున్న జరితం జూచి

---

1 కొన్నిట కళ. 2 అని పలికి యాలికి...నాయొద్దన దాని; దానికి నెయ్యుండవయి నాయొద్ద.

సంతుష్టుం డై నిజేచ్ఛ నరిగె నగ్ని దేవుండు నిట్లు నిర్విఘ్నుంబున ఖాండవవనౌష
ధంబు లుపయోగించి విగతరోగుం డయి కృష్ణార్జునుల దీవించి చనియె నంత. 318

ఇంద్రుం డర్జునునకు నాగ్నేయవారుణవాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చుట.

క. అతిమానుష మత్యద్భుత, మతిదుష్కర మయిన కేశవార్జునకృతి గో
పతి చూచి మెచ్చి సురపరి,వృతుఁ డయి చనుదెంచెఁ గృష్ణవిజయులకడకున్. 319

క. అనఘులు నరనారాయణు, లన నాదియుగంబునఁ సురాసుర[1]నుతు ల
య్యిరును సపుడు మనుజులగుటను, వినయంబున మ్రొక్కి రమరవిభునకుఁ బ్రీతిన్.

వ. ఇంద్రుండు నుపేంద్రార్జునుల నతిస్నేహంబునఁ గౌఁగిలించుకొని యర్జునునకు నాగ్నేయవారుణవాయవ్యాదిదివ్యబాణంబు లిచ్చి వీని కెప్పుడు నిష్టసఖుండ వయి యుండు మని కృష్ణుం బ్రార్థించి దివ్యవిమానారూఢుం డయి దివిజాప్స రోగణసేవితుం డయి దివంబున కరిగె నిట వాసుదేవార్జునులు మయుం దోడ్కొని [2]మగిడి యింద్రప్రస్థపురంబునకు వచ్చి ధర్మరాజునకు మ్రొక్కి ఖాండవదహనప్ర కారంబు సెప్పి మయుం జూపి సుఖం బుండి రని. 321

క. జనమేజయజనపాలున, కనఘుచరిత్రునకుఁ బ్రీతుఁ డయి వైశంపా
యనుఁ డాదిపర్వకథ [3]యె,ల్లను నిమ్ముగఁ జెప్పె నని విలాసమ హేంద్రా. 322

క. అభిమానమహార్ణవ హరి, నిభవిభవవిభాసమాన నిరవద్య రవి
ప్రభ రాజమనోహర వై,రిభయంకరశౌర్య నృపవరేణ్యశరణ్యా. 323

మత్తకోకిలము. రాజభూషణ నిత్యసత్య సరస్వతీవిలసన్ముఖాం
భోజ రాజమనోజ భూజనపూజ్యమానమహాయశో
రాజహంసపయోజినీవనరమ్యదిఙ్ముఖ విక్రమో
ద్భోజితాహిత విష్ణుసన్నిభ విష్ణువర్ధనభూపతీ. 324

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బైనశ్రీమహాభారతంబునం దాదిపర్వంబున విదురాగమనంబును గృష్ణసందర్శనంబును రాజ్యార్ధలాభంబును ఖాండవప్రస్థనివాసంబును సుందోపసుందోపాఖ్యానంబును నారదువచనం బున ద్రౌపదియందు సమయక్రియయు నర్జునతీర్థాభిగమనంబును నులూపీ సమాగమంబును జిత్రాంగదయందు బభ్రువాహనుజన్మంబును ద్వారకా గమనంబును వాసుదేవానుమతుండయి యర్జునుండు సుభద్రవివాహం బగుట యు సుభద్రాహరణంబును [4]హరణహారికయు నభిమన్యుసంభవంబును గాండీవ దివ్యరథాశ్వలాభంబును ఖాండవదహనంబును నగ్నిభయంబువలన మయ భుజంగమోక్షణంబును మందపాలోపాఖ్యానంబును నన్నది సర్వంబును నష్టమాశ్వాసము.

శ్రీమహాభారతమునందలి యాదిపర్వము సమాప్తము.

1 పతు. 2 మగుడి. 3 లె, ల్ల. 4 హరణాహారికయు.

257

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సభాపర్వము - ప్రథమాశ్వాసము.



దయితోరస్థ్సలవిమ
లాదితాత్మ్యత్మజ నిరంతరానందమతీ
కోదండపార్థ నిఖిలధ
రాదేవస్తుత్య రాజరాజనరేంద్రా. 1

మయుం డొక్కసభను నిర్మించి ధర్మజున కిచ్చుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు ధర్మతనయునొద్ద వాసు
దేవసహితుం డయి యున్న యర్జునున కతిప్రీతిం గృతాంజలి యయి మయుం
డి ట్లనియె. 2

క. ఘనముగఁ బ్రాణము రక్షిం,చినయుపకారికిఁ బ్రియంబు సేయుదు నన నే
ర్తునె యైనను నీకుఁ బ్రియం, బనఘా చేయంగ నిష్ట మైనది నాకున్. 3

వ. ఏను దానవవిశ్వకర్మ ననేకవిధశిల్పకలాకుశలుండ మీ కిష్టంబయినదాని నిర్మిం
చెదం బనుపుం డనిన నర్జునుం డచ్యుతు మొగంబు చూచి యితని నెద్దియేని
నొక్కయపూర్వం బయినదాని నిర్మింప నియోగింపు మనినఁ గృష్ణుండు పెద్ద
యుం బ్రొద్దు విచారించి మయున కి ట్లనియె. 4

చ. కురుపతికిఁ యుధిష్ఠిరునకుఁ సకలక్షితిపాలసేవ్యసు
స్థిరవిభవాభిరామున [1]కతిప్రమదంబుగ రత్న రాజిసుం
దర మగుదాని నొక్కసభ ధాత్రి కపూర్వముగా నొనర్చి చె
చ్చెరఁ గొని రమ్ము నీ దయినశిల్పకలాకుశలత్వ మేర్పడన్. 5

వ. అనిన వాసుదేవునకు మయుం డి ట్లనియె. 6

ఉ. ఇమ్మనుజేంద్రుఁ డింద్రదనుజేంద్రులకంటె మహావి[2]లాసపా
ఖ్యమ్ములఁ బెద్ద యిద్ధరణిఁ గావున నీతనిపేర్మికిం దగఁ

---

1 కు ధీరునకుఁ దగ సర్వలోక. 2 భూతి.

నెమ్మి నొనర్చెదఁ సభ మణిప్రభ నొప్పఁగ దేవతావిమా
నమ్ములు నిట్టివే యని జనమ్ములు దానిన మెచ్చి చూడఁగాన్. 7

వ తొల్లి వృషపర్వుం డనుదానవేంద్రున కొక్కసభ నిర్మింప సమకట్టి వివిధరత్న మయంబు లయినయుపకరణంబు లొడఁగూర్చి బిందుసరం బనుకొలన సంగ్ర హించినవాఁడ నయ్యుపకరణంబుల దాని విచిత్రంబుగా రచియించి తెచ్చి ధర్మ రాజున కిచ్చెద మఱియును భౌమాదిత్యుం డనురాజర్షి చేత నిహతం బయి సకలశత్రుభూతిని యైనదాని భీమసేనున కొక్కగదను దారుణం బయినదివ్య ఘోషంబు గలుగుదేవదత్తం బనుశంఖం బర్జునునకును నిచ్చెద నని చెప్పి ధర్మరాజుచేత సత్కృతుం డై మయుం డరిగె నంత నిట నారాయణుండును బాండవుల వీడ్కొని పితృదర్శనలాలసుం డై ద్వారవతీపురంబున కరిగె నట మయుండును బూర్వోత్తరదిశాభిముఖుం డై పోయి కైలాసంబును త్తరంబున మైనాకశైలంబునందు హిరణ్యశృంగంబున. 8

సీ ఎం దేని సర్వభూతేశుండు సృజియించె సచరాచరము లైనజగము లెల్ల
గంగఁ బ్రత్యక్షంబు [1]గావింప నెం దేనిఁ గృతవాసుఁ డయ్యె భగీరథుండు
నలినసంభవనరనారాయణస్థాణు వాసవప్రభృతిగీర్వాణముఖ్య
లెం దేనిఁ గ్రతుపు లనేకయుగంబులఁ జేసిరి రత్నవిచిత్రవితత

ఆ. చైత్యములు మహావిశాలహిరణ్మయ, యూపతతులు నోల నొప్పుచుండ
నట్టిబిందుసరమునం దున్న వివిధర,త్నోపకరణచయము లొనరఁ గొనియె. 9

క. దేవబ్రాహ్మణులకు నా,నావిధ[2]పూజనలఁ దర్పణము సేసి ధరి
త్రీవనిత కపూర్వశ్రీఁ, గావింపఁ [3]దొడంగె మయుఁడు గడు రమ్యముగాన్. 10

క. విమలమణిమయము లగుదూ,లములం గంబముల గోడలను వేదులఁ గు
ట్టిమములఁ జుట్టిన ప్రాకా,రములను గర మొప్పు చుండ రచియించె సభన్. 11

వ. మఱియును. 12

సీ. సుచిరహరినీలకిరణ[4]జలంబులఁ బద్మరాగారుణపద్మములను
రాజితరాజీవరాజహంసావళి నిర్మలసౌవర్ణకూర్మములను
గమనీయవైదూర్యకుముదంబులను వజ్రవిానవకాక్తికనవఫేనములను
మరకతశైవలోత్కరముల విలసిల్లఁ గొలనని సన్మణిస్థలము చూచి

ఆ పలుఁగురాలకుడ్యములరుచుల్ గప్పిన, జలము లున్నయెడలు వెలయఁ జూచి
[5]యననుపస్థలంబు లని జను లెఱుఁగక, యుండునట్లుగా మయుండు నేసె. 13

వ. మఱియు సకలజనమనోహరంబు లైననానావిధయంత్రంబులును ననవరతకుసుమ ఫలభరితంబు లైనతరువనంబులును వికచకమలకుముదాభిరామంబు లైనజలా

---

1 గావించి యెందేనిఁ, గృతకృత్యుఁ. 2 పూజలనుఁ. 3 దొడంగి; గడంగె (గి). 4 (జాలంబుల) ...పంకములను. 5 యనుపమ... లేమఱు, చుండు.

శయంబులును వివిధవిచిత్రపతాకావిలంబితతోరణవిటంక ప్రదేశంబులునుం
గలిగి దశకిష్కుసహస్రప్రమాణవృత్తాయతంబును సహస్రకరప్రభాప్రసరవిస్తార
విభూతియును వివిధరత్నవిభవాభిశోభితంబునుం గా నపూర్వసభాభవనంబు
నందుఁ బదునాలుగునెలలు నిర్మించి దాని నెనిమిదివేల రాక్షసకింకరుల మహా
కాయుల మహాజవసత్త్వసంపన్నులనంతరిక్షచరులం బనిచి మోపించికొని వచ్చి
ధర్మరాజున కిచ్చి గదయును శంఖంబును భీమార్జునుల కిచ్చి ధర్మరాజుచేత
సత్కృతుం డయి మయుం డరిగిన. 14

ఉ. వీరుఁడు ధర్మజుండు పదివేవురు విప్రుల కొప్పఁ బాయసా
హారము భక్తిఁ బెట్టి మఱి యందఱకుం [1]జెఱు వేయునేసి వి
స్తారయశుండు ధేనువుల ధర్మవిధిఁ మణిముద్రికాద్యలం
కారదుకూలపుష్పఫలగంధయుతంబుగ నిచ్చి లీలతోన్. 15

వ. అనుజసహితుండయి దైవజ్ఞదత్తశుభముహూర్తంబున ధౌమ్యాదిభూసురా
శీర్వాదపుణ్యాహనాదంబు లెసంగ సభాప్రవేశంబు నేసి యంత. 16

ఉ. మంచిగ భూరిభూసురసమాజము నెల్లను భక్తితోడఁ బూ
జించి యభీష్టదానములు నేసి ధనార్థులఁ దన్ని దిక్కులక్
నించె యశంబు బంధులకు నెయ్యురకుఁ హృదయప్రియంబు గా
వించె విభూతి యేర్పడఁ బవిత్రుఁడు ధర్మసుతుండు నెమ్మితోన్. 17

18

వ. తదవసరంబున.

మ. మదమాతంగ తురంగ కాంచన లసన్మాణిక్య గాణిక్య సం
పద లోలిం గొని వచ్చి యిచ్చి ముద మొప్పం గాంచి సేవించి ర
య్యుదయాస్తాచలసేతుశీతనగమధ్యోర్వీపతుల్ సంతతా
భ్యుదయక్ ధర్మజుఁ దత్సభాస్థితు జగత్పూర్ణప్రతాపోదయున్. 19

20

వ. మఱియును.

సీ సుబల మార్కండేయ శునక మౌంజాయన మాండవ్య శాండిల్య మందపాల
బక దాల్భ్య వైభ్యక భాలుకి జతుకర్ణ గౌతమ కౌశిక కణ్వ కుత్స
సావర్ణి పర్ణాద సత్య గోపతి గోపవేష మైత్రేయ పవిత్రపాణి
ఘటజాను కాత్రేయ కఠ కలాప సుమిత్ర హారీత తిత్తిరి యాజ్ఞవల్క్య

ఆ. వాయుభక్షు భార్గవ వ్యాస జైమిని, శుక సుమంతు పైల సుప్రతాదు
లయినమునులు నేము నరిగితి మెంతయు, రమ్య మయినధర్మరాజుసభకు. 21

వ. అమ్మహామునులనెల్ల నతిభక్తిం బూజించి లబ్ధాశీర్వచనుం డై ధర్మతనయుండు
వారలవలన ధర్మకథలు వినుచుఁ దమ్ములుం దానును సుఖం బుండునంత
నొక్కనాఁడు. 22

---

1 దగ వేఱువేఱ (వేరువేర).

నారదుఁడు పాండవులయొద్దకు వచ్చుట.

ఉ. నీరజమిత్రుఁ డేల ధరణీగతుఁ డయ్యెడునొక్కొ యంచు వి
స్మేరమనస్కులై జనులు మెచ్చి నిజద్యుతి చూచుచుండఁగా
నారదుఁ డేగుదెంచె గగనంబున నుండి సురేంద్రమందిర
స్ఫారవిలాసహాసి యగుపార్థగృహంబునకుం బ్రియంబునన్. 23

క. తనపిఱుఁద ధర్మసంభో,ధనవాంఛను వచ్చు దేవకాఖచరమహా
మునివరులఁ దపనమార్గం,బునఁ గ్రమ్మఱఁ బంచె బ్రహ్మపుత్రుఁడు నెమ్మిన్. 24

వ. పర్వత పారిజాత రైవత సుముఖు లనుమహాములతో నిట్లు వచ్చిననారద మహాముని కిం బ్రత్యుద్గతుం డయి ధర్మరాజు దమ్ములుం దానును నమస్కరించి తోడ్కొని తెచ్చి యున్నతాసనంబున నునిచి యడుగులు గడిగి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించిన వారలకుశలం బడిగి నారదుండు రాజనీతివిషయంబుల నయ్యుధిష్ఠిరు నిట్లని యడిగె. 25

నారదుఁడు ధర్మరాజును రాజనీతివిషయములం గొన్నిటి నడుగుట.

సీ. మీవంశమున నరదేవోత్తముల వైన సద్ధర్మమార్గంబు సలుపు దయ్య
ధర్మవిదుండవై ధర్మార్థకామంబు లొండొంటి బాధింపకుండ నుచిత
కాలవిభక్తముల్ గాఁ జేసి సేవింతె ధర్మువునంద చిత్తంబు నిలిపి
యిమ్ముల నపరరాత్రమ్ములం దెప్పుడుఁ జింతింతె నిజబుద్ధిఁ జేయఁ దగిన
ఆ. రాజకృత్యములఁ దిరంబుగా నిఖిలని,యోగవృత్తులందు యోగ్యులయిన
వారిఁ గరము గారవమ్మునఁ [1]బంచితె, నీవు వారి దయిన నే ర్పెటేంగి. 26

క. అనఘుల శాస్త్రవిధిజ్ఞుల, ననురక్తులఁ బితృపితామహక్రమమున వ
చ్చినవిప్రుల మంత్రులఁ గా, నొనరించితె కార్యసంప్రయోగముపొంచెన్. 27

క. రాజునకు విజయమూలము, రాజితమంత్రంబు సుస్థిరం[2]బున దానిన్
రాజాన్వయ రక్షింతె ధ, రాజనులకుఁ గర్ణగోచరము గాకుండన్. 28

క. ధీరుఁడు ధర్మాధర్మవి,శారదుఁడు బహుశ్రుతుండు సమచిత్తుఁడు వా
ణీరమణీశ్రితవదనస,రోరుహుఁ డనఁ జనునె నీ పురోహితుఁ [3]డధిపా. 29

క. జన[4]వర నీయజ్ఞములం, దనవరతనియుక్తుఁ డయినయాజ్ఞికుఁడు ప్రయో
గనిపుణుఁ డై యేమఱి కుం,డునె నిజకృత్యముల నెప్పుడును సమబుద్ధిన్. 30

క. నానావిధరణవిజయమ,హానిపుణు లవార్యవీర్యు లనఁ దగువారిన్
సేనాధ్యక్షులఁ జేసితె, నీనమ్మినవారి మాననీయుల హితులన్. 31

చ. కడుఁ జనువాఁడు నై పురుషకారియు దక్షుఁడు నైనమంత్రి పెం
పడరఁగ రాజపుత్రుల మహాధనవంతులఁ [5]జేసి వారితో
నొడఁబడి పక్ష మేర్పడఁగ సుండఁడుగా ధన మెట్టివారికిం

---

1 బనుపుదె, నెమ్మి. 2 బుగ. 3. డనఘా. 4 నుత. 5 జేయు.

గడుఁకొని చేయకుండు నె జగన్నుత గర్వము దుర్విమోహమున్. 32

క. క్షితినాథ శాస్త్రదృష్టి, ప్రతిభను దివ్యాంతరిక్షభౌమోత్పాత
ప్రతికారు లగుచు సన్మా,నితు లయి వర్తింతురయ్య నీద్వైవజ్ఞుల్. 33

క. అనిశము సేవింతురె ని, న్నఘ యష్టాంగ మైనయాయుర్వేదం
బున దక్షు లైనవైద్యులు, ఘనముగ ననురక్తులై జగద్ధితబుద్ధిన్. 34

క. సారమతిఁజేసి మానస, శారీరరుజావళులకు సతతంబుఁ బ్రతీ
కారములు సేయు చుండుదె, యారఁగ వృద్ధోపసేవ నౌషధసేవన్. 35

క. ఉపధాశుద్ధులఁ బాప, వ్యపగతబుద్ధుల వినీతవర్తుల సములన్
సుపరీక్ష నియోగించితె, నిపుణుల నర్థార్జనాదినృపకార్యములన్. 36

ఉ. ఉత్తమమధ్యమాధ[1]మనియోగ్యత బుద్ధి నెఱింగి వారి న
య్యుత్తమమధ్యమాధమనియోగములన్ నియమించితే నరేం
ద్రోత్తమ భృత్యకోటికి [2]ననూనముగాఁ దగుజీవితంబు లా
యత్తము నేసి యిత్తె దయ నయ్యయి కాలము దప్పకుండఁగన్. 37

క. తమతమకనియెడుతఱి జీ,తము గానక నవయుభటుల దౌర్గత్యవిషా
దము లేలినవాని కవ,శ్యము నె గ్గొనరించు నతఁడు శక్రుం డైనన్. 38

క. కులపుత్రు లైనసద్భృ,త్యులకును సత్కార మర్థితోఁ జేయుదె వా
రలు నీప్రస్తవమున ని,మ్ములఁ గృతము దలంచి ప్రాణములు విడుతు రనిన్. 39

క. అనఘా నీప్రస్తవమున, ననినీల్గిన వీరభటులయసుపోష్యుల నె
ల్లను బ్రోతె భోజనాచ్ఛా,దనముల వారలకు నెమ్మి దఱుఁగక యుండన్. 40

క. ధనలుబ్ధుల మ్రుచ్చులఁ గూ,ర్పనివారలఁ బగఱవలనివారల ధృతి చా
లనివారల దుర్జనులం, బనుపవు[4]గా రాచకార్యభారము దాల్పన్. 41

క. చోరభయవర్జితముగా, ధారుణిఁ బాలింతె యధికధనలోభమునం
జోరుల రక్షింపరు[5]గా, వారలచే ధనము గొని భవద్భృత్యవరుల్. 42

క. ధరణీనాథ భవద్భుజ, పరిపాలిత యైనవసుధఁ బరిపూర్ణము లై
కర మొప్పుచున్నె చెఱువులు, ధరణి కవగ్రహభయంబు [6]దనుకక యుండన్. 43

క. హీను [7]లగుకర్ష కులకును, భూనుత ధాన్యంబు బీజములు వణిజులకుఁ
మానుగ శతైకవృద్ధి న, నూనముగా [8]ఋణము లిత్తె యుత్తమబుద్ధిన్. 44

క. పంగుల మూకాంధుల వికృ, లాంగులను నబాంధవుల దయం బ్రోతె భయా
ర్తుం గడిఁదిశత్రునైనను, సంగరరంగమునఁ గాతె శరణం బనినన్. 45

క. కృత మెఱిఁగి కర్తనుత్తమ, మతుల సభల సంస్తుతించి మఱివక తగుస
త్కృతి సేయుదె కృత మెఱిఁగెడు, పతియొ జగజ్జనుల నెల్లఁ బరిపాలించున్. 46

---

1 ముల. 2 సమా. 3 భృత్యు. 4 గద...తీర్పన్. 5 గద. 6 డాఁకక; దగులక; దలఁగుచు.
7 లకుఁ గర్ష. 8 ధనము.

సీ ఆయంబునందు [1]నాలవభాగ మొండె మూఁడవభాగ మొండె నం దర్ధ మొండె
గాని మిక్కిలి సేయఁ గాదు వ్యయం బని యవధరించి తె బుద్ధి నవనినాథ
యాయుధాగారధనాధ్యక్షములయందు వరవాజివారణావళులయందు
[2]బండారములయందుఁ బరమవిశ్వాసుల భక్తులఁ దఱుచులఁ బంచితయ్య
ఆ. గురుల వృద్ధశిల్పివరవణిగ్బాంధవ, జనుల నాశ్రితులను సాధుజనులఁ
గరుణఁ బేదఱికము వొరయ కుండఁగఁ బ్రోతె, సకలజనులు నిన్ను సంస్తుతింప.

క. వలయు నమాత్యులుఁ జుట్టం,బులు మూలబలంబు రాజపుత్త్రులు విద్వాం
సులు బలసి యుండ నిచ్చలుఁ, గొలువుండుదె లోక మెల్లఁ గొనియాడంగన్. 48

క. పరికించుచు బాహ్యాభ్యం,తరజనములవలన సంతతము నిజరక్షా
పరుఁడ వయి పరమహితుల, చరితము వీక్షింతె నిపుణచరనేత్రములన్. 49

క. వెలయఁగ విద్వజ్జనము,ఖ్యులతోడ నశేషధర్మకుశలుఁడ వయి యి
మ్ములలోకవ్యవహార,మ్ములు దయఁ బరికింతె నిత్యమును సమబుద్ధిన్. 50

ఆ వార్తయంద జగము వర్తిల్లుచున్నది, యదియు లేనినాఁడ యఖిలజనులు
నంధకారమగ్ను లగుదురు గావున, వార్త నిర్వహింప వలయుఁ బతికి. 51

ఆ. దారసంగ్రహంబు ధరణీశ రతిపుత్త్రి, ఫలము శీలవృత్తఫలము శ్రుతము
దత్తభుక్తఫలము ధనము వేదము లగ్ని,హోత్రఫలము లనియు నొగి నెఱుంగు.

చ. బహుధనధాన్యసంగ్రహము బాణశరాసనయోధవీరసం
గ్రహము నిరంతరాంతరుదకంబులు ఘాసరసేంధనౌఘసం
గ్రహము ననేకయంత్రములుఁ గల్గి యసాధ్యము లై ద్విషద్భయా
[4]వహ మగు చుండ నొప్పునె భవత్పరిరక్ష్యము లైనదుర్గముల్. 53

చ. వదలక బుద్ధి [5]నంతరరివర్గము నోర్చి జితేంద్రియుండ వై
మొదలన దేశకాలబలముల్ మఱి దైవబలంబుఁ గల్గి భూ
విదితబలుండ వై యహితవీరుల నోర్వఁగ నుత్సహింతె దు
ర్మదమలినాంధచిత్తులఁ బ్రమత్తుల నింద్రియనిర్జితాత్ములన్. 54

తే. కడిఁది రిపులపైఁ బోవంగఁ గడఁగియున్న,నీకు ముందఱిఁజని రిపునృపులయందు
దగిలి సామాద్యుపాయంబులొగినసంప్ర,యోగమునఁజేసి వర్తిల్లుచున్నె చెపుమ.

వ. మఱియు నాస్తిక్యం బనృతంబు ప్రమాదం బాలస్యం బనర్థజ్ఞులతోడిచింతనంబు
క్రోధంబు దీర్ఘచింత దీర్ఘసూత్రత యెఱుకగలవారి నెఱుంగమి యర్థంబు
లయం దనర్థకచింత నిశ్చితకార్యంబులు సేయమి మంత్రంబుల రక్షింపమి శుభం
బులఁ బ్రయోగింపమి విషయంబులం దగులుట [6]యనం బరఁగినపదునాలుగు
రాజదోషంబులఁ బరిహరింతె యని యడిగిన నారదునకు ధర్మరా జిట్లనియె. 56

తే. నాయథాశక్తిఁజేసి యన్యాయపథముఁ, బరిహరించి మహోత్సలచరితలందు

---

1 నాలగు. 2 బండరువుల. 3 గూఢ. 4 వహము లనంగ. 5 నాత్మరిపు. 6 నన్నిటంబ్రయత్నం.

బుద్ధినిలిపిమాయుపదేశమున శుభంబు,లయినవానిననుష్ఠింతు[1]ఁబ్రియముతోడ. 57

వ. అని కృతాంజలి యయి మునీంద్రా యీత్రిలోకంబులయందును మీచూడనివి లే వెందే నిట్టియపూర్వం బైనసభ చూచి యెఱుంగుదురే యని మయనిర్మితం బయినసభ చూపినం జూచి విస్మితుం డయి నారదుండు ధర్మరాజున కిట్లనియె.

క. భూనాథ యిది యపూర్వ మ,మానుషము విచిత్రరత్నమయ మిట్టిసభఁ
మానవలోకేశ్వరులం, దే నెన్నఁడుఁ జూచి వినియు నెఱుఁగ ధరిత్రిన్. 59

క. సురపతి యమ వరుణ ధనే,శ్వర కమలాసనులదివ్యసభ లెల్ల నరే
శ్వర చూచితి నవి దీనికి, సరి[2]గా వత్యంతవిభవసౌందర్యములన్. 60

వ. అనిన విని యవి యెట్టివి వాని విన వలతు నానతిం డని లోకపాలసభావిభవశ్రవణ ప్రభూతకుతూహలచేతస్కుండై యడిగినధర్మరాజునకు నారదుం డిట్లనియె. 61

ఇంద్రసభావర్ణనము.

క. శతమఖుసభ శుభరత్నాం,చితకాంచనరచిత మతివిచిత్రము లోక
త్రితయాఖిలలక్ష్మీసం,శ్రిత మలవియె దానిఁ బొగడ శేషున కయినన్. 62

వ. అదియును నూఱుయోజనంబుల వెడల్పును నూటయేఁబదియోజనంబుల నిడుపును నేనుయోజనంబుల తనర్పునుం గలిగి వైహాయసంబయి కామగమనంబయి వ్యపేతశీతాతపం బయి సకలకాలకుసుమఫలభరితపాదపవనసంకీర్ణసరోవరవిరాజితం బయి తపఃప్రభావంబున నమరేంద్రుచేత నిర్మితం బయి కరం బొప్పుచుండు నట్టిసభయందు. 63

చ. అతులవిభూతితో మణిమయాభరణద్యుతు లొప్పఁగా శత
క్రతుఁడు శచీసమేతుఁ డయి కాంచనచారువిమానమాలికా
గతదివిజోత్తముల్ గొలువఁగాఁ గొలువుండు వరాప్సరోంగనా
యతవిలసత్కటాక్షకుసుమార్చితసుందరవక్త్రచంద్రుఁ డై. 64

వ. మఱియును. 65

సీ. వదలక యేలినవానిప్రస్తవమునఁ బోరిలో నీల్గినవీరభటులుఁ
దమకులధర్మముల్ దప్పక సలిపిన గృహమేధులును జగన్మహితకీర్తిఁ
బరఁగినధన్యులుఁ బరహితవ్రతు లైనపురుషులు రుగ్జరామరణశోక
భయబుభు[3]క్షార్తిపిపాసావ్యపేతు లై కొలుతురు సురరాజు నొలసి యర్థ

ఆ. ధర్మకామములు సదక్షిణక్రతువులు, శ్రీవిలాసములు వి[4]శేషయజ్ఞ
వాహమంత్రతతులు వచ్చిసేవింతురు,మూర్తిమంతు లగుచు ముదముతోడ. 66

వ. మఱియు శుక్రబృహస్పతులు నగ్నిహోములు నాశ్వినులును విశ్వదేవతలును ధాతయు విధాతయు హరిశ్చంద్రుండను రాజర్షియు సురేంద్రసభ నుండుదురు.

---

1 ననుదినంబు. 2 యూ. 3 క్షాధి. 4 హవ్య. 5 చును...,మంతములయి.

యమసభావర్ణనము.

క. ధర్మసభ లోకధర్మా,ధర్మవివేకాస్పదంబు తైజసము లస
ద్ధర్మమణితతుల చానిఁ, నిర్మించెను విశ్వకర్మ నిపుణత [1]యొప్పన్. 68

వ. అది శతయోజనవిస్తారాయామరమణీయంబును గామగామియును[2]సూర్యతేజో నిభశుభతేజంబును సర్వసుఖసంపాదనంబు నయి చూడ నొప్పుచుండు నట్టిసభ యం దగస్తిమతంగాదిసిద్ధమునులును బితృదేవతలును గాలకింకరులును మూర్తి మంతు లైనకాలచక్రక్రతుదక్షిణదిగ్దేవతలును నుగ్రతపంబులును గృతవీర్య జనమేజయ జనక బ్రహ్మదత్త పృషదశ్వ శంతను వైన్య భూరిద్యుమ్నేంద్రద్యుమ్న మన్మథ మధుకంఠోపరిచరులును మాజసకుం డయినపాండుమహారాజును నాదిగాఁ గలయనేకరాజబుషులు నుందురు వీరిచేత ననవరతంబు సేవితుండయి యమరాజు సమస్తజీవులశుభాశుభకర్మంబు లారయు చుండు. 69

వరుణసభావర్ణనము.

క. వరుణసభ సర్వలోకో,త్తర ముజ్జ్వలమణిమయము సితప్రభ మతిసుం
దర మం దుండును వరుణుఁడు, వరుణానీసహితుఁ డై ధృవం బగుమహిమన్.

వ. అది [3]యమరాజుసభయంతియ విస్తారాయామరామణీయకంబులును గామగామి త్వంబునుం గలిగి విలసిల్లు జలస్తంభంబు సేసి జలంబులలో నుండి విశ్వకర్మ డాని రమణీయంబుగా రచియించె. 71

సీ. అందు సుఖాసీనుఁ డైనయవ్వరుణేంద్రు నంబుధుల్ నాల్గును నధికభక్తిఁ
గాళింది నర్మద గంగ గోదావరి విదిశ విపాశ కావేరి కృష్ణ
వేణి సరస్వతి పెన్న యైరావతి యనఁగఁ బ్రసిద్ధంబు లయిననదులు
సరసీ తటాక నిర్ఝర దీర్ఘి కాదులు దిక్కులు [4]నఖిలధాత్రీధరములు
ఆ. వసుమతియును దేహవంతంబు లై వచ్చి, మకర కూర్మశింశుమార సింహ
శరభ సామజాదిజలచరస్థలచర, తతులతోడ సంతతంబుఁ గొలుచు. 72

వ. మఱియు వాసుకైరావతాదినాగరాజులును బ్రహ్లాద విరోచన బలి నరక నముచి విప్రచిత్తి కాలకంఠ కైటభ ఘటోదర దశగ్రీవ విశ్వరూప విరూపా క్షాదు లయినదైత్యదానవ[5]వరులును వరుణు సేవించు చుండుదురు. 73

కుబేరసభావర్ణనము.

క. ధనదుసభ [6]యింద్రసభతో, నెన యగుచు మహావిభూతి నెంతయు నొప్పుం
దనవివ్యశక్తి నాతం, డొనరఁగ నిర్మించె దాని నుత్తమమణులన్. 74

వ. అదియును నూఱుయోజనంబులనిడుపును డెబ్బదియోజనంబులవెడల్పునుం

---

1 వెలయన్ ; మెఱయన్. 2 సూర్యసభతేజంబును సర్వసుఖసంపత్పదంబు నై యెంత యుం జూడ. 3 సురరాజు. 4 నధిక...మహియు నమలమూర్తిమంతంబు. 5 యక్షరాక్షసవరు. 6 వరుణసభతో.

గలిగి సితప్రభం బయి గగనచరం బయి కనకమయతరులతాలంకృతం బయి తటి
ల్లతావిచిత్రశరదంబుదంబు ననుకరించు చుండు. 75

క. అందుఁ గుబేరుఁడు పరమా,నందంబున నుండు ధర్మనందన విలస
న్మందార పారిజాతక, నందనమందానిలాభినందితుఁ డగుచున్. 76

వ. అతని ననవరతంబును నరకిన్నరనాము లైనగంధర్వులును వరాహకర్ణ గజకర్ణ
మాణిభద్ర హేమనేత్ర విభీషణ పింగళక ప్రవాళకాదు లయినయక్షులును
నలకూబరుండును నూర్వశీ తిలోత్తమా ఘృతాచీ మేనకా విభావరీ రంభా
ప్రభృతు లయినయప్సరసలును సేవింతు రే నెప్పుడు ననేకదేవర్షిగణంబులతో
నరిగి చూచు చుండుదు 77

ఉ. వానికి నెయ్యుఁ డై యమరవంద్యపదాంబుజుఁ డంబికాబృహ
త్పీనపయోధరాగ్రపరిపీడితవక్షుఁడు భూషణీకృతా
హీనుఁ డశేషలోకగురుఁ డీశ్వరుఁ డెప్పుడు నంద యుండు నా
నానిశితాయుధాయుతసనాథమహాద్భుతభూతకోటితోన్. 78

బ్రహ్మసభావర్ణనము.

వ. వీను దొల్లి మనుష్యలోకంబునం గొండొకకాలం బున్న నాకడకు సూర్యుండు
వచ్చి పితామహసభ వర్ణించినఁ దద్దర్శనకుతూహలుండ నయి యాదిత్యతోడన
యరిగి యక్కమలగర్భసభం జూచితి. 79

చ. దళితవిరోధి యిట్టి దని దానితెఱం గెఱుఁగంగ బ్రహ్మకుం
గొలఁదియె తా నవాఙ్మనసగోచర మద్భుతరూప మీవియ
త్తల మనుకంబ మొక్కటియ తాల్పఁగ సుస్థిర మై నిజప్రభా
వలి వెలిఁగించు చుండు శశివారిజమిత్రులమండలంబులన్. 80

వ. అం దనేకవిధజీవరాసుల సృజియించుచు నధికతపస్వులతపఃఫలంబులు విధిం
చుచు [1]విశ్వకర్త లైనమన్వత్రి మరీచి భృగు భరద్వాజ దక్ష వసిష్ఠ వాలఖిల్య
పులస్త్య పులహాక్రతు కశ్యప గౌత మాంగిరస ప్రచేతసులును జంద్రాదిత్యగ్రహ
నక్షత్రగణంబులును దేవగణంబులును వసురుద్రసిద్ధసాధ్యులును బ్రజావంతు
లైనపంచాశత్సహస్రమునులును నూర్ధ్వరేతసు లయినయష్టాశీతిసహస్రమును
లును నాశ్వినులును విశ్వదేవతలును విశ్వకర్మయుం బితృదేవతలునుం దన్నుం
బరివేష్టించి యుండ ధర్మార్థకామమోక్షంబులును శబ్దస్పర్శరూపరస గంధంబు
లును దప శ్శమ దమంబులును ధృతి స్మృతి మేధా బుద్ధి క్షమా కీర్తులును సంకల్ప
వికల్పప్రణవంబులును క్షణ లవ త్రుటి కాష్ఠా ముహూర్తాహోరాత్ర పక్ష
మాస ఋతు సంవత్సర యుగాత్మకం బైనకాలచక్రంబును ఋగ్యజుస్సామాథ
ర్వణవేదవేదాంగంబులును పురాణేతిహాసంబులును బహుప్రకారభాషలును

---

1 విశ్వకర్త యై మన్వత్రి.

సమస్తవిద్యలును మూర్తిమంతంబు లై కొలువ సరస్వతీసమేతుండై పరమానందం
బునం బరమేష్ఠి పద్మాసనంబున నుండు నని లోకపాలురసభలను బ్రహ్మసభను
వర్ణించిన నారదునకు ధర్మరా జిట్లనియె. 81

హరిశ్చంద్రమాహాత్మ్యము.

మథ్యాక్కర. పరమధర్మాత్మకుఁ డయినపాండుభూపతిఁదొట్టి సకల
ధరణీశు లెల్ల యమునసభ నుండంగఁ దా నేమిపుణ్య
చరితఁ బ్రవర్తిల్లె నయ్య దేవేంద్రసభ హరిశ్చంద్రుఁ
డురుతరమహిమతో దేవపూజ్యుఁ డై యుండంగఁ గనియె. 82

వ. *అని యడిగినధర్మరాజునకు హరిశ్చంద్రుమహిమాతిశయంబు నారదుం డి ట్లని
చెప్పె. 83

ఉ. దీపితసత్యసంధుఁడు ధృతిస్మృతిధర్మపరాయణుం డయో
ధ్యాపురనాయకుండు జలజా ప్తకులైకవిభూషణుండు వి
ద్యాపరమార్థవేది శర[1]దబ్జసముజ్జ్వలకీర్తిచంద్రికా
స్నాపితసర్వలోకుఁడు త్రిశంకునరేంద్రసుపుత్రుఁ డున్నతిన్. 84

సీ. జయశీలుఁ డయి హరిశ్చంద్రుండు దొల్లి సప్తద్వీపములఁ దనబాహుశక్తిఁ
జేసి జయించి నిశ్శేషితశత్రుఁ డై ధారుణిలోఁ గలధరణిపతుల
నిజశాసనంబున నిలిపి నిత్యం బైన మహిమతో సకలసామ్రాజ్య మొప్ప
రాజసూయంబు [2]తిరంబుగా నొనరించి తనరి యథోచితదక్షిణలకు
ఆ. నేనుమడుఁగు లర్థ మిచ్చి యాజకులఁ బూ,జించి భక్తితో విశిష్టవిప్ర
జనుల కభిమతార్థసంప్రదానంబులఁ, దృప్తి నేసె వంశదీపకుండు. 85

క. ఉరుతరధనసంతర్పిత, ధరణీసుర లతని నతిముదంబున దీవిం
చిరి రాజులందు లోకో, త్తరతేజోధర్మయుక్తిఁ దనరుమ యనుచున్. 86

వ. వాఁడును బ్రాహ్మణవచనంబుశంజేసి యెల్లరాజులకు నధికుం డయి రాజసూయ
మహాయజ్ఞకరణంబునంజేసి దేవేంద్రసాలోక్యంబు వడసె నట్టిహరిశ్చంద్రు
మహిమాతిశయంబు రాజసూయనిమిత్తంబున నయినదిగా నెఱింగి రాజలోకం
బుతో వైవస్వతసభ నుండుభవజ్జనకుండు పాండురాజు నాతో ని ట్లనియె. 87

క. జనపతులు రాజసూయం, బొనరించినవారు శక్రునొద్దను సురపూ
జన లొందు చుండుదురు కో, రినకోర్కులు వడయుచును హరిశ్చంద్రుక్రియన్.

చ. కొనకొని మర్త్యలోకమునకుం జని సన్తునినాథ యిందు నా
యునికియు రాజసూయమఖ మున్నతిఁ జేసినధన్య లింద్రునం

---

* కొన్ని వ్రాతప్రతులలో నీవచనము 'అనవుడు' అనిమాత్ర మున్నది. దీని పైపద్యమును మొదలే లేదు. ఒకప్రతిలో నధిక పాఠమని యున్నది. 1 దభ్ర. 2 విరాజితంబుగఁ జేసి.

దునికియు నా[1]తనూజున కనూనయశోనిధి యైనధర్మనం
దనునకుఁ జెప్పి వాని నుచితస్థితిఁ బన్నుఁడు దానిఁ జేయఁగన్. 89

చ. అనుపమశక్తిమంతులు మదాత్మజు లేవురు దేవతావరం
బున నుదయించి యున్న కృతపుణ్యులు వారలలోన నగ్రజుం
డనఘుఁడు రాజసూయము మహామతిఁ జేయఁగ నోపు శత్రుసూ
దనుఁ డయి సార్వభౌముఁ డయి తమ్ములబాహుబలంబు పెంపునన్. 90

వ. అట్లేని నాకు నస్మత్పితృపితామహనివహంబుతోడ నాకాధిపలోకసుఖావాప్తి
యగు ననిన సప్తాండురాజువచనంబు నీ కెఱిఁగించువేడుక నిట వచ్చితి. 91

క. న్యాయమున రాజసూయము, సేయుము నీపితృగణంబుఁ జెచ్చెర నధిక
శ్రీయుత సురగణపూజ్యులఁ, జేయుము శక్రుసభ నుండఁ జేయుము వారిన్.

వ. దిగ్విజయోపార్జితంబు లయినధనంబుల బ్రాహ్మణసంతర్పణంబును ధర్మమార్గం
బునం జాతుర్వర్ణ్యాశ్రమరక్షణంబునుంజేసి సామ్రాజ్యంబు పూజ్యంబై యొప్పుం
బ్రకాశింపుము మఱి రాజసూయంబు బహువిఘ్నంబు బ్రహ్మరాక్షసులు
దానిరంధ్రంబ రోయుచుండుదు రదియును నిర్విఘ్నంబున సమాప్తం బయ్యె
నేని నిఖిలప్రజాప్రళయకారణం బయినరణం బగు ననిచెప్పి నారదుం డరిగినఁ
దమ్ములం జూచి ధర్మతనయుండు ధౌమ్యద్వైపాయనసుహృద్బాంధవమంత్రి
సమక్షంబున ని ట్లనియె. 93

ధర్మరాజు నారదవచనప్రబోధితుండై రాజసూయయజ్ఞంబు సేయంటకు నాలోచించుట.

క. పితృసంకల్పము సేయఁగ, సుతుల కవశ్యమును వలయు సుతజన్మఫలం
బతిముదమునఁ బితృవరులకు, హిత మొనరించుటయ కాదె యెంతయు భక్తిన్.

క. పరలోకనిలయు లగుమీ, గురులకు దీనిన హితం బగుఁ లోకభయం
కరసంగరమును గాలాం,తరమున నగు నని విరించితనయుఁడు నెప్పెన్. 95

క. పితృగణహితార్థముగ స,త్కృతు వొనరింపంగ బుద్ధి గలదు ప్రజాసం
హృతి తత్కృతువున నగు ననిమతి నాశంకయును గలదు మానుగ నాకున్.

వ. ఏమి సేయుదు నని డోలాయమానమానసుం డయి యున్నధర్మరాజునకు
ధౌమ్యప్రభృతు లి ట్లనిరి. 97

ఉ. చేయుము రాజసూయ మెడ సేయక దాననచేసి దోషముల్
వాయు నిలేశ భూప్రజకుఁ బార్థివు లెల్ల భవత్పితాపని
జేయులు సర్వసంపదలు చేకొనఁగాఁ దతి యయ్యెఁ గౌరవా
మ్నాయలలామ నీ కెనయె మానవనాథులు మానుషంబునన్. 98

వ. అనిన వారలవచనంబుల కనుగుణంబుగా ననుజానుమతుం డయి ధర్మరాజు
రాజసూయంబు సేయ సమకట్టి దీని నిర్విఘ్నంబున నిర్వహించుట కనాదినిధనుం

---

[1]తనూభవుఁ డ...ధనుఁ డైన.

డాదిపురుషుండు పురుషోత్తముండు పుండరీకాక్షుం డజుం డయ్యును జగద్ధితా
ర్థంబుగా మర్త్యంబున జనియించినయమ్మహాత్ముండు వాసుదేవుండ యోపుం
గాని యన్యుల కశక్యం బని యప్పుడ యాప్తచరులం బిలువం బనిచి. 99

క. అనిలజవాశ్వంబులఁ బూనినయరదం బెక్కి ధారుణీధరు మధుసూ
దనుఁ దోడ్తెం డని ముదమునఁ, బనిచి తదాగమన[1]కాంక్షఁ బార్థివుఁ డుండెన్.

కృష్ణుఁ డింద్రప్రస్థపురంబునకు వచ్చుట.

వ. అయ్యధిష్ఠిరసందేశంబున దాశార్హుండును దద్ధర్మనోత్సుకుం డయి ద్వారవతి
గదలి యతిత్వరితగతిం జని నిరంతరప్రయాణంబుల నింద్రప్రస్థపురంబునకు వచ్చి.

ఉ. కుంతికి ధర్మనందనునకున్ వినయంబున మ్రొక్కి భీము ధీ
మంతునిఁ గౌఁగిలించుకొని మధ్యమపాండవు మాద్రిపుత్త్రుల
సంతతభక్తినమ్రులఁ బ్రసాద[2]నయోత్కటదృష్టిఁ జూచి తా
నెంతయుఁ బ్రీతి నెత్తికొనియెన్ మహి నెత్తినపుణ్యుఁ డున్నతిన్. 102

వ. తదనంతరంబ ధర్మతనయుండు. 103

క. పరమాసనమున నునిచి య,పరిమితహర్షంబుతో సపర్యావిధులన్
గురుఁ బూజించినవిధమునఁ, గురువృషభుఁ డశేషలోకగురుఁ బూజించెన్. 104

క. ఏమఱక జనులయోగ, క్షేమంబుల నడపుచున్నకృష్ణునియోగ
క్షేమంబు లడిగి యపుడు మ,హాముదమున ధర్మసుతుఁడు హరి కిట్లనియెన్. 105

క. ధ్యేయుఁడవు సకల[3]లోక, జ్ఞేయుండవు నమ్రులకు విధేయుఁడవు నయో
పాయజ్ఞుఁడ విజ్ఞగముల, నీయెఱుఁగనియవియుఁ గలవె నీరజనాభా. 106

వ. అయినను నాయర్థిత్వంబునంజేసి నీ కెఱింగించెద. 107

సీ పాండుమహీపతిపనిఁ[4]జేసి నారదమని వచ్చి వీరెల్ల వినుచు నుండ
రాజసూయంబు [5]తిరంబుగాఁ జేసి నీ పితృపితామహులకు హితము సేయు
మని పంచె నన్ను నెయ్యముననో నా కట్టిబలము సామర్థ్యంబుఁ గలుగుఁజుఱిగి
పంచెనో తత్క్రతుప్రారంభమున కొడంబడితి వీ రిందఱుఁ గడఁగి దీని
ఆ. నిత్యసత్యవచననిపుణనిర్మలబుద్ధి, నిర్ణయించి పనుప నీనియోగ
కాంక్ష నున్న వాఁడఁ గమలాక్ష యనిన ధ,ర్మాత్మజునకు నిట్టు లనియెఁ జక్రి.

క. కురువృషభ సర్వగుణముల, సురుచిరతేజమున రాజసూయాఖ్యమహా
ధ్వరమునకు నీవ యర్హుఁడ, వరిసూదనశౌర్య లయినయనుజులబలిమిన్. 109

వ. తొల్లి జమదగ్నిసుతుం డయినరామునిచేత ధాత్రి యపగతక్షత్త్రం బయిన
నంతనుండి [6]హైహయవంశంబును నిక్ష్వాకువంశంబును దక్కఁ దక్కినక్షత్త్రియ

---

1 వాంఛ. 2 మృదూకృత; దయామృత; పృథూకృత. 3 కార్య. 4 బూని. 5 విరాజి
తంబుగఁ. 6 'హైహయ' అని యొకటి. ఇది మూలాననుగుణము.

వంశంబు లెల్లం గృత్రిమంబులు [1]గాని విమలమకుటార్హాంబులు గా వీరెండు
వంశంబులవలన నేకోత్తరశతవంశంబు లయ్యె మఱి *యయాతిభోజవంశంబుల
వలనం జతుర్దశవంశంబు లయ్యె నిట్టిసకలక్షత్త్రంబునెల్ల జయించి జరాసంధుం
డున్న వాఁడు వానిసామర్థ్యంబు చెప్ప నశక్యంబు. 110

క. అతిదర్పోద్ధతుఁడు మహా,ద్భుతభూరిబలుండు చేదిభూపతి నేనా
[2]పతియయి శిశుపాలుఁడు సం,తతమును నాతనిన కొలుచుఁ దద్దయు భక్తిన్. 111

క. ఆయతభుజవీర్యులు మా,యా మోహులు హంస[3]డిభకు లనువార లనిం
జేయములు పరస్పర స్నే,హాయత్తసుచిత్తు లతనియాప్తు లధీశా. 112

వ. అయ్యిద్దఱును గౌశికచిత్రసేను లనునామంబులతో మహాసేనాన్వితులై వానికి
వామదక్షిణభుజంబులుంబోలె సర్వసాధనసమర్థులయి వర్తిల్లుదురు మఱి వరుణు
నంతియబలవంతుండు పశ్చిమదిఙ్మహీపతి భగదత్తుం డనువాఁడు పాండురాజ
సఖుం డగుటంజేసి నీకు మనంబున భక్తుండయ్యును భయంబున జరాసంధునకు
వాక్కర్మంబులం బని నేయుచుండుఁ జేదిపతులలోనఁ బురుషోత్తముండును
నంగవంగపుండ్ర కిరాతపతులలోనఁ బౌండ్రకవాసుదేవుండును మదీయనామం
బులు దాల్చి జరాసంధుం గొలుతురు ప్రాగ్దక్షిణదిగ్భాములరాజులు పురుజితుం
డును గరూశ కలభ నకుల సంకర్షణ సూపహితమనోదత్త చక్రసాల్వేయ యవ
నులును హానిన సేవింతు రుదీచ్య లయినయష్టాదశక్షత్త్రకులంబులవారును
నుత్తరపాంచాలశూరసేన పుష్కరపుళింద కళింగ కుంతిమత్స్యదేశంబులరాజు
లెల్లను దద్భయంబునఁ దమతమదేశంబుల విడిచియున్న వారలు మఱియును. 113

ఉ. ఘోరరణంబులోన నధికుం గృతబంధుజనాపకారు నే
దారుణలీలఁ గంసు నతిదర్పితుఁ జంపుటఁజేసి యమ్మహా
క్రూరుఁడు కంసుభార్య దనకూఁతురు గావున దానిసంతత
ప్రేరణ నా కుపద్రవముఁ జెక్కువిధంబులఁ జేసె నీసునన్. 114

క. భూమీశ హంస[4]డిభకులు, నామగధాధీశ్వరుండు నమ్మువ్వురు ను
ద్దామభుజవీర్యసంపద,తో మూఁడుజగములు నోపుదురు సాధింపన్. 115

వ. ఆజరాసంధుండును నాయుధనిహతులు గానిహంసడిభకులతో వచ్చి మధురపై
విడిసిన నతివీరు లయినయదు వృష్ణి భోజాంధకవరులష్టాదశసహస్రరథవ్రాతంబు
లతో నేమును సమకట్టి మహాయుద్ధంబు సేయుచు వాని నెట్లును జయింప
రాకున్న నుపాయంబున హంసుండు సమరనిహతుం డయ్యె నని డిభకునకుం

---

1 గావు, రామ (విమల) కుఠారాహతంబటుగాని యీరెండు. * ఈ వచనమంతయు సంస్కృతముతోఁ బోల్చి చూడఁ జాల తొఱుమాటై యున్నది. మఱియు యయాతిభోజవంశములు చతుర్దిక్కులు వ్యాపించె నని యున్నది. ఇం దట్లుగాక చతుర్దశవిధ మయ్యె నని వ్రాయఁబడినది. 2 'న్వితుఁ డయి' పైనున్నదే మూఁగానుగుణము. 3 డిచికు. 4 డిచికులు.

జెప్పంబంచిన నప్పలుకులు నిక్కువంబ కా వగచి. 116

చ. అనవరతంబు నిష్టుఁ డగుహంసుఁడు లేనిజగంబులోనిజీ
వన మది యేల నా కనుచు వారినిమగ్నశరీరుఁ డై తుణం
బున డిభకుండు మృత్యుగతిఁ బొందె ఘనంబుగ దాని నక్కడ
విని మృతుఁ డయ్యె హంసుఁ డతివీరుఁడు తద్గతసౌహృదంబునన్. 117

వ. అట్లు కౌశికచిత్రసేనులు పరలోకగతు లయిన నసహాయుం డై జరాసంధుండు [1]మగిడి మగధపురంబునకుం జనియె నేమును వానితోడివైరంబు బలవంతం బైన నమ్మధుర నుండ నొల్లక కుశస్థలంబునకు వచ్చి రైవతకపర్వతంబున ఘనం బుగా దుర్గంబు నిర్మించికొని [2]భవదాశ్రమంబున సుఖం బున్న వారము. 118

చ. ఖలుఁడు బృహద్రథాత్మజుఁడు గర్వితుఁ డై మహిలోనిరాజులం
బెలుకుఱఁ బట్టి తెచ్చి చెఱఁ బెట్టి గిరివ్రజ మన్పురంబులోఁ
జొలయక నిత్య మొక్కొకని సూనరివోలె వధించి [3]నేమముఁ
బలిమియు నేర్పడం గడఁగి భైరవపూజ యొనర్చు నుగ్రుఁ డై. 119

క. ధరణీశ వానిఁ జంపుడు, నురుతరసామ్రాజ్యవిభవ మున్నతితో సు
స్థిర మగు నీకును మఱి భా,సురముగ సమకూరు రాజసూయము నేయన్. 120

సీ. రఘుణంబున భగీరథుఁడు జయంబున నయ్యూవనాశ్వుండు నత్యుదగ్ర
బాహుబలంబున భరతుండు తపమునఁ గార్తవీర్యుండును గరముబుద్ధి
నమ్మరుత్తుండును నఖిలసామ్రాజ్యంబుఁ బడసిరి తొల్లి భూపాల యిప్పు
డిన్ని గుణంబులు నెన్నంగఁ గలవు నీ కిదియేమి దుర్లభ మిద్ధరాత్మ
ఆ. డెంతబలియుఁ డయ్యు నెంతగర్వితుఁ డయ్యుఁ, దనకఠోరదుష్ప్రతాపమునను
విగతవిభవుఁ డగు వివేకవిహీనుల, కైనలక్ష్మి సుచిర మగునె యెందు. 121

భీమసేనార్జునులు ధర్మరాజున కుత్సాహంబు గల్గించుట.

వ. అనిన విని భీమసేనుండు ధర్మరాజున కి ట్లనియె. 122

క. ఆరంభరహితుఁ బొందునె, యారయ సంపదలు హీనుఁ డయ్యును బురుషుం
డారంభశీలుఁ డయి యకృ,తారంభుల నోర్చు నెంతయధికుల నయినన్. 123

క. కడు నధికుతోడఁ దొడరినఁ, బొడిచిన నొడిచినను బురుషపురుషగుణం బే
ర్పడుఁగాక హీను నొడుచుట, కడిఁదియె పౌరుషము దానఁగలుగునె చెపుమా. 124

క. ఈహరికరుణయు నర్జును, సాహాయ్యముఁ గలుగ నీప్రసాదమున జగ
ద్ద్రోహి జరాసంధు మహా,సాహసు వధియింతు [4]నుగ్రసంగ్రామమునన్. 125

తే. అనఘ యేమముఖ్వరముమూఁడగ్నులట్లు, నీమహాయజ్ఞ కార్యంబు నిర్వహింతు
మాజరాసంధపశువున నఖిలశాత్ర,వాహుతులఁజేసి తృప్తుల మగుచు బలిమి. 126

వ. అనిన భీమసేనువిక్రమవచనంబుల కనుగుణంబుగా నర్జునుం డి ట్లనియె. 127

---

1 మగుడి. 2 తదాశ్రయంబున. 3 పాపముఁ. 4 నేను.

ఉ. భూభుజులఁ జయింపుము విభూతి నొనర్పుము రాజసూయమున్
నాభుజవీర్యవిక్రమగుణంబులకుం దగు చున్న యీధను
ర్లాభము దివ్యబాణరథలాభము శోభిత మైనయీసభా
లాభము నొండుపాట సఫలత్వముఁ బొందునె కౌరవేశ్వరా. 128

క. కులరూపగుణద్రవ్యం,బులు విక్రమవంతునందు భూవిదితము లై
నిలుచు నవిక్రమునకు నవి, గలిగియు లేనిక్రియ నప్రకాశంబు లగున్. 129

వ. మఱియు రాజసూయమహాధ్వరంబు కారణంబుగాఁ బరాక్రమంబున జరా
సంధు వధియించి నిఖిలక్షత్రియనిగ్రహమోక్షణంబు సేయునంతకంటె మిక్కి
లి యశోధర్మంబు లొం డెవ్వి యనిన భీమార్జునులపలుకులకు సంతసిల్లి నారా
యణుం డి ట్లనియె. 130

క. వెలయ విధిదృష్ట[1]నయమున, వలయుఁ బరాక్రమము సేయ వసుధేశ్వర యం
గ్గల మగుబుద్ధియుఁ గడఁకయుఁ, గలపురుషుల కిదియ చూవె కర్తవ్య మిలన్.

వ. కావున మేము ముప్పురముఁ గ్రమంబునం బరాక్రమించి యాజరాసంధు డాసి
నదీప్రవాహంబులు వృథోన్మూలనంబు సేయునట్లు క్రమంబున వాని నిర్మూ
లితుం జేసెద మద్దురాత్ముండు భూతంబులయం దంతరాత్మయుంబోలెఁ దన
యంతరం బెఱుంగక యేకాంతశీలుఁ డై సుఖం బనుభవించుటంజేసి వాని
యంతికంబున కరుగుట యశ్రమం బనిన నారాయణునకు ధర్మరా జి ట్లనియె.

క. దనుజాహిత నీ కాహవ,మున నెదిరి మహోగ్రదహనమునఁ బడియును గా
లనిమిడుతవోలె నతికో,పనుఁడు జరాసంధుఁ డెట్లు బ్రదుకఁగ నేర్చున్. 133

క. అట్టియతిదారుణత్వము, నట్టియజేయభుజవిక్రమాధిక్యము వాఁ
డెట్టిక్రియఁ బడసె నాతని, పుట్టినవిధ మెట్లు చెప్పు పొలుపుగ నాకున్. 134

వ. అని యడిగినధర్మరాజునకుఁ గృష్ణుం డి ట్లనియె 135

సీ. అతిసమర్థుండు బృహద్రథుం డనువాఁడు మగధాధినాథుఁ డున్నార్గదూరుఁ
డక్షౌహిణీత్రితయంబుబలంబునఁ బరుల నోడించిన[2]బలిమికాఁడు
కాశిరాజనువానిగాదిలికూఁతులఁ గవలవారల నతికాంతిమతుల
సమరంగఁ బెండ్లి యై సమ మైనప్రీతి నయ్యిరువురయందు భోగేచ్ఛ సలిపి

తే. యం దపత్యంబు వడయుదు నని తలంచి, విప్రమునిదేవపూజల వివిధవిధులఁ
బుత్రకామేష్టులను నొండుపుణ్యకర్మ, యుక్తులను జేసి పడయంగ నోప కలసి.

వ. పుత్రుఁడు లేనివిభవంబు లన్నియు నేల యని నిర్వేదించి పత్నీద్వయసమేతుం
డయి వనంబున కరిగి. 137

ఉ. ఆవిపినాంతరంబున నిరంతరనిష్ఠ ననంతమోక్షకాం
క్షావిధి నొక్కబాలసహకారమహీజముక్రింద సుజ్జ్వల

---

1 విధ. 2 బలిమివాఁడు; బల్లిదుండు.

త్పావకతేజుఁ డై తపము పాయక చేయుచు నున్నధన్యుఁ గా
ఁజీవతుఁ గాంచె గౌతము నకిల్బిషమానసుఁ జండకౌశికున్. 138

క. ధరణీశ్వరుఁ డమ్మునివరుఁ, బురాతనమునిఁ నిరాశుఁ బుణ్యాత్ము నిరం
తరకృతనియమసపర్యా, వరివస్యుం డగుచు భక్తి వదలక కొలిచెన్. 139

వ. ఇట్లుపాస్యమానుం డయి చండకౌశికుండు బృహద్రథునకు మెచ్చి నీ కిష్టంబు
చెప్పు మిచ్చెద ననిన వినయవినమితోత్తమాంగుం డయి వాఁ డిట్లనియె. 140

ఉ. సంతత మైనసర్వసుఖసంపద గల్గియు దానికిం దగఁ
సంతతి లేమిఁ జేసి యది సర్వము హేయమకాఁ దలంచి ని
శ్చింతుఁడ నై ధృతిం దపము సేయఁగ వచ్చితిఁ బుత్రజన్మ మై
నంతన యేను మీదయఁ గృతార్థతఁ బొందుదు సన్మునీశ్వరా. 141

వ. అనినం గరుణించి మునివరుండు పరమధ్యానముకులితనయనుం డై యున్నంత.

క. పవనవిధూతము శుకచం,చువిభూనముఁ గాక యొక్కచూతఫలం బ
య్యవనిజమువలన నమ్మని, ప్రవరుపృథూత్సంగతలము నై వడిఁ బడియెన్. 143

వ. దానిం బుచ్చికొని యభిమంత్రించి చండకౌశికుండు బృహద్రథున కిచ్చి యీ
ఫలంబువలన నీకొక్కపుత్త్రుం డుద్భవిల్లు నని చెప్పిన నాతండును కృతార్థుం డై
క్రమ్మఱి నిజపురంబునకు వచ్చి తనయిద్దఱుభార్యలకు నప్పండు సమంబుగా
విభాగించిపెట్టినం దత్ఫలోపభోగంబున నయ్యిద్దఱు గర్భిణు లయినఁ బదియగు
మాసంబున నొక్కనాఁటిరాత్రియందు వారలకు. 144

క. ఒకొక్కకన్నును జెవియును, జెక్కును జను బొడ్డుమూఁపుఁ జెలు వగుచేయుఁ
బ్రక్కయుఁ గుఱువును గాలును, నక్కజముగ మనుజశకల[1]మై యుదయించెన్.

క. అమ్మానిసిప్రయ్యలు గని, యమ్ముదితలు వెఱచి వీని నాత్మజుఁ డని నె
య్యమ్మున నెట్టులు చూపుదు, మిమ్మనుజేశ్వరున కనుచు నెంతయు లజ్జన్. 146

వ. వీని నెవ్వరును నెఱుంగకుండ వెలుపల వైచి రం డని తమదాదులం బంచిన
వార లారెండుప్రయ్యలుం గొనిపోయి రాజగృహద్వారతోరణసమీపంబునఁ
జదుకంబునొద్ద నొక్కచోట వైచిన నచ్చటకంబున నుండెడురాక్షసి జర యను
నది వాని బలియకా వగచి పఱతెంచి. 147

ఆ. ఎత్తికొని చనంగ ని మ్మగునట్లుగా, మెదలు చున్నప్రయ్య లదిమి రెంటిఁ
గూడఁబట్టి నవియుఁగూడి యొండొంటితోఁ, జక్కనంటి రెండునొక్కఁడయ్యె.

క. ఆరాక్షసి కెత్తికొనఁ, భారముగా వజ్రకఠినబంధురతనుఁ డై
ధీరుఁడు బాలకుఁ డేడ్చె మ,హారవమున డానిచేతు లాడక యుండన్. 149

వ. అబ్బాలకురోదనధ్వని విని యంతిపురంబున నున్నముదుసలియవ్వ లెల్లం బఱ
తెంచి మహాహర్షంబుతో వాని నెత్తికొని రట్టిసంభ్రమంబెఱింగి బృహద్రథుండు

---

1 మది జనియించెన్.

వచ్చి తేజోధికుం డయి తామ్రతలముష్టిం దనముఖపద్మంబునం బెట్టికొని దిక్కులు నెలంగ నేడ్చుచున్నకొడుకుం జూచి కృతార్థికృతలోచనుం డయ్యె నట్టి యవసరంబున నారాక్షసి కామరూపిణి గావున మనుష్యస్త్రీరూపధారిణి యయి యమ్మగధరాజున కిట్లనియె. 150

తే. ఏను జర యనురాక్షసి నిష్పురంబు, చదుకమునఁ బాయకుండుదు సంతతంబు
నీకు నిష్టంబు సేయంగ నెమ్మితోడఁ, గోరుచుండుదు నది సమకూరె నేఁడు. 151

వ. నీయిద్దఱుదేవులకు నుద్భవిల్లిన యిమ్మనుష్యశకలంబులు రెండును నీదాదులు దెచ్చి యిచ్చుదుకంబునొద్ద నొక్కచోఁ వైచి పోయిన నేను వానిం గూడఁ బట్టుడు నప్పుడ వజ్రఘనఘటితకఠినశరీరుం డై యిక్కమారుండు మేరుగిరిశృంగంబునుంబోలె నా కెత్తికొన నశక్యుం డయ్యె వీని నొప్పుగొను మనిన విని బృహద్రథుండు ముదితహృదయుం డయి దాని కిట్లనియె. 152

ఉ. ఇచ్చకు వచ్చుపూజనల నెంతయు సంతస మంది తొల్లి నా
కిచ్చె మునీశ్వరుండు దయ నిత్తనయుఁ మఱి యిప్డు నెమ్మితో
నిచ్చితి వీవు రాక్షసివె యిక్కుల మెల్లను నుద్ధరింపఁగా
వచ్చినపుణ్యదేవతవు వారిరుహాయతచారులోచనా. 153

వ. అని దాని నతిప్రీతిం బూజించి కొడుకు నెత్తికొని దేవీద్వయంబునకు నిచ్చి జరయనురాక్షసిచేత సంధింపంబడినవాఁడు గావున జరాసంధుం డనుపేరిడి పురంబప్పశోభనంబు సేయించి యారాక్షసి కేఁటేట మహోత్సవంబు సేయించుచుం గొడుకు నతిగారవంబునం బెంచిన. 154

క. ఈహితవిధానముల లో, కాహితదుస్సహతేజుఁ డయి వాఁడు మహో
త్సాహముతో వర్ధిల్లె ఘృ, తాహుతులఁ బ్రవృద్ధి నొందు నగ్నియపోలెన్. 155

జరాసంధునియొద్దకుఁ జండకౌశికుండు వచ్చుట.

వ. ఇట్లు జరాసంధుండు పెరుఁగుచున్నఁ గొండొకకాలంబునకు నొక్కనాఁడు చండకౌశికుం డందులకు వచ్చిన నతిముదంబుతోఁ బుత్రకళత్ర మిత్ర భృత్యామాత్యసహితుం డయి బృహద్రథుం డెదురువోయి యమ్మునీంద్రునకు నమస్కరించి తోడ్కొని వచ్చి [1]యుచితాసనంబున నునిచి యడుగులు గడిగి యర్ఘ్యపాద్యాదివిధులం బూజించి తనరాజ్యంబుతోడ సర్వస్వంబును నివేదించి కొడుకుం జూపినం జూచి సంతసిల్లి మునివరుం డిట్లనియె. 156

క. జర యను రాక్షసి నీకుం, గర ముపకారంబు సేసె ఘనముగ దీనిన్
ధరణీశ యే నెఱిఁగితి, నిరుపమనిరతిశయయోగనిష్ఠితబుద్ధిన్. 157

వ. ఇక్కమారుండు కుమారునంతియశక్తిసంపన్నుం డయి త్రిపురాంతకు నంతకహరుం బరమేశ్వరుం దనకు సన్నిహితుం జేయు నెంతబలవంతు లయ్యాను వైరి

1 యుచ్చా.

వీరులు వీనిం దాఁకి యగ్నిఁ దాఁకినశలభంబులుంబోలె నడంగుదురు గరుడుని గతి నన్యవిహంగంబు లనుగమింప నోపనియట్లు మానవులు వీనివీర్యంబు ననుగమింప నోపరు తేజస్వులలోన నాదిత్యుండు వెలుంగునట్లు వీఁడు మూర్ధాభిషిక్తులలోన మిగిలి వెలుంగు నదీరయంబులు మహాపర్వతంబుల భేదింప నోపనియట్లు దివ్యాస్త్రంబులు వీనిదేహంబు భేదింప నోపవు సముద్రంబు మహానదులం జేకొనునట్లు వీఁడు పరమహీపతులసంపదలు చేకొను నని జరాసంధు సామర్థ్యంబు చెప్పి చండకౌశికుం డరిగిన. 158

క. తనయు[1]ని నభినవయౌవను, ననుపము నభిషిక్తుఁ జేసి యవనీభర మా
తనిఁ బూన్చి సభార్యుం డయి, యనఘు తపోవనమునకు బృహద్రథుఁ డరిగెన్. 159

వ. ఆజరాసంధుండును నాయుధనిహతులు గాని హంసడిభకులు దనకు సహాయులు గా నపరాజితం బయినపరాక్రమంబునం బరచక్రపతుల భంజించుచు. 160

చ. అయ[2]నవిహీనుఁ డౌసవిత్రనట్లు విఖండితపక్షితిద్వయుం
డయినఖగేంద్రునట్లు మఱి హంసుఁడు నాడిభకుండు నంతక
క్షయగతు లైన నిద్దు గతగర్వమునఁ మగధేశ్వరుండు ని
శ్చయమతి నున్న వాఁడు నిజసంక్షయకాలవిశంకితాత్మఁ డై 161

ఉ. అమ్మగధేశు నుగ్రబలు నాయుధయుద్ధమునఁ జయింపఁగా
నిమ్మహి నోప రెవ్వరు నుమేశ్వరుఁ డట్టివరమ్ము వానికిఁ
నెమ్మిన యిచ్చుఁ గావున వినీతుఁడు వాయుసుతుండు మల్లయు
ద్ధమ్మున [3]నోర్చు నాతని నుదగ్రమహాభుజశక్తి యేర్పడన్. 162

క. బలిమి మెయిఁ బొర్థురక్షొ, బలమునఁ బవనసుతుబాహుబలమును [4]నాని
ర్మలనీతిబలము నీకుం, గలుగ నసాధ్యంబు గలదె కౌరవనాథా. 163

చ. తడయక యేగి నీతిబలదర్పము లొప్పఁగ వాని డాసి క
వ్వడియును నేను భీముఁడు నవశ్యముఁ బోర బృహద్రథాత్మజుం
గడిఁదిరిపుఁ జయింతుము జగన్నుత న న్నెద [5]నమ్ముదేని యి
ల్లడ యిడు భీము నర్జును నలంఘ్యబలాఢ్యుల నావశంబునన్. 164

వ. అని నిశ్చయించి పలికినారాయణుని [6]విజయశ్రీవిభాసితముఖు లైనభీమార్జునులం
జూచి సంతుష్టాంతరంగుం డయి ధర్మతనయుం డి ట్లనియె. 165

చ. ప్రియహితసత్యవాక్య యరిభీషణ కృష్ణ భవన్ని దేశసం
శ్రయమున నున్నమా కధికశత్రుజయం బగుటేమి పెద్ద ని
శ్చయముగ నింక మోక్షితుల సర్వమహీశులు నిమ్మహాధ్వర
క్రియయును సిద్ధిఁ బొందె నయకిల్బిషకీర్తి వెలుంగుచుండఁగన్. 166

---

1 నతిరూప 2 నయహీనుఁ డై నఖలియట్లు. 3 ఁజంపు. 4 నీని. 5 నమ్ము దీని; నమ్ము (దే) రేని ...నాతపంబునన్. (మూలాననుగుణము.) 6 వీర.

క. ధరణీధర సర్వగుణా,కర కరుణానిరత సర్వకాలైశ్యకధురం
ధర [1]నినుఁ బడసిన మాకును, హరివిక్రమ పడయరానియవియుం గలవే. 167
వ. అని సంతసిల్లి మఱియు నాత్మగతంబున. 168
క. నయనములు నాకుఁ బవనత,నయవిజయులు మనము కమలనాభుఁడు వీరిం
బ్రియహితులఁ బాసి నిమిషం, బయినను నెట్లుండ నేర్తు నవిచేష్టుఁడ నై. 169
వ. అయినను నాహృదయంబు గరంబు హృద్యం బగుచున్నయది కృష్ణార్జునులం
దలంచినవారికి శ్రీవిజయంబు లగు ననిన నమ్మహాత్ములఁ దనకు సహాయులఁగాఁ
బడసినభీమసేనునకు శ్రీవిజయంబు లగుట యేమిసందేహం బని నిశ్చయించి
మీకుఁ గార్యసిద్ధి యయ్యెడు మరుగుం డని పంచిన. 170
క. ఘోరరిపుఁ జంప నరిగెడు, వీరుల వార్ష్ణేయపాండవేయుల సింహా
కారులఁ జూచి మనంబున, ధీరుఁడు ముద మందె నయ్యుధిష్ఠిరుఁ డంతన్. 171

కృష్ణభీమపార్థులు జరాసంధుఁ జంపఁ బోవుట.

వ. కృష్ణభీమపార్థులు [2]కృతకస్నాతకు లయి చని యేకపర్వతప్రభవంబు లైనకాల
కూట శోణ గండకీ సదానీర లనునేఱుల లంఘించి సరయూనదియునుం బూర్వ
కోసల మిథిలాదేశంబులును గంగయుం గడచి పూర్వాభిముఖు లయి నిత్య
ప్రయాణంబుల నమ్మగధదేశంబు సొచ్చి గోరథం బనుపర్వతం బెక్కి. 172
చ. ఉరుతరహర్మ్యమాలికల నొప్పు గిరివ్రజ మన్పురంబుఁ గాం
చిరి నవసౌరభప్రసవచిత్రవనావళి గల్గుదాని నె
వ్వారికి దురాసదంబు లగువజ్రమయోన్నతవప్రచారుగో
పురములదాని నయ్యలకఁ బోలెడుదాని మహార్థసంపదన్. 173
వ. కని దానియపూర్వరామణీయకసమృద్ధి కచ్చెరువడి యచ్యుతుండు భీమార్జునుల
కిట్లనియె. 174
క. గోరథమును ఋషభము వై,హారము ఋషిగిరియుఁ జైత్యకాద్రియు ననఁగా
[3]భూరిగిరు లేను దీనికి, శూరభటులువోలెఁ గాచి చుట్టును నుండున్. 175
వ. దాననచేసి యిప్పురంబు గిరివ్రజంబు నాఁ బరఁగె నిందుఁ దొల్లి గౌతముం
డాశీనరి యనుశూద్రయందుఁ గాఙ్క్షీవాదుల సృజియించె నట్టిగౌతమాను
గ్రహంబునను నీదుర్గబలంబుననుంజేసి యిమ్మాగధుల నెవ్వారును జయింపనోప
రనుచుఁ దద్ద్వారంబునం బురంబు సొర నొల్లక చైత్యకగిరిశృంగంబున కరిగి
యందున్న మూఁడుభేరులం జూపి తొల్లింటిమాగధులు మానుషాదం బను
ఋషభంబు వధియించి డానిచర్మంబున వీని నిర్మించి రివి యిప్పురంబు వింత

---

1 నిన్నుఁ బడసి మాకును. 2 వీరశ్రీవిభాసితముఖు లై కృతస్నాతకు లై చని యనేకపర్వతంబులు గడచి తత్సంభవంబు లైనకాలకూటశోణకంటకీయంబు లను. (మూలవిరుద్ధము.) 3 సూరెలగిరు లేనును విని....కొలిచి (నిలిచి) చుట్టు.

వారు చొచ్చునప్పు డమ్మునిశక్తిం జేసి మ్రొయ్యు ననిన. 176

ఉ. దారుణవజ్రచారుభుజదండములన్ బలవద్విచారగం
భీరులు ధీరు లాహవణమ భేరులు మూఁటిని వ్రచ్చి చైత్యక
స్థిరనితంబదేశమును భగ్నము సేసి గిరివ్రజంబు న
ద్వారమునందుఁ జొచ్చి రతిదర్పితు లాయదుకారవోత్తముల్. 177

క. ఘోరాకారులు మాలా, కారగృహంబులకు గంధికగృహంబునకుం
దా రరిగి మువ్వురు బలా, త్కారంబునఁ గొనిరి [1]పుష్పగంధము లొప్పన్. 178

వ. అందు మాల్యాలంకృతమౌళులుఁ జందనాగరురూషితహస్తులు విస్మయమాన
మాగధనిరీక్ష్యమాణులు నయి రాజమూర్గంబు గదియం జని యనవరతంబును
బ్రాహ్మణులకు సుప్రవేశం బగుచున్న జరాసంధుమందిరంబు గోవాసంబు
[2]హిమవత్సింహంబులు సొచ్చునట్లు యాదవపాండవసింహంబులు సొచ్చిన. 179

జరాసంధుఁడు కృష్ణభీమసేనార్జునుల కెమరువచ్చుట.

ఆ. అర్ధరాత్రమయిన నభ్యాగతద్విజ, స్నాతకులకు నెదురు చని కరంబు
భక్తిఁ బూజ లిచ్చు పరమవ్రతుం డప్పు, డెదురు వచ్చి వారి కిట్ట మెసఁగ. 180

క. ధీయుతుఁ డయి మధుపర్కము, నేయఁగ సమకట్టి దానిఁ జేకొననిమహో
పాయులగర్వంబు నభి, ప్రాయంబు నెఱింగి మగధపతి యి ట్లనియెన్. 181

తే స్నాతకులరేని పూవులుఁజందనంబుఁ, జను నె[3]బలిమిమ్మెఁగొనితాల్పుఁ జైత్యకాద్రి
తటముమీరిట్లువ్రచ్చిదోర్ధర్ప మెసఁగఁ, జులుకనద్వారమునఁబ్రోలు సొరఁగనగునె. 182

వ. మఱియు నాకావించినమధుపర్కంబు ప్రతిగ్రహింప నొల్లమి యిది యేమి
[4]మీరలు వేషధారుల కావలయు మీవేషంబున బ్రాహ్మణత్వంబును మహా
సత్త్వదీర్ఘబాహుపృథులవక్షోలక్షణంబుల క్షత్రియత్వంబును బ్రకాశించు
చున్న యవి యనిన వానికి నారాయణుం డి ట్లనియె. 183

క. స్నాతకులు పుణ్యకర్మస, నాతను [5]లగుచున్న బ్రాహ్మణక్షత్రియ వి
జ్ఞాతులయందును క్షత్రియ, జాతిస్నాతకుల మేము జనవినుతమతిన్. 184

వ. ద్వారంబున మిత్రనివాసంబును నద్వారంబున నమిత్రనివాసంబును జొచ్చుట
యిది బాహువీర్యసంపన్ను లయినక్షత్రియులకుం గర్తవ్యంబు మఱి గంధ
మాల్యంబులయందు లక్ష్మి యుండుం గావున బలాత్కారంబున గంధమాల్యం
బులు గొంటిమి నీయందుల మాకు నొండుకార్యంబు గలుగుటం జేసి నీయిచ్చు
నర్ఘ్యంబు గొన నొల్ల మనిన జరాసంధుం డి ట్లనియె. 185

ఆ. మీరు నాకు నేను మీకు నెన్నఁడు ము, న్నహిత మాచరించినదియు లేదు
మీకు నేల నే నమిత్రుండ నైతి ని, రాగసుండ సద్గుణాన్వితుండ. 186

---

1 మాల్య...ల్కిత. 2 హైమవతసింహకిశోరంబులు. 3 బలిమిఁ జేకొని...తటము థేరులు.
4 మీ రెం దుండి వచ్చితిరి ఎవ్వారు మీర. 5 లనఁ బరఁగు...(సౌజన్యనిధీ) జనవినుత (నిధీ) మతీ.

క. సురమునివరులకు వసుధా,మరులకు భక్తుండ నుత్తమక్షత్త్రకులా
చరితుండ ననిన [1]ధరణీ, ధరుఁ డమ్మగధేశ్వరునకుఁ దా ని ట్లనియెన్. 187

క. కులరక్షార్థ మఖిలనృప, కులోద్వహునియోగమున నకుంఠితశత్రు
ప్రళయవిధాయుల మయి యిం,దులకుఁ వచ్చితిమి దుష్టదూషణబుద్ధిన్. 188

సీ. కడఁగి యత్యుత్తమక్షత్త్రియచరితంబునందు వర్తిల్లుదు నంటి జనుల
కెవ్వారి కెన్నండు నెగ్గొనరింప నే నంటి సత్క్షత్త్రియు లవని నొరులు
నీయట్లు క్రూరులై నృపతులఁ జెఱఁబెట్టి పశువరించుచుఁ బశుపతి నుమేశు
వరదుఁ బూజించినవారును గలరె మున్నింతకు నగ్గలం బెద్ది యెగ్గు

ఆ. కారణంబు లేక [2]దారుణుఁ డయి సాధు, హింస సేయుకుజనుఁ డెల్లవారి
కప్రియుండ కాక యప్రియలక్షణం, బొండు గలదె తలఁప నుత్తములకు. 189

వ. నిర్దయుం డైనవర్ణుండు నిర్దోషు లైనసవర్ణుల వధియించునంతకంటె మిక్కిలి
పాతకం బొం డెద్ది నీయట్టి పాపకర్ముల నుపేక్షించిన నఖిలధర్మరక్షణక్షముల
మైనమమ్ముఁ దత్పాపంబు వొందు నని పాపభయంబున నిన్ను నిగ్రహింప
వచ్చితిమి నాకంటె నధికుం డైనక్షత్త్రియుండు లేఁడని గర్వించి యెరుల
నవమానించి పలుక వలదు. 190

క. అవినీతు లయి మహోత్సుల, కవమానము సేసి మును జయద్రథ దంభో
ద్భవ కార్తవీర్య లనువా, రవజితు లయి రొరులచే మహాబలు లయ్యున్. 191

తరలము అతులవిక్రమసంపదక రణయజ్ఞదీక్షితు లై రిపు
ప్రతతి నోర్చినవీరు లుగ్రతపంబు సేసినవారు స
ద్గతికిఁ బోదురు గాక యి ట్లపకారదారుణవృత్తి ను
[3]ద్ధతిని భైరవపూజ సేసిన దాన సద్గతి గల్గునే. 192

తరలము. [4]చెడక నావచనంబు సేయుము చెచ్చెరఁ ధరణీశులఁ
విడిచి పుచ్చుమ యేను గృష్ణుఁడ వీఁడు భీముఁడు వాఁడు గ
వ్వడి భవత్కృతదారుణం బనువహ్ని యార్పఁగ నున్న య
క్కడిఁదివీరులు వీర లిద్దఱు గర్వితుల్ కురుసింహముల్. 193

క. కడుఁ గ్రూరుఁడ వయి నృపతుల, విడువనినాఁ డాజిఁ బొండవేయులు నీయు
క్కడఁచి భుజశక్తి యేర్పడ, విడిపింతురు గడిమి నిఖిలవిషయాధిపులన్. 194

వ. అనిన విని జరాసంధుండు సటాసముత్పాటనకుపితకుంజరవైరియుంబోలెఁ గడు
నలిగి పటుకుటిలభ్రుకుటిఘటితనిటలుం డగుచుఁ బురుషోత్తమున కి ట్లనియె. 195

క. అమితపరాక్రమమున నా,క్రమించి పరనృపుల నోర్చి గర్వించుట దో
సమె యిది సత్క్షత్త్రియధ,ర్మమ యే నెప్పుడుఁ బరాక్రమవ్రతుఁడ నిలన్. 196

క. దేవార్థముగాఁ దెచ్చిన, యీవసుధాధిపుల నేల యే విడుతుఁ బ్రతా

---

1 నవనీ. 2 దారుణం బగు. 3 ద్ధతుఁడ వై నరహింసచేసిన. 4 చెడకు.

పావజితరిపుఁడఁ [1]గావున, నీ వెఱుఁగవె తొల్లి ధారుణీధర నన్నున్. 197

సీ. సమకట్టి సైన్యంబు సైన్యంబుతో నొండెఁ దొడరి మీమువ్వురతోడ నొండె
నిద్దఱతో నొండె [2]నెక్కటి యొక్కనితో నొండెఁ బొడిచెద దోర్బలమున
నేయాయుధంబున నెమ్మెయిఁ బోరంగ నిష్ట [3]మయ్యది యుత్సహింపుఁ డనిన
నొక్కనితోఁ బల్వు రుద్ధతు లయి వూని యుద్ధంబు సేయుట యుచిత మగునె

ఆ. యధిక బాహుబలుల మయినమీమువ్వుర, యందు నొక్కఁడని మహాబలాఢ్యుఁ
గోరికొనుము వాఁడు ఘోరాజిలో నిన్ను, మొనసి మల్ల యుద్ధమున [4]జయించు.

క. అనినమురవైరిపలుకులు, విని బార్హద్రథుఁడు భూరివీర్యు మరున్నం
దనుఁ గోరికొనియెు నీతం, డని నెన యగు నాకు ననుచు నతిదర్పితుఁ డై. 199

వ. [5]ఇట్లు జరాసంధుండు భీమసేనుతో మల్లయుద్ధంబు సేయ నిశ్చయించి తనతనయు
సహదేవుని రాజ్యంబున కభిషిక్తుం జేసి పురోహితకృతస్వస్త్యయనుం డై. 200

ఆ. [6]బలియుఁ డపుడు వెండ్రుకలు పాచినుడిచి గం, టెసఁగఁ దాల్చి [7]వీరరసికవృత్తి
నుద్ధతుండు మల్ల యుద్ధప్రసాధనం, బమర నిలిచె వేడ్క నమితబలుఁడు. 201

వ. భీమసేనుండును వానికిరినక్కజంబుగా మల్లయుద్ధసన్నద్ధుం డయి ప్రతిభటించి
నిలిచె నంత. 202

భీమసేనజరాసంధుల మల్లయుద్ధము.

మ. సమసత్వాతిశయుల్ వృకోదరజరాసంధుల్ మహోద్యత్పరా
క్రమ మొప్పం గడు నల్గి యొండొరులఁ జుల్కం దాఁకి రన్యోన్యదు
ర్దమదోర్దండపటుప్రహారజనిత ధ్వానంబు బ్రహ్మాండభాం
డము నిండఁ లయకాలదండధర [9]చండక్షోభమో నా జనుల్. 203

క. [10]కర్షితరిపు లన్యోన్యా, కర్షణసంకర్షణాపకర్షణముల సా
మర్షు లయి పెనఁగి రాహవ, హర్షంబునఁ బవనసుతబృహద్రథపుత్త్రుల్. 204

క. వ్యాయామకర్కశస్థిర, కాయులయుద్ధము భయానకం బయ్యె మహో
గ్రాయసపరిఘాయితకరి, నాయతభుజదండదారుణాఘాతములన్. 205

చ. అతులబలుల్ పరస్పరజయార్థులు పార్థివపుంగవుల్ మరు

---

1 నగుటయుఁ. 2 నేర్పడ, 3 మెయ్యది. 4 ను జంపు. 5 అని యిట్లు భీమసేనుం గోరికొని జరాసంధుండు వాసుదేవునితో నీవిధం బంతయు మున్నయెఱుంగుదు కిరీటి కొండొక వాఁడు నా కెన గాఁడు ఈ భీమసేనుండు మత్సమానబలుం డై యుండ నోపు ఇతని దొడరి జయింతునని పలికి కృతనిశ్చయుం డై భీమసేనుతో మల్లయుద్ధంబు సేయ సమకట్టి తన...జేసిమంత్రి పురోహితభూసురకృత...6 తే. 'బలియుఁ డప్పుడు వెండ్రుకల్ పాచి (పాయ) ముడిచి, గండె సఁగఁ దాల్చి వరవీరఘనతవృత్తి, నుద్ధతుఁడు మల్ల యుద్ధసన్నద్ధుఁ డగుచు, నలర (రె) నెంతయుఁ వేడుక నమితబలుఁడు'.....దాల్చిబీర మెక్కొంగ నుగ్ర. 7 లీల.....యుద్ధసారణ మమ, రంగనుత్స హించె.....; బమర నుత్సహించె నమితబలుఁడు. 8 నగ్గలంబుగా...ప్రకటించి..... 9 దండ. 10 ఘర్షిత; ధర్షిత.

త్సుతమగధేశ్వరుల్ సమరశూరులు దారుణలీలఁ బోరి రూ
ర్జితభుజదర్ప మేర్పడఁగ సింహగజేంద్రములట్లు వజ్రప
ర్వతములయట్లు ఘోరతరవాసవవృత్రులయట్లు నిద్దఱున్. 206

వ. ఇట్లు కార్తికమాసంబునం ప్రథమదివసంబునం దొడంగి భీమజరాసంధు లెడ
యుడుగక యొండొరులంబట్టియుఁ గిట్టియు నడిచియుం బొడిచియుఁ దాఁచియుం
ద్రోచియు మహాయుద్ధంబు సేయుచుం ద్రయోదశినాఁ డిద్దఱుం గిట్టి మల్ల
యుద్ధకౌశలం బేర్పడం [1]బెనంగునెడఁ జతుర్దశినాఁటిరాత్రియందు జరాసంధు
నతిశ్రాంతభావం బుపలక్షించి యధోక్షజుండు భీమున కిట్లనియె. 207

చ. విరహితసత్త్వుఁ డయ్యెఁ బ్రతివీరుఁడు వీని నశేషధారుణీ
శ్వరనికరాప[2]రాధు నతిసాహసికున్ వధియించి నీభుజ
స్థిరత [3]యెలర్ప నయ్యనిలదేవుబలంబును నీబలంబు భా
సురముగ మాకుఁ జూపుము విశుద్ధయశోనిధి మారుతాత్మజా. 208

వ. అని ప్రబోధించిన ననిలతనయుం డనిలదేవునిం దలంచి తత్ప్రసాదంబున నధిక
సత్త్వసమేతుం డై. 209

ఉ. ఆతనిఁ బట్టి యెత్తి నిహతాహితవీరుఁడు వానిముక్కునన్
వాతను గర్ణరంధ్రముల వారక శోణితధార లొల్కఁగా
వాతసుతుండు [4]పీచె శతవారము లుద్ధతచండవాతసం
ఘాతవివర్తమానతృణఖండసముం డగుచుండ మాగధున్. 210

వ. మఱియును. 211

క వెఱచఱవఁ బట్టికొని వడిఁ, జఱచి జరాసంధుసంధిసంధులయెమ్ముల్
విఱిచి వధియించి యార్చెను, వఱలఁగ భీముండు భువనవలయం బద్రువన్. 212

చ. అవనితలంబు ద్రస్సెనొ హిమాచలశృంగము ద్రయ్యలయ్యెనో
శ్రవణవిదారణం బయినశబ్దము దా నిది యేమియొకొ్క భై
రవ మయి [5]విన్చె నంచును బురంబునవారు భయంబు వొంది రం
దువిదలగర్భముల్ గలఁగె నుక్కడఁగెఁ మగధేశుసైన్యముల్. 213

వ. ఇట్లు భీమసేనుండు జరాసంధుఁ జంపి వాని వధియించుట జగద్విదితంబుగాఁ
దదీయ [6]గృహద్వారతోరణసమీపంబునం దత్కళేబరంబు వైచిన నది సర్వ
జనభయంకరం బయి యుండె నంత నాదిత్యోదయంబున. 214

సీ. గరుడధ్వజుం డప్డు కరుణాసమేతుఁ డై యమ్మాగధుల కెల్ల నభయ మిచ్చి
మొగి జరాసంధుచే నిగృహీతు లయి యున్న పృథివీపతుల విడిపించి చెఱలు
మోక్షితు లైనసర్వక్షత్రియులచేత సంశుద్ధరత్నపుంజములఁ జేసి

---

1 బెడంగుగాఁ గడంగి పెనం. 2 కారు. 3 వెలుంగ. 4 వీఁచె. 5 వీఁచె. 6 నగరద్వార...వైచి సర్వజనభయంకరుం డై యుగాంతకాలరుద్రుండునుం బోలె నున్నంత నాదిత్యోదయం బయిన.

పూజితుం డయి తనతేజంబు వెలుఁగంగ సహదేవు నజ్జరాసంధతనయు
ఆ. నోడ కుండు మని తదున్నతరాజ్యంబు,నందు నిలిపి హృదయహారివివిధ
రత్న రాజిసుందరం బైనమగధేశు,రథముఁ దేరఁ బనిచె [1]రమణతోడ. 215

వ. తొల్లి తారకాసురసంగ్రామంబున నింద్రారూఢం బయినదాని నింద్రువలన వసు
వనురాజు వడసె వానివలన బృహద్రథుండు వడసె నని తద్దివ్యరథప్రభావంబు
నెప్పుచు భీమార్జునసమేతుం డయి యారథం బెక్కి చక్రధరుం డఖిలరాజ
చక్రంబుతో నింద్రప్రస్థగమనోన్ముఖుం డై [2]గరుడునిం దలంచుడుఁ దత్క్షణంబ.

క. అనలప్రభాభిశోభిత, ఘనతరతనుదీప్తి లొప్పఁగా వచ్చి వడిన్
వినతాతనయుఁడు వినయా, వనతోరుశిరస్కుఁ డయ్యె వనజాతునకున్. 217

వ. ఇట్లు వచ్చినవైనతేయు నతిప్రీతిం దద్దివ్యరథసారథ్యంబునందు నియోగించి
యతఁడు తేరు గడప మనోవాయువేగంబునం గృష్ణభీమవిజయు లింద్రప్రస్థ
పురంబు ప్రవేశించి రంత. 218

మ. జనసంత్రాసకరుఁ [3]మహోద్ధతు జరాసంధున్ హరిప్రేరణం
బున భంజించెఁ బ్రభంజనాత్మజుఁడు భూభుగ్వీరులం దన్నిరో
ధననిర్ముక్తులఁ జేసె నింకఁ జతురంతక్ష్మోణికిన్ ధర్మనం
దను సామ్రాజ్యము పూజ్య మయ్యె ననిమోదం బంది రుర్వీజనుల్. 219

క. ఆయుధనిహతుఁడు గాని య,జేయు జరాసంధు భీమసేనుఁడు విజయ
శ్రీయొసఁగ నోర్చెఁ గా క,త్యాయతభుజశక్తి నొరుల కలవియె యంచున్. 220

క. పురజను లాశ్చర్యంబునఁ, గర మనురాగమునఁ బరమకౌతుకమునఁ జూ
చిరి బోరన వచ్చి వృకో,దరదామోదరసురేంద్రతనయులఁ బ్రీతిన్. 221

వ. కృష్ణభీమవిజయు లిట్లు విజయవిభాసితు లయి వచ్చి ధర్మరాజునకు మ్రొక్కి
జరాసంధుబంధనంబువలనం దమచేత మోక్షితులైనమహీపతులనెల్లం జూపిన.

క. సవినయనతోత్తమాంగుల, నవనీశుల నందఱను యథార్హప్రియగౌ
రవమునఁ బూజించి కురు,ప్రవరుఁడు తద్దేశములకుఁ బరువడిఁ బంచెన్. 223

వ. నారాయణుండును [4]ధర్మరాజు వీడ్కొని తద్దివ్యరథారూఢుం డయి ద్వారవతీ
పురంబున కరిగె నంత నిక్కడ. 224

చ. భరతకులైకభూషణుఁడు భాసురతేజుఁడు ధర్మనందనుం
డురుభుజవిక్రమంబున జయోన్నతిఁ బోల్పఁగ వీరు లోకపా
లుర యని భీముఁ బార్థ నకులున్ సహదేవునిఁ బంచెఁ దూర్పు ను
త్తరమును బశ్చిమంబు మఱి దక్షిణమున్ వరుసన్ జయింపఁగన్. 225

---

1 రయము. 2 గరుడనిం. 3 బలా (మదో) ద్ధతు...మదాంధున్ (బలాఢ్యున్) రణం... జ్యమ యయ్యె నంచును బ్రమో. 4 పాండవుల...తదీయరథా.

వ. ఇట్లు పంచిన నలువురు నపారచతురంగబలసమేతులై నాలుగుసముద్రంబులపై నడచునపూర్వసముద్రంబులుంబోలె నాలుగుదిక్కులపై నడచి రనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 226

క. నరనుతు లయ్యోదిక్కుల, కరిగి మహీపతులచేత నరి గొని ధనముల్
దెరలఁగఁ దెచ్చినమార్గముఁ, బరువడి నెఱిఁగింపు నాకుఁ బరమమునీంద్రా. 227

వ. అని యడిగినజనమేజయునకు వైశంపాయనుం డి ట్లనియె. 228

అర్జునుం డుత్తరదిగ్విజయంబు సేయుట.

సీ. అగ్నిదత్తం బైనయద్దివ్యరథ మెక్కి గాండీవధరుఁ డతిఘుర్మసమయ
ఘుర్మాంశుఁడునుబోలెఁ గాఁబేరదిగ్విజయార్థ ముగ్రప్రతాపాగ్ని వెలుఁగఁ
జని [1]పుళిందావనీశ్వరు నోర్చి ప్రతివింధ్యుఁ డనువాని నోడించి యశ్రమమున
మఱి యఖిలద్వీపమండలేశుల నెల్ల వశవిధేయులఁ జేసి వారు దన్ను
ఆ. భక్తిఁ గొలిచి రాఁగఁ బ్రాగ్జ్యోతిషంబుపై విడిసెఁ దత్పురమున విభుఁ డనంత
బలముతోడఁ బన్ని భగదత్తుఁ డేతెంచి, విజయుఁ దాఁకె సమరవిజయకాంక్షఁ.

వ. ఇట్లు శబరసాగరానూపవాసు లైనయోధవీరులతోఁ బన్ని భగదత్తుండు పార్థుతో నెనిమిదిదివసంబులు మహాయుద్ధంబు నేసి తదీయబాణభగ్నబలుం డై పార్థున కి ట్లనియె. 230

క. ఏ నింద్రసఖుఁడ నీవును, భూనాథ సురాధినాథపుత్త్రుండవు నీ
తో నని నేయుట యుచితమె, యే నోడితిఁ జెప్పు మెద్ది యిష్టము నీకున్. 231

వ. దానిన చేయుదు ననిన విని భగదత్తునకుఁ బార్థుం డి ట్లనియె. 232

క. కురువిభుడు రాజసూయా,ధ్వర మొనరింపం గడంగె ధర్మజుఁడు నిరం
తరధర్మశీలుఁ డాతని, కరి వెట్టుము రమ్ము ప్రీతి నమ్మఖమునకున్. 233

వ. అని యాభగదత్తుచేత నపరిమితధనరాసులు గొని ధనదదిశాభిముఖుం డయి ధనంజయుం డరిగి. 234

క. అతులచతురంగసేనా,యుతుఁ డంతర్గిరి బహిర్గిరోపగిరులభూ
పతుల నని నోర్చి శౌర్యో,న్నతిఁ గొనియెను వారిచేత నానాధనముల్. 235

వ. మఱియు[2]నులూకదేశాధిపతి యగుబృహంతునిఁ బరాజితుంజేసి యుత్తరోలూక వామదేవ మోదాపుర సుదామ సుసంకులంబు లనుదేశంబుల రాజుల జయించి దేవప్రస్థంబున సేనాబిందు నోడించి విష్వగశ్వుం డనురాజు విక్రమం బడంచి పార్వతేయులగర్వం బుడిపి బర్బర శబర తురుష్కపతుల వశగతులం జేసి

---

1 కుళింగావనీశ్వరు. 2 గరూశ (గులూత)...బృహదశ్వుం...యుత్తరకరూశ (యుత్తర గులూత) వామదేవ గోదావరీ సుసామ నోషకంబు లనునేఱులు లంఘించి యాదేశంబులరాజుల జయించి ... విశ్వదశ్యుం ... బర్బరపారసీయతురు ... కాశ్మీరలోహిత్రిగర్త ... సింహపురంబు సాధించి...వనచరపతుల...బలిముఖచరు లధీశ్వు లనువారిజయించి...మండూ (కాఱు) క కాక

మాళవ పౌండ్ర కాశ్మీర త్రిగర్త లోహిత సుధన్వ గాంధార కాంభోజ కోసల పతులచేత విచిత్రరత్న కాంచనవస్తువాహననివహంబులు గొని చిత్రాయుధ రక్షితం బైనసింహపురంబు మథించి సింహాసనాసీను లయినవనచరదస్యుల వశ్యులం జేసి శ్వేతపర్వతం బతిక్రమించి యట చని కాంభోజకటకుం డను రాజుచేతం బూజితుం డై హాటకదేశంబున మానసం బనుకొలన ఋషికుల్యం బును జూచి యందులరాజులచేత నపరిమితపదార్థంబులం దిత్తిరి కల్మాషమండూ కాఖ్య మయూర హంస శుక సవర్ణంబు లైనహయంబులం బర్వతనిభంబు లైన యిభంబులం గొని (హేమకూటనిషధాచలంబులు గడచి గంధర్వనగరంబులు గెలిచి శతసహస్రయోజనాయతం బయి శుద్ధసువర్ణమయం బయి తేజోరాశి యయినమేరుమహీధరంబు నాలోకించి జంబూమహావృక్షంబును జంబూమహా నదియునుం జూచి తత్తీరంబున మేరువునకుం బ్రదక్షిణంబుగాఁ జని గంధ మాదనపర్వతం బతిక్రమించి తద్ధిశాధిపతు లైనసిద్ధవిద్యాధరచారణగంధర్వుల చేత నానావిచిత్రవస్తువాహనంబులు గొని మాల్యవ న్నీలపర్వతంబులు గడచి) యుత్తరకురుదేశములకుం జని హరివాసం బనుపురంబుపై విడిసిన. 236

సీ. తద్ద్వారపాలకుల్ దారుణాకారు లపారబలాఢ్యులు పార్థకడకుఁ
జనుదెంచి సురరాజసన్నిభు నాతనిఁ జూచి యచ్చెరువడి శూరు లెందు
నీయట్టిరే కురునృపవీర పర్యాప్త మయ్యె నీవిజయవీర్యాతిశయము
వసుమతీనాథు లెవ్వరు నిట్లు బలిమిమై నిట వచ్చిరే తొల్లి యేయుగముల
ఆ. నున్న తప్రతాప యుత్తరకురుభూము, లంద్రు జనులు వీని నవనిచరుల
కివి యగోచరంబు లిందు సాధించి యె,[1]ద్దియును గొనఁగ లేదు తివిరి నీకు. 237

వ. అయినను నీవచనంబు నేయం గలవారము మమ్ముఁ బనుపు మనిన వారికి నర్జునుం డి ట్లనియె. 238

తే. రాజసూయాధ్వరము ధర్మరాజు నేయ, నుత్సహించినవాఁడు తదుత్సవమున
కిండు మీయందుఁ గలవస్తు వెద్దియైన, నమ్మహీనాథుసామ్రాజ్య మతిశయిల్లు.239

వ. అనిన నయ్యుత్తరకురుభూములరాజు లెల్ల నర్జునున కతిప్రీతచిత్తులయి యమూ
ల్యంబు లైనయపరిమితదివ్యరత్నాభరణంబులు దెచ్చి యిచ్చిన. 240

మయూర హంస శుక వర్ణంబుల...(ఇట్లు ప్రతి కొకతీరై యున్నది. ఇందు కుండలీకృతమైనభాగము కొన్నివ్రాఁతప్రతులలో లేదు. కొన్నిపుస్తకములలోఁ గొంతమార్పు కలిగి కానఁబడుచున్నది.. ఇది మూలమున దాక్షిణాత్యేతరకోశములలో లేదని కొంద ఱనిరి. కాని మేము చూచినవానిలో నొత్త రాహుల పుస్తకములలోఁగూడఁ గొన్నిట నుండుటయకాక యిది యావశ్యకముగా నేయుండి పరిత్య జించినచో మిగుల కొఱఁతగాఁ దోఁచుచున్నది.)

1 య్యవి గొనఁగ లేవు తివిరి నీవు. (లేరు తివిరి యొగులు.)

తరలము. తరణి[1]సన్నిభు ధర్మపుత్రునుదారతేజము పర్వ భా
స్వరసుసంపదఁ బాకశాసనిశాసనంబున నిట్టు లు
త్తరకురూత్తముఁ దొట్టి యుత్తరధారణీశులు వశ్య లై
కరధనంబులు దెచ్చి యిచ్చిరి గౌరవంబున ధన్య లై. 241

భీమసేనుండు పూర్వదిగ్విజయంబు సేయుట.

వ. అట భీమసేనుండునుం బరచక్రమర్దనం బయినబలచక్రంబుతోఁ బూర్వదిక్కు
నకుం జని పాంచాలపతిచేత సత్కృతుం డయి విదేహరాజు జనకుం డనువాని
జయించి దశార్ణపతి యయినసుధన్వతో మహాయుద్ధంబు సేసి తత్పరాక్రమంబు
నకు మెచ్చి వానిం దనకు సేనాపతిం జేసికొని యశ్వమేధేశ్వరుం డయిన
రోచమానుఁ ననుజసహితు నిహతుం జేసి చేదివిషయంబునకుం జనిన. 242

చ. అతని నతిప్రతాపు ననిలాత్మజుఁ గానఁగ వచ్చి చేదిభూ
పతి శిశుపాలుఁ డెంతయును భక్తిపరుం డయి రాజసూయ ము
న్నతి నొనరింప నున్న యమనందనుయత్న మెఱిఁగి రత్నశో
భితధనరాసు లిచ్చెఁ గడుఁ బ్రీతిసమన్వితుఁ డై ముదంబునన్. 243

వ. *భీమసేనుండును శిశుపాలుపురంబునం గొన్నిదినంబు లుండి పూర్వదిక్కున
కరిగి పులిందపురంబున సుకుమార సుమిత్రులం గుమారవిషయంబున శ్రేణిమం
తునిం గోసలదేశంబున బృహద్బలు నయోధ్యాపురంబున దీర్ఘయజ్ఞునిఁ గాశీ
రాజును సుపార్శ్వుని రాజపతి యైనసుధన్వుని మత్స్యమలదపతులను గర్ణాట
దక్షిణమల్లులను మర్దించి వారిచేత నపరిమితధనంబులు గొని మగధపతి యయిన
జరాసంధతనయు సహదేవు నాశ్వాసించి హిమవత్పర్వతపార్శ్వంబున జలోద్భవం
బనుదేశంబును భల్లాటదేశంబును జయించి యింద్రపర్వతసమీపంబునం గిరాత
పతుల నేడ్వురను శర్మక వర్మకులను జంద్రసేన సముద్రసేనులను గర్ణవత్స
పతులను బుండ్రపతినిం బౌండ్రకవాసుదేవుని వశగతులం జేసి. 244

ఉత్సాహము. అతులశౌర్యుఁ [2]డనిలతనయుఁ డమితవాహినీపదా
తి ధరిత్రి దలర నిట్టు లరిగి పూర్వదిజ్మహీ
పతులచేత రత్నరజతభర్మతతులఁ గొనియె భూ
సుతయశుండు వేఱువేఱ నూఱుకోట్లసంఖ్యలన్. 245

సహదేవుండు దక్షిణదిగ్విజయంబు సేయుట.

వ. అట సహదేవుండు దక్షిణదిక్కున కరిగి సుమిత్ర శూరసేన దంతవక్త్ర యవను

---

1 తేజుఁడు...భా, స్వరబలంబున...చలరారఁగన్. *ఇది పెక్కుగ్రంథములలోఁ బెక్కు రెఱుఁగు లై యున్నది. ఉన్నంతలో నిప్పుడున్నదే బాగుగానున్నది. మూలము చూడఁబోయిన నదియు పూర్వాపర్వవిపర్యస్తము. 2 డనలతేజుఁ...దలఁక నిట్టు.

లను గోశృంగగిరినివాసులను జయించి కుంతిభోజుచేతం బ్రియపూర్వకంబున సత్కృతుం డయి. 246

ఆ. జలజనాభుపగతు జంభకుం డనువాని, భూరి[1]బలునిపుత్రుఁ బోరిలోన
నొడిచి వానిచేత నుత్తమగజహయ,రత్న తతులు గొని పరాక్రమమున 247

వ. నర్మదాసమీపంబున నవంతిపతుల విందానువిందుల మందదర్పులం జేసి చని మాహిష్మతీపురంబుపయి విడిసిన. 248

క. వీరుఁడు తత్పురవిభుఁ డు,గ్రారివిమర్దనుఁడు నీలుఁ డనువాఁడు మహా
దారుణబలుఁ డై సమర, ప్రారంభాత్యుగ్రుఁ డయ్యెఁ బాండవుతోడన్. 249

వ. అంత. 250

క. దరికొని దహనుం డెగసెను, వరుసను సహదేవుసకలవాహినిమాద్య
త్కరులపయిఁ దురగములపయి, వరరథములపయిఁ బదాతివర్గములపయిన్. 251

వ. అనిన విని జనమేజయుండు వైశంపాయనున కి ట్లనియె. 252

ఆ. [2]కడఁగి యనలుఁ డేమికారణంబున సహ,దేవుసేనపయి నతిప్రచండ
శిఖలు గప్పె దీనిఁ జెప్పు మేర్పడ నాకు, ననఘ వినఁగ వేడ్క యైనయదియు.

వ. అనిన వైశంపాయనుం డిట్లని చెప్పెఁ దొల్లి నీలువంశంబున నిషధుం డను రాజు రాజ్యంబున జాతవేదుండు విప్రుం డయి వేదాధ్యయనంబు సేయుచు మాహిష్మతీపురంబుననుండి ప్రమాదవశంబునం బారదారికుం డయిన నెఱింగి రాజనియోగులు వానిం బట్టికొనిపోయి రాజసమక్షంబున శాస్త్రవిహిత చండంబు దండింపం బోయిన. 254

క. అవమానదుఃఖితుం డయి,పొవయుచు రోషానలంబు[3]పోడిమి వెలుఁగం
బవనసఖుఁ డుగ్రకణములు, నెవయఁగఁ దనపొడవు చూపు నిషధునిమ్రోలన్.

వ. వాఁడును గడుభీతుం డయి యగ్ని దేవునకు నమస్కరించి మహాపురుషా నాయ జ్ఞానంబు సహింపవలయు నని ముకుళితకరకమలుం డయిన వానికి వైశ్వానరుండు ప్రసన్నుం డయి నీకోరినవరం బిచ్చెద వేఁడు మనిన వాఁ డి ట్లనియె. 256

తే. ఇప్పునంబు జయింపంగ నెవ్వరేని, వత్తు రుద్ధతు లయి శత్రువరులు వారు
దర్ప మేసి నీచేత నిర్దగ్ధులై వి,హీను లవునట్లుగా వర మిమ్ము నాకు. 257

వ. అనిన నారాజునకు నగ్ని దేవుం డభిమతం బయినవరం బిచ్చి మఱి నీవు నాకుం బ్రతిప్రియంబు సేయు మిప్పురంబునింతు లెంతయు మనోజరాగిణులు గావున వీరలసైరిణీవృత్తి యెల్ల కాలంబు సహింప వలయు నని యడిగిన నాఁటంగోలె మాహిష్మతీపురంబు స్త్రీలకు సైరిణీత్వంబు నిర్దోషం బయ్యె నగ్ని దేవుండును నప్పురంబుపై వచ్చినవారల నెల్ల దగ్ధసైన్యులం జేయుచు దాని రక్షించుచుంటం జేసి పరరాష్ట్రపతు లగ్నిభయంబున నప్పురంబు పరిహరింతు రది కారణం

---

1 బలుసుమిత్రు; బలసమేతు. 2 కనలి. 3 పొడమి వెలుంగం...ముల, నెవయుచుఁ.

బుగా నట్లు సహదేవుసైన్యం బెల్ల నగ్నిపరీతం బయినం జూచి సంచలింపక సహదేవుండు శుచి యై వార్చి దర్భశయనంబున శయనించి యగ్నిసూక్తంబులం బఠియించుచు నగ్నిభట్టారకు నిట్లని స్తుతియించె. 258

సీ. నీతదర్థంబు లై నిఖలవేదంబులు వర్తిల్లు లోకపావనము లగుచుఁ
భావనంబులలోనఁ భావనుండవు నీవ యజ్ఞంబులును నీవ హవ్యవాహ
ధర్మనిత్యుం డైనధర్మజుకావించుక్రతువు భవత్ప్రీతికరము గాదె
దానికి విఘ్నంబు దలఁచుట ధర్మువె వరద వైశ్వానర వాయుమిత్ర
ఆ యనిన నగ్ని దేవుఁ డతనికి సంప్రీతుఁ, డయి తదీయసేన కగ్నిభయముఁ
[1]బాచె దాని నెఱిఁగి భక్తుఁ డై నీలుండు, కౌరవేంద్రుననుజుఁ గాన వచ్చి. 259

క. దేవప్రభావుఁ డగుసహ, దేవునకు హయద్విపేంద్రదివ్యాంబరనా
నావిధరత్నమయాభర, ణా [2]వలి లలిఁ దెచ్చి యిచ్చె నధికప్రీతిన్. 260

వ. ఇట్లు మాహిష్మతీపురంబు సాధించి నీలుచేత నరిగొని సహదేవుండు దక్షిణ దిక్కున కరిగి సౌరాష్ట్రదేశంబున నుండి రుక్మి భీష్మక శూర్పారక దండకపతుల చేత దూతముఖంబున నసంఖ్యాతధనంబులు గొని సాగరద్వీపనివాసు లైన నిషాదులం బురుషాదుల నేకపాదులం గాలముఖులం గర్ణప్రావరణుల నరరాక్షస యోనుల రామశైల కోలశైల తామ్రద్వీప సంజయంతీపురనివాసులను వశ గతులం జేసి. 261

క. తాళవన పాండ్య కేరళ, కాళింగ ద్రవిడ యవన కరహాటకభూ
పాలకుల [3]నొడిచి దక్షిణ, వేలావనభూములందు విడసి కడంకన్. 262

---

1 బాపె. 2 వళు లవి. 3 నోర్చి...విడిసెఁ గడంకన్.

వ. ఇట్లు సేతుబంధనసమీపంబున విడిచి సహదేవుండు ఘటోత్కచుం దలంచుడు వాఁడును దక్షిణంబ వచ్చి దండప్రణామంబు సేసి మఱుళితహస్తుం డయి పని యేమి యనుటయు నీవు విభీషణుకడకుం జని యుపాయనంబు గొని రమ్మని పంచిన వాఁడును గగనమార్గంబున లంకకుం జని రాక్షసేంద్రుం డగువిభీషణుం గాంచి శ్రీకృష్ణసహాయుం డగుధర్మరాజు రాజసూయారంభంబును దత్కారణంబున భీమార్జుననకులసహదేవులు దిగ్విజయార్థం బరుగుటయు వారలలోన దక్షిణదిశకుం జనుదెంచినసహదేవుశాసనంబునం దాను దూతయై వచ్చుటయుఁ దనపేరు భీమసేనపుత్రుం డైన ఘటోత్కచుం డగుటయు విన్నవించి.

చ. కురువిభురాజసూయమునకుఁ ధన మిచ్చిరి రాజులెల్ల దే
వరయును బ్రీతి నేయునది వస్తుధనప్రకరంబు లిచ్చి సు
స్థిరతరధర్మధుర్య యని చెప్పినయంత విభీషణుండు చె
చ్చెర సహదేవుశాసనము చేకొని యప్డు గరంబు నెమ్మితోన్.

క. పంచశతరాక్షసులచేఁ, గాంచనమయరమ్య (తాళ) యూపఘనవరరత్నో
దంచితభూషాంబరములు, చంచద్గతి నొసఁగి పనిచె సహదేవునకున్.

ఇట్లొకయధికగ్రంథపాఠము మూఁడునాలుగుప్రతులందే యున్నది. మూలమనను గొన్ని పుస్తకములలో నీయర్థము లేదు. దాక్షిణాత్యేతరములలో లేదన వీలుకాదు.

చ. కురువిభురాజసూయమునకుఁ ధన మిచ్చిరి రాజులెల్ల నా
దరమునఁ బ్రీతిసేయునది దానును దప్పక యంచు లంక క
చ్చెరువుగఁ బుచ్చె దూతలఁ బ్రసిద్ధిగ నంత విభీషణుండు చె
చ్చెర సహదేవుశాసనము చేకొని సేనెఁ గరంబు నెమ్మితోన్. 263

మ. పరఁగఁ దక్షిణదిఙ్మహీపతులచేఁ బొలస్త్యుచే నిట్లు దు
ర్ధరశక్తిఁ సహదేవుఁ డర్థములు రత్నవ్రాతముల్ చందనా
గురుకాష్ఠాదులు గప్పముల్ గొనియెఁ బెక్కుల్ సేర్మితో నుర్వరా
మరలక్ష్మీకరుఁ డైనధర్మసుతుసామ్రాజ్యంబు పూజ్యంబుగన్. 264

నకులుఁడు పశ్చిమదిగ్విజయంబు సేయుట.

క. నకులుఁడు పశ్చిమదిక్కున, కకుటిలశౌర్యంబు మెఱయ నటిగి యరాతి
ప్రకరభయానకసేనా,ధికుఁ డయి నిజతేజ మెల్లదిక్కుల వెలుఁగన్. 265

ఉ. యోధులసింహనాదము మదోత్కటవారణబృంహితంబు వే
గాధికవాజిహేషితమహారవముఁ రథనేమిఘోషముఁ
బాధితకర్ణరంధ్రమయి పర్వె దిగంతము లెల్ల మ్రోయ నం
భోధిరవంబ పోలెఁ గురుపుంగవునచ్చతురంగవాహినిన్. 266

వ. ఇట్లు మాద్రేయుండు రౌద్రాకారంబునఁ గసిమసుఁగి మహాసేనాన్వితుం డయి
యరిగి మహాసేనరక్షితం బైన [1]మహితకవిషయంబున దత్తక మయూరకాది
శూద్రులతోఁ గయ్యంబు చేసి మరు మాళవ బర్బర [2]కర్పర శైరీషక దాశార్ణ
దేశంబులరాజుల జయించి పుష్కరారణ్యనివాసు లైనయాభీరగణంబులను సర
స్వతీసింధుకూలాశ్రితు లైనగ్రామణీయులను బంచనదామరపర్వతనివాసులను
వశగతులం జేసికొని వాసుదేవునకు నిజాగమనం బెఱింగించి పుచ్చి. 267

సీ. [3]శాకలపురమందు శల్య మద్రేశ్వరుఁ దమమేనమామ నుత్తమగుణాఢ్యుఁ
గానంగ నరిగి సత్కారపూర్వకముగా వస్తువాహనములు వానిచేతఁ
గొని పశ్చిమాంబుధికుక్షినివాసులఁ బరమదారుణుల బర్బర కిరాత
వీరుల నోడించి విభుఁ డిట్లు వరుణేంద్రపాలితదిఙ్మహీపతులచేత

ఆ. బలిమిఁ గొనినధనము పదివేలు లొట్టియల్, పెఱిఁగి కాఁగ వైరిభీకరుండు
వచ్చె నకులుఁ డమితవాహినీపదఘాతిఁ, దల్లడిల్లు చుండ ధరణితలము. 268

వ. ఇట్లు భీమార్జుననకులసహదేవులు పరాక్రమంబున దిగ్విజయంబు సేసి చతురు
దధిపరీతమహీతలంబునం గలరాజులచేత నసంఖ్యాతధనవస్తువాహననివహంబులు
గొని వచ్చి వేఱువేఱ ధర్మరాజునకుం జూపి యిచ్చిన. 269

---

1 రోహితక...మత్తమయూరకాది; దత్తసింధుమయూరకాది. 2 శిరీషకరుషహూణపార సీయ (కర్ణాటహాటక)...దుర్ధరధరనివాసుల నోర్చి పుష్కరా...శ్రావణేయు లను (ధనధామ) పంచ నదారామపర్వ. 3 శాకల్య.

క. ఉరుగుణవిశుద్ధరతో నె,త్కరనానాధనసమృద్ధిఁ గడు నధికుం డై
కురువృషభుఁడు గీడ్పఱిచెను, వరుణధనేశ్వరుల [1]విభవవైభవయుక్తిన్. 270

రాజసూయము సేయుమని ధర్మజున కతనియాప్తులు సెప్పుట.

వ. మఱియు ధర్మోపార్జితరక్షితప్రవర్ధితం బయినమహాధనవర్గంబుఁ జూచి పాత్ర ప్రతిపాదనంబు నియోగింప సమకట్టి రాజసూయాధ్వరారంభసుస్థిరనివేశితబుద్ధి యైయున్న యయ్యుధిష్ఠిరునభిప్రాయంబున కనుగుణంబుగా నాప్తమంత్రు లిట్లనిరి.

సీ. కురువీర నీధర్మపరిపాలనంబున నీగుణసంపద నీవిశుద్ధ
చారిత్రమునఁ జేసి ధారుణీప్రజ కెల్ల నభివృద్ధి యయ్యె నెయ్యంబుతోడ
రాజవంచకులయు రాజవల్లభులయుఁ దస్కరులయుబాధ దఱిఁగె రుజయు
వహ్నియు భయమును వఱపును గఱవును నాదిగాఁ గలయొగ్గు లడఁగెఁ బుడమి
ఆ. నర్థులోలిఁ బెరిఁగె నవనీశు లెల్ల నీ, యనుజవీర్యవిజితు లయి త్వదీయ
శాసనస్థు లయిరి జగతీశ యిదియ నీ, యజ్ఞకార్యమునకు నవసరంబు. 272

వ. మఱియు నపరిమితపరార్థ్యరత్నరజతసువర్ణపరిపూర్ణం బయి మహామేరుశైలంబు సన్నిహితం బైనయట్లు యక్షేశ్వరునక్షయనిధులు ప్రత్యక్షుం బైనయట్లు భాండాగారంబు సమృద్ధం బైనయది ఘృతలవణతైలతండులధాన్యాదిసమస్త వస్తువిస్తృతం బయి కోష్ఠాగారంబు సకలసంకల్పసిద్ధికరం బై కల్పద్రుమంబు ననుకరించు చున్నయది వేదంబు లన్నియు మూర్తిమంతంబు లయినయట్లు మహాయాజ్ఞికు లయినమహీసురవరులు నీయభ్యుదయం[2]బు గోరుచున్న వారు గావున రాజసూయాధ్వరం బెడసేయక చేయు మని పలుకుచున్న యవసరంబున.

క. ద్వారవతినుండి జగదా, ధారుఁడు గృష్ణుండు వచ్చి ధర్మజు ధర్మ
ప్రారంభనిత్యు నుత్తము, భూరిధనంబులను రత్నములఁ బూజించెన్. 274

వ. ధర్మరాజును జగదర్చితుం డయినయచ్యుతు నర్ఘ్యాదివిధులం బూజించి తమ్ములయు ధౌమ్యద్వైపాయనాదులయు ఋత్విజులయు నాప్తమంత్రులయు సమక్షంబున నధోక్షజున కిట్లనియె. 275

మత్తకోకిలము. ధారుణీధర ధర్మతత్త్వనిధాన దానవదర్పసం
హార వారిజనాభ బంధుజనానురంజనకారి నీ
కారణంబునఁ జేసి మాకు జగంబునం గలభూపతుల్
భూరివిక్రమవశ్యు లైరి విభుత్వ మేర్పడు చుండఁగాన్. 276

క. క్షితిపతులవలన సముపా,ర్జిత మైనధనంబుకొలఁదిఁ జెప్పఁగ వాచ
స్పతికి నశక్యము దీనిం, బ్రతిపాదింపంగ వలయుఁ బాత్రవశమునన్. 277

వ. దేవముఖం బయినయగ్ని దేవుముఖంబున విధ్యుక్తంబుగా వేల్చి దేవతర్పణంబును యథోచితదక్షిణల నభీష్టదానంబుల మహీదేవతర్పణంబునుం జేయ

---

1 వినుత. 2 బభినందించు.

వలయుం గావున నీ కిష్టం బయినయజ్ఞంబు చేయించి నాకును లోకంబులకుం
బ్రియంబు సేయు మొండె నన్ను రాజసూయాధ్వరవిధానంబునందు నియో
గించి యనుగ్రహింపు మనిన యుధిష్ఠిరునకు నారాయణుం డి ట్లనియె. 278

ఉ. పూజ్యుఁడ వెల్లవంశములభూపతులందును ధర్మనిర్మల
ప్రాజ్యవిభూతి[1]నద్ధివిజపాలకునట్టిఁడ నీక యొప్పె సా
మ్రాజ్యము దైవసంపదయు మానుషసంపద పేర్మి కావునన్
యాజ్యుఁడ విప్డు నీవ భరతాన్వయభూషణ ధర్మనందనా. 279

క. పంపం దగుఁ దగ దని శం,కింపక నీ కిష్ట మయినకృత్యముల నియో
గింపుము నన్ను భవద్గుణ, సంపత్ప్రణుల సమస్తజనుల జనేశా. 280

చ. అనిన నుపేంద్రవాక్య మనునయ్యమృతంబునఁజేసి ధర్మనం
దనుఁడు ముదంబు నొంది విదితంబుగ నాకు మనోరథంబు లె
ల్లను సమకూరె నిప్డు సఫలత్వము వొందె ధనాగమంబు లం
చును నెడ నిశ్చయించె మధుసూదనదేవుననుగ్రహంబునన్. 281

ధర్మరాజు రాజసూయంబు సేయ నారంభించుట.

వ. ఇట్లు నారాయణదేవుచేత ననుజ్ఞాతుం డయి తమ్ములయు ధౌమ్యద్వైపాయ
నాదులయు ననుమతంబున ధర్మరాజు రాజసూయంబు సేయ నుపక్రమించి సహ
దేవుం జూచి నీవు ధౌమ్యోపదిష్టంబు లయినయజ్ఞోపకరణద్రవ్యంబులు దేర
నింద్రసేనప్రముఖులను నర్జునసారథి యయిన[2]రుక్మను సమర్పించి యజ్ఞాయ
తనంబున నానాదేశాగతు లైనరాజులకు సన్నివేశంబులు సేయించి నిఖిల
మహీతలంబునం గలబ్రాహ్మణక్షత్త్రియాదుల నెల్ల రాఁ బనుపు మని పంచిన
నతండును దదాజ్ఞానంతరంబున నింద్రసేనాదుల ననేకశిల్పివరుల నియో
గించి. 282

సీ. శాస్త్రోపదిష్టప్రశస్తప్రమాణలక్షణముల యజ్ఞోపకరణతతుల
యజ్ఞాయతనమున నతిరమణీయంబు లయి యుండ నొనరించి యందు సర్వ
సంభారములు నించి సకలదిక్కులఁ హరిప్రస్థంబుచుట్టు నపారభూరి
బహువిధాగారముల్ ప్రమదవనంబుల వాపుల దీర్ఘికావలుల వెలసి

ఆ. యాజ్యులైలతండులాదినానావస్తు, పూరితంబు లయి విభూతి దనర
జననుతుండు నేసె సహదేవుఁ డపరభూ,తలముఁ బోలి యొప్పెఁ దత్పురంబు. 283

వ. మఱియు సహదేవానుశాసనంబున బుత్రమిత్రభ్రాతృసమేతులై విరాట్ద్రుపద
శిశుపాలగాంధారరాజులును బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుండును శకసాల్వబృహ
ద్బల చంద్రసేన సముద్రసేన కుంతిభోజ పౌండ్రకవాసుదేవులును వసుదేవ
బలదేవ ప్రద్యుమ్న శూరసేనాది యదు వృష్ణి భోజాంధకవరులును నంగ వంగ

---

1 యద్ది...నట్టిద. 2 రుక్మిని; రుక్మను...నంబులును.

కళింగ కాశ్మీర కాంభోజ గౌడాంధ్ర సింహళ కేరళ కుంతల ద్రవిడ మరు
యవనపతులును బార్వతేయులును సాగరానూపవాసులును నాదిగా జతు
స్సముద్రముద్రితవసుంధరాచక్రంబునం గలరాజచక్రంబును సమగ్ర వేదవేదాంగ
విదు లైనయగ్రజన్ములును స్వకర్మనిరతు లయినవైశ్యశూద్రులును వచ్చి
[1]యథాపరికల్పితసన్నివేశంబుల నుండి రంత ధర్మపుత్రుండు భీష్మాదులం
దోడ్కొనితేర గజపురంబునకు నకులుం బంచిన. 284

క. అనుపమధనరాసులు గొను,చును ననురాగమున రాజసూయమఖాలో
కనకౌతూహాలపరు లయి, చనుదెంచిరి భీష్ముఁ దొట్టి సద్బంధుజనుల్. 285

వ. ఇట్లు వచ్చినభీష్మ ధృతరాష్ట్ర విదుర ద్రోణ కృపాశ్వత్థామ సోమదత్త కర్ణ
భూరిశ్రవ శ్శల్య శకుని సైంధవ దుర్యోధన దుశ్శాసన వికర్ణాదులనెల్లం
బ్రియసత్కారంబులం బూజించి వారలతో ధర్మరా జిట్లనియె. 286

ఆ. మీయనుగ్రహమునఁ జేయంగఁ గడఁగితి, నిమ్మహాధ్వరంబు నెమ్మితోడ
దీని నిందఱును ననూనంబుగాఁ బూని, పెంపు మెఱసి నిర్వహింప వలయు. 287

వ. అని వారలయనుగ్రహంబు వడసి హిరణ్యరజతరత్నదక్షిణాదానవిషయంబు
లందుఁ గృపాచార్యునిఁ గృతాకృతపరిజ్ఞానంబునందు భీష్మద్రోణులను సకల
వస్తువ్యయంబునందు విదురుని నానాదేశాగతు లైనరాజులు దెచ్చి యిచ్చిన
యుపాయనంబులు గైకొన దుర్యోధనుని భక్ష్యభోజ్యాదివినియోగంబునందు
దుశ్శాసనుని నియోగించి. 288

క. ప్రాజ్ఞుఁడు విశేషధర్మవి,ధిజ్ఞుఁడు ధర్మజుఁడు యజ్ఞదీక్షితుఁ డయి వి
ప్రజ్ఞాతిపరివృతుం డయి, యజ్ఞాయతనమున కరిగె నధికవిభూతిన్. 289

ఉ. సమ్మద మంది చూచిరి భృశంబుగ భూజను లెల్ల బ్రహ్మతే
జమ్మును రాజతేజమును సద్బహుభూషణరత్న రాజితే
జమ్మును విస్తరించుచు నిజద్యుతి యొప్పఁగ మూర్తమైనధ
ర్మమ్మునుబోలె నున్న గుణమండితు దీక్షితు ధర్మనందనున్. 290

క బ్రహ్మవిదు లయిననిఖిల, బ్రాహ్మణసత్తములచేతఁ బరివేష్టితుఁ డై
బ్రహ్మణ్యుఁ డొప్పెఁ గురుపతి, బ్రహ్మర్షిపరీతుఁ డయినబ్రహ్మయపోలెన్. 291

క. వేదనినాదము నాశీ,ర్వాదనినాదము ననేకవాద్రమహా
నాదంబుఁ జెలఁగె ననన్యని,నాదంబు జనంబులకు వినంబడ కుండన్. 292

వ. అంత ననంతవేదమూర్తు లైనపైలధౌమ్యులు హోతలుగా యాజ్ఞవల్క్యం
డధ్వర్యుండుగా ద్వైపాయనుండు బ్రహ్మగా సుసామం డుద్గాతగా వీరలపుత్ర
శిష్యగణంబులు క్రమంబున మైత్రావరుణుండును నచ్ఛావాకుండును గ్రావస్తు
తుండును బ్రతిప్రస్థాతయు నేష్టయు ననేతయు బ్రాహ్మణాచ్ఛంసియు నాగ్నీ

---

1 యథార్హసంకల్పిత.

ధ్రుండును బోతయుఁ బ్రస్తోతయుఁ బ్రతిహర్తయు సుబ్రహ్మణ్యుండునుంగా
నారదాదిబ్రహ్మర్షులు సదస్యులుగా భీష్మాదిరాజర్షులు సహాయులుగా సర్వ
క్రియాసమగ్రం బయి షడంగసమృద్ధం బయి సంపూర్ణదక్షిణాసనాథం బయి
సకలధనధాన్యసమన్వితం బయి జగన్నాథరక్షితం బయి సకలజనానందకరం
బయి రాజసూయం బతిరమణీయం బయిన. 293

సీ. అమ్మహామఖమునం దగ్ని ముఖంబున విపులమంత్రాహుతివితతిఁజేసి
సకలదేవతలును సంపూర్ణదక్షిణా దానోత్సవంబులు ధరణిసురులు
సముచితసత్కారశతసహస్రంబుల నఖిలరాజన్యులు నభిమతాన్న
దానంబుఁబెంపున ధరణీజనంబులుఁ దద్దయుఁ దృప్తు లై ధర్మచరితు

ఆ. ననఘు ధర్మతనయు ననుజసమన్వితు, సంస్తుతించి రధికసమ్మదమున
నని కురుప్రభునకు నట్లు వైశంపాయ,నోక్త మైనకథ రసోత్కటముగ. 294

క. భూరిగుణరత్నభూషణ, నారాయణమూర్తి రాజనారాయణ కం
ఠీరవవిక్రమ శారద, నీరదనీహార[1]హారనిభశుభకీర్తి. 295

*అంబురుహావృత్తము.—

రాజకులోత్తమ రాజమనోహర రాజసూరిసభాంతర
భ్రాజితసద్గుణ పార్థివశేఖర పార్థసన్నిభ బాంధవాం
భోజవనద్యుమణీ మణికాంచనపుంజభూషితభూమరు
ద్రాజసమాజ పరాక్రమరాఘవ రాజరాజనరేశ్వరా. 296

గద్యము. ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతంబు
నందు సభాపర్వంబున ధర్మరాజునకు సభాప్రాప్తియుఁ గింకరదర్శనంబును
నారదువలన లోకపాలురసభాశ్రవణంబు రాజసూయమహాధ్వరారంభంబును
జరాసంధవధయు గిరివ్రజనిరుద్ధు లయినరాజులం గృష్ణుండు విడిపించుటయు
దిగ్విజయంబును రాజసూయంబు నన్నది ప్రథమాశ్వాసము.

---

1 హీర. * కొన్నిప్రతులలో నిది మానినీలక్షణలక్షితము.

శ్రీ

గణేశ శారదాగురుభ్యో నమః.

శ్రీమదాంధ్రమహాభారతము

సభాపర్వము - ద్వితీయాశ్వాసము.



రమణీప్రియ ధర్మవి
శారద వీరావతార సౌజన్యగుణా
ధార భువనైకసుందర
వీరశ్రీరమ్య బుధవివేకనిధానా. 1

ధర్మజుండు కృష్ణున కర్ఘ్యం బిచ్చుట.

వ. అక్కథకుండు శౌనకాదిమహామునులకుం జెప్పె నట్లు రాజసూయమహోత్స
వంబునొప్పును ధర్మరాజుధర్మనిత్యతయును స్తుతియించి నారదుం డాసదంబున
సకలరాజసమూహంబును రాజలోకంబులో మనుష్యసామాన్యుం డయియున్న
జగన్నాన్యు జనార్దనుం జూచి తొల్లి బ్రహ్మాదిసురగణప్రార్థితుం డయి యఖిల
మహీభారావతరణార్థంబు నారాయణుండు యదువంశంబున నుదయించు
టయు నయ్యాయక్షత్రియకులంబుల సురదైత్యదానవయక్షరాక్షసగంధర్వాదుల
యంశావతారంబులుం దలంచి భవిష్యద్భారతరణంబునకు సంహృష్టహృదయుం
డయి యుండునంత. 2

క. శాంతనవుఁడు భీష్ముండు ప్ర,శాంతుఁడు దక్షితువు సూచి సంతుష్టుం డై
యంతకతనూజునకు ధృతి,మంతున కత్యంతధర్మమతి కిట్లనియెన్. 3

మత్తకోకిలము. స్నాతకుండును ఋత్విజుండును సద్గురుండు[1]ను నిష్ణుఁడున్
భూతలేశుఁడు [2]సంయుజుండును బూజనీయులు వీరిలోఁ
బ్రీతి నెవ్వఁడు సద్గుణంబులఁ బెద్ద యట్టిమహాత్ము వి
ఖ్యాతుఁ బూజితుఁ జేయు మొక్కనిఁ గౌరవాన్వయవర్ధనా. 4

వ అనిన నట్టివాఁ డెవ్వండు నా కెఱింగింపు మనిన ధర్మరాజునకు భీష్ముం డిట్లనియె. 5

---

1 ను పుణ్యుఁడున్; నభిష్టుఁడున్; సహిష్ణుఁడున్. 2 సంయమీంద్రుఁడు; సంయ (తుం) ముండును.

సీ. రోదసీకుహరంబు రుచిరాంశుతతిఁజేసి యర్కుండు వెలిఁగించునట్లు లమృత
సందోహనిష్యందచంద్రికఁజేసి శీతాంశుఁ డానందించునట్లు సకల
జనులకుఁ దనదైనసదమలద్యుతిఁజేసి తనరంగఁ దేజంబుఁ దనుపుఁ దాన
చేయుచు నున్నసత్సేవ్యుండు పుండరీకాక్షుండు గృష్ణుఁ డనాదినిధనుఁ
ఆ. డబ్జనాభుఁ డుండ నర్ఘ్యంబునకు నిందు, నర్హ్యా లొరులు గలరె యజ్ఞపురుషు
నఖిలలోకపూజ్యు నచ్యుతుఁ బూజింపు, మధిప యదియ చూవె యజ్ఞఫలము. 6

వ. *అనిన భీష్మవచనంబున నప్పుడు సహదేవోపనీతం బయినయర్ఘ్యం బర్హ్యణీయుం డయినవాసుదేవునకు శాస్త్రదృష్టవిధానంబున ధర్మతనయుం డిచ్చిన దానిం జూచి సహింపక శిశుపాలుం డుపాలంభనపరుం డయి యధోక్షజు నాక్షేపించుచు ధర్మరాజున కిట్లనియె. 7

శిశుపాలుండు ధర్మరాజు నాక్షేపించుట.

మ. అవనీనాథు లనేకు లుండఁగ విశిష్టారాధ్యు లార్యుల్ మహీ
దివిజుల్ పూజ్యులు పల్వ రుండఁగ ధరిత్రీనాథ గాంగేయుదు
ర్వ్యవసాయంబునఁ గృష్ణు గష్టచరితున్ వార్ష్ణేయుఁ బూజించి నీ
యవివేకం బెఱిఁగించి తిందఱకు దాశార్హుండు పూజార్హుఁడే 8

చ. కడుకొని ధర్మతత్త్వ మెఱుఁగంగ నశక్యము ధర్మబాహ్యు ని
న్నొడఁబడ నిష్టుఁ డై కఱపి యుత్తము లుండఁగ వాసుదేవుఁ డ
జ్ఞడునకుఁ బూజ యి మ్మని విచారవిదూరుఁడు భీష్ముఁ డెంతయున్
వెడఁగుఁదనంబునం [2]బనిచె వృద్ధులబుద్ధులు సంచలింపవే. 9

చ. ఇతనికిఁ గూర్తు రేని ధన మిత్తు రభీష్టము లైనకార్యముల్
మతి నొనరింతు రిష్టుఁ డని మంతురుగాక మహత్తు లైనభూ

---

* అనుచు ధర్మతనయుంజూచి యీభూతేశ్వరుండు తొల్లి యజ్ఞవరాహమూర్తి హిరణ్యాక్షు వధియించి దంష్ట్రాగ్రంబున ధాత్రీతలం బెత్తె నరసింహరూపంబున నాదిదైత్య హిరణ్యకశిపు కర నఖంబుల ప్రచ్ఛ ప్రహ్లాదుం గాచె. ఆదితికిం గశ్యపునకు వామనుండై జన్మించి త్రివిక్రముండై బలీంద్రు బంధించె. భృగువంశంబునఁ బరశురాముం డని జన్మించి కార్తవీర్యుం డాదిగాఁగల సకలక్షత్రకులంబు నిరవశేషత్రంబుగాఁ జేసె. రవికులంబున దశరథుం డనురాజునకు శ్రీరామభద్రుం డై యవతరించి రావణకుంభకర్ణాదిరాక్షసవీరుల సంహరించి యిప్పుడు బ్రహ్మాదిసురమునిగణ ప్రార్థితుం డై భూభారనివారణంబు సేయ యదువంశంబున నుద్భవించి జన్మించినది యాదిగా నొనరించిన దివ్యలీలలు జెప్ప మహాద్భుతంబులు విశుద్ధ పూతనాప్రాణంబులు గొనియె శకటంబు విఱుగఁ దన్నె మద్దుల నున్మూలించె గోవృషంబులఁ గూల్చె గోవర్ధనశైలం బెత్తి గోవులం గాచె కేశిదనుజుం గీటడఁగించె కంసప్రాణాపహారుం డై దుష్టనిగ్రహశిష్టపరిపాలనపరుం డైనయాదినారాయణుండీకృష్ణు డయ్యర్ఘ్యం బున కర్హుండనిన. 1 చార్యు (ర్యు). 2 బలికె.

పతులయు విప్రముఖ్యులసభ విధిదృష్టవిశిష్టపూజనా
[1]యతికి ననర్హా నర్హుఁ డని యచ్యుతు నర్చితుఁ జేయఁ బాడియే. 10

సీ. ఈతని వృద్ధని యెఱిఁగి పూజించితే వసుదేవుఁ డుండఁగ వసుమతీశ
ఋత్విజుం డని విచారించి పూజించితే ద్వైపాయనుం డుండ ధర్మసూ
యాచార్యుఁడనినయమునఁబూజించితేకృతమతుల్ ద్రోణుండుఁగృపుఁడునుండ
భూనాథుఁ డనియెడుబుద్ధిఁ బూజించితే యాదవుల్ రాజులే యవనిమీఁదఁ
ఆ బూజనీయు లైనపురుషులలోపల, నెవ్వఁ డయ్యెఁ గృష్ణుఁ డిట్టు లేల
పూజ్యు లయినవారిఁ బూజింప నొల్లక, భీష్ము[2]పనుపుఁజేసి బేల వయితి. 11

చ. పురుషవిశేషవిత్తముఁడు పూజ్యుఁడు రాజులలోన నీయుధి
ష్ఠిరుఁ డని నీగుణాళి ప్రకటించి మనంబుల[3]లోన ధారుణీ
శ్వరులు భవన్ముఖంబునకు వచ్చిన నిందఱు కివ్విధంబునం
బరఁగ నవజ్ఞ సేయు టిది పాడియె [4]ధర్మువె ధర్మనందనా. 12

క. నీ వెఱుఁగక యిచ్చిన నిది, నావిషయమె యని మనంబునం దలఁపక ల
జ్జావిరహితుఁ డయి యర్ఘ్యము, గోవిందుఁడు గొనియెఁ దనకుఁ గొనుటుచితంబే. 13

క. చనఁ బేడికి దారక్రియ,యును జెవిటికి మధురగీతియును జీకున క
త్యనుపమసురూపదర్శన,మును జేయుటఁ బోలుఁ గృష్ణుఁ బూజించు టిలన్. 14

ఉ. ఈయవనీశ్వరప్రవరు లిందఱు నిన్ను నగంగ [5]నిట్లుగాఁ
జేయుదె ధర్మరా జనువిశేషసమాఖ్య నిరర్థకంబుగా
[6]ధీయుత యంచు ధర్మజ నదీసుత కృష్ణుల నెగ్గులాడుచుం
బోయె సదంబు వెల్వడి సపుత్రబలుం డయి చైద్యుఁ డల్కతోన్. 15

వ. ఆశిశుపాలుపిఱుందన చని ధర్మనందనుండు వానిం బ్రియవచనంబుల ననునయిం
చుచు ని ట్లనియె. 16

క. భూరిగుణోన్నతు లనఁ దగు,వారికి ధీరులకు ధరణివల్లభులకు వా
క్పారుష్యము చన్నె మహా,దారుణ మది విషముకంటె దహనముకంటెన్. 17

ఉ. ఆదిజుఁ డైనబ్రహ్మయుదయంబున కాస్పద మైనవాఁడు వే
దాదిసమస్తవాఙ్మయములందుఁ బ్రశంసితుఁ డైనవాఁడు లో
కాది త్రిలోకపూజ్యుఁ డని యాత్మ నెఱింగి పితామహుండు దా
మోదరుఁ జెప్పెఁ బూజ్యుఁ డని యుక్తమ కా కిది యేమి దోసమే. 18

క. పరమార్థప్రతిభఁ దమో,హరు నచ్యుతు భీష్ముఁ డెఱిఁగిన ట్లెఱుఁగఁగ నీ
కరిది శిశుపాల పెద్దల,చరితం బల్పులకు నెఱుఁగ శక్యమె యెందున్. 19

క. గురుఁ డని సమస్తలోకో, త్తరుఁ డని నీకంటె వృద్ధతములైన నరే
శ్వరు లచ్యుతునర్చన నెడఁ, గర మభినందింప నీకుఁ గా దనఁ దగునే. 20

---

1 యతవిధి కీతఁ డర్హుఁ. 2 పలుకుఁ. 3 నమ్మి. 4 నీ కిటు. 5 నిట్లొగిఁ. 6 నీయెడ నంచు.

వ. అని యాశిశుపాలుం బట్టువఱుచు చున్నంత ధర్మరాజునకు భీష్ముం డి ట్లనియె. 21

ఉ. పాలితదుర్ణయుండు శిశుపాలుఁడు బాలుఁడు వీని నేల భూ ?
పాలక నీకుఁ బట్టువఱుపఁ మఱి ధర్మ వెఱుంగ వీనికిం
బోలునె రాగకోపపరిభూతమనస్కున కల్పరాజ్యల
క్ష్మీలలనాంధబుద్ధి కనిమి త్తమహత్పరివాదశీలికిన్. 22

వ అని ధర్మరాజును వారించి శిశుపాలుం జూచి భీష్ముం డి ట్లనియె. 23

చ. అవినయబుద్ధి వై హరికి నర్ఘ్య మయోగ్యమ యంటి నీవు మూ
ర్ఖవు శిశుపాల యింకఁ బలుకఁ వలసెఁ సభలోన నున్న యీ
యవనిపు లెల్ల నాతనిదయం బరిముక్తులు వానిచేత నా
హవజితులుం దదీయశరణార్థులుఁ గా కొరు లయ్య చెప్పుమా. 24

తే. ఉత్తమజ్ఞానవృద్ధు నానుండె నేని, బాలుఁ డయ్యును బూజ్యుండు బ్రాహ్మణుండు
క్షత్త్రియుఁడుపూజ్యుఁడమితవిక్రమసమృద్ధి, నుర్వీపతులలోనధికుఁడై యుండెనేని.

క. ఈ రెండు కారణముల ము, రారాతియ యర్ఘ్యమునకు నర్హుఁడు జగదా
ధారుండు మాక కాదు స, దారాధ్యుఁడు విష్టపత్రయావాసులకున్. 26

క. వృద్ధు లొకలక్ష యున్నను, బుద్ధియె యొవ్వరికి వారిఁ బూజింపంగా
నిద్ధరణీశులలో గుణ, వృద్ధని పూజించితిమి త్రివిక్రము భక్తిన్. 27

క. పూజితుల తృప్తు లగుదురు, భూజను లొరు లచ్యుతుండు పూజితుఁ డగుడుం
దేజమున జగత్త్రితయముఁ, బూజిత మయి తృప్తిఁ బొందుఁ బుణ్యసమృద్ధిన్. 28

సీ బుద్ధియు మనమును బురుషుండు నవ్యక్త మగుచున్న ప్రకృతియు నంబరంబు
ధరణియుఁదరణియు దహనుండుఁ జంద్రుండు గాడ్పును దిక్కులుఁ గాలములును
దాన యై జంగమస్థావరాత్మక మైన సకలభూతప్రపంచంబు నెల్లఁ
దనదివ్యశక్తిమైఁ దాల్చినసర్వాత్ము సర్వభూతేశ్వరు సర్వవంద్యు

ఆ. నధికయోగనిష్ఠితాత్మకు లగుమహా, యోగివరులు తత్త్వయుక్తిఁ జేసి
యెఱిఁగినట్లు నీకు నెఱుఁగంగఁ బోలునే, యనుచు భీష్ముఁ [1]డన్న యవసరమున. 29

చ. ఎడపక యర్ఘ్య మచ్యుతున కిచ్చితి మిచ్చిన దీని[2]కిం దొడం
బడ మని దుర్జనత్వమునఁ బల్కెడువీరులమస్తకంబుపై
✓ నిడియెద నంచు దాఁ జరణ మెత్తె సభక సహదేవుఁ డట్టిచో
నుడిగి సభాసదుల్ వలుక కుండిరి తద్దయు భీతచిత్తు లై. 30

చ. చెలువుగఁ బుష్పవృష్టి గురిసెఁ సహదేవుపయిఁ దివంబునఁ
వెలయఁగ సాధువాదములు వించె సభాసదు లెల్ల విస్మయా
కులితమనస్కు లై రి తనకుంచెయుఁ గృష్ణమృగాజినంబునుం
బలుమఱు వీచుచుం గలహబంధుఁడు నారదుఁ డాడె వేడుకన్. 31

---

1 డున్న. 2 కే మొడం. 3 వెఱఁ.

వ అంత శిశుపాలుసేనాపతి సునీథుం డనువాఁ డతిరోషపరుషవచనుం డగుచు
[1]స్వపక్షక్షత్త్రియులనెల్ల నొక్కఁతం జేర్చికొని శిశుపాలుననుమతంబున యుద్ధ
సన్నద్ధుం డయి యున్న సమయంబున. 32

చ. రయవిచలత్తురంగమతరంగములఁ మదనాగనక్రసం
చయముల సంచలచ్చటులసైనికమత్స్యములఁ భయంకరం
బయి యదు వృష్ణి భోజ కుకు రాంధక[2]వాహినియుం గలంగె ని
ర్ధయతరరోషమారుతనితాంతసమీరిత మై క్షణంబునన్. 33

వ. అట్టిసకలక్షత్త్రియక్షోభంబు సూచి భయసంభ్రమాక్రాంతహృదయుం డయి
ధర్మరాజు భీష్మున కిట్లనియె. 34

తరలము. ధరణిలోఁ గలరాజులెల్లను దారుణక్షయకాలసా
గరములట్లు గలంగి రిప్పు మఖప్రయోగము విఘ్నముం
బొరయ కుండఁ బ్రజాపకారము పుట్ట కుండఁగ నీవు చె
చ్చెరఁ బితామహ వీరి కిచ్చటఁ జిత్తశాంతి యొనర్పవే. 35

వ. అనిన ధర్మరాజునకు భీష్ముం డిట్లనియె. 36

క. నీయజ్ఞమునకు విఘ్నము, నేయఁగ నోపుదురె యొరులు జితదైత్యుఁడు నా
రాయణుఁడు యజ్ఞపురుషుఁ డ, జేయపరాక్రముఁడు దీనిఁ జేకొని కావన్. 37

సీ. చైద్యునకై పూని సన్నద్ధు లై యున్న యీరాజు లిందఱు నీక్షణంబ
హరి యల్గి చూచుడు నంతకక్షయమున కరిగెడువార ఘోరాహవమున
దమఘోషనందనుదర్పంబు నిప్పుడ యడఁగెడుఁ గడుఁబెక్కులయ్యెఁ గుక్క
లిభకుంభదళనమహిష్ఠనిష్ఠురనఖ[4]ముఖుఁ డగుహరిమీఁద మొఱఁగి యేమి

ఆ. సేయ నోపుఁ గృష్ణు సింహపరాక్రము, నెఱుఁగ కున్న వారె యొల్లవారు
ననినభీష్మపలుకు లవి కర్ణశూలంబు, లయినఁ జేదినాథుఁ డాగ్రహించి. 38

ఉ. ఇమ్ముడివెట్టి వీనిఁ బరమేశ్వరుఁగాఁ గొనియాడె ధర్మత
త్త్వమ్ములు పాండవేయులును దానును గాని యెఱుంగ [5]రట్టి సా
మమ్మున నెల్లవారి నవమాన్యులఁ జేసె నమాన్యుఁ డంచు గూ
ఢమ్మున భీష్ముఁ జూచి బలగర్వితుఁ డిట్లని పల్కె నల్కతోన్. 39

ఉ. నెట్టన ధర్మనందనుఁడు ని న్నవలంబము సేసి యోడతోఁ
గట్టిన[6]యోడవోలె గతగౌరవుఁ డై కడుఁ దూలెఁ గృష్ణుఁ జే
పట్టి బిభీషికల్ ధరణిపాలుర కిప్పుడు సూపి తెందు నీ
యట్టిదురాత్ములుం గలరె యంతయధీరులె ధారణీపతుల్. 40

---

1 నసేకబలంబులతో స్వపక్ష...నొక్కచెంతం... (నొక్కంతజేసికొని) 2 వారిధియుం... సనూకుల మై. 3 (విరోధము; పరాధము)...(జేయు) గావు...యొనర్చుక. 4 ముఖమగు. 5 రంచు. 6 (వేలి) పీలివోలె...పట్టితి భీష్మ యీధరణిపాలుర కెల్లను జేసి తెగ్గు.

సీ. పూతనాఘాతంబుఁ జేతనేతర మైన శకటంబు ద్రోపును జరణనిహతి
వీఁకతోఁ గడుఁ [1]బూచు మ్రాఁకులవిఱుపును వల్మీకమాత్రపర్వతము నెత్తి
కొని లావు గలఁడు వీఁ డన నేడుదివసంబు లునికియు వృషవధయును ననంగఁ
[2]బమ్మినకృష్ణబీరమ్ములు వొగడుచు నున్న నీనాలుక యొక్కఁ డయ్యె
ఆ. ప్రయ్యవలయు నూఱు ప్రయ్యలుగాఁగ న,ట్లయినఁ గాని చాల వతనిఁ బొగడ
నెల్లదాని నేనయెఱుఁగఁ[3]దు నెందు వాఁ, డర్ఘ్యదానయోగ్యుఁడయ్యెఁ జెపుమ.

వ. స్త్రీలను గో బ్రాహ్మణులం గూడు వెట్టువారిని విశ్వసించినవారిని వధియించుట మహాపాతకంబని[4] పెద్దలు సెప్పుదు రట్టివానియందు గోవిందుండు స్త్రీవధయును గోవధయునుం జేసె నీవునుం గడు ధర్మ వెఱింగినవాఁడ వయి వీని కర్ఘ్యం బిప్పించి తదియునుంగాక యన్యకామయయినయంబ యనుకన్యక నపహరించి నీవు దెచ్చిన నెఱింగి నీతమ్ముండు విచిత్రవీర్యుండు ధర్మ వెఱిఁగినవాఁడై దాని విడిచి పుచ్చె.

క. జననిందిత మయి నీయం, దనపత్యత యనునధర్మ మది యుండఁగ [5]ధ
ర్మనివృత్తచరిత్రక నీ, యనుశాసన మెట్లు నమ్మ నగు జనములకున్. 43

వ. తొల్లి సముద్రతీరంబున నుండి యొక్కవృద్ధహంస ధర్మాధర్మంబులు సెప్పుచు ధర్మమార్గంబున వర్తిల్లు చుండుఁ డని పక్షుల నెల్ల శిక్షించుచుఁ బ్రాణిహింస సేయక తపోవృత్తి నున్నదానికి [6]సముద్రజలచరంబు లయినపక్షులు రుచ్యంబు లగుభక్ష్యంబులు దెచ్చిపెట్టుచుం దన్నమీపంబునం దమతమయండంబులనెల్ల నిక్షేపించి భక్షణార్థం బొక్కనాఁ డతిదూరం బరిగిన నిటయాహంసయు నయ్యండంబుల భక్షించిన దానినొక్కపక్షి గని యాపక్షుల కెల్లం జెప్పిన నవి దద్దయు దుఃఖించి యాయంచను వధియించెం గావున నట్ల నీవు సధర్మప్రవృత్తుండ వై ధర్మశిక్ష సేయుచుఁ గౌరవుల కాపద యాపాదించు చున్న వాఁడవు. 44

క. విదితముగ నధికబలసం,పద నోర్చె నుపేంద్రుఁ డవనిపాలుర నంచుఁ
మదిఁ బొగడితి నాయెఱుఁగని, యదియె జనార్దనుబలంబు నత్యున్నతియున్. 45

క. సకలక్షత్రభయంకరు, నకు బార్హద్రథికి ననిమొనఁ మార్కొన నో
పక వలియం బౌఁడె యీ,మకుందుఁడు భయాతిరేకమునఁ బడిమాఱుల్. 46

వ. అమ్మహాసత్త్వ జరాసంధుం బరమబ్రహ్మణ్య బ్రాహ్మణవేషంబున భీమార్జునులం దోడుసేసికొని వధియించె నవి యెల్లం ద్రివిక్రమపరాక్రమంబులుగా నశ్రాంత వచసుండ వయి. 47

ఆ. బూతు వొగడినట్లు వొగడెదు పొగడంగ, వలయునేని [7]సుగుణవంతులయిన

---

1 బొల్చు. 2 బంచిన...రంబులు. 3 నంను వీఁ...డగుఁ జెఁ. 4 విందు...గోవిం; పెద్ద...రంటి యందు. 5 ని, న్నును ధర్మచరితుఁ డని నీ. 6 సమగ్రంబుగ జలచరాదులైన పక్షులు...నీవును ధర్మశిక్షసేయఁ చు ధర్మప్రవృత్తు లైనకౌరవులకెల్ల నాపద. 7 శౌర్యవంతు... ప్రొద్దు వోవ.

కర్ణశల్యా లాదిగాఁ గలవీరులఁ, బొగడు చుండ రాదె ప్రొద్దు వోక. 48

ఆ. అన్యకీర్తనంబు నన్యనిందయుఁ దన్నుఁ, బరఁగఁ బొగడికోలుఁ [1]బ్రచ్చికోలు
నాపగాతనూజ యార్యవృత్తములు గా, వనిరి వీని [2]నాద్య లయినమునులు 49

వ. అని [3]రూక్షోష్ణవచనంబుల నాక్షేపించు చున్న శిశుపాలుం జూచి సహింపనోపక
భీమసేనుం డతిరౌద్రాకారంబున నలిగిన. 50

చ. ప్రకటితకోపవేగమునఁ బద్మదళాయతనేత్రముల్ భయం
కరతరలీల దాల్చె నరుణద్యుతి నుద్యత మై [4]త్రిశాఖ మై
భ్రుకుటి లలాటదేశమునఁ బొల్చెఁ ద్రికూటతటి త్రిమార్గగా
నుకృతిఁ బ్రభంజనప్రియతనూజున కంతకమూర్తి కచ్చటన్. 51

భీమునకు భీష్ముండు శిశుపాలుని వృత్తాంతంబు సెప్పుట.

వ. ఇట్లు నిఖిలక్షత్రియత్రాసజననంబుగా నలిగి దంతసందష్టదారుణముఖుండై శిశు
పాలనిర్మూలనాభీలసంరంభంబున నున్న భీమసేను వారించి భీష్ముం డి ట్లని చెప్పె
నిద్దురాత్ముండు తొల్లి చేదివంశంబున దమఘోషుం డనువానికి సాత్వతికిం
జతుర్భుజలలాటనేత్రంబులతో నుదయించి రాసభరవంబున నేడ్చుచున్నం
జూచి తల్లిదండ్రులు భయవిస్మయాధీనమనస్కా లయి యున్న వారికి నొక్క-
యశరీరభూతం బి ట్లనియె. 52

ఆ. వీని నొరులు చంపఁగా నోప రెవ్వరు, నెవ్వరేని వీని నెత్తికొనుడు
మిగిలి యున్న బాహాయుగళంబుఁ గన్నను, నడఁగు వీని కతఁడ యంతకుండు.

వ. అనిన నయ్యశరీరివచనంబులు విని వార లాశ్చర్యమానసు లయి యాకుమారుం
జూడ వచ్చినవారిచేతి కెల్ల నెత్తికొన నిచ్చుచున్నంత. 54

చ అతివికృతస్వరూపధరుఁ డైనకుమారకుఁ బ్రీతితోడ సా
త్వతిఁ దనమేనయత్తను ముదంబునఁ జూడఁగఁ గోరి యద్భుత
[5]ప్రతిభులు రామకేశవులు పన్నగ నేగిరి చేదిధారుణీ
పతిపురి కొక్కనాఁ డఖిలబాంధవ మంత్రి సుహృత్సమేతు లై. 55

వ. ఇట్లు వచ్చినరామకేశవులం బ్రియసత్కారంబులఁ బూజించి సాత్వతియు నబ్బాలు
బలదేవుచేతికి నెత్తికొన నిచ్చి తదనంతరంబ నారాయణుచేతికి నిచ్చిన. 56

క అక్కొడుకు నబ్జనాభుం, డక్కజముగ నెత్తికొనుడు నందఱుఁ జూడ
గ్రక్కున నొక్కట నడఁగెను, మిక్కిలిచేతులును వానిమిక్కిలికన్నున్. 57

వ దానిం జూచి సాత్వతి యద్భుతచిత్త యై యశరీరిపలుకు లప్పుడు దలంచి తన
పుత్రునకు మురవైరివలన మరణం బగుట యెఱింగి యతని కి ట్లనియె. 58

---

1 బ్రబ్బి. 2 నార్య్య. 3 రూక్షోష్ణపరుషవచనంబుల. 4 త్రిరేఖమై.....త్రికూటతటి. 5 ప్రతిమలు.

క. కుపథప్రవృత్తుఁ డయి వీఁ, డపనయమున నీ కనిష్టుఁ డయినను గరుణా
నిపుణుఁడ వై నీమఱఁదికి, నపరాధశతంబు సైఁపు మయ్య యుపేంద్రా. 59

వ. అని వీనితల్లి తొల్లి జగద్వల్లభుం డైనజనార్దనుం బ్రార్థించి తత్ప్రసాదంబున వరంబు వడయుటంజేసి శతాపరాధంబులు నిండునంతకు వీఁ డన్యులచేత నప్రతిహతుండు కృష్ణునిచేత నిహతుం డగు నది కారణంబుగా. 60

చ. ఇతనికి నిట్లు న న్నుఁ బిక యొగ్గులు వల్కఁగఁ బోలేఁ గాక యు
ద్ధతమతి నన్యు లీతనివిధంబునఁ బల్క మదీయచాపని
ర్ధతచటులోగ్రమార్గణనికాయపయోధి మునుంగ కిట్లు ద
ర్పితు లయి పోవ నేర్తురె గభీరపరాక్రమ మారుతాత్మజా. 61

వ. అని పలుకు చున్నభీష్మభీముల నతిక్రమించి శిశుపాలుండు జనార్దనున కభిముఖుం డయి యి ట్లనియె. 62

మ. అవమాన్యుఁ సభలోన మాన్యుఁ డని సౌహార్దంబునం గౌరవ
స్థవిరప్రేరణ నిన్నుఁ బొండుతనయుల్ తప్పంగఁ బూజించి [1]ర
య్యవివేకాస్పదు లైనపాండవులు మోహాంధుండు భీష్ముండుఁ గే
శవ నీవుం గడఁగుండు నాకు నెదురై సంగ్రామరంగంబునన్. 63

వ. అని శిశుపాలుండు గర్వించి పలికిన విని చక్రధరుం డఖిలరాజచక్రంబు వినఁ ని ట్లనియె. 64

సీ. ప్రాగ్జ్యోతిషంబున భగదత్తుపయి నేము వోయిన నీతఁ డన్యాయవృత్తి
నిట బాలవృద్ధుల కెల్ల భయంబుగా ద్వారకాపురిఁ గాల్చె వీరులైన
భోజరాజన్యు[2]లు పొలఁతులతోడ రైవతకాద్రిఁ గ్రీడాభిరతిఁ బ్రమత్తు
లయి యున్నవార ల నయముఁ డై వధియించె దేవాభుఁ డగువసుదేవుచేయు

ఆ. నశ్వమేధమునకు నభ్యర్చితం బైన, హయము నపహరించి యజ్ఞమునకు
విఘ్న మాచరించె వీఁ డతిపాపుఁ డై, బభ్రుభార్యఁ దనకు భార్యఁ జేసె. 65

వ. మఱియు వాగ్విషయంబు లయినయపకారంబు లనేకంబులు నేసె మాయత్త సాత్వతి నన్నుం బ్రార్థించుటంజేసి యిద్దురాత్ముండు నేసిన యపరాధశతంబు సహించితి నిప్పుడు మీ రిందఱు నెఱుంగ నాయం దకారణవ్యతిక్రమం బుపక్రమించి యత్యంతశత్రుం డయ్యె ననిన విని శిశుపాలుం డతిపరుషవచనుం డగుచుఁ బురుషోత్తమున కి ట్లనియె. 66

క. నీకూర్మి యు నీయలుకయు, నా కవి యేమిటికి దుర్గుణప్రియ మొదలన్
నా కిచ్చినయక్కన్యకఁ, జేకొని నీ కిట్లు వలుక సిగ్గును లేదే 67

---

1 తా, రవివేకాస్పదులైరి... నెదురే. 2 లఁ బొలఁతులతోన...నదయుఁ డై.

చక్రాయుధముచే శిశుపాలుఁడు చచ్చుట.

చ. అని శిశుపాలుఁ [1]డొండొకట నప్రియముల్ హరిఁ బల్కుచున్న చో
ననలశిఖాలి దూల దనుజాంతకచక్రము రాజచక్ర మె
ల్లను భయ మంద మూర్ధవికలంబుగ నప్పుడు నేనెఁ జేదినం
దనుతనువుఁ బృహద్రుధిరధారలు బో రన మ్రోఁది కొల్కుఁగాన్. 68

ఉ. ప్రల్లద మేది యిట్లు శిశుపాలుఁడు వజ్రహతాద్రితుల్యుఁ డై
త్రెళ్లుడు వానిదైన పృథుదేహము వెల్వడి తేజ మంబరం
బెల్ల వెలుంగ వచ్చి పరమేశ్వరుదేహము సొచ్చె విస్మయో
త్ఫుల్లవిశాలనేత్ర లయి భూపతు లెల్లను జూచుచుండఁగాన్. 69

క. ఘనజాలము లేకయుఁ బెలు,చన పిడుగులతోడివృష్టి చైద్యనిపాతం
బునఁ గురిసె సముద్రమహా,ద్రినికాయముతో ధరిత్రి దిర్దిరఁ దిరిగెన్. 70

క. జయజయనినాదమున న,వ్యయు నంబుజనాభు భువనవంద్యు నుపేంద్రుం
బ్రియమునఁ బొగడుజనంబుల, దయినమహాధ్వనియుఁ జెలఁగె నతితుములంబై.

వ. అంత ననంతశయనుండు శిశుపాలు సంస్కరింపం బంచి వానికొడుకుం జేది
రాజ్యంబున కభిషిక్తుం జేసె నట్లు ప్రశాంతవిఘ్నుం బయి సుఖారంభం బయి
ప్రభూతభక్ష్యాన్నధనదానసనాథం బయి జగన్నాథరక్షితం బయి రాజసూయ
మహాధ్వరంబు సమాప్తసంప్రయోగం బయిన. * 72

ఉ. దేవగురుద్విజప్రకరతృప్తికరుఁ వరరాజసూయయ
జ్ఞావభృథాభిషేకవిమలాంగు విశుద్ధయశోనిధిఁ జగ
త్పావను ధర్మనందను సభాస్థితుఁ జూచి ముదంబు చెంది రిం
ద్రావరజాదిమిత్ర [2]లసహత్వముఁ బొందిరి థార్తరాష్ట్రులున్. 73

వ. ఇట్లు మహావిభూతితో నున్న ధర్మరాజునొద్దకు వచ్చి నానాదేశాగతు లయిన
రాజు లిట్లనిరి. 74

---

1 డట్లుసభ; నెంతయును. *దీనితర్వాత అథర్వణాచార్యులు చెప్పినదిగా ఈ పద్యము కొన్ని వ్రాఁతప్రతులలోఁ గానవచ్చుచున్నది:—

'సీ తడిసిన పచ్చని తడిచూడ్కులకుఁ గొంత తొడల క్రొమ్మెఱుఁగులు తోడుసూప
కురులు వంకలు దీర్చి కురియు వార్బిందుపుల్ చనుదోయి కొకవింతసరము గాఁగ
• పొదిఁ బాసి యున్నక్రొవ్వెదఁ జక్కఁదోయుచో దోర్మూలరోచులు తొంగలింప
కజ్జలరేఖలఁ గఱఁగిన తెలిగన్ను లంభోజదళకాంతి నపహసింప
తే. రాజసూయావభృథమునఁ జెజిల్లు, ద్రుపదరాజతనూజాత విపులజఘన
తలము గనుఁగొని రాజకాంతాజనముల, మనము లాపోవమిని నర (వంగ) మనము లయ్యె.'

2 లు సమర్షముఁ.

మాలిని. జగదభినుతసామ్రాజ్యంబుతో నొప్పునీయ
త్యగణితగుణయుక్తం బైనధర్మప్రవృత్తిన్
మిగిలి వెలిఁగె నాజామీఢవంశంబు విద్వ
ద్గగనతపన సర్వక్షత్రవంశంబులందున్. 75

వ. ఏము భవదీయరాజసూయమహోత్సవదర్శనంబునను భవత్కృతసత్కారగౌర
వంబుననుం జేసి కృతార్థుల మయితిమి మామాదేశంబులకుం బోయెద మని
చెప్పి వీడ్కొని చని రప్పుడు ధర్మరాజువచనంబున భీష్మధృతరాష్ట్రుల భీమ
సేనుండు యజ్ఞసేను నర్జునుండు సపుత్రకు లయిన (కర్ణ) శల్య సుబలుల నకులుం
డును గృపద్రోణాశ్వత్థామల సహదేవుండును విరాటభగదత్తుల ధృష్టద్యు
మ్నుండును బార్వతేయు లైనరాజుల సౌభద్రద్రౌపదేయులును ననిచి రంత.

క. సతతధనదానములఁ బూ,జితు లయి తృప్తు లయి గుణవిశిష్టమహీదే
[1]వతవరులు ధర్మసుతు మా,నితగుణు దీవించి చనిరి నిజగృహములకున్. 77

వ. నారాయణుండును బౌండ్రనందనుల నందఱం గ్రమంబున వీడ్కొని ద్వార
వతికిం బోవుచుండి ధర్మరాజున కిట్లనియె. 78

తే. సకలభూతసంఘంబు పర్జన్యఁ బలికి,సమితి బహుఫలవృక్షంబు నమరు లింద్ర
ననిశమును నుపజీవించునట్లు బంధు,జనులు ని న్నుపజీవింప మనుము పేర్మి. 79

వ. మఱియు నప్రమత్తుండ వయి నిఖిలప్రజారక్షణంబు సేయు మనిన ధర్మసూనకు
ధర్మరా జిట్లనియె. 80

ఉ. నీకరుణం గరంబు రమణీయతరం బయి సర్వవిఘ్నదూ
రీకృత మై సమాప్తి నొనరెఁ ధరణీధర యిమ్ముఖంబు భూ
లోకములోన [2]నేను నృపలోకనమస్కృతి గీర్తిఁ బర్వితె
నాకులమున్ వెలింగె సుగుణంబుల కాస్పద మై పవిత్ర మై. 81

క. ద్వారవతినుండియును నిట, యూరసి యుండునది దానవాంతక లోకా
ధార సమీపస్థుండవ, దూరంబున నుండియుం జతుర్భుజ మాకున్. 82

వ. నిన్నుం బాసి నిమిషం బయిన నిర్వహింప నేర మని ధర్మరా జెట్టకేనియు గరుడ
గమనుగమనంబున కొడంబడియె నంత. 83

చ. అనిలజవాశ్వయుక్త మయి హాటకరత్నవిచిత్రతార్క్ష్యకే
తనమయి మేఘనాద మయి దారుకసారథి యైనదివ్యకాం
చనరథ మెక్కి యూఁకణమ సాత్వతకుంజరుఁ డేగె భక్తి నా
తని ననిచెఁ యుధిష్ఠిరుఁడు దమ్ములు దానును బాదచారి యై. 84

---

1 పత లందఱు ధర్మజు మా. 2 నేనును త్రిలోకనుతస్థిరకీర్తిఁ.

క. తగిలి విలోచనగోచర, మగునంతకు దృష్టి నిలిపి యట హృదయం బి
మ్ముగఁ జొనిపి యెట్టకేనియు, [1]మగిడిరి హరి ననిచి దీనమతిఁ బాండుసుతుల్. 85

పాండవసభామహిమకు దుర్యోధనుండు లజ్జితుం డగుట.

వ. అట దుర్యోధనుండు శకునియుం దానును సభావిభవంబుఁ జూచువేడుక నందుఁ
గొన్నిదినంబు లుండి యొక్కనాఁడు దానియపూర్వరమణీయతకు విస్మితుఁ
డగుచు నయ్యయిప్రదేశంబులం గ్రమ్మరువాఁడు వివృతం బైనద్వారదేశంబు
సంవృతంబుగా వగచి చొర నొల్లక సంవృతం బైనదాని వివృతంబుగా వగచి
చొరంబోయి[2]లలాటఘట్టితగృహద్వారుం డయి సమప్రదేశం బున్నతంబుగా
వగచి యొక్క సమకట్టి నీలాశ్మరశ్మిస్థగితం బైనవిమలమణిస్థలంబు జలాశయం
బుగా వగచి పరిధానం బెగఁ ద్రోచికొని స్ఫటికదీప్తిజాలపరివృతం బైనజలా
శయంబు స్థలంబుగా వగచి కట్టినపుట్టంబు దడియం జొచ్చి క్రమ్మఱిన వానిం
జూచి పాంచాలియుఁ బాండుకుమారులును నగి రంత. 86

ఆ. దాని నెఱిఁగి ధర్మతనయుండు ధృతరాష్ట్ర, [3]తనయునకు సమీరతనయుచేత
దివ్యవస్త్రములును దివ్యభూషణములు, నిచ్చి పుచ్చెఁ బ్రీతి యేర్పడంగ. 87

వ. దుర్యోధనుం డట్లు సభాప్రలంభంబునకు లజ్జితుం డయి పాండవుల వీడ్కొని
గజపురంబున కరిగి ధర్మరాజు రాజసూయంబు దన కసూయాజననం బగుటయు
సకలజనమనోనయనోత్సవం బయినతత్సభాలక్ష్మి దనమనోనయనంబుల కగ్ని
జ్వాలయుంబోలె మహాదాహంబు సేయుటయు సంతప్తుం డై నిదాఘుదాహంబున
నింకి తఱుఁగునల్పజలాశయంబునుంబోలెఁ దద్దయుం దఱిఁగి. 88

క. కందు గలపసిఁడి గాఁచినఁ, గంది వివర్ణ మయినట్లు కౌరవుకాయం
బొందఁగ వివర్ణమయి కడు, వందె మనస్తాపహవ్యవహదాహమునన్. 89

క. అవనీరాజ్యవ్యాపా,రవిహీనుం డయి సుహృద్విరంజనుఁ డై కౌ
రవపాంసనుండు పాప,వ్యవసాయమునందు బుద్ధి వదలక నిలిపెన్. 90

వ. ఇట్లు సకలసుఖోపభోగవిముఖుం డయి యెవ్వరితోడం బలుక కున్నదుర్యో
ధనుం జూచి శకుని యి ట్లనియె. 91

ఆ. ఇన్నిదినము లయ్యె నేటికి నాతోడ, నిభపురేశ పలుక విట్టు లేల
నీముఖంబు దీర్ఘనిశ్వాసధూమసం,హతులఁ జేసి కలుష మయినయదియు. 92

క. నా కెఱిఁగింపుము దీని [4]న,నేకాగ్రతఁ బొంద నేల యే నుండఁగ న
వ్యాకులభవత్ప్రతాపని,రాకృతులు ధరిత్రిలోనిరాజులు నీకున్. 93

వ. ఇంత సంతాపింప నేల యనిన నాశకునికి దుర్యోధనుం డి ట్లనియె. 94

---

1 మగడిరి. 2 తత్కవాటస్ఫటికశిలాఘటితలలాటుం డై; లలాటఘట్టితప్రతిగృహ.
3 నాత్మజునకుఁ గింకరాళిచేత (మూలమిట్లే). 4 కి, నేకాగ్రతఁ (ర్తతఁ).

దుర్యోధనుని దురాలోచనము.

ఉ. నీవును జూచి తట్టిసభనేని వినంబడ దేయుగంబులఁ
భూవలయంబులో నది యపూర్వము సర్వమనోజ్ఞ మిష్టభో
గావహ మేక్రియం బడసె నయ్య మహోత్తుఁడు దాన నేమి సం
భావితభాగ్యుఁ డయ్యెను బ్రభాకరతేజుఁడు ధర్మజుం డిలన్. 95

చ. కడుభయ మంది వానికిఁ దగఁ మఱి వైశ్యులపోలె వశ్యు లై
పుడమి నతి[1]ప్రసిద్ధు లగుభూపతు లెల్ల మహోధనావళుల్
దడయక తెచ్చి యిచ్చి [2]కరదానము సేయుటఁ బార్థివత్వ మే
ర్పడియెఁ బృథాగ్రపుత్రునకుఁ బాండవతేజము పర్వ నెల్లచోన్. 96

ఉ. యాదవుచేతిచక్రము భయంకర మై శిశుపాలమస్తక
చ్ఛేదము సేసినం గడుఁ బ్రసిద్ధులు శూరులు నైనరాజు ల
య్యాదవుముందటఁ జయజయధ్వను లిచ్చిరి గాని వానిశౌ
ర్యోదయ[3]వృత్తికట్టెదుర నోపర యెవ్వరు విక్రమింపఁగాన్. 97

చ. అతులపరాక్రమార్జితము లైనధనంబులపేర్మిఁజేసి యు
న్నత మగు చున్న పాండునరనాథతనూజులలక్ష్మినా కస
మ్మత [4]మయి సూ వెలింగె విను మాతుల మానధనాఢ్యుఁ డైనభూ
పతి సహియింప నోపునె సపత్నులవృద్ధియు నాత్మహానియున్. 98

వ. ఏమిసేయుదము పాండవులలక్ష్మి యెవ్విధంబున మన కపహరించి కొన నగు
ననిన దుర్యోధనునకు శకుని యి ట్లనియె. 99

క. దీనికి ధృతరాష్ట్రుఁ(ట్రు)ననుఁ,జ్ఞానము వడయుఁడును మనకు సమకూరు ధరి
త్రీనాథ భవదభిప్రా,యానుగుణైశ్వర్యమతిశయంబుగఁ బ్రీతిన్. 100

వ. అని యప్పుడ శకుని దుర్యోధనుం దోడ్కొ ని ధృతరాష్ట్రు(ట్రు) నొద్దకుం జని యాతని
శరీరకార్శ్యవైవర్ణ్యంబులు సెప్పిన విని యుదరిపడి ధృతరాష్ట్రు(ట్రు)ండు కొడుకు
నొడ లంటి చూచి కడు దుఃఖితుం డయి యిట్లనియె. 101

సీ. కారవైశ్వర్యంబు గౌరవంబున సమర్పిత మయ్యె నీయంద పేర్మితోడ
ననుజులు మిత్రులు ననుచరులును నీకుఁ బ్రీతుల కాని యప్రియులు లేరు
వివిధోపభోగముల్ దివిజేశునకుఁ గల యట్టుల కలవు నీ కనుభవింప
సకలభూపతులుఁ బాయక భక్తియుక్తు లై యొలసి నీ పనుపు సేయుదురు పేర్మి
ఆ. నేమిగొఱంత యయ్యె నిట్లు డయ్యను దను,చ్ఛాయ దత్తఁగి యుండ సకలధరణీ
రాజ్యభోగసుఖపరాఙ్ముఖత్వముఁ బొంద నేల నీకుఁ గురుకులేశ్వరుండ. 102

వ. అనిన విని ధృతరాష్ట్రు(ట్రు)నకు దుర్యోధనుం డి ట్లనియె. 103

---

1 ప్రతాపు. 2 రది. 3. శక్తి (కందెమర)...విక్రమంబునన్. 4 మయి తద్ధయుక్; (మగు) వృద్ధిమై...మాననిధానుఁ డైనభూ, పతికి సహింప.

క. పాండవులవిభవ మదియా,ఖండలువిభవంబుకంటెఁ గడు మిక్కిలి యై
యొండొండ పెరిఁగి దిక్కులు, నిండెఁ దదీయప్రతాపనిర్మలరుచితోన్. 104

క. సామాన్యమె యుత్తరకురు,భూములు మొదలుగ సమస్తభూములు విజయ
శ్రీమహిమను సాధించెఁ ద్రి,ధామపరాక్రముఁడు శక్రతనయుఁడు బలిమిన్ 105

తే. సఖ్యసంబంధములఁజేసి చక్రధరుఁడు, ద్రుపదుఁడును దక్కఁ దక్కినన్యపతులెల్ల
నరియుఁ బెట్టనివారు లే రఖిలజలధి, వలయితక్షోణిలోఁ బాండవులకుఁ బ్రీతి.

తే. శైలకాననద్వీపవిశాల మయిన, వసుమతీచక్ర మంతయు వారివశమ
యేను నొకఁ డనుతుఁడ నై యెట్లు దీనిఁ, జూడనోపుదుఁ బ్రాభవశూన్యనట్లు.

తే. నన్ను రత్నపరిగ్రహణంబునందుఁ, బొండవుండు నియోగించెఁ బార్థివేంద్ర
[1]సర్వరత్నాకరైకప్రశస్తరత్న,పుంజనుల కాస్పదము ధర్మపుత్రుగృహము. 108

తే. యజ్ఞదీక్షితుఁ డయినధర్మాత్మజునకు, గౌడకాంభోజపతు లనేకప్రకార
వర్ణ[2]కంబళములు శుకవర్ణవాహ,నివహములుఁ దెచ్చి యిచ్చిరి నెమ్మితోడ. 109

ఉ. సాగర[3]సారవారిరుహశౌక్తికమౌక్తికవిద్రుమద్రుమై
లాగురుచందనంబులు ప్రియంబున నిచ్చిరి తెచ్చి యున్నత
శ్రీగుణయుక్తి మైఁ బరఁగు సింహళ కేరళ చోళ పాండ్యదే
శాగతరాజపుత్రులు మహాగుణశాలి కజాతవైరికిన్. 110

ఉ. మండితసూర్యరశ్మిరుచిమన్మణిహారచయంబుతోఁ గట
స్యందిసుగంధిదానజలసంపద నొప్పెడువాని దేవకీ
నందనుఁ డిచ్చెఁ బ్రీతిఁ బదునాలుగువేలు గజంబులఁ జనా
నందనకీర్తి యైనయమనాథతనూజున కిష్ట[4]మిత్రుఁ డై. 111

క. హరియును గిరీటియును నొం,డొరుల కభీష్టములు సలుపు చుండుదు రం ద
య్యిరువురు నేకాత్ములు జన,శరణ్యు లుత్తములు నిత్యసాంగత్యమునన్. 112

వ. మఱియు నయ్యుధిష్ఠిరున కనురక్తుం డయి విరాటుండు రెండువేలు గజంబుల
నిచ్చె ద్రుపదుండు వేయి గజంబులను బదివేలు హయంబులను బదునాలుగువేలు
విలాసినీజనంబులం [5]బదివేలు దాసీగృహస్థుల నిచ్చెఁ గురు కురు రోలూక కేకయ
కాశ్మీర కాంభోజ గాంధార మద్ర ద్రవిడ మగధ మాళవ కళిం గాంగ వంగ
బంగాళ గౌడాంధ్ర కేరళ కోసలాదిమహీపతులునుం బ్రాగ్జ్యోతిషంబున భగదత్తుం

---

1 సర్వసౌభాగ్యవస్తుప్రశస్తరత్న...కాశ్రయము...నగరు. 2 కంబళ...వాహ, దంతి. 3•చారు. 4 భృత్యుఁ. 5 బదాఱువేలు దాసదాసీజనంబుల నిచ్చె మరు కురుర కులూత కేకయ... పు(గు)రుకుత్సనివాసులును...సాగరద్వీపనివాసులును నతిభక్తులై...మందర (వింధ్యాది) మలయ మత్స్య కీచక మగధ...పులింద పారద బర్బర తురుష్క శబర...కామశైల తామ్రద్వీపేక్షుక్షౌద్ర ...దివ్యౌషధంబు లనుదివ్యాయుధంబులను...రథశిబికాసననివహంబులను...వాఁడేనూఱు నిచ్చె... తుంబురుం డనుగంధర్వుండు నూఱుహయంబుల నిచ్చె.

డును మరుకచ్ఛనివాసులును జేదిపతులును నాజానేయబాహ్లికహూణపార
సీయదేశంబులం గలహయంబులం బర్వతనిభంబు లైనయిభంబులను దివ్యాం
బరాభరణభూషితంబు లయినయోషిత్సహస్రంబులను నపరిమితంబు లయిన
యజావి గో మహిషంబులను హిరణ్య రత్న రజత కంబ ళాంబరాదుల నిచ్చిరి
మఱియు మేరుమందరమధ్యకీచకవనవాసులయినగుళింద పారదబర్బర తురుష్క
కొంకణ కోంకణాధిపతులును వశగతు లై హిమశైల రామశైల కురుదేశంబు
లైనకౌసుమఖౌద్రపాత్రంబులను దివ్యౌషధంబులను నింద్రనీలేంద్రగోపపిక
చంద్రమయూరకీరవర్ణతురంగంబులను సౌవర్ణ కీటజ పట్ట జాండజశయ్యలను
నిశితదీర్ఘనిస్త్రింశంబులను మణికాంచనరచితగజదంతమయశిబికాసనంబులనునిచ్చిరి
వాసవసఖుం డయినగంధర్వపతి చిత్రరథుం డనువాఁడు ననూనఘుగంధర్వ
హయంబుల నిచ్చెఁ దుంబురుం డమగంధర్వుండు నూఱుహయంబుల నిచ్చె. 113

ఉ. భావిపురాతనాద్యతనపార్థివలక్ష్ములు పాండవేయుల
శ్రీవిభవంబుతోడ నుపమింప సమంబులు గా వశేషరా
జావళిలోన నత్యధికు లైనసపత్నులపేర్మిఁ జూచి యేఁ
జూవె సహింప నోపక కృశోండ వివర్ణుఁడ నైతి నెంతయున్. 114

ఆ. ఒక్కలక్షభూసురోత్తముల్ గుడిచిన, మొనసి తనకుఁ దాన మ్రోయు[1]శంఖ
మొక్కనిమిష మేని యుడుగక మ్రోసె న,య్యధ్వరోత్సవంబు నన్నినాళ్లు. 115

సీ. జన్నంబు చూడంగ సకలభూములనుండి వచ్చినరాజన్యవరుల నవని
సురులను వైశ్యుల శూద్రుల నాత్మీయబంధు సుహృద్వీర భట నియోగ
జనులను బేవల సాధుల నిత్యంబుఁ దాన ఁరీక్షించి తగ [2]వెతంగి
యన్నంబు దయఁ బెట్టి యందఱుఁ[3]గుడిచినఁ దనుమధ్య యర్ధరాత్రంబునపుడు

ఆ. గాని కుడువ దట్టె కమలాక్షి ద్రౌపది, యదియుఁ గాక యమ్మహాధ్వరమున
నధముఁ డయ్యుఁ గడుఁ బ్రియంబున నభ్యర్చి,తుండకాని[4]వంచితుండు లేఁడు.

క. ధరణి హరిశ్చంద్రుఁడు భా,సురయశుఁ డయి చేసె రాజసూయం బదియున్
సరి గా[5]దనియే వగతును, సురుచిరవిభవమునఁ బాండుసుతయజ్ఞముతోన్. 117

వ. అట్టి రాజసూయాధ్వరంబున నవభృథసమయంబునందు బ్రహ్మర్షి రాజర్షి లోక
పాలపరివృతుండయినమహేంద్రుండునుంబోలె నున్నధర్మతనయు నారదపారాశ
ర్యాదిమహామునిసమేతుం డయి ధౌమ్యుం డశేషతీర్థజలంబుల నభిషిక్తుం జేసిన.

సీ. అభిషిక్తుఁ డయినయయ్యమరాజసుతునకు సాత్యకి మాక్తికచ్ఛత్ర మొప్పఁ
బట్టె భీముండును బార్థుండు మణిహేమదండచామరయుగధారు లయిరి
కమలనాభుండును గవలును ద్రుపదేశపుత్త్రుండు వేర్వేఱ భూమిపతుల
మూర్ధాభిషిక్తుల మ్రొక్కించుచుండిరి దర్పంబు వెలయంగ దానిఁ జూచి

---

1 (భేరి) ఘంట. 2 నెఱింగి. 3 దనిసినఁ. 4 వారితుండు. 5 దనిరి మునీంద్రులు.

ఆ. యేను మొదలుగా మహీపతు లెల్లను, దీప్తి దఱిగి యుండఁ దివిరి మమ్ము
నగిరి కృష్ణపాండునందన ద్రౌపదీ, సాత్యకులుఁ గరంబు సంతసమున. 119

వ. మఱియు నయ్యధిష్ఠిరుండు. 120

సీ. అనఘుఁడై యెనుబదియెనిమిదివేవురు బ్రాహ్మణప్రవరుల బ్రహ్మవిదుల
వెలయంగ నల్లిండ్లు నిలిపి ప్రత్యేకంబ ముప్పండ్రు దాసుల నొప్ప నిచ్చి
ముదముతో రక్షించుఁ బదివేవు రుత్తమభూసుర లతనియగ్రాసనమునఁ
గలదౌతమయపాత్రములఁ బ్రతిదినమును గుడువను గట్టను [1]దొడువఁ బూయ

ఆ. ననుభవింపఁ గలుగు టది యేమి పురుషార్థ, మయ్య కష్టపురుషునట్లు లోరుల
పేర్మిఁ జూచుచుండ[2]ఁ బెద్దయు నే నోప, ననినఁ బతికి నిట్టు లనియె శకుని. 121

క. భానుప్రభు లగుపాండుమ,హీనాథాత్మజులలక్ష్మి యెల్లను నీకుఁ
నే నపహరించి యిత్తు ధ,రానుత మాయాదురోదరవ్యాజమునన్. 122

వ. ధర్మతనయుండు జూదంబునకుఁ బ్రియుండుగాని యందులయుక్కువం బెఱుంగం
డే నటువిద్యయం దతిదక్షుండ నాతని నశ్రమంబున నోడించి తదీయరాజ్య
విభూతి నీ కిచ్చెద వగవ కుండు మని పలికిన శకునిపలుకులకు సంతసిలి దుర్యో
ధనుండు దండ్రిపాదంబులపయిం బడి మ్రొక్కి యాశకునిమతంబున కొడంబడ
వలయు ననినఁ గొడుకునకు ధృతరాష్ట్రుం డిట్లనియె. 123

క. ధీరమతి విదురుతోడ వి,చారింతము వాఁడు నయవిశారదుఁడు కళా
పారగుఁడు దీర్ఘదర్శి య,పారహితారంభుఁ డుభయపక్షంబులకున్. 124

వ. సురపతిగురుం డైనబృహస్పతి సేసిననీతిశాస్త్రరహస్యంబులం దెవ్వరికంటె విదు
రుం డెంతయు విశారదుం డాతనిబుద్ధిబలంబునను నాపగేయుబాహుబలంబు
ననుం జేసి యీరాజ్యతంత్రంబు వర్తిల్లుచున్న యది గావున నవ్విదురానుమతం
బున నెగడుట లగ్గగు ననిన దుర్యోధనుం డిట్లనియె. 125

తే. పాండుపుత్రుల కెప్పుడుఁ బక్షపాతి, విదురుఁ డని చెప్పఁ దొల్లియు విందు దీని
నెఱిఁగి వారించుఁ గా కతఁ డేల శకుని, కైతవంబున కొడఁబడుఁ గౌరవేంద్ర.

తే. దీని కొడఁబడు మొడఁబడవేని [3]నేఁడ, యీక్షణమ సర్వభక్షుచే భక్షితుండ
నగుదుఁ దెల్ల మే నట్లైనవగపుదక్క,విదురుఁడును నీవునుండుఁడు ముదముతోడ.

క. అని కడు [4]నడలుగఁ బలికిన, విని ధృతరాష్ట్రుండు దుగిఖవివశాత్మకుఁ డ
య్యును నెద [5]నది యుచితము గా,దని వగచుచు నాత్మజునకు నాహ్లాదముగాన్.

వ. అప్పుడు వేవురు శిల్పాచార్యుల రావించి కనకరత్నఖచితస్తంభసహస్రంబులను
విచిత్రద్వారశతంబులను వివిధరత్నరుచిరప్రదేశంబులనుంజేసి రమ్యంబుగా నొ
క్కసభ నిర్మింపంబనిచి యొక్కనాఁ డేకాంతంబ విదురునకు శకునిదుర్యోధనుల

1 ముడువఁ దొడువ. 2 నిర్మించె విధి నన్ను. 3 యధిప. 4 నడలుచు. 5 నిది.

యభిప్రాయంబు చెప్పిన విని యతండు విస్మితుం డై కలిద్వాపరసమీపం బగుట యు జూదం బఖిలప్రజాక్షయకరం బగుటయు నెఱింగి ధృతరాష్ట్రున కి ట్లనియె.

విదురుఁడు ధృతరాష్ట్రునితో జూద మాడఁ దగ దని చెప్పుట.

ఆ. ఇట్టికార్యమునకు నే నవశ్యంబును, నొడఁబడంగ నోప నుక్కివమున
సుతులతోడ [1]నేల సుతులకు భేదంబు, సేయఁ గడఁగి తిదియుఁ జెట్ట యనక. 130
తే. ఒలసి [2]నీపుత్త్ర లెల్ల నొండొరులతోడ, నె ట్లొడంబడి యుండుదు రట్ల చేయ
వలయుఁదమలోనజూదంబువాదునగుట, గలహామూలంబయెట్టిశాంతులకునైన.
వ. నీనేర్చువిధంబున శకునిదుర్యోధనులదుర్వ్యవసాయం బుడిగించి యిక్కుఁడు వంశంబు రక్షింపు మనిన విదురునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె. 132

ఉ. పుత్త్రుల కేల భేద మగు భూనుత యేనును నీవు జాహ్నవీ
పుత్త్రుఁడు నుండఁగా నహితముక్ భయముక్ దొరకొన్నె నాకు నా
పుత్త్రులకుం [3]బ్రసాదకృతబుద్ధులు వేల్పులు గాన దీనికిక్
మిత్త్రనిధీ యొడంబడుము మిన్నక సంశయ మంద నేటికిన్. 133
వ. వడి గలతురంగంబులం బూనినరథం బెక్కి యింద్రప్రస్థపురంబునకుం జని యిందులకు ధర్మనందనుం దోడ్కొని రమ్మని విదురుం బంచిన నాతండును నాపగేయున కంతయు నెఱింగించి యిది యపకర్మం బను చుండె నిట ధృత రాష్ట్రుండు దన నిర్మింపంబంచినసభ దుర్యోధనునకుం జూపి యాతని కేకాంతం బున ని ట్లనియె. 134

క. జూద మిది యేల దీనను, భేదము మీలోనఁ బుట్టుఁ బెలుచన యుష్మ
ద్భేదమునఁజేసి యెగ్గుతాఁపిల్లు ధరిత్రిఁ బ్రజకు భయజననం బై. 135

ఉ. ఇమ్మహిఁ నీవుఁ బాండవులు నెప్పటియట్ల పరస్పరానురా
గమ్మున నేలు చున్కి యిది కార్యము పాండవలక్ష్మి నీకస
హ్యమ్మన నేల వంచనఁ బరార్థపరిగ్రహబుద్ధిఁజేసి పా
పమ్మగుఁ బాపకారులకుఁ బాయు నవశ్యము నర్థధర్మముల్. 136
వ. ధర్మాధర్మవిదుం డైనవిదురున కిది సమ్మతంబు గాను ధర్మజుధనసంపదకంటె నేను మదుంగులు నీకు ధనసంపద గలదు వానిచేసినయజ్ఞంబుకంటె విశేషంబుగా దక్షిణ లిచ్చి నీ కిష్టం బయినయజ్ఞంబు సేయుము నీకును భూలోకంబునం గలరాజు లెల్లం దమసర్వస్వమ్ములుఁ దెచ్చి యిత్తు రనిన విని దుర్యోధనుండు దండ్రి కి ట్లనియె. 137

క. ఇమ్ముల ధర్మజుతో జూ,ద మ్మాడఁగఁ గాన్ప నాకు ధరణీశ్వర య
జ్ఞమ్ముడియ సమస్తైశ్వ,ర్యమ్ములు వడయఁగ నుపాయ మభిమతబుద్ధిన్. 138

---

1 పాండు...(వైరంబు)...తిదియుఁ జేటు గాదె. 2 వారు నీ పుత్త్రు లొం. 3 బ్రశాంత కృతబుద్ధులు వెల్వుదు గాన దీనికిఁ; బ్ర సా...వేల్పుల కారె కావున.

క. మీ రిందుల కందఱుఁ జను, డేరఁగ నే నంద యుండితిని సభ చూడఁ
థారుణి నట్టియపూర్వస,భారచనలు[1]వినఁగఁ జూడఁ బడ వెవ్వరిచేన్. 139

వ. నిర్మలస్ఫటికశిలానిర్మితం బై శశిప్రకాశం బై వివిధరత్నప్రభాభాసురం బైన యాసభవిభవంబు చూచువేడుక నందుఁ గ్రుమ్మరువాఁడ హరినీలబద్ధస్నిగ్ధమణిస్థలంబునందు జలబుద్ధిఁజేసి పరిధానోత్కర్షణంబు సేసి విమలశిలాతలబుద్ధి నుదక పరిపూర్ణం బయినవాపి సొచ్చి కట్టినపుట్టంబు దడియం ద్రెల్లిన నన్నుం జూచి వృకోదరుండు నగియె దాని నంతయు నెఱింగి ధర్మరాజచోదితులయిన కింకరులు నాకుం బరిధానంబులు దెచ్చి యిచ్చిరి మఱియు [2]వివృతద్వారంబుఁ గవాటఘటితం బని చొర నొల్లక కవాటఘటితంబు వివృతంబుగా వగచి చొరం బోయి తత్కవాటస్ఫటికశిలాఘట్టితలలాటుండ నైననన్నుం జూచి యనేక సహస్రవిలాసినీపరివృత యయి యున్న ద్రౌపది నగియె నంత నకులసహదేవులు పఱతెంచి యిదె వాకిలి యిట వచ్చునది యని నన్నుం దోడ్కొని పోయి రట్టి సభాప్రలంభంబు నాకు హృదయశల్యం బయి యున్నది. 140

క. పెద్దలు హీనతఁ బొందిరి, తద్దయు హీనులు సమృద్ధిఁ దనరిరి నియమం
బెద్ధి విధియోగమున కసు,హృద్దరోన్నతులు సూచి యెట్లు సహింతున్. 141

క. పరమసుఖోపాయంబునఁ, బరసంపద చేకొనంగఁ బడునేని నరే
శ్వర యంతకంటె మిక్కిలి, పురుషార్థం బెద్ది యొండు భూనాథులకున్. 142

క. నముచి యనుదనుజుఁ డుగ్రత,పము సేయుచు నున్న వాని బలమథనుఁ డధ
ర్మమున వధియించె రిపుప,క్షము నెమ్మెయినైనఁ జెఱుపఁగావలయు నిలన్. 143

ఆ. అల్పుఁ డయ్యు మనుజుఁ డతిపరాక్రమమున, వేర్మిఁ దకతరంబ పెరుఁగుచున్న
వాఁడు మ్రాని మొదలివల్కిక మామ్రానిఁ, జెఱుచునట్లు గడఁగిచెఱుచుఁ బగఱి

తే. అహితవృద్ధి యుపేక్షితం బగుడు [3]నల్ప
మగుమహావ్యాధియునుబోలె నది యసాధ్య
మయి యుపేక్షకు నిర్మూలితాత్మఁ జేయుఁ
గానఁ [4]బాండవశ్రీ యుపేక్ష్యంబు గాదు. 145

వ. దాని నెవ్విధంబున నయిన నపహరింపవలయు నట్లు గానినాఁడు నాహృదయ తాపంబున కుపశమనంబు గా దనిన దుర్యోధనునకు శకుని యి ట్లనియె. 146

సీ. నాగరథాశ్వసన్నాహ మొనర్పక యొడ్డినంబులు దీర్ప కుభయసైన్య
వీరులకరముల వివిధాయుధంబుల ననోన్యసంఘట్టనారవంబు
• లెసఁగంగ సంగ్రామ మేర్పడఁజేయక యక్షముల్ [5]దొలిచి యే నశ్రమమునఁ
బ్రతిపక్షితతులసంపదలు జయించి నీ కిచ్చెద వగవంగ నేల ధర్మ

---

1 గలవె చన్నపార్థివుల కిలఁ. 2 వివృతద్వారంబు సంవృతద్వారం బని చొర నొల్లక; సంవృతద్వారంబు వివృతద్వారం బని చొరం. 3 భయదమగు; జాడ్యమగు. 4 వారి నుపేక్షింపఁ గాదు మనకు. 5 (దొల్చి) య యశ్ర; దాల్చి...బరమహీపతులసం.

ఆ. రాజుఁ బ్రీతితోడ రావించి యతనితోఁ, గడఁగు జూద మాడఁ గౌరవేంద్ర
యొండుపాటఁ బాండవోన్నతి వేల్పుల, కయిన నపహరింప నలవి గాదు. 147

వ. అనిన ధృతరాష్ట్రుండు దాని కొడంబడ నొల్లక యేను విదురశాసనంబున వర్తిల్లుచున్న వాఁడ నాతం డర్థానర్థవిదుండు సకలకార్యసమర్థుండు జూదంబున విగ్రహం బగు ననియె బలవంతులతోడివిగ్రహంబు పరిహరించుట లగ్గు నావచనంబు ధర్మోపేతంబు దీని నతిక్రమించి యనుతాపంబు నేయక యిప్పుడు జూదం బుడిగి యెప్పటియట్ల యుండుట కార్యం బనిన విని దుర్యోధనుం డతని కిట్లనియె 148

క. తనకార్య మెరుమతంబున, నొనరింపఁగ నేర నగునె యొరునిమతంబుం
దనమతము నొకఁడు గా[1]నో,పునె చెచ్చెర నిశ్చయింపఁ బోలునె దానిన్. 149

ఆ. విదురుమతము పాండవేయహితార్థంబు, వానిబుద్ధి నెగడ వలవ దన్య
పక్షపాతబుద్ధిఁ బరఁగుచు నుండెడు, నట్టివాని నాప్తుఁ డనఁగ నగునె. 150

వ జూదం బన్నది పురాణంబులయందును వినంబడు దీన దోషంబు లేదు సుహృద్ధ్యాతంబున దేవతలు దేవసాయుజ్యంబు వడయుదురు గాన దీనిం బ్రవర్తింప శకుని కానతిచ్చి యిందులకు ధర్మనందను రావింపవలయు ననిన ధృతరాష్ట్రుండు పెద్దయుం బ్రొద్దు చింతించి యెట్టకేనియు దాని కొడంబడి విదురుంబిలిపించి వాని కిట్లనియె. 151

చ. అనుపమరత్నకాంచనచయాంచిత మీసభ దీని ధర్మనం
దనుఁ డనఘుండు దానుఁ దనతమ్ములు నిందుల కేగుదెంచి చూ
చినఁ గడు సంతసం బగు విశిష్టజనస్తుత నీవు [2]వానిఁ దో
డ్కొ-ని చనుదెమ్ము భూసురసఖుఁ బుధబంధుజనానురంజనున్. 152

వ. ఇట్టివిచిత్రరత్నసభావేదికాతలంబున నతండును దుర్యోధనుతోడం బ్రొద్దువోక సుహృద్ధ్యాతంబుఁ బ్రవర్తించు ననిన విని విదురుండు విషణ్ణహృదయుండయి మాయాదురోదరంబు దురర్థంబుగాఁ జింతించి దీని నుడిగిన నుభయపక్షంబులకు లగ్గగు నని పెక్కుమాఱులు వారించి.

విదురుఁడు ధర్మరాజుం దోడ్కొని వచ్చుట.

క. అవిలంఘనీయ మీదు,ర్వ్యవసాయం బనుచు సత్యవచనుఁడు ధర్మా
ర్థవిదుం డప్పుడు ధృతరా,ష్ట్రవిధాతృనియోగమున కొడంబడి యంతన్. 154

క. ఇంద్రప్రస్థపురంబున, కింద్రగురుప్రతిభుఁ డరిగి యింద్రసమానుం
జంద్రయశు ననుజసహితు నృ,పేంద్రుని ధర్మసుతుఁ గాంచె నెంతయుఁ బ్రీతిన్.

వ. అతనిచేత నభ్యర్చితుం డయి కుశలం బడిగి నిజాగమనప్రయోజనం బెఱిఁగించిన విని విదురునకు ధర్మతనయుం డిట్లనియె. 156

సీ. పుత్రవత్సలుఁడు విచిత్రవీర్యాత్మజుఁ డార్యుండు ధృతరాష్ట్రుఁ డాదరించి

---

1 నే, ర్పునఁ జెచ్చెర (నిర్వహింపం)—చెపుమా. 2 పోయి.

నిన్ను నియోగించె నన్నఁ దోడ్కొని తేర నీవును వచ్చితి నెమ్మితోడ
లాలితాపూర్వసభాలోకనంబుసయందు జూదంబు కార్యంబె చెపుమ
జూదంబుకతమున భేదంబు గాకుండ నేరదు మాలోన నీనియోగ

ఆ. మనఘ మాకలంఘ్య మయినట్లు ధృతరాష్ట్రి, పనుపుసేయ నీకుఁ బొడి యదియ
యనుచువిధినియుక్తుఁడయి యప్డు విదురుతో, నేగ నిశ్చయించెనిందుకులుఁడు.*

క. అనుజులు ద్రుపదాత్మజయును, ననుచరముఖ్యులును దౌమ్యుఁ డాదిగ విద్వ
జ్జనులును దోఁ జనుదేరఁగ, నినసన్నిభతేజుఁ డరిగె నిభపురమునకున్. 158

వ. అందు దుర్యోధనదుశ్శాసనాదిపుత్రశతంబుతో భీష్మశకుని సైంధవ కర్ణ గౌతమ
ద్రోణాశ్వత్థామ సోమదత్తసమేతుం డయి యున్నధృతరాష్ట్రునకు భాను
మతీప్రభృతి[1]స్నుషాపరివృతయయి తారకాపరివృత యయియున్న రోహిణియుం
బోలె నున్న గాంధారీదేవికిఁ గురువృద్ధజనులకు నతివినయంబున ననుజసహితుం
డయి ధర్మతనయుండు మ్రొక్కి నంత ద్రుపదరాజనందనయు గాంధారికి
మ్రొక్కిన నకోమలిం జూచి గాంధారికోడం డ్రెల్లను విస్మిత లయి యిట్లనిరి.

తే. అఖిలలావణ్యపుంజంబు నబ్జభవుఁడు, [2]మెలఁతగా దీనియందు నిర్మించెనొకొ
కానినాఁ డిట్టికాంతి యేకాంతలందు, నేల లే దని సామ్నహృదయ లయిరి.160

వ. ఇట్లు పాండవకౌరవు[3]లతిప్రణయగౌరవంబున నద్దివసంబు సలిపి రంతఁ బ్రభా
తంబ. 161

ఉ. ఆధృతరాష్ట్రుచేసినయనర్ఘమణిప్రకరానుబద్ధశో
భాధృతి నొప్పుచున్న సభ పార్థివముఖ్యుఁడు ధర్మజుండు దు
ర్యోధనుఁ డర్థిఁ జూపఁగ సహోదరవీరులుఁ దానుఁ జూచి ల
క్ష్మీధరమూర్తి యెంతయును మెచ్చె మనంబునఁ దద్విభూతికిన్. 162

వ. అయ్యపూర్వసభామణికుట్టిమంబున నందఱు సుఖాసీను లయి యిష్టసంభాష
ణాదిక్రీడా[4]వసరంబున నున్నంత దుర్యోధనుండు యుధిష్ఠిరున కి ట్లనియె. 163

---

* ఈసీసము తర్వాతఁ గొన్నివ్రాత ప్రతులలోఁ గల యధిక పాఠము.

వ. ఇట్లు కృతనిశ్చయుఁ డై ధర్మతనయుండు దివ్యాంబరాభరణమాల్యగంధంబుల నలంకృతుం డై
ప్రయాణార్థంబు భూసురనికరంబునకు బహురత్నసువర్ణంబులు దానంబు లిచ్చి మంగళతూర్య
నాదంబులును విప్రాశీర్వాదంబులును మాగధమంజులగానంబులును వందిజనవాక్యసంతానంబు
లును విలసిల్లుచుండ మందిరంబులు వెడలి యనేకమణిమయప్రభాభాసురం బైనకాంచనరథా
రోహణంబు చేసి కుంతీద్రౌపదులును దమ్ములును దోడన చనుదేర నరిగి యన్నరనాథుండు నాగ
నగరప్రవేశంబు చేసి పౌరజననయనానందంబు సేయుచుం జని రాజగృహద్వారసమీపంబున.

క. పరమోదారుఁడు ధర్మజుఁ, డరదము డిగి చలియోఁ బ్రీతి ననుజులు దానున్
సురుచిరవిభవస్ఫురణను, గురుతర మైనట్టికొలువుకూటంబునకున్.

1 స్నుషాప్రభృతిసతీశత...దమలో విస్మిత. 2 మెలఁతగా ధాత్రి దీని ని; మేలుగాఁ గూర్చి దీని ని...(యతిహర్ష), 3 లన్యోన్యప్రణయ. 4 వినోదంబుల.

క. అనఘ సుహృద్ద్యూతం బిం, దొనరింతము ప్రొద్దు వోకయును నగు జూదం
బునకుం బ్రియుఁడవు దమ్ముఁడ, వన వింటము నిన్నుఁ బ్రీతి నక్షజ్ఞులచేన్. 164

వ. అనిన వానికి ధర్మతనయుం డి ట్లనియె. 165

తే. ఈ క్షత్రనీతిక్రమంబులు గావు సూవె, నికృతియును జూదమును ధర్మనిత్యు లైన
వారి కీరెండు వర్జింపవలయు నెందుఁ, బాపవృత్తంబు జూదంబు పార్థివులకు.

ఆ. కుటిలమార్గు లయినకుత్సితకితవుల, తోడఁ గడఁగి జూద మాడఁ జనదు
దానఁజేసి యర్థధర్మవినాశితు, లగుదు రెట్టివారు జగములోన. 167

వ మఱియు మాయాద్యూతంబున జయించుట మహాపాతకం బనియును ధర్మ
ద్యూతంబున జయించుట ధర్మయుద్ధంబున జయించునంతియపుణ్యం బనియును
ననితుం డయినదేవలుండు చెప్పె ననిన నయ్యధిష్ఠిరునకు శకుని యి ట్లనియె.168

క. ద్యూతకలాకుశలుం డగు, నాతఁడు లోకజ్ఞుఁడును మహామతి[1]యును వి
ఖ్యాతుఁడు నగు సత్క్షత్రియ, నీతివిదుఁడు దగునె డాని నిందింపంగన్. 169

క. బలహీను లయినవారలు, బలవంతుల నొడుచునపుడు [2]బహుమాయల న
చ్చలమునఁ జేయుట యొందును, గలయదియ జయంబ కాదె కర్తవ్య మిలన్.170

వ జూదంబున కీ వోడుదేని యుడుగు మనిన నాతనికి ధర్మ రా జి ట్లనియె 171

ధర్మరాజు శకునితో జూదం బాడుట.

క. [3]బలవద్ద్యూతార్థముగాఁ, బిలువంబడి మగుడ నగునె పెక్కులు పలుకుల్
పలుకంగ నేల యని య,త్యలఘుఁడు ధర్మజుఁడు జూద మాడఁ గడంగెన్. 172

వ. ఇట్లు జూదంబున నయ్యెడుదోసం బెఱిఁగియు దైవానుశాసనంబున ధర్మజుండు
దాని కభిముఖుం డయి చందనకర్పూరకస్తూరీపరిషిక్తం బయినద్యూతరంగంబు
నందు ముందఱి గంధపుష్పార్చితంబు లయినయభిమతాక్షంబు లమర్చికొని
యున్నసౌబల వివింశతి చిత్రసేన వికర్ణులం జూచి వీరిలో నెవ్వఁడు నాతోజూదం
బాడెడువాఁ డనిన నాతనికి మరోత్థనుం డి ట్లనియె. 173

తే. అనఘ మామామ శకుని నాకై కడంగి, జూద మాడెడి నీతోడఁ [4]గాదు నాక
యీతఁ డొడ్డిన ధనరాసు లెవ్వి యైనఁ, బోఁడిగా నీకు నీఁ గలవాఁడ నేను.174

వ అని తనచేతియనర్ఘరత్నకటకంబు లొడ్డిన నన్యులకయి యన్యులు జూదం
బాడుట యెంతయు విషమం బనుచు ధర్మతనయుండు సాగరావర్తసంభవంబు
లయినపరార్థ్యమణిహారంబు లొడ్డె నిట్లు సుహృద్ద్యూతంబు ప్రవర్తిల్లు నది
యైన నచ్చోటికి వచ్చి భీష్మ ధృతరాష్ట్ర విదుర కృపద్రోణాశ్వత్థామలు విచిత్రో

---

1 యతి వి, ఖ్యాతుఁడును రాజ నీతివి, (నీతుం డగు నేని యేల) నీతుఁడు నగుఁ దగునె దాని. 2 బహువిధమాయా, చ్చలములఁ...(గలయది యని చెప్పెఁగాదె కావ్యుఁడు మొదలన్). 3 బలవంతము జూదమునకు ... (పెద్దల కని తా, నలఘుఁడు ధృతరాష్ట్రజుతో, నలయక). 4 గాథనాక...డొడిన.

చ్చాసనస్థు లయి దానిం జూచుచుం బ్రహృష్టహృదయు లయి యుండి రంత.

తే. అభిమతాక్షముల్ దొల్చి మాయావిదుండు
సుబలరాజాత్మజుఁడు ధర్మసుతు జయించె
[1]నొడుతు నే నింక నని వెండియును గడంగె
శకునితో జూద మాడ నా శశికులుండు. 176

వ ఇట్లు యుధిష్ఠిరుండు బద్ధమత్సరుం డయి పెఱిగి యొండొండ యొడ్డుచు నిష్క సహస్రభరితానేకాయుతకుండమండితంబు లయినసువర్ణభాండాగారంబులును వజ్రవైదూర్యమరకతమాక్తికనీలప్రవాళపద్మరాగాది వివిధశుద్ధవిపులరత్నపరిపూర్ణంబు లైనరత్నభాండాగారంబులుం బ్రత్యేకంబ పంచద్రోణకాంచనసంచితంబు లయినచతుశ్శతనిధులును మణికింకిణీజాలాలంకృతంబు లయినయసంఖ్యాతహాయయూథంబులును జాతరూపవరూథంబులుం గనకకక్ష్యాకుథసనాథంబు లయినమదాంధగంధసింధురసందోహంబులుం బరార్థ్యరత్నభూషణభూషితంబు లయినయోషిత్సహస్రంబులును [2]ననుదినాతిథిజనభోజనపాత్రహస్తులయినశతసహస్రపరిచారకులును నర్జునునకుఁ జిత్రరథుం డిచ్చిన గంధర్వహయంబులందొట్టి దుగ్ధపానశాలితండులఖాదనంబునం బెరుఁగుచున్నజాత్యశ్వానేకాయుతంబులు నజావి గోమహిష ఖర కాసభనివహంబులు నొక్కొక్క యొడ్డునన యొడ్డి యోటుపడినం జూచి విదురుండు ధృతరాష్ట్రునకు రహస్యంబున ని ట్లనియె. 177

క. ఖలుఁ డీదురోధనుఁ [3]డెగ్గులతోడన యుద్భవిల్లె గోమాయు[4]రుతం
బులు వించె దుర్నిమిత్తం,బులు పెక్కులు పుట్టె వీనిపుట్టినవేళన్. 178

వ. తొల్లి యొన్నండును బాపంబుం బొరయని మహాభిష భీమసేన ప్రతీప శంతనుల కులంబు దురోధనుకారణంబునం బాపభూయిష్ఠంబుగా నున్నయది యొక్కని కారణంబునఁ గులంబున కెగ్గు నేని వాని దూషించి కులంబు రక్షించుట ధర్మం బని శుక్రుండు చెప్పెఁ గుల[5]రక్షణార్థం బంధక యాదవ వృష్ణివీరులు కృష్ణు నియోగించి కులదూషకుం డైనకంసుని వధింపించిరి గావున. 179

మత్తకోకిలము. వాసవాత్మజుఁ బంపు మిప్పుడ వాఁడు ధర్మవిదుండు నీ
శాసనంబున నిగ్రహించు విచారదూరు సుయోధనున్
భూసతీశ్వర దీన నీకులమున్ మహీప్రజయున్ గత
త్రాసవృత్తి సుఖంబు వొందుఁ బ్రథానవిగ్రహ మేటికిన్. 180

ఉ. ఇమ్మనుజాధమున్ గుణవిహీను బహిష్కృతుఁ జేసి ధర్మమా

---

1 నోడుమనె నీకు (నింక)...గడంగి...మాడె. 2 నానావిధభోజ. 3 డెలుఁగులతోడన యుద్భవిల్లి. 4 చయం,బు లఱచె నగ్ని నద్భుత, ములు పె. 5 రక్షణార్థంబ కాబె యాదవ.

ర్గమ్మునఁ గౌరవాన్వయముఁ [1]గావుము పాండుతనూజులం బ్రతా
పమ్మెసఁగంగ నేలు మిది పథ్యము సు మ్మొకనక్క నిచ్చి సిం
హమ్ముల విల్చికో లుఱుదె యన్యులె వారలు కౌరవేశ్వరా. 181

మథ్యాక్కర. అంగారములు గొనువేడ్కఁ బుష్పఫలావళీలలిత
తుంగద్రుమప్రకరంబుఁ గరుణావిదూరుఁ డై కాల్చు
నంగార కారుఁ బోలంగ సమకట్టె నర్థలోభంబు
నం గురుకులహానికరుఁడు ధారుణీనాథ నీసుతుఁడు. 182

ఆ. అధికదర్పయుక్త మై బలీవర్దంబు, [2]నగముదరి విదారణంబు సేయఁ
గాలు ద్రవ్వునట్లు గడుబలాఢ్యులతోడ, నేచి వీఁడు విగ్రహింపఁ దొడఁగె. 183

వ. ఇంక నయిన నుపేక్షింపక యీదుష్టద్యూతంబు వారింపు మనినఁ బుత్రస్నేహం
బున నెద్దియుం జేయునది నేరక ధృతరాష్ట్రుండు మిన్నకుండె నంత విదురుండు
దుర్యోధనున కభిముఖుం డై యి ట్లనియె. 184

క న్యాయంబు విడిచి సొబలు, మాయాద్యూతమునఁ బాపమతి వై భరతా
మ్నాయ మలగుపాండవేయుల, శ్రీ యిమ్మెయిఁ గొనిన నిన్నుఁ జీయనరె యొయిల్.

క. ధృతిమంతుల భుజవిక్రమ, జితశత్రులఁ బాండవేయసింహులను మదో
ద్ధతిమైఁ బరాజితులఁ జే,సితి వారల కిట్లు నికృతి సేయుట లగ్గే 186

వ. అనిన విని విదురున కలిగి దుర్యోధనుం డి ట్లనియె. 187

సీ. పరులగుణంబులు పలుమాఱుఁ గీర్తింతు పఱుంబ పలుకుదు పాండవులకు
ధార్తరాష్ట్రుల సంతతంబు నిందింతువు కుడిచినచోటికిఁ [3]గూర్ప వెపుడు
నుత్సంగతలమున నుగ్రవిషోరగం బున్నట్లు నీవు మాయొద్ద నునికి
పరులసంపద సుఖోపాయబలంబునఁ గొనుట భూపతులకు గుణమ కాదె

ఆ. యడుగకయును గర్జ[4]మది యిష్టుఁడై చెప్పు, నతని కాడఁ దగినయదియ నన్ను
నిట్టు నట్టు ననఁగ నేల నీయిమ్ముల, నుండు బుద్ధి సెప్పకుండు మాకు. 188

వ. అనిన విదురుం డి ట్లనియె. 189

క. చెడఁ గఱపువార [5]చెలులుం, గడుకొని నీయట్టివారికర్జంబులు చె
ప్పెడువారుఁ గాక నీకుఁ, మడవక మాయట్టివారిమాటలు గొఱయే. 190

తే. ప్రియము పలికెడువారిన పెద్దమెత్తు, రప్రియంబును బథ్యంబు నైనపలుకు
[6]వినఁగ నొల్లరు గావున వేడ్క దానిఁ, బలుక రెవ్వరు నుత్తమప్రతిభులయ్యా.

---

1 రాజిత మై వెలుఁగొందఁజేయు నీ, తమ్మునిపుత్త్రులక్ నిలుపు తథ్యము. 2 నాగగణముతో రణంబు. 3 కొఱఁత సేతు; కుఱుచ దలఁతు. 4 మతిదుష్టుఁ డై...కోడఁ. 5 చుట్టలు 6 తగిలి విన నొల్ల రటుగాన దానిఁ బ్రీతిఁ, బలుక రెవ్వరు నుత్తమప్రభులకైన (బ్రతిభు లైన; ప్రకృతు లయ్యు).

తే. మొదల నప్రియ మయ్యెను దుదిఁ గరంబు
పథ్య మగుపల్కు ప్రియులందు బలిమి నైనఁ
బలుక వలయు మో మోడక యొలసి యట్టి
వాఁడు దగుసహాయుండు భూవల్లభునకు. 192

వ. ఏను సపుత్త్రకుం డైనవై చిత్రవీర్యకార్యంబునకు హితుండ నై నెగడుదు నట్టిన
న్నన్యథాబుద్ధి నొల్లక పలికితి పాండవులతోడినిగ్రహంబు లగ్గు గా దని చెప్పి
విదురుండు విగతవచనుం డై యుండె నంత శకుని ధర్మనందనున కిట్లనియె. 193

ఉ. ఎల్లధనంబు నోటు వడి తిందుకులేశ్వర యింక [1]నోడ్డఁగా
మొల్లము నాకుఁ జూపు మని ముందట సారెలు ద్రోచి యాడఁగా
నొల్లక యున్న సౌబలున కున్నతచిత్తుఁడు ధారుణీతలం
బెల్లను నొడ్డి యోటు వడియెన్ బలవద్వ్యసనాభిభూతుఁ డై. 194

వ. ఇట్లు దేవభోగబ్రాహ్మణవృత్తులు దక్కఁ దక్కినమహీతలంబును బ్రాహ్మణులు
దక్క సర్వప్రకృతిజనులను రాజపుత్త్రుల నొక్కొక్కయొడ్డున నొడ్డి యోటువడి
వెండియు. 195

సీ. తమ్ముల నత్యంతధర్మసమేతుల నాయతబాహుల నాజిజయుల
నాదిత్యతేజుల నాదిభూపాలకచరితుల నభిమానసత్య[2]రతుల
సహదేవ నకుల వాసవసుత భీములఁ గ్రమమున నలువురఁ గౌరవేంద్రుఁ
డొక్కొక్కయొడ్డున నొడ్డి తన్మును నొడ్డి యుక్కివంబున [3]నప్పు డోటువడిన
ఆ. నతనిఁ జూచి శకుని యనియె నిశ్చలుల ని, న్నొడ్డి తధిప నీకు [4]నొండుధనము
గలదు మఱచి తెట్లు కమలాక్షి పాంచాల, కన్య నీకు ధనము గాఁ దె యనిన. 196

చ. అలయక వెండియుం గడఁగి యక్షరతుం డయి ద్రౌపదిఁ మహో
త్పలదళచారునేత్రఁ గులభామఁ బణంబుగఁ జేసి యొడ్డి సా
బలఖలుచేత నోటు వడి పాండుసుతుం డుడిగెఁ ధనంబు ల
గ్గలముగ [5]నొడ్డ లేమి గతగర్వమునం గడు దీనవక్త్రుఁ డై. 197

సీ. ఆతనిఁ జూచి ద్రోణాచార్యకృపభీష్ము లవిరళస్వేదాంగు [6]లగుచు వృద్ధ
జనులును దారు నిశ్శబ్దనిరంతరముఖు లైరి విదురుండు మొగము వాయ
నిడి తల వాంచి త న్నెఱుఁగక దుఃఖితుం డై యుండెఁ దక్కిన యాసదస్య
లందఱుఁ బ్రబలబాష్పాంబుధారాకులితాక్షు లై రత్యుచ్ఛ్వ మై పయోధి
ఆ. పటురవాభ మై సభాక్షోభ మయ్యె దు, శ్శాసనుండుఁ గర్ణసైంధవులును
నధికహర్ష వికసితాస్యంబు లొప్ప నొం, డొరులఁ జూచి నగుచు నుండి రపుడు. 198

---

1 నాడఁగా, నొల్లమి నాకుఁ జెప్పు మని యొడ్డిన. 2 ధనుల. 3 నాడి యో. 4 నొడ్డు... నిధనంబు గాదె. 5 నొండు. 6 లైరి బంధు.

వ. ధృతరాష్ట్రుండును నిది యేమి సభాక్షోభం బెవ్వ రెవ్వ రేవస్తువు లొడ్డి రని విదురు [1]నడుగు చుండె నట్టియవసరంబున దురోధ్యనుండు పాండవులం దనకు దాసులంగా నొడిచినవాఁ డై పెఱఁగి. 199

క. వరవృక్షఁ గలసి తనయిలు, పరువడిఁ దుడువంగఁ గృష్ణఁ బనుచువగ భా
సురరాజ్యదర్ప మొప్ప వి,దురుఁ జెచ్చెరఁ బంచె దానిఁ దోడ్కొ ని తేరన్. 200

క. దాని సహింపక విదురుం, డానరపతి కిట్టు లనియె నజ్ఞానులు నీ
తో నెన లే రొరు లిట్లు మ,హానిష్ఠురవృత్తిఁ బనుప నగునే నన్నున్. 201

క. మదమలినమనస్కుఁ [2]డరుం,తుదుఁడు నృశంసుఁ డనఁ బరఁగుదుర్జనునకు సం
పద లెడ లయ్యెను నాతని, మొదలిటిసంపదలతో సమూలంబు చెడున్. 202

క. అవనీతలసామ్రాజ్యో,త్సవమునకును యోగ్య యైనసతి ద్రౌపది పాం
డవధర్మపత్ని నీ కం, తవమానము సేయ నేమి యనపాశ్రయయే. 203

తే. ఏల యాశీవిషంబుల నెఱఁగి యెఱఁగి, మూర్ఖవై యలిగించెదు మొనసియొరుల
ధనము నికృతిమైఁ గొను టిది ధర్మ్యవగునె,శకునిమతమునఁ బాపంబుఁజనునెచేయ. 204

వ. జూదంబున నెగ్గు వుట్టు దీన నయ్యెడుఫలంబు వేణుఫలంబునుంబోలె సహామూల వినాశంబునకు నిమిత్తం బగు ననిన దురోధ్యనుండు విదురుం దూల నొదరి ప్రాతికామి యనువానిం బిలిచి యీవిదురుం డెప్పుడు నరిష్టంబ కాని పలుకండు పాండవులకు వెఱచు నీవు వోయి ద్రౌపదిం దోడ్కొ ని రమ్మని పంచిన. 205

ప్రాతికామి ద్రౌపదిని సభకుఁ దోడ్కొ ని వచ్చుట.

ఆ. అవనినాథుచేత నాజ్ఞాపితుఁ డయి, సూతనందనుండు ప్రాతికామి
పాండవాగ్రమహిషిపాలికిఁ జని భక్తి, వినతుఁ డగుచు నిట్టు లనియె సతికి. 206

తరువోజ. ధనసంపదలు నిజధరణిరాజ్యంబుఁ దనయులం దమ్ములఁ దన్నును నిన్నుఁ
దనర జూదం బాడి ధార్తరాష్ట్రులకు ధర్మతనూజుండు దా నోటువడియె
వనజాక్షి కౌరవవరు[3]పని నిన్ను వడిఁ దోడుకొని పోవ వచ్చితి నిపుడ
చనుదెమ్ము కారవేశ్వరుకడ కనిన జలజాయతాక్షి పాంచాలి యి ట్లనియె. 207

ఆ. ఏయుగంబునందు నెట్టిదుష్కృతవుండు, భార్య నొడ్డి యోటువడిన[4]భర్త
గలఁడె యిడివినంగఁ గడునపూర్వంబయ్యె, నిట్లుసేయఁనొక్కొ యిందుకులుఁడు. 208

తే. మున్ను దనొ్నటువడి మఱినన్ను నోటు,వడియెనో నన్ను మునొ్నటువడి విభుండు
గ్రన్నఁ దనొ్నటువడియెనో యన్న నాకు,నెఱుఁగఁజెప్పుము దీని నీ వెఱుఁగుదేని. 209

వ. ఎఱుంగవేని యక్కృతవు నడిగి వచ్చి మఱి నన్నుం దోడ్కొ నిపోవ నగునేని తోడ్కొ ని పొ మ్మనినం బ్రాతికామి క్రమ్మఱి వచ్చి పాంచాలిపలుకులు ధర్మరాజు నకుం జెప్పిన దురోదరపరాజయదుఃఖితచేతస్కుం డగుటంజేసి యతఁడు వానికి నదత్తప్రతివచనుం డైన బ్రాతికామికి దురోధ్యనుం డి ట్లనియె 210

---

1 నడిగిన దుర్యోధనుండు కౌంతేయుల చేత నెల్లధనంబు గెలిచె నని చెప్పుచున్న యవ. 2 ండై, తుది లే కవినయముసేయుదుర్జ...పెద్ద యయ్యె...సంచయముతో. 3 ఁడన్న. 4 వాఁడు.

ఉ. సందిగ్ధ మయినయర్థము, నిందఱసన్నిధిన యడిగి తింద యెఱుంగక
సుందరిఁ బాంచాలేంద్రసుతం దోడ్కొని రమ్ము పొమ్ము తడయక యనినన్.

వ. వాఁడును ద్రౌపదిపాలికిం బోయి దేవీ నీయడిగినయర్థంబ నిర్ణయించువా రయి సభ్యులు నిన్ను రాఁ బంచిరి రమ్మనిన దురోధ్యనుదుశ్చేష్టితంబునకు ధర్మరాజు సమ్మతంబునకు [1]వెఱచి యకోమలి ప్రాతికామిపిఱుంద నేకవస్త్రయు నధోనీ వియు నవిరళగళితనయనోదకబిందుసందోహపరిపీడ్యమానపీన స్తనపరిధానాంత రయు నగుచు సభకుం జనుదెంచి కురువృద్ధుసమీపంబున నున్నంత ద్రౌపదిం జూడ నోపక లజ్జితులయి దుగిఖాయమానమానసు లయి తలలు వాంచి యున్న పాండవులవైలక్ష్యం బుపలక్షించి సంతసిల్లి దురోధ్యనుండు దుశ్శాసనుం బిల్చి ప్రాతికామి వృకోదరునకు వెఱచు నీవు వోయి ద్రౌపదిందోడ్కొనిర మ్మనిపంచిన.

ఆ. నిర్దయాత్ముఁ బాపనిరతు దుశ్శాసనుఁ, బనుచు నెఱిఁగి కృష్ణ పంకజాక్షి
గడుభయంబు నొంది గాంధారియొద్దకు, నరిగెఁ గడు నడింగి యతిరయమున.

చ. తడయక కౌరవానుజుఁడు దానిపిఱుందన పాఱి యింక నె
క్కడ కరుగంగఁ బోలుఁ జులుకం జను దెమ్మిట సౌబలుండు ని
న్నొడిచె దురోదరంబునఁ గురూత్తమునర్థమ వైతి నిన్నునుం
బుడమిని దమ్ముఁ గోల్పడిరి పొ మ్మిక భవత్పతు లైనపాండవుల్. 214

వ. అనుచు డాయ వచ్చిన నకోమలి రజస్వల నన్ను ముట్టకు మేకవస్త్రనయియున్న దాన గురుబంధుజనాధిష్ఠితం బైనసభకు నెట్లు రా నేర్తు ననిన నీ వేకవస్త్ర [2]వై తేమి విగతవస్త్ర వై తేమి ని న్నెట్లుం దోడ్కొని పోదు నని బలాత్కా రంబున. 215

ఉ. ఆవనజాననం గులకులాపశదుండు గడంగి రాజసూ
యావభృథంబునందు వసుధామరమంత్రపవిత్రవారిధా
రావళిఁజేసి పావనము లైనశిరోజములం దెమల్చి పా
పావహుఁ డీడ్చి తెచ్చె సభ కందఱు సంభ్రమ మంది చూడఁగన్. 216

వ. ఇట్లు వాతావధూతం బైనపతాకయుంబోలె దుశ్శాసనాపకృష్ట మ్మై ద్రౌపది విశీర్ణకేశయు వివర్ణవదనయు నై కర్ణదురోధ్యనశకునిసైంధవాదిదుష్టభూయిష్ఠం బైనసభకు వచ్చి కోపలజ్జాపరవశ యయి. 217

చ. అనుపమదైవయోగహతుఁ డయ్యు నవశ్యము ధర్మసంపదం
దనరునకాక ధర్మజుఁడు ధన్యుఁడు ధర్మపథంబు తప్పఁ ద్రొ
క్కునె కురువృద్ధులార భృశకోపనుఁ డీతఁడు నన్ను నేల దు
ర్జనుఁ డిట యీడ్చి తెచ్చె నవిచారపరుం డయి దుర్మదంబునన్. 218

---

1 నలుకుచు...సందోహానివ్యందపరి...స్తనపిధానపరిధానాంతయు. 2 వై తేనేమి (వై తేని)...వై తేనేమి (వై తేని).

చ. ఇది యుచితంబు గా దనక యిక్కురుముఖ్యులు సూచుచుండ దు
ర్మదుఁ డయి వీఁడు నన్ను నవమానితఁ [1]జేసెడి సర్వధర్మసం
విదు లన నున్న యాభరతవీరులవంశము నేఁ డధర్మసం
పద నతినింద్య మయ్యె నని భామిని గృష్ణుఁ దలంచె భీత యై. 219

వ. ఇట్లు జగత్త్ర[2]యవిజయభుజవీర్యసనాథు లైననాథులు గలిగియు ననాథయుం
బోలెఁ బాంచాలరాజపుత్త్రి భయార్తయై యార్తజనశరణ్యుం డైనజగన్నా
థు జనార్దనుం దలంచుచుఁ గపటద్యూతమధుమదోన్మత్తుం డయినధర్మపుత్త్రు నిమిత్తం
బున నుద్యతం బయినపాండవపరాజయదహనంబుఁ దన రూక్షకటాక్షవీక్షణ
వచనంబులం బ్రవర్తించుచున్నదానిఁ జూచి దుఃఖితుం డై భీమసేనుండు ధర్మ
రాజున కి ట్లనియె. 220

క. ధనకనకరత్నవరవా,హనధరణీరాజ్యములును నాయుధములు మ
మ్మును నోటునడుట యుచితమ, యినసన్నిభ వీని కెల్ల నీశుఁడ వగుటన్. 221

క. ద్రుపదతనూజం బణముగఁ, గపటద్యూతమునఁ[3] జేయఁ గాఁ దగునె జనా
ధిప యిది దుష్టద్యూతము, నెపమునఁ బరిభూత యయ్యె నిష్కరుణులచేన్. 222

వ. శకునికైతవం బెఱింగియుం బాపద్యూతంబుఁ బ్రవర్తించి యధర్మప్రవృత్తుండ
వయితి కావున భవద్బాహుదాహంబు నేయ వలయు ననిఁ గోపించి పలికినం
బవనతనయునకు నర్జునుం డి ట్లనియె. 223

సీ. ధర్మతనూజుండు ధర్మువు దప్పిన ధరణీతలం బెల్లఁ దల్లడిల్లుఁ
దగిలి సుహృద్ద్యూతధర్మయుద్ధములకుఁ బరులచేఁ బిలువంగఁబడి విభుండు
గడగక విముఖుండు గాఁ జన దని శుభక్షాత్త్రధర్మంబు లోకంబులందు
నిలిపెఁ దా నిది పతినేరమియే దైవవైపరీత్యం బైన వనరఁ దగునె
ఆ. గురుల ధర్మపరులఁ గోపించి ధీరు లతిక్రమింతురే తదీయనిత్య
ధర్మగౌరవం బథార్మికు లగుచున్న, పరులచేతఁ జెఱుపఁబడియె నిట్లు. 224

వ. అనుచు దుఃఖితు లగుచున్నపాండవులను దుశ్శాసనాపకృష్ట యై సభాంత
రంబున నున్నద్రౌపదిం జూచి వికర్ణుం డన్యాయశ్రవణవికర్ణు లై మిన్నకున్న
సభ్యుల కి ట్లనియె. 225

క. సమచిత్తవృత్తు లగుబు,ద్ధిమంతులకు నిపుడు ద్రౌపదీప్రశ్నవిచా
రము సేయవలయు నవిచా,రమునఁ బ్రవర్తిల్లు టది నరకహేతు వగున్. 226

వ. ఇక్కురువృద్ధు లైనభీష్మధృతరాష్ట్రవిదురాదులును నాచార్య లయినద్రోణ
కృపాదులుం బలుకరైరి యున్నసభాసదు లెల్లం గామక్రోధాదులు దక్కివిచా
రించి చెప్పుం డనిన నెవ్వరుం బలుక కున్న నే నిందు ధర్మనిర్ణయంబు సేసెద
నెల్ల వారును వినుండు జూదంబును వేఁటయుఁ బానంబును బహుభక్షణా

---

1 జేయుఁ నె. 2 యరక్షణ; యూజేయ. 3 నొడ్డఁ గాఁ.

సక్తియు ననునాలుగు దుర్వ్యసనంబులం దగిలినపురుషుండు ధర్మవుం దప్పి వర్తిల్లు నట్టివానికృత్యంబులు నేకొనందగవు కితవాహ్వాతుం డై వ్యసనవర్తి యయి పరాజితుం డయినపాండవాగ్రజుండు పాండవుల కందఱికు సాధారణ ధనం బయినపాంచాలిఁ బణంబుఁ జేసెం గావున ద్రౌపది యధర్మవిజిత యకోకమలి యేకవస్త్ర నిట దోడ్కొ్కని తెచ్చుట యన్యాయం బనిన వికర్ణుపలుకుల కొడంబడక కర్ణుండు వాని కిట్లనియె. 227

ఆ. ఎల్లవారు నెఱుఁగ నొల్లనిధర్మవు, జేల నీకు[1]ఁ జెప్ప నేల వలసెఁ
జిఱుతవాని కింత తఱుసంటిపలుకులు, సన్నె వృద్ధజనము లున్నచోట. 228

వ. నీవు ద్రౌపది నధర్మవిజిత యని పలికితి సభాసదు లెల్ల నెఱుఁగ ధర్మజుండు దనసర్వస్వమ్ము నొడ్డి యోటువడినప్పు డిది వానికి వెలిగాదు గావున ధర్మవిజితయ యిట్లు గానినాఁడు పాండవు లిందఱును దీని విజితఁగా నేల యొడంబడుదురు మఱియేకవస్త్ర యై యున్నదీని సభకుం దోడ్కొ్కని వచ్చుట ధర్మవుగా దంటి.భార్యకు దైవవిహితుం డయిన భర్తయొక్కరుండ యిది యనేక భర్తృక గావున బంధకి యనంబడు నిట్టిదాని విగతవస్త్రం జేసి తెచ్చిన ధర్మవిరోధంబు లే దని కర్ణుండు వికర్ణువచనంబులకుం బ్రత్యాఖ్యానంబు నేసిన విని దుర్యోధనుండు దుశ్శాసనుం బిలిచి యిప్పాండవులయు ద్రౌపదియు వస్త్రంబు లపహరింపు మని పంచిన దాని నెఱింగి. 229

క. [2]కితవవ్యవసాయపరా,జితు లగుటం జేసి బలిమి చెడిపాండుసుతుల్
ధృతిఁ దమపయిపుట్టము లా,యతకీర్తులు మున్న పెట్టి యాసభ నున్నన్.* 230

దుశ్శాసనుండు ద్రౌపది గట్టినపుట్టం బొలుచుట.

సీ. ఇది సేయఁ గా దని మది విచారింపక సద్గర్హితుండు దుశ్శాసనుండు
నెట్టన ద్రౌపది గట్టినపుట్టంబు సభలోన [3]విడ్చి నాశంక లేక
యుడుగక యొలువంగఁ బడియు మున్న పనీత మైనతదస్త్రంబు నట్టివలువ
లలితాంగిజఘనమండలమునఁ బాయక యొప్పుచు నున్న నయ్యవిదఁ జూచి

ఆ. సభ్య లెల్ల నుదితసమ్మదు లయిరి దుశ్శాసనుండు వస్త్రచయము పర్వ
తోపమాన మయిన నొలువంగ నోపక, యుడిగె లజ్జఁ బొంది యుక్కు దక్కి.

వ. ఇట్లు భీమసేనుండు ద్రుపదరాజనందనకు దుశ్శాసనుండు సేసినయవమానంబు సూచి కోపరక్తాంతనయనుం డగుచు నంతకాకారంబున దంతసందష్టదారుణముఖుం డయి యెల్లవారును విన ని ట్లనియె. 232

---

1 నెఱుఁగ...(గఱువతనం బిరి). 2 కృతక (వ్యవహార). *కొన్నిప్రతులలోనున్న యధిక పద్యము:—"క. ఏనింక నేమి సేయుదు, నీ నిర్దయుఁవంత కనుచు హృదయ మదర న
మ్మానిని వణఁకుచుఁ గృష్ణ ద,యాసిధి గోవింద కావు మను చున్నంతన్."

3 నెనిచె (నొల్చె)ను శంక.

మ. కురువృద్ధుల్ గురువృద్ధబాంధవు లనేకుల్ సూచుచుండ మదో
ద్ధురుఁ డై ద్రౌపది నిట్లు నేసినఖల్ దుశ్శాసనున్ లోకభీ
కరలీల వధియించి తద్విపులవక్షశ్శోణితక్తోషుని
ర్ఘర[1]మురీపతి సూచుచుండ నని నాస్వాదింతు నుగ్రాకృతిన్. 233

వ. ఇట్లు నేయనైతినేని పితృపితామహులగతికిం దప్పినవాఁడ నగుదు ననిన నతని యతిమానుషం బయినమహావ్యవసాయంబున కద్భుతం బంది దిక్కులు చూడక ధిక్శబ్దముఖరితముఖు లగుచు సభాజనులు తమలో సపుత్రకుం డయినధృత రాష్ట్రు నిందించుచు ద్రుపదరాజపుత్రి వాక్యంబులు విచారింపక వృద్ధరాజు లుపేక్షించి రనుచుండి రంత నుద్యతబాహుం డయి విదురుం డెల్లవారిని వారించి యి ట్లనియె 234

క. సుమతులు పాంచాలీప్ర,శ్నమునర్థము నేర్పడఁ విచారింపుఁడు పా
పము వొందు ధర్మసందే,హము దీర్పనినాఁడు సభ్య లగు సజ్జనులన్. 235

మత్తకోకిలము. ఈవికర్ణుఁడు బాలుఁ డయ్యును నేర్పరించి యథావిధిఁ
దేవమంత్రియపోలె ధర్మ్మవుఁ దెల్పె నీతనిబుద్ధి మీ
రేవగింపక చేకొనుం డిది [2]యెల్లయందును ధర్మ్మస
ద్భావ మొక్కని కేర్పరింపఁగ బ్రహ్మకైనను బోలునే. 236

ఆ. సభకు వచ్చి ధర్మ్మసందేహమడిగిన, నెఱిఁగి చెప్పకుండి రేని సభ్య
లనృతదోషఫలమునం దర్ధ మొందుదు, రనిరి ధర్మ్మవేదులైన మునులు. 237

ఆ. ధర్మ్మ మెఱిఁగి[3]దానిఁ దా నొండుగా లాభ,లోభపక్షపాతలోలబుద్ధి
సభల నెవ్వఁ డేని సభ్యఁ డై పలుకువాఁ,డనృతదోషఫలము ననుభవించు. 238

వ. ఈయర్థం బితిహాసంబులయందు వినంబడుఁ దొల్లి ప్రహ్లాదునికొడుకు విరోచనుం డును నంగిరసుం డనువిప్రునికొడుకు సుధన్వుండును నొక్కకన్యాప్రతిగ్రహ నిమిత్తంబున నెల్లసుగుణంబుల నేనపెద్ద నేనపెద్దనని తమలోనిద్దఱును[4] ప్రాణంబు లొడ్డుగా నొడ్డి వివాదంబు సేసి ప్రహ్లాదుపాలికిం జని రందు సుధన్వుండు ప్రహ్లాదున కి ట్లనియె. 239

తే. నీవు ధర్మ్మవిదుండవు మా[5]వివాద, మెఱిఁగి తీర్పు గుణశ్రేష్ఠుఁ డితఁడొ నేనొ
చెప్పు మన్యథాబుద్ధివై చెప్పి తేని, మఘువుకులిశంబు వ్రచ్చు నీమస్తకంబు. 240

వ. అనినం బ్రహ్లాదుండు భయంపడి కశ్యపుకడకుం జని విరోచనసుధన్వులు తన్ను వివాదనిర్ణయం బడిగినవిధంబును జెప్పిన విని వానికిం గశ్యపుం డి ట్లనియె. 241

తే. సాక్షియును ధర్మ్మదర్శియు [6]సాక్ష్యవిదులు, దప్పఁగాదు తప్పినను నధర్మ్మయుక్తి

---

1 ముల్ (మీ) వీరలు; 2 యిట్టు లెందును. 3 యెఱిఁగి...సరగున పలుకు. 4 (ప్రా ణంబు లొడ్డుగా నొడ్డి) ఇది వ్రాతప్రతులలో లేదు. మూలమున నున్నది. 5 విధంబు, నెఱిఁగి. 6 సభలయందు.

వరుణపాశసహస్రంబు వానిఁగట్టి, పాయు నేఁటేఁట నొకొక్కఁ డాయతముగ.

వ. ధర్మం బధర్మవిద్ధం బయి సభకు వచ్చిన దానిం దీర్పనిసభ్యు లధర్మవిద్ధు లగు దురు మఱి సభ్యులు కామక్రోధంబులు విడిచి యధర్మంబు నాపనినాఁ డయ్య ధర్మంబునం దొక్కపాదంబు సభ్యుల నొక్కపాదంబు భూపతిఁ దక్కినయది గర్తనుం బొందు సమంజసు లైనసభ్యులచేత విధ్యుక్తం బయ్యెనేని నధర్మంబు కర్తనుం బొందుఁ గావున ధర్మంబు దప్పక చెప్పవలయు ననినం బ్రహ్లాదుండు ధర్మమతి యై విచారించి తనకొడుకుకంటె గుణశ్రేష్ఠుఁడుగా సుధన్వుం జెప్పినఁ బుత్రస్నేహంబు విడిచి ధర్మువు దప్పక చెప్పి తని ప్రహ్లాదుం బ్రశంసించి సుధన్వుం డరిగెఁ గావున మీరును ద్రౌపదీప్రశ్నంబునందు ధర్మబుద్ధి సేయుం డని విదురుండు పలికిన దుర్యోధనుభయంబున సభ్య లెవ్వరుం బలుక రయిరి ద్రౌపదియు నట్లు సకలక్షత్రియసమక్షంబున దుశ్శాసనుచేతం బరిభవింపంబడి దుఃఖిత యయి. 243

సీ. అవ్విధంబున నొప్పి యాస్వయంవరమునాఁ డఖిలభూపతులచే నట్లు సూడఁ
బడి పాండవులధర్మపత్ని నై గోవిందుచెలియల నై వీనిచేత నిట్లు
పరిభూత నగుచు సభామధ్యమున మహీపతులచేఁ జూడంగఁ బడితి నింత
వడుదునె యిపుడు నాపలుకుల కెవ్వరుఁ బ్రతివచనం బేల పలుక రైరి

ఆ. ధన్యులార [1]యే నదాసినే దాసినే,యెఱుఁగఁ జెప్పి పనుపుఁ డెల్లదాని
నను చు వనరుచున్న నాపగాసుతుఁడు శాం,తనవుఁ డిట్టు లనియెఁ దానిఁ జూచి.

వ. అవ్వా నీప్రశ్నంబునకు నుత్తరం బయ్యధిష్ఠిరుండు సెప్ప వలయుఁ గానినాఁడు ధర్మసూక్ష్మత యెవ్వరికిని నెఱుంగ గహనంబు దీనిఫలంబు వేగంబ యిక్కురు కులపాంసను లనుభవింతు రని పలుకుచున్న యవసరంబున నకోకమలిం జూచి నగుచు. 245

తే. తరుణి యేవురకంటె నొక్కరుఁడ భర్త, యగుట లగ్గు జూదంబున నాలి నోటు
వడనివానిఁగాఁ దగుభర్తఁ బడయుమింక, ననుచు రాధేయుఁ డుల్లసమాడె నంత

ఉ. అమ్ముదితక్ష విభీతహరిణాక్షిఁ గలాపవిభాసికేళభా
రమ్మున నొప్పుదానిఁ దనరమ్యపృథూరుతలంబు నెక్కఁగా
రమ్మని సన్న సేసె ధృతరాష్ట్రసుతాగ్రజుఁ డప్డు దాని దూ
రమ్మునఁ జూచి కౌరవకురంగమృగేంద్రుఁడు భీముఁ డల్కతోన్. 247

క. లయసమయదండధరని,ర్దయుఁ డై ధరణీశు లెల్లఁ దనపలుకులు వి
స్మయసంభ్రమభయసంభృతు, లయి వినుచుండంగ నిట్టు లనియెఁ సభలోన్.

ఉ. ధారుణిరాజ్యసంపదమదంబునఁ గోమలిఁ గృష్ణఁ [2]జూచి రం
భోరు నిజోరుదేశమున నుండఁగఁ బిల్చినయిద్దురాత్ము ము

---

1 యేను దాసి నే వీనికి, నెఱుఁగ...పఱిచుచున్న. 2 నిట్లు; సాధ్వి.

ర్వారమదీయ బాహుపరివర్తితచండగదాభిభూతభ
గ్నోరుతరోరుఁ జేయుదు సుయోధను సుగ్రరణాంతరంబునన్. 249

వ. అని సర్వజనభయానకక్రోధావేశవివశుం డయి యాయుధంబు లున్నవలనికి దృష్టులు సలుపుచు నగ్రజు మొగంబు సూచుచున్న భీమసేనునతిరౌద్రాకారంబు సూచి భీష్మవిదురద్రోణాదు లిది కోపంబున కవసరంబు గా దని యాతనిం బ్రశాంతచిత్తుం జేసి రంత. 250

క. ధృతరాష్ట్రాగ్నిహోత్రా, యతనంబున నటుచె వటుభు లగ్నులు శాంత
ద్యుతు లయ్యెఁ గౌరవస్త్రీ, తతిహృదయము లధికశోకతప్తము లయ్యెన్. 251

క. క్రూరాత్మకు లై దుష్పద,వీరతు లగుధార్తరాష్ట్రవీరులశయ్యా
గారముల నెగసె నెంతయు, ఘోరంబుగఁ గాకఘూకఘూత్కారంబుల్. 252

క. అట్టిమహోత్పాతంబులు, పుట్టినఁ గృప విదుర కలశభూ శాంతనవుల్
నెట్టన ధృతరాష్ట్రజులకుఁ, [1]బుట్టె నరిష్ట మని రిష్టమునఁ దమలోనన్. 253

వ. అంత నంతయు నెఱింగి గాంధారి విదురుం దోడ్కొని ధృతరాష్ట్రకడకుం బోయి పాండవపరాజయంబును ద్రౌపదిపరిభవంబును దుర్నిమిత్తోత్పత్తియుం జెప్పిన విని ధృతరాష్ట్రుండు దుర్యోధనుం బిలిచి యి ట్లనియె. 254

చ. పరమపతివ్రతఁ సభఁ దపస్వినిఁ బాండవధర్మపత్ని ధ
ర్మరత నయోనిజం బ్రకృతిమానవభామినిఁ గాఁ దలంచి దె
ప్పరములు వల్కఁగాఁ దగునె [2]బాల్యము నాదిగ దుష్టభావనం
బెరిఁగితి నీనిమిత్తమునఁ బెద్దయు దుఃఖితు లైరి పాండవుల్. 255

వ. వారలవలన నీమురాగ్రహం బుడుగు మని కొడుకును [3]భంగించి సకలబాంధవ హితంబు సేయం దలంచి ద్రౌపదిని రావించి శాంతవచనంబుల నిట్లనియె. 256

ధృతరాష్ట్రుండు ద్రౌపది గోరినవరంబు లిచ్చుట.

క. సుందరి [4]నాకోడండ్రుర,యం దభ్యర్చితవు నీవ యతిముదమున నీ
కొందగఁ బ్రియంబు సేసెద, నిందుముఖీ వేఁడు మెద్ది యిష్టము నీకున్. 257

వ. అనినం బాంచాలి యి ట్లనియె. 258

ఆ. కరుణతోడ నాకు వరము ప్రసాదింప, బుద్ధియేని లోకపూజితుండు
మనునిభుండు ధర్మతనయుండు దాస్యంబు, వలనఁ బాయవలయు వసుమతీశ.

వ. అ ట్లయినం గురుకుమారులు గురువృద్ధజనలాలితుం డై పెరిఁగినప్రతివింధ్యుఁ దాసపుత్రుం డన కుండుదు రిదియ నాయిష్టం బనిన నిచ్చితి నింక రెండవవరంబు వేఁడు మనిన ద్రౌపది యి ట్లనియె. 260

---

1 బుట్టు...రపుడు పొల్పుగఁ. 2 (పాపము) బాల్యము దక్కఁ (ప్ప) వు దుష్టవాసనం. 3 (వారించి) భర్జించి; బదరి. 4 కోడండ్రందఱి...ర్చితవు...కుం దగఁ (దగ వరంబు లిచ్చెద).

క. నెమ్మిని ధర్మజునలువురు, దమ్ములుఁ దమయాయుధముల దమవర్మవరూ
థమ్ములయుఁ దోడ సకలహి,తమ్ముగ బాయంగవలయు దాస్యమువలనన్. 261

వ. అనిన ధృతరాష్ట్రుండు నీకోరినవరం బిచ్చితి నింక మూఁడవవరంబు వేఁడు మనిన
ద్రౌపది యిట్లనియె. 262

ఆ. వైశ్యసతికి నొక్కవరము సత్క్షత్త్రియ,సతికి రెండు శూద్రసతికి మూఁడు
విప్రసతికి నూఱు వేఁడఁ జన్వరములు, గాన యింక వేఁడఁ గాదు నాకు. 263

వ. అనిన ధృతరాష్ట్రుండు కోడలిగుణంబులకు ధర్మం బెఱుంగుటకు సంతసిల్లి
*యనుజసహితుం డయిన యుధిష్ఠిరు రావించి నీవు సర్వసంపదలు స్వరాజ్యం
బును నొప్పుగొని యెప్పటియట్ల యింద్రప్రస్థపురంబున కరిగి సుఖం బుండుము
నీకు ల గ్గయ్యెడు మని వెండియు. 264

తే. నీవు నిత్యంబు వృద్ధోపసేవఁజేసి, యెఱుఁగు దెల్లధర్మంబుల నెఱుక లేక
కడఁగి నీ కెగ్గు నేనె నాకొడుకు దీని, మఱచునది నీకు నే నొండ్లు గఱపనేల. 265

---

* కొందఱు తాటాకులలో నున్నదనిచెప్పెడు నమూలమును సందర్భశుద్ధిలేనిదియు నగు నధిక గ్రంథము:—"వరంబు వేఁడం గాడేని నీకు మే లగుతెఱం గెయ్యది చెప్ప మనుటయు ద్రౌపది యిట్లనియె వీరిలో నొక్కరు నాతో జూదం బాడ నియోగింపుం డనిన ధృతరాష్ట్రుండు శకునిం బిలిచి ద్రౌపదితో నొక్కయొడ్డు నొడ్డి యాడు మనిన నక్షంబులు దెచ్చి యిచ్చించి నీకిష్టం బైనయొడ్డు నొడ్డుమని శకునిపలికిన ద్రౌపదియును నత్యంతశుచిర్భూతయయి నీశ్వరుని నక్షంబులు బుచ్చుకొని తమ తండ్రులగుమాద్రేయులం దలంచి నమస్కరించి నాకుఁ బ్రతికూలంబు గాక పాండవులను నన్నును గెలిపించి శత్రులం ద్రుంచువిధంబుగా నాకు ననుకూలురు గావలయు ననిప్రొక్కి యడ్డసారంబులు బుచ్చుకొని శకుని కిట్లనియె.

క. ఈసభ నెల్లరుఁ జూడఁగ, దాసత్వము సేయుఁ గాని దాయత్వమునం
జేసియు మీతోఁ బోరఁగ, గాసిల్లినచోట నేను క్రమ్మఱఁ దివుతున్.

ఆ. నీవ యోడితేని నిరతంబు నేవుర, దాసవృత్తి వాసి తద్ద యరుగు
నట్లు లొడ్డు నొడ్డి యాడంగఁ గడఁగుము, యనిన శకుని మగువ కనియె మఱియు.

ఆ. ఆడి యోడి పోరు టది ధర్మవే వారి, కనిన నాతి యిట్లు లనియె నతని
కోప మదియు నిలుపఁ గొలఁదియే వాయఁజు, గరడివాసితనము గణఁగినట్లు.

వ. అనిన దుర్యోధనుండు ద్రౌపది కిట్లనియె మాకోపంబులు వారికోపంబులు నుడుప బ్రహ్మాదు
లకుం గొలఁది యగునె యదియ యొడ్డుగా నొడ్డి యాడు మనిన శకునియు నవుంగాక యని
యొడ్డిన నక్షమలికి వరమైన మాద్రేయులు ద్రౌపదిగెల్చినట్లుగాఁ బడిన.

క. ఇంక నొకయొడ్డు వినుమా, శంకితదివ్యాంబరములు శరములు రథముల్
కంకటములు భూషణములు, నుంకొని ని వొడ్డియాడు మున్నతమతివై.

క. అని యిట్లు లొడ్డి యాడిన, మనమునఁ గౌరవులు వెఱచి మానుమ యనుచుఁ
వనిత గొనిన సారెలు గడు, ననయంబును గెలుపు నిచ్చె నశ్రమలీలన్.

వ. అని వారించిన ద్రౌపదియుం దనపురుషులయొద్దకు వచ్చియున్నంత ధృతరాష్ట్రుం డనుజ
సహితుం..."

క. మనమున వేరమిఁ దలఁపమి,యును సఖమచిత్తుఁ డగుటయును గుణములు సై
కొని దోషంబులు విడుచుట,యును ను త్తముఁ డయినపురుషును త్తమగుణముల్.
వ. ఏను బుద్ధి లేక జూదం బుపేక్షించితి నల్పబుద్ధిసత్త్వుం డయినవృద్ధు నన్నును
మీతల్లి యయినగాంధారినిం దలంచి దురోధనాదులు సేసినదుర్న యంబులు
సేకొన కుండునది సర్వశాస్త్రవిదుం డయినవిదురుండు మంత్రి గా సర్వధర్మవిదుండ
వైననీవు రక్షకుండవుగా నిక్కురుకులంబునకు ల గ్గగునని ధర్మరాజుఁ బొండు
రాజు రాజ్యంబునందు సమర్పించిన. 267

తరలము. తరుణి ద్రౌపది యిట్లు పాండవధార్తరాష్ట్రులపైనభీ
కరపరస్పరకోపవేగము గ్రన్నఁ బాచి విపత్తిసా
గరనిమగ్నుల నుద్ధరించెఁ బ్రకాశకీర్తుల ధీరులం
బురుషసింహాములన్ నిజేశులఁ [1]బూని తద్దయుఁ బ్రీతితోన్. 268

సీ. దాని నంతయు భీమసేనుండు విని రాజ్యసంప్రాప్తి పాండవసత్తములకు
సతికారణంబున ధృత మయ్యె ననునింతకంటెను గష్టంబు గలదె యొండు
పేర్మి నపత్యంబుఁ గర్మంబు విద్యయు ననునివి తేజంబు లట్టి తగిన
పురుషున కెందును నిరతంబు మిక్కిలి తేజంబు కర్మంబు దీని విడిచి
ఆ. యలుక గాఁడె పురుషుఁ డని కోపఘూర్ణిత, రక్తనేత్రుఁ డై పరాక్రమమున
శత్రువరుల నుగ్రసంగరంబునఁ జంపి, కుతలరాజ్య మెల్లఁ గొందుననుచు. 269

వ. మృగమధ్యంబున నున్నసింహంబునుంబోలె ననుజమధ్యంబున నున్నయాతనిం
గరతలంబున వారించి ధర్మరాజు ధృతరాష్ట్రశాసనంబునం దమ్ములుం దానును
ద్రౌపదీసహితంబు గాంచనరథారూఢుఁడై యింద్రప్రస్థపురంబున కరిగిన నిట
దుశ్శాసనుచేత నంతవృత్తాంతంబును విని దురోధనుండు కర్ణ శకుని సైంధవు
లతో విచారించి ధృతరాష్ట్రపాలికిం జని యి ట్లనియె. 270

క. అహితుల నెల్లవిధంబుల, విహతులఁగాఁ జేయునది వివేక మని మరు
న్మహితుండు చెప్పె నిది మును, బృహస్పతి సురేశ్వరునకుఁ బ్రియహితబుద్ధిన్.
వ. అప్పాండవుల కెంతలగ్గు సేసియు నింక హితుల మయ్యెదమె యాశీవిషంబుల
నలిగించి కంఠసమీపంబున విడుచునట్లు వార ల విడిచి పుచ్చి కర్జంబు దప్పితిమి.

ఉ. భూవిదితప్రతాపపరిభూతవిపక్షుఁడు సవ్యసాచి గాం
డీవము గొన్న భీముఁడు వడిఁ గద గొన్నఁ గవల్ కృపాణచ
ర్మావరణాదిభాసితమహాభుజవిక్రము లైన వారలఁ
లావె రణంబులో మన కలంఘ్యబలాఢ్యుల నింక నోర్వఁగాన్. 273

వ. కావున వారల ననుద్యోతంబునఁ బరాజితులం గావించి విరళదేశనిర్వాసితులం
జేయుట కార్యం బనిన విని ధృతరాష్ట్రుం డొడంబడి యప్పుడ యనుద్యోతా

---

1 బొలఁతి...భక్తితోఁ.

ర్థంబు ధర్మనందనుం దోడితేరం బ్రాతికామిం బంచినం బిత్రనియోగంబును విధి
నియోగంబు నతిక్రమింప నగునే యని. 274

క. నృపవరుఁ డనుజులుఁ దానును, ద్రుపదతనూజయుఁ బ్రియంబుతో నరిగెను హా
స్తిపురంబునకు నశేష,స్వపక్షజనహృదయములకు సంతాపము గాన్. 275

వ. అం దెప్పటియట్ల ధృతరాష్ట్రనిర్మితసభాసీను లై యున్నంత సభిమతాత్ముం డైన
శకునికితవుండు ధర్మరాజున కి ట్లనియె. 276

క. ధన[1]సంపద రాజ్యంబున, దినకరతేజుండు మిమ్ము ధృతరాష్ట్రుఁడు పెం
పునఁ బూజించెం గావునఁ, జన దింకను వాని నొడ్డి సరిక్రీడింపన్. 277

వ. ఇది యపూర్వం బైనపణంబు దీని నొడ్డి యోటువడినవార లజినవల్కలంబులు
గట్టి వన్యమూలఫలాశను లై బ్రహ్మచర్యంబునం బండ్రెండేండ్లు వనవాసంబు సేసి
పదుమూఁడగునేఁడు జనపదంబున నజ్ఞాతవాసంబు సేసి యం దెఱుంగంబడి రేని
వెండియుం బండ్రెండేండ్లు వనవాసంబు నొక్కయేఁ డజ్ఞాతవాసంబుఁ జేయు
చుండువా రి ట్లోపుదేని జూదం బాడుద మనిన [2]ననుద్యూతార్థం బాహూ
తుండ నై మగుడ నగునే యని 278

ధర్మరాజు శకునితో రెండవమాఱు జూదం బాడుట.

క. ధర్మసుతుఁ డొడ్డి శకుని క,ధర్మస్థితి నోటువడియె దైవము చెయిదిఁ
నిర్మిత మయినశుభాశుభ, కర్మఫలం బెట్లు దేహి గడవఁగ నేర్చున్. 279

వ. అంత ననుద్యూతపరాజితు లయినపాండవులు దమరాజ్యోపభోగంబులు విడిచి
విప్రసుహృద్బాంధవజనానుగమ్యమానులయి వనంబునకుం బోవ సమకట్టి భీష్మ
ధృతరాష్ట్ర విదుర కృప ద్రోణాచార్యుల నామంత్రించిన విదురుం డి ట్లనియె.

క. వనవాసపరిక్లేశం,బున కోపదు కుంతిదేవి భోజాత్మజ గా
వున నాగృహమున నుండెడు, ననవరతము భక్తితో మదభ్యర్చిత యై. 281

సీ. ధర్మజ్ఞుఁడవు నీవు పేర్మిఁ బరాక్రమధనుఁడు భీముం డింద్రతనయుఁ డఖిల
యుద్ధవిశారదుం డిద్ధయశోనిధి నకులుఁ డర్థాధ్యుండు ప్రకటబుద్ధి
నెంతయు సంయమవంతుండు సహదేవుఁ డథ్యాత్మవిద్య నారాధ్యుఁ డెందు
ననఘుండు ధౌమ్యుండు వినుతార్థధర్మంబులందు విచక్షణ సుందరాంగి

ఆ. ద్రుపదతనయ యిట్లు విపులగుణాళి న,న్యోన్యహితుల రగుట ననూన లుర్వి
నాదరింపఁగాక భేదింప నోపెడు, వారు గలరె మిమ్ము ధీరమతుల. 282

వ. మఱియుఁ గృష్ణద్వైపాయనుచేత శిక్షితులగు [3]నారదుచేతరక్షితులరు మీకుం
బురోహితుండు ధౌమ్యుండు దైవమానుషసంపన్నులరు బలపరాక్రమంబులం
జేసి రాజులను ధర్మచరితంబునంజేసి ఋషులను మహత్త్వంబునంజేసి కుబేరవాస

---

1 సంపద్రాజ్యంబులు...మీకు...నిప్పించెం గావునఁ. 2 విధిప్రేరితుం డై పునర్ద్యూతార్థం బాహూ. 3 (నారాయణుచేత) నారదుచేత నీతిరక్షి.

వాదులను జయించినవారలరు మిమ్ము భూమియు గాడ్పును జంద్రాదిత్యులు నెల్ల
కాలము రక్షించుచు నుండెడు మెల్ల కార్యంబులయందును నప్రమత్తులరయి
వర్తిల్లునది భవత్పునర్దర్శన మయ్యెడు మరుగుం డని కఱపిన గురువృద్ధానుమతం
బునం దమతల్లిచరణంబులకు మ్రొక్కినం గొడుకుల. 283

సీ. అధికలజ్జావనతాస్యుల నపగతాభరణాంబరుల ధర్మపరుల నజిన
వల్కలధారుల వరమునివేషులఁ బాండుకుమారుల భానునిభులఁ
జూచి దుఃఖిత యయి సుతులార యిట్టిదుర్వ్యసనోపహతు లైనవారి మిమ్ముఁ
జూడక ముందఱి సురలోకమున కేఁగి పాండుభూపతి పుణ్యభాగి యయ్యె
తే. భక్తిఁ బతితోన పోవఁ దపంబు సేసె, మాద్రి యే నేల పోవక మందభాగ్య
నయితి నని విలాపించుచు నప్పుడు గుంతి, యేడ్చె దుఃఖితు లగుచుండ నెల్లవారు. 285

వ. మఱియును.

మత్తకోకిలము. వీర లిట్లు లనాథు లై మునివృత్తి [1]నుండెడువారె హా
ద్వారకాపురనాథ కేశవ దైత్యభేది భవత్పదాం
భోరుహాశ్రితు లైనవీరలఁ బూని కావక యుండఁగా
ధారుణీధర నీకు ధర్మువె ధర్మనిర్మలమానసా. 286

తరలము. అమితసత్త్వులు ధర్మమూర్తు లహార్యతిప్రతిముల్ రిపు
[2]ద్రుమహుతాశను లాపగేయుఁడు ద్రోణుఁడుక్ విదురుండు గౌ
తముఁడు నుండఁగ ధర్మమార్గము దప్పఁ బాడియె పాండవో
త్తములు రాష్ట్రనిరాసయోగ్యులె ధార్తరాష్ట్రులవంచనన్. 287

క. అన్న సహాదేవ నీవును, నన్నలతో నరిగె దయ్య యట యడవుల కీ
వున్నను సుతు లందఱు నిం, దున్నట్టుల నాకుఁ జిత్త మూఱడి యుండున్. 288

వ. అనుచు శోకాక్రాంత యయి కుంతీదేవి దనకు వినయవినమితోత్తమాంగయయిన
పాంచాలిం జూచి బాష్పజలంబు లురుల ని ట్లనియె. 289

క. ధవళాక్షి నీకతంబున, బవిత్ర మై ద్రుపదకులముఁ బొండుకులంబుక్
భువనముల వెలిఁగె నీ వుద్భవ మాటను జొచ్చుటను శుభస్థితితోడన్. 290

ఆ. పురుషవృషభు లయినపురుషులతోడన, యరిగి పరమభక్తిఁ బరిచరింపఁ
బోవఁ గనుట నీవు పుణ్యంబు సేసితి, వంచుఁ బ్రీతిఁ గౌఁగిలించుకొనియె. 291

వ. [3]అని యిట్లు కోడలిం గొడుకులను దీవించి కుంతీదేవి విదురగృహంబున నుండె
నంత. 292

ఆ. పతులపిఱుఁద మందగతి ముక్తకేశి యై, పోవుచాని ద్రుపదపుత్త్రిఁ జూచి . . . .
[4]యంతఁ గౌరవేంద్రునంతిపురంబున, వారలెల్లఁ దలలు వాంచి రడలి. 293

---

1 బోయెడు. 2 కుఠారులు...లరణ్యనివాస (లు కాననవాస) ; రాష్ట్రవియోగ...రాష్ట్రులు పంచినన్. 3 ఇవ్విధంబున వారికి ననుజ్ఞయిచ్చి కుంతీ. 4 వంతఁ...వాంచి (రంత).

ఆ. ధర్మతనయుపిఱుఁదఁ దమ్ములు నలువురు, నరుఁగు చుండి తత్సభాంతరమున
జనులు వినుచు నుండ సంభృతక్రోధు లై, పలికి రధికపరుషభాషణముల. 294

క. సాహసమున మదాబ్ధిఁగ,దాహతి దుర్యోధనాదు [1]లగురిపుల జగ
ద్ద్రోహులఁ జంపుదు నత్యు,గ్రాహవమున హరిహరాదు లడ్డం బైనన్. 295

ఆ. *దుష్టచిత్తుఁ డయినకష్టు దుర్యోధను, శిరము దన్ని వాఁడ ధరణిఁ గూల్చి
హీనుఁ డైనదుస్సనేనుని వధియించి, వేఁడిరక్త మానువాఁడఁ గడఁగి. 296

మ. కనకోర్వీధరసానుసారరుచిమద్భాండీననిర్ముక్తప
త్త్రినిపీతారుణవారిశేషముఁ బత్త్రివ్రాతముల్ ద్రావున
య్యని నాతోడఁ జతుర్దశాబ్దమున మా త్రై పోరుకర్ణాదిదు
ర్జనసంఘంబుల మార్తురం దునుముదుఁ సంగ్రామరంగంబునన్. 297

క. మాయాద్యూతంబున ని,ర్జేయులఁగా మమ్ము నిట్లు సేసినఖలు న
న్యాయపరు శకుని నస్మ, త్సాయక[2]జితహస్తుఁ జేసి చంపుదు మాజిన్. 298

వ. అని భీమార్జుననకులసహదేవులును విజృంభించి కృతప్రతిజ్ఞు లై రట్లు పాండవులు
పరిత్యక్తవిభవు లయి నిజాయుధంబులు ధరించి గజపురంబు వెలువడి రంత. 299

సీ. ధృతరాష్ట్రవిభునిమందిరమున నటిచుచుఁ బటిచె గోమాయువుల్ పట్టపగల
యప్రదక్షిణ[3]ముగా నయ్యె నుల్కాపాత మపమేఘు మై యున్నయంబరమున
విద్యుత్సహస్రముల్ విలసిల్లె మఱి రాహు పర్వంబు గాకయ భానుఁ బట్టె
భూకంప మయ్యె నప్పుడు సభాంతరమున నరులెల్ల వినుచుండ నారదుండు

ఆ. పలికె నద్భుతముగఁ బదునాలుగవయేఁడు, భారతాజి యగు నపారవీరు
లయినపాండవులు జయం బందుదురు భీమ, మఘవసుతులవిక్రమమున ననుచు. 300

వ. ధృతరాష్ట్రుండును దాని నంతయు విని కొడుకులదుర్నయంబుల నింక నెట్టియరి
ష్టంబులు వుట్టెడునో యని వగచుచు విదురుం [4]బిలిచి ధౌమ్యద్రౌపదీసహితు
లయినపాండవు లెట్లు వోయి రని యడిగిన నతనికి విదురుం డి ట్లనియె. 301

విదురుఁడు ధృతరాష్ట్రునకుఁ బాండవు లడవికిఁ బోయినరీతి సెప్పుట.

సీ. వదనసరోజంబు వస్త్రాంతమునఁ గప్పికొని యేఁగె ధర్మనందనుఁడు మఱియు
• భీమబాహులు రెండుఁ బెద్దలుగాఁ [5]జూచి ఘనసత్త్వుఁ డమ్మరుత్తనయుఁ డరిగె

---

1 లగుఖలులఁ (వారిఁ) గృత, ద్రో. * ఈపద్యము పెక్కువ్రాఁతప్రతులలో లేదు.
2 జితసత్త్వ. 3 మయ్యె నగ్ను లుల్కా...విలసిల్లె రాహువు...నాలుగగునేఁటి. 4 బిలుపించి.
5 జూఁచి (జేసి).

నిసుము చల్లుచు నమరేంద్రపుత్రుఁడు వోయె భూరేణులిప్తశరీరుఁ డగుచు
నకులుండు సనియె మానక లజ్జఁజేసి యధోవక్త్రుఁ డై సహదేవుఁ డరిగె

ఆ. వివృతకేశభరము ద్రేలంగ ద్రౌపది, సనియె రౌద్రయామ్యసామగాన
ముఖరితాస్యుఁడగుచు మ్రోల ధౌమ్యుం డేగె, [1]సకలజనులు శోకజలధిఁ దేల.

వ. అనిన న ట్లేల వార లరిగి రని యడిగిన విదురుం డి ట్లనియె. 303

క. నీకొడుకునికృతిఁజేసి య,పాకృతరాజ్యుఁ డయి ధర్మపతి నిజరూపుఁ
లోకనజనదాహభయ, వ్యా[2]కులుఁ డై చనియె దృష్టి వారించి వడిన్. 304

క. సమరమున బాహుబలద,ర్పము మెఱయుం గంటి ననుచు బాహు లతివిశా
లములుగఁ జేయుచు నరిగెను, సమీరజుఁ డరాతి[3]భీతిసంజననుం డై. 305

క. వెఱచఱవ నింతకంఱెం, దఱుచుగ బాణంబు లేసి తడయక పగఱిం
జెఱుతు నని యిసుముచల్లుచు, నుఱక ధనంజయుఁడు రణజయో[4]న్నతుఁడరిగెన్.

వ. మఱి దుఃఖానుభవంబున కనుచితం బైనతనసుందరరూపంబు సూచి జనులు
దుఃఖింప కుండవలయు నని ధూళిధూసరితశరీరుం డై నకులుం డరిగె దీనం
బైనతనయాననంబు సూచినవారికి నెల్ల నెగ్గగు నని [5]యవనతవదనుం డయి
సహదేవుం డరిగె. 307

చ. తడిసినయేకవస్త్రపరిధానముతోడ విముక్తకేశి యై
తొడరుచు దుఃఖభావమున ద్రౌపది వోయె మహాహవంబునం
బడిననిజేశమిత్రసుతబంధుజనంబులశోకవేదనం
గడుకొని యిట్ల యేగుదురు కౌరవభామిను [6]లన్వితంబునన్. 308

క. భారతరణహతు లగుకురు, శూరులపరలోకవిధులు [7]సూచించి క్రియా
పారగుఁడు ధౌమ్యుఁ డరిగె వి,చారజ్ఞుఁడు రౌద్రయామ్యసామోద్గీతిన్. 309

వ. అనిన విని ధృతరాష్ట్రుండు దుఃఖితుం డయి. 310

తరలము. సమరశూరులు పాండవుల్ జితశత్రు లున్నతచిత్తు లు
త్తములు వారలతోడివైరము ధర్మయుక్తిఁ గరం బయు
క్తము ప్రజాపతియాకారణం బని తద్దయుఁ భయ మందుచుఁ
వినుఁ డై పడి యుండె హా యని వెచ్చ నూర్చుచు విన్న నై. 311

వ. అట్లు వగచు చున్నధృతరాష్ట్రునకు సంజయుం డి ట్లనియె. 312

---

1 నఖిలజనులు విస్మయంబు నొంద. 2 కులమతి నరిగె. 3 భయదసంహననుం (సంశీలుం) డై. 4 ద్ధతి. 5 యధోముఖుం డయి (తలవాంచి) 6 లంచుఁ దెల్పుచున్. 7 సూచించుక్రియఁ, ధీరుఁడు ధౌమ్యుఁడు ధర్మవి...తిన్.. వ. చనియె ననిన విని.

సీ. పాండుకుమారులఁ బరమధార్మికు లని వగవక రాష్ట్రంబువలనఁ బాపి
వసుపూర్ణ మైనయివ్వసుమతి నేకొంటి వసుధేశ నీ కింక వగవ నేల
కలశజ విదుర గంగాసుత ప్రభృతులు వారింప వారింప వశము గాక
కర్ణగాంధారుల కఱపులు విని వారి కపకారి యయ్యె నీయాత్మజుండు
ఆ. వగవ కధికు లయినవారితో వైరంబు, నేసికొంటి కరము చెట్ట యనక
నీవు నీసుతుండు నేర్తురు గా కొరు, లేమి నేయ నేర్తు రిందుకులుఁడ. 313

వ. అని సంజయుండు పలికిన విని విదురుండు ధృతరాష్ట్రున కి ట్లనియె. 314

తరలము. వగవ [1]నేటికి నింకనైనను వారలం బిలిపించి యీ
జగతి నెప్పటియట్ల యేలుచు సంతసంబున నుండఁగా
జగదధీశ్వర పంపు వంచన చన్నె యన్యులసంపదల్
మిగిలి చేకొన నిట్లు సేసిన మెత్తురే మది నుత్తముల్. 315

ఆ. అనిన విదురుపలుకు లాధృతరాష్ట్రుండు, వినియు విననియట్లు విపినవాస
గతులఁ బాండుసుతులఁ గ్రమ్మఱింపక యుపేక్షించె బూర్వవిహితకిల్బిషమున.

వ. మఱియు ద్రోణుండు పాండవులకు నెయ్యుం డయ్యును దొల్లి యాజోపయాజుల
వరంబున నగ్నికుండంబున నుద్భవిల్లినద్రుపదాత్మజుండు ధృష్టద్యుమ్నుండు
పాండవసంబంధి యయి ప్రతిపీరుం డగుట నాతనితోఁ దనకు సమరం బగు నని
యెఱింగి పాండవానుగమనంబు సేయ నొల్లక గజపురంబున ధృతరాష్ట్రు
నొద్దన యుండె ని ట్లింద్రప్రస్థపురంబున నిరువదిమూఁడేఁడులు రాజ్యంబు సేసి
పాండవులు పాపదూ్యతపరాజితు లయి 317

క వీరు [2]లగుపాండుసుతులు మహారణ్యనివాసనిరతు లయి ధరణీభృం
దారకసహస్రములతో, సారమతుల్ సనిరి నిత్యసత్యవ్రతు లై. 318

క. అని యిట్లు సభాపర్వం,బునకథ జనమేజయునకు [3]మొగి వైశంపా
యనుచెప్పినవిధ మంతయు, మనునిభశుభచరిత నిత్యమహిమాతిశయా. 319

రథోద్ధతము. హార[4]హీరధవళాంశునిర్మలో, దారకీర్తి రణదర్ప సద్గుణా
వైరివీరరసవైద్య మన్మథా, కార ధీర పరగండభైరవా. 320

క. కరుణావతార ధరణీ, సురవరసురభూజ రాజసుందర నయబం
ధుర ధర్మ[5]ధురంధర మం, దరధైర్య సుహృన్నిధాన దానవినోదీ. 321

---

1 నేఁటికి...బిలుపించి...చేకొని యిట్లు 2 (ల) లిట. 3 మును వైశం. 4 శారద సుధాంశు...ణా, వార ధీర నిరవద్య...వీర. 5 గుణైకధురం, ధర హేమగిరీంద్రధీర (దాస) వినోదీ.

ఉత్సాహము.—

రాజవంశ వార్ధిచంద్ర రాజదేవ నిత్యల
క్ష్మీజయాభిరామ ధర్మశీల మిత్రవిద్వదం
భోజవనపయోజమిత్ర భూరికీర్తికౌముదీ
రాజితత్రిలోక నిఖిలరాజనిత్యపూజితా. 322

గద్యము ఇది సకలసుకవిజనవినుతనన్నయభట్టప్రణీతం బయినశ్రీమహాభారతంబు నందు సభాపర్వంబున నర్ఘ్యాభిహరణంబును శిశుపాలవధయును రాజసూయ విభూతికి దుర్గిక్షుతుం డై సభాస్థలితుం డై యున్న దుర్యోధనుం జూచి ద్రౌపదీ భీమసేనులు నగుటయు రాజసూయవిభూతి సూచి సహింపక దుర్యోధనుండు జూదం బొనర్చుటయు నందు శకునికైతవంబున ధర్మరాజపరాజయంబును ద్యూతదుర్గిక్షార్ణవమగ్న లయినపాండవులం బొంచాలి యుద్ధరించుటయుఁ బునర్ద్యూతపరాజితు లయి పాండవులు వనవాసగతు లగుటయు నన్నది సర్వంబును ద్వితీయాశ్వాసము.

సభాపర్వము సమాప్తము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.

ఆంధ్రగ్రంథములు.

పద్యకావ్యములు.

శ్రీమదాంధ్రమహాభారతము—

7 సంపుటముల ప్రతి	1-కి రూ.	14	0
3 సంపుటముల ప్రతి	...	13	0
ఆది, సభాపర్వములుగల సంపుటము	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములుగల సంపుటము	...	2	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	2	0
శాంతిపర్వము	...	2	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహా ప్రస్థానిక, స్వర్గారోహణపర్వములుగల సంపుటము	...	2	0
ఆదిపంచకము, ఒకటేసంపుటము	...	5	8
యుద్ధపంచకము ,,	...	3	12
శాంతిసప్తకము ,,	...	3	12
గోపీనాథరామాయణము, 2 సంపుటములు, శ్రీమద్రామాయణమునకు సరియైనపద్యము, కవనము మిక్కిలి సొంపు, పీఠిక అతివిపులము		7	8
రంగనాథరామాయణము, ద్విపద, చక్కనిక్రొత్తకూర్పు	...	2	8
వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామిశాస్త్రికృతము	...	1	0
వసుచరిత్ర, సవ్యాఖ్యానము, చక్కనికూర్పు	...	4	0
ఉత్తరరామాయణము, కంకంటి పాపరాజప్రణీతము, చక్కనికూర్పు		2	0
భాస్కరరామాయణము, చక్కనిక్రొత్తకూర్పు	...	4	0
ఆంధ్రభాగవతము—పోతనామాత్యప్రణీతము, ఇదివఱకు ముద్రితమైన ప్రతులకన్న అన్నివిధముల బాగుగ నున్నది.		4	0
డిటో అత్యుత్తమప్రతి, రెండువాల్యములు	...	6	8
మనుచరిత్ర—సటీక, వావిళ్ల రామస్వామిశాస్త్రిగారి వ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములతో చక్కగ ముద్రించియున్నాము శ్రీకృష్ణదేవరాయలయొక్కప్రతిమ యిందుఁగలదు		2	0
ఉత్తరహరివంశము—నాచనసోమనాథకృతము, చక్కగ పరిష్కరింపించి చిన్నసైజున పెద్దచ్చుతో ముద్రించియున్నాము	...	1	8
హరివంశము, క్రొత్తకూర్పు	...	3	0
డిటో మేలుకాగితములు	...	4	0
కళాపూర్ణోదయము, దళసరికాగితములు	...	2	4

వచన కావ్యములు.

శ్రీమదాంధ్రవచనభాగవతము—సంస్కృతమునకు సరియైన తెనుఁగు.
శ్రీశతఘుంటము వేంకటరంగశాస్త్రికృతము, మూఁడువాల్యములు 7 0

ఆంధ్రవచనభారతము:—

ఆదిసభాపర్వములు	...	2	8
ఆరణ్యపర్వము	...	2	8
విరాటోద్యోగపర్వములు	...	2	8
భీష్మద్రోణపర్వములు	...	4	0
కర్ణశల్యసౌప్తికస్త్రీపర్వములు	...	2	8
శాంతిపర్వము	...	4	0
ఆనుశాసనిక, అశ్వమేధ, ఆశ్రమవాస, మౌసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	4	0
పూర్తిసెట్టు నొకేమారు కొన్నచో	...	20	0

వాల్మీకిరామాయణము, వచనము:—సంస్కృతమునంగల శ్రీవాల్మీకి రామాయణము నంతను సమగ్రముగఁ దెనుఁగున వచనముగ వ్రాయించి ప్రకటించియున్నాము. ఇందు మొదటి సంపుటమున బాల, అయోధ్య, ఆరణ్య, కిష్కింధాకాండములును, రెండవసంపుటమున మొదట పారాయణమున కుపయుక్తముగ సుందరకాండము మూలసహితముగను, యుద్ధకాండము, ఉత్తరకాండమును, చక్కనిశైలిలో వ్రాయఁబడియున్నవి. అనేకములగు క్రొత్తక్రొత్త విశేషములు సంగ్రహింపఁబడినవి.

రెండుసంపుటములు, కాలికోబైండు	రూ.	8	0
ఆంధ్రకవిజీవితములు, శ్రీగురుజాడ శ్రీరామమూర్తి	...	3	8
ఆంధ్రవాఙ్మయచరిత్రసంగ్రహము, కే. వెంకటనారాయణరావు	...	1	8
తులసిదాసురామాయణము	...	7	8
ద్వాదశోపనిషత్తులు, సంస్కృతమునకు సరియైన తెనుఁగువచనము	...	3	0
మహాభక్తవిజయము, విస్తరింపఁబడినది, నూతనముద్రితప్ర చిత్రపటములతో సహా	...	6	0
నామీఁది భాగములు ఒకటేసారికొన్నచో	...	8	0

ఇవిగాక అనేకసంస్కృతాంధ్రగ్రంథములు, నాగరిలిపి గ్రంథములు, అర్థవ . గ్రంథములు, వాఙ్మయవాచకములు, గణితములు మాయొద్ద దొరకును.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి.

V. R. NARLA MEMORIAL LIBRARY
V. R. NARLA
D. P. R. I.
Acc. No.

మనము ఫౌండేషన్ పుస్తకాల పంపిణీపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA103B114
పుస్తకం పేరు	శ్రీమదాంధ్రమహాభారతము ఆది పర్వపర్వములు01
తారీఖు	31 December 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	339
పెద్ద పైజా పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	Bhargavi
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
స్కానింగు చేసినది	
పంపినది	